SINIMĀLUGĀ RŪPONDINA TELUGU NAVALALU- NĀTAKĪYATA

(Ekaveera, balipīṭham navalalapai pratyēka adhyayanam)

A Theses submitted to the **UNIVERSITY OF HYDERABAD**

in Partial fulfilment for the Degree of

Doctor of Philosophy

In

Telugu

By

DARA SUMAN

Regd. No. 10HTPH08

Department of Telugu
School of Humanities
UNIVERSITY OF HYDERABAD
Hyderabad-500046
Telangana, India

June, 2016

సినిమాలుగా రూపొందిన తెలుగు నవలలు-నాటకీయత

(*ఏకవీర, బలిపీఠం* నవలలపై ప్రత్యేక అధ్యయనం)

పిహెచ్.డి పట్టా కోసం

హైదరాబాదు విశ్వవిద్యాలయం వారికి సమర్పిస్తున్న సిద్ధాంత గ్రంథం

పరిశోధకుడు

దార సుమన్

10HTPH08

పర్యవేక్షకులు

డా. దార్ల వెంకటేశ్వర రావు

తెలుగు శాఖ

మానవీయ శాస్త్రాల విభాగం

హైదరాబాదు విశ్వవిద్యాలయం

హైదరాబాదు-500046

జూన్, 2016

CERTIFICATE

This is to certify that the Thesis entitled ***"sinimĀlugĀ RŪpondina Telugu Navalalu-NĀtakĪyata (Ekaveera, balipīṭham navalalapai pratyēka adhyayanam)"*** submitted by **Mr Dara Suman** bearing Reg. No. **10HTPH08** in partial fulfillment of the requirements for the award of **Doctor of Philosophy** in Telugu is a bonafide work carried out by him under my Supervision and guidance which is a plagiarism free thesis.

The Thesis has not been submitted previously in part or in full to this or any other University or Institution for the award of any degree or diploma.

Dr. Darla Venkateswara Rao
Research Supervisor

Head, Department of Telugu

Dean, School of Humanities

<u>DECLARATION</u>

I, ***Dara Suman*** hereby declare that this Thesis entitled ***sinimĀlugĀ RŪpondina Telugu Navalalu-NĀtakĪyata (Ekaveera, balipīṭham navalalapai pratyēka adhyayanam)”***submitted by me under the guidance and supervision of **Dr. Darla Venkateswara Rao** is a bonafide research work. I also declare that it has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma. I hereby agree that my Thesis can be deposited in Plagiarism/ Shodganga/INFLIBNET

Dara Suman
Regd. No. 10HTPH08

Date: -06-2016
Place: Hyderabad

కృతజ్ఞతలు

పరిశోధన అంశాన్ని ఎంపిక చేయడం దగ్గర నుండి, సిద్ధాంత వ్యాసం సకాలంలో పూర్తి చేయడానికి, వారి విలువైన సమయాన్ని వెచ్చించి, నన్ను వెన్నుతట్టి ప్రోత్సహించిన, మా గురువులు డాక్టర్ దార్ల వెంకటేశ్వరరావు గారికి...

నా చదువులోనే వారి జీవితాన్ని చూసుకుంటున్న అమ్మ రాధ, నాన్న లక్ష్మిరాజం గార్లకు...

తెలుగుశాఖలో పరిశోధన చేయడానికి అవకశం కల్పించిన శాఖ అధ్యక్షులు, హైదరాబాదు విశ్వవిద్యాలయం వారికి...

పరిశోధనకు అవసరమైన విలువైన గ్రంథాలను అందించిన ఇందిరాగాంధీ గ్రంథాలయం హైదరాబాద్ వారికి...

పరిశోధన చేయడానికి ఆర్థిక సహాయం చేసిన (JRF&SRF) యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వారికి...

నాకు యం.ఏ లో పాఠాలు బోధించిన మాగురువులు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ గార్లకు, ఆచార్య రామబ్రహ్మం, ఆచార్య శరత్ జ్యోత్స్నారాణి, ఆచార్య యన్.యస్. రాజు, ఆచార్య అరుణ కుమారి, డా. రాములు, డా. పవన్ కుమార్, డా. విజయ లక్ష్మి గార్లకు... ఆఫీసు సిబ్బంది రాంబాబు, భవాని గార్లకు...

నవల ఆధారిత సినిమాల విషయంలో సమాచారం అందించిన మేడమ్ మంజుశ్రీ గారికి...

అడిగిన వెంటనే కాదనకుండా 'ఏకవీర' సినిమా స్క్రిప్ట్ ఇచ్చిన జె. చెన్నయ్య గారికి...

బావ నాగభూషణ్ చెల్లెలు సువర్ణ, విజయలక్ష్మి, తమ్ముడు సురేష్, అన్న నరేశ్, మామ రత్నాకర్, రాజు, దేవా, ప్రభాకర్, అత్తమ్మ లక్ష్మి, రాజేశ్వరి, సుమలత, శోభ, బాబాయ్ రాములు, తాత రాజం, నానమ్మ నర్సమ్మ గార్లకు...

మిత్రులు శేఖర్, ప్రభాకర్, ధనరాజు, విన్సెంట్, ప్రశాంత్, అంజి, మున్న, శ్రీదేవి, మహేంధర్, తిరుపతి, త్రిలోక్, శ్రీను, విష్ణు, వివేక్, మోహనరావు, ఉమేష్ ASA&DSU....

కూతురు **శ్రేష్ఠ**, కొడుకు శ్రేయాష్, భార్య గాయత్రి...

ఆర్థికంగా, హార్థికంగా సహకరించిన వారందరికీ...

ప్రవేశిక

ఉపోద్ఘాతం(Introductions):

సినిమాలుగా రూపొందిన తెలుగు నవలలు-నాటకీయత (ఏకవీర, బలిపీఠం నవలలపై ప్రత్యేక అధ్యయనం) అనేది నా పరిశోధనాంశం. విశ్వనాథ సత్యనారాయణ 1929-1931 ప్రాంతంలో స్వదస్తూరితో రాసిన ఏకైక నవల *ఏకవీర.* ఇది చిత్తజల్లు శ్రీనివాసరావు (సి.యస్. రావు) దర్శకత్వంలో 'ఏకవీర' సినిమాగా 1969లో వచ్చింది. రంగనాయకమ్మ 1962లో *బలిపీఠం* నవల రాశారు. ఈ నవల 1962 సెప్టెంబర్ నుండి 8 నెలలపాటు ఆంధ్రప్రభ వార పత్రికలో సీరియల్ గా వచ్చింది. దాసరి నారాయణరావు దర్శకత్వంలో ఇది *బలిపీఠం* సినిమాగా 1975లో వచ్చింది. ఇందులో *ఏకవీర* సంప్రదాయాన్ని బలంగా సిద్ధాంతీకరిస్తే, ఆధునిక సమాజంలోని భిన్న భావజాలాల ప్రభావం వల్ల జరుగుతున్న కుల, మతాంతర వివాహాలను కేంద్రీకరించిన నవల *బలిపీఠం.*

మానవ సమాజం వైవిధ్యమైంది. సమాజంలోని సమస్యలను, రుగ్మతలను, సృష్టిలోని అందాలను మానవుడికి కళ్ళకు కట్టినట్లు చూపించి వారిని ఆలోచింపజేసేది చలనచిత్రం. దీనిని ఆంగ్లంలో మూవీ, సినిమా, ఫిల్మ్ అనే పదాలు ఉపయోగిస్తున్నారు. భాషను గాని, సంస్కృతిని గాని ప్రజల్లోకి తీసుకెళ్ళే శక్తి వంతమైన ఒక సాధనంగా సినిమాను చెప్పవచ్చు. అలాగే సాహిత్యం సమాజానికి దర్పణం వంటిది. భిన్న సాహిత్య ప్రక్రియల ద్వారా రచయిత సమాజాన్ని ప్రజల ముందుకు తీసుకువస్తారు. నవల ఆధునిక మానవుడికి, సమాజానికి చాలా చేరువైన ప్రక్రియల్లో ఒకటి. ఆంగ్ల సాహిత్య ప్రభావంతో తెలుగులోనికి ప్రవేశించిన సాహిత్య ప్రక్రియల్లో నవలకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నవల భారతదేశంలో సంఘ సంస్కరణకు, సమాజంలోని రుగ్మతలను పారదోలడానికి, సంస్కృతికి అద్దంపట్టడానికి ఎంతగానో దోహదపడింది. ఇలా తెలుగు సాహిత్యంలోకి ప్రవేశించిన నవల అనతి కాలంలోనే

సమాజంలోని వైవిధ్యాన్ని, భిన్న సంస్కృతులను, మధ్య తరగతి ప్రజల జీవితాలను వారి సమస్యలను సాహిత్యం ద్వారా ప్రజల ముందుంచింది.

తెలుగులో మొదటి నవలగా భావించబడుతున్న కందుకూరి వీరేశలింగం గారి *"రాజశేఖర చరిత్ర"* నుండి నేటి వరకు అనేక నవలలు తెలుగులో వెలువడ్డాయి. అవి సాహిత్యావికాసానికి తమవంతు కృషిచేశాయి. ఇలా వచ్చిన నవలలు సమాజాన్ని చాలా వరకు ఆలోచింపజేశాయి. దీనిని గుర్తించిన చలనచిత్ర దర్శకులు వాటిని సినిమాగా మలిచే ప్రయత్నం చేశారు. లభిస్తున్న ఆధారాలనుబట్టి మొక్కపాటి నరసింహశాస్త్రి రాసిన ***'బారిష్టర్ పార్వతీశం'*** (1924) నవలను అదే పేరుతొ హెచ్.ఎం. రెడ్డి దర్శత్వంలో ***"బారిష్టర్ పార్వతీశం"*** (1940) సినిమాగా తీశారు. దీనిని మొదటి తెలుగు నవలా ఆధారిత చిత్రంగా చెప్పవచ్చు. ఈ చిత్రానికి మద్రాసు యునైటెడ్ ఆర్టిస్ట్ కార్పొరేషన్ నిర్మాణ బాధ్యతలు స్వీకరించింది. నాటినుండి నేటివరకు చాలా చిత్రాలు సినిమాలుగా మలచబడ్డాయి. మల్లాది వెంకటకృష్ణమూర్తి రాసిన ***'మిసెస్ పరాంకుశం'*** (1986) నవల, పూరిజగన్నాథ్ దర్శకత్వంలో ***"జ్యోతిలక్ష్మి"*** (2015) సినిమాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

ఒక ప్రక్రియను మరొక ప్రక్రియలోనికి మార్చే క్రమంలో అనేక మార్పులు, చేర్పులు సమస్యలు ఎదురవుతాయి. వీటన్నిటిని ఎదుర్కొంటూ మూలం దెబ్బతినకుండా నవలను సినిమాగా మలచడం కత్తిమీద సాములాంటిదే అని చెప్పాలి. దర్శకులు ఈ విషయంలో విఫలం చెందితే నవల లక్ష్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. అంతేకాకుండా ప్రేక్షకులకు తప్పుడు సంకేతాలు వెళ్ళే అవకాశం కూడాఉంది.

సినిమాల్లో ఉన్న పాత్రలు, సన్నివేశాలు చూసిన ప్రేక్షకుడు తనకు నిజ జీవితంలో ఎదురైనా అనుభవాలను గుర్తుకు తెచ్చుకుంటాడు. తనను తాను సినిమాలో చూసుకునేందుకు ప్రయత్నిస్తాడు. చాలా వరకు సినిమాలు సమాజ ప్రతిబింబాలు అనడంలో సందేహం లేదు. తనకు ఉన్న బాధలను మరచిపోవడానికి, ఆనందంగా ఉండటానికి, కొత్త ఆలోచనలు పెంచుకోవడానికి, సినిమాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఈవిధంగా సినిమాలు నేటి కాలంలో మానవునితో విడదీయరాని బంధం ఏర్పరచుకున్నాయి.

సమాజంలోని మానవుడికి నవలలోని పాత్రలు దర్పణం వంటివి. నవల, సినిమా ఇతివృత్తానికి ఉన్న వైవిధ్యాన్ని పాత్రల స్వరూప స్వభావాలు, సామాజిక, సాంస్కృతిక అంశాలతో పాటు సన్నివేశాలు, మార్పులు, శిల్పం, నాటకీయత మొదలగు వాటిని విమర్శనాత్మకంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. నవల, నాటకం, సినిమా, మొదలగువాటి భేద సాదృశ్యాలు, కథాకథన పద్ధతి ఇలాంటి ఎన్నో అంశాలు ఈ పరిశోధన వల్ల తెలుస్తాయని భావిస్తున్నాను.

పరిశోధనా పరిధి (Scope of the Research):

తెలుగులో సినిమాగా రూపొందిన నవలలు విస్తృతంగా ఉండటం వల్ల వాటన్నిటిపైన పరిశోధన చేయడం నా పరిశోధన కాల పరిమితి దృష్ట్యా సాధ్యం కాదని అనుభవ పూర్వకంగా తెలుసుకున్నాను. అందువల్ల వస్తు వైవిధ్యాన్ని ప్రదర్శించడంతో పాటు, భిన్న మనస్తత్వాలు గల రచయితల *ఏకవీర, బలిపీఠం* నవలలను నా పరిశోధనకు స్వీకరించాను. ***ఏకవీర, బలిపీఠం*** **నవలలను, ఆ సినిమాలను తీసుకుని వాటిని విశ్లేషణాత్మకంగా అధ్యయనం చేయడం నా పరిశోధన పరిధి.** వీటిపై వచ్చిన వ్యాసాలను, విమర్శలను, సమీక్షలను, సిద్ధాంత వ్యాసాలను నిశితంగా పరిశీలించి, నవలల్లో ఉన్న అంశాలను సినిమాల్లో దర్శకుడు ఏవిధంగా చూపించే ప్రయత్నం చేశారో పరిశీలించడం, వాటిలో ఉన్న మార్పుచేర్పులను సమన్వయ పరుస్తూ విశ్లేషణాత్మకంగా అధ్యయనం చేయడం, పాత్ర చిత్రణ, సినిమాలోని శిల్పం, సంభాషణలు, సన్నివేశాలు, నవల, నాటకం, సినిమాల భేద సాదృశ్యాలు మొదలైనవి దర్శకుడు, రచయిత చూపిన నాటకీయతను విశ్లేషణ చేయడం నా పరిశోధనాంశ పరిధి.

ఏకవీర, బలిపీఠం నవలలను తీసుకొవడానికి కారణం ఈ రచయితలు భిన్న మనస్తత్వాలు కలవారు కావడం, వారి సాహిత్య దృక్పథాలు భిన్నంగా ఉండటం. భిన్న భావజాలాలను చలనచిత్రంగా తీసేటప్పుడు ఏ భావజాలం గల నవల చలనచిత్రంగా బాగా రూపొందించారనే అంశాన్ని గమనించడానికి ఉపయోగపడుతుందని, రెండు వేరువేరు భావజాలాలు గల నవలలు తీసుకున్నాను. సంప్రదాయ భావజాలం కంటే భిన్నమైన

మార్క్సిస్టు భావజాలం సినిమాగా మలిచినప్పుడు దాన్ని ఎలా రూపొందించారనే అంశంతో పాటు, ప్రజలు ఆ చిత్రాన్ని ఎలా ఆదరించానే అంశాన్ని కూడా అధ్యయనం చేయాలనుకున్నాను. ఆ విధంగా భిన్న భావజాలాలు ఉన్న నవలలను కావాలనే ఎన్నుకున్నాను.

వర్ణనలు, పాత్రచిత్రణ, సన్నివేశ కల్పనలు, సంభాషణలు, పాటలు మొదలగునవి పరిశీలించడానికి వీలుగా రెండు నవలలు–రెండు సినిమాలనే తీసుకోవడం జరిగింది. Micro level research గా చేయాలనే దృష్టితో ఈ పరిశోధన చేశాను. అయినప్పటికీ నవలలు సినిమాలుగా మారిన వికాసాన్ని గుర్తించే ప్రయత్నం కూడా చేశాను.

ఏకవీర, బలిపీఠం నవలలు మాత్రమే స్వీకరించడానికి గల కారణాలు

- ఏకవీర నవల సంప్రదాయ భావజాలంతో, బలిపీఠం నవల మార్క్సిస్టు, భావజాలంతో ఉండటం.
- భిన్న భావజాలం ఉన్న నవలలు సినిమాలుగా వచ్చినప్పుడు అందులోని నాటకీయతను, కళను, శిల్పాన్ని అధ్యయనం చేయడం తద్వారా, ప్రజలు పొందిన ఆనందాన్ని, అనుభూతిని, అనుభవాలను, అవరోధాలను విశ్లేషించడం.
- సినిమా చిత్రీకరణలో ఎలాంటి భావజాలం కలిగిన నవలు బాగా ఒదుగుతాయో విశ్లేషించడంతో పాటు, ప్రేక్షకులు ఎలాంటి నవలా చిత్రాలను ఆదరిస్తారనే విషయాన్నీ అంచనా వేయడం.
- ఏకవీర, బలిపీఠం నవలలను సినిమాలోగా మలిచే క్రమంలో ఎలాంటి నవలను ప్రేక్షకుల్లోకి తీసుకువెళ్ళవచ్చనే అంశంతో పాటు, స్వల్పమైన మార్పులతో, శక్తివంతమైన సినిమాగా ఎలాంటి నవలను మలచవచ్చో తెలుసుకోవడం కోసం.
- సంప్రదాయ భావజాలం, మార్క్సిస్ట్ భావజాలం కలిగిన నవలను సినిమాగా మలచడంలో ఏది సులభంగా ఉంటుంది అనే అంశాలను అధ్యయనం చేయడం.

అనగా పాత్రచిత్రణ, కథాకథనం, సంభాషణ, శిల్పం, నాటకీయత, పాటలు, మొదలగునవి పరిశీలించడం.

- ఏకవీర, బలిపీఠం రెండు సినిమాలు చివరకు విషాదాంతంగా ముగిసినవే కానీ, వ్యాపార పరంగా ప్రేక్షకులు బలిపీఠం సినిమాను ఆదరిస్తే, ఏకవీరను ఎందుకు నిరాదరించారో అధ్యయనం చేయడం. వీటి ద్వార కలిగిన సాహిత్య ప్రయోజనాన్ని అంచనావేయడం.
- ప్రేక్షకులు ఈ సినిమాలా ద్వారా ఎలాంటి పరిణామాన్ని ఆశిస్తున్నారనేది తెలుసుకోవడం, నాటి సమాజంలో ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలూ, ఎలా ఉన్నాయో అధ్యయనం చేయడం.
- ఈ రెండు నవలల్లో ప్రధానంగా కనిపించేది వివాహం. ఏకవీరలో వివాహ వ్యవస్థను ధిక్కరించడానికి వీలులేదని చిత్రీకరిస్తే, బలిపీఠంలో వివాహాన్ని ఆధునిక భావాలతో అభ్యుదయంగా చూపించారు.
- భిన్న భావజాలం గల నవలలు సినిమాలుగా మలిచిన్నప్పుడు ఏది సమర్థవంతంగా రాణిస్తుందో అధ్యయనం చేయడం, తద్వారా భావజాల వ్యాప్తిలో ఉన్న వెసులుబాటును, అవరోధాలను విశ్లేషించడం. సినిమా ద్వారా ఏ భావజాలాన్ని సమర్థవంతంగా, శక్తివంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళచ్చునో అధ్యయనం చేయడం.
- ఎక్కువ నవలలను నా అధ్యయనానికి తీసుకుంటే లోతైన పరిశీలన (Micro level research) చేయడానికి వీలుపడదని అనుభవపూర్వకంగా తెలుసుకున్నాను. ఈ కారణాలవల్ల ఏకవీర, బలిపీఠం నవలలు తీసుకున్నాను.

పరిశోధన లక్ష్యాలు(Aims of research):

1. ఒక నవల సినిమాగా మారినప్పుడు ఎలాంటి మార్పులు చోటుచేసుకున్నాయో పరిశీలించడం. తద్వారా నవల నాటకీకరింపబడి సినిమాగా రూపొందించడం అనే అంశాన్ని గుర్తించగలగడం.

2. నవలలోని వర్ణనలు, సంభాషణలుగా, దృశ్యాలుగా ఎలా మార్పులకి గురయ్యాయో గుర్తించడం. దీని వల్ల పాఠకుడు ప్రేక్షకుడిగా మారినప్పుడు పొందే రసస్థితిని అంచనావేయడం.
3. నవలలోగల ప్రారంభం, ముగింపులు, వివిధ సన్నివేశాల్ని కల్పించినప్పుడు చలనచిత్రాలుగా మారేటప్పుడు, ఆ క్రమాన్ని మార్పులు చేయడం వల్ల వచ్చే ప్రయోజనాల్ని విశ్లేషణ చేయడం.
4. సంప్రదాయ, ఆధునిక భావజాలలు గల నవలల్ని ఎంపిక చేసుకోవడం వల్ల నవల చిత్రాల్లోకి ఏ భావజాలం ఒదుగుతుందో గుర్తించే ప్రయత్నం చేయడం.
5. నవల చలనచిత్రంగా మారేటప్పుడు పాటించాల్సిన సూత్రాన్ని కనుగొనే ప్రయత్నం చేయడం మొదలైనవి. ఈ పరిశోధన లక్ష్యాలు.

పరిశోధనా పద్ధతి (Research methodology):

పరిశోధనలో అంతర్భాగంగా నాపరిశోధన పరిధిలోకి వచ్చిన నవలలను మరియు సినిమాలను సేకరించాను. వాటిపై వచ్చిన సమీక్షలను, విమర్శలను, వ్యాసాలను, గ్రంథాలను సేకరించాను. నవలను, దర్శకుడు ఏవిధంగా సినిమాగా మలిచాడో విశ్లేషణ చేశాను. ఈ పరిశోధన (Analytical Method) విశ్లేషణాత్మక పద్ధతిలో కొనసాగుతుంది.

నవల చలనచిత్రంగా మారినప్పుడు జరిగిన మార్పులను గుర్తించడానికి సినిమా స్క్రిప్ట్ సేకరించి తులనాత్మకంగా విశ్లేషించాను. *ఏకవీర* సినిమా స్క్రిప్ట్ లభించింది. *బలిపీఠం* సినిమా స్క్రిప్ట్ లభించలేదు. కాని దానిని రాసుకుని పరిశీలించాను. నవలలోని సంభాషణలు, వర్ణనలు సినిమాలో చాలా చోట్ల కనిపించాయి.

పూర్వపరిశోధనల సమీక్ష (Review of research):

ఏకవీర, బలిపీఠం నవలలపై పరిశోధనలు జరిగాయి. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో *"బలిపీఠం నవల–ఒక పరిశీలన" (1989)* అనే అంశంపై ఎం. అశోక్

పరిశోధన చేశారు. "*విశ్వనాథ సత్యనారాయణ ఏకవీర-ఒక పరిశీలన" (2007)* అనే అంశంపై పి. జయప్రకాశ్ రెడ్డి మద్రాసు విశ్వవిద్యాలయంలో పరిశోధన చేశారు. ఈ రెండు గ్రంథాలు నా పరిశోధన అంశానికి భిన్నమైనవి. ఇక విశ్వవిద్యాలయం డిగ్రీ కోసం కాకుండా సాహిత్య అధ్యయనం కోసం ఏకవీర సినిమా మీద వై. కామేశ్వరి "*ఏకవీర విశ్వనాథ కథన కౌశలం" (2010)* అనే గ్రంథం వెలువరించారు. ఇందులో ఏకవీర సినిమా వైఫల్యం చెందడానికి గల కారణాలను విశ్లేషించారు. ఇంతవరకు *ఏకవీర, బలిపీఠం*పై జరిగిన పరిశోధనలకు ప్రస్తుతం నేను తీసుకున్న అంశం భిన్నమైందని తెలుస్తుంది. నాకు తెలిసినంత వరకు సినిమా కోణంలో ఈ నవలలపై ఇంతవరకు పరిశోధన జరగలేదు. అందువలన నేను ఈ నవలలను అధ్యయనానికి తీసుకున్నాను. వివిధ అంశాలుగా కొనసాగించిన ఈ పరిశోధన ఫలితాలను సంహావలోకనంలో చూడవచ్చు.

చివరగా **"సింహావలోకనం"** ఒక నవల సినిమాగా మారినప్పుడు రచనను అనుసరించి అనేక మార్పులు చేస్తారు. అప్పుడు ఆ నవల నాటక ప్రక్రియగా మారుతుంది. దీనిని శ్రవ్య నాటకం కంటే దృశ్య నాటకంగా మార్చవలసి ఉంటుంది. దీనినే తెరపై చూపించేటప్పుడు వర్ణనలు, సన్నివేశాలు, భాష, సామాన్యుడికి సైతం అర్థమయ్యేటట్లు రచన చేయాల్సి ఉంటుంది. అనంతమైన భావాల్ని అత్యంత చిన్న చిన్న సంభాషణలుగా పలికించవలసి ఉంటుంది. వర్ణన ప్రధానమైన నవలలను దృశ్య ప్రధానంగా మలిచేటప్పుడు అనేక అంశాలను పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. కావున ఈ రెండింటిని పరిశీలించడం వలన పాఠకుడు ప్రేక్షకుడు అయినప్పుడు పొందే రసానుభావస్థితిని గుర్తించవచ్చు. సినిమా స్క్రిప్ట్ నవలగా రూపుదిద్దుకుంటే శ్రవ్య రచనగా మారినప్పుడు ఉండే రసానుభావస్థితిని కూడా అంచనా వేసే అవకాశం ఉండవచ్చు. వీటివలన తెలుగు నాటకరంగంలో వచ్చిన పరిణామాలను అంచనా వేయడానికి ఈ పరిశోధన ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. అనుబంధంలో *ఏకవీర, బలిపీఠం* సినిమాల సన్నివేశ ఛాయా చిత్రాలను పొందుపరిచాను.

సంకేత పద వివరణ

అమ్మ– మంగమ్మాళ్

ఉద–ఉదయాన్ సేతుపతి

ఏ.త–ఏకవీర తండ్రి

కుట్టాన్– కుట్టాన్ సేతుపతి

గృహ–గృహయజమాని

జగ–జగదాంబ

డాక్టర్– డాక్టర్ రాధపతి

బ్రాహ్మ–బ్రాహ్మణ పండితుడు

ముద్దు– ముద్దుకృష్ణమనాయుడు

వీ.త–వీరభూపతి తండ్రి

వీరప్ప–వీరప్ప నాయకులు

వీర–వీరభూపతి

సీత–సీతాపతి

విషయ సూచిక

కృతజ్ఞతలు	i
ప్రవేశిక	ii
సంకేత పద వివరణ	ix

అధ్యాయం–1

నవల,సినిమా – స్వరూప స్వభావాలు

పుట:

1.0. పరిచయం	1
1.1. నవల–అర్థ వివరణ	2
1.2. పాశ్చాత్యులు– భారతీయుల నిర్వచనాలు	4
1.3. నవల–లక్షణాలు	6
1.4. నవల–వర్గీకరణ	**8**
1.4.1. సమాజం ప్రధానమైన నవలలు	10
1.4.2. వ్యక్తి ప్రధానమైన నవలలు	13
1.4.3. తాత్త్విక నవలలు	14
1.4.4. రాజకీయ నవలలు	14
1.4.5. చారిత్రక నవలలు	16
1.5. నవల – యుగవిభజన	**17**
1.5.1. ప్రారంభయుగం	18
1.5.2. అనువాద యుగం	21
1.5.3. వికాస యుగం	23
1.5.4. మనోవైజ్ఞానిక యుగం	25
1.5.5. సమకాలీన యుగం	27
1.6. ఏకవీర బలిపీఠం నవలల స్థానం	28
1.7. సినిమా–అర్థ వివరణ	30

1.8. సినిమా నిర్వచనాలు 31
1.9. ప్రపంచ సినిమా పరిచయం 33
1.10. భారతీయ సినిమా పరిచయం 36
1.11. తెలుగు సినిమా పరిచయం 41
1.12. తెలుగుసినిమాలు–వర్గీకరణ 44
1.12.1. పౌరాణిక సినిమాలు 45
1.12.2. జానపద సినిమాలు 46
1.12.3. చారిత్రక సినిమాలు 47
1.12.4. సాంఘిక సినిమాలు 49
1.12.4.1. హాస్యకథా సినిమాలు 51
1.12.4.2. కళాత్మక సినిమాలు 53
1.12.4.3. చైతన్య సినిమాలు 54
1.12.4.4. ప్రేమకథా సినిమాలు 55
1.13. సినిమాలుగా మారిన తెలుగు నవలలు 57
1.14. తెలుగు సినిమాల్లో ఏకవీర, బలిపీఠం స్థానం 66

అధ్యాయం–2

నవల–నాటకం–సినిమా భేద సాదృశ్యాలు

2.1. నాటకం 69
2.2. నాటకం నిర్వచనాలు 69
2.3. తెలుగు నాటక రంగ చరిత్ర పరిచయం 72
2.4. సినిమాలుగా మారిన తెలుగు నాటకాలు 78
2.5. నాటకీయత– భిన్న అభిప్రాయాలు 80
2.6. నాటకాలు– వర్గీకరణ 82
2.6.1. పౌరాణిక నాటకాలు 82
2.6.2. చారిత్రక నాటకాలు 83

2.6.3. జాతీయోద్యమ నాటకాలు 85
2.6.4. సాంఘిక నాటకాలు 86
2.7. నవల-నాటకానికి భేదాలు పట్టిక 89
2.8. నాటకం-సినిమా భేదాలు పట్టిక 92
2.9. నవల-సినిమా భేదాలు పట్టిక 93
2.10. నవల-నాటకం-సినిమా భేదాలు పట్టిక 95
2.11. నాటకం-సినిమా సాదృశ్యాలు పట్టిక 97
2.12. ఏకవీర నవల, సినిమా కథా సూత్రత 98
2.13. బలిపీఠం నవల, సినిమా కథా సూత్రత 100
2.14. ఏకవీర, బలిపీఠం సామాజిక అంశాల సమన్వయం 101
2.15. ఏకవీర, బలిపీఠం నవల నేపథ్యం 105

అధ్యాయం-3

సినిమాలుగా *ఏకవీర, బలిపీఠం* నవలలు పాత్రచిత్రణ

3.1. పాత్ర-అర్థ వివరణ 109
3.2. పాత్రచిత్రణ నిర్వచనాలు 110
3.3.ఏకవీర నవల, సినిమాలో పాత్రచిత్రణ-మార్పుచేర్పులు 114
3.3.1. కుట్టాన్ సేతుపతి 115
3.3.2. వీరభూపతి 120
3.3.3. ఏకవీర 124
3.3.4. మీనాక్షి 127
3.3.5. తిరుమల నాయకుడు 130
3.3.6. ఉదయాన్ సేతుపతి 131
3.3.7. ఏకవీర తండ్రి 133
3.3.8. భట్టు 135
3.3.9. అమృతం 136

3.3.10. వీరభూపతి తండ్రి 138

3.4. బలిపీఠం నవల, సినిమాలో పాత్రచిత్రణ–మార్పుచేర్పులు 139

3.4.1. భాస్కర్ 139

3.4.2. అరుణ 143

3.4.3. తార 147

3.4.4. అమల 150

3.4.5. జేమ్స్ 153

3.4.6. మహర్షి 154

3.4.7. డాక్టర్ రాధపతి 156

3.4.8. రామనాధం 159

3.4.9. జగదాంబ 160

అధ్యాయం–4

సినిమాలుగా *ఏకవీర, బలిపీఠం* నవలా ఇతివృత్తాలు–సంభాషణా నైపుణ్యం

4.1. ఇతివృత్తం 163

4.2. పాశ్చాత్యులు–భారతీయల నిర్వచనాలు 164

4.3. ఏకవీర నవల ఇతివృత్తం 166

4.4 ఏకవీర సినిమా ఇతివృత్తం 166

4.5. ఏకవీర ఇతివృత్తాలు– మార్పుచేర్పులు 167

4.6. బలిపీఠం నవల ఇతివృత్తం 173

4.7. బలిపీఠం సినిమా ఇతివృత్తం 174

4.8. బలిపీఠం ఇతివృత్తాలు– మార్పుచేర్పులు 175

4.9. సంభాషణ 179

4.10. సంభాషణ నిర్వచనాలు 180

4.11. నాటక సంభాషణ లక్షణాలు 182

4.12. సంభాషణలు–విభజన 185

4.12.1. ప్రేమ సంభాషణలు 186

4.12.2. సెంటిమెంటల్ సంభాషణలు 187

4.12.3. హాస్య సంభాషణలు 188

4.12.4. స్వ సంభాషణలు 189

4.12.5. వ్యంగ్య సంభాషణలు 190

4.12.6. భావగర్భిత సంభాషణలు 190

4.12.7. ప్రభోదాత్మక సంభాషణలు 190

4.12.8. నిర్వచనాత్మక సంభాషణలు 191

4.12.9. వేదాంత సంభాషణలు 191

4.12.10. తార్కిక సంభాషణలు 191

4.12.11. వర్ణనాత్మక–కవితాత్మక–ప్రతీకాత్మక సంభాషణలు 192

4.12.12. రాజకీయ సంభాషణలు 192

4.13. ఏకవీర నవల, సినిమా సంభాషణలు–మార్పుచేర్పులు. 193

4.13.1. ఏకవీర నవల–సినిమా ప్రారంభం 193

4.13.2. కుట్టాన్– మీనాక్షి సంభాషణలు 197

4.13.3. వీరభూపతి–ఏకవీర సంభాషణలు 201

4.13.4. కుట్టాన్–ఉదయాన్ సేతుపతి సంభాషణలు 205

4.13.5. వీరభూపతి–వీరభూపతి తండ్రి సంభాషణలు 210

4.13.6. నవల–సినిమా ముగింపు సంభాషణలు 215

4.13.7. సినిమాలో మాత్రమే ఉన్న సంభాషణలు 222

4.14. బలిపీఠం నవల, సినిమాలో సంభాషణలు–మార్పుచేర్పులు 223

4.14.1. బలిపీఠం నవల–సినిమా ప్రారంభం 223

4.14.2. భాస్కర్–అరుణ సంభాషణలు 225

4.14.3. భాస్కర్–తార సంభాషణలు 232
4.14.4. భాస్కర్– సీతమ్మ సంభాషణలు 236
4.14.5. అరుణ–జగదాంబ సంభాషణలు 240
4.14.6. నవల– సినిమా ముగింపు 244

అధ్యాయం–5

ఏకవీర, బలిపీఠం నవలలు–చలనచిత్ర శిల్పం

5.1. శిల్పం–అర్థ వివరణ 249
5.2.శిల్పం–నిర్వచనాలు 251
5.3. నవల కథాకథన దృష్టి కోణం 254
5.4. సినిమా కథాకథన దృష్టి కోణం 256
5.5. ఏకవీర నవల దృష్టి కోణం 258
5.6. బలిపీఠం నవల దృష్టికోణం 261
5.7. సినిమా శిల్పం 264
5.8. ఏకవీర, బలిపీఠం సినిమాలు–శిల్పం 265
5.8.1. కథాశిల్పం 265
5.8.2. పాత్రచిత్రణ శిల్పం 268
5.8.3. సంఘటనా శిల్పం 268
5.8.4. సంఘర్షణ శిల్పం 270
5.8.5. సన్నివేశకల్పనా శిల్పం 272
5.8.6. సంభాషణ రచనా శిల్పం 276
5.8.7. నేపథ్య శిల్పం 277
5.8.8. అభినయ శిల్పం 280
5.8.8.1. ఆంగికాభినయం 281
5.8.8.2. వాచికాభినయం 282

5.8.8.3. ఆహార్యాభినయం 284

5.8.8.4. సాత్వికాభినయం 286

5.8.9. శీర్షికా శిల్పం 288

5.8.10. నామకరణ శిల్పం 289

5.8.11. ప్రతీకాత్మక శిల్పం 290

5.8.12. కథన శిల్పం 291

5.8.13. శైలి శిల్పం 292

5.8.14. పాటలు–సంగీత శిల్పం 294

5.8.15. దృశ్య శిల్పం 301

5.9. ముగింపు 304

సింహావలోకనం **305**

అనుబంధం (ఏకవీర, బలిపీఠం సినిమా ఛాయాచిత్రాలు) **311**

ఉపయుక్త గ్రంథసూచి **324**

మొదటి అధ్యాయం
నవల, సినిమా స్వరూప
స్వభావాలు

రెండవ అధ్యాయం
నవల, నాటకం, సినిమా
భేద సాదృశ్యాలు


మూడవ అధ్యాయం
సినిమాలుగా ఏకవీర,
బలిపీఠం నవలలు-పాత్రచిత్రణ

నాలుగవ అధ్యాయం
సినిమాలుగా ఏకవీర, బలిపీఠం
నవలా ఇతివృత్తాలు–సంభాషణా
నైపుణ్యం

నాలుగవ అధ్యాయం
సినిమాలుగా ఏకవీర, బలిపీఠం
నవలా ఇతివృత్తాలు-సంభాషణా
నైపుణ్యం

ఐదవ అధ్యాయం
ఏకవీర, బలిపీఠం నవలలు-
చలనచిత్ర శిల్పం


సింహావలోకనం

మొదటి అధ్యాయం

నవల, సినిమా – స్వరూప స్వభావాలు

1.0. పరిచయం

తెలుగు సాహిత్యానికి సుదీర్ఘమైన చరిత్ర ఉంది. అధ్యయన సౌలభ్యం కోసం సాహిత్యాన్ని ప్రాచీన, ఆధునిక అని రెండు భాగాలుగా విభజించవచ్చు. నాటి నుండి నేటి వరకు సాహిత్యం అనేకమైన మార్పులకు, నూతన ఆలోచనలకు, భిన్న భావాలకు నిలయంగా ముందుకు సాగింది. ఈ సాహిత్యం మొదటగా మౌఖికంగా జానపదుల నోటిలో నిక్షిప్తమై కాలం వెళ్ళదీస్తూ వచ్చింది. తరువాత శిలాసనాల ద్వారా ప్రజలకు లిఖిత రూపంలో కనిపించింది. అలా ప్రారంభమైన తెలుగు సాహితీప్రస్థానం నన్నయ కాలానికి ఒక కావ్య రూపం దాల్చింది. నన్నయ్య నుండి నేటికి వరకు ఉన్న కాలాన్ని చూస్తే సాహిత్యం భిన్న ఉద్యమాల రూపంలో, మరిన్ని వాదాల రూపంలో, ఇంకొన్ని ప్రక్రియల రూపంలో ప్రజల ముందుకు వచ్చింది. ప్రాచీన సాహిత్యంలో సింహభాగం రాజులను, సంస్థానాలను, ఆశ్రయించి సాగినట్లుగా తెలుస్తుంది. ఈ సాహిత్యంలో సామాన్యుడు దాదాపుగా కనిపించలేదనే చెప్పాలి. ఇలా రాయలకాలం వచ్చేసరికి కవులు ఒకే మూసలో ప్రబంధాలు రాయడం ప్రారంభించారు. ఇందులో శృంగార రసానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం వలన చాలా వరకు మిగతా అంశాలు మరుగునపడ్డాయి. తరువాత కాలంలో సాహిత్యంలో మార్పులు రావడానికి ఈ నేపథ్యమే వేదికైంది. 18వ. శతాబ్దం వచ్చేసరికి ప్రపంచ వ్యాప్తంగా నూతన భావాలు వ్యాప్తిలోకి వచ్చాయి. ముఖ్యంగా పారిశ్రామిక విప్లవం కారణంగా వస్తువుల ఉత్పత్తి పెరిగింది. నూతన వస్తువులు మార్కెట్లోకి ప్రవేశించాయి. ఈ క్రమంలో పాశ్చాత్య దేశాలవారు తయారు చేసిన వస్తువులను అమ్ముకోవడానికి, వస్తువుల తయారీకి కావలసిన ముడిసరుకు కోసం ఇతర దేశాలపై ఆధారపడి క్రమంగా వాటిని ఆక్రమించుకున్నారు.

తదనంతర కాలంలో వారి అవసరాల కోసం క్రైస్తవ మిషనరీలు ప్రారంభించి ఆంగ్ల విద్యా విధానాన్ని ప్రవేశపెట్టారు. తద్వారా భారతదేశంలో అచ్చుయంత్రం సహాయంతో

ముద్రణ, కాగితం అందుబాటులోకి వచ్చింది. ఆంగ్ల విద్యను అభ్యసించిన భారతీయుల్లో ఇది కొందరికి ఉపాధి అవకాశాలను కల్పిస్తే, మరి కొందరికి ఆంగ్ల విద్య ప్రపంచ సాహిత్యాన్ని ప్రజల ముందుకు తెచ్చింది. అప్పటికే ఆంగ్ల సాహిత్యంలో ఉన్న భిన్న ప్రక్రియలు తెలుగు వారిని ఆకట్టుకున్నాయి. ప్రబంధ సాహిత్యం రుచించని కవులకు, ఆంగ్లసాహిత్యంలోని నవల వచన రూపంలో ఉండి, నూతనంగా ఆలోచింపజేసింది. పెద్దగా పాండిత్యం అవసరం లేకుండా, వ్యాకరణ నియమాల ప్రస్తావన రాకుండా ఉండే నవలవైపు విద్యావంతులైన యువతీయువకులు మొగ్గుచూపారు. ఈ క్రమంలో ఆంగ్ల సాహిత్య ప్రభావంతో తెలుగు నవల ఉద్భవించింది.

నవల ఆధునిక సాహిత్య ప్రక్రియ్యల్లో ఒకటి. సాధారణంగా కల్పనలతో కూడిన నవల విశాలమైన పరిధితో, సుదీర్ఘమైన వర్ణనలతో మానవ జీవితాన్ని చిత్రించే ప్రయత్నం చేస్తుంది. నవలకు వస్తువు మానవ జీవితమే అని చెప్పవచ్చు. ఇది మధ్యతరగతి ప్రజలు తమకు తాము సృష్టించుకున్న ప్రక్రియగా భావించవచ్చు. నవలకు వివిధ భాషల్లో ఉన్న పేర్లను, నైఘంటుక అర్థాలను, సాహితీవేత్తలు ఇచ్చిన నిర్వచనాలు, నవలా సాహిత్య ప్రస్థానాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది.

1.1 నవల–అర్థ వివరణ

నావెల్ (novel) అనే ఆంగ్ల పదానికి సమానార్థకంగా తెలుగులో నవల అనే పదాన్ని ఉపయోగిస్తున్నారు. నిఘంటువులు *ఆడుది, ఇంతి*[1]*, స్త్రీ, మహిళా, ఒక విధమైన గద్యకథా రచన*[2] *అంటూ నవలను సూచించాయి. దీనితో పాటు ఆంగ్లంలో 'A fiction story of book length. New and unusual.*[3] *నవలను బ్రౌన్ lady, madam, a women*[4] అనే అర్థాల్లో ఉపయోగించారు. నైఘంటుక అర్థాలను పరిశీలిస్తే నవల వచన రూపంలో

---

[1] శబ్దరత్నాకరము: పుట:497:2012

[2] తెలుగు–తెలుగు నిఘంటువు:పుట.555:2011

[3] Oxford English mini Dictionary: పుట. 376:2012

[4] బ్రౌణ్య తెలుగు– ఇంగ్లీష్ నిఘంటువు:పుట– 503:1999

కల్పనలతో కూడి, కొత్తదైన ఆలోచనలతో నిండిన కథా రచనగా భావించే అవకాశం ఉంది.

'లాటిను భాషలోని novella (feminine) లేకా novellus (masculine) అను పదం నుండి నవల అనే ఈ పదం జనించింది. దీన్నే ఫ్రెంచి భాషలో novella అంటారు[5]*. నవలను లాటిన్ భాషలో నోవిలోస్ (novellus) లేక నోవాస్ (novus) అని, ఫ్రెంచి భాషలో నోవా (nouveau) అని, ఇటాలియన్ భాషలో నోవెల్లా (novella) అని, ఇంగ్లీష్ భాషలో నోవెల్ (novel) అని వ్యవహరించారు.*[6] *ఇలా ప్రపంచంలో భిన్నమైన భాషల్లో పరిచయమైన నవల భారతీయభాషల్లో వివిధ పేర్లతో వెలుగులోకి వచ్చింది.*

'నవలను (novel) హిందీలో ఉపన్యాస్[7]*అనీ, కన్నడలో కాదంబరి*[8] *అనీ, బెంగాలీలో ఉపన్యాస అనీ, మరాఠిలో కాదంబరి అనీ, మలయాళంలో నోవెల్ అనీ, తమిళంలో నావల్ అనీ, నేపాలీలో ఉపన్యాసా అనీ, పంజాబిలో నావల అనీ, గుజరాతీలో నవలకథ అనీ వ్యవహరిస్తారు*[9]*. ఇలా వివిధ పేర్లతో పిలుస్తున్నా తెలుగులో మాత్రం నవల అనే పేరుతోనే ప్రాచుర్యం పొందింది.*

తెలుగు భాషలో నవల *'వచన ప్రబంధం'* అని పరిచయమైంది. నవల అనే పదాన్ని మొదటిసారిగా కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి ఉపయోగించారు. *"వీరేశలింగం పంతులు గారి 'రాజశేఖర చరిత్రను' గురించి విమర్శిస్తూ పీఠిక భాగంలో నవల అను పదమును సూచించి నాడు. నరహరి గోపాల కృష్ణమశెట్టి తన శ్రీరంగరాజు చరిత్ర 1872 ను నవీన ప్రబంధము అని, వీరేశలింగం పంతులు రాజశేఖరచరిత్ర (1878) ను వచన ప్రబంధము అని పేర్కొన్నారు.*[10] ఇలా నవల వివిధ పేర్లతో పాఠకులకు చేరువైంది. వచన రూపంలో ఉన్న ఈ ప్రక్రియను సామాన్య, మధ్యతరగతి పాఠకులు ఆదరించి వారి జీవితాలను నవలలో

---

[5] విశ్వనాథ నవలా శిల్పము:పుట-1:2007

[6]తెలుగు నవలా సాహిత్య వికాసము: పుట-4:1974

[7] తెలుగు- హింది నిఘంటువు: పుట-80:2004

[8] తెలుగు- కన్నడ నిఘంటువు: పుట-81:2004

[9] భారతీయ భాషల్లో నవలా ప్రక్రియ:పుట-4:1998

[10] తెలుగు సాహిత్య సమీక్ష, రెండవ సంపుటం:పుట-808:2003

చూసుకునే ప్రయత్నం చేశారు. ఇలా తెలుగులో తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పర్చుకుంది.

1.2. పాశ్చాత్యులు–భారతీయుల నిర్వచనాలు

నిర్వచనం అనేది ప్రక్రియ గురించి అధ్యయనం చేయడానికి ఎంతగానో ఉపయోగ పడుతుంది. ఈక్రమంలో నవలను నిర్వచించడానికి సాహితీవేత్తలు అనేకమంది ప్రయత్నించారు. మొదలి నాగభూషణ శర్మ '***తెలుగు నవలా వికాసం***' లో పాశ్చాత్య పండితులు నవలకు ఇచ్చిన నిర్వచనాలను పొందుపరిచారు అవి.

1."యదార్థ జీవితాన్ని యదార్థ దృష్టితో అధ్యయనం చేసి దానిని గద్య రూపంలో వ్యక్తం చేసేదే నవల –రిచర్డ్ క్రాస్.

2. నవల అన్నది కేవలం గద్యాత్మకమైన కాల్పనిక కథకాదు. అది మానవుడి జీవితాన్ని గురించిన పరిపూర్ణ మానవ చేష్టలను గురించి గద్య రూపంలో చెప్పబడిన వ్యాఖ్యానం. –రాల్ఫక్స్

3. సజీవమైన జగత్తులో పరిచయం చేసే కళాకృతి నవల. చాలా విధాల ఈజగత్తును మన చుట్టూ ఉన్నా ప్రపంచాన్ని పోలి ఉంటుంది. –లార్డ్ డేవిడ్ సెసిల్ [11]

ఇలా పాశ్చాత్యులు మానవుడిని కేంద్రంగా చేసుకొని నవలను నిర్వచించే ప్రయత్నం చేశారు. రిచార్డ్ క్రాస్ నిర్వచనం ప్రకారం మానవుడి జీవితాన్ని యదార్థంగా అధ్యయనం చేసి గద్య రూపంలో చిత్రించడానికి నవల ఉపయోగపడిందని తెలుస్తుంది. ఈయన అభిప్రాయం ప్రకారం యదార్థాన్ని మానవుని జీవితానికి అనువర్తింపచేయడంలో నవల ఎంతగానో దోహదపడింది. మానవుల గురించిన పరిపూర్ణమైన అవగాహన కలిగి గద్యరూపంలో అతడిని గురించి చిత్రీకరించి వ్యాఖ్యానించేది నవలని రాల్ఫక్స్ అభిప్రాయపడ్డారు. వీరిలో రిచార్డ్ క్రాస్ ఇచ్చిన నిర్వచనం ప్రకారం నవల యదార్థ జీవితానికి సంబంధించింది. ఇందులో మానవుని జీవితాన్ని చిత్రిస్తూ కాల్పనికతతో నిండి ఉంటుందని తెలుస్తుంది. ఇలా పాశ్చాత్యులు నవలను

[11] తెలుగు నవలా వికాసం:పుట–2–3:1971

నిర్వచించే ప్రయత్నం చేశారు. నవలపై భారతీయులకున్న అభిప్రాయాలు చూద్దాం.

భారతీయుల నిర్వచనాలు

1. *"సాంఘిక జీవితానికి ప్రతిబింబంగా వ్యక్తుల జీవిత గమనాన్ని చిత్రిస్తూ జనుల ఆచార వ్యవహారాలను వ్యక్తీకరించే గద్య ప్రబంధం నవల" –మొదలి నాగభూషణ శర్మ*[12]
2. *"రచన కాలమందలి వాస్తవికములగు జీవితాచార వ్యవహారములను చిత్రించునది నవల" – బి. వి. కుటుంబ రావు*[13].
3. *"యదార్థ జీవితముల వాస్తవిక చిత్రణము గల గద్య రూప కథా సాహిత్యము నవల" –పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు*[14]
4. *"వ్యక్తుల జీవితాన్ని ప్రధానంగా తీసుకొని సామాజిక జీవితాన్ని స్ఫురింపజేసే సాహిత్య ప్రక్రియ నవల" –ఆర్. యస్. సుదర్శనం*[15]
5. *"నవల సమకాలీన జీవిత వాస్తవికత మీద ఆధారపడ్డ కల్పనాత్మక వచన సాహిత్య ప్రక్రియ. –వల్లంపాటి వెంకట సుబ్బయ్య*[16]

పై నిర్వచనాలను పరిశీలిస్తే నాగభూషణ శర్మ, కుటుంబరావు ఇరువురి నిర్వచనాలు నవలకు చాలా దగ్గరగా ఉన్నాయి. ఇద్దరి అభిప్రాయాల్లో మానవుల జీవిత ఆచార వ్యవహారాలు ప్రధానంగా చేసుకొని నవల ముందుకు సాగిందని వారు పేర్కొన్నారు. అయితే నాగభూషణ శర్మ మానవుని సాంఘిక జీవితాన్ని ఆధారంగా చేసుకొని నవలపై అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు నవలను యదార్థ జీవితాన్ని చిత్రించు కథగా భావించారు. వీరి అభిప్రాయాలు పాశ్చాత్యుల నిర్వచనాలకు దగ్గరగా ఉన్నాయి. ఆర్.

[12] తెలుగు నవలా వికాసం:పుట–20:1971

[13] తెలుగు నవలా పరిణామము, ప్రథమ సంపుటం:పుట–102:1971

[14] తెలుగు నవలా సాహిత్య వికాసము: పుట–3:1974

[15] తెలుగు సాహిత్య సమీక్ష, రెండవ సంపుటం:పుట–809:2003

[16] నవలా శిల్పం:పుట–13:1989

యస్. సుదర్శనం నవల మానవుని జీవితాన్ని సామాజిక కేంద్రంగా చేసుకొని చిత్రిస్తుందని అభిప్రాయపడ్డారు. వల్లంపాటి వెంకటసుబ్బయ్య కల్పనలతో కూడిన సమకాలీన జీవితాన్ని చిత్రించేది నవల అని భావించారు. పై నిర్వచనాల ద్వారా మానవ జీవితాన్ని యదార్థంగా చిత్రించేది నవల అని, అందులో సాంఘిక కోణం, కల్పనలు ఉండాలనేది స్పష్టమౌతుంది. సంఘంలోని వ్యక్తుల ఆచార వ్యవహారాలు సంస్కృతీ, సాంప్రదాయాలు మొదలగునవి నవలలో యధార్థముగా చిత్రించుటకు ఎక్కువగా ఉపయోగపడినట్లు పై నిర్వచనాలను బట్టి తెలుస్తుంది.

1.3. నవల–లక్షణాలు

నవల గురించి చెప్పుతూ జి.వి సుబ్రహ్మణ్యం గారు *'నవలకు వాస్తవికత, కాల్పనికత, ఊహా కల్పనా చమత్కారం, సమాహార స్వభావం అనే నలుగు అంశాలు తప్పకుండా ఉండవలసిన మౌలిక లక్షణాలు.*[17] అంటారు. సాధారణంగా సాహిత్యంలో ఏ ప్రక్రియకైన మొదట ఒక లక్ష్యం ఉంటుంది. లక్ష్యాన్ని చేరే క్రమంలో ఆయా రంగంలో నిష్ణాతులైన సాహితీవేత్తలు ఆ ప్రక్రియకు లేదా, ఆ అంశానికి కొన్ని లక్షణాలను నియమించుకుంటారు. ఈ నియమాలనే మనం సాహిత్యంలో లక్షణాలు అనుకుంటున్నాం. ఈ నియమాలు లేదా లక్షణాల ఆధారంగానే ఆ ప్రక్రియ ఎన్నుకున్న లక్ష్యాన్ని చేరుకుంటుంది. ఇటువంటి లక్షణాలనే నవలా ప్రక్రియకు ఆయా సాహితీవేత్తలు నిర్ణయించారు. ఈ లక్షణాలను మెదలి నాగభూషణశర్మ '*తెలుగు నవలా వికాసం*' గ్రంథంలో పొందుపరిచారు అవి.

- *నవల గద్య కావ్యం.*
- *యుగచిత్రణే దీనికి ప్రప్రథమ ధ్యేయం. అంటే సమకాలీన సమాజ మానవ జీవితాల చిత్రణే దీని లక్ష్యం.*
- *సహజమైన, స్వాభావికమైన శైలి దీనికి ప్రాణం*
- *సర్వజీవిత విధానానికి వ్యాపకమైన, విస్తృతమైన విధానం ఇందులో ఉన్నది.*

---

[17] సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు:427:2005

- *ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సర్వవిషయాల మీద రచయిత వ్యాఖ్యానానికి ఇందులో ఆస్కారం ఉన్నది.*
- *కాల్పానిక కథా సాహిత్యానికి సరళమైన స్వాభావికమైన రూపం నవల.*
- *వ్యక్తుల కార్యాలు, చరిత్ర ఇందులో సంఘటనకు బలం.*
- *నవల ప్రక్రియల్లో నాటకం, కావ్యం అధిక్షేపణ కావ్యం వంటి అన్ని ప్రక్రియల విధానాలు ఉపయుక్తం అవుతాయి.*
- *మనోరంజకతతో పాటు విజ్ఞాన సముపార్జనం కూడా ఇందులో సాధ్యం.*
- *యదార్థ జీవితంలోని సత్యం కన్న, నవలలోని సత్యం ఇంకా గాఢతరమైనది. యదార్థ జీవితంలోని అన్ని సత్యాలు ఇక్కడ సంభవం కాగల సత్యాలకు కూడా స్థానం ఉన్నది.*
- *వేదన, భావుకత ఈ రెండు నవలకు ప్రేరణ శక్తులు.*
- *ఒక వ్యక్తి జీవితాన్ని గురించి గానీ, జీవితంలో ఒక ముఖ్య భాగాన్ని గురించి గానీ, నవల చిత్రించడానికి ప్రయత్నిస్తుంది. ఇటీవల వచ్చిన చైతన్య స్రవంతి పద్ధతిలో రాయబడిన నవలల్లో ఒకే ఒక్క ముఖ్య సంఘటన ఉంటున్నది. కానీ ఆ సంఘటనకు పూర్వాపరాలు చిత్రించడంలో మనిషి మనసులోని అన్ని ఉద్వేగాలను వెలికి తీసుకుని రావడం వల్ల దానిని సంపూర్ణ జీవిత చిత్రణ గానే పరిగణించవచ్చు.*
- *వివరణాత్మక, వ్యాఖ్యానాత్మక, నాటకీయమైన శైలిలో ఒక్క దానిని గానీ, అన్నింటిని గానీ నవలలో ప్రయుక్తం చేయవచ్చును.*
- *జాగ్రత్ సుషుప్తావస్థలలోని సర్వ విషయాలను, ఉద్వేగాలను వెలికి తెచ్చి వర్ణించడానికి తగిన సాధనం నవల*[18]

పై నవలా లక్షణాలను పరిశీలిస్తే, ఇందులోనే నిర్వచనాలు కూడా అంతర్లీనంగా ఉన్నాయని అర్థమవుతుంది. అయితే తెలుగు నవలకు నాగభూషణ శర్మ వివరించిన

[18] తెలుగు నవలా వికాసం:పుట–5–6:1971

లక్షణాల్లో మొత్తం కాకపోయిన ఇందులో కొన్ని లక్షణాలైన నవలల్లో కనిపించే ఆస్కారం ఉంటుందని చెప్పవచ్చు. నవల వచన రూపంలో ఉండి, కల్పనలతో కూడిన, మానవుని జీవితాన్ని కేంద్రంగా చిత్రించిన సాహిత్య ప్రక్రియగా గ్రహించవచ్చు. మానవుని సంపూర్ణ జీవితాన్ని చిత్రించే అవకాశం ఎక్కువగా నవలలో ఉంది అనే అభిప్రాయం కలుగుతుంది. సమాజంతో మానవ జీవితం ఎంత ముడిపడి ఉందో సాహిత్యంతో అంతే ముడిపడి ఉంది. సమాజంలో ఎన్ని వైరుధ్యాలు ఉన్నాయో, సాహిత్యంలో అన్ని వైరుధ్యాలు ఉన్నాయి. సమాజ అధ్యయనాన్ని ఎన్ని భాగాలుగా విభజించారో, సాహిత్యాన్ని, సాహిత్య ప్రక్రియలను అన్ని భాగాలుగా, ఉప విభాగాలు విభజించారు. అందులో భాగంగా ఆధునిక సాహిత్యంలో ప్రక్రియా వైవిధ్యాన్ని విశ్లేషిస్తూ, నవల అధ్యయనాన్ని పేర్కొంటూ, నవలని వివిధ రకాలుగా వర్గీకరించారు అవి.

1.4. నవల– వర్గీకరణ

నవలను సాహిత్య అధ్యయన సౌలభ్యం కోసం ప్రధానంగా కొన్ని వర్గాలుగా విభజించవచ్చు. ఇలా చేయడం వల్ల అధ్యయనం సులభతరం కావడంతో పాటు, నవల ఏ వర్గ పాఠకులను ఉద్దేశించి రాశారో తెలుసుకునే వీలుంది. సాధారణంగా నవల మొత్తం ఒకే అంశాన్ని మాత్రమే కేంద్రంగా చేసుకుని నవలను చిత్రించడం దాదాపుగా అరుదుగా జరగవచ్చు. అయితే నవల భిన్న అంశాల కలయికగా ఉంటుంది. ప్రధానంగా ఉన్న అంశాన్ని పరిగణలోకి తీసుకుని నవలను విభజించే ప్రయత్నం చేసి ఉంటారు. ఆరుద్ర '*సమగ్రాంధ్ర సాహిత్యంలో*' నవలలను ఈ కింది విధంగా వర్గీకరించారు.

- *కేవల ప్రణయ నవలలు*
- *చారిత్రక నవలలు*
- *సాంఘిక నవలలు*
- *అపరాధ పరిశోధక నవలలు*
- *శాస్త్రవిషయక ప్రభోధక నవలలు*

పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు '*తెలుగు నవలా సాహిత్య వికాసం*'లో భాగాలుగా, ఉప విభాగాలుగా

నవలలను విభజించారు వాటిని కింద పొందుపరచడం జరిగింది.

- ***అపరాధ పరిశోధక నవలలు***
  1, చదువరుల బుద్ధి కుశలతను రేకెత్తించి చక్కని పరిష్కార మార్గమును నిర్దేశించి చూపునవి. వైజ్ఞానిక సంబంధమైన ఉత్తమ నవలలు ఈ కోవకు చెందినవి.
  2, మానసికోద్రేకములను విపరీతంగా రెచ్చగొట్టి మనుష్యులను తికమక పెట్టునవి ఇవి చౌకబారు నవలలు. ఇవి తిరిగి మూడు రకాలుగా విభజించవచ్చు అవి.
  - *దయ్యాల కథల నవలలు*
  - *చిక్కు ప్రశ్నలతో కూడిన కథల నవలలు*
  - *డిటెక్టివ్ నవలలు*
- ***సాంఘిక నవలలు***
  1, సంఘమందలి కుళ్ళును, అవినీతిని అక్రమ పరిస్థితులను ఎలుగెత్తి చాటి వానిని వ్యంగ్యస్ఫోరకంగా విమర్శించి అభ్యుదయ మార్గమును సూచించును.
  2, రచయిత తన కాలమున జరుగుతున్న సాంఘిక పరిస్థితులను యధాతథముగా చిత్రించి ఆ పరిస్థితులు మనకు అనుకూలంగా రూపుకట్టినట్లు చేయును.
- ***రాజకీయ నవలలు***
- ***చారిత్రక నవలలు***
  1, ఏదేని దేశ చరిత్రను లేదా అందలి ఒకానొక ప్రముఖ సంఘటనను ఆధారముగా తీసికొని వ్రాయు నవల.
  2, చరిత్రలో తెరమరుగున పడిపోయిన ప్రముఖ వ్యక్తులను గాని, లేదా వీరోచిత కృత్యములు, సహస కార్యములను నెరపిన వారిని గాని తీసుకొని వారి జీవితం తెరమరుగున పడిపోయిన విశేషములను ఆధారముగా గ్రహించి ఆ వ్యక్తుల చుట్టూ కథను మలచునట్టివి.
- ***పౌరాణిక నవలలు****. ఇలా భిన్న విధాలుగా నవల వర్గీకరణ కొనసాగింది.*

వల్లంపాటి వెంకటసుబ్బయ్య '*నవలాశిల్పం*' గ్రంథంలో నవలలను కింది విధంగా వర్గీకరించారు.

- *సమాజం ప్రధానమైన నవలలు*
- *వ్యక్తి ప్రధానమైన నవలలు*
- *తాత్త్విక నవలలు*
- *రాజకీయ నవలలు*
- *చారిత్రక నవలలు*

ఇలా నవలలను వర్గీకరించే ప్రయత్నం చేశారు. ఆరుద్ర ప్రధానంగా ఐదు భాగాలుగా నవలను విభజించే ప్రయత్నం చేశారు. ఇదే విధంగా ఆరుద్రకు దగ్గరగా పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు అధ్యయన విభజన చేస్తూనే, వాటిని మరిన్ని ఉపవిభాగాలుగా వర్గీకరించారు. వల్లంపాటి వెంకట సుబ్బయ్య ఐదు భాగాలుగా నవలను విభజించే ప్రయత్నం చేశారు. వల్లంపాటి వెంకటసుబ్బయ్య చేసిన నవలా వర్గీకరణనే ప్రస్తుత సిద్ధాంత వ్యాసంలో కూడా తీసుకోవడం జరుగుతున్నది. కారణం ఈ వర్గీకరణ హేతుబద్ధంగా ఉండటమే. ఇలా వచ్చిన నవలలు మధ్యతరగతి ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతర కాలంలో ఈ నవల ఆధారంగా సినిమాలు కూడా వచ్చాయంటే నవల ప్రజల్లో అంతగా వ్యాప్తి చెందింది. అందుకే భిన్న మనస్తత్వాలు, భిన్న మార్గాలున్న మనుషులు ఆధారంగా నవల ప్రక్రియ రావటం మొదలు పెట్టింది. అందుకే వల్లంపాటి కాలానికి, నవల పైన తెలిపిన వస్తువైవిధ్యంతో వచ్చిందనే చెప్పుకోవాలి.

1.4.1. సమాజం ప్రధానమైన నవలలు

సమాజం అనే పదానికి ఆంగ్లంలో Society అనే అర్థంలో ఉపయోగిస్తున్నారు. నిఘంటువుల ప్రకారం ఒక ప్రాంతంలోని ఆచారాలు కట్టుబాట్లు మొదలగువాటితో కూడిన ప్రజల వ్యవస్థ, సంఘం, సభ, ఏనుగు.[19] *'సంఘం అనే పదానికి జీవన ప్రయోజనం కోసం*

[19] తెలుగు–తెలుగు నిఘంటువు: పుట–1025:2011

కొంతమంది కలిసి ఏర్పడ్డ సమూహం, సమాజం[20] అనే నైఘంటుక అర్థాలను చూస్తే సమాజం, సంఘం దాదాపు దగ్గరగా ఒకే అర్థంతో ఉన్నట్లు తెలుస్తుంది. సమాజం ప్రధానమైన నవలలను, సాంఘిక నవలలు అనే ఆస్కారం ఉందనిపిస్తుంది. *'ఒక నవలలో సమాజ చిత్రణ ప్రధానంగానూ, ఇతర అంశాలు ఉండీలేనట్టుగానూ, లేదా అప్రధానంగానూ ఉన్నాయనుకుందాం. ఆ నవలను మనం సమాజ చిత్రణ ప్రధానమైన నవల అని వర్గీకరిస్తాం.*[21] వల్లంపాటి వెంకట సుబ్బయ్య అభిప్రాయం ప్రకారం ఈ నవలలు సమాజాన్ని కేంద్రంగా చేసుకుని, ఆనాటి సమాజంలో పరిస్థితులను, సామాజిక వ్యవస్థను, మూఢవిశ్వాసాలను, స్త్రీల స్థితిగతుల్ని, వారి జీవితాలను చిత్రించిన నవలగా పేర్కొన్నారు.

మానవుడు సంఘజీవి, సంఘంతో కలిసి జీవిస్తాడు. సంఘం కట్టుబాట్లు, ఆచారాలు వ్యవహారాలు మానవుని చుట్టూ అల్లుకుని ఉన్నాయి. తెలుగు నవలా రచయితలు సంఘంలోని సమస్యలైన వరకట్నం, జూదం, వ్యభిచారం, వితంతువివాహం, బాల్యవివాహాలు, కులాంతర, మతాంతర వివాహాలు, అంటరానితనం, దురాచారాలను ఆయా నవలల్లో రచయితలు చిత్రించే ప్రయత్నం చేశారు. ఈ నవలలు ఆనాటి సంఘంలోని అవినీతిని, కుళ్ళును, అంటరానితనాన్ని, నిరసిస్తూ ప్రజలను వీటిపట్ల అప్రమత్తంగా ఉండమని, హెచ్చరిస్తూ సమస్యలకు పరిష్కార మార్గాలను ఆయా నవలల్లో చూపించే ప్రయత్నం చేశారు.

సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలపై ఈ నవలలు అక్షర పోరాటం చేశాయి. *"ప్రస్తుత సంఘమందలి ఆచార వ్యవహారాలను గమనించి, అందలి లోటుపాటులను సవరించి సంస్కరణ పూర్వకమైన చక్కని భవిష్యత్తునుచూపు అపూర్వమైన సాహిత్య సాధనము సాంఘిక నవల*[22] *అని 'తెలుగునవలా సాహిత్యవికాసం' లో* పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సాంఘిక నవల సంఘంలోని లోపాలను సవరిస్తూ, మానవుడిని సంస్కరణ పూర్వకమైన మార్గంలో నడిపించే నవల అనే నిర్వచనాన్ని ఇచ్చారు. సాంఘిక

---

[20] తెలుగు–తెలుగు నిఘంటువు: పుట–1011:2011

[21] నవలా శిల్పం: పుట–99:1989

[22] నవలా సాహిత్య వికాసము:పుట–32:1974

అంశాలపై వెలువడి నవలలు ప్రజలను ఆలోచింపచేశాయి.

సమాజం సాహిత్యం రెండు ఒకదానికొకటి పరస్పరం అవినాభావ సంబంధం కలిగి ఉంటాయి. నవలా ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి దాదాపుగా అన్ని భాషల్లో సాధ్యమైనంత వాస్తవంగా సమాజాన్ని చిత్రించడానికి ప్రయత్నించారు. ఇందులో మధ్యతరగతి ప్రజల జీవితాన్ని చిత్రించారు. సాహిత్యంలో అంతకు ముందు కనిపించని పరిణామాలు, పరిస్థితులు నవల రావడంతో ప్రారంభమైంది. అంతవరకూ ఉన్న సాహిత్యంలో సామాన్యుడు తెరమరుగయ్యాడు. సంప్రదాయ పద్ధతుల్లోని విద్యావిధానాన్ని, కాలం చెల్లిన ప్రాచీన సాహిత్యాన్ని ప్రశ్నిస్తూ, కాలానుగుణంగా సాహిత్యంలో కూడా మార్పులు రావాలని ప్రజల ముందుకు వచ్చిన ప్రక్రియగా నవలను చెప్పవచ్చు. దీనికి నిదర్శనం కందుకూరి వీరేశలింగం రాసిన '*రాజశేఖర చరిత్ర'.* దీనిలో ఆరోజుల్లో సమాజంలోని మూఢవిశ్వాసాలను, బ్రాహ్మణ స్త్రీల స్థితిగతులను, వారి జీవితాలను, సమాజంలో పెద్దమనుషుల్లా చెలామణి అవుతున్న అవినీతి పరులను, బైరాగులను, ఇందులో చిత్రించారు. బ్రాహ్మణుల కుటుంబాల్లోని ఆర్థిక, సామాజిక, నైతిక, సాంఘిక జీవితాన్ని చూపించారు.

కందుకూరి వీరేశలింగం సమాజంలో పాతుకు పోయిన అవినీతిని, అక్రమాలను, వారి నవలల ద్వారా ప్రశ్నిస్తూ ప్రజలను చైతన్య వంతులను చేశారు. ఇలా సమాజంలోని సమస్యలను కేంద్రంగా చేసుకొని నవల ముందుకుసాగింది. తరువాత వచ్చే నవలలకు ఇది ఒక మార్గదర్శిగా పనిచేసింది. తదనంతరం వచ్చిన ఉన్నవ వారి '*మాలపల్లి'* నవలలో దళిత జీవితాన్ని సామాజిక జీవన స్థితిగతులను చిత్రించారు. నవల వెలువడిన కాలం నుండి దాదాపుగా 1920 వరకు ఇలాంటి ఇతివృత్తంతో వచ్చాయి. తర్వాత కాలంలో ఈ కోవలోకి కొడవటిగంటి కుటుంబరావు, గోపిచంద్, ఉప్పల లక్ష్మణరావు మొదలగువారు ప్రధానంగా కనిపిస్తారు. గోపిచంద్ *పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా, యమపాశం, చీగటిగదులు* నవలలు ఈకోవలోకి వస్తాయి. అదేవిధంగా దాశరథి రంగాచార్యులు రాసిన *చిల్లర దేవుళ్ళు*, మహీధర రామ్మోహనరావు రాసిన *శారద,* శ్రీకాంత్ రాసిన *దేవుళ్ళారా మీ పేరు ఏమిటి*,

జాతశ్రీ రాసిన *వెదురుపొదలు నినదించాయి*, చిరంజీవి రాసిన *చీమమనుషులు*, కె.కె. మీనన్ రాసిన *బాకీ బతుకులు* మొదలగు నవలలు ఈ కోవలోకే చెందుతాయి. ఈ నవలలన్నీ నాటి సమాజం కేంద్రంగా సాగుతూ సామాజిక సమస్యలను స్పృశించాయి. అందువల్ల వీటిని సామాజిక నవలలుగా భావించవచ్చు.

1.4.2. వ్యక్తి ప్రధానమైన నవలలు

మానవుడు నిరంతర అన్వేషి, తనకు కావాల్సింది పొందడానికి నిరంతరం సమాజం తోనో, మనస్సుతోనో, ఇతర భౌతిక శక్తులతోనే ఘర్షణకు దిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ క్రమంలో సహజంగా అతడు కొన్ని భావజాలాలకు లోను కావాల్సి ఉంటుంది. వాటిపై అతని స్పందన ఎలాగైనా ఉండవచ్చు. ఇలా మానిషి బహిర్గత, విషయాలతో పాటు అంతర్గత విషయాల్ని చిత్రించే క్రమంలో ఈ వ్యక్తి ప్రధానమైన నవలలు తెరమీదికి వచ్చాయని చెప్పవచ్చు.

నవలా సాహిత్యంలో వ్యక్తిని చిత్రించడమంటే, అతడు సామాజిక భావజాలలకు ఎలా ప్రతిస్పందిస్తున్నాడో, ఏ సామాజిక భావాలను ఆమోదిస్తున్నాడో, ఏ సామాజిక భావాలను తిరస్కరిస్తున్నాడో చిత్రించడం మాత్రమే[23]. నవలా సమాజాన్ని కేంద్రంగా చేసుకుని మానవుని జీవితాన్ని చిత్రించిన కాలంలో పాత్రచిత్రణలో మనిషి అంతర్గత సంఘర్షణ కనిపించే అవకాశం తక్కువగా ఉండేది. ఈ క్రమంలో ఫ్రాయిడ్ సిద్ధాంతాలు ప్రచారంలోకి రావడంతో సాహిత్యంలో నూతన ధోరణలు వెలుగులోకి వచ్చాయి. మనిషి, ఆత్మ, చేతనా, అచేతన భావాలు సాహిత్యాన్ని కొత్తకోణంలో చూపించాయి. ఇందులో ముఖ్యంగా వ్యక్తికి సమాజానికి, మనిషికి మనస్సుకు జరిగే ఘర్షణలు ప్రధానంగా చేసుకుని రచనలు వచ్చాయి.

వ్యక్తి సమాజంలోని ఆలోచనలకు, సంప్రదాయాలకు, ఆచారాలకు, కట్టుబాట్లకు ఏవిధంగా స్పందిస్తాడనేది ఈ నవలల్లో చిత్రించే ప్రయత్నం జరిగింది. వ్యక్తి కేంద్ర బిందువుగా, వ్యక్తిగత జీవితం నవల వస్తువుగా సాగిన నవలలు, ముఖ్యంగా మానసిక సంఘర్షణకు

[23] నవలా శిల్పం: పుట–101–102:1989

గురిఅవుతు వ్యక్తికి అతని ఆత్మకు మధ్య జరిగిన సంఘర్షణలను చిత్రించడం ఇందులో కనిపిస్తుంది. ఇలాంటి నవలలు తెలుగులో దాదాపుగా 1940 ప్రాంతం తర్వాతనే వచ్చాయని చెప్పవచ్చు. గోపిచంద్ రాసిన *అసమర్థుని జీవయాత్ర,* బుచ్చిబాబు రాసిన *చివరకు మిగిలేది,* రావిశాస్త్రి రాసిన *అల్పజీవి,* నవీన్ రాసిన *అంపశయ్య,* వినుకొండ నాగరాజు రాసిన *ఊబిలోదున్న.* మొదలగునవి వ్యక్తి ప్రధానమైన నవలలు. ఈ నవలల్లో ఆద్యాంతం వ్యక్తిని, అతడి మానసిక సంఘర్షణను కేంద్రంగా చేసుకొని ముందుకు సాగుతుంది.

1.4.3. తాత్త్విక నవలలు

తాత్త్వికం అనే పదానికి నిజమైన, యదార్థమైన[24] *అనే అర్థాన్ని సూచిస్తుంది. "తత్త్వశాస్త్రాన్ని భావవాదం, భౌతిక వాదం అని రెండు రకాలుగా భావించవచ్చు. భావవాదం మతచైతన్యానికి, అలౌకిత్వానికి, మోక్షానికి దారి తీస్తుంది. భౌతికవాదం వాస్తవికతను అర్థం చేసుకోవడానికి, మార్పుకు అవసరమైన రాజకీయ చైతన్యానికి దారితీస్తుంది.*[25] ఈ రకమైన నవలల్లో దైవత్వానికి, తత్వానికి చెందిన అంశాలను ప్రధానంగా తీసుకొని రచన చేశారు. ఈ తాత్త్విక నవలలను మళ్ళీ సంప్రదాయ తాత్త్వశాస్త్రం, ఆధునిక తత్త్వశాస్త్రం, అని రెండు రకాలుగా విభజించవచ్చు. సంప్రదాయ తత్వశాస్త్రాన్ని అనుసరించి రచనలు చేసిన వారిలో ప్రముఖులు విశ్వనాథ సత్యనారాయణ, నోరినరసింహ శాస్త్రి, తుమ్మలపల్లి రామలింగేశ్వర రావు, చివుకుల పురుషోత్తం మొదలైనవారు. ఈ కోవకు వచ్చే నవలలు. విశ్వనాథ *ఏకవీర, వేయిపడగలు*, ఆర్.యస్.సుదర్శనం *మళ్ళీవసంతం*, వడ్డెర *చండీదాస్ హిమజ్వాల* మొదలైనవి.

1.4.4. రాజకీయ నవలలు

*తాత్త్వి*కులు మనిషిని రాజకీయ జంతువు అన్నారు. రాజకీయాల నుండి మనిషిని వేరు చేయలేము. ఒకవేళ మనిషి దూరంగా ఉన్నా రాజకీయాలు మనిషి వెంటే ఉంటాయి.

---

[24] తెలుగు–తెలుగు నిఘంటువు:పుట.421:2011

[25] నవలాశిల్పం:పుట–106:1989

'రాజకీయ నవల రాజకీయ భావాలచేత, ఉద్యమాలచేత ప్రభావితమైన సమాజాన్ని, సమాజంలోని వ్యక్తుల్ని చిత్రిస్తుంది. రాజకీయ భావాలకు, ఉద్యమాలకు దేశకాలాలు ప్రస్ఫుటంగా ఉంటాయి కాబట్టి వాటి ప్రభావం రాజకీయ నవలలో కనిపిస్తుంది[26]. పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు తెలుగు నవలా సాహిత్యవికాసం గ్రంథంలో రాజకీయ నవల అనగా *"దేశమునందలి భిన్న వ్యక్తులు తమతమ ధర్మములను గమనించి, హక్కులను ప్రతిపాదించి ఆ హక్కులను సాధించుటకు ప్రజలలో ఉద్రేకములను రెచ్చగొట్టి తిరుగు బాటుకు పునాది వేయుట లక్ష్యముగా గల కథాసంవిధానము రాజకీయ నవల.*[27] ఈ రాజకీయ నవలలు రాజ్యాధికారాన్ని పొందేందుకు చేయాల్సిన కృషిని తెలియజేస్తాయి.

తెలుగు నవలలపై రాజకీయ ప్రభావం ఎక్కువనే చెప్పాలి. ముఖ్యంగా భారత స్వాతంత్ర్య సమరంలో జాతీయత, రాజకీయ ఐక్యత మొదలగు అంశాల ఆధారంగా రాజకీయ స్ఫూర్తిని ప్రేరేపిస్తూ నవలలు రాశారు. ఈ నవలల్లో స్వాతంత్ర్యకాంక్ష బలంగా వినిపిస్తుంది. జాతీయనాయకుల పాత్రలు, స్వాతంత్ర్య సంగ్రామం, పరాయి పాలనపై వ్యతిరేకత మొదలగు అంశాలు ఈ నవలల్లో ప్రధానంగా కనిపిస్తాయి. ఆనాటి రాజకీయ పరిస్థితులు ఈ నవలల్లో చిత్రించే ప్రయత్నం చేశారు. తెలంగాణ రైతాంగ పోరాటం, నిజాం నిరంకుశ వైఖరిని ప్రతిఘటిస్తూ తెలంగాణ ప్రాంతంలో రాజకీయ నవలలు వచ్చాయి.

ప్రజలు తమ హక్కులను కాపాడుకోవడానికి రాజ్యానికి ఎదురు తిరగడం, వారి పోరాటపటిమ స్ఫూర్తి ఈ నవలల్లో కనబడుతుంది. ఇక తెలుగులో వేలూరి శివరామ శాస్త్రి రాసిన *ఓబయ్య*, ఉన్నవ లక్ష్మీనారాయణ రాసిన *మాలపల్లి*, ఉప్పల లక్ష్మణరావు రాసిన *అతడు–ఆమె*, దాశరథి రంగాచార్యులు రాసిన *మోదుగు పూలు*, వట్టికోట ఆళ్వారుస్వామి రాసిన *ప్రజలమనిషి* మొదలగు నవలల్లో రాజకీయ చైతన్యం స్పష్టంగా కనిపిస్తుంది. *మోదుగపూలు, చిల్లర దేవుళ్ళు, ప్రజల మనిషి* నవలల్లో రాజకీయ చైతన్యం స్పష్టంగా గోచరిస్తుంది. వీటిలో తెలంగాణా ప్రజలు కరుడుగట్టిన భూస్వామికి ఎదురుతిరిగి విజయం

---

[26] నవలాశిల్పం:పుట–112:1989

[27] నవలా సాహిత్య వికాసము:పుట–36:1974

సాధించడం వారి రాజకీయ చైతన్యానికి ప్రతీకగా చెప్పవచ్చు.

1.4.5. చారిత్రక నవలలు

'చరిత్ర సంబంధమైన, చరిత్ర సృష్టించిన, చరిత్రతో కూడిన[28]వాటిని చరిత్రాత్మకం అంటారు. 'చారిత్రక నవలలో వాస్తవికతకు బదులు చరిత్ర సత్య నిబద్ధత మొదటి లక్షణంగా ఉంటుంది.[29] అలాగే 'చారిత్రక నవలలో చరిత్ర ప్రథమ స్థానం వహిస్తుంది. గంభీరమైన పాత్రలు, ఉదాత్తమైన కథాకథనం, రచయిత తను స్వీకరించిన కాలానికి అనుగుణంగా చిత్రించే వాతావరణ కల్పన ఇవి చారిత్రక నవలకు ముఖ్య లక్ష్యణాలు.[30] 'చారిత్రక నవల అంటే ఏ నవలలో సంఘటనలు ఆ నవల వ్రాసే కాలం నాటి వెనుకటితరాలకు చెందివుందో అది చారిత్రక నవల అనవచ్చు[31].'సామాజిక చిత్రణ లేని రాజకీయ నవల ఉండదు. అలాగే రాజకీయాల చేత తీవ్రంగా ప్రభావితంకాని చరిత్ర ఉండదు. కాబట్టి ఒక నిర్దిష్ట చారిత్రక దశలో రాజకీయాల చేత ప్రభావితమైన సమాజాన్ని, సమాజంలోని వ్యక్తుల్ని చిత్రించే సాహిత్య ప్రక్రియగా చారిత్రక నవలను అభివర్ణించుకోవచ్చు[32].“ఇతివృత్తం పూర్తిగా చరిత్రకు సంబంధించినదై ఉండి, కొన్ని ముఖ్య సన్నివేశాలు విశిష్ట, కల్పిత లక్షణాలతో చారిత్రక సన్నివేశాలకు భంగం కలగకుండా పాత్రపోషణ చేసేదే చారిత్రాత్మక నవల.[33] అని చారిత్రక నవలలను నిర్వచించారు.

ఈ ప్రపంచానికి ఎన్నో యేళ్ళ చరిత్ర ఉంది. చరిత్ర పరిణామక్రమంలోనే మానవుడు అభివృద్ధి చెందాడు. చరిత్ర వర్తమానానికి మార్గదర్శి వంటిది. చరిత్రను విస్మరిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు. తెలుగు నవలాకారులు చారిత్రక సంఘటనల ఆధారంగా నవలలను రాశారు. ఇందులో జరిగిపోయిన విషయానికి కొంత కల్పనలు జోడించి, లభిస్తున్న

---

[28] తెలుగు–తెలుగు నిఘంటువు:పుట.316:2011

[29] సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు:512:2005

[30] సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు:514:2005

[31] తెలుగు నవలా వికాసం: :పుట–148:1971

[32] నవలాశిల్పం:పుట–112:1989

[33] నవలా సాహిత్య వికాసము:పుట–38:1974

ఆధారాలతో నిజమని గుర్తుచేయడం చారిత్రక నవలలో కనిపిస్తుంది. తెలుగు సాహిత్యానికి వెయ్యేళ్ళ చరిత్ర ఉంది. నన్నయ కాలంనుండి నిన్నటి వరకు వెలువడిన సాహిత్య చరిత్రను తెలుసుకోవడానికి మనకు గల ఆధారాలు శిలాశాసనాలు, సాహిత్యం, నాణేలు, చారిత్రక కట్టడాలు, తవ్వకాల్లో బయటపడిన ఆధారాలు చరిత్రను తెలుసుకోవడానికి ఎంతగానో ఉపకరిస్తాయి. సాహిత్య చరిత్ర ద్వారా ఆనాటి సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక, మత పరిస్థితులను, ప్రజల జీవన విధానాలు, భౌగోళిక అంశాలను తెలుసుకునే వీలుంది.

ఈ నవలలు రెండు రకాలుగా చెప్పవచ్చు. చరిత్రలోని సంఘటనలను, యుద్ధాలను, రాజనీతిని, పరిపాలనను ఆధారంగా చేసుకొని రాసిన నవలలు ఒక వర్గానికి చెందితే, చరిత్రలోని వ్యక్తులు, సమాజానికి చేసిన సేవను, వారి జీవితాన్ని ఆధారంగా చేసుకొని వచ్చిన నవలలు రెండవ వర్గానికి చెందినవిగా చెప్పవచ్చు. ఈ నవలల ద్వారా ఆనాటి చరిత్రను, ప్రజల స్థితిగతులను రాజకీయ పరిస్థితులను అంచనావేయవచ్చు. ఈ కోవలో ప్రధానంగా నోరి నరసింహశాస్త్రి రాసిన *నారాయణభట్టు*, *రుద్రమదేవి*, విశ్వనాథ రాసిన *ఏకవీర*, తెన్నేటి సూరి రాసిన *చెంఘీజ్ ఖాన్*, అడవిబాపిరాజు రాసిన *గోనగన్నారెడ్డి* మొదలగువాటిని చారిత్రక నవలలుగా భావిస్తున్నారు. ఇందులో నాటి చరిత్రను, వారి రాజనీతిని నిక్షిప్తం చేశారు. నవలా శిల్పం గ్రంథంలో తెలుగు నవలలను ఇంతవరకు విభజించారు.

ఇక్కడ నవలను ఇతివృత్తాన్ని ఆధారంగా చేసుకుని వర్గీకరించారని స్పష్టమవుతుంది. అయితే నవలలోని విషయాలన్నీ దాదాపు ఒకే అంశంపై ఆధారపడి నవల నడపడం సాధ్యం కాకపోవచ్చు. ఇతర సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలు కూడా ఆయా నవలల్లో ఉంటాయి. అయితే విషయ ప్రాధాన్యతను బట్టి వర్గీకరించడం సమంజసంగా ఉంటుంది. '*ఏకవీర*' నవలలో చారిత్రకాంశాలతో పాటు తాత్త్విక, మానసిక అంశాలు కూడా ఉన్నందున ఈ నవలను ఉభయ ప్రధాన నవలగా చెప్పుకోవచ్చు.

1.5. నవల – యుగవిభజన

తెలుగు నవలా సాహిత్యాన్ని అధ్యయనం చేయడం కొరకు అవి వచ్చిన కాలాన్ని, వాటి స్వరూప, స్వభావాలను కొన్ని యుగాలుగా సాహిత్య చరిత్రకారులు విభజించారు. ఈ నవలా యుగ విభజన అధ్యయనం వల్ల ఆ యుగంలో ఎక్కువగా ఎలాంటి నవలలు వచ్చాయి,

ఎందుకు ఆ నవలలు వచ్చాయి, సంఘంలో నాటి పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుస్తుంది. నాటి సమాజాన్ని ప్రభావితం చేసిన నవలల గురించి అంచనా వేసే వీలుకలుగుతుంది. తెలుగు నవలను ఐదు యుగాలుగా "తెలుగు నవలా వికాసం" గ్రంథంలో మొదలి నాగభూషణ శర్మ ఇలా విభజించడం జరిగింది. అవి.

1. ప్రారంభయుగం (1872-1900)
2. అనువాద యుగం (1900-1920)
3. వికాస యుగం (1920-1942)
4. మనోవైజ్ఞానిక యుగం (1943-1960)
5. సమకాలీన యుగం (1960-). [34]

పై నవలా యుగవిభజననే నేటికి చాలా మంది ప్రామాణికంగా తీసుకుంటున్నారు. చేశారు. ఇదే యుగవిభజను జి. నాగయ్య తెలుగు సాహిత్య సమీక్షలో కూడా కనబడుతుంది. అందువల్ల ఈ యుగవిభజననే ప్రస్తుత సిద్ధాంతవ్యాసంలో కూడా అనుసరించడం జరుగుతుంది.

1.5.1. ప్రారంభయుగం (1872-1900)

ఇది ఆంగ్లేయులు భారతదేశాన్ని పాలిస్తున్న కాలం నవలకు ప్రారంభదశ. ఈ కాలంలో రచయితలు ఎక్కువగా సమాజం మీద దృష్టి పెట్టి రచనలు చేశారు. వారు సమాజంలోని దురాచారాలను రూపుమాపాలని భావించారు. వ్యక్తి సంపూర్ణ జీవితాన్ని కథా వస్తువుగా తీసుకుని చిత్రించే ప్రయత్నం ఈ కాలంలో చేశారు. ఈ యుగంలో వచ్చిన రచనల్లో ఎక్కువ భాగం ఒకే మూసలో సాంఘిక సమస్యలు చిత్రించి ఉండటం చూడవచ్చు. ఈ కాలపు నవలలకు దాదాపుగా రెండు పేర్లు ఉండటం కనిపిస్తుంది. *శ్రీ రంగరాజ చరిత్రము లేదా సోనాబాయి పరిణయము. రాజశేఖర చరిత్రము లేదా వివేక చంద్రిక.* ఇలా నవలకు పేర్లు పెట్టడంలో ఉద్దేశం నవలను వ్యక్తి జీవిత చరిత్రగా భావించి ఉండవచ్చు. మరికొన్ని నవలలకు పేరు చివరన విజయం *'రామచంద్ర విజయము'* అని కనిపిస్తుంది. ఇలా నవల చివరలో

[34] తెలుగు నవలా వికాసం:పుట-41:1971

పెట్టడాన్ని బట్టి ఆ రోజుల్లో కథానాయకునికి విజయం జరగాలని భావించి కూడా ఉండవచ్చు. మొత్తం మీద ప్రారంభయుగంలో నవలా ప్రక్రియ ఒక ప్రయోగంగా మారిందని భావించే అవకాశం కనిపిస్తుంది.

సాహిత్య ప్రక్రియల్లో ముఖ్యంగా చెప్పదగిన ప్రక్రియ నవల. ఇది వచన రూపంలో ఉండటం, నూతన ఆలోచనలకు, ఆచార వ్యవహారాలకు తగ్గట్టు ఉండటంతో తెలుగువారు దీనిపై మక్కువ పెంచుకున్నారు. తెలుగు సాహిత్యంలో ఇలాంటి ప్రక్రియలు ఉండాలని భావించారు. ఇలా నవలా రచనకు బాటలు వేశారు. తెలుగులో ఏది మొదటి నవల అనే విషయంలో సాహిత్య విమర్శకుల మధ్య చర్చ ప్రారంభమైంది. *"బంగాళా ప్రజల ఆచారాలు తెలిపే నవల వ్రాసిన వారికి బహుమానం ఇస్తానని నాటి గవర్నర్ జనరలైన మేయోగారు బెంగాల్ గెజిట్ లో ప్రచురించారు*[35]. దీనిని చూసిన కర్నూల్ డిప్యూటి కలెక్టరుగా ఉన్న నరహరి గోపాలకృష్ణమశెట్టి శ్రీరంగరాజ చరిత్రను రాసి బహుమానం గెలుచుకున్నారు. దీనికే సోనాబాయి పరిణయం అని మరో పేరు కలదు. ఇదే విషయాన్ని జి. నాగయ్య 'తెలుగు సాహిత్య సమీక్ష'లో ప్రస్తావించారు. *"1872 లో లార్డ్ మేయో బెంగాల్ గెజిటెడ్ చేసిన ప్రకటన చూసి నరహరి గోపాలకృష్ణమ శెట్టి హిందువుల యాచారము తెలుపునట్టు నవీన ప్రబంధము రాయనెంచి సోనాబాయి పరిణయము అను నామాంతరము గల శ్రీ రంగరాజు చరిత్ర రచించినాడు*[36]. శ్రీరంగరాజ చరిత్రను మొదటి నవలగా మొదలి నాగభూషణ శర్మ, బి.వి. కుటుంబరావు అభిప్రాయపడ్డారు."నరహరి గోపాలకృష్ణమ శెట్టి గారి *శ్రీరంగరాజ చరిత్ర* ను తొలి తెలుగు నవల అనక తప్పదు[37]" అని మొదలి నాగభూషణశర్మ, బొడ్డపాటి వెంకట కుటుంబరావు పేర్కొన్నారు. దీనికంటే ముందు కొక్కండ వెంకటరత్నం 1867లో ప్రకటించిన *"మహాశ్వేత నవలే తెలుగులో మొదటి నవల అని ఆంధ్రవచన వాఙ్మయములో నిడదవోలు*

---

[35] తెలుగు నవల నూరు సంవత్సరాలు: పుట–6:1973

36 తెలుగు సాహిత్య సమీక్ష, రెండవ సంపుటం:పుట–809:2003

37 తెలుగు నవలా వికాసం:పుట–39:1971

వెంకటరావు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు[38].

"వీరేశలింగం పంతులుగారు 1878లో తమ వివేకవర్ధిని మాసపత్రిక యందు రాజశేఖర చరిత్రమును ధారావాహికగా ప్రచురించిరి. అంగ్లమునందలి ఆలివర్ గోల్డ్ స్మిత్ రాసిన '*ది వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్*' ఆధారముగా తెలుగుదేశమునందలి సాంఘిక జీవితమును చిత్రించుచు స్వతంత్రముగా సాగిన వచన ప్రబంధము అది. దానికి వివేకచంద్రిక యను నామాంతరముగూడ కలదు[39] అక్కిరాజు రమాపతిరావు, పుల్లాబొట్ల వెంకటేశ్వర్లు, ఆర్.ఎస్. సుదర్శనం మొదలైనవారు కందుకూరి వీరేశలింగం రాసిన రాజశేఖర చరిత్రను మొదటి నవలగా పేర్కొన్నారు.[40] అని జి. నాగయ్య వారి తెలుగు సాహిత్య సమీక్ష గ్రంథంలో ప్రస్తావించారు.

కందుకూరి వీరేశలింగం నవల వెలువడంతోనే మిగతా రచయితలకు రచనలు చెయ్యాలనే ఉత్సుకత ఏర్పడింది. వాటిని ప్రోత్సహించడం కోసం నవల పోటీలు ఏర్పడ్డాయి. అనంతరం నవలా రచన చేసేవారికి కందుకూరి వీరేశలింగం ఆద్యుడయ్యాడు. పనప్పాకము అనంతచార్యులు గారి '*మంజువాణీ విజయం*', ఖండవల్లి రామచంద్రుని '*ధర్మవతి విలాసము*', చిలకమర్తి లక్ష్మీనరసింహం '*రామచంద్ర విజయం*' మొదలైన నవలలు వెలువడ్డాయి. ఈ నవలా రచనలో దాదాపు ఆంగ్ల సాహత్య ప్రభావం కనబడుతుంది.

'1893 వ సంవత్సరంలో రాజమహేంద్రవరం నుంచి ప్రచురించబడ్డ '*చింతామణి*' అన్న సారస్వత మాసపత్రిక, తెలుగు సాహిత్య చరిత్రలో నవలల పోటిని మొదటిసారిగ నిర్వహించిన తొట్టతొలి పత్రిక ఇదే, ఈ మొదటి నవలల పోటికి మూడు నవలలు వచ్చినవి.[41] వాటిలో ఖండవల్లి రామచంద్రుడు వ్రాసిన '*ధర్మవతి విలాసము*' మొదటి బహుమానాన్ని, తల్లాప్రగడ సూర్యనారాయణ వ్రాసిన '*సంజీవరాయ చరిత్ర*' రెండో బహుమానాన్ని

---

[38] ఆంధ్ర వచన వాఙ్మయము:పుట–114:1977

39 తెలుగు సాహిత్య చరిత్ర:పుట–281

[40] తెలుగు సాహిత్య సమీక్ష, రెండవ సంపుటం:పుట–810:2003

[41] తెలుగు నవల నూరు సంవత్సరాలు: పుట–5:1973

అందుకున్నవి[42]. ఈ పత్రిక నవలా రచనను ప్రోత్సహించడం కోసం నవలల పోటీలను ప్రవేశపెట్టి, ప్రథమ, ద్వితీయ బహుమతులను ప్రదానం చేయడం వల్ల రచయితలకు చాలా వరకు ప్రోత్సహం లభించింది. తరువాతి కాలంలో ఇదే కోవలోకి మరిన్ని నవలలు చేరాయి. చిలకమర్తి వారి *'రామచంద్ర విజయము'* 1894 లో చింతామణి పత్రిక బహుమతిని పొందినది. అనంతరం సామాజిక, చారిత్రక అంశాలతో అనేక నవలలు వెలువడ్డాయి. ఈ కాలంలో వచ్చిన మరికొన్ని నవలలు రెంటాల సుబ్బారావు *'కేసరి విలాసము'* బులుసు పాపయ్యశాస్త్రి *'భాస్కర విలాసము'* మొదలగు నవలలు పేర్కొనదగినవి. మొత్తంగా ఈ కాలంలో నవల ప్రారంభంతో పాటు, నవల రచయితలకు బహుమతులు, నూతన రచయితలకు ప్రోత్సాహం లభించడంతో రచయితలు సామాజిక, చారిత్రక, కాల్పనిక అంశాలతో కూడిన నవలలు రాశారు. ఇవి ప్రజలను కొత్తపథంలోకి మళ్ళించాయి.

1.5.2. అనువాద యుగం (1900-1920)

'అనువాదం (Translation) అనేపదానికి మరో భాషలోకి మార్చడం, భాషాంతరీకరణ, తర్జుమా.[43] అర్థాలున్నాయి. ఒక భాషలో ఉన్న రచనను మరో భాషలోకి మార్చి రాయడాన్ని అనువాదం అనే అంటారు. ఇందులో అనువదించబడే భాషను ములభాష అని, ఏ భాషలోకి అనువదిస్తున్నామో దానిని లక్ష్య భాష అని అంటారు. అనువాదం అనేది మూడు విధాలుగా ఉంటుంది. అవి స్వేచ్ఛానువాదం, భావానువాదం, యథానువాదంగా చెప్పవచ్చు. ఒక భాషలోని సాహిత్య ప్రక్రియలను మరొక భాషలోకి అనువాదం చేసేప్పుడు వారి సంస్కృతికి, ఆచారవ్యహరాలకు అనుకూలంగా స్వల్పమైన మార్పులు చేసే అవకాశం ఉండవచ్చు. ఇక ఇతర భాషల్లో ఉన్న చారిత్రక, వైజ్ఞానిక గ్రంథాలు అనువాదం చేసే విషయంలో సహజంగా యథానువాదాన్ని చేస్తారు.

దేశరాజకీయాల్లో ఈ యుగం నూతన పంథాలో స్వాతంత్రోద్యమాన్ని ముందుకు

[42] తెలుగు నవలాను శీలనం:పుట-50:1990

[43] తెలుగు-తెలుగు నిఘంటువు :పుట-31:2011

తీసుకు వెళ్ళుతున్నది. అప్పటికే భారతీయులు పరాయి పాలనపై ద్వేషంతో ఉన్నారు. అతివాదులు ఉద్యమాల ద్వారా స్వాతంత్ర్యాన్ని సాధించే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇలాంటి కాలంలో ఆంగ్లవిద్యను అభ్యసించిన భారతీయులు నూతన భావాలతో స్వతంత్ర నవలా రచన చేస్తున్నారు. మరోవైపు పాశ్చాత్య విద్యను అభ్యసించిన భారతీయ, తెలుగు రచయితలు ఆంగ్ల నవలలను చదివి అందులోని సాహిత్యాన్ని, ప్రజలకు అందించడానికి వాటిని తెలుగులోనికి తర్జుమా చేయాలని సంకల్పించారు. దీనికి ఇతర కారణాలు కూడా లేకపోలేదు. అచ్చుయంత్రం, ముద్రణ ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. కాగితం కూడా సులువుగా లభ్యమైంది. తద్వారా నూతన రచయితలకు ప్రోత్సాహం లభించింది. ఈ కాలంలో బెంగాలీ నవలలు తెలుగులో ఎక్కువగా అనువదించారు. జాతీయోద్యమ ప్రభావంతో వెలువడిన ఇతర భాషల నవలలు తెలుగులో అనువాదం చేయడానికి రచయితలు ముందుకు వచ్చారు. మొదటగా బంకించంద్రచటర్జీ నవలలు తెలుగులో అనువాదం చేశారు. *"బంకించంద్ర నవలలను తెలుగులోనికి తెచ్చిన ప్రథముడు దొరస్వామయ్య. ఈయన 'కపాలకుండల' 1899 లోనే అనువదింపబడి ప్రకటింపబడ్డది. దీనిని తెలుగులో మొదట అనువాదం చేయబడిన నవలగా భావిస్తున్నారు. ఈయనే 1907లో 'ఆనందమఠం' తెలుగులోకి మొదటిసారిగా తర్జుమా చేశారు*[44] ఇలా ప్రారంభమైన ఈ అనువాద యుగం చివరి దశలో బెంగాలీ నవలలు విరివిగా తెలుగులోకి రావడం గమనించవచ్చు.

రమేష్ చంద్రదత్తు ఆంగ్లంలో రాసిన *'ది స్లేవ్ గర్ల్ ఆఫ్ ఆగ్రా'* నవలను *'మాధవీ కంకణము'* (1910) పేరుతో తల్లాప్రగడ సూర్యనారాయణ అనువదించారు. సర్ వాల్టన్ స్కాట్ *'ఐవాన్ హో' (1910)* నవలను కేతవరపు వెంకటశాస్త్రి అనువదించారు. *'మెడోస్ టేలర్'* రచన ఆధారంగా అక్కిరాజు ఉమాకాంతం *'టిప్పుసుల్తాన్'* నవలను అనువదించారు. ఈ కాలంలోనే చిలకమర్తి *'రాజస్థాన్ కథావళి'* అనువాదం చేశారు. ఇలా ఇతర భాషల నుండి తెలుగులోకి నవలలు అనువాదం అయ్యాయి. *"ప్రభాత్ కుమార్ మాహోపాధ్యాయ రాసిన*

---

[44] తెలుగు నవలా వికాసం:పుట–65:1971

బెంగాలీ నవలకు శివశంకర శాస్త్రి చేసిన స్వేచ్ఛానువాదము కుంకుమ భరణి విశిష్టమైనది[45] ఇంకా భోగరాజు వారి *'ఆంధ్ర రాష్ట్రము'* (1915), *'విమలాదేవి'* (1910), *'ధరణికోట'* (1917) నవలలు చారిత్రక అంశాలతో ముందుకు వచ్చాయి. ఇదే కాలంలో సాంఘిక నవలలుగా చెప్పదగినవి వెంకట పార్వతీశ కవుల *'మాతృమందిరం'* (1919), శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి *'స్మశానవాటిక'* (1917), చిలకమర్తి *వారి 'రాజరత్నము'* (1919), *'గణపతి'* (1920) నవలల్లో సామాజిక అంశాలు చర్చించారు. ఈ కాలంలోనే చారిత్రక నవల రచనకు బీజం వేయబడింది. ప్రజల్లో జాతీయ భావాల వ్యాప్తికి, స్వాతంత్ర్య కాంక్షను రగిలించడానికి నవలలు బాగా ఉపయోగపడ్డాయి. ఈ కాలంలో రచయితలు నవలలు రాయడానికి ఉత్సుకత చూపించారు. అనువాద నవలలే కాకుండా, స్వతంత్ర నవల రచనలు విరివిగా ప్రజల ముందకు వచ్చి, నవల సాహిత్య అభివృద్ధికి దోహదపడ్డాయి.

1.5.3. వికాస యుగం (1920–1942)

వికాసాన్ని 'వికసించడం, విరియడం, స్పష్టపరచడం, స్ఫుటంగా చూపడం, రుజు పద్ధతి, సరళ మార్గం, వక్ర పద్ధతి, సంతోషం, ఆకాశం, వృద్ధి.[46] అనే అర్థాల్లో ఉపయోగిస్తారు తెలుగు నవలా సాహిత్యానికి ఈ యుగం ఒక విధంగా స్వర్ణయుగం అనాలి. ఎందుకంటే నవలా సాహిత్యం భిన్నమైన భావాలతో దశదిశలా వ్యాపించింది. ఈకాలం భారత స్వాతంత్ర్య సంగ్రామంలో చివరి ఘట్టం. *"మాకొద్దీ తెల్ల దొరతనం"* అంటూ స్వాతంత్ర్య భావాలను ఎలుగెత్తి చాటేల పాటలు, గీతాలు, పద్యాలూ ప్రజల నాల్కలపై నాట్యం చేస్తున్నాయి. ఈకాలంలోనే గాంధీజీ నాయకత్వంలో స్వాతంత్ర్య ఉద్యమం ఉచ్ఛస్థితికి చేరుకుంది. తెలుగు సాహిత్యంలో కవులు స్వాతంత్ర్య ఉద్యమంపై పాటలు, పద్యాలు, కావ్యాలు రాస్తూ విస్తృతంగా ప్రచారంలోకి తీసుకు వచ్చారు.

ఈ యుగ రచయితల్లో విశ్వనాథ, చలం, అడవి బాపిరాజు ప్రసిద్ధులని చెప్పవచ్చు. వీరితో పాటు మునిమాణిక్యం నరసింహారావు, మొక్కపాటి నరసింహశాస్త్రి, శ్రీపాద

---

[45] తెలుగు సాహిత్య సమీక్ష, రెండవ సంపుటం:పుట–814:2003

[46] తెలుగు–తెలుగు నిఘంటువు:పుట–941:2011

సుబ్రహ్మణ్య శాస్త్రి, మొదలగు వారు నవలా సాహిత్య వికాసానికి కృషి చేశారు. వారి భావాలతో నవలా సాహిత్యాన్ని విశ్వవ్యాప్తం చేశారు. స్వాతంత్ర్య భావాలతో గాంధీని కీర్తిస్తూ నవలలు కొన్ని వస్తే, మరికొన్ని నవలలు చరిత్రను ఆధారం చేసుకొని తెలుగు వారికీర్తిని శాశ్వతం చేస్తూ స్వరాజ్య స్ఫూర్తిని పెంచాయి. ఇంకా కొన్ని నవలలు నాడు సంఘంలో పాతుకుపోయిన అంటరానితనం, బానిసత్వం, స్త్రీ స్వేచ్ఛా, వరకట్నం అంశాల ఆధారంగా మరికొన్ని నవలలు ప్రజల ముందుకు వచ్చాయి. తెలుగు సాహిత్యంలో ఈకాలాన్ని భావకవిత్వం కూడా ప్రభావితం చేసింది. రాజకీయ నవలలు, జాతీయోద్యమ నవలలు ఈ కాలంలోనే వెలువడ్డాయి. జాతీయోద్యమ భావాలను ఈ నవలలు సామాన్య ప్రజలకు చేరవేశాయి. దీనితో ప్రజల్లో స్వరాజ్య కాంక్ష మరింత బలంగా పాతుకుంది. ఈ కాలంలోనే ఉన్నవ లక్ష్మీనారాయణ '*మాలపల్లి*' (1921) నవల వెలువడింది. దీనికి సంగవిజయం అనే మరో పేరుంది. ఇందులో ఆనాటి సాంఘిక దురాచారాలను అట్టడగు వర్గాల జీవన స్థితిగతులు, వర్ణ వ్యవస్థ, ఖైదీల స్థితిగతులు వివరించే ప్రయత్నం చేశారు. ఈ నవలలో వాడిన భాష కూడా స్వతంత్ర ధోరణిలోనే కొనసాగింది.

ఈ యుగంలోనే చలం రచనలు ప్రజల్లో నూతన ఆలోచనలు రేకిత్తించాయి. తెలుగు సాహిత్యంలో చలం రచనలు పెను సంచలనం సృష్టించాయి. చలం స్త్రీ స్వేచ్ఛను, స్త్రీ స్వాతంత్ర్యమును కాంక్షించే వారి ఆలోచనలు ప్రతిఫలించే విధంగా రచనలు చేశారు. సాంఘిక విప్లవ వాదిగా చలంను కీర్తించవచ్చు. సంప్రదాయబద్ధమైన వివాహా వ్యవస్థను తన రచనల ద్వారా ఈ యుగంలోనే బద్దలు గొట్టాడు. చలం రచనల్లో '*మైదానం*', '*శశిరేఖ*', '*బ్రాహ్మణీయం*', '*అమీనా*', '*దైవమిచ్చిన భార్య*' మొదలైనవి ఈ యుగంలో వచ్చినవే.

చలంకు పూర్తిగా భిన్నమైన భావాలుగల రచయిత విశ్వనాథ సత్యనారాయణ. చలం సంప్రదాయాలను బద్ధలు కొడితే విశ్వనాథ సంప్రదాయ పునరుద్ధరణకు కంకణం కట్టుకుని వర్ణాశ్రమ ధర్మాలు, వివాహవ్యవస్థ నిలబడాలని అదే తరహాలో రచనలు కొనసాగించారు. ఈయన కలం నుండి వెలువడిన '*ఏకవీర*' ఉత్తమ శ్రేణికి చెందిన నవలని విమర్శకులు భావిస్తున్నారు. ఇది కాల్పానికోద్యమ ప్రభావంతోనే వెలువడిందని చెప్పవచ్చు. ఇందులో మధురను పాలించిన నాయకరాజుల కాలనికి చెందినకథ వర్ణించబడింది. '*వేయిపడగలు*'

వర్ణాశ్రమ ధర్మాలు, సంప్రదాయ పునరుద్ధరణ కోసం రాయబడిన నవలగా భావించవచ్చు. ఇంకా *'చెలియలికట్ట', 'మా బాబు', 'బద్దన్న సేనాని', 'ధర్మచక్రం'* ఇలా దాదాపు విశ్వనాథ అరవై నవలల వరకు రాశారు. వారు రాసిన నవలలో తాను నమ్మిన సిద్ధాంతం దాదాపుగా కనిపించే అవకాశం ఉంటుంది.

ఈ యుగంలో మరో నవల రచయిత అడవిబాపిరాజు ఈయన కూడా జాతీయ భావాలతో ప్రేరణచెంది, ఆ స్ఫూర్తితో నవలలు రాశాడు. బాపిరాజు కవి, కథకుడు, శిల్పి. చారిత్రక నవల రాయడంలో ఇతనిది అందెవేసిన చెయ్యని చెప్పాలి. ఇతడు రాసిన *'గోనగన్నారెడ్డి', 'హిమబిందు', 'నారాయణరావు', 'కోణంగి'* మొదలగు నవలల్లో ఆంధ్రాభిమానం, చారిత్రక అంశాలు కనిపిస్తాయి. *'నారాయణరావు'* నవల ఆంధ్ర విశ్వవిద్యాలయం వారిచే, వేయిపడగలతో పాటు బహుమతి అందుకున్న నవలగా చరిత్రలో నిలిచిపోయింది.

ఈకాలంలో పేర్కొనదగిన ఇతర రచనలు మొక్కపాటి నరసింహశాస్త్రి గారి *'బారిష్టర్ పార్వతీశం'* నవల దీని మొదటి భాగంలో ఆద్యాంతం ప్రజలను నవ్వించే ప్రయత్నం జరిగింది. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి *'ఆత్మబలి'* నవల బహుళ ప్రజాదరణ పొందింది. వేలూరి శివరామశాస్త్రి *'అహోబలీయం'*, జాతీయోద్యమం గురించి వెలువడిన నవలగా గుర్తించారు. ఈకాలంలో ఒక వైపు భావకవిత్వం, మరోవైపు జాతీయోద్యమ కవిత్వం రెండూ బలంగా ముందుకు సాగాయి. ఇంకా అనేక గొప్ప నవలలు ఈ కాలంలోనే వెలువడ్డాయి. అందుకే ఈ యుగాన్ని సాహిత్య చరిత్రకారులు వికాస యుగంగా పేర్కొన్నారు. ఈ కాలంలో వెలువడిన చాలా నవలలు చిరకాలంగా సాహిత్య చరిత్రలో నిలిచిపోయాయి.

1.5.4. మనోవైజ్ఞానిక యుగం (1943–1960)

నవలా రచనలో మనస్తత్వ భావాలు కొత్తపుంతలు తొక్కాయి. దీనికి కారణం ఫ్రాయిడ్, ఫ్రెజర్, ఆడ్లర్, యుంగ్, మొదలగు వారి మనస్తత్వ సిద్ధాంతాలు సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి. ఫ్రాయిడ్ రచనలు ప్రపంచమంతట ప్రాచుర్యం పొందాయి. ఇతడి సిద్దాంతాలకు లభించినంతగా మిగతా వారికి ప్రాచుర్యం లభించలేదని చెప్పాలి. భారతీయ

నవలల్లో ముఖ్యంగా తెలుగు నవలల్లో దీని ప్రభావం పాత్రచిత్రణలోను, కథాకథనంలో, సన్నివేశాల్లో, సంభాషణల్లో కనబడుతుంది. ఈ నవల రచనల్లో మానవుని పాత్రచిత్రణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వబడింది. ఇందులో మనిషి అంతరంగ చిత్రణకు పెద్దపీట వేశారు. అతడి మానసిక సంఘర్షణ, అంతర సంభాషణ, మానసిక విశ్లేషణ, కలల ప్రభావం మొదలుగు కోణాల్లో ఈ రచనలు సృష్టించబడ్డాయి. ఇంకా చేతన, అచేతన సుప్తచేతనావస్థ మొదలగు సిద్దాంతాల గురించి ఈకాలంలో ఎక్కువగా ప్రచారం జరిగింది.

ఇలా తెలుగు సాహిత్యంలో మనోవైజ్ఞానిక రచనలు వెలువడేందుకు భూమిక ఏర్పడింది. మనిషిలోని మానసిక సంఘర్షణలను యథాతథంగా చిత్రీకరించిన నవలలు ఈ కాలంలోనే వచ్చాయి. ఈ నవలలో సామాన్య మానవుడు కథానాయకుడు అయ్యాడు. పాత్ర చిత్రణకు అధిక ప్రాధాన్యం ఇవ్వబడింది. మనస్తత్వ నవలలు రాసిన వారిలో బుచ్చిబాబు రాసిన '*చివరకు మిగిలేది*', గోపిచంద్ రాసిన *'అసమర్ధుని జీవయాత్ర'*, జి.వి.కృష్ణారావు గారి *'కీలుబొమ్మలు'*, రావిశాస్త్రి రాసిన *'అల్పజీవి'* నవీన్ గారి *'అంపశయ్య'*, వినుకొండ నాగరాజు రాసిన *'ఊబిలోదున్న'* మొదలగువాటిని మనస్తత్వ నవలలుగా పేర్కొనవచ్చు.

బుచ్చిబాబు రాసిన '*చివరకు మిగిలేది*' నవలలో దయానిధి పాత్ర ఇందుకు నిదర్శనం. ఇతడు మానవతావాది నిరంతరం మానసిక సంఘర్షణకు లోనయ్యే పాత్ర. మరో రచయిత త్రిపురనేని గోపిచంద్ *'అసమర్ధుని జీవయాత్ర'* లో మానవుని సుఖదుఃఖాలకు ఆనందానికి అన్నింటికి వ్యక్తి మనస్తత్వమే కారణమని చూపించే ప్రయత్నం చేశారు. సీతారామయ్య పాత్ర ఈ కోవకు చెందినది కావడం గమనార్హం. జి.వి.కృష్ణారావు *'కీలుబొమ్మలు'* ఈ కోవకు చెందిన నవల. రాచకొండ విశ్వనాథశాస్త్రి '*అల్పజీవి*' నవలలో మధ్యతరగతి గుమస్తా సుబ్బయ్య తన జీవితాంతం పిరికితనం ద్వారా అన్నిపోగొట్టుకుంటాడు. తనకు తానుగా అసమర్ధునిగా భావించుకుంటాడు. ఇక *'అంపశయ్య'* నవలలో రవి నిరంతరం మానసిక సంఘర్షణతో సతమతమౌతాడు. ఇలా ఈ కాలంలో మనస్తత్వ నవలలతో పాటు ఇతర నవలలు కూడా వెలువడ్డాయి.

ఇలా వెలువడిన నవలలు వార, దిన పత్రికల్లో ఎక్కువగా ప్రచురితం కావడం వల్ల

సామాన్య పాఠకుడికి మరింత చేరువయ్యేందుకు దోహదపడింది. మధ్యతరగతి రచయితలు, రచయిత్రులు కూడా రచనలు చేయాలనే ఆలోచనలకు ఈ యుగంలోనే బీజం బలంగా పడింది. తర్వాత అనేక మంది రచయితలకు మంచి అవకాశం వచ్చింది. అనేక మంది నూతన రచయితలకు ఈ యుగం చివరి దశచక్కని వేదికగా మారింది.

1.5.5. సమకాలీన యుగం (1960–)

సమకాలీన యుగంలో రచయిత్రుల నవలలు ఎక్కువగా వెలుగులోకి వచ్చాయి. సాంఘిక నవలలు విరివిగా వచ్చాయి. మధ్యతరగతి ప్రజల జీవితాలు, స్త్రీల సమస్యలు, దళితుల సమస్యలు కేంద్రంగా చేసుకొని నవలలు వెలువడ్డాయి. ఇందులో రచయిత్రులు రంగనాయకమ్మ, ఆనందారామం, జయంతి సూరమ్మ, కనపర్తి వరలక్ష్మమ్మ, మాలతీ చందూర్, ఇల్లిందుల సరస్వతీదేవి మొదలగువారు. వీరితో పాటు మరికొందరు తెలుగు నవలా సాహిత్యంలో స్త్రీ సమస్యలపై చెప్పుకోదగ్గ రచనలు చేశారు. ఈ కాలంలో మధ్యతరగతి స్త్రీల సమస్యలను నవలలు ఎలుగెత్తి చూపాయి.

ముప్పాళ్ళ రంగనాయకమ్మకు ఈ యుగంలో ప్రత్యేక స్థానం ఉన్నది. *'బలిపీఠం', 'పేకమేడలు', 'స్త్రీ', 'కృష్ణవేణి', 'స్వీట్ హోం', 'జానకి విముక్తి'* మొదలగు నవలల్లో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించే ప్రయత్నం చేశారు. వాసిరెడ్డి సీతాదేవి *'మట్టి మనిషి', 'మరీచిక'* నవలలు తిరుగుబాటు ధోరణిలో స్త్రీలను ఆలోచింపజేశాయి. ఆనందారామం *'జాగృతి'*, కోడూరి కౌసల్యదేవి *'చక్రభ్రమణం'*, యద్దనపూడి సులోచనారాణి *'విజేత', 'సెక్రటరీ'* మొదలగు నవలలు బహుళ ప్రజాదరణ పొందాయి. ద్వివేదుల విశాలాక్షి, మాదిరెడ్డి సులోచన మొదలగువారు ఈ కోవకు చెందినవారే. ఈ యుగంలో వెలువడిన నవలలు చాలా వరకు తర్వాత చలనచిత్రాలుగా ప్రేక్షకుల ముందుకు వచ్చాయి.

ఇక నవలా రచనలు చేసిన ఇతర రచయితల్లో దాశరథి రంగాచార్యుల *'చిల్లరదేవుళ్ళు', 'మోదుగుపూలు', 'జానపదం'*, రావూరి భరధ్వాజ *'పాకుడురాళ్ళు'*, పాలగుమ్మి పద్మరాజు *'బతికిన కాలేజి'* మొదలగు మంచినవలలు ఈకాలంలోనే వచ్చాయి. అయితే ఈకాలంలో వ్యాపార పోకడలు ఎక్కువయ్యాయి. ఇటీవల కాలంలో సాహిత్య

ప్రయోజనాలకంటే కూడా వ్యాపార ప్రయోజనాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం వలన ఒకే మూసలోనే నవలలు రావడం తెలిసిన విషయం. సాహిత్య చరిత్రకారులు, పరిశోధకులు ఈ విధంగా తెలుగు నవలను వివిధ యుగాలుగా అధ్యాయన సౌలభ్యం కోసం వర్గీకరించారు.

ఈ విభజన ద్వారా సాహిత్యాన్ని సులువుగా అంచనావేయడానికి ఒక అవకాశం ఏర్పడింది. నవల యుగంలో ఒకే ఒక్క అంశానికి సంబంధించిన నవలలు మాత్రమే కాకుండా భిన్న అంశాలలో కూడిన నవలలు చూడవచ్చు. అయితే పాఠకుల ఆదరణ పొందిన వాటిని ఆకాలంలో ఎక్కువగా వెలువడిన వాటిని, ఆధారంగా చేసుకొని యుగవిభజన చేశారని గ్రహించవచ్చు. నవలలు వెలువడిన కాలంలో ఆయా నవలలను బట్టి నాటి సాంఘిక, ఆర్థిక, సామాజిక, స్థితిగతులను మానవుల ప్రవృత్తులను కూడా అంచనా వేయవచ్చు. ఇలా నవల ప్రారంభకాలం నుండి నేటివరకు ఎన్నో అంశాలను విశ్లేషిస్తూ, సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ, మంచిని ప్రబోధిస్తూ ప్రజల మనస్సును చొరగొన్న ప్రక్రియగా వెలుగొందింది అనడంలో సందేహం లేదు.

1.6. ఏకవీర, బలిపీఠం నవలల స్థానం

విశ్వనాథ సత్యనారాయణ రాసిన *'ఏకవీర'* నవల తెలుగులోనే కాకుండా ఇతర భాషల్లోకి కూడా అనువాదం అయింది. పుట్టపర్తి నారాయణాచార్యులు ***'మలయాళం'*** లోనికి, అంబటిపూడి హనుమయ్య ***'తమిళం'***లోకి అనువదించారు. ఈ నవల గురించి పలువురు సాహితీవేత్తల అభిప్రాయాలూ చూస్తే ఈ నవల సాహిత్యంలో ఏ భాగానికి చెందుతుందో తెలిసే అవకాశం ఉంది. వల్లంపాటి వెంకట సుబ్బయ్య ***నవలాశిల్పం*** గ్రంథంలో 'తెలుగులో నిజమైన చారిత్రక నవలలు చాలా అరుదుగా మాత్రమే వచ్చాయి. విశ్వనాథ *'ఏకవీర', 'బద్దన్న సేనాని' చారిత్రక నేపథ్యంలో వచ్చిన వ్యక్తి ప్రధానమైన నవలలు మాత్రమే.*[47] అన్నారు. పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు *'తెలుగు నవలా సాహిత్య వికాసంలో' 'ఏకవీర' శ్రీ విశ్వనాథ రచనలలో కాల్పనికోద్యమ ప్రభావంతో వెలువడిన తొలి చారిత్రక నవల. ఇది మధురనేలిన నాయక రాజుల పరిపాలనా కాలమునకు చెందినది. దీనిలో చారిత్రకాంశాలతోపాటు,*

---

[47] నవలా శిల్పం: పుట–114:1989

మానవ హృదయములకు సంబంధించిన కథ నిబద్ధింపబడినది[48]. అన్నారు. ఇదే నవలను గురించి '**నవలా వికాసము**'లో మొదలి నాగభూషణ శర్మ *'విశ్వనాథవారి 'ఏకవీర' ముఖ్యమైన తెలుగు చారిత్రక నవలల్లో ప్రథమ శ్రేణికి చెందినది*[49]. ఇందులో చరిత్రకన్నా కల్పన అధికం. చరిత్ర కేవలం నేపథ్య చిత్రణకు ప్రయుక్తంకాక కథలో భాగమైపాత్రల ఉత్కృష్టకు తోడ్పడ్డది[50] అని వారి అభిప్రాయాన్ని వెల్లడించారు.

ఆనందారామం గారు *'**నవలా విమర్శ**' గ్రంథంలో 'చారిత్రక నవల. ఈ నవలలోని చారిత్రక నేపథ్యం యధార్థమైనదే. క్రైస్తవ మతాచార్యుని రాక మొదలైనవి కూడా యదార్థ సంఘటనలే. ఇది మనోవిశ్లేషణాత్మక నవల. ఏకవీరకు తనలో జరుగుతున్న మార్పులు తెలియవు, పూర్తిగా తెలియవనడానికి వీల్లేదు. అణచివేయబడుతున్న లోపలి పొరలు చేతనను కికురించి వశపరుచుకున్న దశ. తెలిసీతెలియని దశ.*[51] *అంటూ ఏకవీర నవలను గురించి చారిత్రక, మనోవిశ్లేషణ నవలగా భావించారు.*

*'**సాహిత్యంలో దృక్పథాలు**'* గ్రంథంలో ఆర్. యస్. సుదర్శనం *'ఏకవీర' నవల చివరి మూడు అధ్యాయాలు ఉత్తమ కవిత్వం. ఔచిత్యం, మనస్తత్వ చిత్రణము, శాస్త్ర పరిజ్ఞానము, తాత్త్విక దృష్టి, ధ్వని ఇవి పరిపూర్ణంగా ఉన్న రచన. ఈ స్థాయిలో వచన కవిత్వం, అసలు ఇంతకంటే కవిత్వమే విశ్వనాథ తర్వాత వ్రాయలేదంటే అతిశయోక్తి కాదేమో.*[52] *అంటూ* నవల ఏకవీర అందులోని భావాలను పేర్కొన్నాను. వీరందరి అభిప్రాయాలను పరిశీలించి చూస్తే ఏకవీర నవలలో చారిత్రక అంశాలలో పాటు, పాత్రల మధ్య మానసిక సంఘర్షణ బలంగా కనిపిస్తుంది. *'ఆర్ష ధర్మమునకు, వ్యక్తిగతమైన హృదయ స్పందనకు మధ్య జరిగిన సంఘర్షణ ఈ కథకు భీజము.*[53] అందువల్ల ఈ నవలను అటు చారిత్రక నవల అనకుండా,

---

[48] తెలుగు నవలా సాహిత్య వికాసము: పుట– 169:1974

[49] తెలుగు నవలా వికాసము:పుట–156–1971

[50] తెలుగు నవలా వికాసము:పుట–283–1971

[51] నవలా విమర్శ:పుట–57:1994

[52] సాహిత్యంలో దృక్పథాలు:పుట–83–84:1982

[53] తెలుగు నవలా సాహిత్య వికాసము: పుట– 169:1974

ఇటు మనోవైజ్ఞానిక నవల అనకుండా ఉభయప్రధాన నవలగా భావిస్తే సమంజసంగా ఉంటుందేమో.

రంగనాయకమ్మ రాసిన *'బలిపీఠం'* నవలా స్థానాన్ని గురించి చెప్పాలంటే ఈ నవలపై సాహితీవేత్తల అభిప్రాయాలు పరిశీలించాల్సిన అవసరం కూడా ఉంది. *బలిపీఠం* నవలకు ముందుమాట రాస్తూ '*రంగనాయకమ్మ గారి నవల బలిపీఠం కొద్ది పేజీలు చదవగానే నాకు వీరేశలింగం పంతులు గారి రాజశేఖర చరిత్ర, ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు 'మాలపల్లి' నవలలు గుర్తుకు వచ్చాయి... సాంతం చదివాకా 'బలిపీఠం' కూడా అలాంటి మైలు రాయే నన్న నమ్మకం కుదిరింది నాకు.*[54] అంటూ కొడవటిగంటి కుటుంబరావు ఈ నవలను ఉత్తమ శ్రేణి నవలగా భావించారు. పైన చెప్పిన రెండు నవలల్లో సామాజిక సమస్యలను వారి కోణాల్లో చిత్రించారు.

నవలలోని వస్తువు, ఇతివృత్తాన్ని బట్టి చూస్తే ఇందులో కులాంతర, వర్ణాంతర వివాహాలు, దళితుల జీవితం, స్త్రీ సమస్యలు, ప్రధానంగా కనిపిస్తాయి. నాటి సంఘంలోని సమస్యలను తమదైన కోణంలో చిత్రించే ప్రయత్నం చేశారు. ఇందులో పాత్రలు కూడా సామాజిక అంశాలను ఆధారంగా చేసుకుని చిత్రించడం జరిగిందని తెలుస్తుంది. నవలలో కులాల ప్రస్తావన సుదీర్ఘంగా కనిపిస్తుంది. వీటన్నిటిని పరిశీలిస్తే ఈ నవలను సాంఘిక నవలగా భావించవచ్చు. ఇలా నవలా సాహిత్యంలో ఏకవీరను ఉభయ ప్రధానమైన నవలగా, బలిపీఠం నవలను సాంఘిక నవలగా గుర్తించే అవకాశం ఉంది.

1.7. సినిమా–అర్థవివరణ

ఆంగ్లభాషలో సినిమా అనే పదానికి ఫిలిమ్, మూవీ సమానార్థక పదాలు. దీనికి తెలుగులో చలనచిత్రం అనే పదాన్ని ఉపయోగిస్తున్నాను. ఈ చలనచిత్రం అనే దానిలో రెండు పదాలు ఉన్నాయి. ఒకటి చలనం దీనికి 'కదలడం, వెళ్ళడం, తిరగడం, వణకడం, చలించడం[55] అనే అర్థాలున్నాయి. ఇక చిత్రం అనగా 'వింత, ఆశ్చర్యం, ఆకాశం, రంగులు

[54] బలిపీఠం:పుట–258:2008

[55] తెలుగు–తెలుగు నిఘంటువు: పుట–317:2011

రాసిన బొమ్మ, చిత్రమూలం[56] అనే నైఘంటుకార్థలున్నాయి. ఈ పదాల అర్థాలను చూస్తే బహుశ చలనచిత్రం అనే దానికి సరిపోయాయని భావించవచ్చు. "సినిమా అనే పదం కినెమా అనే గ్రీకు పదం నుండి వచ్చింది. కినెమా అంటే పురోగమని అర్థం.[57] నేడు తెలుగులో చలనచిత్రం అనే పదం కంటే సినిమా అనే పదాన్ని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. Cinema = A theatre where film are shown. 2.The production of film as art in industry.[58] అందువల్ల ఈ గ్రంథంలో సినిమా, చిత్రం అనే పదాల్ని స్వీకరించడం జరిగింది.

1.8. సినిమా నిర్వచనాలు

ఒక అంశానికి సంబంధించి క్లుప్తంగా, అర్థమయ్యేలా, సూటిగా చెప్పడాన్ని నిర్వచనం అనవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా సినిమా సాహిత్యంలో విశేషంగా కృషి చేసిన వ్యక్తులు, చాలా మంది పండితులు, సినీ ప్రముఖులు దీనిని నిర్వచించే ప్రయత్నం చేశారు. వారికి సినిమాపై ఉన్న అభిప్రాయాన్ని పాలకొడేటి సత్యనారాయణరావు "భారతీయ చలనచిత్ర కథనశాస్త్రంపై హాలివుడ్ ప్రభావం" అనే గ్రంథంలో పొందుపరిచారు.

1. 'Cinema is a medium that refuses borders – Robert Sklar

2. The cinema is, without a doubt, the major art from of the twentieth century – Dan Shiach

3. Cinema is an improvement of life – Fracois Traffant

4. The talking picture, when it is made into a rhythmic and cogent whole, will be an eighth art, a combination and synthesis of all the arts, and hence will be more flexible and useful to the complex twentieth century – D.W. Griffith[59]

---

[56] తెలుగు–తెలుగు నిఘంటువు: పుట–327:2011

[57] తెలుగు సినిమా పాట:పుట–20:1992

[58] Oxford English Dictionary:పుట– 94:2012

[59] భారతీయ చలనచిత్ర కథన శాస్త్రంపై హాలివుడ్ ప్రభావం:పుట–31:2010

6. “కళారూపాలన్నింటిలోనూ మనకు సినిమాయే అత్యంత ప్రధానమైనది. – లెనిన్”[60]

7. “సెకనుకు 24 సార్లు నిజం చెప్పే కళ సినిమా. –జీన్ లూక్ గోదార్డ్.

8. “మెలుకువగా ఉండి పంచరంగుల కళలు కనటమే సినిమా. –జాన్ బూర్ మాన్”[61]

9. “ఇంద్రధనుస్సులోని ఏడు రంగుల సంగమం సినిమా–సంగీతం, సాహిత్యం, నాట్యం, నృత్యం, చిత్రలేఖనం, శిల్పం, వైజ్ఞానిక చాతుర్యం చేరిన నాట్యకళ ఎంతటి అమోఘమయినదో ఆలోచించినప్పుడు వాటన్నింటి సమాహార రూపమైన సినిమా వైశిష్ట్యం స్పష్టమౌ తుంది[62]–సి. యస్. రావు (సినిమా దర్శకులు).

వీరంతా ప్రపంచ సినిమా సాహిత్యంలో అనుభవం ఉన్న విదేశీయులు, వీరితోపాటు ఇందులో తెలుగు సి. యస్. రావు కూడా ఉన్నారు. ఈవిధంగా పండితులు సినిమా గురించి వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఇందులో లెనిన్ సినిమాను కళా రూపాలన్నిటిలో ఉన్నతమైందిగా భావించి సినిమాకు మొదటి ప్రాధాన్యం ఇచ్చారు. జాన్ బూర్ మాన్ మానవుడు మెలుకువలో ఉండి ప్రపంచంలో ఉన్న రంగు రంగుల కలను కనటమే సినిమా, అని వారి అభిప్రాయం వ్యక్తపరిచారు. సినిమాను అందమైన రంగుల ప్రపంచంతో పోల్చారు. ఇందులో కొసమెరుపు ఏమిటంటే మెలుకువగా ఉండి కలలు కనడంగా సినిమాను భావించారు. జీన్ లుక్ గోదార్డ్ ఇది నిజం అని నిరంతరం సెకనుకు 24 సార్లు ప్రేక్షకుడికి గుర్తుచేస్తుందన్నారు. ఇక్కడ గోదార్డ్ గారి అభిప్రాయం ప్రస్తుత కాలానికి అన్వయించవచ్చు. ఎందుకంటే మానవుడు తను నిజజీవితంలో పొందలేని ఎన్నో కోరికలను, ఆశలను సినిమాలో చూసుకొని వాటిని తన జీవితానికి అన్వయించుకొని రసానందంలో మునిగిపోతాడు. వీరందరి అభిప్రాయాలను బట్టి చూసినట్లయితే సినిమా అనేది ఒక రంగుల, అద్భుత, మాయా ప్రపంచం. మానవుడు తనను తానూ చూసుకునే ఒక విశాలమైన ప్రపంచంగా సినిమాను గురించి చెప్పవచ్చు.

---

[60] తెలుగు సినిమా భాష వ్యాసావళి: అట్టపైన:2008

[61] భారతీయ చలనచిత్ర కథన శాస్త్రంపై హాలివుడ్ ప్రభావం:పుట–31:2010

[62] అరవై ఏళ్ళ తెలుగు సినిమా:పుట–107:1994

1.9. ప్రపంచ సినిమా పరిచయం

సినిమా పదం చదవడానికి చిన్నగా ఉన్నా, పరిధి మాత్రం చాలా విశాలమైనది. దేశవిదేశాలు తిరిగి తన ప్రభావాన్ని ప్రపంచం ముందుంచింది. ఇది తెలుసుకున్న మానవుడు వాటిని చూడటానికి ప్రయత్నించాడు. ఈ ప్రయత్నంలో భాగంగా సినిమా మొదట ధనవంతుల వినోదం కోసమే అయినా, పండిత, పామర, కుల, మత, లింగ ప్రాంత భేదాలు లేవని సగటు సామాన్య ప్రేక్షకుడిని కూడా ఆనందింపజేసింది. ఈ సినిమాలను ప్రధానంగా రెండు రకాలుగా విభజించవచ్చు. ఒకటి మూకీ చిత్రాలు, రెండవది టాకీచిత్రాలు. ఈ మూకీ చిత్రాలతోనే ప్రపంచసినిమా ప్రయాణం మొదలు పెట్టింది. తరువాత కాలంలో టాకీ చిత్రాలు వచ్చాయి. ఇప్పుడు మనం చూస్తున్న సినిమా ఒక అద్భుత రంగుల ప్రపంచం. సినిమా ఈ రోజు ఈ స్థితికి రావటానికి కారణం ఎంతోమంది మేధావులు, ఎంతోకాలం శ్రమించడం. అత్యాధునిక పరికరాలతో, శాస్త్రసాంకేతికను పుణికిపుచ్చుకుని ఇలా మన ముందుకు వచ్చింది నేటి సినిమా. దీని వెనుక ఎంతోమంది కృషి ఉంది. ఎన్నో అరిష్టాలు, కష్టాలు దాటుకుని ప్రపంచం మొత్తాన్ని తనలోనికి ఇముడ్చుకునే స్థాయికి చేరింది.

పారిశ్రామిక విప్లవం కారణంగా నూతన వస్తువుల ఉత్పత్తి విపరీతంగా పెరిగింది. ఆ కాలంలోనే కొత్త కొత్త ప్రయోగాలు మొదలయ్యాయి. నూతన ప్రయోగాల ద్వారా వస్తువులను కనుగొంటున్నారు. ఆవిరి యంత్రాలు, అచ్చు యంత్రాలు, టెలిఫోన్, విద్యుత్ మొదలైనవి అప్పుడప్పుడే వెలుగులోకి వస్తున్నాయి. ఆ క్రమంలో సినిమా తీయడానికి అవసరమైన ముడిసరుకు ఫిల్మ్ చిన్న చిన్న యంత్రాలు, యంత్ర పరికరాలు శాస్త్రవేత్తలచే కనుగొని, కొంత వరకు అవి అందుబాటులోకి కూడా వచ్చాయి. ఇలా కనుగొన్న పరికరాల సహాయంతో సినిమాను తీయవచ్చనే అభిప్రాయానికి లూమియర్ బ్రదర్స్ వచ్చారు. ఆ దిశగా వారు కొంత ప్రయత్నాలు మొదలుపెట్టారు. తదనంతర కాలంలో వారే ప్రపంచ సినిమాకు ఆద్యులై నూతన సినిమా శకానికి నాంది పలికారు.

ఫోటోగ్రఫీలో విశేష ప్రతిభ కలిగిన లూమియర్ బ్రదర్స్ థామస్ అల్వా ఎడిసన్ చే 1891లో సృష్టించబడిన కెనిటోస్కోప్ అనబడే బరువైనమూవింగ్ కెమరాను పరిశీలించి మూడు సంవత్సరాల పాటు పరిశోధించి 1894లో తేలికపాటి కెమెరాను సెకనుకు 16

ఫ్రేములు తిరిగే విధంగా రూపొందించటంలో కృతకృత్యులయ్యారు[63] దీనితో లూమియర్ బ్రదర్స్ తాము సినిమా తీయగలమన్న విశ్వాసానికి వచ్చారు.

"తమ తొలి ప్రయత్నంగా వారి ఫ్యాక్టరీ నుండి బయటకు వస్తున్న కార్మికులను 46 సెకెండ్లు నిడివిగల చలనచిత్రంగా రూపొందించారు. ఈ చిత్రం పేరు "ది వర్కర్స్ లీవింగ్ ది లూమియర్ ఫ్యాక్టరీ" *1895 సంవత్సరంలో మార్చి 22వ తేదీన దీన్ని తొలిసారిగా తమ మిత్రులకు ప్రదర్శించి లూమియర్ బ్రదర్స్ పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఇదే ఉత్సాహంతో ఉన్న లూమియర్ బ్రదర్స్ మరికొన్ని తక్కువ నిడివిగల చలనచిత్రాలను రూపొందించి పారిస్ లోని గ్రాండ్ కేఫ్ హోటల్లోని 1895 సంవత్సరం డిసెంబరు 28 తేదీన తమ తొలి పబ్లిక్ ప్రదర్శనను ప్రారంభించారు. ఇదే ప్రపంచంలో తొలి చలనచిత్ర ప్రదర్శన[64].*

అయితే ఇంతవరకు వచ్చిన చలనచిత్రాల్లో మాటలు లేవు. అవి కేవలం కదులుతున్న మూకీ చిత్రాలే, అయినా ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. మేధావులను, యువకులను ఆలోచింపజేశాయి. కొత్తగా సినిమాలు తీయాలనే వారికి ఒక మార్గం కనుగొనబడింది. దీనితో ప్రపంచ వ్యాప్తంగా సినిమాలపై చర్చలు మొదలయ్యాయి. ఈ సినిమాలు మొదట ధనవంతుల వినోదం కోసం సృష్టించబడినా, కాలక్రమంలో దీనికి ఉన్న ఆదరణ చూసిన సినిమా నిర్మాతలు సామాన్యులకు సహితం అందుబాటులోనికి తీసుకు వచ్చే ప్రయత్నం చేశారు.

"అక్టోబరు 6, 1927 వార్నర్ ప్రదర్శనశాలలో ప్రపంచంలో మొట్ట మొదట టాకీ చిత్రం జాజ్ సింగార్ విడుదలైంది. ***"The world's fast talkie film (Alan crossland's THE JAZZ SINGER 1927, warner), in New York,***[65] *అందులో జాకీనో విట్జ్ గా నటించిన 'ఆల్ జాల్సన్' 'మెగాల్ సాల్' అంటూ పాటపాడినా 'డర్టీ హెండ్స్ డర్ట్ ఫెస్' అంటూ అసందర్భ వ్యాఖ్యానం చేసినా అదిమాట్లాడే మొదటి చలనచిత్రం కావడంతో ప్రపంచ వ్యాప్తంగా వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమా నిడివి సుమారు 89 నిమిషాలు.*

---

[63] సినిమా దర్శకత్వం ప్రాథమిక సూత్రాలు:పుట–1:2010

[64]సినిమా దర్శకత్వం ప్రాథమిక సూత్రాలు:పుట–2:2010

[65] Yves Thoraval.:పుట–20:2001

దీనికి పంపిణీదారులుగా వార్నర్ బ్రదర్స్ వ్యవహరించారు[66] *దీనితో ప్రపంచంలో* మొట్ట మొదటి టాకీచిత్రం వీక్షకులతో పాటు విమర్శకుల ప్రశంసలు పొందింది. ఇది తరువాతి కాలంలో అనేక చిత్రాలకు మార్గదర్శకమైంది. ఈ విధంగా ప్రపంచ సినిమా తన ప్రయాణం మొదలుపెట్టింది.

ప్రపంచ సినిమాకు ఆద్యులైన లూమియర్ ఆయన సోదరుడు. *"అగస్ట్ లూమియర్ పారిస్ లో ఇచ్చిన తొలి ప్రదర్శన జరిగి శతాబ్దం అయిన సందర్భంగా 1995 సంవత్సరం అంతర్జాతీయంగా వందేళ్ళ సినిమా పండుగ సంవత్సరంగా నిర్వహించాలని ఐకరాజ్య సమితి విద్యా, శాస్త్ర, సాంస్కృతిక సంస్థ యునెస్కో పిలుపునిచ్చింది.*[67] లూమియర్ బ్రదర్స్ కృషి ఫలితంగా ప్రపంచ సినిమాకు బీజం వేయబడింది.

బహూశా వీరిని గుర్తుంచుకునేందుకు గావచ్చు లేదా ఆరోజు నుండి చలనచిత్రం ప్రారంభమైన కారణంగా కావచ్చు. ప్రతి సంవత్సరం డిసెంబరు 28న ప్రపంచవ్యాప్తంగా సినిమా రంగంలో విశేష కృషి చేసిన వారికి, వివిధ విభాగాల్లో ఆస్కార్ అవార్డును ప్రధానం చేస్తున్నారు. ఈ బహుమతి కోసం ప్రపంచవ్యాప్తంగా సినిమాలు పోటీ పడుతాయి. ఈ కోవలోనికి భారతీయ సినిమా కూడా చేరింది. *'జాతిపిత మహాత్మాగాంధీ మీద అటెన్ బరో నిర్మించిన గాంధీ చిత్రానికి లభించిన ఆస్కార్ అవార్డుల విజేతల్లో మన దేశానికి చెందిన కాస్ట్యుమ్ డిజైనర్ భాను అతియా మొట్టమొదటి భారతీయ ఆస్కార్ అవార్డ్ విజేత అయ్యారు.*[68] ఇదే కోవలోకి ***"Slumdog Millionaire"*** *(2008)* చలనచిత్రం వివిధ విభాగాల్లో ఆస్కార్ అవార్డు కైవసం చేసుకుంది. ఇది భారతీయులకు ఎంతో గర్వకారణమైన విషయం. ఈవిధంగా సినిమా వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ తన పరిధిని పెంచుకుంటూ వివిధ దేశాలకు విస్తరించింది. ఈవిధంగా ప్రపంచ సినిమాలు మిగతా దేశాలకు మార్గదర్శకమయ్యాయి.

---

[66] తెలుగు సినిమా చరిత్ర:పుట–3:1997

[67] తెలుగు సినిమా చరిత్ర:పుట–16:1997

[68] అద్భుత సినీరంగం:(విశ్లేషణ&విజ్ఞానగ్రంథం). పుట–47:2007

1.10. భారతీయ సినిమా పరిచయం

లూమియర్ బ్రదర్స్ నిర్మించిన మూకీ సినిమాలు కొత్త ఆలోచనలతో, నూతన ప్రపంచాన్ని ప్రజల ముందు ఆవిష్కరించాయి. తద్వారా ప్రపంచవ్యాప్తంగా సినిమాలపై చర్చలు మొదలయ్యాయి. వారు తమ ఆలోచనలు, ప్రయత్నాలను ప్రపంచం ముందుకు తెచ్చేందుకు కృషిచేశారు. దీనితో వారి సినిమా ప్రదర్శనలను ఇతర దేశాల్లో ఆవిష్కరించే ప్రయత్నం జరిగింది. ఇందులో భాగంగానే భారతదేశం అందుకు వేదికైంది. ఈ సినిమాలకు ప్రజలనుండి మంచి స్పందన రావడంతో ఉత్సాహవంతులైన లూమియర్ బ్రదర్స్ తమ చలనచిత్ర ప్రదర్శనలను ప్రపంచం నలుమూలల విస్తరించాలని భావించారు. అందులో భాగంగానే ***"1896 Fist film screening at Watson hotel Bombay, on 7th July by the Lumiere cameraman Maurice Sister.***[69] *1896 జూలై7న ముంబాయిలోని కాలాఘెడా వద్దనున్న వాట్సన్ హోటల్లో మొదటిసారి లూమియర్ సోదరులు తమ ఏజెంట్ల ద్వారా కదిలే బొమ్మల ప్రదర్శన నిర్వహించారు.*[70] *"ఆ రోజు సాయంత్రం ఆరు గంటలకు రాత్రి ఏడు, తొమ్మిది, పది గంటలకు ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు. వీటికి ప్రవేశ రుసుం ఒక్క రూపాయిగా నిర్ణయించారు*[71]*. జూలై 7, 1896 ఈ ఆరు చిత్రాలను ప్రదర్శించారు.*

" లైఫ్ సైజ్ ప్రొడక్షన్ లో
ఎంట్రీ ఆఫ్ సినిమాటోగ్రాఫ్
ఎరైవల్ ఆఫ్ ఎట్రియన్
ది సే బాత్
ఎడి మాలిషన్
లీవింగ్ ది ఫ్యాక్టరీ

---

[69] Encyclopedia of Indian cinema.పుట–17:1995

[70] తెలుగు సినిమా: పుట–14:1997

[71] తెలుగు సినిమా చరిత్ర:పుట–16:1997

లేడిస్ అండ్ సోల్జర్స్ ఆన్ వీల్స్" [72]

1896 జూలై 7 వ తేదీన "The Times of India immediately hailed it was the marvel of the century.[73] అని ఆంగ్ల పత్రికలో ప్రచురించబడింది. దీనినే "ది మార్వెల్స్ ఆఫ్ ది సెంచరీ దివండరీ ఆఫ్ ది వరల్డ్ (ఈ దశాబ్దపు అద్భుతం ప్రపంచంలో మహాద్భుతం) గా టైమ్స్ ఆఫ్ ఇండియా[74]"ఈ ప్రకటన చిత్రప్రదర్శనలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. దానితో మరో వారం రోజులు జూలై 14 నుండి నోవల్టీ థియోటర్ లో లూమియర్ బ్రదర్స్ ప్రతినిధులు తమ సినిమాలు ప్రదర్శనలు కేవలం మూడు రోజులు వరకే, అని ప్రకటించిన ఆతరువాత కూడా అవి జరుగుతూనే వచ్చాయి.[75] ఇలా లూమియర్ బ్రదర్స్ చిత్రాలు భారతీయలను విశేషంగా ఆకర్షించాయి. ఇది చూసిన భారతీయుల్లో కూడా తాము సినిమాలు నిర్మించాలనే ఆలోచనలకు బీజం పడింది. ఆ దిశగా భారతీయులు ప్రయత్నాలు మొదలు పెట్టారు.

"మాణిక్ సేథ్ అనే మార్వాడి 'లైఫ్ ఆఫ్ క్రిష్ట్' అనే చిత్రాన్ని ప్రదర్శించగా దుండిరాజ్ గోవిందాఫాల్కే అనే వ్యక్తి చూడటం జరిగింది. భారతీయునిగా మన పురాణేతిహాసాలను ఎందుకు తెరకెక్కించకూడదనే ఆలోచన వచ్చింది[76]. ఫాల్కే ఆలోచనలకు కార్యరూపం దాల్చ సంకల్పించాడు. సినిమా తీయడానికి కావలిసిన సాంకేతిక పరిజ్ఞానం ఆరోజుల్లో అంతంత మాత్రంగానే ఉండేది. భారతదేశంలో ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేదనే చెప్పాలి. అయినా ఫాల్కే వెనకడుగు వేయలేదు. ఆర్థికంగా కూడా చాలా వ్యయంతో కూడిన పని. దాదాసాహెబ్ ఫాల్కే అనేక వ్యయప్రయాసల కోర్చి 1912 సంవత్సరంలో ఇంగ్లాండు వెళ్ళి నిర్మాణానికి అవసరమైన పరికరాలు తీసుకుని బొంబాయి వచ్చి, సినిమా తీసే ప్రయత్నాలు మొదలు పెట్టారు.

---

[72] తెలుగు సినిమా సాహిత్యం కథా–కథనం–శిల్పం:పుట–5:2004

[73] Yves Thoraval: పుట–1:2001

[74] తెలుగు సినిమా చరిత్ర:పుట–16:1997

[75] పైదే 16:1997

[76] సినిమా దర్శకత్వం ప్రాథమిక సూత్రాలు:పుట–3:2010

"మన దేశంలో మొట్ట మొదటి ఫీచర్ ఫిలిమ్ తీసిన ఘనత దాదాసాహెబ్ ఫాల్కేకు దక్కింది. 'రాజాహరిశ్చంద్ర' అనే మూకీ చిత్రం ముంబాయిలోని కరోనేషన్ థియేటర్ లో 1913మే 3న విడుదలైంది. *అయితే ఈచిత్ర తొలి ప్రదర్శన మాత్రం 1913 ఏప్రిల్ 21 నే ఒలంపియా థియోటర్ లో జరిగింది. క్యాథలిక్ హాస్పిటల్ కోసం చారిటి షోగా ప్రదర్శించారు. సినిమా నిడివి 40 నిమిషాలుగా ఉన్నది.[77] రాజాహరిశ్చంద్ర చలనచిత్రం రాకముందే 1910 వ సంవత్సరం మే నెలలో ఆర్. జి. టోర్నీ ఒక అమెచ్యుర్ నాటక సంస్థ ప్రదర్శించిన పుండలిక్ అనే మరాఠి నాటకాన్ని, నాటకం నడుస్తున్నప్పుడే యథాతదంగా చిత్రీకరించి విడుదల చేశారు. అయితే మాములు ఫీచర్ ఫిలిం లాగా ముందుగా కథ, స్క్రిప్ట్ రాసుకోక పోవడం వల్ల ఈసినిమాకు ప్రత్యేకంగా నటీనటులు నటించక పోవడం. అన్నింటికి మించి ఈ చిత్రాన్ని నిర్మించినది భారతీయుడు కాకపోవటం వల్ల దీనిని తొలి భారతీయచిత్రంగా పరిగణించలేదు. దానితో మొదటి ఫీచర్ ఫిలిం తీసిన ఘనత దాదాసాహెబ్ ఫాల్కేకు దక్కింది[78] అని బులెమోని వెంకటేశ్వర్లు తెలుగు సినిమా చరిత్రలో ప్రస్తావించారు. రాజాహరిశ్చంద్ర మూకీ సినిమా కానీ షూటింగ్ లో కారెక్టర్ మరాఠి భాషలో మాట్లాడారు. ఈ చిత్రానికి రచన, నిర్మాణం, దర్శకత్వం దాదాసాహెబ్ ఫాల్కే. రచనలో రంచోడ్ బాయ్, ఉదయ్ రామ్ అనే నాటక రచయిత పాలు పంచుకున్నారు[79]. రాజా హరిశ్చంద్ర చిత్రంలో హరిశ్చంద్రుడిగా నటించిన డి. డి. దామ్కేని మన మొదటి కథానాయకుడిగా చెబుతారు.*

"హరిశ్చంద్రుడి భార్యగా చంద్రమతి (మరాఠీయులు తారామతి అంటారు) పాత్ర పోషించింది అన్నాసలుంకే అనే మగ మనిషి ఈ పాత్ర పోషించాడు. ఈ తారామతి పాత్ర పోషించడానికి ఆ రోజుల్లో స్త్రీలు ఎవరూ ముందుకు రాకపోడంతో బొంబాయి గ్రాంట్ రోడ్డులోని ఓ హోటల్లో వంట చేసుకునే వ్యక్తిని ఎంపిక చేసుకున్నారు. ఆయనే అన్నాసలుంకే. అలా తొలి భారతీయ చలనచిత్రంలో నాయికగా అన్నాసలుంకే పేరు రికార్డుల్లో నమోదైంది.[80]

---

[77] సాక్షి దినపత్రిక ఆదివారం ప్రత్యేకం 29 ఏప్రిల్, పుట–11:2012

[78] తెలుగు సినిమా చరిత్ర:పుట–18:1997

[79] సాక్షి దినపత్రిక. ఆదివారం ప్రత్యేకం 29 ఏప్రిల్, పుట–11:2012

[80] ఈనాడు దినపత్రిక: : పుట24. తేది: 27–04–2013

ఈ చిత్రంలో హరిశ్చంద్రునికి కొడుకుగా లోహితాస్యుడుగా వేషం వేసింది ఫాల్కే కొడుకు బాల్ చంద్రన్ ఫాల్కే. దీనితో తొలి బాల నటుడిగా నటించిన ఖ్యాతి అతడికే దక్కింది.[81] *తొలి భారతీయ సినిమాలలో కథానాయిక పాత్ర ధరించిన అన్నాసలుంకే ఆ తర్వాత ఫాల్కే తీసిన లంకాదహన్ చిత్రంలో రాముడు, సీతగా ద్విపాత్రాభినయం చేశాడు. దానితో తొలి హిరోయిన్, తొలి డ్యుయల్ రోల్ ధరించిన వ్యక్తిగా అన్నాసలుంకే దక్కింది.*[82] *అని బులెమోని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.* ***"రాజాహరిశ్చంద్ర 1913 లో బొంబాయిలోని కారోనేషన్ సినిమా థియేటర్ లో విడుదలై ఏకదాటిగా 23రోజులు అనేక షోలతో ఆడింది. అయితే మొదట రాజాహరిశ్చంద్రగా ప్రారంభించిన ఈసినిమా అనంతరం 'సత్యవాది రాజాహరిశ్చంద్రగా' మారింది.***[83] *తరువాతి కాలంలో అనేక మూకీచిత్రాలకు ఈ సినిమా మార్గదర్శమైంది. ఇలా భారతీయ సినిమాలు ప్రేక్షకులను ఆనంద పరుస్తున్నాగానీ ఎక్కడో ఒక్క వెలితి కనిపిస్తుంది. అదేమిటంటే చలనచిత్రాల్లో మాటలు లేకపోవటం. దీనిని అధిగమించ డానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.*

"ALAM ARA 1931 India Fist Sound film released on 14th march at the majesties theatre Bombay. Block and white movie[84]. సినిమాల్లో శబ్ధాలు ముఖ్యమని భావించిన అర్దేషిర్ ఇరానీ ***'ఆలంఆరా'*** అనే టాకీ చిత్రాన్ని నిర్మించాడు. దీనిని ముంబాయి లోని మెజిస్టిక్ సినిమా థియేటర్లో 14 మార్చి, 1931లో ప్రదర్శించారు. ఈ చిత్రానికి అర్దేషిర్ ఇరానీ దర్శకత్వం వహించారు. భారతీయ సినిమా రంగంలో ప్రథమ టాకీ సంభాషణలు, శబ్ధాల సినిమా. ఎంతగా విజయవంతం అయిందంటే సినిమాకు వచ్చిన ప్రేక్షకులను అదుపులో పెట్టడానికి పోలీసుల సహాయం తీసుకోవలసి వచ్చింది. ఈచిత్రానికి నిర్మాత ఇంపీరియల్ మూవీ టోన్. తారాగణం మాస్టర్ విఠల్, జుబేదా, జిల్లు, సుశీల, పృధ్వీరాజ్ కపూర్. సినిమా నిడివి 124 నిమిషాలు. *భారతీయ సినిమాల్లో మొట్టమొదటి పాటగా 'దేదే ఖుదా కెనామ్ ఫర్' ప్రసిద్ది చెందినది.* ఇలా మాటలు నేర్చిన భారతీయ సినిమా కాలక్రమంలో

---

[81] ఆంధ్రజ్యోతి దినపత్రిక ఆదివారం ప్రత్యేకం 29 ఏప్రిల్, పుట–20:2012

[82] తెలుగు సినిమా చరిత్ర:పుట–19:1997

[83] పైదే: 19:1997

[84] Encyclopedia of Indian cinema. 235:1995

మహా వృక్షంలా మారింది. ప్రపంచస్థాయి సినిమాలకు ఏమాత్రం తీసిపోకుండా ముందుకు సాగుతుంది. పోటీపడి మరీ అంతర్జాతీయ స్థాయి అవార్డులను భారతీయ సినిమాలు కైవసం చేసుకున్నాయి. ఇలా భారతీయ సినిమాలు తమ సత్తా ప్రపంచానికి చాటి చెప్తున్నాయి. ఈ భారతీయ చలనచిత్రానికి ఆద్యులైన దాదాసాహెబ్ ఫాల్కే గౌరవార్థం ఆయన్ని గుర్తు చేసుకుంటూ *"భారత చలనచిత్ర రంగంలో విశిష్ట సేవలందించిన వ్యక్తిని భారత ప్రభుత్వం ప్రతియేటా దాదాఫాల్కే అవార్డుతో సత్కరిస్తుంది*[85] ఇది భారతదేశ సినిమా రంగంలో అత్యున్నతమైన అవార్డు. దీనిని తెలుగు సినిమా రంగంలో విశేషంగా కృషిచేసిన తెలుగు వారైన బి.యన్.రెడ్డి1975[86], యల్.వి.ప్రసాదు1982[87], బి. నాగిరెడ్డి 1986[88], అక్కినేని నాగేశ్వరరావు1991[89],డి.రామానాయుడు 2010లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డ్ అందుకున్నారు. 'రామానాయుడు ప్రపంచవ్యాప్తంగా అత్యధిక చిత్రాలు నిర్మించిన నిర్మాతగా కూడా గిన్నిస్ బుక్ అఫ్ రికార్డులో నిలిచిపోయారు[90]. ఇదే కోవలోకి విజయ నిర్మల అత్యధిక తెలుగు చిత్రాలకు దర్శకత్వం వహించిన మహిళా దర్శకురాలిగా గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించుకున్నారు[91]ఇలా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలుగు వారు ఉండటాన్ని హర్షించవచ్చు.

ఇలా సాగిన భారతీయ చలనచిత్ర ప్రస్థానం అనంతర కాలంలో ప్రాంతీయ భాషల్లో మరిన్ని చలనచిత్రాలు రావడానికి ప్రేరణ అయింది. భారతీయ చలనచిత్రాలు ఇటీవల 2013 మే 3న వంద సంవత్సరాల సినిమా పండుగను కన్నుల పండుగగా జరుపుకుంది. ఇలా సినిమాలు భారతీయులు గర్వించదగినట్లు వంద సంవత్సరాలు పూర్తి చేసున్నాయి. ఈ

---

[85] తెలుగుతెర (20వ శతాబ్దపు తెలుగు సినిమా సంక్షిప్త చరిత్ర):పుట-13:2004

[86] వెంకయ్య అవార్డ్ వెలుగులు:పుట-119:2004

[87] పైదే :పుట-7:2004

[88] పైదే :పుట-37:2004

[89] పైదే:పుట-2:2004

[90]వెంకయ్య అవార్డ్ వెలుగులు:పుట-133:2004

[91] పైదే:పుట-137:2004

విధంగా భారతీయ సినిమాలు ముందుకుసాగి ప్రాంతీయ చైతన్యాన్ని రగిలించాయని భావించవచ్చు.

1.11. తెలుగు సినిమా పరిచయం

ప్రపంచవ్యాప్తంగా సినిమాలు నూతన శకాన్ని ఆవిష్కరించాయి. ప్రేక్షకులు వీటిని చూడటానికి ఆసక్తి కనబరచడంతో భారతదేశంలో సినిమాలు ప్రవేశించాయి. రఘుపతి వెంకయ్య సినిమాలపై ఉన్న ఆసక్తితో వాటిని నిర్మించే ప్రయత్నంచేశారు. ఆరోజుల్లో సినిమా తీయడానికి కావల్సిన పరికరాలు అంతంత మాత్రంగానే ఉండేవి. వాటిని కొనుగోలు చేయడానికి చాలా కష్టపడి, అనేక వ్యయప్రయాసలకోర్చి చివరకు సాధించారు. తన కుమారుడైన R.S ప్రకాశ్ ను ఇంగ్లాండుకు పంపించి సినిమా నిర్మాణం గురించి తెలుసుకు రమ్మన్నాడు. ఇక రఘుపతి వెంకయ్య క్రొనో మెగఫోన్ సహాయంతో సినిమాలు తీయడం ప్రారంభించాడు.

"1908 చివరలో మద్రాసులోని రిప్పన్ బిల్డింగ్ పక్కనే ఉన్న విక్టోరియా పబ్లిక్ హాల్ (ఇప్పుడు మద్రాసు కార్పోరేషన్ కార్యాలయానికి పక్కగా ఉన్న పి. వి. హాలు) లో తన ప్రదర్శన ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా రఘుపతి వెంకయ్య ఒక్కొక్కటి 300, 400 అడుగుల నిడివి గల పన్నెండు లఘు చిత్రాలు 'అండర్ ది పమానా', 'స్పింగ్ సాంగ్', 'సీసర్పెంట్', 'ఫైర్ మాన్ సాంగ్' మొదలగు చిత్రాలు ప్రదర్శించాడు[92]*. "తన కుమారుడు రఘుపతి ప్రకాష్ ను విదేశాలకు పంపి సినిమా నిర్మాణ రంగంలో శిక్షణ ఇప్పించారాయన. ప్రకాష్ హాలివుడ్ ప్రసిద్ద దర్శకుడు సిసిల్ బి. డి. మిలి వద్ద శిక్షణ పొంది భారతదేశం వచ్చాడు. ప్రకాష్ దర్శకత్వంలో తొలిసారిగా 50 మంది నటీనటులతో 2500 రూపాయల ఖర్చుతో 1921లో భీష్మ ప్రతిజ్ఞ మూకీ చిత్రాన్ని నిర్మించారు. ఆ తరువాత ప్రకాశ్ తోనే 'నందనార్' (1923), 'గజేంద్రమోక్షం' (1924), 'మహాత్మా కబీర్ దాస్' (1925) నిర్మించారు"*[93] *నటరాజు*

---

[92] తెలుగు సినిమా చరిత్ర:పుట–35:1997

[93] వెంకయ్య అవార్డ్ వెలుగులు:పుట–2:2004

మొదలియార్ 1918లో 'కీచకవధ' చిత్రాన్ని నిర్మించారు. ఇది దక్షిణ భారతదేశంలో నిర్మించిన తొలి మూకీ చిత్రం.

ప్రకాశ్ మద్రాసు చేరుకోగానే వెంకయ్య "స్టార్ ఆఫ్ ఈస్ట్ ఫిలింస్" పేరుతో సంస్థ స్థాపించాడు. 1921లో నిర్మాణం పూర్తయిన తర్వాత 'భీష్మ ప్రతిజ్ఞ' తెలుగువారు మద్రాసులో నిర్మించిన తొలిమూకీ చిత్రంగా ప్రసిద్ధికెక్కింది. ఇందులో ఎ. నారాయణన్ అనే తమిళ నటుడు కృష్ణుడిగానూ, 'వెలా అస్టిన్' అనే ఆంగ్లేయుడు శంతనుడిగానూ, 'పెగ్గికాస్టెల్లీ' అనే ఆంగ్ల యువతి గంగగానూ, హరిసుబ్బారావు దాశరాజుగా నటించగా దర్శకుడు ప్రకాశ్ భీష్మ పాత్రను పోషించాడు.[94] *ఇది ఇలా ఉండగా సి.పుల్లయ్య బొంబాయి వెళ్ళి 1924లో కాకినాడ తిరిగి వచ్చారు. బొంబాయి నుండి తను తీసుకు వచ్చిన కెమెరా ముడి ఫిలింలో సినిమా తీసే ప్రయోగాలు ప్రారంభించాడు. వాటి ఫలితమే 'భక్తమార్కండేయ' మూకీ చిత్రం. ఒక తెలుగు వాడు తెలుగు గడ్డపై నిర్మించిన తొలి మూకీ చిత్రం. ఈ సినిమా 1925 డిసెంబరులో విడుదలైంది*[95] *ఈవిధంగా తెలుగు సినిమాలు తెలుగు గడ్డపై ప్రేక్షకులను రంజింపజేశాయి.* అయినా ప్రేక్షకులలో ఏదో తెలియని వెలితిమిగిలి ఉంది. తెలుగు సినిమాలకు మాటలు నేర్పితే బాగుండు అనుకునేవారు. కాలక్రమంలో సినిమాల్లో వ్యాఖ్యానాలు చేయడం ప్రారంభించారు. మధ్య, మధ్యలో కొంత విరామ సమయం కేటాయించేవారు. అప్పటికే ప్రపంచవ్యాప్తంగా మాటలు నేర్చిన చిత్రాల గురించి చర్చలు జరుగుతున్నాయి. తెలుగువారు గర్వించదగ్గ చిత్రం నిర్మించదలచిపెట్టి *"తెలుగు చలనచిత్ర పితామహుడు హనుమంత మునియప్ప రెడ్డి*[96] వారికి సుపరిచితమైన కథను తీసుకుని చలనచిత్రం తీయాలనుకున్నాడు.

సుపరిచితమైన కథ చలనచిత్రం అయితే ప్రజల్లోనికి తొందరగా తీసుకుపోవచ్చని భావించి *భక్త ప్రహ్లాద అనే చిత్రాన్ని* ***"ఇంపీరియల్ ఫిలిం కంపెనీ పతాకంపై అర్దేషిర్ ఎం.***

---

[94] తెలుగు సినిమా చరిత్ర:పుట–36:1997

[95] తెలుగు సినిమా చరిత్ర:పుట:36–37:1997

[96] తెలుగు సినిమా:పుట–16:1997

ఇరానీ నిర్మాణంలో హెచ్.ఎం.రెడ్డి తొలి తెలుగు టాకీ చిత్రంగా నిర్మించాడు[97]. ***"Bhakta Prahlada movies 1931 HM Reddy, Bharat movie tones the first sound film in Telugu is a classical mythological drawn from Purana Prahlada***[98]. 'ఈ చిత్రానికి సంగీతాన్ని హెచ్.ఆర్ పద్మనాభశాస్త్రి, సాహిత్యాన్ని చందాల కేశవదాసు సమకూర్చగా, హిరణ్య కశిపుడిగా మునిపల్లె వెంకటసుబ్బయ్య, లీలావతిగా సురభి కమలాబాయి నటించగా, యల్వీ ప్రసాద్ చండామార్కులవారి శిష్యునిపాత్ర పోషించారు. ప్రహ్లాదుడిగా సిందే కృష్ణాజీరావు.[99] ఈ విధంంగా తెలుగు చలనచిత్రం మూకీల నుండి టాకీల వైపు పరుగుతీసింది. తెలుగు సినిమాకు ఆద్యుడైన రఘుపతి వెంకయ్య నాయుడి గౌరవార్థం *"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 1980 లో రఘుపతి వెంకయ్య పేరున అవార్డును నెలకొల్పి*[100] ప్రతి సంవత్సరం తెలుగు సినిమాలలో విశేషంగా కృషి చేసిన వారిని ఈ అవార్డుతో సన్మానిస్తుంది. 'తొలి రఘుపతి వెంకయ్య అవార్డ్ 1980లో యల్వీ ప్రసాద్ తీసుకున్నారు.[101] ఇలా పౌరాణిక చిత్రాలతో ప్రారంభమైన తెలుగు చలనచిత్ర ప్రస్థానం తర్వాత జానపద, సాంఘిక చిత్రాలు అనేకం వచ్చాయి. గూడవల్లి రామబ్రహ్మం సామాజిక స్పృహతో1938 సంవత్సరం లో *'మాలపిల్ల'* చిత్రం నిర్మించారు. ఈ సినిమా సంచలన విజయం సాధించినది. ఇందులో దళితుల గురించి ప్రస్తావించడం గమనార్హం. తదనంతరం గూడవల్లి రామబ్రహ్మం మరో చిత్రాన్ని '*రైతుబిడ్డ*' నిర్మించాడు. దీనిని జమిందారులు తీవ్రంగా వ్యతిరేకించడంతో అప్పటి మద్రాసు రాష్టంలో ప్రభుత్వం దీనిని నిషేధించింది.

మన దేశంలో జరిగిన తొలి అంతర్జాతీయ చిత్రోత్సవాలకు ఎంపికైన మొట్టమొదటి దక్షణాది చిత్రం *'పాతళభైరవి'*. విదేశీ చలన చిత్రోత్సవాల్లో ప్రదర్శితమైన తొలి తెలుగు చిత్రం

---

97 తెలుగు సినిమా చరిత్ర:పుట–39:1997

98 Encyclopedia of Indian cinema.235:1995

99 నాటి 101చిత్రాలు: పుట–9:2009

100 వెంకయ్య అవార్డ్ వెలుగులు:పుట–3:2004

101 పైదే.పుట–7:2004

'మల్లీశ్వరి'. తొలి తెలుగు 70 mm చిత్రం *'సింహాసనం'.* తొలి చారిత్రక చిత్రం *'పల్నాటి యుద్ధం'.* రాష్ట్రపతి అవార్డు పొందిన తెలుగు చిత్రం *'పెద్దమనుషులు'.* "తొలి తెలుగు కలర్ చిత్రం '*లవకుశ*[102]. ఈవిధంగా తెలుగు సినిమా తన పరిధిని పెంచుకుంటూ ప్రపంచస్థాయి సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుంటూ, సాంకేతికంగా మరింత ముందుకు సాగుతుంది. సమాజాన్ని జాగృతం చేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. వీక్షకులకు విజ్ఞానం, వినోదం అందిస్తూ సమాజాన్ని ఆలోచింపజేస్తుంది. సినిమాలు ఒక సామాజిక భాధ్యతను వహించి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాలి. అప్పుడే వాటికున్న ప్రయోజనం నెరవేరుతుంది.

1.12. తెలుగు సినిమాలు–వర్గీకరణ

సినిమాలను అధ్యయనం చేయడం కోసం వాటిని వివిధ వర్గాలుగా విభజించవచ్చు. వీటిని మూకీచిత్రాలు, టాకీ చిత్రాలని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. సినిమాలో ఉన్న ఇతివృత్తాన్ని ఆధారంగా చేసుకుని వీటిని పౌరాణిక, జానపద, చారిత్రక, సాంఘిక, వైజ్ఞానిక చిత్రాలుగా వర్గీకరించవచ్చు. అధ్యయనంలో మరింత సౌలభ్యం కోసం సులభంగా వీటిని మరిన్ని ఉప విభాగాలు చేసే అవకాశం కూడా ఉంది. యస్వీ. రామారావు రాసిన ***'తెలుగు సినిమా చరిత్ర'*** గ్రంథంలో సినిమాలను ఈ కింది విధంగా వర్గీకరించారు.

1. **పౌరాణిక చిత్రాలు**
2. **చారిత్రక చిత్రాలు**
3. **జానపద చిత్రాలు**
4. **సాంఘిక చిత్రాలు**

అంటూ విభజించడం జరిగింది. ఇందులో సాంఘిక చిత్రాలను మరిన్ని ఉప విభాగాలుగా విభజించారు. సామాజిక, సందేశాత్మక, కుటుంబకథా చిత్రాలు, కళాత్మక చిత్రాలు, మహిళా చిత్రాలు, బాలల చిత్రాలు, నవలా, నాటక చిత్రాలు, హాస్య చిత్రాలు, విప్లవాత్మక, చైతన్యచిత్రాలు, జేమ్స్ బాండ్, కౌబాయ్, ఫ్యాక్షన్ తరహా చిత్రాలు.

---

[102] నాటిమేటి సినీ ఆణిముత్యాలతో ముఖాముఖి ఇంటర్వ్యూలు:పుట–172:2010

ఈ విభజన వస్తువును ఆధారంగా చేసి ఉంటారని తెలుస్తుంది. దీనిని మరింత సుక్ష్మంగా పరిశీలిస్తే, ఇందులో మరిన్ని ఉపవిభాగాలు చేసే ఆస్కారం కనిపిస్తుంది. ఇది సినిమాలను అధ్యయనం చేయడం కోసం చేసుకుంది. దీని ప్రకారం నాటి నుండి నేటి వరకు తెలుగులో వచ్చిన సినిమాలను పౌరాణిక, జానపద, చారిత్రక, సాంఘిక చిత్రాలుగా విభజనచేస్తూ, విశ్లేషణ చేసే ప్రయత్నం ఈ సిద్ధాంత వ్యాసంలో జరుగుతుంది.

1.12.1. పౌరాణిక సినిమాలు

పురాణ సంబంధమైంది పౌరాణికం. పౌరాణిక కథాంశంతోనే భారతీయ, తెలుగు సినిమాలు ప్రారంభమయ్యాయి. తెలుగు సినిమాల్లో అష్టాదశ పురాణాలలోని కథాంశాన్ని ఆధారంగా చేసుకుని, నాటి నుండి నేటివరకు అనేక పౌరాణిక చిత్రాలు వచ్చాయి. వీటితో పాటు మహాభారతం, రామాయణం మొదలగు వాటికి చెందిన కథల ఆధారంగా ఈ పౌరాణిక చిత్రాలు రూపొందించారు. ఈవిధమైన చిత్రాల్లో పాత్రోచిత భాష కనబడుతుంది. పాత్రల సంభాషణల్లో తరచుగా కావ్యభాషను, పద్యాలను ఉపయోగించడం చూడవచ్చు. *"తొలి తెలుగు టాకీ భక్తప్రహ్లాద 15-09-1931న విడుదలైంది.*[103] ఇది కూడా పౌరాణిక చిత్రం కావడం విశేషం. పౌరాణికాలతో ప్రారంభమైన తెలుగు చిత్రాలు తరువాత మరిన్ని పౌరాణిక చిత్రాలకు మార్గం వేసింది. ఈ కోవలోనే *లవకుశ (1934), సీతాకల్యాణం (1934), శ్రీకృష్ణలీలలు, శ్రీకృష్ణతులాభారం (1935), ద్రౌపది (1936), మాయాబజార్ (1936), సంపూర్ణ రామాయణం (1936), విజయదశమి (1937), లంకాదహనం (1936)* సినిమాలు చాలా వరకు వచ్చాయి. పౌరాణిక చిత్రాల్లో ఎక్కువగా రాముడిగా, కృష్ణుడిగా యన్.టి.ఆర్ కనిపిస్తారు. దుర్యోధనుడిగా, హిరణ్యకశిపుడిగా, యముడిగా యస్వీ. రంగారావు కనిపిస్తారు.

ఈ పౌరాణిక చిత్రాలు తొలి దశకంలో రావడానికి చలనచిత్రాలు ఉద్భవించక ముందు ప్రజలు జానపద కళలు, వీధి నాటకాల ద్వారా, పౌరాణిక నాటకాలు చూసేవారు. ఇలా పౌరాణికాల గురించి ముందుగానే ప్రజలకు తెలియడం వలన, దర్శక నిర్మాతలు

[103] వందేళ్ళ సినిమాకు వందనం:పుట-17:2013

వ్యాపార పరంగా విజయం సులభమవుతుందని భావించి, ఇలాంటి సినిమాలు తీసి ఉండవచ్చు. ఇలా భక్తప్రహ్లాద తొలి టాకీ చిత్రం ప్రేక్షకులను అమితంగా ఆకర్షించింది. దర్శకుడు హెచ్.ఎం.రెడ్డి ప్రతిభ సినిమాలో కనబడుతుంది. అయితే అప్పటికి రంగుల చిత్రాలు రాలేవనే చెప్పాలి. 1935 సంవత్సరంలో వచ్చిన *'శ్రీకృష్ణ లీలలు'* కృష్ణ భక్తిని తెలుగు ప్రేక్షకుల పరిచయం చేసింది. ఇలా కొనసాగిన పౌరాణిక చిత్రాలు భిన్న కథలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేశాయి.

ఇటీవలి కాలంలో బాపు దర్శకత్వంలో వెలువడిన పౌరాణిక చిత్రం *'శ్రీరామరాజ్యం'* ఇందులో బాలకృష్ణ, నయనతార నటించారు. జొన్నవిత్తుల గీతాలను, ఇళయరాజ సంగీతం సమకూర్చారు. ఈ విధంగా తెలుగులో నాటి నుండి నేటికీ పౌరాణిక సినిమాలు వస్తూనే ఉన్నాయి. ఈ చిత్రాలను ఆదరించే ప్రేక్షకులు నేటికి ఉన్నారు.

1.12.2. జానపద సినిమాలు

జానపదం అనే పదానికి గ్రామం, గ్రామాల నుంచి పొందే పన్ను.[104] *అనే అర్థాలున్నాయి. ఆంగ్లంలో folk అనే అర్థంలో ఉపయోగిస్తున్నాము. 'అద్భుతరసాన్ని ఆవిష్కరించి, ప్రేక్షకుల్ని ఉహాలోకాల్లో విహరింపజేయడం వీటిలక్ష్యం.*[105] ఈ జానపద సినిమాల్లో కుట్రలు, కుతంత్రాలు, టక్కుటమార గజకర్ణ, గోకర్ణ విద్యలు, మాయలు, మంత్రాలు మొదలగు వాటితో నిండి ఉండి ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాయి. కథానాయకుడు సామాన్య కుటుంబాలకు చెంది ఉండి రాకుమారిని పెళ్ళాడటం, దేవతలకు, దేవుళ్ళకు బలులు ఇవ్వడం మొదలగు అంశాలతో కథాంశం ఉంటుంది. కథానాయకుడు రాత్రికి రాత్రి గొప్పవారు కావడం జానపద సినిమాల్లో చోటు చేసుకుంటాయి. తెలుగులో వచ్చిన జానపద సినిమాలు వాటి స్థానాన్ని నిలుపుకునే ప్రయత్నం చేశాయి. '1937 విడుదలైన కనకతార తొలి జానపదచిత్రం.[106] జానపద చిత్రాలు అనగా గుర్తుకు వచ్చే పేరు విఠాలాచార్య. ఇతడిని

[104] తెలుగు–తెలుగు నిఘంటువు: పుట–372:2011

[105] తెలుగు సినిమా చరిత్ర:పుట–24:2012

[106] పైదే. పుట 24:2012

"జానపద చిత్ర బ్రహ్మ"గా పిలుస్తారు.[107] *'గురువును మించిన శిష్యుడు', 'బందిపోటు' సినిమాలు గుర్తుకు వస్తాయి. 'బాలనాగమ్మ' (1942), 'మాయలోకం' (1945), 'ముగ్గురు మరాఠీలు' (1946), 'పాతాళ భైరవి' (1951), 'భైరవ ద్వీపం', 'బాలరాజు' (1948), 'స్త్రీ సాహసం' (1951), 'జయవిజయ' (1959), 'కనకదుర్గ పూజామహిమ' (1960) మొదలగు జానపద చిత్రాలు తెలుగులో చిరస్థాయిగా నిలచిపోయాయని చెప్పవచ్చు.*

జానపద చిత్రాలకు ట్రెండ్ సెట్టర్ గా మారిన చిత్రం *'పాతాళభైరవి'* (1951), విజయ పతాకంపై నాగిరెడ్డి చక్రపాణిగారు రూపొందించిన చిత్రంలో ఎన్టీఆర్ కథానాయకుడు. యస్వీ. రంగారావు నేపాళ మాంత్రికుడుగా నటించారు. సామాన్యుడైన తోటరాముడు సాహసం ఆయన్నే కథానాయకుడుని చేసింది. ఈ సినిమా నేటికి ఒక ఆణిముత్యంగానే భావిస్తారు. ఇదే కోవలోకి 1957లో వచ్చిన *'మాయాబజార్'* ఒక సంచలన విజయమే. 'ఇటీవల జరిగిన ఒక సర్వేలో ఇంతవరకు వచ్చిన భారతీయ చిత్రాల్లో ఏది గొప్పది అన్న ప్రశ్నకు జవాబుగా ప్రేక్షకులు అధిక సంఖ్యలో చెప్పిన ఒకే ఒక పేరు మాయాబజార్.[108] ఉత్తమ చిత్రాల జాబితాలో మాయబజార్ ను ప్రేక్షకులు చేర్చారు. ఘటోత్కచునిగా యస్వీ రంగారావు, ANR, ఎన్టీఆర్, రేలంగి రమణారెడ్డి నటించారు. ఇందులోని 'వివాహభోజనంబు' పాట, 'అహోన పెళ్ళంట' పాట, నేటికి చాలా మంది ప్రేక్షకుల తెలిసిందే, అంతగా ప్రేక్షకులను జానపద చిత్రాలు రంజింపచేశాయి. నేడు జానపద చిత్రాలు తీయడం తగ్గినా వాటికి ఆదరణ మాత్రం తగ్గలేదనే చెప్పాలి.

1.12.3. చారిత్రక సినిమాలు

సాహిత్యానికి చరిత్రకు చాలా దగ్గరి సంబంధం ఉంది. చరిత్ర (History) గురించి తెలుసుకోవడాకి ప్రధాన ఆధారాలు శాసనాలు, చారిత్రక కట్టడాలు, సాహిత్యం, తవ్వకాల్లో బయటపడిన ఆధారాలు. చరిత్రలోని ప్రధాన ఘట్టాలు, రాజుల చరిత్ర, నాయకుల చరిత్రను తీసుకుని వీటికి కొంత కల్పనలు జోడించి సినిమాలుగా తీసిన సందర్భాలు ఉన్నాయి.

[107] వందేళ్ళ సినిమాకు వందనం:పుట–57:2013

[108] వందేళ్ళ సినిమాకు వందనం:పుట–50:2013

సినిమాల్లో నాటి చరిత్రతో పాటు, ఆనాటి సామాజిక పరిస్థితులు చూడవచ్చు. ఈ సినిమాలు ప్రేక్షకులు చరిత్రను తెలుసుకోవడానికి, విజ్ఞానాన్ని పెంచుకోవడానికి దోహదపడుతాయి. ఇలాంటి సినిమాలు తీసేటప్పుడు దర్శక, నిర్మాతలు చరిత్రను తప్పుదోవ పట్టించకుండా సినిమాలు తీయాలి. ఇందులో యుద్ధాలు, రాజనీతి ప్రధానంగా ఉంటుంది. వీటిని ప్రేక్షకులకు వాస్తవానికి దగ్గరగా చూపించడం చాలా కష్టంతో కూడిన పని. సెట్స్, అలంకరణ, భాష మొదలగునవి అన్నింటిపై జాగ్రత్త వహించాలి. లేకపోతే ఫలితం సినిమా విఫలమౌతుంది. ఈ చారిత్రక చిత్రాలను రెండు రకాలుగా విభజించవచ్చు ఒకటి కొన్ని చారిత్రలోని వ్యక్తులను ఆధారంగా చేసుకుని వారి జీవితాన్ని చిత్రీకరిస్తే, చారిత్రకంగా జరిగిన సన్నివేశాలను, యుద్ధాలను, ఆధారంగా చేసుకుని వచ్చేవి రెండవ రకానికి చెందినవి. *తెలుగులో వచ్చిన తొలి చారిత్రక చిత్రం రామదాసు (1933).*[109] *ఆ తరువాత వచ్చిన చిత్రాలు 'భక్త పోతన' (1942),'యోగి వేమన' (1947), 'తెనాలి రామకృష్ణ' (1956), 'మహామంత్రి తిమ్మరుసు' (1962), 'బొబ్బిలి యుద్ధం' (1964), 'పల్నాటి యుద్ధం' (1966), 'అల్లూరి సీతారామరాజు' (1974), 'అక్బర్ సలీం అనార్కలీ' (1978), 'శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర' (1984), 'డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్' (1992), 'శ్రీనాథ కవి సార్వభౌముడు' (1993), 'రుద్రమదేవి' (2015) మొదలగు చిత్రాలు వచ్చాయి.*

'మహామంత్రి తిమ్మరుసు' చిత్రంలో యన్.టి.ఆర్ శ్రీ కృష్ణదేవరాయలుగా, మహామంత్రిగా గుమ్మడి నటించారు. ఈ చిత్రంలో రాయల జీవిత విశేషాలతో పాటు, మహామంత్రి రాజనీతి నాటి పాలన విధానం చూపించారు. రాయల కుమారుని మరణానికి తిమ్మరుసు కారణమని భావించి, అతడి కనుగుడ్లు తీయిస్తాడు. చివరకు నిజం తెలుసుకుని రాయలు పశ్చాత్తాపంతో కుంగిపోయి మహామంత్రి దగ్గరకు వస్తాడు.

'అల్లూరి సీతారామరాజు' (1974) సినిమా కృష్ణను చరిత్రలో కలకాలం నిలిచిపోయేట్లు చేసింది. మన్యం పోరాటం, అల్లూరి జీవిత చిత్రణ, రూథర్డ్ ఫర్డ్ వంటి పాత్రల్ని వాస్తవానికి దగ్గరగా చిత్రించారు. రూథర్డ్ ఫర్డ్ గా జగ్గయ్య నటించారు. *'డాక్టర్ బాబాసాహెబ్*

---

[109] తెలుగు సినిమా చరిత్ర:పుట–108:2012

అంబేద్కర్' (1992) సినిమాలో అంబేద్కర్ పాత్రను మమ్ముట్టి పోషించారు. అంబేద్కర్ జీవితం విద్యాభ్యాసం లండన్ చదువులు, ఆయన ఎదుర్కొన్న అవమానం, అంటరానితనం. దళితుల కోసం ఆయన చేసిన పోరాటాలు, సవర్ణ హిందువుల నుండి అంబేద్కర్ ఎదుర్కొన్న సమస్యలు అవమానాలు, అన్ని కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఈ సినిమాలో కొలంబియాలో అంబేద్కర్ విద్యాబ్యాసం చేస్తున్నపుడు, అయన ఒక నిగ్రోతో కలిసి ఒక హోటల్ లో పనిచేయడాన్ని బట్టి దర్శకుడు అమెరికాలోని భానిసత్వ వ్యవస్థని, ఇండియాలోని అంటరానితనాన్ని అన్వయించి చూపించారు. ఇందులో రెండు అణగారిన వర్గాల మధ్య చాలా సారుప్యత ఉన్నదని సినిమాలో చూపించారు. చివరగా గాంధీతో పూనా ఒప్పందం, భారత రాజ్యాంగ రచనతో పాటు, ఆయన హిందూకోడ్ బిల్లు విషయంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయడం, జీవితం చివరి ఘట్టంలో బౌద్ధ మతం తీసుకోవడం మొదలగు వాటిని చాలా జాగ్రత్తగా తీసే ప్రయత్నం దర్శకుడు జబ్బర్ పటేల్ చేశారు.

ఈ విధంగా తెలుగులో చారిత్రక సినిమాలు తెరమీదికి వచ్చాయి. కానీ ఆశించిన స్థాయికి చారిత్రక చిత్రాలు రాలేదనే చెప్పాలి. ఇలాంటి సినిమాలు తీయడం కూడా సాహసంతో కూడిన పని. వస్త్రధారణ, సెట్టింగ్స్ , యుద్ధాలు, ఆనాటి పరిస్థితులు మొదలగు అంశాలతో పాటు చరిత్రను పూర్తిగా తెలిసి ఉండాలి. చారిత్రక సినిమాలు తీసే విషయంలో ఇలాంటి అనేక సమస్యలు ఉన్నాయి. విటన్నిటిని అధిగమించి చారిత్రక సినిమాలు తీయాల్సి ఉంటుంది. తెలుగులో మునుముందు మరిన్ని మంచి చారిత్రక సినిమాలు వస్తాయని ఆశిద్దాం.

1.12.4. సాంఘిక సినిమాలు

సంఘంలో ఉన్న అంతరాలను, అనిచివేతను, అన్యాయాలను, అక్రమాలను, ఆధిపత్యాన్ని, కుళ్ళును కడిగివేయాలని ఎందరో మహానుభావులు మహాత్మ జ్యోతిబాపూలే, అంబేద్కర్, కందుకూరి వీరేశలింగం, పెరియార్, భాగ్యరెడ్డి వర్మ మొదలగువారు జీవితాంతం కృషి చేశారు. సాంఘిక సమస్యలైన వరకట్నం, బాల్యవివాహాలు, అంటరానితనం, స్త్రీల అణచివేత, దోపిడి, వితంతు వివాహాలు, బానిసత్వం, మొదలగు అనేక అంశాలపై దర్శకులు సినిమాలు తీసే ప్రయత్నం చేశారు. ఈ సాంఘిక చిత్రాల కోవలోని దళిత, స్త్రీ, బాలల,

కళాత్మక, విప్లవ, అభ్యుదయ, నవలా, నాటక ఇలా భిన్న చిత్రాలు ఇందులోకే వస్తాయని చెప్పవచ్చు.

మానవుని జీవితం సంఘంతో ముడిపడి పడింది. సంఘాన్ని కాదని మానవుడు జీవించడం చాలా కష్టం. ఇలా మానవుడు జీవించే క్రమంలో అతని మనుగడకు, ఎదుగుదలకు, ప్రతిబంధకంగా సంఘంలో ఉన్న సమస్యలను ఎలుగెత్తి చూపడానికి సాహిత్యం ఎంతగానో దోహదపడింది. ఈ క్రమంలో సినిమాలు సామాజిక బాధ్యతగా మానవజీవితంలో మార్పులు కాంక్షించి, సంఘంలోని అసమానతలను తగ్గించడానికి తమ వంతు కృషి చేశాయి. అలాంటి సాంఘిక చిత్రాల్లో కొన్ని *"1936లో తీసిన ప్రేమవిజయం మొదటి సాంఘిక చిత్రం.*[110] *'మాలపిల్ల' (1938), 'కన్యాశుల్కం' (1955), 'వరవిక్రయం' (1955), 'ఇల్లరికం' (1959), 'బలిపీఠం' (1975), 'దాసి' (1988), 'న్యాయం కావాలి' (1981), 'త్రిశూలం' (1982),* మొదలగునవి. భక్తప్రహ్లాదతో ప్రారంభమైన తెలుగు సినిమా 1936 వరకు ఒక్క సాంఘిక చిత్రం రాలేదంటే ఆశ్చర్యం లేదు. ప్రేమ విజయం (1936) తొలి సాంఘిక చిత్రంగా భావిస్తున్నారు, దర్శకుడు కత్తివెంటి నాగేశ్వరరావు. ఈ సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు సరిగా లభించడం లేదు.

1938లో వచ్చిన *'మాలపిల్ల'* తెలుగు సినిమాల్లో ఒక సంచలనం. దర్శకులు గూడవల్లి రామబ్రహ్మం, వెంకటాచలం కథారచయిత. బ్రహ్మణ యువకుడు మాలపిల్లను పెళ్ళి చేసుకోవటం, హరిజనులకు దేవాలయప్రవేశం ఇతివృత్తం. ఈ సినిమాలో *'నిద్దర లేవర మాల కుమార పాట' మేల్కొలుపు పాటగా భావించవచ్చు.* ఈసినిమా తీయడం ఆరోజుల్లో గొప్ప సాహసం. కరుడుగట్టిన బ్రాహ్మణవాదం. దళితుల అణచివేత, అంటరానితనం, సమస్యలు తీవ్రంగా ఉన్నరోజులు ఈ సినిమా సంచలన విజయం సాధించిపెట్టింది. మరిన్ని సాంఘిక చిత్రాలు రావటానికి మార్గదర్శకమైంది.

1955లో వచ్చిన *'కన్యాశుల్కం'* సినిమాకు గురజాడ అప్పారావు కన్యాశుల్కం నాటకం ఆధారం. ఇందులో కన్యాశుల్కం, దాని పర్యావసానాలను కళ్ళకు కట్టినట్లు

---

[110] ప్రపంచవ్యాప్త స్వేచ్ఛాపోరాటాల్లో:డాక్యుమెంటరీ సినిమా:పుట–100:1987

చూపించారు. 1939లో వచ్చిన *'వరవిక్రయం'* సినిమాకు కాళ్ళకూరి నారాయణరావు వరవిక్రయం నాటకం ఆధారం. దీనికి సి.పుల్లయ్య చిత్ర దర్శకుడు, వరకట్న దురాచారాన్ని ఎండగట్టి తీసిన సంచలన చిత్రం. ఇందులో కాళింది, కమల, లింగరాజు సింగరాజు పాత్రలు ప్రజలను వరకట్నం గురించి ఆలోచింపచేశాయి.

1975లో వచ్చిన *'బలిపీఠం'* కులాంతార వివాహాల నేపథ్యంలో సాగింది. దీనికి మూలం రంగనాయకమ్మ *బలిపీఠం* నవల. దర్శకుడు దాసరి నారాయణరావు చేతిలో మలచిన చలనచిత్రం నాటి సమాజాన్ని ఆలోచింపజేసింది.1988 లో వచ్చిన *'దాసి'* చలన చిత్రం తెలంగాణలో గడి వ్యవస్థ ఎంత బలంగా ఉందో చూపించింది. ఈ గడిలో ఎంతో మంది అభాగ్యులు దొరలచేతిలో నలిగి వారి మాన, ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో వెలువడిన చిత్రం కావడం, ఆనాటి తెలంగాణ ప్రజలు ముఖ్యంగా అణగారిన వర్గాల జీవితాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించే ప్రయత్నం చేశారు దర్శకుడు నర్సింగరావు. నటీనటులు అర్చన, రూప, భూపాల్ రెడ్డి. ఇందులో నాటి తెలంగాణ ప్రజల జీవితాన్ని ప్రేక్షకుల ముందుంచారు. ఇలాంటి చిత్రాలు సంఘంలోని అరాచకాలను, అన్యాయాలను, అక్రమాలను ప్రశ్నిస్తూ వచ్చాయి. నిరుద్యోగం, బహుభార్యత్వం మొదలగు అంశాలపై కూడా ఆశించదగ్గ స్థాయిలోనే సినిమాలు వచ్చాయనే చెప్పాలి. ఇటీవల కాలంలో సాంఘిక చిత్రాలు రావడం బాగా తగ్గిపోయింది. ఈ సాంఘిక చిత్రాల్లో భాగంగా ఉన్న హాస్యకథ, కళాత్మక, అభ్యుదయ, చైతన్య, ప్రేమ చిత్రాల గురించి విశ్లేషించే ప్రయత్నం ఇక్కడ జరుగుతుంది.

1.12.4.1. హాస్యకథా సినిమాలు

హాస్యం మానవుడికి ఆరోగ్యకరమైంది. దాదాపు ప్రతి సినిమాలో కనీసం ఒక్క హాస్య సన్నివేశమైన ఉంటుంది. దీనిని బట్టి హాస్యానికున్న ప్రాధాన్యాన్ని మనం అంచనావేయవచ్చు. తెలుగులో మొట్ట మొదటి హాస్యకథా చిత్రంగా '***Barrister Parvateesham'* was an insipid scree adaptation of a hilarious comic novel of the same name written By**

tasteful humorist Mokkapati Narasimha sastry.[111] **అని తెలియడం వల్ల మొదటి హాస్యచిత్రం 'బారిస్టర్ పార్వతీశం' అని గ్రహించవచ్చు.**

తెలుగు సినిమాల్లో హాస్యాన్ని ప్రధానంగా చూసేటప్పుడు భినయం, సంభాషణల ద్వారా, నటులు హాస్యం పండించే ప్రయత్నం చేస్తారు. సినిమాల్లో ప్రేక్షకుల్ని నవ్వించడానికి ప్రత్యేకించి కొన్ని పాత్రలు సృష్టించేవారు. ఈ హాస్యం అనేది అభినయం ద్వారా, అందంగా, ఆరోగ్యకరంగా, ఆహ్లాదకరంగా ఉండాలి. కానీ మనిషి ఎదుటి వారిని హేళన చేయటం, వారి లోపాలను ఎత్తి చూపి నవ్వటం హాస్యం అనిపించుకోదు. సినిమాలో బూతు పదాలు లేకుండా ఉండాలి. సినిమాల్లో తొలితరం, మలితరం నటుల్లో కొందరు రాజబాబు, రేలంగి, రమణారెడ్డి, అల్లు రామలింగయ్య, పద్మనాభం మొదలగువారు హావభావాల ద్వారా హాస్యం పండించేవారు. తర్వాత బ్రహ్మానందం, రాజేంద్రప్రసాద్, సుధాకర్, నరేష్, కోట శ్రీనివాసరావు హాస్య పాత్రల ద్వారా ప్రేక్షకులను మెప్పించే ప్రయత్నం చేసారు.

'తెలుగులో వచ్చిన హాస్యకథా చిత్రాల్లో కొన్ని 'పరమానందయ్య శిష్యులకథ', 'ఆహనాపెళ్ళంట', 'ఆ ఒక్కటి అడక్కు', 'జంబలకడిపంబ', 'చూపులు కలిసిన శుభవేళ', 'హైహై నాయకా', 'చిత్రం భళారే విచిత్రం', 'ఎదురింటి మొగుడు పక్కింటి పెళ్ళం', 'చంటబ్బాయి', 'పట్టుకోండి చూద్దాం' ఇలాంటి సినిమాలు తెలుగులో చాలా వరకు వచ్చాయి. నవరసాల్లో హాస్యానికి ఉన్న ప్రాధాన్యం వేరేగా చెప్పనక్కర్లేదు. దర్శకుడు జంధ్యాల తను తీసిన చిత్రాల్లో ఎక్కువగా హాస్య చిత్రాలున్నాయి. కథానాయకుడిగా రాజేంద్రప్రసాద్ హాస్య చిత్రాల్లో కనిపిస్తాడు. అయితే నేడు ఇలాంటి పరిస్థితికి భిన్నంగా ఉంది. మంచి హాస్య చిత్రాలు కరువయ్యాయి. మాటల్లో బూతు, వెకిలి చేష్టలు ఎక్కువయ్యాయి. తెలుగు సినిమాలు దీని నుండి ఎంత త్వరగా బయట పడితే ప్రజలకు అంత మేలు జరుగుతుంది. ఈ విధంగా హాస్యం తెలుగు సినిమాల్లో తనదైన ముద్ర వేసుకొని ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తుంది.

[111] Telugu cinema: పుట--18:1986

1.12.4.2. కళాత్మక సినిమాలు

సినిమాను భిన్న కళల సమూహంగా చెప్పవచ్చు. సినిమాలో సాహిత్యాంశాలతో పాటు, కళాత్మక అంశాలపై కూడా సినిమాలు తేసే ప్రయత్నం చేశారు. ఇలా కళాత్మక విలువలతో, ఒక కళ గురించి, దాని ఔనత్యాన్ని చెప్పే క్రమంలో వచ్చిన కొన్ని సినిమాలు *శంకరాభరణం', 'సాగర సంగమం', 'స్వర్ణ కమలం', 'సిరిసిరి మువ్వ', 'మయూరి', 'ఆనంద భైరవి', 'అమరశిల్పి జక్కన్న'* ఇందులో ఒక్కో చిత్రంలో ఒక్కో కళ గురించిన గొప్పతనాన్ని చూపించే ప్రయత్నం చేశారు. ఈ చిత్రాలు ఉత్తమ విలువలతో కూడిన కళాకండాలుగా నిలిచాయని చెప్పవచ్చు. సినిమా అనేది వ్యాపార విలువలతో కూడిన కళ. కానీ నేడు సినిమాలో వ్యాపారం తప్ప కళ అనేది కనుమరుగై పోయింది. తెలుగులో సినిమా నేడు హంగులు, ఆర్భాటాలు, విపరీతమైన ఖర్చు తప్పితే చాలావరకు నైతిక విలువలు కనుమరుగయ్యాయి.

'శంకరాభారణం' సినిమాలో సంగీతం యొక్క గొప్పతనం వివరించబడింది. జె.వి. సోమయాజులు నటన, తర్వాత వచ్చిన సినిమాల్లో ఆయన పేరుకంటే ముందు సినిమా పేరు వచ్చేంతగా ప్రాచుర్యం పొందింది. *'సాగర సంగమం'* సినిమాలో కమల్ హాసన్ బాలకృష్ణ పాత్రలో కళకోసం తన జీవితాన్ని త్యాగం చేసుకుంటాడు. కానీ ఆయనకు తగిన గుర్తింపు లభించదు. చివరకు తను పోయినా తాను నేర్చుకున్న కళ పోకూడదని భరతనాట్యం మరొకరికి నేర్పించి కళకు చావులేదని నిరూపించి కన్నుమూశాడు. 'స్వర్ణకమలం'లో కళ కోసం పడే తపన మనకు కనిపిస్తుంది. 'మయూరి' చిత్రం నిజ జీవితం ఆధారంగా వచ్చింది. ఇది కూడా గొప్ప కళాత్మక చిత్రం. దీనికి ప్రేక్షకుల నుండి మంచి స్పందన లభించింది. తెలుగు సినిమాలో కళాత్మక చిత్రాలు ఆశించిన స్థాయిలో మాత్రం రాలేదు. వీటిని తీయడానికి దర్శకులు, నిర్మాతలు ముందుకు రాకపోవడం, వ్యాపార పరంగా విజయం సాధించలేమనే అపోహ, కళపై పరిజ్ఞానం లేక పోవటం, కష్టంతో కూడినపని కావడం వల్ల ఇలాంటి సినిమాలు తీయాలనే ఆలోచన దర్శక, నిర్మాతలకు కరువైందనే చెప్పాలి. కళకు కళాకారులకు తగిన గుర్తింపు లభించే విధంగా చలనచిత్రాలు వస్తే సినిమా రంగం కలకాలం నిలుస్తుంది.

1.12.4.3. చైతన్య సినిమాలు

చైతన్యం అనే పదానికి ప్రాణం, జీవం, తెలివి, జ్ఞానం, అనే అర్థాలు ఉన్నాయి.[112] సమజంలో ఉన్న దోపిడిని, దొంగతనాలను, దౌర్జన్యాలను ఎదురిస్తూ, ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం కొన్ని సినిమాలు తీశారు. ఈ చైతన్య సినిమాలు అనేవి జాతిని జాగృతం చేయడానికి ఎంతగానో ఉపకరిస్తాయి. సమాజంలోని అన్యాయాలను ఎదిరిస్తూ, మహిళా, దళిత, రాజకీయ, కార్మిక, కర్షక సినిమాలు మొదలగునవి ఈ వర్గంలోనికి వస్తాయి. చైతన్య సినిమాలు అనగా నేడు వెంటనే స్ఫురించే వారిలో ఆర్. నారాయణ మూర్తి ఒకరు. ఈయన తీసిన సినిమాలు ఎక్కువగా కమ్యూనిస్టు భావజాలంతో, చైతన్య దృక్పథంలో కనిపిస్తాయి. ఈ చిత్రాలు సామాన్య మానవుడిని చైతన్యవంతం చేశాయనేది అక్షర సత్యం. తను నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం పనిచేసే నటుడు, దర్శకుడిగా నారాయణమూర్తి కనిపిస్తాడు.

ఇతడి చిత్రాల్లో ఎక్కువగా భూపోరాటం, దళితచైతన్యం, మహిళలను సంఘటిత పరచడం, ఆకాలంలో ఉన్న సమస్యలపై ప్రజలను చైతన్యవంతులను చేసేల సినిమాలు తీయడం ఈయన ప్రత్యేకత. *'భూపోరాటం', 'చీమలదండు', 'ఒరేయ్ రిక్షా', 'చీకటిసూర్యలు', 'లాల్ సలాం', 'దండోరా', 'ఛలో అసెంబ్లీ', 'పీపుల్స్ వార్'* సినిమాలను *చెప్పుకోవచ్చు. వీటితోపాటు ఇతర దర్శకుల చిత్రాలు 'ఒసేయ్ రాములమ్మ', 'ప్రతిఘటన', 'ఎర్రమల్లెలు', 'యువతరం కదిలింది.* మొదలలైన సినిమాలు శ్రామికులను, కార్మికులను, కర్షకులను, బడుగు బలహీన వర్గ కులాలను, ఏకంచేశాయి. అనడంలో ఆచ్చర్యంలేదు. *'ఎర్రమందారం'* సినిమాలో నాటి పంచాయితి వ్యవస్థలో రిజర్వేషన్ ఆధారంగా చేసుకుని వచ్చిన గ్రామసర్పంచ్ పదవిని, దళితుల స్థితిని వివరించే ప్రయత్నం జరిగింది. దొరకు ఎదురు తిరిగితే చావు తప్పదని హెచ్చరించాడు. కాని ఎంతటి సర్పమైన చలిచీమల చేతిలో చావాల్సిందేనని ముగింపులో చూపించారు.

దర్శకులు దాసరి నారాయణరావు ప్రతిభకు *'ఒసేయ్ రాములమ్మ'* సినిమా నిదర్శనం, ఇందులో తెలంగాణా అట్టడుగు ప్రజల జీవితాన్ని చిత్రీకరించారు. దొరచేతిలో పడి

---

[112] తెలుగు–తెలుగు నిఘంటువు: పుట–350:2011

నలిగిపోయిన ఒక అభాగ్యురాలి జీవితంతో పాటు, భూస్వామ్య వ్యవస్థను ప్రశ్నించడం, ఇందులో చూడవచ్చు. ఆధిపత్య వర్గానికి సవాలు విసిరితే సినిమాలపై నిషేధం తప్పదని *'రైతుబిడ్డ'* సినిమా ద్వారా చూపించారు. అంతటి శక్తివంతమైన సాధనంగా సినిమాను చెప్పవచ్చు.

1.12.4.4. ప్రేమ కథాచిత్రాలు

ప్రేమ అనే పదానికి వలపు, అనురాగం, మక్కువ, వాత్సల్యం, స్నేహం, హర్షం, పరియాచకం, గాలి, ఇష్టం.[113] అనే అర్థాలను సూచిస్తుంది. తెలుగు సినిమాల్లో ప్రేమకథా చిత్రాలకు కొదవలేదనే చెప్పాలి. ఇందులో అమర ప్రేమ, భగ్నప్రేమ, సుఖాంత ప్రేమ, అంశాలతో ఈ చిత్రాలను తెరకెక్కించారు. కొన్ని సినిమాల్లో ప్రేమించిన ప్రేయసి సుఖం కోసం అన్నిటిని వదులుకోవడం ఒకరకమైతే. మరోరకం సినిమాలు నిరంతరం ఆమె ఉహాల్లో ఉంటూ బతుకడం, చివరకు మందుకు బానిస కావడం ఇంకో రకమైన సినిమాలు. ఇక కొన్ని సినిమాలు ప్రేమించిన ప్రేయసి కోసం ఎన్ని కష్టాలు వచ్చిన ఎదురించి చివరకు ఆమెను పెళ్ళిచేసుకోవడం సుఖాంతంగా జీవితం గడపడం చూడవచ్చు. భగ్న ప్రేమకు 'దేవదాసు', 'ప్రేమనగర్', 'స్వయంవరం', 'మజ్ను'చిత్రాలను చెప్పవచ్చు. మరికొన్ని ప్రేమకథా చిత్రాలు పెద్దలను ఒప్పించి వారి సహకారంలో పెళ్ళి చెసుకుంటే, ఇంకొన్ని చలనచిత్రాల్లో వారిని ఎదిరించి, కించపరిచి పారిపోయి పెళ్ళి చేసుకోవడం చూడవచ్చు.

ఈ తరహాలో 1980 దశకం నుండి ఎక్కువగా చలనచిత్రాలు వచ్చాయి. ఇందులో కులాంతర, మతాంతర ప్రేమ, ఆస్తిఅంతస్తులు వంటి విషయాలలో ప్రేమకథా చిత్రాలు వచ్చాయి. *ప్రేమఖైది, సీతాకోకచిలుక, ప్రేమ, ప్రేమికుడు, ప్రేమదేశం, ప్రేమికులరోజు, పెళ్ళిసందడి, సుస్వాగతం, తొలిప్రేమ, ప్రేమంటే ఇదేరా, ప్రేమించుకుందాం రా* మొదలైనవి.

2000 సంవత్సరం తరువాత వచ్చిన ప్రేమకథా చిత్రాలు చాలా దారుణంగా తయారయ్యాయి. ఇందులో గమ్యం, లక్ష్యం లాంటివి ఏమి లేకుండగానే కౌమారంలో ఉన్న యువతీయువకులు తప్పుదారి పట్టించేటట్లు వచ్చాయి. చిత్రం, జయం, నువ్వు-నేను లాంటి

[113] తెలుగు-తెలుగు నిఘంటువు: పుట-742:2011

సినిమాలు సమాజంపై చెడు ప్రభావాన్ని కల్పించాయి. దీనిలో ప్రేమను అడ్డం పెట్టుకుని యువతను పెడదారి పట్టించడం చూడవచ్చు. *'తొలిప్రేమ'* చలనచిత్రంలో ప్రేమకు లక్ష్యానికి మధ్య ఉన్న బాధ్యతలను విడమరచి చెప్పింది. ఇవే కాకుండా తల్లిదండ్రులు, స్నేహితులు, సోదరి సోదరులు, గురుశిష్యులు ఇలా భిన్న కోణాల్లో చిత్రాలు వెలుగులోకి వచ్చాయి.

తెలుగు సినిమాల్లో ప్రేమ వెనుక ఉన్న హింస, కౄరత్వం, అవకాశవాదం, మోసాలు నశించాలి. యువతి యువకులను సక్రమైన మార్గంలో నడిపేట్లు సినిమాలు ఉండాలి. వారిని తప్పుదారి పట్టించరాదు. నేడు ఇలాంటి సినిమాల్లో శృంగార సన్నివేశాలకు, అసభ్య పదజాలానికి, ఎక్కువగా ఆస్కారం కనిపిస్తుంది. మరిన్ని మంచి ప్రేమకథా చిత్రాలు రావడం ఎంతైనా అవసరం. ట్రెండ్ పేరుతో దర్శకులు యువతను తప్పుదారి పట్టిస్తున్నారు. కొన్ని కుటుంబాల చేతిలో తెలుగు సినిమా పరిశ్రమ ఇవ్వాల చిక్కుకుంది.

ఇవేకాకుండా మహిళా చిత్రాలు, బాలల చిత్రాలు, అనువాద చిత్రాలు, కౌబాయ్ చిత్రాలు, సైన్సు చిత్రాలుగా విభజించవచ్చు. పై వర్గీకరణ వల్ల సినిమాలను అధ్యయనం చేయడం సులభతరం అవుతుంది. దీనిని బట్టి మనం చూస్తున్న సినిమా ఏ వర్గానికి చెందినది? ప్రేక్షకుడు ఎలాంటి సినిమాను ఎక్కువగా ఆదరిస్తారో తెలిసిపోతుంది. అంతేగాకుండా విజయ అవకాశాలు సులభం అవుతాయి. తెలుగు సినిమాల్లో ఎక్కువగా సాంఘిక చిత్రాలు వచ్చాయి. ఈ సినిమాల వర్గీకరణ ద్వారా ఆ రోజుల్లో సమాజంలోని పరిస్థితులను, సినిమాల ద్వారా అంచనా వేయవచ్చు. ఒక విధంగా సినిమా సమాజాన్ని ప్రతిబింబిస్తుంది. సమాజాన్ని మనం సినిమాల్లో చూసే ఆస్కారం ఉంది. ఆరోజుల్లో సమాజంలో ఉన్న పరిస్థితులను బట్టి ఆయా కాలాల్లో ఆయా సినిమాలు వెలువడ్డాయని గుర్తించవచ్చు. ఒక్క సినిమా తీయాలంటే అందులో దాదాపు 24 విభాగాల వారు కలిసి పని చేయాల్సి ఉంటుంది. సినిమా అనేది సమిష్టి కృషి ఫలితంగా ఏర్పడింది. ఇందులో ఏ ఒక్కరు సరిగ్గా పనిచేయక పోయిన అపజయం పాలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. నేడు వచ్చే సినిమాలు ఎక్కువగా మాఫీయా, రియల్ ఎస్టేట్, డ్రగ్స్, అశ్లీలం, దొంగతనం, దోపిడీలను ప్రోత్సహించే విధంగా ఉంటున్నాయి. పెద్ద సినిమాలు చిన్న సినిమాలను రాకుండా అడ్డుకుంటున్నాయి, ఇక్కడా ఆధిపత్య పోరు ఎక్కువగా నడుస్తుంది. కేవలం కొద్ది మంది చేతుల్లో మాత్రమే సినిమా

పరిశ్రమ నడుస్తుంది. నటులు ఒకే కుటుంబానికి చెందినవారు తరతరాలుగా రావడం వీరిని ప్రేక్షకులపై బలవంతంగా రుద్దడం జరుగుతుంది. ఈక్రమంలో ప్రేక్షకులు కూడా ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. ఇలాంటి సంస్కృతి పోయి సినిమా, సమాజం కోసం అనే నూతన భావాలు దర్శకుల్లో, రచయితల్లో రావాలి. ప్రజలను చైతన్య వంతం చేసే విధంగా సినిమాలు ఉండాలి.

1.13. సినిమాలుగా మారిన తెలుగు నవలలు

తెలుగు నవలలు సినిమాలుగా చిత్రించడం *'బారిస్టర్ పార్వతీశం'* నవలతో ప్రారంభమై నేటికి కొనసాగుతూనే ఉన్నది. ఇలా వచ్చిన తెలుగు నవల చిత్రాలు జయాప జయాలు చవిచూసినా అవికూడా సాహిత్య సేవ చేశాయని చెప్పవచ్చు. వీటికి వికీపిడియా, యస్వీ. రామారావు రాసిన *'తెలుగు సినిమా చరిత్ర',* మామిడి హరికృష్ణ రాసిన *'తెలుగు సినిమాల్లో భాష సాహిత్యం సంస్కృతి'* గ్రంథాలు ఆధారం. వీటితో పాటు సినిమా సాహిత్య వ్యాసాలు. కింద పేర్కొన్న నవల ఆధారిత సినిమాలు మాత్రమే కాకుండా ఇంకా సినిమాలుగా వచ్చిన తెలుగు నవలలు ఉన్నాయి.

'బారిష్టర్ పార్వతీశం' నవల ఆధారంగా తెలుగులో వచ్చిన మొట్ట మొదట హాస్య కథా చిత్రం. ఇది హెచ్.ఎం రెడ్డి దర్శకత్వంలో ***'బారిష్టర్ పార్వతీశం'*** సినిమాగా తెరకెక్కింది. ఇదే విషయాన్ని పరుచూరి గోపాలకృష్ణ *"తొలి నవలా చిత్రం బారిష్టర్ పార్వతీశం 1940 అని "తెలుగు సినిమా సాహిత్యం కథా-కథనం-శిల్పం" గ్రంథంలో పేర్కొన్నారు*[114] దీనిలో లంకసత్యం ప్రధాన పాత్రలో నటించగా, జి. వరలక్ష్మి పార్వతీశం భార్యగా నటించింది. మద్రాసు యునైటెడ్ ఆర్టిస్ట్ కార్పోరేషన్ నిర్మాణ సంస్థ. ఇందులో *"ప్రేమయే జగతి దేవుడు లేని జగతి", "పోయిరా ప్రియుడా లండన్ పోయిరా".* అనే రెండు పాటలున్నట్లు తెలుస్తుంది. ఇలా తొలి నవలాచిత్రం నిర్మించబడింది. దీని తర్వాత నుండి అనేక నవలా చిత్రాలు వచ్చాయి. ముఖ్యంగా 1975-1990 ప్రాంతంలో చాలా నవలా చిత్రాలు వచ్చాయి. నేటికి నవల

---

[114] తెలుగు సినిమా సాహిత్యం కథా-కథనం-శిల్పం:పుట-11:2004

ఆధారిత చిత్రాలు వస్తూనే ఉన్నాయి. ఇలా వచ్చిన నవల చిత్రాలను కింద పేర్కొనటం జరిగింది.

- పినిశెట్టి శ్రీరామమూర్తి రాసిన ***'అక్కచెల్లెళ్ళు'*** నవల తాతినేని ప్రకాశరావు దర్శకత్వంలో 'పరివర్తన' (1954) సినిమాగా తెరకెక్కించారు, అక్కినేని నాగేశ్వర రావు, ఎన్టీఆర్, సావిత్రి నటీనటులు.
- పి. శ్రీదేవి రాసిన '***కాలాతీత వ్యక్తులు'*** నవల ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంలో 'చదువుకున్న అమ్మాయిలు' (1963) సినిమాగా తెరకెక్కించారు. అక్కినేని నాగేశ్వర రావు, సావిత్రి, కృష్ణకుమారి నటీనటులు
- కోడూరి కౌసల్య దేవి రాసిన ***'చక్రభ్రమణం'*** నవల ***'డాక్టర్ చక్రవర్తి'*** (1964) సినిమాగా ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంలో తెరకెక్కించారు. అక్కినేని నాగేశ్వర రావు, సావిత్రి, జగ్గయ్య నటీనటులు. బంగారు నంది అవార్డు అందుకున్న తొలి తెలుగు చలనచిత్రం
- విశ్వనాథ సత్యనారాయణ రాసిన ***'ఏకవీర'*** నవల సి.యస్. రావు దర్శకత్వంలో 'ఏకవీర' (1969) సినిమాగా రూపొందింది. ఎన్టీఆర్, కాంతారావు, కె.ఆర్ విజయ, జమున నటీనటులు.
- యద్దనపూడి సులోచనరాణి రాసిన ***'జైజవాన్'*** నవల డాక్టర్ యోగానంద్ దర్శకత్వంలో 'జైజవాన్' (1970) సినిమాగా తెరకెక్కించారు. అక్కినేని నాగేశ్వర రావు, భారతి, నాగభూషణం నటీనటులు.
- కోడూరి కౌసల్యాదేవి రాసిన ***'ప్రేమనగర్'*** నవల కె. యస్. ప్రకాశరావు దర్శకత్వం లో *'ప్రేమనగర్'* (1971) సినిమాగా తెరకెక్కించారు. అక్కినేని నాగేశ్వరరావు, సావిత్రి, నటీనటులు.
- యద్దనపూడి సులోచనారాణి రాసిన '***జీవన తరంగాలు'*** నవల తాతినేని రామారావు దర్శకత్వంలో *'జీవన తరంగాలు'* (1973) సినిమాగా తెరకెక్కింది. శోభన్ బాబు, కృష్ణన్ రాజు, వాణిశ్రీ నటీనటులు.
- తమిరిశ జానకి రాసిన ***'విశాలి'*** నవల ఎం. సంజీవని దర్శకత్వంలో 'విశాలి'

(1973) సినిమాగా రూపొందింది. కృష్ణన్ రాజు, శారద నటీనటులు.

- యద్దనపూడి సులోచనారాణి రాసిన ***'మీనా'*** నవల విజయనిర్మల దర్శకత్వంలో *'మీనా'* (1974) సినిమాగా వచ్చింది. కృష్ణ, విజయనిర్మల, చంద్రకళ నటీనటులు.
- రంగనాయకమ్మ రాసిన ***'కృష్ణవేణి'*** నవల వి. మధుసూధనరావు దర్శకత్వంలో *'కృష్ణవేణి'* (1974) సినిమాగా తెరకెక్కింది. కృష్ణన్ రాజు, వాణిశ్రీ నటీనటులు.
- రంగనాయకమ్మ రాసిన ***'బలిపీఠం'*** నవల దర్శకుడు దాసరి నారాయణరావు *'బలిపీఠం'* (1975) సినిమాగా తీశారు. శోభన్ బాబు, శారద, రాజబాబు నటీనటులు.
- యద్దనపూడి సులోచనారాణి రాసిన ***'సెక్రటరి'*** నవల కె. యస్. ప్రకాశరావు దర్శకత్వంలో *'సెక్రటరి'* (1976) సినిమాగా మలిచారు. అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీ, జయసుధ, నటీనటులు.
- దాశరథి రంగాచార్యులు రాసిన ***'చిల్లర దేవుళ్ళు'*** నవల మధుసూధనరావు దర్శకత్వంలో *'చిల్లరదేవుళ్ళు'* (1975) సినిమాగా వచ్చింది. ప్రభాకర్, కాంచన నటీనటులు.
- యద్దనపూడి సులోచనారాణి రాసిన ***'రాధాకృష్ణ'*** నవల కె. రాఘవేంద్ర రావు దర్శకత్వంలో *'రాధాకృష్ణ'* (1978) సినిమాగా తెరకెక్కించారు. శోభన్ బాబు, జయసుధ నటీనటులు.
- రంగనాయకమ్మ రాసిన ***'ఇదెక్కడి న్యాయం'*** నవల దర్శకుడు దాసరి నారాయణ రావు *'గోరింటాకు'* (1979) సినిమాగా మలిచారు. నటీనటులు శోభన్ బాబు, సుజాత
- యద్దనపూడి సులోచనారాణి రాసిన ***'అగ్నిపూలు'*** నవల కె. బాపయ్య దర్శకత్వంలో *'అగ్నిపూలు'* (1981) సినిమాగా వచ్చింది. జయసుధ, కృష్ణన్ రాజు నటీనటులు.
- యద్దనపూడి సులోచనారాణి రాసిన ***'గిరిజా కళ్యాణం'*** నవల దర్శకుడు KSR దాస్ *'గిరిజాకళ్యాణం'* (1981) సినిమాగా మలిచారు. శోభన్ బాబు, జయసుధ నటీనటులు.
- పోలాప్రగడ సత్యనారాయణ రాసిన ***'కౌసల్య'*** నవల కె. బాబురావు దర్శకత్వంలో

'తల్లిదండ్రులు' (1970) సినిమాగా తేరకేక్కించారు, నటీనటులు జగ్గయ్య, సావిత్రి. వీరి ***'దీపశ్రీ'*** నవల *'రామరాజ్యం'* (1973) సినిమాగా చిత్రీకరించారు.

- ఆనందారామం రాసిన ***'మమతల కోవెల'*** నవల దర్శకుడు కె. రాఘవేంద్రరావు *'జ్యోతి'* (1976) సినిమాగా మలిచారు. జయసుధ, మురళి మోహన్ నటించారు.
- కవిలిపాటి విజయలక్ష్మి రాసిన ***'విధి విన్యాసాలు'*** నవల *'తాసిల్దార్ గారి అమ్మాయి'* (1971) సినిమాగా తెరకెక్కించారు. శోభన్ బాబు, జమున నటించారు.
- డి. కామేశ్వరి రాసిన ***'కొత్తమలుపు'*** నవల దర్శకుడు కోదండరామిరెడ్డి *'న్యాయం కావాలి'* (1981) సినిమాగా రూపొందించారు. నటీనటులు చిరంజీవి, రాధిక, జగ్గయ్య.
- యద్దనపూడి సులోచనారాణి రాసిన ***'ప్రేమ సింహాసనం'*** నవల భీమవరం మస్తానరావు దర్శకత్వంలో *'ప్రేమసింహాసనం'* (1981) సినిమాగా తెరకెక్కించారు. నటీనటులు NTR, భారతి
- ఆనందారామం రాసిన ***'జాగృతి'*** నవల కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో *'త్రిశూలం'* (1982) సినిమాగా వచ్చింది. నటీనటులు కృష్ణన్ రాజు, శ్రీదేవి, రాధిక
- యండమూరి వీరేంద్రనాథ్ రాసిన ***'అభిలాష'*** నవల దర్శకుడు కోదండ రామిరెడ్డి *'అభిలాష'* (1983)సినిమాగా తెరకెక్కించారు. చిరంజీవి, రాధిక నటీనటులు.
- యండమూరి వీరేంద్రనాథ్ రాసిన ***'ఛాలెంజ్'*** నవల దర్శకుడు కోదండ రామిరెడ్డి *'ఛాలెంజ్'* (1984)సినిమాగా తెరకెక్కించారు. చిరంజీవి, సుహాసిని, విజయశాంతి నటీనటులు.
- పొత్తూరి విజయలక్ష్మి రాసిన ***'ప్రేమలేఖ'*** నవల దర్శకుడు జంధ్యాల శ్రీవారికి *'ప్రేమలేఖ'* (1984) సినిమాగా మలిచారు. నటీనటులు నరేష్, పూర్ణిమ
- వంశీ రాసిన ***'మహల్లో కోకిల'*** నవల దర్శకుడు వంశీ *'సితార'* (1984)సినిమాగా మలిచారు. నటీనటులు సుమన్, భాను ప్రియ.
- యండమూరి వీరేంద్రనాథ్ రాసిన ***'రక్తసింధూరం'*** నవల దర్శకుడు కోదండ రామిరెడ్డి *'రక్తసింధూరం'* (1985) సినిమాగా తెరకెక్కించారు. చిరంజీవి, రాధ నటీనటులు

- మల్లాది వెంకట కృష్ణమూర్తి రాసిన '***పెద్దలకు మాత్రమే***' నవల దర్శకుడు జంధ్యాల *'శ్రీమతి శోభనం'* (1985) సినిమాగా మలిచారు. నరేష్, అనితారెడ్డి నటీనటులు.
- యండమూరి వీరేంద్రనాథ్ రాసిన '***సంపూర్ణ ప్రేమాయణం***' నవల దర్శకుడు NB చక్రవర్తి *'సంపూర్ణ ప్రేమాయణం'* (1984) సినిమాగా తెరకెక్కించారు. శోభన్ బాబు, జయప్రద నటీనటులు.
- మల్లాది వెంకటకృష్ణమూర్తి రాసిన '***ధర్మయుద్ధం***' నవల ఎం. ఆనంద్ కుమార్ దర్శకత్వంలో *'ఇదేనా న్యాయం'* (1986) సినిమాగా తెరకెక్కింది. నటీనటులు భాను చందర్, చంద్రమోహన్, రజిని
- యండమూరి వీరేంద్రనాథ్ రాసిన '***ఒక రాధ ఇద్దరు కృష్ణులు***' నవల దర్శకుడు కోదండ రామిరెడ్డి *'ఒక రాధ ఇద్దరు కృష్ణులు'* (1985) సినిమాగా తెరకెక్కించారు. కమల్ హసన్, శ్రీదేవి, సంయుక్త నటీనటులు
- యండమూరి వీరేంద్రనాథ్ రాసిన '***కాష్మోర***' నవల దర్శకుడు NB చక్రవర్తి *'కాష్మోర'* (1986) సినిమాగా తెరకెక్కించారు. రాజేంద్రప్రసాద్, భాను ప్రియ. నటీనటులు
- మల్లాది వెంకటకృష్ణమూర్తి రాసిన '***చంటబ్బాయ్***' నవల జంధ్యాల దర్శకత్వంలో *'చంటబ్బాయ్'* (1986) సినిమాగా తెరకెక్కింది. నటీనటులు చిరంజీవి, సుహాసిని
- యండమూరి వీరేంద్రనాథ్ రాసిన '***రాక్షసుడు***' నవల దర్శకుడు AK రెడ్డి *'రాక్షసుడు'* (1986) సినిమాగా తెరకెక్కించారు. చిరంజీవి, రాధ నటీనటులు
- మల్లాది వెంకటకృష్ణమూర్తి రాసిన '***రెండురెళ్ళఆరు***' నవల జంధ్యాల దర్శకత్వంలో *'రెండురెళ్ళ ఆరు'* (1986) సినిమాగా రూపొందించారు. రాజేంద్రప్రసాద్, చంద్రమోహన్, శశికళ నటీనటులు
- కొమ్మనపల్లి గణపతి రావు రాసిన '***అరణ్యకాండ***' నవల క్రాంతి కుమార్ దర్శకత్వంలో 'అరణ్యకాండ' (1987) సినిమాగా రూపు దిద్దుకుంది. నాగర్జున్, అశ్విని, రాజేంద్ర ప్రసాద్ నటీనటులు
- యండమూరి వీరేంద్రనాథ్ రాసిన '***నల్లంచు తెల్లచీర***' నవల దర్శకుడు కోదండ రామిరెడ్డి *'దొంగమొగుడు'* (1987)సినిమాగా తెరకెక్కించారు. చిరంజీవి, రాధిక,

భానుప్రియ   నటీనటులు

- మల్లాది వెంకట కృష్ణమూర్తి రాసిన ***'మిస్టర్. వి'*** నవల సత్యానంద్ దర్శకత్వంలో *'ఝాన్సీరాణి'* (1988) సినిమాగా రూపొందించారు. రాజేంద్ర ప్రసాద్, భాను ప్రియ నటీనటులు
- మల్లాది వెంకటకృష్ణమూర్తి రాసిన ***'నీకునాకుపెళ్ళంట'*** నవల జంధ్యాల దర్శకత్వంలో *'నీకు నాకు పెళ్ళంట'* (1988) సినిమాగా రూపొందించారు. నటీనటులు రాజశేఖర్, చంద్ర మోహన్, అశ్విని
- యండమూరి వీరేంద్రనాథ్ రాసిన ***'మరణ మృదంగం'*** నవల దర్శకుడు కోదండ రామిరెడ్డి *'మరణమృదంగం'* (1988) సినిమాగా తెరకెక్కించారు. చిరంజీవి, సుహాసిని, నటీనటులు
- యండమూరి వీరేంద్రనాథ్ రాసిన '***రక్తాభిషేకం***' నవల దర్శకుడు కోదండ రామిరెడ్డి '*రక్తాభిషేకం*' (1988) సినిమాగా తెరకెక్కించారు. నటీనటులు బాలకృష్ణ, శరత్ బాబు, రాధ
- మల్లిక్ రాసిన '***వివాహ భోజనంబు***' నవల దర్శకుడు జంధ్యాల '*వివాహ భోజనంబు*' (1988) సినిమాగా మలిచారు. నటీనటులు రాజేంద్రప్రసాద్, అశ్విని
- యండమూరి వీరేంద్రనాథ్ రాసిన ***'థ్రిల్లర్'*** నవల దర్శకుడు రవిరాజా పిని శెట్టి '*ముత్యమంత ముద్దు*' (1989) సినిమాగా తెరకెక్కించారు. నటీనటులు రాజేంద్ర ప్రసాద్, సీతా
- యండమూరి వీరేంద్రనాథ్ రాసిన '***రుద్రనేత్ర***' నవల దర్శకుడు కే రాఘవేంద్రరావు *'రుద్రనేత్ర'* (1989) సినిమాగా తెరకెక్కించారు. నటీనటులు చిరంజీవి,
- యండమూరి వీరేంద్రనాథ్ రాసిన '***అగ్నిప్రవేశం***' నవల తానే స్వయంగా దర్శకత్వం వహించి '*అగ్నిప్రవేశం*' (1990) సినిమాగా తెరకెక్కించారు. యమున, రమ్యకృష్ణ నటించారు.
- కొల్లపల్లి ఈశ్వర్ రాసిన '***హరిశ్చంద్రుడు అబద్ధమాడితే***' నవల వంశీ దర్శకత్వంలో 'ఏప్రిల్ 1 విడుదల' (1991) సినిమాగా రూపొందించారు. రాజేంద్రప్రసాద్, శోభన

నటీనటులు

- మల్లాది వెంకట కృష్ణమూర్తి రాసిన '***తేనేటీగ***' నవల ఎం. నందకుమార్ దర్శకత్వంలో *'తేనెటీగ'* (1991) సినిమాగా రూపొందించారు. రాజేంద్రప్రసాద్, రేఖ నటీనటులు
- పొత్తూరి విజయలక్ష్మి రాసిన '***సంపూర్ణ గోలయనం***' నవల దర్శకుడు జంధ్యాల *'ప్రేమ ఎంత మధురం'* సినిమాగా తెరకెక్కించారు, నటీనటులు నరేష్, మయూరి
- యండమూరి వీరేంద్రనాథ్ రాసిన '***స్టువర్టుపురం పోలీస్ స్టేషన్***' నవల తానె దర్శకత్వం వహించి *'స్టువర్టుపురం పోలీస్ స్టేషన్'* (1991) సినిమాగా తెరకెక్కించారు. చిరంజీవి, విజయశాంతి, నిరోష నటించారు.
- మల్లాది వెంకట కృష్ణమూర్తి రాసిన '***రేపటి కొడుకు***' నవల ముత్యాల సుబ్బయ్య దర్శకత్వంలో *'రేపటికొడుకు'* (1992) సినిమాగా రూపొందించారు. చంద్ర మోహన్, జయసుద, నటీనటులు
- మల్లాది వెంకట కృష్ణమూర్తి రాసిన '***వెడ్డింగ్ బెల్స్***' నవల రామారావు దర్శకత్వంలో *'గోల్ మాల్ గోవిందం'* (1992) సినిమాగా రూపొందించారు. రాజేంద్రప్రసాద్, నటీనటులు
- యండమూరి వీరేంద్రనాథ్ రాసిన '***కొంగుచాటు కృష్ణుడు***' నవల దర్శకుడు కె. యస్. రామారావు *'కొంగుచాటు కృష్ణుడు'* (1993) సినిమాగా తెరకెక్కించారు. నటీనటులు నరేష్, మీనా
- జి. వి. అమరేశ్వర్ రాసిన '***రెండిళ్ళ పూజారి***' నవల టి. ప్రభాకర్ దర్శకత్వంలో *'రెండిళ్ళ పూజారి'* (1993) సినిమాగా చిత్రీకరించారు. సుమన్, శోభన నటీనటులు.
- మల్లిక్ రాసిన రాసిన '***పరుగో పరుగు***' నవల ఆధారంగా రేలంగి నరసింహారావు దర్శకత్వంలో *'పరుగో పరుగు'* (1994) సినిమాగా వచ్చింది. రాజేంద్ర ప్రసాద్, శృతి నటీనటులు
- ద్వివేదుల విశాలాక్షి రాసిన '***వారధి***' నవల విజయనిర్మల దర్శకత్వంలో *'రెండు కుటుంబాల కథ'* (1970) సినిమాగా చిత్రీకరించారు. కృష్ణ, కస్తూరి నటించారు

- మల్లిక్ రాసిన '***మగరాయుడు***' నవల ఆధారంగా ఇ.వి.వి. సత్యనారాయణ దర్శకత్వంలో '*మగరాయుడు*' (1994) సినిమాగా రూపుదిద్దుకుంది. నటీనటులు కార్తీక్, విజయ శాంతి
- మల్లాది వెంకట కృష్ణమూర్తి రాసిన '***ష్ గప్ చుప్***' నవల అదే పేరుతో (1994)లో జంధ్యాల దర్శకత్వంలో సినిమాగా రూపుదిద్దుకుంది. వరుణ్ కుమార్, భాను ప్రియ నటీనటులు
- యండమూరి వీరేంద్రనాథ్ రాసిన '***వెన్నెల్లో ఆడపిల్ల***' నవల దర్శకుడు రవి శంకర్ '*హలో ఐలవ్ యూ*' (1997) సినిమాగా రూపొందించారు. శ్రీకాంత్ నటించారు
- మల్లాది వెంకట కృష్ణమూర్తి రాసిన '***విటమిన్ ఎం***' నవల '*లక్కీచాన్స్*' (1994)లో సినిమాగా రూపుదిద్దుకుంది. రాజేంద్రప్రసాద్, కాంచన నటీనటులు.
- మల్లాది వెంకట కృష్ణమూర్తి రాసిన '***రేపోమాపో పెళ్ళంట***' నవల జంధ్యాల దర్శకత్వంలో '*విచిత్రం*' (1999) సినిమాగా రూపుదిద్దుకుంది. బ్రహ్మానందం, గజల్, నటీనటులు
- మల్లాది వెంకటకృష్ణమూర్తి రాసిన '***డబ్బెవడికి చేదు***' నవల రేలంగి నరసింహారావు దర్శకత్వంలో అదే పేరుతో (1987) సినిమాగా రూపుదిద్దుకుంది. నటీనటులు రాజేంద్రప్రసాద్, సీత
- పొత్తూరి విజయలక్ష్మి రాసిన '***శంకర్రావు పెళ్లి***' నవల '*ప్రేమచిత్రం పెళ్లి విచిత్రం*' (1993) సినిమాగా తెరకెక్కించారు. నటీనటులు నరేష్, వాణి విశ్వనాథ్
- యద్దనపూడి సులోచనారాణి రాసిన '***ఆత్మీయులు***' నవల అదే పేరుతో సినిమాగా (1969) లో తేరకేక్కించారు. ANR, వాణిశ్రీ నటీనటులు
- యద్దనపూడి సులోచనారాణి రాసిన '***ప్రేమలేఖలు***' నవల అదే పేరుతో సినిమాగా (1977) లో తేరకేక్కించారు. నటీనటులు జయసుధ, మురళి మోహన్
- యండమూరి వీరేంద్రనాథ్ రాసిన '***అనైతికం***' నవల అదే పేరుతో (2013) సినిమాగా వచ్చింది. రవి బాబు, ఆశా శైని నటించారు.
- బలభద్రపాత్రుని రమణి రాసిన '***నీకు నాకు మధ్య***' నవల చంద్రసిద్దార్థ దర్శకత్వంలో

'మధుమాసం' (2007) సినిమాగా రూపొందించారు. నటీనటులు సుమంత్, స్నేహ

- బలభద్రపాత్రుని రమణి రాసిన ***'రేపల్లెలోరాధ'*** నవల అదే పేరుతో (2001) సినిమాగా వచ్చింది.
- చల్లా సుబ్రహ్మణ్యం రాసిన ***'ఓ వర్షం కురిసిన రాత్రి'*** నవల అదే పేరుతో సినిమాగా (1989) చిత్రికరించారు దర్శకులు.
- మాదిరెడ్డి సులోచన రాసిన ***'శిక్ష'*** నవల 'మేనకోడలు' (1972) సినిమాగా మలిచారు. అలాగే ***'సంసారనౌక'*** నవల దర్శకుడు సి.యస్. రావు *'ఆడంబరాలు అనుబందాలు'* చలనచిత్రంగా తీసుకువచ్చారు. కృష్ణ, శారద నటీనటులు
- కె. రామలక్ష్మి రాసిన ***'ఆడది'*** నవల *'జీవనజ్యోతి'* (1975) సినిమాగా కె. విశ్వనాథ్ దర్శకత్వంలో తెరకెక్కించారు. శోభన్ బాబు, వాణిశ్రీ నటీనటులు. వీరి ***'కరుణ కథ'*** నవల *'అభిమానవతి'* (1975) సినిమాగా వచ్చింది.
- పోల్కంపల్లి శాంతాదేవి రాసిన ***'చండీప్రియ'*** నవల వి. మధుసూదనరావు దర్శకత్వంలో అదే పేరుతో (1980) సినిమాగా చిత్రికరించారు. శోభన్ బాబు, జయప్రద నటీనటులు. ఈమె ***'మరోమలుపు'*** నవల *'ఇదెక్కడి న్యాయం'* (1977) చలనచిత్రంగా మలచబడింది.
- మాదిరెడ్డి సులోచన రాసిన *'అగ్ని పరీక్ష'* నవల *'కలవారి సంసారం'* (1982) సినిమాగా చిత్రీకరించారు. కృష్ణ, శ్రీదేవి నటించారు.
- ***'సంభవామి యుగే యుగే'*** నవల పరుచూరి బ్రదర్స్ దర్శకత్వంలో 'సర్పయాగం' (1991) సినిమాగా మలిచారు. శోభన్ బాబు, రేఖ నటించారు.
- మల్లాది వెంకటకృష్ణ మూర్తి రాసిన ***'మిసెస్ పరాంకుశం'*** (1986) నవల దర్శకులు పూరి జగన్నాథ్ *'జ్యోతిలక్ష్మి'* (2015) సినిమాగా మలిచారు. నటీనటులు ఛార్మి.

ఇందులో ఎక్కువ నవలలు ముందు పాఠకులకు పరిచయమైనవే. లభించిన ఆధారాల ప్రకారం వీటిని మాత్రమే ఈ సిద్ధాంత గ్రంథంలో పొందుపరచడం జరిగింది. ఇవి మాత్రమే కాకుండా ఇంకా చాలా నవలలు వచ్చాయి. తెలుగులో మాత్రమే కాకుండా

దాదాపుగా అన్ని భాషల్లో ఉన్న నవలలు సినిమాలుగా తీసే ప్రయత్నం చేశారు.

1.14. తెలుగు సినిమాల్లో ఏకవీర, బలిపీఠం స్థానం

విశ్వనాథ సత్యనారాయణ 1929-31 ప్రాంతంలో రాసిని *'ఏకవీర'* నవల సినిమాగా రావడానికి చాలా సంవత్సరాలు పట్టింది. ఈ సినిమా కు Central Bord of Film Censors వారు జారి చేసిన సర్టిఫికెట్ నెంబర్ 65016. Gauge of film 35mm, length of the film 4761.00 miters, 18 Reels తో, 26 నవంబర్, 1969 రోజున U సర్టిఫికేట్ తో, తెలుగు సినిమాగా, దృశ్య రూపంలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

రంగనాయకమ్మ1962లో *బలిపీఠం* నవల రాశారు. ఇది సినిమగా రావడానికి పదమూడు సంవత్సరాలు పట్టింది. దీనికి Central Bord of Film Censors వారు జారి చేసిన సర్టిఫికెట్ నెంబర్ 77647, 18 Reels,10 జూలై 1975లో, U సర్టిఫికేట్ ద్వారా, తెలుగు కలర్ సినిమాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

ఇలా రెండు నవలలు పరిశీలించి చూస్తే ఒక నవల సినిమగా రావడానికి ఖచ్చితంగా చెప్పలేము కానీ, దాదాపుగా పది సంవత్సరాలు పట్టవచ్చునని గ్రహించవచ్చు. ఎందుకంటే నవలను సినిమగా తీయడం భారీ వ్యయంతో కూడుకున్నది. బహుశా అందుకేనేమో నవలలు వచ్చినా, అవి ప్రాచుర్యం పొందిన తరువాతనే వాటి గురించి మరోసారి అలోచించి, సినిమాలుగా మలచి ప్రేక్షకులకు అందిస్తున్నారని భావించవచ్చు.

ఏకవీర విశ్వనాథ సత్యనారాయణ గారి ఈ నవల సినిమగా వచ్చినట్లు ఆధారాలు లభిస్తున్నాయి. అయితే సినిమా రచయితగా విశ్వనాథ ప్రయత్నాలు చేశారని తెలుస్తుంది. *'సాహితీ రంగంలో పేరొందిన కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ రచయితగా 'ఆకాశరాజు' చిత్రానికి పనిచేసినా ఆ రంగంలో రాణించలేక పోయారు.*[115] అని తెలుస్తుంది.

రంగనాయకమ్మ రాసిన నవలల్లో లభిస్తున్న ఆధారాలను బట్టి మూడు నవలలు సినిమాలుగా వచ్చాయి. *'కృష్ణవేణి'* నవల మధుసూధన రావు దర్శకత్వంలో *'కృష్ణవేణి'*

---

[115] వందేళ్ళ సినిమాకు వందనం: పుట-24:2013

(1974) సినిమగా వచ్చింది. *బలిపీఠం* నవల 1975లో బలిపీఠం సినిమాగా, 'ఇదెక్కడి న్యాయం' నవల దాసరి నారాయణరావు దర్శకత్వంలో *'గోరింటాకు'* (1979) సినిమాగా వచ్చింది. ఈ నవలా చిత్రాలను పరిశీలిస్తే, అన్ని 1970 దశకంలోనే ప్రేక్షకుల ముందుకు సినిమాలుగా వచ్చాయి. ఇందులో రెండు సినిమాలకు దాసరి దర్శకత్వం వహించారు. ఇలా తెలిసినంత వరకు రంగనాయకమ్మ రాసిన నవలల్లో పైన చెప్పినవి సినిమాలుగా వచ్చినట్లు భవిస్తూన్నాను.

ఒక నవల సినిమాగా రావాలంటే దానికి ఎంతో ప్రాధాన్యత, విశిష్టత ఉండాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే సినిమా వ్యాపారంతో కూడిన కళ అందువల్ల నిర్మాత పెట్టిన డబ్బులు రావాలని భావిస్తాడు. నవలను సినిమాగా మలచడానికి కావలసిన విషయంతో పాటు, ప్రేక్షకుల ఆదరణను దృష్టిలో పెట్టుకుని సినిమా మలచడానికి సిద్దపడుతారు. ఇక్కడ సినిమా దర్శక నిర్మాతలకు వెసులుబాటు ఉన్నది. నవలగా ప్రచారం పొందినది సినిమాగా తీయడం వలన నవల చదివిన వారు దాదాపుగా సినిమాను చూస్తారు. అందువల్ల కొంత ప్రేక్షకులు సినిమాకు సిద్ధంగా ఉంటారు. మరొకటి అప్పటికే ప్రచారం పొందిన నవల కావడంతో సినిమా ప్రచారం సులభమౌతుంది. అందువలన నవలను సినిమాగా తీసే ప్రయత్నం దర్శక, నిర్మాతలు చేసి సఫలీకృతం అయినారు. ఈవిధంగా కూడా వీరు సాహిత్యానికి సేవచేశారు. మొత్తం మీద నవల పుట్టుక, సినిమా పుట్టుక ప్రారంభం పరిణామాలతో పాటు, సమాజంపై వాటి ప్రభావాన్ని ఈ అధ్యాయంలో చర్చించడం జరిగింది. తరువాతి అధ్యాయంలో ***'నవల–నాటకం–సినిమా భేద సాదృశ్యాల'*** గురించి విశ్లేషణ కొనసాగుతుంది.

రెండవ అధ్యాయం

నవల, నాటకం, సినిమా భేద సాదృశ్యాలు

మనిషి మనోవికాసానికి కళారంగం ఎంతగానో దోహదపడుతుంది. నాటకం భిన్నకళల సమాహారం. ఇది రూపాంతరం చెంది సినిమాగా అవతరించిందని చెప్పవచ్చు. సినిమా అటు ఉపాది దృష్ట్యా, ఇటు మానసిక వికాసం దృష్ట్యా బహుళ ప్రయోజనం కలిగింది. నాటకానికైనా, సినిమాకైనా అవసరమైంది సాహిత్యం. ఇది లేనిదే నాటకం ముందుకు కదలలేదని చెప్పాలి. వీటితో పాటు సాహిత్యానికి సమప్రాధాన్యత ఉన్నప్పుడే మానవ పరిణామం మెరుగైన దిశగా ముందుకు సాగుతుంది. యదార్థ, కల్పిత సంఘటనల ఆధారంగా సినిమాగాతీసే అవకాశం ఉంది. సమాజంలో చైతన్యం నింపేందుకు కల్పిత కథను కూడా తీసుకుని సినిమాగా తీయవచ్చు. ఒక విధంగా చెప్పాలంటే నాటకం, సినిమా అనేవి సమిష్టి కృషి.

నవల రాయడానికి రచయిత ఏదైనా సంఘటన, దృశ్యాన్ని లేదా విషయాన్ని తెలుసుకొని ఘాడమైన అనుభూతిని పొందాలి. అప్పుడే రచన మరింత అర్థవంతంగా రాసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇది నాటకానికి, సినిమాకు ఎంతగానో ఉపకరిస్తుంది. నాటకం కొన్ని పరిధులతో ఉంటుంది. నాటకాని ఉన్న పరిధులు సినిమాకు అంతగా వర్తించక పొయినప్పటికి కొన్ని నిబంధనలకు లోబడి ఉంటుంది. సినిమా చూసినా, నాటకం చూసిన, నవల చదివినా ఈ మూడింటిలో విషయం బలంగా ఉన్నట్లయితే వీక్షకుడు, కచ్చితంగా స్పందిస్తాడు. విషయం కొంతమేరకే బలంగా ఉన్నట్లయితే వీక్షకుడు మిశ్రమ స్పందన పొందుతాడు. అసలు విషయమే లేకపోతె వీక్షకుడు నిరాశ చెందుతాడు. ఇటివల కాలంలో వచ్చే సినిమాలు ఎక్కువభాగం విషయం లేకపొయినా, తెరకెక్కించి అందుకైన ఖర్చును రాబట్టుకునేందుకు ప్రయత్నాలు చేయడం గమనించవచ్చు. అందువల్ల ఈ సినిమాలు ఎక్కువ కాలం మనలేక పోతున్నాయి. ఇంతకముందు అధ్యాయంలో నవల, సినిమా పుట్టుపూర్వోత్త

రాలు గురించి చర్చించుకున్నాం. కావున ఇప్పుడు నాటకరంగ చరిత్రతో పాటు, నాటకానికి, సినిమాకు, నవలకు మధ్య గల భేదాన్ని, సాదృశ్యాన్ని అధ్యయనం చేస్తాను.

2.1. నాటకం

ప్రదర్శింపబడే ప్రాచీన నాటకానికి ఉన్న లక్షణాలు "*ఇతివృత్తం ప్రఖ్యాతం, నాయకుడు ప్రఖ్యాతుడు ఉదాత్తుడైనా రాజర్షి. ఐదు నుండి పది అంకాలు, పంచ సంధులు, నాలుగు వృత్తులు శృంగారం లేదా వీరం అంగీరసం తక్కినవి అంగారసాలు, పతాక ప్రకరి నాయకులు దివ్యులు కావచ్చు. నాటక ప్రకరణము అందలి అంకములు మహాజన పరివారములు, నాలుగైదుగురు కార్య పురుషులున్నచో చాలును. బహువిధములగు సుఖ దుఃఖములతో కూడిన రాజుల చరిత్రమే ఇందులో ఉండాలి. నాటకము నందు సర్వ రూపముల అంశములును ఇమిడి ఉండును.*[1] అంటూ దశవిధ రూపక భేదాలు వివరించే క్రమంలో మిగతా రూపక భేదాల నుండి నాటకం భిన్నమైందని పేర్కొన్నారు. పైన చెప్పిన ప్రత్యేకతలు మిగతా రూపకాలనుండి నాటకానికి ఉన్న విశేషణాలని గుర్తిస్తాయి. నాటకానికి ఉదాహరణగా అభిజ్ఞాన శాకుంతలం, వేణి సంహారం, నాగానందం, అనర్ఘరాఘవం మొదలగు వాటిని పేర్కొనవచ్చు.

2.2. నాటకం నిర్వచనాలు

నాట్యశాస్త్రానికి ఆద్యుడైన భరతముని నాటి నుండి నేటి వరకు చాలా మంది నాటక పండితులు, పాశ్చత్యులు, భారతీయులు నాటకాన్ని నిర్వచించే ప్రయత్నం చేశారు. ప్రదర్శింపబడె నాటకానికి పండితులు ఇచ్చిన నిర్వచనాలు మొదలి నాగభూషణ శర్మ ***'నాటకశిల్పం'*** గ్రంథంలో పొందుపరిచాడు.

"యోయం స్వభావో లోకస్య సుఖ దుఃఖ సమన్విత:
సోంగాద్యభినయోపేతో నాట్య మిత్యభిధీయతే II

[1] నాట్యశాస్త్రం:పుట–512:1982

“సుఖదుఃఖ సమన్వితమైన ఈలోక స్వభావము అంగాద్యాభినయోపేత మగుచు నాట్యమన బడును” –భరతుడు

“Imitation of Complete action”–

స్వయం సంపూర్ణమైన మానవ చేష్టానుకరణమే నాటకం –అరిస్టాటిల్

“Accurately conveyed emotion is the great fundamental in all good drama. It is conveyed by action, characterization and dialogue”–

నిర్దిష్టంగా వెలువరించే ఉద్వేగం మంచి నాటకానికి ప్రథమ లక్షణం, చేష్టల ద్వారా, పాత్రచిత్రణ ద్వారా, సంభాషణల ద్వారా అది వ్యక్తీకరింపబడుతుంది.–జార్జ్ పియర్స్ బేకర్

“The creation and recreation of life in terms of theatre”–

రంగస్థలానికి అనువుగా జీవితాన్ని సృష్టించడం, పున: సృష్టించడం నాటకం –ఎలిజబెత్ డ్రాబు[2]

“ప్రకృతి సిద్ధమైన మానవుని అభిరుచులను ప్రతిబింబించేదే నాటకం” –జాన్ డ్రైడన్[3].

పైనిర్వచనాలు పరిశీలిస్తే అరిస్టాటిల్ మానవుని చేష్టలు స్వయం సంపూర్ణంగా ఉంటేనే అది నాటకమని నిర్వచించారు. ఇక్కడ మానవుని చేష్టలకు, అభినయానికి ప్రాధాన్యతను ఇచ్చి నాటకాన్ని నిర్వచించారు. కొంత లోతుగా అలోచించిన జార్జ్ పియర్స్ బెకర్ నాటకంలో ఉద్వేగంతో పాటు, అభినయం, పాత్రచిత్రణ, సంభాషణలు కలుపుకొని నాటకం అంటారు. ఈ నిర్వచనాన్ని పరిశీలిస్తే ఇందులో దాదాపుగా నాటకానికి ఉండవలసిన లక్షణాలు ఉన్నాయని అర్థమౌతుంది.

ఎలిజబెత్ డ్రాబు నాటకానికి రంగస్థలం వేదికగా నిర్వచించారు. రంగస్థలానికి అనువుగా జీవితం సృష్టించడం జరుగుతుందని భావించారు. ఇందులో మానవుని జీవితానికి రంగస్థలమే ప్రధాన భూమిక. జార్జ్ డ్రైడన్ మాత్రం ప్రకృతి సిద్దంగా ఉన్న మానవుని

---

[2] నాటకశిల్పం:పుట–16–17:2008

[3] రంగస్థల కరదీపిక:పుట–48:1998

అభిరుచులకు దర్పణం నాటకమని అభిప్రాయ పడ్డారు. ఇక్కడ మానవుని అభిరుచులకు నాటకాన్ని వేదికగా చేసుకున్నారు. నాటకంలో తప్పకుండ సహజ సిద్దంగా మానవుని అభిరుచులు ఉండాలని, ఆ అభిరుచులే నాటకమని అంటారు. అందరిలో జార్జ్ పియర్స్ బెకర్ అభిప్రాయం నాటకానికి చాలా సహజ సిద్దంగా ఉన్నట్లు అగుపిస్తుంది. ఎందుకంటే ఇందులో ఉద్వేగం, అభినయం, పాత్రచిత్రణ, అన్నిటికన్నా సంభాషణలు ఉండాలని, అలా ఉంటేనే అది నాటకం అన్నారు. ఇందులో నాటకానికి కావాల్సిన ముడిసరుకు ఉందనిపిస్తుంది. సంభాషణలు నాటకానికి ప్రాణం వంటివి. అభినయంతో కూడా నాటకాన్ని ముందుకు తీసుకుపోవచ్చు. కాని సంభాషణలు లేకపోతె నాటకాన్ని రక్తికట్టించలేము.

భరతుడి నిర్వచనాన్ని పరిశీలించిన నాటకం అనేది ఈలోకంలోని సుఖదుఃఖాలను అభినయం ద్వారా వ్యక్తం చేయడానికి ఉద్దేశించబడింది. అని అతడి అభిప్రాయాన్ని చూడవచ్చు. మానవుని కష్టసుఖాలను అభినయం ద్వారా వ్యక్తం చేయడానికి నాటకాన్ని వేదికగా మాలిచారు. కష్ట సుఖాలు అనేవి మానవుని జీవిత సారాన్ని మొత్తంగా రంగరించి చూపించేదిగా కనబడుతుంది. అభినయం ద్వారా వ్యక్తం చేసేది నాటకం అనే అర్థంలో భరతుడి నిర్వచనాన్ని చూడవచ్చు.

మొత్తంగా మానవుని యొక్క చేష్టల ద్వారా, వ్యక్తీకరింపబడేదే నాటకం దీనికి నటన, అనుకరణ అనేవి ప్రధానమైనవి అని వీరి నిర్వచనాల ద్వారా స్పష్టమౌతుంది. మానవుడు తన హావభావాల ద్వారా గాని, నటన ద్వారా గాని, చేష్టల ద్వారా గాని, ఇతరులను తన వైపు తిప్పుకునేందుకు చేసే ప్రయత్నమే నాటకం అని భావించవచ్చు. ఐతే దీనికి రంగస్థలం అనేది ప్రధానమై ఉండాలి.

పూర్వం సమాజంలో ప్రజలకు కాలక్షేపం కోసం, విజ్ఞానాన్ని పెంచుకోవడానికి, తప్పొపూలు తెలుకోవడానికి నాటక ప్రక్రియ ఉపయోగపడింది. సంస్కరణోద్యమానికి ముందు తర్వాత కూడా దీని ఆవశ్యకత ఉందని చెప్పడంలో సందేహం లేదు. ఆ కాలంలో సమాజంలోని వివక్షలను, పీడనాలను, మూఢవిశ్వాసాలను తొలగించడానికి నాటకాల ద్వారా రచయితలు మేధావులు సంస్కర్తలు కృషిచేశారు. ఈక్రమంలోనే నాటకానికి

విస్తృతమైన ప్రాచుర్యం లభించింది. నాటకం కేవలం శబ్దానికి మాత్రమే పరిమితమై ఉండకుండా నటనకు కూడా సంబందించింది. ఒకే ప్రక్రియలో ధ్వని, దృశ్యం జోడించడంతో వీక్షకులు ప్రేరణతో పాటు ఆలోచనలో చైతన్యం రగిలేది.

2.3. తెలుగు నాటకరంగ చరిత్ర పరిచయం

దశరూపక భేదాల్లో నాటకం అగ్రగణ్యమైనది, అందువల్లనే నాటకానికి సాహిత్యం లో పెద్దపీట వేశారు. నాటకాన్ని ఆంగ్లంలో డ్రామ అనే అర్థంలో ఉపయోగిస్తున్నారు. *"Drama గ్రీకు భాషా పదం. A THING DONE (చేయబడ్డవోపని) అని దీని అర్థం Play, Playlet అన్న పదాలు తర్వాత కాలంలో ప్రసిద్దిలోకి వచ్చాయి. Theatre అన్నది కూడా గ్రీకు భాషా పదమే దీని అర్థం A SCEING PLACE అనే*[4] అర్థాలున్నాయి. ఇవన్ని ఉన్నా *'నాటకాంతం హి సాహిత్యం', 'కావ్యేషు నాటకం రమ్యం*[5]*' అని నాటకానికి పట్టం కట్టారు.* సాహిత్యంలో నాటకానికి రూపకాన్ని పర్యాయ పదంగా ఉపయోగించడం జరుగుతుంది. దీనికి ఆట అనే పదాన్ని సమానార్థకంగా వాడుతుంటారు.

'దశవిధ రూపకాల్లో మొట్ట మొదటిది ప్రధానమైనది. "నాటకమిపి నాటయతి విచిత్ర రంజనా ప్రవేశకం సఖ్యానా హృదయం నర్తతీతి నాటకం" అని నాటక దర్పణ కర్తల నిర్వచనం. ప్రేక్షక హృదయాలను నర్తింపచేయునది గాన నాటకమని పండితార్థం" 'నట్' ధాతువునుండి నాట్యం అనుపదమును నటనము (నటుడు, నటి అనునవి కూడును) 'నృత్' ధాతువు నుండి నృత్తము అను పదమును (నర్తనము, నర్తకి, నర్తకుడు అనునవి కూడును) వచ్చినవి. 'నృత్' అను ధాతువునకు 'క్యాప్' ప్రత్యయం చేరి నృత్యము అను పదము నిష్పన్నమైనది. వీటిలో 'నట్' అనునది ప్రాకృత ధాతువనియు 'నృత్' అనునది సంస్కృత ధాతువనియు ఆధునిక విమర్శకులు తలంచుచున్నారు. 'నృత్' నకు 'నట్' అనునది ప్రాకృత రూపమని వీబరు మొదలగు విమర్శకులు తలంపగా, 'నట్' కు 'నృత్' సంస్కృత రూపమని

---

[4] వ్యాసమాలిక:పుట–28:1988

[5] నాటక విజ్ఞాన సర్వస్వం,8వ సంపుటం:18:2008

కొందరు తలంచినారు. ఈ 'నట్' ధాతువు అనార్య భాషల నుండి సంస్కృతమున చేరియుండునని మరికొందరు తలంచినారు. 'నాట్' అను ధాతువు నుండి నాట్యము అనుపదము వచ్చినదని ప్రాచీనులలో నాట్యదర్పణ కర్తలు మాత్రము తెలిపినారు. "నృత్" "నట్" అను ధాతువులు రెండునూ ఋగ్వేదకాలము నుండియూ కలవని తెలియుచున్నది. కాని నట్ అనునది వ్యాపించు అను అర్థమునందు మాత్రమే ప్రయుక్తమైనది. నట్ ధాతువు నాట్యము, నటుడు అను అర్థమున మొట్టమొదటగా పాణినీయం నందే కనబడుతున్నది.[6] అంటూ నాట్యశాస్త్ర అనువాదం గ్రంథంలో లో పి. యస్. అప్పారావు క్రోడీకరించారు.

కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు వంటి ఎందరో మేధావులు సంస్కృత ఆంగ్ల భాషల నుండి తెలుగులోనికి వచ్చిన నాటకాలను సంఘసంస్కరణకు ఉపయోగించి సాహిత్యానికి ప్రజలకు సేవచేశారు. ఈ క్రమంలో ఎన్నో నాటకాలు వీరు రాసి ప్రదర్శించారు. సాంఘిక సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్న కందుకూరి కాళిదాసు *శాకుంతల* నాటకాన్ని అనువదించారు. పౌరాణిక ఇతివృత్తంతో *దక్షిణగోగ్రహణం, సత్యహరిశ్చంద్ర*, అనే నాటకాలను రాశారు. ఈ క్రమంలో తెలుగు నాటకరంగ చరిత్ర పూర్వపరాలను నిశితంగా విశ్లేషించే ప్రయత్నం చేస్తాను.

నాట్యశాస్త్రాన్ని చూసినట్లయితే మొదటిసారిగా నాట్యాన్ని 'నటుడు', 'నటి' 'నటన' అనే అర్థంలో ఉపయోగించినట్లు గోచరిస్తుంది. 'నట్', 'నృత్' ధాతువుల గురించి నృత్యం గురించి వివరించే ప్రయత్నం చేశారు. ఈ విధంగా రూపాంతరం చెందిన నాట్యం, నాటకం దానికంటూ కొన్ని ప్రత్యేక లక్షణాలు కలిగి సాహిత్యంలో తన స్థానం సుస్థిరం చేసుకుంది. ప్రాచీనులు, ఆధునికులు, పాశ్చత్యులు, భారతీయులు మొదలగు వారందరూ నాటకాన్ని చూసి తరించినవారే. తెలుగు నాటక రంగాన్ని పరిశీలిస్తే *'శ్రీ కోరాడ రామచంద్ర శాస్త్రి తొలి తెలుగు రూపకకర్త.*[7] *'మంజరీమధుకరీయం (1860) నాటకంతోనే తోలి నాటక రచనా*

[6] నాట్యశాస్త్రం:పుట-136-137:1982

[7] తెలుగు నాటక వికాసము:పుట-193:1967

జరిగినట్లు తెలుస్తుంది.[8] ఇది నాలుగు అంకముల నాటిక. మధుకరుడనే రాజపరమేశ్వరుడు, మంజరీయను రాజకన్యను వివాహము చేసుకొనుట ఇందలి ప్రధాన కథ.[9] ఇది సంభాషణాత్మకమై ఉన్న ప్రబంధమే అనవలసింది. భాష మిక్కిలి కటినమై పాండిత్య ప్రకర్షకు నిదర్శనంగా ఉంది దీర్ఘ సంభాషణలు ఉన్నాయి. 1872లో నరకాసుర విజయ వ్యాయోగంను అనువదించిన వారు కొక్కొండ వెంకటరత్నం పంతులు గారు. కాని దీనికంటే ముందే యం. శేషాచార్యులుగారు 1870 లో ప్రప్రథమంగా అభిజ్ఞాన శాకుంతలాన్ని అనువదించారని తెలియపరుస్తున్న అది లభించకపోవడం వల్ల కొక్కొండ వారిదే మొదటి అనువాదమని ఉంది. వీరు గ్రాంధిక వాదులు. వీరి అనువాదం సంస్కృత మూలానుసారంగా ఉంది. వావిలాల వాసుదేవ శాస్త్రి 1874లో[10] 'జూలియర్ సీజర్ అనువదించుటచేత వీరు ఆంగ్లనాట కాంధ్రీకరణమునకు పూనుకొన్న ప్రథములేకాక విషాదాంత నాటకమును తెనుగులో రచించిన ప్రథముడు.[11] వీరు ఆంగ్లం నుంచి తెలుగులోకి అనువదించారు. 1876లో ప్రకటించి ఘనత వహించారు. వావిలాల వాసుదేవ శాస్త్రి గారు ఇది ఆంగ్ల నాటకానువాదాల్లో మొదటిది. వీరి అనువాదం మూలాను సరళమైనభాష సరళంగా ఉంటుంది. వీరే మరో మహోన్నత కార్యం చేసి విశేష్టులయ్యారు.[12] 'నందకరాజ్యం ఐదు అంకాల సాంఘిక రూపకము క్రి.శ 1880లో ముద్రించబడింది. తెలుగు స్వతంత్రరూపకాలలో మంజరీ మధుకరీయం మొదటిది, నందకరాజ్యం రెండవది. కానీ తెలుగు సాంఘిక నాటకాలలో నందకరాజ్యం మొదటిది.[13] ఈ రెండు నాటకాల్ని తేటగీతులలో రచించడం మరో విశేషం. పద్య నాటక రచనలో వీరే ప్రథములు ఇందలి భాష సరళమై ఉండటం ప్రశంశించదగ్గ విషయం. వీరి ఉత్తరరామచరిత్ర నాటకానువాదం 1880లో ఆరంభమై 1883లొ ముద్రణకు

[8] నాటక విజ్ఞాన సర్వస్వం,8వ సంపుటం:పుట–18:2008

[9] తెలుగు నాటక వికాసము:పుట–194:1967

[10] తెలుగు నాటకం:పుట–23:1985

[11] తెలుగు నాటక వికాసము:పుట–201:1967

[12] తెలుగు నాటకం:పుట–23:1985

[13] తెలుగు నాటక వికాసము:పుట–201:1967

నోచుకుంది. ఇంకా ప్రముఖ సాహిత్యకారులు శ్రీ కందుకూరి వీరేశలింగం గారు పేర్కొనదగినవారు[14]. 'Comedy of Errors అను షేక్స్పియర్ నాటకాన్ని చమత్కార రత్నావళి పేరుతో అనువదించారు[15]1880లో. శ్రీహర్షుని రత్నావళిని అనువదించి ప్రదర్శింపజేశారు. అంతకు ముందే బ్రహ్మవివాహము, వ్యవహారధర్మబోధిని, తిర్యగ్వేద్వాన్మహసభ, మహారణ్య పురాదిపత్యము అనే ప్రహసనాలను రచించి పత్రికల్లో ప్రకటించారు. అందులో వ్యవహార ధర్మబోధిని 1880 లోనే ప్రదర్శనానికి సైతం నోచుకుంది. ఈ ప్రహసనాలను వినోదము, సంఘసంస్కరణము ప్రయోజనాలుగా రచించారు. 1875 లో ఆరంభించి 1883 నాటికి అభిజ్ఞాన శాకుంతలం తరువాత మాలవికాగ్ని మిత్రము, ప్రభోదా చంద్రోదయము, అనే నాటకాల్ని సంస్కృతం నుంచి వెనీసు వర్తక చరిత్రము, రాగ మంజరి, కళ్యాణ కల్పవల్లి అను నాటకాల్ని ఆంగ్లం నుంచి అనువదించడమే కాకుండా 1885 లో ప్రహ్లాద దక్షిణ గోగ్రహణము, 1886 లో హరిశ్చంద్ర అనే మూడు స్వతంత్ర నాటకాల్ని రచించడం కందుకూరి వారి ప్రత్యేకత. గురజాడ శ్రీరామమూర్తి గారు సెక్స్పియర్ 'మర్చంట్ అఫ్ వెనిస్' నాటకాన్ని 'వేనిసు వనిజ నాటకము' లేక 'సుహృత్సుభాషితము' అనే పేరుతో తెలుగులోకి 1880లో అనువదించారు.[16] ఇలా ప్రారంభమైన తెలుగు నాటకం తొలిదశలో అనువాదాలు, తదనంతరం స్వతంత్ర నాటకాలు వెలసి తరువాతి నాటక రచనకు చక్కని బాటలు వేశాయి.'తెలుగు నాటక స్వరుపస్వభావాల్ని పటిస్తున్నట్లుగా గద్య పద్య గేయాత్మకమైన నవ్య రీతిన నాటక రచన ఆరంభమైనది. 'తెలుగు నాటక సాహిత్యానికొక రూపకల్పన చేసి అస్తిత్వాన్ని ప్రసాదించిన వారు ధర్మవరం కృష్ణమాచార్యులు. ఉత్తమ నాటక కర్తగా, దర్శకుడుగా, మహా నటుడుగా చిరయశస్సునార్జించి ఆంధ్ర నాటక పితామహుడుగా ప్రసిద్దికెక్కిన ధర్మవరం కృష్ణమాచార్యులు.[17] 'తెలుగు నాటకమును నొకదానిని ప్రదర్శింప

[14] తెలుగు నాటకం:పుట–23:1985

[15] తెలుగు నాటక వికాసము:పుట–208:1967

[16] తెలుగు నాటకం:పుట–23:1985

[17] తెలుగు నాటక వికాసము:పుట–234:1967

బడవలేనని ఆచార్యులవారు పట్టుబట్టి చిత్రనళీయము సొంతంగా రచించిరి. అది 29-1-1887 తేదిన సరసవినోదినీ సభవారిచే విజయవంతంగా ప్రదర్శింపబడింది[18] 'తెలుగులో ప్రప్రథమంగా విషాదాంత నాటకం రచించిన ఘనత ఈయనదే[19] 'అంతవరకూ లేని విషాదనాటక రచనకు వీరే ప్రథములు. విషాద సారంగధర నాటకాన్ని రచించి తెలుగు నాటక సాహిత్యానికి ఒక పుష్టిని చేకూర్చారు[20]. ఇలాగే తెలుగు నాటక సాహిత్యానికి పుష్టిని, తుష్టిని, చేకూర్చిన మరో నాటక కర్త కోలాచలం శ్రీనివాసరావు గారు. రామాయణ భారతేతి వృత్తాలను గ్రహించి నాటకాలు రచించడమే గాకుండా రామరాజు చరిత్ర మొదలైన తొమ్మిది చారిత్రక నాటకాలను రచించి ఆంధ్రచారిత్రక నాటక పితామహుడన్న బిరుదుతో ప్రసిద్దికెక్కారు[21]. 'చిలకమర్తి లక్ష్మీనరసింహం 1889లో కీచకవధ అనే నాటకంతో రచనకు శ్రీకారం చుట్టారు. 1889లో ద్రౌపది పరిణయం, గయోపాఖ్యానం, శ్రీరామ జననం, 1890లో పారిజాతాపహరణం, నలనాటకం, సీతాకల్యాణం, పార్వతీపరిణయం (అనువాదం) నాటకాలను రాశారు.[22] 1879 లో సాహిత్యంలో ఒక మలుపు తిరిగింది. ఈ సంవత్సరంలో వేదం వెంకట రాయశాస్త్రి ప్రతాపరుద్రీయము, గురజాడ అప్పారావు కన్యాశుల్కం స్వతంత్ర నాటకాలను రచించారు. దానితో ఆంధ్రప్రదేశ్ లో సంచలనం సృష్టించాయి. వ్యావహారిక భాషకు కన్యాశుల్కం ప్రతినిధికాగా, పాత్రోచిత భాషకు ప్రతాపరుద్రీయం ప్రాతినిధ్యం వహించాయి. వేదంవారి నాటకాల్లో పాండిత్య ప్రకర్ష ప్రాధాన్యం వహిస్తే, గురజాడ వారిలో ప్రజల భాష ప్రముఖస్థానాన్ని పొందింది.[23] ఆంధ్రదేశాన్ని ఉర్రూత లుగించి అశేషాంధ్ర ప్రజానికపు మన్ననకు పాత్రమైనవి తిరుపతి

[18] తెలుగు నాటక వికాసము:పుట-235:1967

[19] నాటక విజ్ఞాన సర్వస్వం,8వ సంపుటం:పుట-21:2008

[20] తెలుగు నాటకం:పుట- 23: 1985

[21] తెలుగు నాటకం:పుట-24:1985

[22] నాటక విజ్ఞాన సర్వస్వం,8వ సంపుటం:పుట-21:2008

[23] తెలుగు నాటకం:పుట-25:1985

వెంకట కవుల నాటకాలు. వీరి 'పాండవోద్యోగ విజయలు' నాటకాలు మిక్కిలి ప్రచారం పొందాయి[24]*. ఇలా తెలుగు సాహిత్యంలోని ప్రవేశించిన నాటకాలు వెనుదిరిగి చూడలేదు.*

తరువాత కాలంలో సమాజంలోని సమస్యలను దృష్టిలో పెట్టుకుని సంఘ సంస్కరణ ప్రధాన ఆశయంగా నాటకాలు రాసిన వీరిలో కాళ్ళకూరి నారాయణరావు ఒకరు. వీరు '1921లో *చింతామణి,* 1922లో *వరవిక్రయం,*1926లో *మధుసేన* నాటకాలు రాశారు[25]. ఇవి తెలుగు నాటక సాహిత్యంలో సముచిత స్థానం పొందాయి. తరువాత కాలంలో జాతీయోద్యమ ప్రభావంతో అనేక నాటకాలు వచ్చాయి. దామరాజు పుండరీకాక్షుడు *గాంధీమహోదయం, గాంధీ విజయం, పాంచాల పరాభవం* (1921-22) రాశాడు[26]. 'ఆత్రేయను అగ్రశ్రేణి రచయితగా నిలబెట్టిన నాటకం ***NGO*** (1949) అప్పటి పేరు *అద్దెకొంప*[27]. తరువాతి కాలంలో క్రమంగా సంఘంలో వచ్చిన మార్పుల వల్ల నాటకాలలో కూడా మార్పులు అనివార్యమైనవి. గ్రామీన దళిత జీవితాన్ని వేదికగా తచేసుకొని 'బోయి భీమన్న *'పాలేరు' (1950), కూలిరాజు* (1951) వచ్చాయి.[28] ఇక 'స్త్రీ సమస్యలపై వచ్చిన నాటకాల్లో కొప్పరపు సుబ్బారావు *ఇనుపతెరలు*(1950), బెల్లంకొండ రామదాసు *పునర్జన్మ* (1956), రాచకొండ విశ్వనాథశాస్త్రి *తిరస్కృతి (1957),* పి వి. రాజమన్నార్ *మనోరమ (1959)*[29] ఇలా మరిన్నినాటకాలు స్త్రీల జీవితాలను చిత్రించే ప్రయత్నం చేశాయి. ఈ క్రమంలో వచ్చి 'అపూర్వ సంచలం కలిగించిన నాటకం *'రక్తకన్నీరు'* ఈ నాటకాన్ని పాలగుమ్మి పద్మరాజు తెలుగులోకి అనువదించాడు[30]. 'పరుచూరి వెంకటేశ్వరరావు రాసిన '*సమాధికడుతున్నాం చందాలివ్వండి'* నాటి రాజకీయ వ్యవస్థలోని ఒక పార్శ్వాన్ని దృగ్గోచరం

---

[24] తెలుగు నాటకం:పుట-26:1985

[25] నాటక విజ్ఞాన సర్వస్వం,8వ సంపుటం:పుట-23:2008

[26] పైదే:పుట-23:2008

[27] నాటక విజ్ఞాన సర్వస్వం,8వ సంపుటం:పుట-40:2008

[28] పైదే:పుట-42:2008

[29] పైదే:పుట-42:2008

[30] పైదే:పుట-42:2008

చేస్తుంది.[31] కె. చిరంజీవి *'నీలిదీపాలు'* విరియాల లక్ష్మీపతి *'పంచమవేదం'* పినిశెట్టి *'కులం లేనిపిల్ల'* మొదలగునవి నాటకాలు దళిత జీవితాలకు అద్దంపట్టాయి. స్త్రీ సమస్యలకు తొలి తరంలోనే *'కన్యాశుల్కం' 'వరవిక్రయం'* నాటకాలు బాసటగా నిలిచాయి. ఇటువంటి నాటకాలు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరం. సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో నాటకాల ప్రాధాన్యం మరువలేనిది. ఇలా నాటకరంగం తెలుగు సాహిత్యంలో తనదైన ముద్ర వేసుకుని ముందుకు సాగుతుంది. కాని నేటి కాలంలో నాటకాలు రావడం చాలా వరకు తగ్గిపోయాయని చెప్పవచ్చు. ఈ నాటకాలే తరువాతి కాలంలో సినిమాలుగా రావడానికి అవకాశం ఏర్పడింది. మంచి నాటకాలు మరిన్ని సాహిత్యంలో రావాలని ఆశిద్దాం.

2.4. సినిమాలుగా మారిన తెలుగు నాటకాలు

సంస్కృత, ఆంగ్ల భాషల ప్రభావంతో తెలుగు సాహిత్యంలోకి ప్రవేశించిన ప్రక్రియల్లో నాటకానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. *'కావ్యేషు నాటకం రమ్యం*[32] అని చాలా మంది నాటకాన్ని చూసి తరించిన వారె. ఈ నాటకం యొక్క గొప్పతనం తెలిసి కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, కాళ్ళకూరి నారాయణరావు వంటి ఎందరో మహానుభావులు దీనిని సంఘసంస్కరణకు ఉపయోగించారు. సహజంగా నాటకం దృశ్య ప్రధానమైంది కావడంతో, ఆనాటి కాలంలో ఉన్న సామాజిక సమస్యలను రూపుమాపడానికి, స్త్రీ విద్యను ప్రోత్సహించడానికి, కన్యాశుల్కాన్ని, బాల్యవివాహాలను నివారించడానికి నాటకం వేదికైంది. పండిత పామరులకు చేరువైన ప్రక్రియగా నాటకాన్ని భావించారు. నాటి సమాజంలో ఎక్కువ మంది ప్రజలు నిరక్షరాస్యులు కావడంతో వారికి చేరువైన ప్రక్రియగా నాటకాన్ని ఎంచుకొని, సాహిత్యం ద్వారా సమస్యలను ప్రజల దృష్టికి తెచ్చారు. ఇలా తెలుగు నాటక ప్రస్థానం మొదలైంది. అప్పటి నుండి నాటకప్రక్రియ నిరంతరంగా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో 1930వ దశకంలో అప్పుడప్పుడే సినిమాలు ప్రజలకు అందుబాటులోకి

---

[31] నాటక విజ్ఞాన సర్వస్వం,8వ సంపుటం:పుట-45:2008

[32] నాటక విజ్ఞాన సర్వస్వం,8వ సంపుటం:పుట-18:2008

వస్తున్నాయి. నాటకానికి సినిమాకు చాలా దగ్గరి సంబంధం ఉంది. ఈ క్రమంలో సినిమాలు తీయడానికి పురాణాలు, ఇతిహాసాల లోని కథలను ఆధారంగా చేసుకున్నారు. తరువాత అప్పటికే ప్రజల్లో ప్రాచుర్యం పొందిన సాంఘిక సమస్యలను స్ఫురించే నాటకాలను ఆధారంగా సినిమాలు తీయడం మొదలు పెట్టారు. నాటకాన్ని సినిమాగా తీయడం కొంతవరకు సులభమని చెప్పవచ్చు ఎందుకంటే, నాటకం, సినిమా రెండు దృశ్య ప్రధానమైనవే. సినిమా తీయడానికి కావలసిన కథ నాటకరూపంలో, దృశ్య పద్ధతిలో ఉండటం బాగా కలిసి వచ్చింది. దీనికి కొంత కష్ట పడితే సినిమా స్క్రిప్ట్ తాయారు చేసుకోవచ్చు. ప్రదర్శన, నటీనటులు కూడా నాటక రంగానికి చెందిన వారినే తీసుకోవచ్చు, ఇలా చాలా అంశాలు సినిమాకు దగ్గరగా ఉండటం వల్ల, తెలుగు నాటకాలు సినిమాలుగా వెండితెరమీద నాట్యం చేశాయని చెప్పవచ్చు. ఇలా సినిమాలుగా మారిన కొన్ని తెలుగు నాటకాల గురించి క్లుప్తంగా పరిచయం చేస్తాను.

'కాళ్ళకూరి నారాయణరావు రాసిన 'చింతామణి' నాటకం అదే పేరుతో 1933లో సినిమాగా వచ్చింది[33]*. ఇతని మరో నాటకం 'వరవిక్రయం' పి.పుల్లయ్య దర్శకత్వంలో 1939 లో సినిమాగా వచ్చింది*[34]*. 'ఈ చిత్రం ద్వారా బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ భానుమతి వెండితెరకు పరిచయమయ్యారు.*[35] *'గురజాడ అప్పారావు రాసిన కన్యాశుల్కం నాటకం 1955 లో సినిమాగా వచ్చింది.*[36] *'దాసం గోపాలకృష్ణ రాసిన చిల్లరకొట్టు చిట్టెమ్మ నాటకం దాసరి నారాయణరావు దర్శకత్వంలో అదే పేరుతో1977లో సినిమాగా వచ్చింది*[37]. సి.యస్ రావు రాసిన '*ఊరుమ్మడి బతుకులు*' 1977 లో, '*ప్రాణం ఖరీదు*' 1978లో అవే పేర్లతో సినిమాలుగా వచ్చాయి. వి. యస్. కామేశ్వర రావు రాసిన '*ఈ మంటలార్పండి*' నాటకం 1985లో 'వందే మాతరం' సినిమాగా వచ్చింది. గొల్లపూడి మారుతీరావు రాసిన '*కళ్ళు*'

---

[33] తెలుగు సినిమాలలో భాష–సాహిత్యం–సంస్కృతి:పుట–94:2012

[34] సినిమా చూద్దాం రండి:పుట–40:2008

[35] తెలుగు సినిమా–భాష–వ్యాసావళి:పుట–72:2008

[36] కన్యాశుల్కం సినిమా:1955

[37] సినిమా చూద్దాం రండి:పుట–40:2008.

నాటకం అదే పేరుతో 1987 లో సినిమాగా వచ్చింది. ఇసుకపల్లి మోహనరావు రాసిన *'మర్యాదస్తులకో నాటకం'* 'ఆమె' సినిమాగా 1994లో వచ్చింది. యల్.బి శ్రీరామ్ రాసిన *'ఒంటెద్దు బండి'* నాటకం 'అమ్మో ఒకటో తారీకు' సినిమాగా 2000 లో వచ్చింది. ఇలా నాటి నుండి నేటి వరకు చాలా నాటకాలను దర్శకులు సినిమాలుగా మలిచారు. ఇందులో ఉన్న అంశాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే నాటక రూపాంతరం సినిమా అని భావించే అవకశం ఉందని పిస్తుంది. అయితే ఈ దిశగా మరిన్ని పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని భావిస్తున్నాను.

2.5. నాటకీయత–భిన్న అభిప్రాయాలు

రచయితనే కథచెప్పుతున్నట్లు కాకుండా ఆకథలోని పాత్రలే ప్రేక్షకుల ముందు కళ్ళకు కట్టినట్లు సంభాషణలు కొనసాగిస్తూ, హావభావాలు, అభినయం ద్వారా కథను నడిపించడం నాటకీయతకు నిదర్శనం. ఇది కృత్రిమంగా కాకుండా, సహజ సిద్ధంగా ప్రేక్షకుడి కళ్ళముందే ఇదంతా జరుగుతుందని అతడిని నమ్మించడం నాటకీయతగా చెప్పవచ్చు. కావ్యంలోని నాటకీయతపై సాహిత్యకారుల భిన్న అభిప్రాయాలు వెలిబుచ్చారు. వారి అభిప్రాయాలను పరిశీలిద్దాం.

"నాటకీయత అనేది నవల శిల్ప సంబంధమైన అన్ని అంశాల పరంగా చెప్పబడినా, ఇది ప్రధానంగా పాత్ర చిత్రణకు సంబంధించింది. నాటకంలో పాత్రలే ప్రేక్షకులకు ప్రమాణాలు, వారి సంభాషణలు చర్యలు హావభావాదులే నాటక కథకు ఆకృతి కల్పిస్తాయి. నవలలో కూడా రచయిత తెరవెనుక అదృశ్యుడై ఉండి పాత్రలే కథను నడిపించే తీరులో చేసిన రచన, నాటకీయతను పోషించిందని చెప్పబడుతుంది. నాటకీయ పద్ధతి అంటే పాత్ర మానసిక జీవితాన్ని చేష్టలను కళ్ళకు కట్టినట్లు చిత్రించడం మాత్రమే కాదు, పాత్రమానసిక జీవితాన్ని కూడా పాఠకుడి ముందు తెచ్చినప్పుడే ఈపద్ధతికి సమగ్ర రూపం వస్తుంది[38]*.* అంటూ నాటకీయత గురించి మృణాళిని *'సాంఘిక నవల కథనశిల్పం'* గ్రంథంలో వివిధ సందర్భాల్లో

[38] సాంఘిక నవల కథన శిల్పం:పుట–59:1988

ప్రస్తావించారు. మృణాళిని గారి ఆలోచనలను బట్టి చూస్తే నాటకీయత అనేది శిల్పంలో భాగంగా ఉంటుందనేది స్పష్టమౌతుంది. నాటకీయతలో సంభాషణలు, పాత్రచిత్రణ, అభినయం అనేవి ప్రధానంగా ఉంటాయని తెలుస్తుంది. వీటన్నిటిని కలుపుకొని రచనా కొనసాగించడమే నాటకీయ అని భావించవచ్చు.

"నటుని ప్రతిమకు సంబంధించిన ఈస్పష్టతగల నాటకీయ (త) అంటే, పాత్రాలంక రణ, రంగస్థల అభినయాలు, కంఠస్వర సాధన మొదలైనవన్నీ సుసాంప్రదాయాలు (conventions) మాత్రమే. నిజ జీవితంలో ఇవి ఎక్కడా మనకు కనబడవు[39]. అంటూ నాటకీయత గురించి 'రంగస్థల నటనాశిల్పం'లో వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

"నాటకీయత ప్రధానముగా గల కావ్యములందు మూడు విషయములు గోచించబడును. 1 సంఘటన సాక్షాత్కారము– సన్నివేశ కల్పనము. 2 పాత్ర స్వభావోన్మీలన 3 సంభాషణ నిర్మాణా దక్షత[40] అంటూ ఈ అంశాల ద్వారా కావ్యంలో నాటకీయత సాధించవచ్చని రాచపాళెం చంద్రశేఖరరెడ్డి *"శిల్ప ప్రభావతి"* గ్రంథంలో పేర్కొన్నారు.

మంగమ్మ '*తిక్కన నాటకీయ శిల్పము*' గ్రంథంలో నాటకీయత అనేది రెండు విధాలుగా ఉంటుందని పేర్కొన్నారు అవి. బహిరము, అంతరికము. ***"బహిరము:*** *నాంది ప్రస్తావన నాటక నియమాలను పాటించి చేసిన రచనా బహిరము.*

అంతరికము: *సన్నివేశ చిత్రణలు, పాత్రల ఆంగికాభినయాదులు, విభావానుభావములు, రసోత్పాదన, వర్ణన చిత్రణ, కథా చిత్రణ యందు అశ్వాస విభజన, పద్యము నడుపు తీరు అంతరములు ఇవి అన్నియు రసోన్ముఖములగునపుడు పాఠకుని మనసులో వస్తు సాక్షాత్కారము జరిగి తదనుభూతి పరమైన రసము నాశ్వాదించి ఆనంద సిద్ధుడగును[41].*

నాటకీయతపై సాహిత్యకారుల అభిప్రాయాలను పరిశీలించిన రచయిత తను కథ చెప్పుతున్నట్లు కాకుండా అందులోని పాత్రలు మనముందు ఉన్నట్లు నమ్మించేట్లు చేయడం

---

[39] రంగస్థల–చలనచిత్ర నటనాశిల్పం:పుట–52:1976

[40] శిల్పప్రభావతి:పుట–60:1989

[41] తిక్కన నాటకీయ శిల్పము (విరాట పర్వము):పుట–3:1985

నాటకీయత అని తెలుస్తుంది. ఐతే దీనిలో పాత్ర చిత్రణ, సంభాషణలు, శిల్పం అన్ని కలిసి ఉంటాయనిపిస్తుంది. రాచపాళెం చంద్రశేఖర రెడ్డి అభిప్రాయాన్ని పరిశీలిస్తే సంఘటనలు, సన్నివేశాలు, సంభాషణలు, పాత్రచిత్రణ ద్వారా కావ్యంలో నాటకీయత చోటుచేసుకుందని భావించారు. మంగమ్మ నాటకీయతను రెండు రకాలుగా విభజించడం జరిగింది. నాంది ప్రస్తావనలను పాటిస్తూ చేసే రచనా ఒక విధమైతే, పాత్రచిత్రణ, వర్ణన, అభినయం అన్ని కులుపుకొని పాఠకుణ్ణి రసానందంలో ముంచేయడం మరోవిధంగా భావించారు. *ఏకవీర, బలిపీఠం* నవలల విషయానికి వస్తే ఇందులో మంగమ్మ అభిప్రాయం ప్రకారం పాత్రచిత్రణ, సంభాషణలు, వర్ణనల ద్వారా నాటకీయత సాధించారని చెప్పవచ్చు.

2.6. నాటకాలు–వర్గీకరణ

తెలుగు నాటకాలు ఎన్నో సామాజిక అంశాలను తనలో కలుపుకొని నానాటికి పురోగతి చెందుతూ సమాజంలో ఒక సుస్థిర స్థానాన్ని సంపాదించుకుంది. ఇందులో ఇతర సాహిత్య ప్రక్రియల్లో ఉన్న మాదిరిగానే, భిన్న రకాలుగా ఉన్నాయి. ఈ భేదాలు ఉన్నప్పటికీ దీని ముఖ్య ఉద్దేశ్యం ఒక్కటే అదే సమాజహితం. ఆ ఉద్దేశ్యమే నాటకాలను మరింత ముందుకు తీసుకుపోయింది. ఈ నాటకాలను శ్రవ్య నాటకాలని, దృశ్యనాటకాలని విభజించడం జరిగింది. తెలుగు సాహిత్యంలో వచ్చిన నాటకాలను పౌరాణిక, చారిత్రక, జాతీయోద్యమ, సాంఘిక నాటకాలుగా '***నాటక విజ్ఞాన సర్వస్వం***' గ్రంథంలో విభజించడం జరిగింది. ఈ విభజనే నేటికి చాలా మంది ప్రామాణికంగా తీసుకుంటున్నారు. అందువల్ల ఈ విభజననే ప్రస్తుత సిద్ధాంత వ్యాసంలో కూడా అనుసరించడం జరుగుతుంది.

2.6.1. పౌరాణిక నాటకాలు

పురాణ, ఇతిహాస సంబంధమైన ఇతివృత్తాన్ని తీసుకుని రాసిన నాటకాలను పౌరాణిక నాటకాలు అనవచ్చు. ఇందులో భారతానికి, భాగవతానికి, పురాణాలకు చెందిన కథ వస్తువు ఉంటుంది. ఈ కోవలోకి పద్య నాటకాలు కూడా వచ్చి చేరుతాయి. తెలుగు నాటక రచనకు ఆద్యుడు కోరాడ రామచంద్రశాస్త్రి, *'మంజరీ మధుకరీయం'* నాటకం ప్రబంధ శైలిలో

ఉంది.[42]నాటకం ప్రారంబమైన తొలి రోజుల్లోని ఎక్కువగా సంస్కృతం నుండి ఇతర భాషల నుండి తెలుగులోకి అనువదించారు. ఇలా అనువదించిన నాటకాల్లో 'కందుకూరి వారు 1885-86లో *ప్రహ్లాద, దక్షిణ గోగ్రహణం, సత్యహరిశ్చంద్ర* అనే మూడు స్వతంత్ర పౌరాణిక నాటకాలు రాశారు. 1886 లో ధర్మవరం వారి చిత్రనళీయం వెలువడింది.[43] చిలకమర్తి లక్ష్మీనరసింహం *1889లో కీచకవధ అనే నాటకంతో రచనకు శ్రీకారం చుట్టారు. 1889లో 'ద్రౌపది పరిణయం', 'గయోపాఖ్యానం', 'శ్రీరామా జననం', 1890 లో 'పారిజాత పహరణం', 'నలనాటకం' 'సీత కళ్యాణం.*[44] ఇలా పౌరాణిక నాటకాలు వచ్చాయి. పానుగంటి లక్ష్మీనరసింహరావు *'నారద పురుకుత్సీయం'* నాటకంతో రచన ప్రారంభించారు. *'విప్రనారాయణ' 'రాధకృష్ణ', విప్రనారాయణ, పాదుక పట్టాభిషేకం, కంఠాభరణం.*[45] నాటకాలు బహుళ ప్రజాదరణ పొందాయి. విశ్వనాథ వారి '*నర్తనశాల', 'వేనరాజు',* '*త్రిశూలం*', మొదలగునవి పేర్కొనవచ్చు. కొప్పరపు సుబ్బారావు '*తారశశాంకం*', కూడా పౌరాణిక నాటకాలుగా తెలుగులో వెలసినవి. ఇందులో కల్పనలు హాస్యం కూడా చోటు చేసుకొని తనదైనముద్ర వేసుకున్నాయి. పౌరాణిక ప్రయోగాలు కందుకూరి వారు ఎక్కువగా చేశారని తెలుస్తుంది. ఈనాటకాలు కూడా తెలుగు నాటకరంగ సాహిత్యాభివృద్ధికి తమ వంతు కృషిచేశాయని భావించవచ్చు.

2.6.2. చారిత్రక నాటకాలు

చరిత్రలో జరిగిన సంఘటనలను, యుద్దాలను, రాజుల పరిపాలన మొదలగువాటిని ఆధారంగా చేసుకొని వాటిని యధాతదంగా చిత్రీకరిస్తూనే కావలసిన చోట కొంత కల్పనలు జోడించి ఆనాటి రాజరిక, చారిత్రక పరిస్థితులను, రాజులు వారి రాజ్యాలను వాటి గురించి నాటకాలు రాశారు. వీటి ద్వారా చరిత్రలో ఏమి జరిగింది, ఎలా జరిగింది, ఎందుకు జరిగింది, దాని పర్యావసానాలు ఏమిటి, మొదలగు ప్రశ్నలకు సమాధానాలు ఈ నాటకాల ద్వారా లభించే అవకాశం ఉన్నది.

---

[42] నాటక విజ్ఞాన సర్వస్వం:(8వ సం). :పుట-20:2008

[43] తెలుగు నాటక వికాసము:పుట-474:1967

[44] నాటక విజ్ఞాన సర్వస్వం:(8వ సం). పుట-21:2008

[45] పైదే :పుట-22:2008

'1897లో రెండు ఉత్తమ స్వతంత్ర చారిత్రక రూపకాలు వెలువడ్డాయి. 1. వేదం వారి *ప్రతాప రుద్రీయం* 2. పనప్పాకం శ్రీనివాస చార్యులు గారి *శివాజీ*[46]. తెలుగులో వచ్చిన మొట్టమొదటి చారిత్రక నాటకం వేదం వెంకటరాయ శాస్త్రి *ప్రతాపరుద్రీయం.*[47] ఈ నాటకాల్లోని ఇతివృత్తాని పరిశీలిస్తే ఒకటి తెలుగు ప్రాంతానికి చెందిన ప్రతాప రుద్రుడి చరిత్ర ఉంటె, రెండవ దానిలో మహారాష్ట్ర యోధుని గురించి ఉన్నట్లు తెలుస్తుంది. 1910–20 దశకాని పరిశీలిస్తే చెప్పదగిన చారిత్రక నాటకాలు 'కొలాచలమువారి *రామరాజు చరిత్రము (1907), శ్రీపాద వారి బొబ్బిలియుద్ధం (1910), పానుగంటి వాటి ప్రచండ చాణక్యము (1909), ఇచ్ఛాపురం వారి రసపుత్ర విజయం(1910), ధర్మవరం గోపాలాచార్యుల వారి రామదాసు (1920)*[48] *నాటకాలు కనిపిస్తాయి.*

'అత్యధిక సంఖ్యలో చారిత్రక నాటకాలు రాసిన ఆంధ్రచారిత్రక నాటక పితామహుడిగా పేరు పొందిన కోలాచలం శ్రీనివాసరావు[49] ఆరు చారిత్రక నాటకాలు రాశారు. అవి *సుల్తానా చాంద్ బీ (1907), 'రామరాజు చరిత్రం (1907), మైసూరు రాజ్యం (1910), శిలాదిత్య(1915), చంద్రగిర్యభ్యుదయం (1915)*[50] *మొదలగునవి. రామరాజు నాటకం* తళ్ళికోట యుద్ధంలో పరాజయం పొంది విజయనగర రాజ్యాన్ని పోగొట్టు కోవడం ఇతివృత్తంగా సాగింది. దీనికి కొంత కాల్పనికతను జోడించినట్లు కనబడుతుంది. ఈ నాటకంలో పఠాన్ ప్రజల అభిమానం చొరగొన్న పాత్రగా చెప్పవచ్చు. ఇక ఇదే కోవలోకి శ్రీపాద కృష్ణమూర్తిరాసిన *బొబ్బిలియుద్ధం* నాటకం తెలుగుదేశంలో విశేష ఆదరణ పొందినది. నేటికి చారిత్రక నాటకం అనగానే వెంటనే గుర్తుకు వచ్చే నాటకంగా *'బొబ్బిలియుద్ధం'* మిగిలిపోయింది. తిరుపతి వెంకటకవులు *'పాండవోద్యోగ విజయాలు'* ప్రదర్శింపబడిన నాటకాలు చారిత్రకంగా కురుక్షేత్ర సంగ్రామాన్ని తలపించాయి.

---

[46] తెలుగు నాటక వికాసము:పుట–479:1967

[47] నాటక విజ్ఞాన సర్వస్వం:(8వ సం) పుట–26:2008

[48] తెలుగు నాటక వికాసము:పుట–479:1967

[49] తెలుగు నాటకం:పుట–47:1985

[50] నాటక విజ్ఞాన సర్వస్వం:(8వ సం) పుట–27:2008

ఇక 1940 దశకకం తరువాత వచ్చిన నాటకల్లో చెప్పదగ్గవాటిలో కొన్ని 'చలమచర్ల రంగాచార్యులుగారి *హాలికుడు* (1940), నందూరి బంగారయ్య రాసిన *ఆంధ్రతేజం (*1938), వావిలాల సోమయాజులు గారి *నాయకురాలు* (1946), ఆత్రేయగారి *అశోక సామ్రాట్* (1957).[51] ఇలా వచ్చిన చారిత్రక నాటకాలు చరిత్రను తెలుగు ప్రజలముందు ఉంచాయయి. ఇలాంటి నాటకాల ద్వారా ఆనాటి చరిత్రను, చారిత్రక విషయాలను తెలుసుకునే వీలుకలుగుతుంది. ఈనాటకాలు ప్రేక్షకుల కళ్ళముందు జరిగినట్టు ఉన్నాయి అనే విధంగా నాటకాలను రక్తికట్టించారు. చరిత్రను మరచిపోకుండా చిరస్థాయిగా మిగిలిపోయిన నాటకాలు చారిత్రక నాటకాలని చెప్పుకోవచ్చు.

2.6.3. జాతీయోద్యమ నాటకాలు

'ప్రజలు తమ దేశాన్ని, జాతిని, సంస్కృతిని నిల్పుకుని స్వతంత్రంగా జీవించడం కోసం వాటిపై ప్రేమాభిమానలతో దృఢమైన పూనిక వహించేదమే జాతీయోద్యమం.[52] భారతదేశాన్ని వలస పాలన నుండి విముక్తి చేయడానికి నాయకులు, కవులు, కళాకారులు నడుం కట్టారు. జాతీయ కాంగ్రెస్ 1885లో స్థాపించడంతో ఉద్యమానికి ఒక నాయకత్వం ఏర్పడింది. ఇందులో భాగంగా స్వదేశీ వస్తువలను పోత్సహించడం, పన్నులు నిరాకరించడం జరిగింది. కాలక్రంలో ఈ స్వతంత్ర్య భావాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళడానికి, సంఘసంస్కరణ ను వేదికగా చేసుకున్నారు. ఇందులో భాగంగా పరాయిపాలనను వ్యతిరేకించడం. వారి వస్తువులను, సంస్కృతిని బహిష్కరించడం, భారతీయ వస్తువులను ప్రోత్సహించడం. మొదలగుభావాలను చాటడానికి భారతీయులను ఏకం చేయడానికి నాటకాలు ఎంతగానో కృషి చేశాయి.

భారతీయులలో ఐక్యతను సాధించి భిన్న మతాలు, తెగలు, జాతులు, కులాలు, ప్రాంతాలన్నిటిని ఏకం చేయడం కోసం నాటకాలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. దీని ద్వారా భారతీయులు అందరు ఒక్కటే అనే భావాన్ని తీసుకొచ్చారు. ఆంధ్రదేశంలో కూడా ఇలాంటి ఉద్యమం జోరుగాసాగిందని చెప్పాలి. ఇందులో భాగంగా జాతీయ నాయకులను కీర్తిస్తూ, పాటలు, పద్యాలు రాయడం, వారి జీవిత చరిత్రలను నాటకాలుగా రాశారు. వారి

---

[51] తెలుగు నాటక వికాసము:పుట–479–480:1967

[52] పైదే :పుట–31:2008

ధైర్యసాహసాలు కొనియాడుతూ ప్రజల్లో స్వతంత్ర కాంక్ష రగిలించారు. ఈ క్రమంలో ఇతర భాషల నుండి కూడా తెలుగులోనికి నాటకాలు అనువాదం పొందినవి. *'శ్రీపాద కామేశ్వరరావు 'రాణాప్రతాపసింహ', జొన్నలగడ్డ సత్యనారాయణ మూర్తి 'చంద్రగుప్త', 'నూర్జహాన్', 'షాజహాన్', 'మేవాడురాజ్యపతనం', జంధ్యాల శిరన్నశాస్త్రి 'దుర్గాదాస్', 'రాణా ప్రతాప్', నండూరి శివరాజు 'చంద్రగుప్త'మొదలగు నాటకాలు వచ్చాయి.*

ఆంధ్రవీరులైనా పల్నాటి వీరులచరిత్ర ఆధారంగా ఎన్నో నాటకాలు వెలువడ్డాయి. 'ఉన్నవ లక్ష్మీనారాయణ 'నాయకురాలు' (1926), ప్రభులింగాచార్యుల 'పలనాటి వీర చరిత్ర' (1928), వావిలాల సోమయాజులు 'నాయకురాలు' (1946)[53] మొదలగు నాటకాలు తెలుగులో స్వాతంత్ర్య కాంక్షను మరింతగా పెంచాయి. ఛత్రపతి శివాజిపై అనేక నాటకాలు వెలువడ్డాయి. 'కేతవరపు రామకోటిశాస్త్రి *'శివాజి విజయం'*(1921), నండూరి రామకృష్ణచార్యులు '*ఛత్రపతి శివాజీ'*(1943).[54] మొదలగు నాటకాలు జాతీయోద్యమ కాంక్షతో తెలుగులో వెలువడిన నాటకాలు. ఇదే కాలంలో 'మాకొద్దీ తెల్ల దొరతనము', 'భరత ఖండము చక్కనిపాడియావు', 'వీరగంధము తెచ్చినాము' అంటూ ఉద్యమ స్థాయిని వేడెక్కించాయి. భారతదేశానికి స్వాతంత్రాన్ని సాధించడంలో తమ వంతు పాత్రను నాటకాలు సమర్దవంతంగా పూరించాయని చెప్పవచ్చు. ఈ ఉద్యమ స్పూర్తిని చూసిన అప్పటి ప్రభుత్వాలు కొన్ని నాటకాలపై నిషేధం కూడావిధించాయి. ప్రజలందరిని ఒక్కతాటిపైకి తెచ్చిన ఘనత నాటకాలకే చెందినదని చెప్పుకోవచ్చు.

2.6.4. సాంఘిక నాటకాలు

ఆధునిక నాటకం ఉద్భవించడానికి ప్రధానకారణం సాంఘిక సమస్యలని చెప్పవచ్చు. 'సాంఘిక రూపకము నందలి ఇతివృత్తాలు కల్పితాలు.[55] ఈ రూపకాలు నాడు సమాజంలోని సమస్యలను ఎత్తి చూపిస్తూ వచ్చిన నాటకాలే సాంఘిక నాటకాలు. వీటిలో సంఘ సమస్యలైన వ్యభిచారం, జూదం, అంటరానితనం, దొంగతనం, స్త్రీల అణచివేత, మొదలగు అనేక

[53] నాటక విజ్ఞాన సర్వస్వం:(8వ సం) పుట-31:2008

[54] పైదే :పుట-35:2008

[55] తెలుగు నాటక వికాసము:పుట-474:1967

సమస్యలు నాటి సంఘాన్ని పట్టి పీడిస్తున్నాయి. ఈ సమస్యలను ఆధారంగా చేసుకుని తెలుగులో అనేక నాటకాలు వచ్చాయి. నాటక రచయితలు ఆరోజుల్లో సమాజంలోని రుగ్మతలను, సమస్యలను రూపుమాపడానికి తమవంతు భాధ్యతగా, ప్రజలను చైతన్య వంతులను చేయడానికి నాటకాలను వెదికగా చేసుకున్నారు. ఈ నాటకాల ద్వారా రచయిత చెప్పదలచిన విషయాన్ని సూటిగా చెప్పుతూనే సమస్యకు పరిష్కారాన్ని చూపించే ప్రయత్నం చేశారు. నాటకాలు దృశ్య ప్రధానంగా ఉండటంతో ప్రజల్లోని మూఢవిశ్వాసాల పట్ల ఆలోచింపజేశాయి. ఆ రోజుల్లో సంఘంలో పెద్దమనుషుల్లా చెలామణి అవుతున్న కుహన నాయకుల్ని, నాటకాలల్లో విమర్శించారు. సమకాలిన సమస్యల మీద వచ్చిన నాటకాలు ప్రజలను ఆలోచింపజేశాయి. మిగతా సాహిత్య ప్రక్రియలకు లేని వెసులుబాటు నాటకానికి ఉండటంతో, ప్రజల్లో నాటకం పట్ల ఆదరణ పెరిగింది. ఆధునిక కాలంలో తొలి సాంఘిక రూపకం *నందకరాజ్యం* (1980) ఇందులో నాటి బ్రాహ్మణులలోని నియోగి–వైదిక శాఖల వారి విరోధాలు, అధికారుల దౌర్జన్యాలు విపులంగా వర్ణించారు.[56] కందుకూరి వీరేశలింగం గారు ఇతర భాషల్లో ఉన్న నాటకాలను తెలుగులోని అనువదిస్తూనే స్వతంత్ర నాటక రచన చేశాడు. వాటిని తన విద్యార్థులతో ప్రదర్శింపజేశారు.

'కందుకూరి స్వతంత్ర నాటకాలు *'బ్రహ్మ వివాహము' 'వ్యవహారధర్మభోదిని' 'మహారణ్య పురాదిపత్యము' 'ప్రహ్లాద నాటకము' 'సత్య హరిశ్చంద్ర' 'దక్షిణ గోగ్రహణము', 'వివేకదీపిక'. ఇవేగాకుండా 'అభిజ్ఞాన శాకుంతలం', 'రత్నావళి', 'మాళవికాగ్ని మిత్రము', 'ప్రభోదచంద్రోదయము.*[57] మొదలగు నాటకాలు సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించారు. వీటితో పాటు ఆంగ్లం నుండి కూడా తెలుగులోనికి కొన్ని నాటకాలు అనువదించారు. వీరి నాటకాలు ఎక్కువగా సాంఘిక సమస్యలను ఆధారంగా చేసుకొని రావడం విశేషం. వీటిని చదవడం ద్వారా ఆ రోజులల్లో సమస్యలు ఎంత తీవ్రంగా ఉన్నాయో తెలుసుకోవచ్చు. బాల్య వివాహాలు, సతీసహగమనం, కన్యాశుల్కం, జూదం, వ్యభిచారం, వృద్ధ వివాహాలు. మొదలగు దురాచారాలను సాహిత్యం ద్వారా విమర్శించారు. గురజాడ

---

[56] తెలుగు నాటక వికాసము:పుట–475:1967

[57] తెలుగు నాటకం:పుట–30:1985

అప్పారావు గారి '*కన్యాశుల్కం*' నాటకం తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోయింది. దీని గురించి ఎంత చెప్పిన తక్కువే. సాంఘిక సమస్యలను కన్యాశుల్కం ద్వారా గురజాడ ప్రజలకు కనువిప్పు కలిగించే ప్రయత్నం చేశారు. కాళ్ళకూరి నారాయణరావు '*వరవిక్రయం*' '*చింతామణి*' మొదలగు నాటకాల ద్వారా సంఘాన్ని, సమాజాన్ని చైతన్య పరిచాడు. వేశ్యాలోలత్వం, వరకట్నం, మద్యపానం మొదలగు సమస్యలపై తన నాటకాల ద్వారా గలమెత్తారు. ఇలాంటివి సమాజానికి మంచివి కావని ఎలుగెత్తి చాటాడు.

తదనంతర కాలంలో 1930 వ దశకంలో వచ్చిన సాంఘిక రూపకాల్లో రైతు–కార్మిక సమస్యలు, మధ్య తరగతి ప్రజల సమస్యలు ప్రాధాన్యత వహించాయి. పి.వి రాజమన్నార్ వారి నాటకాల్లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజల జీవితాలు చిత్రించారు. '1930లో వచ్చిన తప్పెవరిది చెప్పుకోవచ్చు. బళ్ళారి రాఘవాచార్యులు రాసిని *సరిపడని సంగతులు*(1933)[58] ఆత్రేయ హిందూ–ముస్లింల సఖ్యతను ప్రభోదించే నాటకం '*ఈనాడు*'(1948)లో రాశారు. 'నాటకరంగంలో వందకు పైగా నాటకాలు రాసిన వారిలో ఇద్దరే ఇద్దరు. వారు కొర్రపాటి గంగాధరరావు, కొడాలి గోపాలరావు వీరి నాటకాల్లో అత్యధిక భాగం గ్రామీణ చిత్రాన్ని నేపథ్యంగా తీసుకుని రావడం గమనార్హం *పేదరైతు (1952), కూలి (1953), రైతు బిడ్డలు (1954), వైకుంఠభవనం (1954)* మొదలగునవి చెప్పవచ్చు.[59] ఇంకా అనేకులు వారి నాటకాల ద్వారా సమాజ హితానికి కృషి చేశారు. 'అనిశెట్టి రాసిన *గాలిమేడలు (1950)* నాటకం విశిష్టమైనది.[60] 1960వ దశకంలో వచ్చిన నాటకాల్లో భమిడిపాటి రాధాకృష్ణ *కీర్తిశేషులు* (1960) ఆంధ్రప్రేక్షకుల్ని ఉర్రూతలుగించిన నాటకం.[61] ఇంకా ఈ కోవలోకి వచ్చే రచయితలు బోయి భీమన్న *పాలేరు,* కొప్పరపు సుబ్బరరావు *ఇనుపతెరలు*(1950) డి. వి. నరసరాజు రాసిన *వీలునామా*(1955), యన్. ఆర్ నంది రాసిన *మరో మహెంజదారో* (1964) నాటక రంగాన్ని మరో మలుపు తిప్పి చరిత్ర సృష్టించిన నాటకం.[62] ఇలా నాటకాలు

---

[58] తెలుగు నాటక వికాసము:పుట–477:1967

[59] నాటక విజ్ఞాన సర్వస్వం:(8వ సం). పుట–41:2008

[60] పైదే:పుట–41:2008

[61] పైదే: పుట–41:2008

[62] నాటక విజ్ఞాన సర్వస్వం,8వ సంపుటం:పుట–43:2008

సమాజంలో మార్పులు తేవడానికి తమవంతు కృషి చేసి సాహిత్య వికాసానికి తోడ్పడ్డాయి. ఈ సాంఘిక నాటకాలను మరిన్ని ఉప విభాగాలుగా విభజించడం జరిగింది, దళిత నాటకాలు, స్త్రీ నాటకాలు, పిల్లల నాటకాలు, అనువాద నాటకాలు, అభ్యుదయ మొదలగు నాటకాలు ఈ కోవలోనికి వస్తాయి. ప్రజల్లో మార్పును తీసుకురావడంలో నాటకాలు కీలక భూమిక పోషించాయని చెప్పవచ్చు. ఇలా వచ్చిన సాంఘిక నాటకాలు నేటికి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నాయండంలో సందేహం లేదు.

నాటకాలను అధ్యయన సౌలభ్యం విభజించడం జరిగింది. ఐతే సహజంగా నాటకాల్లో ఒకే ఒంశం కాకుండా భిన్న అంశాలతో ముడిపడి ఉండటం తెలిసిందే. నాటకాల్లో ప్రధానంగా ఉన్న అంశం ఆధారంగా నాటకాలను వర్గీకరించే అవకాశం ఉంటుంది. ఈ నాటకాలు మరిన్ని విభాగాలుగా, ఇంకొన్ని ఉపవిభాగాలుగా చూసే అవకాశం ఉంటుంది. సూక్ష్మంగా పోతే పద్యనాటకాలు, కార్మిక నాటకాలు, రాజకీయ నాటకాలు, చైతన్య నాటకాలు అని విభజన చేయవచ్చు. ఇలా ఎన్ని విభాగాలు చేసిన అంతిమంగా నాటక ప్రయోజనం సమాజ హితం.

2.7. నవల–నాటకానికి భేదాలు

విభిన్న ప్రక్రియలకు నిలయం సాహిత్యం. ఇందులో నవల, నాటకం రెండు సాహిత్య ప్రక్రియలే ఈ రెండు సమాజ హితం కోసం ఉద్భవించినవే. ఇందులో నాటకం ప్రాచీనమైన లక్షణాలో ఉద్భవిస్తే, నవల ఆధునిక ప్రక్రియగా అవతరించింది. ఇలా నవల నాటకం రెండును సాహిత్య విస్తృతిని మరింతగా పెంచడానికి కృషిచేశాయి. ప్రాచీన నాటకం నుండి ఆధునిక నాటకాన్ని చూసినట్లయితే, నాటకం సామాన్యుడిని చైతన్యవంతం చేయడానికి ఎంతగానో ఉపయోగపడింది. కందుకూరి విరేశలింగం కాలంలో ఉన్న మూఢవిశ్వాసాలు, సంఘంలో ఉన్న అవినీతిని, అన్యాయాలను, బాల్య వివాహాలను, వితంతు వివాహాలను, కన్యాశుల్కం, మొదలగు అనేక సమస్యల పరిష్కారానికి నాటకాలు వేదికలయ్యాయి.

ఆరోజుల్లో ఉన్న అనాచారాలను ప్రతిఘటించేందుకు నవల ఒక సాధనంగా మారింది. ముఖ్యంగా తొలి తెలుగు నవలగా భావిస్తున్న *'రాజశేఖరచరిత్ర'* చూసినట్లయితే

అందులో, దొంగ స్వాములు, బైరాగులు, మూఢవిశ్వాసాలు మొదలగు అంశాలను వేదికగా చేసుకుని సంప్రదాయ వాదులను ఆలోచింపచేసేలా చేసింది. ఇలా నాటకం, నవల ప్రక్రియలకు ఉన్న భేదాలు, సాదృశ్యాలు వివరించే ప్రయత్నం చేస్తాను. పుల్లాభోట్ల వెంకటేశ్వర్లు *'తెలుగు నవలా సాహిత్య వికాసం'* గ్రంథంలో నవలకు, నాటకానికి గల భేదాలను విశ్లేషించారు. వీటిని పట్టిక–I లో చూడవచ్చు.

నవల– నాటకం

నవల	నాటకం
• నవలకు ప్రత్యేకముగా ఒక రంగస్థల మనునది లేదు. దానికి గల రంగస్థలము దానియందే దాని వెంటనే ఇమిడి యున్నది. • నవలలో వర్ణనల వలన పాత్రలు మన మనస్సు నందు నిలుచును. అవి బహిర్గ తములు కానేరవు. • నవలకు కాలవ్యవది లేదు. ఎంత సేపైనను చెప్పవచ్చును వినవచ్చు ను. వినువారికి ఓపిక ఉన్నచో రోజుల తరబడి, నెలల తరబడి దానిని కొనసాగించవచ్చును. • నవల అంతరదృశ్యము • నవలకు వస్తు నియతిలేదు. • నవల శ్రవ్య కావ్యము. కనుక జీవన కళ కొంత తక్కువగా నుండును. • నవల కారుడు పాత్రల పక్షమున మాట్లాడవచ్చును. తన స్వంత	• నాటకం రంగ నిబంధయుక్తము. రంగస్థలమును దృష్టియందుంచు కొని కవి తన నాటకమును వ్రాయును. • నాటకము నందట్లుకాదు. ప్రత్యక్షముగా కనిపించును. అవి మన మనోనేత్రముల యందు రూపుకట్టుకోనును. • రూపకములందు కాలనియతితో పాటు, రంగస్థల నియతిగూడా ఉన్నది. ఎంత మంచి నాటకమైన నాలుగు లేక ఐదు గంటలకన్న చూచినచో విసుగు జనించును. మన మనస్సు దానిపై లగ్నము కాదు. ఏకాగ్రత నశించును. • నాటకము బాహ్యదృశ్యము. • వస్తు నియతితో పాటు, సంగ్రహీకరణము ప్రధానము. • నాటకము దృశ్య కావ్యము. అందు సజీవత్వము విధిగా నుండును. పాత్రలు మనకన్నుల ఎదుట

అభిప్రాయములను వ్యక్తము చేయ వచ్చును. • నవలకు విస్తృతత్వము మిక్కుటము. రచయిత తన అభిప్రాయాల కనుగున్యముగా పెంపు. సొంపుల తో దానిని తీర్చి దిద్దుట కవకాశము న్నది. • నవలకు భాషా విషయకమై ప్రతి భంధకము లేదు. • నవలయందు భూత, భవిష్యత్, వర్తమాన కాలములు మూడును ఇతి వృత్తముగా ఉండవచ్చు. • నవలయందు రచయిత సూక్ష్మ విషయాలను సవివరముగా వివరించగలుగును. • నవల యందలి పాత్రలకు వేషధారణ అలంకరణ యుండదు. కనుక వాటి రూప కల్పన రచయిత తన ఇచ్చన నుసరించి చేయవచ్చు ను. • నవల విజయము కేవలము పఠీతను ఆశ్రయించి ఉండును.	తిరుగుయుండును. వాటి చుట్టూ మనము తిరుగు చుందుము. దీని యందు వాగ్నియతి సందర్భనియతి మిక్కుటము. వేశాధారణము అవసరము. పాత్రోచిత సంభాషణలు ముఖ్యము. • నాటకంలో పాత్రోచిత భాష ఉంటుంది. అనగా పండితునికి, పామరునికి మాట్లాడే విధానంలో భాషలో మార్పులుంటాయి. • నాటకం వర్తమాన కాలంలో జరుగు సంఘటనలు చూపిస్తుంది. • నాటకంలో విషయాన్నీ సుక్ష్మంతో పాటు, స్థూలంగా అర్థమయ్య రీతిలో చెప్పే అవకాశం ఉంటుంది. • నాటక విజయం నటులపై, ప్రేక్షకుల పై కూడా ఆధారపడి ఉంటుంది.

పట్టిక–I

తెలుగు సాహిత్యంలో నవల, నాటకం వేరు వేరు ప్రక్రియలైన వాటి అంతిమ ప్రయోజనం ఒక్కటే అది సమాజహితం. నాటకం యొక్క పరిధి నవల కంటే విస్తృతమైనదని, దృశ్య ప్రధానమైనదని చెప్పవచ్చు. విషయాన్ని సూటిగా స్పష్టంగా తొందరగా వీక్షకులకు తీసుకు వెళ్ళడంలో నాటక ప్రక్రియది అందెవేసిన చెయ్యి. దృశ్య ప్రధానమైన నాటకం, పఠన ప్రధానమైన నవలకు భేదాలు ఉన్నప్పటికి కొన్ని సాదృశ్యాలు కూడా కలవు.

2.8. నాటకం–సినిమా భేదాలు

నాటకం సినిమా రెండు ప్రదర్శన కళా రూపాలే. ఈ రెండింటి లక్ష్యం కూడా ఒక్కటే. కానీ పరిధిలో మాత్రం నాటకం కంటే సినిమా పరిధి చాలా విస్తృతమైనదని చెప్పవచ్చు. తెలుగు సినిమా సాహిత్యంలో, భారతీయ సినిమా సాహిత్యంలో, ప్రపంచ సినిమా సాహిత్యంలో చాలా నాటకాలు సినిమాలుగా రూపుదిద్దుకున్నాయి. చలనచిత్రాలు సౌకర్య వంతమైనవి కావడంతో నాటకం కంటే సినిమాకు ప్రేక్షకులు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. నాటకం, సినిమా రెండు కళా రూపాలైన వీటికి కొంత భేదం ఉన్నది. కొంత సారుప్యత కూడా కలదు. ఆచార్య మొదలి నాగభూషణ శర్మ '***నాటక శిల్పం'*** గ్రంథంలో నాటకానికి, సినిమాకు భేదాలు ఈ విధంగా చూపించారు.[63] వీటిని పట్టిక IIలో చూడవచ్చు.

నాటకం–సినిమా

నాటకం	సినిమా
• రచయిత నాటకానికి స్రష్ట.	• దర్శకుడు స్రష్ట.
• ప్రేక్షకులు ఎప్పుడు తగు మాత్రంగా ఉంటారు.	• ఆ పరిధులను దాటి వేల మందికి ఒకే సారి చూపగల మాధ్యం.
• ప్రేక్షకుల నిరంతర స్పందన ఉంటుంది.	• ప్రేక్షకుల స్పందన ఉండదు.
• నమ్మకాన్ని తాత్కాలికంగా పక్కన పెట్టి చూస్తాం. నాటకం భ్రమనాత్మకం అని జ్ఞాపకం చెస్తూ నడుస్తుంది ప్రదర్శన.	• భ్రమనాత్మకం అన్న మాటను పూర్తిగా తొలగించి ఇది నిజం అనే పూర్తి నమ్మకాన్ని కలుగజేస్తుంది. దీనికి అందులో ప్రవేశ పెట్టె స్థల కాల వివరాలు కారణం.
• నాటకం ఒక సంఘటన (event) నలుగురితో కలిసి పంచుకునె సాంఘిక సంఘటన.	• సినిమా ఒక వస్తువు డబ్బా (Cans) లలో పెట్టి అవసరమైనప్పుడు వాడుకునే ఫిల్మ్.
• నాటకం త్రిపరినాత్మకం (three dimensional).	• సినిమా ద్విపరినాత్మకం (two dimensional).
• నాటకం క్రమక్రమంగా మన కళ్ళముందే ఆవిష్కరింపబడుతూ ఉంటుంది. ఆ వర్ధమాన దృష్టి దాని ప్రత్యేకత.	

---
[63] నాటకశిల్పం:పుట–176–177:2008

• నటుల ప్రదర్శన ఏ రోజు కారోజు కొత్తగా ఉంటుంది. • నాటకంలో ఏకాండీగా సాగుతుంది కాలం.(Seqvential and Continuous) • సంఘటనలను ఒకే ప్రదేశంలో ఒకే సారి చూడవచ్చు. • నిజమైన స్థలాలకు సాంకేతిక రూపాలను మాత్రమే దృశ్యాలలో చూస్తాం. • దృశ్యం లేదా రంగం ఒక ఖండిక ఎక్కువ నిడివి (షాట్ కన్నా) కలిగి ఉండటం వల్ల ఉద్వేగాలను క్రమేపి అభివృద్ధి పొందినట్లు చూపవచ్చు.	• ఇదివరకే పూర్తి చేయబడిన మార్పులు చేయువీలుకాని ఒక నియమిత సృష్టి. • నటులు మారడానికి వీలులేదు. • ఒకే కాలంలో ఒకే సంఘటనను మళ్ళీ మళ్ళీ అదే ప్రదేశంలో చూపుతూ పోవచ్చు, దానివల్ల ఆ సంఘటన ప్రాముఖ్యాన్ని ప్రేక్షకుల దృష్టికి తేలికగా తెవచ్చును. • నిజమైన స్థలాల రూపిక (visuality) లను (సాధ్యమైనంత వాస్తవంగా) చూపవచ్చు. • షాట్ అతి చిన్న ఖండిక తక్కువ నిడివి కావడం వల్ల ప్రతి దానిని చైతన్య వంతంగా చూపవచ్చు

పట్టిక II.

నాటకం నవల రెండింటికి కొన్ని భేదాలు ఉన్నపటికీ దేని ప్రాధాన్యత దానిదే అని చెప్పాలి. అయితే సినిమా విశాలమైంది, విశ్వవ్యాప్తమైనది కావడంతో దీనికి అవకాశాలు ఎక్కువనేది వాస్తవం. ఈ రెండింటి లక్ష్యం ప్రేక్షకుడిని ఆనందింపచేయడం. ఆలోచింప జేయడం. చైతన్య వంతం చేయడం. ఈ రెండింటిని ప్రేక్షకుడు ఆదరిస్తూనే ఉన్నాడు. నేటి కాలంలో సినిమాల విస్తృతి పెరగడంతో నాటకానికి ఆదరణ తగ్గుతున్నదనేది గుర్తించదగిన విషయం.

2.9. నవల–సినిమా భేదాలు

ఆధునిక కాలంలో అద్భుతాలతో మానవుణ్ణి అలరించడానికి వచ్చిన దృశ్య మాధ్యమం సినిమా. ఈ దృశ్యాన్ని ఆవిష్కరించడానికి ఆధారమైన వర్ణనలు రచయిత నవల రూపంలో పాఠకుడి అందించారు. పఠన రూపంలోని నవలకు దృశ్యరూపంలో ఉన్న సినిమాకు సాహిత్య పరంగా కొన్ని భేదాలున్నాయి. వాటిని ఈ **పట్టిక IIIలో** చూడవచ్చు.

నవల–సినిమా

నవల	సినిమా
• వర్ణన ప్రధానమైంది. • నవల సినిమా కంటే ముందు పుట్టింది. • రచయిత ప్రధానమైనవాడు. • కథ రచయిత కేంద్రంగా కథ సాగుతుంది. • అధ్యాయాలు ప్రధానంగా ఉంటాయి. • పుటల నియమం అంటూ ప్రత్యేకంగా ఉండదు. • పాఠకుడిని ఉద్దేశించింది. దీనిని చదువుకున్న వారు మాత్రమే అర్థం చేసుకోగలరు. • రచయిత మేథస్సుకు ప్రతిరూపం. • గ్రంథ రూపంలో ఉంటుంది. • ఏక కాలంలో ఒక నవల ఒక్కరు మాత్రమే చదవగలరు. • చదవడానికి ప్రత్యేకించి ఒక ప్రదేశం అంటూ ఉండాల్సిన అవసరం లేదు. • పాఠకుడు చదివి అనుభూతిని పొందుతాడు. • సమాజంపై దీని ప్రభావం తక్కువ	• దృశ్య ప్రధానమైంది. • నవల తరువాత సినిమా పుట్టింది. • దర్శకుడు ప్రధానమైనవాడు. • పాత్రల కేంద్రంగా కథ సాగుతుంది. • రీల్స్ ప్రధానంగా ఉంటాయి. • సమయం ప్రధానంగా ఉంటుంది. సహజంగా ఒక సినిమా రెండు నుండి మూడు గంటల వరకు ఉంటుంది. • ప్రేక్షకుడి కేంద్రంగా సాగుతుంది. దీనికి పండితుడు పామరుడు అన్న తేడా లేదు. ఎవరైనా సినిమా చూసి ఆనందించవచ్చు. • ఇది సమిష్టి కృషి. • రీల్స్ రూపంలో ఉంటుంది. • ఏక కాలంలో ఒక సినిమా ఎంత మందైనా ఒకే సరి చూడవచ్చు. • ప్రత్యేకించి దీనికి ఒక థియేటర్ ఉంటుంది. • ప్రేక్షకుడు సినిమా చూస్తూ రసానందం పొందుతాడు. • సమాజంపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

పట్టిక–III.

ఈ రెండిటి మధ్య ఉన్న భేదాలు చాలావరకు భౌతికంగా కనిపించేవి. వీటిని పరిశీలిస్తే నవలలోని వర్ణనలు పాఠకుడు చదివి అనుభూతి పొందుతారు. ఇదే వర్ణన సినిమాగా వచ్చేసరికి దృశ్యరూపంగా ఉండటం వల్ల ప్రేక్షకుడికి రసానందం కలుగుతుంది. నవల చదివిన పాఠకుడే ప్రేక్షకుడైతే ఆ రెండింటిని నిశితంగా పరిశీలించి మంచి విమర్శ చేస్తాడు.

2.10. నవల– నాటకం– సినిమా భేదాలు

సాహిత్య ప్రక్రియలైన నవల, నాటకంతో పాటు దృశ్యప్రధానమైన సినిమాకు గల భేదాన్ని IV, మరియు V పట్టికల ద్వారా చూడవచ్చు.

నవల	నాటకం	సినిమా
1. ఒక్కరి జీవితాన్ని, కొంతమంది జీవితాలను గాని చిత్రించే ప్రయత్నం చేస్తుంది. 2. వర్ణన ప్రధానంగా ఉంటుంది. 3. సంభాషణలు సుదీర్ఘంగా ఉండే అవకాశం ఉంటుంది. 4. భాష విషయంలో నవలకు సహజంగా ప్రతిబంధకం కాదు. అనగా మాండలిక భాషల్లో కూడా నవలలు రాయవచ్చు. 5. రచయిత ఒక్కరి మేథస్సుకు ప్రతిరూపం. 6. గ్రంథరూపంలో ఉంటుంది. 7. ఏక కాలంలో ఒక నవలను ఒక్కరు మాత్రమే చదివే ఆస్కారం ఉంటుంది. 8. రచయిత తన భావాలను పాత్రల గుండా పలికిస్తాడు. 9. పుటల నియమం ప్రత్యేకించి ఉండకపోవచ్చు. 10. అధ్యాయాలుగా ఉండే అవకాశం ఉంటుంది.	1. ఒక్కరి జీవితాన్ని గాని, జీవితంలో ఒక భాగాన్ని గాని, ఒక సంఘటనను చిత్రిస్తుంది. 2. దృశ్యప్రధానంగా ఉంటుంది. 3. సంభాషణలు అందరికి అర్థమయ్యేలా ఉంటాయి. 4. పాత్రోచిత భాష ఉంటుంది. అనగా పండితుడు, పామరుడు మాట్లాడే మాటల్లో వైవిధ్యం ఉంటుంది. 5. నాటకం రెండు విధాలు ఒకటి పఠన ప్రధానమైంది. రెండు ప్రదర్శన ప్రధానంగా ఉంటుంది. రచయిత కృషి, నటుల ప్రదర్శన దర్శకుల ప్రతిభ ఇందులో కనిపిస్తుంది. 6. దృశ్యరూపంలో ఉంటుంది. 7. ఏకకాలంలో ఒక ప్రదేశంలో పరిమిత సంఖ్యలో చూడవచ్చు. 8. రచయిత ప్రమేయంతో సంబంధం ఉండదు. 9. ప్రదర్శనకు సహజంగా కొంత నిర్ణీత సమయం ఉంటుంది. 10. అంకాల నియమం ఉంటుంది.	1. ఒక పాత్రను గాని, కొన్ని పాత్రల జీవితాన్ని గాని చిత్రిస్తుంది. 2. దృశ్య ప్రధానంగా ముందుకు సాగుతుంది. 3. సంభాషణలు చిన్న చిన్నగా ఉండి, విన్న వెంటనే ప్రేక్షకుడికి అర్థ మయ్యేలా ఉంటాయి. 4. పాత్రోచిత భాష ఉంటుంది. ఇటీవలి కాలంలో మాండలిక భాషను ఎక్కువగా ఉపయోగిస్తున్నాను. 5. ఇది సమిష్టి కృషి, విజయమైన, వైఫల్యమైన అందరికి వర్తిస్తుంది. 6. శాస్త్ర సంకేతికతో కూడుకుని, దృశ్యరుపంలో ఉంటుంది. 7. ఒక సినిమాను ఏకాకలంతో, భిన్న ప్రాంతాల్లో ఎంతమందైనా చూసే అవకశం ఉంది. 8. రచయిత ప్రమేయం అనేది ఇందులో కనిపించదు. కానీ స్క్రిప్ట్ ఆధారంగా పాత్రనడుచుకుంటుంది. 9. నిర్ణీత సమయం అంటూ ఉంటుంది. సహజంగా ఒక సినిమా 2–3 గంటల వ్యవధితో ఉంటుంది. 10. రీల్ నియమం ఉంటుంది. సహజంగా నేటి సినిమాలు 14–20 రీల్స్ వరకు ఉంటున్నాయి.

ఇతివృత్తం మానవుని జీవితానికి కొంత కల్పనలు జోడించి, రచయిత కేంద్రంగా పాత్రల ద్వారా చెప్పే ప్రయత్నం చేస్తాడు. ఇందులో మిశ్రమంతో కూడిన కథలు ఎక్కువగా ఉంటాయి.	**ఇతివృత్తం** ఇతివృత్తం ప్రఖ్యాతంగా ఉంటుంది. మనిషి జీవితంలోని కొన్ని సంఘటనలు తీసుకొని నాటకం నడుస్తుంది.	**ఇతివృత్తం** ఇతివృత్తం, ప్రఖ్యాతం, మిశ్రమం, కల్పితం ఏదైనా ఉండవచ్చు. ఇదంతా దృశ్య రూపంలో ఉంటుంది.
పాత్రచిత్రణ పాత్రల వర్ణన ఉంటుంది. ఇది అంతర్గత, బహిర్గత రూపంలో ఉండవచ్చు. ఈ పాత్రలు రచయితకేంద్రంగా కదులుతాయి.	**పాత్రచిత్రణ** నాటకం ప్రదర్శన రూపంలో ఉంటుంది. కావున పాత్రలు ఏరోజుకారోజు కొత్తగా ఉంటూ ప్రత్యక్షంగా కనిపిస్తాయి.	**పాత్రచిత్రణ** కథ పాత్రల గుండా నడుస్తుంది. ఇవి ప్రత్యక్షంగా కనిపిస్తాయి ఒక్కసారి చిత్రించిన పాత్రలు మారడానికి వీలులేదు.
సంభాషణలు సుదీర్ఘంగా ఎక్కువ సమయం ఉండే అవకాశం ఉంటుంది. ఇవి ఎక్కువగా వర్ణనల రూపంలో ఉంటాయి.	**సంభాషణలు** సంభాషణలు ఎక్కువసేపు ఉండే అవకాశం ఉంటుంది. పౌరాణిక నాటకాలు ఇందుకు చెప్పవచ్చు.	**సంభాషణలు** సినిమాకు సంభాషణలు ప్రాణం వంటిని. సామాన్య ప్రజలకు కూడా అర్థమయ్యే రీతిలో, చిన్న చిన్న సంభాషణలు ఉంటాయి.
నేపథ్యం నేపథ్య చిత్రణ కథకు వెనుక ఉన్న దేశాన్ని చిత్రిస్తుంది, నవలలో ఇదంతా వర్ణనల్లో ఉంటుంది.	**నేపథ్యం** నేపథ్యాన్ని సెట్టింగ్ ద్వారా, సూచికల రూపంలో కృతిమంగా ఉండే అవకాశం కూడా ఉండవచ్చు.	**నేపథ్యం** సాధ్యమైనంత వాస్తవంగా, అందంగా దృశ్య రూపంలో చూపించవచ్చు.

2.11. నాటకం– సినిమా సాదృశ్యాలు

ఇంతవరకు సాహిత్య ప్రక్రియలైన నవల, నాటకం, సినిమా మధ్య ఉన్న భేదాన్ని చూశాము. అలాగే సాహిత్యపరంగా దృశ్యప్రధానమైన నాటకానికి, సినిమాకు ఉన్న సాదృశ్యాన్ని పట్టిక VI లో చూడవచ్చు. మొదలి నాగభూషణ శర్మ రాసిన '***నాటక శిల్పం***' గ్రంథంలో నాటకం, సినిమాకు ఉన్న సాదృశ్యాలు.

నాటకం	సినిమా
1. ప్రదర్శన కళారూపం 2. ప్రేక్షకులకు నిర్ణీత సమయంలో, నియమితమైన ప్రదేశంలో ప్రదర్శించడానికి అనువైనవి. 3. కథాకథన రూపాలే, కథనే చెప్పుతుంది. 4. జీవితాన్ని అనుకరించి చూపుతుంది. 5. కళకు, వినోదానికి మధ్యమంగా ఉంటాయి. 6. నాటకం ప్రేక్షకుడి దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగుతుంది. 7. పాత్రల కేంద్రంగా కథ ముందుకు సాగుతుంది.	1. ప్రదర్శన కళారూపం 2. ప్రేక్షకులకు నిర్ణీత సమయంలో నియతమితమైన ప్రదేశంలో ప్రదర్శించడానికి అనువైనవి. 3. కథాకథన రూపాలే, కథనే చెప్పుతుంది. 4. జీవితాన్ని అనుకరించి చూపుతుంది. 5. కళకు, వినోదానికి మధ్యమంగా ఉంటుంది. 6. సినిమా ప్రేక్షకుడి దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగుతుంది. 7. పాత్రల కేంద్రంగా కథ ముందుకు సాగుతుంది.

పట్టిక–VI.

సాదృశ్యం అంటే పోలిక. ఒక దానితో ఒకటి పోలిక గల రెండు కథలను గాని, రెండు భావాలను గాని, రెండు సన్నివేశాలను గాని, రెండు పాత్రలను గాని నాటకంలో ప్రవేశపెట్టడం సాదృశ్యం అంటారు[1]. సహజంగా ఎవైన రెండు ప్రక్రియల మధ్యనున్న పోలికను చెప్పడాన్ని సాదృశ్యం అనవచ్చు. దృశ్యప్రధానంగా ప్రేక్షకుడి కేంద్రంగా ఉండి కళాత్మక విలువలతో

[1] నాటక విజ్ఞాన సర్వస్వం,8వ సంపుటం:పుట–636:2008

ఉద్భవించిన నాటకానికి, సినిమాకు గల సాదృశ్యాన్ని స్థూలంగా పై అంశాల ద్వారా గ్రహించవచ్చు.

2.12. ఏకవీర నవలకు సినిమా కథా సూత్రత

విశ్వనాథ సత్యనారాయణ కలం నుండి జాలువారిన ఏకవీర నవల, రచనా కాలం 1929-1931 అని నవల ముందు మాటలో చెప్పబడింది. దీనికి ఉన్న మరో ప్రత్యేకత విశ్వనాథవారి స్వదస్తూరితో రాసిన ఏకైక నవల. రచయిత తమిళనాడు ప్రాంతంలోని వైగై నదిని కేంద్రంగా చేసుకొని అల్లిన ప్రేమ కథ. మధురను రాజధానిగా చేసుకుని పాలించిన ముద్దు కృష్ణమానాయకుల చారిత్రక సంఘటనలకు కాల్పనికత జోడించి కథను సృష్టించారు.

ఈనవల స్వాతంత్రానికి ముందు రాశారు. ఐతే సాహిత్య పరంగా ఆకాలం భావ కవిత్వానికి చెందినది. ఒక వైపు శ్రీశ్రీ, మరో వైపు చలం రచనలు సాహిత్యంలో సంచలనం కలిగిస్తున్నాయి. కానీ విశ్వనాథ తను నమ్మిన సిద్ధాంతాన్ని తూచా తప్పకుండ పాటించిన వారు. వివాహ వ్యవస్థ గొప్పతనాన్ని, సాంప్రదాయాలపై అపారమైన విశ్వాసం కలిగినవారు. వీరు మధుర నాయకుల కాలాన్ని కేంద్రంగా చేసుకొని మానసిక సంఘర్షణతో కూడిన పాత్రలను సృష్టించి ఏకవీర నవలను మలిచారు. ఇందులో వివాహ వ్యవస్థ, హిందూమతం గొప్పదనాన్ని, భార్య భర్తలకు ఒకరిపై ఒకరికి ఉండవలసిన విశ్వాసాన్ని చిత్రీక రించారు.

కథ మొత్తం కుట్టాన్ ప్రేమించిన ప్రేయసి చుట్టూ తిరుగుతుంది. చివరికి కనువిప్పు కలిగే సరికి కుట్టాన్ భార్య సంఘం కట్టుబాట్లను, వివాహవ్యవస్థ ధర్మాలను ధిక్కరించి మరొకరిని కౌగిలించుకుంది. అనంతరం కుట్టాన్ కౌగిలించుకోవడంతో మరణిస్తుంది. ఇలా ఏకవీర నవలను రచయిత ముగించారు. ఇందులో వివాహ వ్యవస్థ ధర్మాన్ని ధిక్కరించినందుకు ఏకవీరకు మరణశిక్ష విధించబడింది. ఆమెను కౌగిలించుకున్న పాపానికి వీరభూపతికి సమాజ బహిష్కరణ విధించారు. ఇలా తనలోని భావాలను ఏకవీర నవలలో పాఠకుడికి అందించారు.

సినిమా విషయానికి వస్తే ఏకవీర సినిమాను పద్మఫిల్మ్ బ్యానర్ పై, చిత్తజల్లు శ్రీనివాసరావు దర్శకత్వంలో 1969 డిసెంబర్ నెలలో విడుదల చేశారు. ఇది పూర్తిగా బ్లాక్ అండ్ వైట్ చలనచిత్రం. మాటలు సి. నారాయణరెడ్డి. గీతరచన దేవులపల్లి, సినారె, మల్లాది రామకృష్ణ శాస్త్రి. సంభాషణలు రాయడం సినారెకు ఇది మొదటిది. కొద్ది మార్పులు, చేర్పులు చేసిన దర్శకులు సినిమాగా తెరకెక్కించారు.

భావకవిత్వ కాలంలో నవలగా వచ్చిన ఏకవీర విప్లవ కవిత్వ కాలంలో సినిమాగా తెరకెక్కింది. నవల రాసే కాలానికి ఉన్న పరిస్థితులువేరు. అప్పుడు ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్ష బలంగా ఉండటం. మొరోవైపు సాహిత్యంలో భావకవిత్వనికి పెద్దపీట వేసిన రోజులు. కానీ సినిమాగా మలిచేకాలానికి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. అనేక ఉద్యమాలు కొనసాగుతున్నాయి. సాహిత్యంలో అప్పటికి దిగంబర సాహిత్యం నుండి విప్లవ కవిత్వానికి దారులు తెరుచుకున్న తరుణంలో ఏకవీర సినిమా వచ్చింది. అప్పటికి సాహిత్య పరంగా సమాజంలో అనేక మార్పులు వచ్చాయి.

ఈ కాలంలో సినిమాల్లో అభ్యుదయ సినిమాలు, సంఘసంస్కరణ సినిమాలు రావడానికి అనువైన సమయం. ఇలాంటి తరుణంలో ఏకవీర సినిమా విడుదలైంది. ఐతే సినిమాలో ఉన్న మూలాన్ని యధావిధిగా చూపించారు. ఇందులో కూడా హిందూ వివాహ ధర్మాన్ని, స్త్రీల పరిస్థితులను అలాగే చూపించారు. నవలలో పెళ్లి చేసుకున్న భార్యను లక్ష్య పెట్టక, ప్రేమించిన యువతి కోసం ఆమె ప్రేమకై నిరంతరం మానసిక వేదనతో కుట్టాన్ రగిలిపోవడం సినిమాలో అలాగే కొనసాగించారు. నవలలో రచయిత చెప్పిన వివాహ గొప్పదనాన్ని సినిమాలో అలాగే కొనసాగించారు. ఇది ఏకవీర నవలకు సినిమాకు ఉన్న కథా సూత్రత భావించవచ్చు. సినిమాలో భావోద్వేగమైనవి, ఇతరుల మనోభావాలు దేబ్బతీసే విధంగా ఉన్నవాటిని తొలగించడం జరుగుతుంది. అందులో భాగంగా నవలలో ఉన్న మతపరమైన వాదాన్ని పూర్తిగా వదిలిపెట్టారు. మరొకవిషయం స్త్రీ స్వేచ్ఛా విషయంలో నవల కంటే సినిమాలో కొంత వెసులుబాటు కల్పించారు. వర్ణన ప్రధానమైన దానిని

దృశ్యమయంగా మలిచారు. నవలలో ఉన్న విషయాన్నే సినిమాలో కూడా కొనసాగించడం కథాసూత్రంగా కొనసాగించారు.

2.13. బలిపీఠం నవల, సినిమా కథాసూత్రత

బలిపీఠం నవలలోని కాలం 1952 ప్రాంతం దీనిని ఆధారంగా చేసుకొని రంగనాయకమ్మ బలిపీఠం నవల 1962 రాశారు. దీనికి ఆధారం విశాఖపట్నంలో జరిగిన యదార్థఘటనని రంగనాయకమ్మ ముందు మాటలో ప్రస్తావించారు. బలిపీఠం నవల విషయానికి వస్తే కులాంతర వర్ణాంతర వివాహాలను దృష్టిలో పెట్టుకొని నవలను ముందుకు తీసుకుపోయారు. ఆదర్శ వంతుడైన భాస్కర్ అరుణ కోరికపై ఆమెను వివాహం చేసుకుంటాడు. అంతవరకూ బాగానే ఉంది. అరుణ బ్రాహ్మణ వర్గానికి చెందినది, భాస్కర్ దళితుడు. అరుణకు ఎవరు లేరు అనుకున్న సందర్భంలో భాస్కర్ చేయుత ద్వారా ఆరోగ్యంతో పాటు పెళ్లికూడా జరిగింది. కానీ ఒక్కసారిగా మనుషులు మారడం కష్టం, నూతన అలవాట్లు మనిషిని ఇబ్బంది పెట్టుతాయి. ఇలా ఎదుటి వారిని అర్థం చేసుకోలేక కులభావానికి లొంగిపోయింది అరుణ.

అరుణకు ఎవరు లేని సమయంలో భాస్కర్ ఆదర్శాలు గొప్పగా కనిపించాయి. అతడిని పెళ్లి చేసుకున్నది. ఎప్పుడైతే అరుణకు ఆమె అత్తమామలు దగ్గరయ్యారో వారి ఆలోచనలు, అభిప్రాయాలు అరుణను ఆమె కులం వైపు మొగ్గుచూపేల చేసింది. దీనికి తోడు లక్ష్మి బంధువులు, భాస్కర్ అక్క వారి ఆచారాలు, అలవాట్లు అరుణను మరింత సందిగ్ధంలో పడవేస్తాయి. ఈసమయంలో అరుణ ఆమె కులానికి ప్రాధాన్యం ఇస్తూ భాస్కర్ ను అవమానిస్తుంది. అంతటితో ఆగకుండా అతడితో బతకడం కష్టం అని భావించి విడాకులు కోసం కోర్టు మెట్లు ఎక్కి నవ్వులపాలు అవుతుంది.

ఇదిలా వుండగా అమల జేమ్స్ ను పెళ్లి చేసుకొని అత్తవారింట్లో సుఖంగా సంసారం సాగిస్తుంది. అరుణ చేసిన తప్పులు తెలుసుకుని కనువిప్పు కలిగేసరికి ఆమెకు మళ్ళీ గుండేనొప్పి వస్తుంది. డాక్టర్ చేసిన ప్రయత్నం విఫలం కావడంతో భాస్కర్ ఆమెను

చూడటానికి వస్తాడు. చివరగా తను చేసిన తప్పును ఒప్పుకొని అక్కడే ప్రకృతి ఆశ్రమంలో కన్నుమూస్తుంది. అరుణ చివరి కోరికను భాస్కర్ తీరుస్తాడు. అక్కడి నుండి తార భాస్కర్ ను దూరంగా తీసుకు వెళ్ళుతుంది.

సినిమా విషయానికి వస్తే ఓషియానిక్ ఫిల్మ్ నిర్మాణ భాద్యతలు తీసుకుంది. స్క్రీన్ ప్లే, మాటలతో పాటు దాసరి నారాయణరావు దర్శకత్వంలో సినిమాగా 1975లో తెరకెక్కించారు. గీత రచయిత దాశరథి, దేవులపల్లి, సినారె, కొసరాజు. కలర్ చిత్రంగా విడుదలైంది.

నవలలో ఉన్న సమస్యనే తీసుకొని సినిమాగా మలిచారు. అప్పటికి ఆదశకంలో సామాజిక సమస్యలు సినిమాల రూపంలో బయటకు వస్తున్నాయి. అప్పుడప్పుడే అణగారిన వర్గాల్లో చదువుల కోసం బయటకు రావడం, వచ్చినవారు అప్పటికి చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్న కాలం. ఈ సమయంలో కులాంతర వివాహాలను వేదికగా వచ్చిన సినిమా బలిపీఠం. ఇందులో రచయిత ఆశించినట్లే కులాంతర వివాహాలను వారి సమస్యలు ప్రస్తావిస్తూ సినిమాగా మలిచారు. దర్శకులు ముగింపుకు వచ్చేసరికి కొంత మార్చి కులాంతర వివాహాలు జరగాలని సూచించారు. తను చనిపోతూ కూతురు జ్యోతి, అల్లుడు గోపిని ఇద్దరినీ భాస్కర్ చేతిలో పెట్టి కన్నుమూస్తుంది.

నవల విషయంలో కులాంతర వివాహాలు చేసుకోవాలా? వద్దా? అనే అంశాన్ని పాఠకుడికి వదిలేసింది. కానీ సినిమాలో దర్శకులు కులాంతర వివాహాలు జరగాలని సూచించారు. నవలలో ఉన్న విషయానికి, సినిమాలో ఉన్న విషయానికి కులాంతర వివాహలపై కథా సూత్రత సాధించారు.

2.14. ఏకవీర, బలిపీఠం సామాజిక అంశాల సమన్వయం

ఏకవీర, బలిపీఠం రచయితలు భిన్నమైన భావాలు కలవారు. వీరు స్వీకరించిన నవలలోని వస్తువులు భిన్నత్వం కలిగినవి. ఐతే రెండు నవలల్లో కొన్ని సామాజిక అంశాలు

ఇరువురు ప్రస్తావించారు. రచయిత విశ్వనాథ సాంప్రదాయవాది, రంగనాయకమ్మ స్త్రీ వాది. వీరి నవల బలిపీఠం, ఏకవీర సినిమాలుగా కేవలం ఐదు సంవత్సరాల వ్యవదితో వెలువడ్డాయి.

ఏకవీర నవలలోని కథ మధురనాయక రాజుల కాలానికి చెందినది. బలిపీఠం ఆధునిక కాలానికి చెందినది. ఏకవీర నవలలో ఉన్న సామాజిక అంశాలు, దొంగతనాలు, ఇక బలిపీఠం నవలలో ప్రస్తావించిన సామాజిక సమస్యలు బాల్య వివాహాలు, కులాంతర వివాహాలు, అంటరానితనం, దొంగతనాలు, బహుభార్యత్వం, మొదలగునవి.

2.14.1 బాల్యవివాహాలు

ప్రభుత్వం వారు మగవారికి ఇరవై ఒక్క సంవత్సరాలు, ఆడపిల్లకు పద్దెనిమిది సంవత్సరాలు తక్కువ ఉండగా చేసుకునే పెళ్లిలు బాల్య వివాహలుగా పరిగణిస్తారు. ఇవి పెళ్లి చేసుకున్న వారికే కాకుండా దేశానికి కూడా అంత మంచివి కావని వీటిని ప్రభుత్వం వారు నిషేదించారు. ఐనా ఇప్పటికి గుట్టుచప్పుడు గాకుండా బాల్యవివాహాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ విషయాన్నీ బలిపీఠం నవలలో ప్రస్తావించారు.

బలిపీఠం నవలలో అరుణకు బాల్యవివాహం జరిగింది ఆమె భర్త చనిపోయాడు. ఇదంతా ఎప్పుడు జరిగిందో అరుణకు తెలియదు. ఆమెకు ఊహ వచ్చేసరికి విధవగా ఉంటుంది. ఇది తలచుకుని మానసికంగా చాలా కుంగిపోతుంది. దీనికి తోడు ఆమెకు గుండె జబ్బురావడంతో కనీసం కన్నుమూసే ముందు పుణ్యస్త్రీగా పోవాలనుకుంటుంది. అరుణ బాల్యవివాహం చేసుకుని కష్టాలు అనుభవించింది. బాల్యవివాహాల వలన ఎదురయ్యే సమస్యలను అరుణ పాత్రలో భాగంగా నవలలో చూపించారు. నిజానికి బాల్యవివాహం చేసుకోవడం మూలంగా అనేక సమస్యలు ఉత్పన్నం అవుతాయి. ఆరోగ్యం దెబ్బతినడం, తొందరగా పిలలు పుట్టడం, పుట్టిన పిల్లలు అనారోగ్యం పాలుకావడం. ఇలాంటి సమస్యలు అనేకం ఉన్నాయి. ఇలాంటివి అంత మంచివికావని అరుణ పాత్ర ద్వారా రచయిత చెప్పే ప్రయత్నం చేశారు.

2.14.2 దొంగతనాలు

ఏకవీర, బలిపీఠం రెండు నవలల్లో దొంగతనాలు, దోపిడీల గురించి వివిధ సందర్భాల్లో కథలో భాగంగా చర్చించారు. నవలలో ప్రస్తావించిన దొంగతనాలు రెండు రకాలు. బతకడానికి చేసేవి ఒకరకానికి చెందినవి అయితే, ఆర్థికంగా తాను బలపడటానికి చేసేటివి మరొకటి. ఏకవీర నవలలో కుట్టాన్ వారి మేనమామ ఊరికి వెళ్ళుతున్న సమయంలో పోర్చుగీసువారు దారి దోపిడీలు చేయడం నవలలో చూడవచ్చు. *"మేము క్రైస్తవులము మా ఫాదరీ దక్షిణ హిందూ దేశంలో దోచుకోనవచ్చును, హిందువులు చాలా ధనవంతులు దోచుకోన్నచో తప్పులేదన్నాడు[2]"* అని దొంగ కుట్టాన్ కు దొరికినప్పుడు అన్నమాటలు.

ఇందులో దొంగతనం చేయడానికి కారణంగా హిందువులను కొల్లగోట్టడమే అని చూపించారు. వారు బతకడానికి దొంగతనం చేయడం లేదు. ధనవంతులు కావడానికి దొంగతనం చేస్తున్నారు. పోర్చుగీసు వారు మధురనాయక రాజుల కాలం నాటికి భారతదేశం లోనికి ప్రవేశించారని చారిత్రక అంశాలు ద్వారా తేలింది.

ఇక బలిపీఠం నవల విషయానికి వస్తే ఇక్కడ చేసిన దొంగతనం ఆసమయంలో వారు బతకడానికి మాత్రమే చేసినవి *"అడుక్కుని దొంగతనం చేసి మిలటరీ వాళ్ళ దగ్గర విమలతో డాన్స్ చేయించి ఏదో విధంగా మాకు కాస్త దొరికేది. గానీ మా అమ్మకు అదీ లేదు ఆకలి వేస్తుందని చిన్న పిల్లలా గట్టిగా ఏడ్చేది[3]"* అని నవలలో దొంగతనం చేయడానికి కారణాలు వివరించారు. రెండవ ప్రపంచ యుద్ధకాలం నాటి పరిస్థితుల్లో బతకడానికి దొంగతనం చేశారని తెలుస్తుంది. అప్పుడు బతకడమే భారంగా ఉంటుంది. అందుకు దొంగతనాలు అప్పుడు సహజంగా అనివార్యం అయ్యాయి అని రచయిత ప్రస్తావించారు.

---

[2] ఏకవీర:పుట–68: 1981

[3] బలిపీఠం:పుట–56: 2008

2.14.3 కులసమస్య

బలిపీఠం నవలలో కుల సమస్యను ప్రధానంగా ప్రస్తావించారు. దళితులు ఆర్థికంగా ఎంత ఎదిగిన వారిని కుల సమస్య సామాజికంగా కుంగదీస్తుందని నవలలో పెద్దాయన పాత్ర ద్వారా చూపించారు. అతడి జీవితంలో జరిగిన సంఘటనల నుండి విమర్శనాత్మకంగా చూపించారు. వాస్తవానికి భారతదేశంలో కులం అనేది కంటికి కనిపించని క్యాన్సర్ ల వ్యాపించింది. ఈ విషయంలో కొందరికి కులం అధికారాన్ని ఇస్తే, మరికొందరిని పాతాళానికి అనగదొక్కింది. ఈ దేశంలో హోదా అనేది కులాన్ని బట్టి ఉంటుందని భావించవచ్చు.

బతుకుదెరువు కోసం భారతదేశం విడిచి వెళ్లిన పెద్దాయన ఆర్థికంగా బలపడిన తరువాత తన దేశం రావాలనుకున్నప్పుడు మన దేశంలో దళితుల స్థితిని ఒక్క వాక్యంలో *"స్వగ్రామం వెళ్ళిపోతే అక్కడ ఆ మాల గూడెంలో నా ప్రత్యేకత ఏమిటి? డబ్బువున్నా సాటి వాళ్లకు లేని పలుకుబడి అక్కడ నాకు ఎక్కడిది? అందుకే స్వదేశం వెళ్ళిపోవడమంటే ఇష్టం లేకపోయింది. కాని తప్పలేదు[4]"* అని ఆయన మనస్సులోని భావాలను వ్యక్తపరిచాడు. ఇది నేటికి మనదేశంలో ఉంది.

ఈ దేశంలో కింది కులాలు నేటికి ఆర్థికంగా, సామాజికంగా, శారీరకంగా పై కులాల చేతిలో నలిగిపోవడం నేటికి చూడవచ్చు. అది వెట్టిచాకిరి కావచ్చు, దళితులపై అగ్రవర్ణాల దాడులు కావచ్చు, వారిపై అత్యాచారాలు కావచ్చు, సామూహిక హత్యలు కావచ్చు. కుల సమస్యను బలిపీఠం నవలలో పెద్దాయన పాత్రద్వారా పాఠకుడి ముందుంచారు.

ఈ విధంగా నవలలో సామాజిక సమస్యలను రెండు నవలల్లో ప్రస్తావించారు. కుట్టాన్ విషయంలో దొంగతనాలను సందర్భానుసారంగా ఏకవీర నవలలో పాఠకుల ముందుంచారు. బలిపీఠం నవలలో బాల్యవివాహాలు, వ్యభిచారం, కులసమస్య, దొంగతనం గురించి నవలలో చర్చించారు. ఈ సమస్యలు ఆరోజుల్లో ఉన్నాయి. నేడు కూడా ఉన్నాయి. భవిష్యత్తులో ఉన్న ఆశ్చర్య పోనవసరం లేదు.

---

[4] బలిపీఠం:పుట–44:2008

2.14. ఏకవీర, బలిపీఠం నవలల నేపథ్యం

విశ్వనాథ సత్యనారాయణ **ఏకవీర** నవల యొక్క నేపథ్యం పరిశీలించినట్లయితే నవల చారిత్రక అంశాలతో ముడిపడింది. ఈ చారిత్రకు కొంత కాల్పనికత జోడించి నవలగా మలిచారు. ఇదే విషయాన్ని తెలుగు '***విజ్ఞాన సర్వస్వము'*** లో మధర నాయకరాజుల చరిత్ర గురించి పొందుపరిచారు.

"క్రీ.శ పదునేడవ శాతాబ్ధమునందలి మొదటి దశకంలో రామనాధము జిల్లాలోని మారవదేశము సేతుపతులని పేరువడిన రాజులక్రింద మధుర రాజ్యములో ఒక ముఖ్య సంస్థానమున్నది. అదే కాలమున క్రీ.శ.1606 లో ఇటలీ దేశపు జెసూయిట్ మతబోధకుడు రాబర్టు డి నొబిలి మధురలో స్థిరనివాస మేర్పరుచుకొని ప్రజలలో క్రైస్తవమత వ్యపనమునకు గట్టి ప్రచారము కావించెను. తన కార్యము చక్కగా సాధించుకోనుట కాతడు భారతీయ సన్యాసి దుస్తులు ధరించి సంస్కృతము, తమిళము గూడ నేర్చెను[5]".

అని చారిత్రకంగా రాబర్టు డి. నొబిలి గురించి అయన చేసిన మత ప్రచారం గురించి ఆధారాలు లభిస్తున్నాయి. ఈ కాలానికి చెందిన రాజుల ప్రస్తావన కూడా చరిత్రలో ఉన్నది. "క్రీ.శ. 1623 నుండి 1659 వరకు పరిపాలించిన తిరుమల నాయకుడు మధుర నాయక రాజులందరిలో అత్యంత శక్తి సమర్థ్యములు కలవాడును. ఇతడు క్రైస్తవులతో స్నేహ భావముతొ వర్తించెను. ఇతడే ఆధునిక మధుర నగర నిర్మాత. ఇతడు మధుర మీనాక్షి దేవాలయమును రాజప్రసాదమును కట్టించెను. తిరుమల నాయకుని కుమారుడు కొంతకాలమే పరిపాలించి చనిపోయాడు (1659)[6] ఇలా మధుర గురించిన చారిత్రక ఆధారాలు లభిస్తున్నాయి. ఇదే చారిత్రక అంశాల గురించిన ఆధారాలను మాముదాల వెంకటేశ్వర రావు ***విశ్వనాథ నవలలు–మనస్తత్వచిత్రణ*** లో ప్రస్తావించారు.

[5] విజ్ఞానసర్వస్వం,రెండవ సంపుటం. 434:1988

[6] పైదే.పుట–434:1988

“మధుర రాజధానిగా దక్షిణ దేశాన్ని పాలించిన తెలుగు నాయకుల చరిత్ర క్రీ.శ. 1924 సం॥లో వెలుగులోకి వచ్చింది. మద్రాసు విశ్వవిద్యాలయ చరిత్ర విభాగం మధుర నాయకుల చరిత్రను ప్రచురించింది. రాబర్టు డి. నొబిలి, జగద్గురు తత్వబోధకస్వామి అనే పేరున హిందూ సన్యాసి వేషంలో క్రైస్తవ మతాన్ని భారతీయులందు ప్రచారం చేయటానికి పూనుకొని పనిచేసిన చారిత్రక సత్యాన్ని కథాకాలానికి అనువై ఉన్నందున ఒక మహా ప్రయోజనం లభించి విశ్వనాథ ఈనవలలో ప్రవేశపెట్టాడు. సరిగ్గా ముద్దువీరప్ప నాయకుల వారి కాలంలోనే ఈ నొబిలి ఐరోపాదేశపు స్వాములవారు మధురలో ప్రసిద్ధులుగా ఉన్నారు[7]”. అని పేర్కొన్నారు.

ఈ ఆధారాలను వల్ల **ఏకవీర** నవలలోని కాలం సుమారు1606 నుండి 1659. ఈ కాలంలోనే మధురను రాజధానిగా చేసుకొని వీరప్ప నాయకులు, తిరుమల నాయకులు పరిపాలన కొనసాగించారని ఆధారాలు కనిపిస్తున్నాయి. రాబర్టు డి. నొబిలి మత ప్రచారం చేశారని తెలుస్తుంది. ఇక్కడ కుట్టాన్ సేతుపతి కనిపించడం లేదు. మధుర నాయక రాజుల కాలంలో మీనాక్షి దేవాలయ నిర్మాణాలు గావించారు. మరొకవిషయం తిరుమల నాయకుడిని ఆధునిక మధురనగర నిర్మాతగా పేర్కొన్నారు. ఈ విషయాన్ని మాముదాల వెంకటేశ్వరరావు రావు ప్రస్తావించారు.

ఏకవీర నవలలో తిరుమల నాయకులు అన్న వీరప్ప నాయకులకు తండ్రి మరణం తరువాత రాజ్యపాలనలో సహాయం చేసినట్లు కనబడుతుంది. కానీ తిరుమల నాయకులు పాలన చేసిన ఆధారాలు నవలలో కనిపించవు. నవలలో రాబర్ట్ డి. నొబిలి మతప్రచారం చేయడం చూడవచ్చు. చారిత్రకంగా రాబర్ట్ డి. నొబిలి మతప్రచారం చేయడం చూడవచ్చు. దీనిని విశ్వనాథ నవల రచనా కాలానికి అనువుగా మలచుకొని కొన్ని పాత్రాలు కల్పించి అందులో స్పర్శసిద్ధాంతాన్ని ఆపాదించి నవలను రాశారు. ఇందులో చారిత్రక అంశాలతో పాటు **ఏకవీర,** వీరభూపతి, మీనాక్షి, కుట్టాన్ పాత్రలు ప్రవేశ పెట్టారు. ఈనాలుగు పాత్రల

---

[7] విశ్వనాథ నవలలు మనస్తత్వ చిత్రణ:పుట–66:2003

మధ్య ప్రేమను ఆపాదించారు. ఇలా **ఏకవీర** నవల రాయడానికి రచయిత చారిత్రక సంఘటనలు ఆధారం చేసుకున్నారు.

బలిపీఠం నవల నేపథ్యం సాంఘిక అంశాలతో ముడిపడింది. ఇందులో కులాంతర, మతాంతర వివాహాల గురించి ఉన్నది. దీని రచనా కాలం 1962. నవలలోని కాలం బహుశ 1940 ప్రాంతంగా చెప్పవచ్చు. అంబేద్కర్ ప్రభావం దేశంపై స్పష్టంగా ఉన్నరోజులు. అభ్యుదయ భావాలు కలిగిన యువకులు కులాంతర వివాహాల గురించి ఆలోచించే రోజులు. ఆరోజుల్లో విశాఖపట్టనానికి చెందిన దళిత యువకుడు కులాంతర వివాహం చేసుకున్నాడు. బలిపీఠం నవల రాయడానికి ఈ విషయం ప్రేరణగా రచయిత చెప్పుకున్నారు.

"రంగనాయకమ్మ మాటల్లో అసలు ఈ కథని నేను ఎలా ఎంచుకున్నానంటే మూర్తి అనే ఒక పాఠకుడి ద్వారా ఈ సమాచారం కొంత దొరికింది. ఆయన ఒక రోజు నా దగ్గరికి వచ్చి (1962లో) తన స్నేహితుడొకడు కులాంతర వివాహం చేసుకున్నాడని చెప్పి ఆ సమాచారం ఇస్తే మీరేదైనా కథ రాస్తారా? అని అడిగారు. అదేమిటో తెలియకుండా, రాస్తానో లేదో ఎలా చెప్పను? మీరు చెప్పేదేదో చెప్పండి తర్వాత ఆలోచిస్తాను అన్నాను. అయన కొన్ని విషయాలు చెప్పారు. కొన్ని ఉత్తరాలు అవీ ఇచ్చారు. అవన్నీ చెపుతూ అదంతా తన సంగతే అని చెప్పారు. అది కులాంతర వివాహానికి సంబంధించిన విషయం. నాకు నచ్చింది. దాని మీద రాయాలనే ఆసక్తి కలిగింది. కానీ అయన చెప్పిన సంగతులన్నీ నేను తీసుకోలేదు[8].

ఇలా **బలిపీఠం** నవల రాయడానికి కావలసిన ముడిసరుకు లభించింది. అనంతరం నవలకు అవసరమైన కొన్ని అంశాలను, కల్పనలను కొంత సేకరించి నవల రాసినట్లు రంగనాయకమ్మ చెప్పుకున్నారు. ఇది ఆంధ్రప్రభ వార పత్రికలో సీరియల్ గా వచ్చినదని నవల ముందుమాటలో ప్రస్తావించారు. దీనిని దాసరి నారాయణ రావు దర్శకత్వంలో బలిపీఠం సినిమాగా 1975లో తెరకెక్కించారు. నాటి నటులుగా శోభన్ బాబు, శారద,

[8] బలిపీఠం:పుట–5;2008

రాజబాబు, రోజారమణి తదితరులు ఉన్నారు. ఈ సినిమాను ఆరోజుల్లో ప్రేక్షకులు ఆదరించారు.

వర్ణన ప్రధానమైన నవల దృశ్య ప్రధానమైన నాటకం, సినిమాగా మలిచే క్రమంలో కథాకథనంలో అనేకమైన మార్పులు సంతరించుకుంటాయి. పఠన ప్రధానమైన శ్రవ్య కావ్యాన్ని కళాత్మకంగా దృశ్యకావ్యంగా మలచాలి. సాహిత్య ప్రక్రియలైన నాటకం, నవలతో పోల్చుకుంటే సినిమాకు కొన్ని విషయాల్లో వైవిధ్యం, మరికొన్ని విషయాల్లో సారుప్యత కనబడుతుంది. దృశ్యప్రధానమైన నాటకం కాలక్రమంలో సినిమా రావడానికి ఒక భూమికగా మారింది. తొలితరం నాటకాల్లో నటించిన నటీనటులు, ఇతర సాంకేతిక వర్గం, సాహిత్యకారులకు అవకాశాలు విస్తృతంగా రావడంతో వారు సినిమాలోకి ప్రవేశించారు. ఇక నాటక సాహిత్యంలోని సాంప్రదాయాలు గాని, లక్షణాలు గాని, చాలా వరకు పాటించే ప్రయత్నం చేశారు. సినిమా ప్రారంభంలో ఇష్ట దైవస్తుతి చేయడానికి మాతృక నాటకమే. ఇలా చాలా విషలయాల్లో సారుప్యత ఉంది. ఇక నవల దర్శకునికి ముందుగానే వర్ణన రూపంలో ఉండి, సినిమా చిత్రణకు కావాల్సిన నేపథ్యాన్ని కల్పించింది. ఇలా ఒకదానితో ఒకటి పాఠకుడిని, ప్రేక్షకుడిని రసానందంలోకి తీసుకెళ్లాయి. తరువాతి అధ్యాయంలో "**సినిమాలుగా *ఏకవీర, బలిపీఠం* నవలలు–పాత్రచిత్రణ** గురించి విశ్లేషణ కొనసాగుతుంది.

మూడవ అధ్యాయం

సినిమాలుగా *ఏకవీర, బలిపీఠం* నవలలు – పాత్రచిత్రణ

మనవ సమాజం భిన్న వ్యక్తుల, విభిన్న వ్యక్తిత్వాల కలయికగా భావించవచ్చు. ఈ సమాజంలో మనిషి కొన్నిభావాలు, మరికొన్ని బాధ్యతలతో జీవితం కొనసాగిస్తాడు. ఈ క్రమంలో మనిషి తన మనుగడ కోసంచేసే పోరాటంలో కొన్ని సందర్భాల్లో తన ఆలోచనలు, అభిప్రాయాలు మార్చుకునే అవకాశం ఉంటుంది. తద్వారా వ్యక్తిలో దాగిఉన్న మంచిగాని, చెడుగాని బయటపడే అవకాశం ఉంటుంది. ఇదంతా దగ్గరుండి చూస్తున్న రచయిత సమాజంలో ఉన్న పాత్రలను ఆధారంగా చేసుకుని సాహిత్యం ద్వారా వాటిని పాఠకుల ముందుకు తెచ్చేందుకు ప్రయత్నిస్తాడు. ఆధునిక సాహిత్య ప్రక్రియల్లో భాగంగా వచ్చిన నవలలో ఈ పాత్రచిత్రణ మరింత లోతుగా, విస్తృతంగా చిత్రించే అవకాశం ఉంది. ఒక విధంగా చెప్పాలంటే నవలలోని పాత్రలు సమాజంలో వ్యక్తులకు ప్రతిబింబం వంటివి. తెలుగు నవల సాహిత్యంలో భిన్న కోణాల్లో పాత్రల స్వరూపస్వభావాన్ని చిత్రించి సాహిత్యం ద్వారా సమాజం ముందుంచారు. రచయిత సామాజిక జీవితాన్ని బట్టి కథను అనుసరించి, దాని నేపథ్యాన్ని పరిగణలోనికి తీసుకొని పాత్రచిత్రణ చేస్తాడు.

3.1. పాత్ర–అర్థ వివరణ

Character అనే ఆంగ్ల పదానికి సమానార్థకంగా తెలుగులో పాత్ర అనే పదాన్ని ఉపయోగిస్తు న్నాము. '*పాత్రుడు అంటే యోగ్యుడు, పండితుడు, రాజుకు ఆలోచన చెప్పేవాడు అనీ, పాత్ర అంటే గిన్నె, ద్రవాలు నిలువ ఉంచడానికి ఉపయోగించేది. కథలో వచ్చే నాయిక లేదా నాయకుడు వంటి ఒక వ్యక్తి, ఆటకత్తె, నర్తకి, వేశ్య, ఒక విధమైన నాట్యం.*[1] అనీ ఆటకత్తె,

[1] తెలుగు– తెలుగు నిఘంటువు: పుట–662:2006.

నాట్యము చేయు స్త్రీ, నర్తకి, 2. బాలక్రీడా విశేషము.[2] అంటూ నైఘంటుక *అర్థాలున్నాయి. "నాట్యశాస్త్రంలో పాత్ర అంటే నటుడు తన నటబుద్ధిని మరుగున ఉంచి నాటకపాత్రగా భావించబడుతున్నవాడు అని వివరించబడ్డది*[3]. అని మొదలి నాగభూషణశర్మ వారి *నాటకశిల్పం* గ్రంథంలో పేర్కొన్నాడు. ఈ అర్థాలను పరిశీలిస్తే పాత్రను యోగ్యుడు, నటుడు అని సూచించే ప్రయత్నం చేశారని భావించవచ్చు. పాత్రచిత్రణ గురించి *'రచయిత ఒక పాత్రని సృష్టించి ఆ పాత్ర స్వభావాన్ని బట్టి, కృత్రిమత్వం లేకుండా పాఠకులకు 'మనలో ఒక వ్యక్తి' అని నమ్మకం కలిగేలాగా, పాత్ర తీర్చిదిద్దడం*[4]. అని పేర్కొన్నారు.

కథను నడిపించేవి పాత్రలు. నవలలో గాని, నాటకంలో గాని, సినిమాలో గాని పాత్రలు ఎంత బలంగా ఉంటె కథకు అంత ఆయువు పెరుగుతుంది. కథలోని బరువును మోస్తూ ముందుకు నడిపించడంలో ప్రధాన భూమిక పోషిస్తాయి. పాత్రల ద్వారా రచయిత చెప్పదలచుకున్న విషయం స్పష్టమౌతుంది. రచయిత పాత్రచిత్రణలో కొన్ని సందర్భాల్లో పాత్రలో దూరిపోతాడు. ఇతను చెప్పదలచుకున్న విషయాన్నీ ప్రత్యేకించి ఒక పాత్ర ద్వారా చెప్పేందుకు ప్రయత్నిస్తాడు. కథ, నాటకం, నవల, కావ్యం మొదలైనవి సజీవంగా ఎన్ని కాలాలైన నిలిచి ఉండటానికి కారణం రచయిత చేసిన పాత్రచిత్రణ. ఈ పాత్రచిత్రణ ద్వారా ఆ కాలనికి సంబంధించిన సమస్యలను, సమాజాన్ని, వ్యక్తుల వ్యక్తిత్వాలను, ఆచారా వ్యవహారాలను సమాజం యొక్క స్థితి గతులను తెలుసుకునే అవకాశం ఉంది.

3.2. పాత్రచిత్రణ నిర్వచనాలు

పాత్రలను చిత్రంచే విషయంలో సాహితీవేత్తలు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేశారు. పాత్రలు ఎలా ఉండాలో, ఎలా ఉంటె పాత్రలు మరింత బాగా సాహిత్యంలో రాణిస్తాయో వాటిని నిర్వచించే ప్రయత్నం చేశారు.

---

[2] శ్రీసూర్య రాయంధ్ర నిఘంటువు: నాలుగవ సంపుటం. పుట–692: 1988

[3] నాటక శిల్పం:పుట–75:2008

[4] సాహిత్య విమర్శ పదాల డిక్షనరీ: పుట–111:2009

"మొదట ప్రారంభించిన చోటనే కథ ఉండకూడదు. పాత్ర చేసే పనుల ద్వారా, వర్ణనల ద్వారా, సంఘటనల ద్వారా, పాత్ర ఎదుగుదల లేదా పతనాన్ని చూపించడం జరుగుతుంది. కథలో అనేక పాత్రలు ఉన్నప్పటికి వేటికవే ఒక్కో ప్రత్యేకతను కలిగి ఉంటాయి. ఆ ప్రత్యేకతను ఆ పాత్ర ఆ కథలో మొదటి నుండి చివరి వరకు కాపాడుకోవడాన్నే పాత్ర చిత్రణ అంటారు. – వల్లంపాటి వెంకట సుబ్బయ్య

పాత్ర చిత్రణ వలన తెలివి చాకచక్యం, చొరవ, చురుకుదనం, సాత్విక, రాజస, తామస గుణాలు హృదయ సౌకుమార్యం, తిరుగు లేని తెగువ మొదలైన లక్షణాలు ఆయా పాత్రల్లో తీరు తీరుగా వ్యక్తమౌతుంటాయి. చైతన్యంలో జీవిస్తూ ఉంటాయి. ఈ మాదిరి పాత్రలకు రూపకల్పన చేసి రమ్యంగా చిత్రీకరించడంలో ఆయా రచయితల కల్పనా సామర్థ్యం వెల్లడవుతూ ఉంటుంది. –పోరంకి దక్షిణామూర్తి[5].

"ఒక పాత్రపై అభిప్రాయం కలగడానికి ఆధారం రచయిత పాత్రను చిత్రించిన తీరే అంటే పాత్రచిత్రణలో పాత్ర స్వభావం ప్రయోజనం వైశిష్ట్యం వైవిద్యం ఇమిడి ఉన్నాయి. –మృణాళిని[6]

"పాత్ర చిత్రణ అంటే పాత్ర యొక్క జీవితంలో ఒక హఠాత్పరివర్తనము సంక్షిప్తంగా నాటకీయంగా చక్కగా చెప్పడం" –జేమ్స్ జాయిస్[7]

"జీవితమంటే సుఖదుఃఖాలు. ఒక మనిషి జీవితంలో అవి ఎలా సంప్రాప్తిస్తున్నవి ఆయా సందర్భాల్లో ఆ మనిషి ఎలా ప్రవర్తిస్తున్నాడు? ఈ రెండు విశయాల్నిబట్టి మనిషిలోని వ్యక్తి వైశిష్ట్యం గోచరమౌతుంది. జీవితాన్ని కథగా మలిచే ప్రక్రియైనా నవలలో అలా నిరూపింపబడే వైశిష్ట్యాన్నే పాత్రచిత్రణ అంటారు. – ఆర్.యస్. సుదర్శనం[8]

---

[5] కథానిక స్వరూప స్వభావాలు:పుట–404:1988

[6] సాంఘిక నవల కథన శిల్పం:పుట–32:1988

[7] కథానిక స్వరూప స్వభావాలు:పుట–319:1988

[8] మహతి:పుట–105:1972

పాత్రచిత్రణపై ఉన్న అభిప్రాయాలు పరిశీలిస్తే ఒక పాత్ర అనేది ఎదుగుదలను లేదా పతనాన్ని సూచిస్తుందని, ఇందులో వాటి స్వరూపస్వభావాలు చిత్రించే అవకశం ఉంటుందనే అభిప్రాయంలో పాత్రచిత్రణ జరిగందని భావించవచ్చు. పాత్ర చిత్రణ ద్వారా వాటి గొప్పతనాన్ని, రచయిత ప్రతిభను, అంచనా వేసే అవకాశం ఉంటుంది. సహితీవేత్తలు ఈ పాత్రలను మరింత లోతుగా అధ్యయనం చేటడానికి వీటిని భిన్న రకాలుగా విభజించడం జరిగింది.

*వెంకట నరసింహం '**సాహిత్య దర్శనం**' గ్రంథంలో ఫార్ స్టార్ Aspests of the Novel అను గ్రంథంలో పాత్రలను రెండు రకాలుగా 1, Round Characters. 2, Flat Characters విభాజించారని పేర్కొన్నారు.*[9] *వీటిని వల్లంపాటి వెంకటసుబ్బయ్య రాసిన 'నవలా శిల్పం' గ్రంథంలో క్లిష్టత లేని పాత్రలు, క్లిష్టత ఉన్న పాత్రలు*[10] *అనీ వీటినే 'కథాశిల్పం' గ్రంథంలో మారని పాత్రలు, మారే పాత్రలు అని పేర్కొన్నారు*[11].

మాదిరాజు రంగారావు '***సమాలోచనం***' గ్రంథంలో **ఇ.యం ఫార్ స్టార్** చేసిన పాత్రల వర్గీకరణకు విరించే ప్రయత్నం చేశారు.***"Flat Character*** *లో పాత్ర స్వరూపం ఒకటి రెండు లక్షణాలతో సమరేఖలో నిర్ణీతమైపోతుంది. ఇందులో ఆశ్చర్యం గొలిపే లక్షణం గాని ప్రత్యేకంగా పేర్కొనదగిన విశేషం గాని అంతగా ఉండదు. ఉన్నప్పటికి హేతువుకు నిలువదు. సమాధాన పరచలేదు. పాత్రనిర్మితిలో జీవితంలో హఠాత్ ఘటనలతో తిరిగే మలుపులు లేకుండా ఒక వేలా ఉన్నా ఒకటి రెండు క్లిష్టంగా, అవి సులభంగా విప్పగలిగినవై సమంగా ఎత్తుపల్లాలు లేకుండా విషమంగా ఉండటం ఇందులో ప్రత్యేకత. పాత్ర నిర్వహన ఎక్కువగా రచయిత మాటల్లో సాగుతుంది. మధ్య, మధ్య వ్యాఖ్యానిస్తూ, విశ్లేషిస్తూ, నిర్ణయం చెస్తూ పాఠకుల్ని రచయిత తాను కోరే దిశగా ప్రవర్తింపజేసే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తుంది. ఇది దాదాపు ప్రత్యక్ష పద్ధతికి దగ్గరగా భావించడానికి వీలైంది.*

[9] సాహిత్య దర్శనం: పుట–621:1979

[10] నవలా శిల్పం: పుట–28:1989

[11] కథా శిల్పం: పుట–25:2008

Round Characters *లో పాత్ర పరిణామం పెర్కొదగిందిగా అవృత్త స్థితిని పొందుతుంది. ఇది బహుముఖాలతో పర్యాప్తమై ఉంటుంది. అనేక సంక్లిష్ట స్థితులలో కూడి ఉంటుంది. సంప్రదాయ ధోరణికి భిన్నంగా ప్రవర్తిస్తుంది.* ***నాటకీయ లక్షణాన్ని పొందుతుంది.*** *ఈ పాత్రలు అవృత్తత్వం లేదా వర్తులత్వం చేతనే జీవిస్తాయి. అంటే జీవితాన్ని బహుస్థలాల్లో స్పృశిస్తూ పాత్ర మలుపులు తిరుగుతూ (విశేషస్థితులలో) కదులుతూ, పెర్కొదగిన వ్యక్తిత్వ రేఖలతో గుండ్రంగా (విశిష్టంగా) మొదలైన చోటికి వచ్చి చేరడం సంపూర్ణతను పొందటం ఇందులో ప్రధాన లక్షణం. కాబట్టి దీనికి రౌండ్ (అవృత్త) అనేమాట సార్థక మౌతుంది.*[12] *అంటారు.*

పి. యన్ పార్వతిదేవి ***"ఆంధ్ర సాహిత్యంలో సత్యభామ పాత్ర చిత్రణ"*** *గ్రంథంలో "పాత్ర చిత్రణమును ప్రత్యక్షమనియు, పరోక్షమనియు రెండు విధములుగా విభజింప వచ్చును. పరోక్ష పద్ధతి యనగా బాత్రల మనో భావములను బాత్రల ముఖముననే పలికించుట. ప్రత్యక్షపద్ధతి యనగా గవి దనంతట దానే పాత్రలను గుర్చియు, వాని యింగితాకార చేష్టాదులను గూర్చిబలుకుట"*[13] *అని ప్రస్తావించారు.*

'శిల్పప్రభావతి' గ్రంథంలో *"పాత్రచిత్రణలో స్వరూప చిత్రణ, స్వభావ చిత్రణ అని రెండు భాగాలు కలవు. స్వరూప చిత్రణ అనగా శరీర వర్ణన. స్వభావ చిత్రణ అనగా మానసిక వర్ణన. పాత్రచిత్రణ రెండు విధాలు. ఒకటి పరోక్ష పద్ధతి. రెండు ప్రత్యక్ష్య పద్ధతి. పరోక్ష పద్ధతిలో కవి పాత్రల స్వరూప స్వభావాలను ఆపాత్ర లేక మరియొక పాత్ర సంభాషణల ద్వారా వ్యక్తము చేయును. ప్రత్యక్ష్య పద్ధతిలో పాత్రల స్వరూప స్వభావాలను కవి స్వయముగా వర్ణించును*[14]*.* అని రాచపాళెం చంద్రశేఖర రెడ్డి పేర్కొన్నారు.

పాత్రను చిత్రణపై సాహితీవేత్తల అభిప్రాయాలు పరిశీలిస్తే పాత్రచిత్రణ అనేది ప్రత్యక్ష, పరోక్ష పద్ధతి అని తెలుస్తుంది. పాత్ర స్వరూపస్వభావాన్ని ఆధారంగా రెండు విధాలని కూడా

---

[12] సమాలోచనం:పుట–109–110

[13] ఆంధ్ర సాహిత్యములో సత్యభామ పాత్ర చిత్రణము:పుట–2:1999

[14] శిల్పప్రభావతి:పుట–141:1980

తెలుస్తుంది. ఇంకా వీటిని మారేపాత్రలు, మారని పాత్రలని సూచించారు. వల్లంపాటి వెంకటసుబ్బయ్య అభిప్రాయం ప్రకారం ***ఏకవీర****లోని* కుట్టాన్, వీరభూపతి, ఏకవీర, మీనాక్షి పాత్రలు నాలుగు క్లిష్టత ఉన్న పాత్రలే అంటారు.[15] ***'ఏకవీర, బలిపీఠం'*** నవలలో రచయితలు పాత్రచిత్రణ చేసిన తీరును, వీటిని దర్శకులు సినిమాలో చూపించిన విధానాన్ని పరిశీలించే ప్రయత్నం జరుగుతుంది.

3.3. ఏకవీర నవల, సినిమాలో పాత్రచిత్రణ–మార్పుచేర్పులు

ఏకవీర నవలలో ప్రధానంగా ఏకవీర, కుట్టాన్, వీరభూపతి, మీనాక్షి వీటితోపాటు ఉదయాన్ సేతుపతి, మంగమ్మాళ్, వీరభూపతి తండ్రి, అమృతం, రాబర్ట్ డి. నోబిలి, భట్టు, తిరుమల నాయకుడు మరికొన్ని పాత్రలు చిత్రించారు. ఈ నవల సినిమాగా వచ్చేసరికి వీటితోపాటు మరిన్ని పాత్రలు తెరమీదికి వచ్చాయి. ఇందులో పాత్రచిత్రణ విషయంలో నవల, సినిమాకు ఉన్న మార్పుచేర్పులను అధ్యయనం చేయడం జరుగుతుంది. ఈ పాత్రలను వల్లంపాటి వెంకట సుబ్బయ్య *'నవలాశిల్పం'*గ్రంథంలో క్లిష్టత ఉన్న పాత్రలుగా పేర్కొన్నారు. ఈ క్లిష్టత ఉన్న పాత్రలను గురించి *"భిన్న వ్యక్తిత్వాలు ఉంటాయి. అందుచేత అంతః సంఘర్షణ ఉంటుంది. పరిస్థితుల ప్రభావం చేత అవి మార్పు చెందుతాయి. పాత్రలో వచ్చిన మార్పును చూసి పాఠకుడు మొదట ఆశ్చర్యపోయినా నెమ్మదిగా మార్పుకు కారణాలున్నాయని గుర్తిస్తాడు. ఆ కారణాలు మార్పుకు ఆధారమని కూడా నమ్ముతాడు. తనలో వచ్చిన మార్పుకు ఆధార భూతమైనా కారణాలున్నాయన్న నమ్మకాన్ని పాఠకునిలో కలుగజేయడమే క్లిష్టత ఉన్న పాత్ర ప్రధాన లక్షణం*[16] అని పాత్రలను విభజించాడు. ఏకవీర నవలలో అన్ని పాత్రలు ఈకోవలోనికి చెందుతాయని వల్లంపాటి చెప్పిన విధానాన్ని ఒక్క సారి పరిశీలించి చూసినట్లయితే తెలుస్తుంది.

---

[15] నవలా శిల్పం: పుట–30:1989

[16] నవలాశిల్పం:పుట–29:1989

3.3.1. కుట్టాన్ సేతుపతి

ఏకవీర నవలలో కుట్టాన్ కథానాయకుడు, రాజనీతి కోవిదుడు, శత్రువులను చాకచక్యంగా మట్టి కరిపించగల వీరుడు, యువకుడు, అందగాడు. తను చేసింది తప్పని తెలిస్తే సరిదిద్దుకునే స్వభావం కలవాడు. ఆస్తి అంతస్తులకు ప్రాధాన్యం ఇవ్వకుండా, సామాన్య కుటుంబానికి చెందిన వీరభూపతితో స్నేహం చేస్తాడు. ఇతడి గురించి రచయిత మాటల్లో "*కుట్టాన్ సేతుపతి కొంచెం పొట్టివాడు. నల్లనివాడు విశాలమైన నేత్రములు దైనందిన వ్యాయామము చేత నతని ఎదలుగట్టి భారినవి. అతని వయస్సు సుమారిరువది యైదుండును. మీసములు నల్లగా తుమ్మెద రెక్కలవలె నంత గుబురుగాకుండా నంత పలుచన కాకుండా వచ్చియుండేను*[17]. అంటూ రచయిత కుట్టాన్ ను పాత్రను మలిచాడు.

యువకుడైన కుట్టాన్ మానసికంగా కుంగిపోవడం చూసిన మిత్రుడు అతడిని ఓదార్చుతూ శక్తిసామర్థ్యాలను అంచనా వేస్తాడు. "*ఇతడు దేనికి సమర్థుడుకాడు? ఇతడు తలచుకోనినచో పడిపోయిన విజయనగర సామ్రాజ్యము మరల సాధించి మధుర నాయకులచే నేలించునేమో*[18] అంటాడు. దీనిని బట్టి చూస్తే రచయిత కుట్టాన్ ను యువకుడుగా మాత్రమే కాకుండా ధైర్యవంతుడిగా, శక్తిమంతుడిగా మలిచాడు.పేదింటి అందమైన మీనాక్షిని ప్రేమించాడు. పెద్దలకు చెప్పలేక వారిని నొప్పించలేక, ఇష్టం లేకున్నా వేరొక యువతిని పెళ్లి చేసుకున్నాడు. పూర్వ ప్రేయసిని మరచిపోలేక, భార్యను ప్రేమించలేక నిరంతరం మానసిక సంఘర్షణకు లోనైనవాడు

ఇంతటి సమర్థుడైన కుట్టాన్ వ్యక్తిగత జీవితంలో ఉన్న సమస్యలు విధి నిర్వహణపై ప్రభావం చూపలేదు. మీనాక్షి మిత్రుడి భార్య అని తెలిసిన వెంటనే తనలోని ప్రేమను సోదర ప్రేమగా మలుచుకున్నాడు. వీరభూపతికి జరిగిన విషయాన్నీ చెప్పి తనను క్షమించమని వేడుకుంటాడు. దీని ద్వారా అతడి ఔదార్యం అర్థం చేసుకోవచ్చు. తను చేసింది తప్పని భావించినప్పుడు దానిని దిద్దుకునే స్వభావం కలవాడు.

---

[17] ఏకవీర:పుట–29:1981

[18] పైదే:పుట–8:1981

మిత్రుడి కుటుంబ పరిస్థితి తెలిసిన కుట్టాన్ వీరభూపతికి మధురలో స్థానాపతి ఉద్యోగం వచ్చేలా చేస్తాడు. వీరభూపతి సన్యాసానికి కారణం పూర్వం మీనాక్షిని ప్రేమించడమే అని భావించి స్థానాపతి క్షమించలేకపోతివి అంటాడు. ఏకవీర వాదన పటిమతో రాబర్ట్ డి. నోబిలిని ఓడించినదని తెలిసి ఆమెను అభినందిస్తాడు. నవలలో కుట్టాన్ పాత్ర చిత్రణను భౌతికంగా దృడంగా మలిచారు. మానసికంగా ఎంత ఆందోళన ఉన్నా ఉద్యోగ ధర్మాన్ని తప్పని వాడుగా కనబడుతాడు.

ఆస్తిఅంతస్తులకు అతీతంగా స్నేహానికి విలువనిచ్చేవాడు. అందుకే మిత్రుడు వీరభూపతికి అంతఃపుర విషయాలన్నీ వివరిస్తాడు. *"నాకేమియు సుఖములేదు. ఆ కార్యము మున్నాళ్ళు నాపిల్ల తలుపు దగ్గర నిలుచుంది చివరకు కొంగు పరచుకొని యందె పండుకున్నది*[19]*"* అని అతడి ఆంతరంఘిక విషయాలు చెప్పేంతగా మిత్రుడి స్నేహాన్ని నమ్ముతాడు. తండ్రిమాట తప్పని వాడుగా మలిచారు. కుట్టాన్ తండ్రి మాట కాదనలేక ప్రేమించిన పేదింటి యువతిని కాదని పెద్దలు కుదిర్చిన ఏకవీరను పెళ్ళిచేసుకుంటాడు.

కుట్టాన్ ధీరత్వాన్ని కోటముట్టడి సందర్భంలో చూడవచ్చు. కోట శత్రువుల వశం కాబోతుందని తెలిసిన కుట్టాన్, రాజనీతిని ప్రదర్శించి వారిలో ఒకరిగా మారి సులువుగా కోటను ముట్టడించాడు. శత్రువులను తన ఆధీనంలోనికి తెచ్చుకొని అనంతరం సైన్యాన్ని విస్తరిస్తాడు. అతడిలోని మానవత్వానికి దర్పణం కుట్టాన్ ఎడ్ల బండ్లపై దాడిచేసిన విదేశియులను ఓడించి వారిని బందించాడు. గాయపడిన వారికి వైద్యం చేయిస్తాడు. అనంతరం అతడిపై గల దాడికి కారణం తెలుసుకుని ఇకనైనా మంచిగా ఉండమని వాడిని వదిలేస్తాడు. దీనిని బట్టి అతడిలోని మానవత్వాన్ని అంచనా వేయవచ్చు. మీనాక్షిని సోదరిగా భావించిన కుట్టాన్ చివరగా తను యుద్ధం ముగించుకొని వచ్చి ఏకవీర ప్రేమకై తపిస్తాడు. కానీ అప్పడికే వీరభూపతి కౌగిలి స్పర్శను పొందని ఏకవీర కుట్టాన్ కౌగిలిలో కన్నుమూస్తుంది. రచయిత కుట్టాన్ పాత్ర చిత్రణలో తనదైన శిల్ప నైపుణ్యాన్ని ప్రదర్శించాడు.

సినిమాలో కుట్టాన్ పేదింటి మీనాక్షిని ప్రేమిస్తాడు. ఆమెను పెళ్లి చేసుకుంటానని తల్లికి మాట ఇస్తాడు. కానీ అప్పటికే కుట్టాన్ కు ఏకవీరతో పెళ్లి ఒప్పందం చేయడంతో, తండ్రి మాట

---

[19] ఏకవీర:పుట-4:1981

కాదనలేక ఏకవీరను పెళ్లి చేసుకుంటాడు. తదనంతరం పెళ్లి చేసుకున్న భార్యను ప్రేమించ లేక, ప్రేమించిన ప్రేయసిని మరచిపోలేక నిరంతరం ఆమె ఊహల్లో కాలం వెల్లదీస్తుంటాడు. మిత్రుడి భార్య తన పూర్వ ప్రేయసి అని తెలియడంతో, మనస్సు మార్చుకుని ఏకవీరను ప్రేమిస్తాడు, కాని విధివశాత్తు వీరభూపతి ఏకవీరను కౌగిలించుకోవడం చూసిన కుట్టాన్ వీరభూపతిపై కోపంతో రగిలిపోతాడు, అతడిపై కత్తి దూస్తాడు. మిత్ర ద్రోహానికి ఒడిగట్టినందుకు బాధపడుతాడు. చివరగా ఏకవీరతోపాటు వైగై నదిలోదూకి ఆత్మహత్య చేసుకుంటాడు

కుట్టాన్ పాత్రచిత్రణలో మార్పుచేర్పులు పరిశీలిస్తే విశ్వనాథ పాత్రచిత్రణకు, చలనచిత్రంలో దర్శకుడు చూపించిన విధానానికి మార్పులు కనిపిస్తాయి. కుట్టాన్ ప్రేమించిన అమ్మాయి అందమైనది, తెలివైనది. ఈమెను కుట్టాన్ మేనమామ ఊరిలో చూసి ప్రేమిస్తాడు. ఈ విషయం మేనమామకు తెలుస్తుంది.

నవలలో కుట్టాన్ కు మీనాక్షికి పెళ్లి జరగక పోవడానికి ప్రధాన కారణంగా మీనాక్షి పేదింటి వారు కావడమే అని రచయిత కుట్టాన్ పాత్ర ద్వారా చెప్పించాడు. ఇదే పాత్ర సినిమాలోకి వచ్చేసరికి కుట్టాన్ తను ప్రేమించిన విషయం నిర్భయంగా తండ్రి ఉదయాన్ సేతుపతి చెప్తాడు. కాని అంతకు ముందే కుట్టాన్ పెళ్లి ఏకవీరతో జరిపించడానికి ఒప్పందం చేసుకోవడంతోఉదయాన్ సేతుపతి, కుట్టాన్ ప్రేమను అంగీకరించడు.

"ఇదిగో బాబు ఈ పత్రం నీ పెళ్ళిలో వారివ్వవలసిన కట్నానికి సంబంధించిన ఒప్పందపత్రం. మనం అంగీకరించి పుచ్చుకున్నాం. ఔను సేతు నీ హృదయంలో ఏముందో నాకు తెలియదు. నేను చేసిన ఒప్పందం నీకు తెలియదు. ఎంత ఘోరం జరిగింది. ఇది మనమిచ్చిన మాటకు మనువుకు సంబంధించిన విషయం.[20]అంటూ ఉదయాన్ సేతుపతి కొడుకు ప్రేమను తిరస్కరించాడు. తను ప్రేమించిన అమ్మాయి గురించి తండ్రికి చెప్పగలిగాడు. కాని ఉదయన్ సేతుపతి అప్పటికే ఏకవీర తండ్రికి మాట ఇవ్వడంతో కుట్టాన్ ప్రేమను

---

[20] ఏకవీర చిత్రకథ:పుట–20–21

తిరస్కరించాడు. మరొక విషయం ఏమిటంటే కుట్టాన్ ప్రేమపై ఉదయాన్ సేతుపతికి ఎటువంటి వ్యతిరేకత లేదు. ఒకవేళ ఉదయాన్ సేతుపతి ఏకవీర తండ్రికి మాట ఇచ్చి ఉండకపోతే కుట్టాన్ ప్రేమను తప్పక అంగికరించేవాడేమో. కుట్టాన్ పాత్రచిత్రణలో విశ్వనాథ చూపించిన నైపుణ్యం సినిమాలో కనిపించలేదనే అభిప్రాయం కలుగుతుంది.

"సేతుపతి ఏ ఆశ్చర్యంగా వుందమ్మా! నన్ను అపార్థం చేసుకోకు సత్సాంప్రదాయలకు పుట్టిల్లు మాకుటుంబం. ధనానికి కాకపోయిన గుణానికి పెన్నిదానం మీవంశం. అన్ని విషయాలు వెంటనే మానాన్న గారికి విన్నవిస్తాను. నా ఆనందమే తన పరమానందంగా భావించే మానాన్నగారు నాకోరికను తప్పక తీరుస్తారు. అగ్ని సాక్షిగా మీనాక్షిని నా అర్ధాంగిగా స్వీకరిస్తాను. నామాట నమ్మండి.[21]

అంటూ కుట్టాన్ మీనాక్షిని పెళ్లి చేసుకునే విషయమై ఆమె తల్లికి మాట ఇస్తాడు. తన తండ్రి కుట్టాన్ కోరికను తప్పక తీరుస్తాడని విన్నవిస్తాడు. ఇలా సినిమాలో సాగిపోతుంది కానీ నవలలో కుట్టాన్, మీనాక్షిని పెళ్ళి చేసుకుంటానని ఆమె తల్లికి మాట ఇచ్చిన సందర్భం లేదు. నవలలో కుట్టన్ తను చేసింది తప్పని భావిస్తే సరిదిద్దుకునే స్వభావం కలవాడు. సినిమాలో కుట్టాన్ పాత్ర దీనికి కాస్త భిన్నంగా కనిపిస్తుంది. కుట్టాన్ పూర్వ ప్రేయసి వీరభూపతి భార్య అనితెలియగానే అంతవరకు ఉన్న ప్రేమను మీనాక్షిపై సోదర ప్రేమగా మలుచుకుంటాడు. ఆ సందర్భంలో కుట్టాన్ వీరభూపతి పాదాలను తన కళ్ళకు అద్దుకుంటాడు.

'నా ధర్మపత్నిని ప్రేమించుటకు మార్గము చూపితివి. ఇంకేమి చేయవలయును. నీవు గురువు వంటివాడవు. అని ఏడ్చుచు వీరభూపతి పాదములు కనుల కద్దుకోనేను.[22] మొదటి నుండి పూర్వ ప్రేయసిపై మనస్సు లగ్నం చేసి భార్యను ప్రేమించడు. ఈవిషయంలో మిత్రుడు వీరభూపతి ఎన్ని సార్లు చెప్పిన ప్రయోజనం శూన్యం. ఎప్పుడైతే తన పూర్వ ప్రేయసి మిత్రుడి భార్య అని తెలియగానే మిత్రుడికి ద్రోహం చేయలేనని. తను చేసిన తప్పు తెలుసుకొని వీరభూపతి పాదాలపై పడుతాడు. కాని ఇదే పాత్ర సినిమా విషయానికి వచ్చేసరికి తను

---

[21] ఏకవీర చిత్రకథ:పుట;15

[22] ఏకవీర:పుట–116:1981

చేసిన తప్పును సరిదిద్దే ప్రయత్నం చేస్తాడు. కాని కుట్టాన్, వీరభూపతి పాదాలపై పడే అవకాశం దర్శకుడు ఇవ్వలేదు.

"తన మీనాక్షి ప్రేమ యతని సన్యాసమునకు గారణమనుకోని స్థానపతి క్షమించలేక పోయితివి. అన్నాడతడు వీరభూపతి కన్నులలో జాలిచూపెను.[23] నవల చివరలో కుట్టాన్ మీనాక్షిని ప్రేమించడం వల్లనే వీరభూపతి మీనాక్షికి దూరమయ్యాడని భావించి క్షమించమంటాడు. నవలలో వీరభూపతికి, కుట్టాన్ కు వైరుధ్యం లేదు. వీరభూపతి కుట్టాన్ మంచి మిత్రులుగా కనిపిస్తారు. చివరి వరకు వారి మైత్రి నవలలో అలాగే కొనసాగింది. కాని సినిమాలో ఇద్దరి మధ్య వైరుధ్యం కనబడుతుంది. సినిమాలో ఏకవీరను తెలియకుండా వీరభూపతి కౌగిలించుకున్నపుడు కుట్టాన్ వారిని చూస్తాడు. దానితో వీరభూపతి పై కోపంతో రగిలిపోతూ

"ఎవరిని నేను చంపేది, ఔను ఎవరిని నేను చంపేది, ఇంతకాలం పెంచుకున్న స్నేహలతను చేజేతులా తుంచివేసిన నిన్నా నేను చంపేది, ఎంత పని చేసావు వీరా, ఎంత పని చేసావు, ఎవరి కోసం దిక్కులు చీల్చుకొని వచ్చానో, ఎవరికోసం రెక్కలు కట్టుకుని వాలానో ఎవరికోసం సెగలు పొగలు అదిస్తూ వస్తున్నానో ఆ మూర్తిని, ఆస్త్రీ మూర్తిని ఇన్నాళ్ళు నన్ను ఆరాధించిన ఆ ప్రేమ మూర్తిని కళంకితం చేసిన నిన్ను చంపి నేను సాధించేదేమిటి. ఆ పద్మానికంటుకున్న పంకానికి ప్రక్షాళనమే లేనప్పుడు చంపి ప్రయోజనం ఏమిటి.[24]

అని కుట్టాన్ వీరభూపతిపై కత్తిదూసి అతనిపై పగతో రగిలిపోతాడు. ఈ సందర్భంతో కుట్టాన్, వీరభూపతికి మధ్య ఉన్న స్నేహం పూర్తిగా మారిపోతుంది. దీనితో వీరభూపతి ఆత్మహత్య చేసుకుంటాడు. తద్వారా ఆపాత్ర స్వాభావం పూర్తిగా చలనచిత్రంలో మారి పోయిందని చెప్పవచ్చు. అంతవరకు మిత్రులిద్దరూ ప్రాణస్నేహితులుగా భావించుకుంటారు. ఎప్పుడైతే వీరభూపతి ఏకవీరను కౌగిలించున్నాడు. అప్పటి నుండి ఇద్దరి మధ్య ఉన్న స్నేహం

---

[23] ఏకవీర:పుట–183:1981

[24] ఏకవీర చిత్రకథ.పుట–64

శత్రువులు గా మారిపోయే వాతావరణం ఏర్పడింది. దీనితో రచయిత ఆశించిన ప్రయోజనం సినిమాలో కుట్టాన్ పాత్రచిత్రణ విషయంలో నెరవేరలేదనే చెప్పాలి. ఎందుకంటే విశ్వనాథ సత్యనారాయణ వీరభూపతి, కుట్టాన్ మధ్య సోదరభావం కల్పించాడు. చివరి వరకు అలాగే ఉండేందుకు ప్రయత్నించాడు. సినిమా విషయంలో ఆ పరిస్థితి లేదని చెప్పాలి.

నవలలో కుట్టాన్ ఏకవీరను బలవంతంగా కౌగిలించుకున్నాడు. "అతడామె పెదవి తన పెదవితో దాకెను. ఆమె హృదయములో బ్రానవాయువు నిలిచిపోయెను. ఇది యంతయు గన్నుమూసి తెరచునంతలో జరిగెను. కుట్టాన్ కు ప్రభోదము కలిగెను. తన కౌగిలిలోనే నిర్జీవ పదార్థమతడు వెనుకకు ద్రోసెను. అది మోకాటి బంటినీటిలోబడి చప్పుడయ్యేను.[25]

ఈవిధంగా ఏకవీర కుట్టాన్ కౌగిలిలో కన్నుమూసింది. సినిమాలో ఏకవీరను, కుట్టాన్ కౌగిలించుకునే అవకాశం రానివ్వలేదు. కుట్టాన్ చెప్పిన వినిపించుకోకుండా వైగై నదిలో దూకి ఆత్మహత్య చేసుకుంటుంది. కుట్టాన్ ఆమెను అనుసరిస్తూ వైగై నదిలో దూకి చనిపోతాడు. ఇలా ఏకవీర నవల నుండి సినిమాగా మారిన క్రమంలో పాత్రలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. పాత్రలో మార్పులు జరిగినప్పటికి దాని స్వరూప, స్వభావాలు మారకుండా ఉండాలి. అప్పుడె పాత్ర యొక్క ఔచిత్యం అలాగే ఉండటానికి అవకాశం ఉంటుంది. తద్వారా రచయిత, దర్శకుడు, ప్రేక్షకుడు, పాఠకుడు అందరి దృష్టిలో పాత్ర సజీవంగా నిలబడుతుంది..

3.3.2. వీరభూపతి

నవలలో వీరభూపతి అందగాడు యువకుడు, సహృదయుడు, భార్యను అర్థం చేసుకునే భర్త, సామాన్య కుటుంబానికి చెందిన మంచి చిత్రకారుడు. తన మంచితనంతో కుట్టాన్ తో మైత్రి కొనసాగిస్తాడు. వీరభూపతి కుట్టాన్ కంటే వయసులో కాస్త పెద్దవాడు సహాధ్యాయుడు సామాన్య కుటుంబానికి చెందిన మంచి మనస్సు గలవాడు. రచయిత

[25] ఏకవీర:పుట–184:1981

మాటల్లో "*వీరభూపతి యెఱ్ఱని వాడు. శరీర వ్యాయామము మిక్కిలిగా చేయనివాడగుట నితని ఎదురు రొమ్ము తిర్యక్ప్రసారితమై గండశిల వలే నుండెను. అతని మొగము చూచినంతనే ప్రతివారు నతడు సుందరుడనుకోనకమానరు. వీరభూపతి వదనము స్త్రీలెక్కువ మెచ్చుకుందురు.*[26] అంటూ రచయిత పాఠకులకు చూపించారు. పరిస్థితులకు తగ్గట్టు నడుచుకునే స్వభావం కలవాడు. మొదట్లో ఊరు పేరు తెలియని యువతిని ప్రేమించి ఆమెకు మనసిస్తాడు. కాని విధి వక్రించడంతో మరొకరిని పెళ్లి చేసుకుంటాడు. ఇటు కుట్టాన్ క్షేమం కోసం నిరంతరం పరితపిస్తాడు. కుట్టాన్ భార్యను ప్రేమించడం లేదని తెలిసి ఏకవీరను ప్రేమించమని వేడుకుంటాడు. తను ప్రేమించిన పూర్వ ప్రేయసి కుట్టాన్ భార్య అని తెలుసుకోలేక పోయాడు.

కుట్టాన్ శక్తిసామర్థ్యాలు తెలిసిన వీరభూపతి అతడు మానసికంగా కుంగిపోవడం చూసి కుట్టాన్ ను ఓదార్చుతాడు. వీరభూపతిని పెళ్లి చేసుకున్న తర్వాత మీనాక్షి సంసార సుఖానికి దూరంగా ఉంచుతుంది. దానిపై నాకువాంఛ లేదని అతని మాటను సున్నితంగా తిరస్కరిస్తుంది. అప్పుడు భార్య మాటను గౌరవించి ఆమెకు దూరంగా ఉంటాడు.

కుట్టాన్ ప్రేమించిన యువతి వీరభూపతి భార్య అని తెలిసినప్పుడు కుట్టాన్ ను ఋషితో పోల్చి అతడు తెచ్చిన బట్టలు కట్టుకుని ఆశీర్వాదం తీసుకుంటారు. తదనంతరం నుండి మీనాక్షిని భార్యగా స్వీకరించలేక పోయాడు. కుట్టాన్ పూర్వ ప్రేయసి కావున మీనాక్షికి దూరంగా ఉంటూ కాలం వెల్లదీస్తాడు. ఒకానొక సందర్భంలో అతడి ఇంటిలో ఏకవీరను చూసి పూర్వ ప్రేయసి కనిపించిన ఉద్వేగంలో మైమరచి ఆమెను ఘాడంగా కౌగిలించు కుంటాడు. అనంతరం మీనాక్షి ద్వారా జరిగిన విషయం తెలుసుకున్న వీరభూపతి తను చేసిన తప్పుకు ప్రాయశ్చిత్తంగా సన్యాసం తీసుకుంటాడు. ఈపాత్ర నిర్మాణ శిల్పంలో రచయిత చూపిన నైపుణ్యాన్ని చూసినట్లయితే వివాహ ధర్మానికి వ్యతిరేకంగా పొతే శిక్ష తప్పదని చూపించారు. ఇందులో భార్య మనస్సు నొప్పించని భర్తగా, తల్లిదండ్రుల మాటకు కట్టుబడి ప్రేమను త్యాగం చేసిన వాడిగా మలచబడింది.

[26] ఏకవీర:పుట–30:1981

సినిమాలో వీరభూపతి మధ్య వయస్సు గల అందగాడు, నిరంతరం మిత్రుడిని అభిమానించేవాడు. కుట్టాన్ సుఖం కోసం తను బాధను అనుభవిస్తాడు. మిత్రుడి స్నేహం కోసం తన ప్రాణాలు ఇవ్వడానికి సిద్దపడ్డవాడు. తండ్రి మాట కాదనలేక ప్రేమించిన యువతిని మరచిపోయి వేరొకరిని పెళ్లి చేసుకుంటాడు. కుట్టాన్ ద్వారా స్థానపతి ఉద్యోగం పొందుతాడు. మంచి చిత్రకారుడు. ఏకవీరను కౌగిలించుకొని మిత్రుడికి ద్రోహం చేశానని భావించి ఆత్మహత్య చేసుకుంటాడు.

వీరభూపతి పాత్రచిత్రణలోని మార్పుచేర్పులు పరిశీలిస్తే కుట్టాన్ కు సరితూగే పాత్ర వీరభూపతి. సామాన్య కుటుంబానికి చెందిన వీరభూపతి మంచితనంతో కుట్టాన్ తో స్నేహం ఏర్పరచుకుంటారు. నిరంతరం మిత్రుడి కోసం తపించేవాడు. రాచకార్య నిమిత్తం అంబాస ముద్రం వెళ్ళిన వీరభూపతికి అనుకోకుండా రాకుమారి ప్రేమలో పడుతాడు. ఆమెకూడా వీరభూపతిని ప్రేమిస్తుంది. తన ప్రేమను పులచెండు ద్వారా తెలియజేస్తుంది. సినిమాలో వీరభూపతి స్వయంగా ఏకవీర అంతఃపురంలో ప్రవేశించి, అర్ధరాత్రి ఆమెతో కొలనులో సంభాషిస్తూ తన ప్రేమను వ్యక్త పరుస్తాడు.

"క్షమించాలి నీలాల నింగిలో వున్న నక్షత్రానికై చేతులు సాచిన సామాన్యున్ని. పంజరాలను ఛేధించడంపెద్దలు మేచ్చే పనికాదు. ఐన రెక్కలోచ్చిన పక్షులు రివ్వుమనక తప్పెదికాదు.[27]

అంటూ వీరభూపతి మనసులోని మాటను ఏకవీర ముందు పెడుతూనే అతడి కుటుంబ పరిస్థితిని వివరిస్తాడు. సినిమాలో వీరభూపతి అలా చేయడం ఆపాత్ర స్వభావానికి విరుద్దమైంది. నవలలో వీరభూపతి పాత్ర తన పరిధి దాటి ప్రవర్తించినట్లు కనబడదు. దానికి భిన్నంగా సినిమాలో వీరభూపతి ప్రవర్తించాడు. అతడి మాటల ద్వారా ఏకవీరను అంతఃపురం వదిలిరమ్మనే అర్థం స్పురించేట్లు చేశారు. దీనితో ఏకవీర వీరభూపతితో రావడానికి ఇష్టపడి ప్రేమసందేశం పంపిస్తుంది.

---

[27] ఏకవీర చిత్రకథ:పుట–12

నవలలో వీరభూపతి ఏకవీర అంతఃపురంలోనికి వెళ్ళిన సందర్భాలు లేవు. ఇలా వీరభూపతి పాత్ర సినిమాలో ఉండటం వల్ల ఆ పాత్ర స్వభావానికి భిన్నంగా ఉందని చెప్పవచ్చు. వీరభూపతి తండ్రి రావడంతో వీరభూపతి ఏకవీరను కలుసుకోలేక పోయాడు. ఇంటికి బయలు దేరిన వీరభూపతి తండ్రికి విషయం మొత్తం తెలుస్తుంది. తరువాత తల్లిదండ్రుల మాట కాదనలేక వీరభూపతి ఏకవీరపై ప్రేమను చంపుకోవాల్సి వస్తుంది. దీనిని సినిమాగా చిత్రించిన తరువాత వీరభూపతి తండ్రి కొడుకును మందలిస్తూ, వీరభూపతి ప్రేమను తిరస్కరిస్తాడు. వారి కుటుంబ పరిస్థితులు వీరభూపతికి, తండ్రి వివరిస్తాడు. కాని సినిమాలో వీరభూపతి ఏకవీర ప్రేమ కోసం

"*నాన్న ఇది నాజీవిత సమస్య. నాదారికి అడ్డురాకండి*[28]" అని తండ్రిని ఎదిరిస్తాడు. దీనితో వీరభూపతి తండ్రి, ఆవేశంతో కిందకి తోయడంతో మెట్లమీద నుండి కిందపడుతాడు. తలకు గాయం కావడంతో వీరభూపతి ప్రయత్నం ఆగిపోతుంది. ఇలా సినిమాలో వీరభూపతి తండ్రిని ఎదిరించినట్లు చూపించారు. కాని నవలలో ఇలాంటి సందర్భం లేదని చెప్పాలి. చివరగా నవలలో వీరభూపతి మీనాక్షికి కుట్టాన్ కు మధ్య ఉండకూడదని భావించి సన్యాసం తీసుకుంటాడు. ఇక్కడ కుట్టన్ చేత వీరభూపతి సానుభూతి పొందగలిగాడు. సినిమాలో దర్శకుడు వీరభూపతి, కుట్టాన్ కు మధ్య స్నేహనికి బదులు కోపాన్ని పెంచింది. ఏకవీర ఎవరో తెలియకుండా కౌగిలించుకున్న వీరభూపతికి నిజంతెలిసిన తరువాత పశ్చాత్తాపంతో మానసికంగా కుంగిపోతాడు. కుట్టాన్ కోపానికి గురైన వీరభూపతి చివరకు ఆత్మహత్య చేసుకుంటాడు. ఇలా సినిమాలో వీరభూపతి పాత్రను ముగించారు. నవలలో సమాజానికి దూరంగా ఉన్న వీరభూపతి, సినిమాకు వచ్చేసరికి అసలు ప్రాణాలు కోల్పోవలసి రావడం ఈ పాత్రలో చేసిన ప్రధానమైన మార్పు.

---

[28] ఏకవీర చిత్రకథ:పుట–18

3.3.3. ఏకవీర

నవలలో ఏకవీర వీరభూపతి ప్రేయసి, కుట్టన్ భార్య, తండ్రి ప్రేమంటే తెలియని అంబాసముద్రం పాలేగాని కూతురు, చదువుకున్న యువతి. పూలదండ అల్లికలో నేర్పరి, ఎంతటి రహస్యమైనా తనలో దాచుకోగలదు. భర్తప్రేమకోసం నిరంతరం నిరీక్షించిన ఇల్లాలు. ఈమె గురించి రచయిత మాటల్లో "*ఏకవీరకిపుడు పదునేనిమిదేండ్లు. ఆమె సౌందర్యమునకు పోలిక నిండుగా ప్రవహించునది. కంకెవిడిచిన మరువులోలుకు పంటచేను.*[29] అని రచయిత భౌతికంగా ఏకవీర అందాన్ని పంటచేనుతో పోల్చి చెప్పాడు. ఇంతటి అందమైన యువతి తొందరపాటుతో తొలిచూపులోనే ఊరు పేరు తెలియని సామాన్య కుటుంబానికి చెందిన యువకుడిని ప్రేమించింది. అతనితో కలసి జీవించాలని భావించింది.

విధివశాత్తు కుట్టాన్ తో పెళ్లి జరిగింది. గతాన్ని మరిచి వాస్తవ ప్రపంచంలోనికి వచ్చిన ఏకవీర అన్ని మరిచిపోయి కుట్టాన్ జీవితం పంచుకోవాలనుకుంది. కాని భర్త నిరాదరించడంతో మానసికంగా కుంగిపోతుంది. అప్పుడు ఏకవీర మనస్సు తొలినాటి ప్రేమికునకై వెతుకుతుంది. *"రెండేండ్లు గడిచినది ఏకవీరకు కుట్టాన్ మాటల యందు నమ్మకం పోయినది. మనసు క్రమక్రమముగా దాను తొల్లి ప్రేమించిన యతని మీదికి తిరుగుతూ వచ్చినది*[30]*"* కాని ప్రయోజనం శూన్యం కాలం గడిచిపోతుంది. ఏకవీర కు మీనాక్షి రూపంలో కొంత స్వాంతన లభిస్తుంది. మీనాక్షి కుట్టాన్ మిత్రుని భార్య. ఒకరోజు మీనాక్షి ఇంటివద్ద జరిగే నృత్య ప్రదర్శనకు హాజరవుతుంది.

ఆ సన్నివేశంలో జరిగే నృత్య ప్రదర్శనలో భావోద్వేగానికి లోనైనా ఏకవీర తను వాసవసజ్జికగా భావించుకొని, ప్రియుని కోసం ఎదురు చూస్తుంది. ఇంతలో వీరభూపతి చిత్రపటం కనిపిస్తుంది. అటుగా వస్తున్న వీరభూపతి కూడా తన పూర్వ ప్రేయసిని గుర్తించి ఇద్దరు ప్రపంచాన్ని మరిచిఘాడంగా కౌగిలించుకుంటారు. అనంతరం జరిగింది తెలుసుకున్న ఏకవీర తనకు సుందరేశ్వరుడు పూనడంతో రాబర్ట్ డి. నోబిలిని తన వాదన పటిమతో

[29] ఏకవీర:పుట–52:1981

[30] పైదే:పుట–130:1981

హిందూమత గొప్పతనం చెప్పి అతడిని ఓడిస్తుంది. కుట్టాన్ యుద్ధం ముగించుకొని వచ్చిన తరువాత అతడికి జరిగింది చెప్పుతుంది. దానికి కుట్టాన్ వినిపించుకోకుండా బలవంతంగా ఏకవీరను కౌగిలించుకోవడంతో అప్పటికే వీరభూపతి కౌగిలి స్పర్శను పొందిన ఏకవీర శరీరం కుట్టాన్ కౌగిలి స్పర్శను తట్టుకోలేక కన్నుమూస్తుంది.

సినిమాలో ఏకవీర తొందరపాటు, తెగింపు, ధైర్యం, అందం గల రాకుమారి. తను ప్రేమించిన ప్రియుడిని పెళ్లి చేసుకోవడానికి సిద్దపడింది. తండ్రి మందలించడంతో వెనకకు తగ్గింది. పెళ్లి చేసుకున్న తరువాత భర్తతో జీవితం గడపాలనుకుంది కానీ, దానికి భర్త నిరాకరించడంతో, నిరంతరం మానసికంగా కుంగిపోయిన నిర్భాగ్యురాలు. చివరకు వీరభూపతి కౌగిలి స్పర్శ పొందిన ఏకవీర తన పాపాన్ని కడిగేసుకోవడానికి వైగై నదిలో దూకి ఆత్మహత్య చేసుకుంటుంది.

ఏకవీర పాత్రలో మార్పుచేర్పులు చూస్తే ఏకవీర తొలిచూపులోనే ఊరు, పేరు తెలియని అందమైన సామాన్యుడిని ప్రేమించింది. ఈమె పూలదండ అల్లికలో నేర్పరి. ప్రేమను పూలచెండు ద్వారా వీరభూపతికి తెలియజేస్తుంది. సినిమాలో ఏకవీర పాత్ర తెలివైనదే కాకుండా తన జీవితానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోగలదు. ఈ క్రమములో ఏకవీర వీరభూపతిని పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంది. దానితో నడిజాము గంట మోగగానే వీరభూపతిని కలుసుకోవడానికి బయలుదేరి వెళ్ళుతుంది. కాని ఏకవీర తండ్రి ఆమెను అడ్డుకోవడంతో వెనక్కి వస్తుంది. దీనితో ఆమె ప్రేమ విఫలం చెందుతుంది. ఇది పూర్తిగా తొందరపాటు చర్యనే చెప్పాలి. ఎందుకంటే ఏకవీరకు వీరభూపతి మాత్రమే తెలుసు అది ముఖ పరిచయమే. వీరభూపతి ఊరు, పేరు మొదలగు వివరాలు ఏమి తెలియవు. అయిన అతనితోనే కలిసి జీవితం పంచుకోవాలని అనుకుంటుంది. ఎక్కడికి వెళ్ళాలో ఆలోచించకుండానే బయలుదేరి వెళ్ళడం సినిమాలోని ఏకవీర తీరును చూడవచ్చు. ప్రేమించిన ప్రియుడిని పెళ్లి చేసుకోలేక పోయింది. పెళ్లి తరువాత మనసు మార్చుకుని భర్త కుట్టన్ ను ప్రేమిస్తుంది. కుట్టాన్ ప్రేమకై నిరంతరం వేచిచూస్తుంది ఫలితం శూన్యం. రాచకార్య

నిమిత్తం ఏకవీరకు చెప్పకుండా కుట్టాన్ రామనాథపురం వెళ్ళడంతో తన ఏకాంతాన్ని మామ ఉదయాన్ సేతుపతితో

"ఎంతటి రాచకార్యమైన ఇల్లాలితో ఒక్కమాటైనా చెప్పకుండా వెళ్ళడం న్యాయమే నంటారా? మరి తాళి కట్టిన కులవధు అంతులేని ఏకాంతాని బలిపశువా?[31]*'*అంటూ ఏకవీరలో ఆవేదన, ఉదయాన్ సేతుపతి ముందు వెల్లడిస్తుంది. ఇలా ఏకవీర తన విరహవేదన గురించి మామతో చెప్పినట్లు ఏకవీర పాత్రచిత్రణ సినిమాలో కనబడుతుంది.

వాస్తవానికి నవలలో ఏకవీర తన విరహవేదన గురించి గాని, తన ఆంతరంగిక విషయాల గురించిగాని, సంసార విషయాలు గాని, ఇతరులతో ఎక్కడ మాట్లాడిన సందర్భాలు లేవు. అలా చేయాడం ద్వారా పాత్ర ఔచిత్యాన్ని కోల్పోయే అవకాశం ఉంది. అంతవరకూ ఆమె సంసారం గురించి ఎవరితో మాట్లాడని ఏకవీర ఒక్కసారిగా మామ ఉదయాన్ సేతుపతితో మాట్లాడటం ద్వారా ఆపాత్ర గురించి ప్రేక్షకులకు తప్పుడు సంకేతాలు వెళ్ళే అవకాశం కల్పించారు. నవలలో లేని విధంగా సినిమాలోని ఏకవీరలో తెగింపు ఉంది. అందుకే ఆమె ప్రేమ విషయంలో గాని, తనకు జరుగుతున్న భర్త నిరాదరణ గురించి నిర్భయంగా మామగారికి చెప్పుకోగలిగింది. ఇక్కడ దర్శకుడు ఏకవీర పాత్రచిత్రణలో తనదైన శైలి ప్రదర్శించి ఆమెకు కొంత స్వేచ్ఛా ప్రసాదించారు. ఇక నవల ముగింపు విషయానికి వస్తే ఏకవీర, వీరభూపతి ఇరువురు ఒకరినొకరు కౌగిలించుకుంటారు. తదనంతరం ఏకవీర ఎంత చెప్పిన వినిపించుకోకుండా కుట్టాన్ ఆమెను కౌగిలించుకునే సరికి విజాతి స్పర్శను సహించని ఏకవీర కుట్టాన్ కౌగిలిలో కన్నుమూసింది అని అపాత్రను ముగించారు. ఇక్కడ వీరభూపతి కౌగిలిని సజాతి స్పర్శగాను, భర్త అయిన కుట్టాన్ కౌగిలిని విజాతి స్పర్శగాను భావించారు.

సినిమాలో వీరభూపతి ఏకవీరను కౌగిలించుకున్న తరువాత ఆమె అపవిత్రమైనట్లు భావించి వైగై నదిలోదూకి ఆత్మహత్య చేసుకుంటుంది. ఏకవీర పాత్రను ముగించిన విధానం నవలకు, సినిమాకు భిన్నంగా చిత్రీకరించారు. కుట్టాన్ కౌగిలిల్లో ఏకవీర కన్నుమూయడం

[31] ఏకవీర చిత్రకథ:పుట–48

నవలలో ఉంటె, వైగై నదిలో దూకి ఆత్మహత్య చేసుకోవడం సినిమాలో చూపించారు. ఏకవీర వీరభూపతి కౌగిలివలన అపవిత్రమైనదని భావించి, తను చేసిన పాపానికి ప్రక్షాలనగా వైగై నదిలో లీనమైపోయే పోయేట్లు మలిచాడు. అప్పుడే తను కుట్టాన్ ను తాకుతుంది. వివాహ వ్యవస్థను అవమానించిన ఏకవీరకు శిక్ష కఠినంగా వేశారు. ఇలాంటి మార్పులు సినిమాలో మరిన్నిటిని చూసే అవకాశం సినిమాలో ఉంది.

3.3.4. మీనాక్షి

నవలలో మీనాక్షి కుట్టాన్ చివరి వరకు భార్యను కాదని ఎవరికోసం పరితపించాడో ఆమెనే ఈ అందమైన మీనాక్షి. ఈ పాత్రను రచయిత పేదింటి యువతిగా మలిచాడు. పరిస్థితులకు తగ్గట్టు నడుచుకోగలదు. తన అందంతో కుట్టాన్ ను ప్రేమించేట్లు చేసుకుంటుంది. పేదపిల్ల కావడంతో అతడిని పెళ్లి చేసుకునే అవకాశం కోల్పోతుంది. ప్రేమించిన ప్రియుడితో పెళ్లి జరగలేదని మానసికంగా కుంగిపోకుండా, తల్లిదండ్రుల మాటను గౌరవించి పెద్దలు కుదిర్చిన వీరభూపతిని పెళ్లి చేసుకుంటుంది. కాని ఇదివరకే ఒకరికి మనస్సు ఇచ్చిన కారణంగా వైవాహిక జీవితానికి దూరంగా ఉంది. వీరభూపతి మీనాక్షితో సంసార జీవితం గడపాలని ఆశించినప్పుడు, అతడి కోరికను సున్నితంగా తిరస్కరించిన ఇల్లాలుగా నవలలో మలచబడింది.

కుట్టాన్ తనను సోదరిగా భావించినపుడు అతడు తెచ్చిన చీర కట్టుకుని అతడిని కూడా సోదరుడిగా భావిస్తుంది. అంతవరకూ భర్త వీరభూపతి ప్రేమను తిరస్కరించిన మీనాక్షి కుట్టాన్ మాటతో వీరభూపతిని ప్రేమిస్తుంది. కాని వీరభూపతి మీనాక్షికి దూరంగా కార్యాలయంలో కాలం వెల్లదీస్తాడు. వీరభూపతి ఏకవీరను కౌగిలించుకున్నప్పుడు ఆమె కుట్టాన్ భార్య అని వీరభూపతికి వివరిస్తుంది.

నవలలో మీనాక్షి పాత్ర నిర్మాణంలో తనదైన ప్రాధాన్యతను సంతరించుకుంది. పేదింటి యువతి అయినా పరిస్థితులకు తగ్గట్టుగా నడుచుకునే స్వభావం కలది. మనసులోని భావాలను నిర్భయంగా భర్తకు చెప్పగల ధైర్యశాలి. ఈ పాత్ర గురించి చెప్పాలంటే స్వతంత్రమైన ఆలోచనలు కలిగిన యువతిగా మలిచారు. ప్రేమించిన యువకుడిని పెళ్లి

చేసుకోలేక పోయినా పెళ్లి చేసుకున్న వీరభూపతిని తన మాటను గౌరవించేటట్లు చేసుకుంది. భర్త మాటకు భార్య ఎదురు చెప్పడం అనేది ఒక సాహసంగా భావించవచ్చు. ఇది ఆకాలంలో అంటే మరి ఆలోచించాలి. దీని ద్వారా భవిష్యత్ తరాలకు మార్పును కాంక్షించే పాత్రగా మీనాక్షి కనబడుతుంది.

సినిమాలో మీనాక్షి తొలిచూపులోనే రాకుమారుడితో ప్రేమలో పడుతుంది. అతడినే పెళ్ళాడాలని అనుకుంటుంది. మంచి చిత్రకారిణి తల్లి మాట కాదనలేక వీరభూపతిని పెళ్లి చేసుకుంటుంది. భర్త ప్రేమను కాదంటూ, పూర్వ ప్రియుడి ఆలోచనలతో మునిగిపోతుంది. భర్త వీరభూపతి ఏకవీరను కౌగిలించుకోవడం చూసిన మీనాక్షి, ఆమె కుట్టాన్ భార్య అని చెప్పుతూ, చివరకు ఎవరిని నొప్పించలేక విషం తీసుకుని కన్నుమూస్తుంది.

మీనాక్షి పాత్రలో మార్పులు గమనిస్తే రచయిత నవల పేరు ఏకవీర అనిపెట్టిన, కథ మాత్రం మీనాక్షి పాత్ర చుట్టూ తిగేటట్టు చేశారు. ఎందుకంటే కుట్టాన్ చివరి వరకు కూడా ప్రేమించిన అమ్మాయి మీనాక్షి కోసం తపిస్తూ ఏకవీరను నిర్లక్ష్యం చేస్తూ కాలం వెల్లదీస్తాడు. తను పేద పిల్ల కావడంతో కుట్టాన్ పెళ్లి చేసుకునే అవకాశం మీనాక్షి కోల్పోయింది. నవలలో కంటే సినిమాలో మీనాక్షి స్వభావం భిన్నంగా కనబడుతుంది. నవలలో మీనాక్షి ఎక్కడ కూడా తను రాకుమారుడిని పెళ్లి చేసుకోవాలని భావించిన సందర్భం లేదని భావించవచ్చు. తన ప్రేమను కుట్టాన్ కు తెలియజేసిన సందర్భం లేదు. ఇదంతా కుట్టాన్ చెప్పేవరకు పాఠకులకు తెలియదు. కానీ సినిమాలో మీనాక్షి రాకుమారుడు కుట్టాన్ ను చూసి అతడి ముందు ప్రేమను వ్యక్తపరుస్తుంది.

"ఇతడు నిజంగానే యువరాజులా వున్నాడు. ఇతడే నాకలల వల రాజైతే, నేనే అతని రాణినైతే, నా చిరకాల వాంఛ చిగురు తొడుగుతుంది.[32]"

ఇలా తన మనసులోని మాటను కుట్టాన్ ఎదుట పెట్టినట్లు సినిమాలో చిత్రీకరించారు. ఇలాంటి సందర్భం నవలలో అరుదు. కుట్టాన్ తన ప్రేమను మీనాక్షికి చెప్పక ముందే, మీనాక్షి కుట్టాన్ పై ప్రేమను వ్యక్తపరుస్తుంది. ఇలా చేయడం ద్వారా కుట్టాన్ ను పెళ్లి చేసుకోవాలని

[32] ఏకవీర చిత్రకథ:పుట–11

మీనాక్షి తొందర పడినట్లు చిత్రించారు. తద్వారా పాత్ర స్వభావాన్ని తప్పుదారి పట్టించినట్లు అవుతుంది. మీనాక్షి మారువేషంలో ఉన్న కుట్టాన్ తో కలసితిరగడం, అతడిని వారి ఇంటికి తీసుకుపోతుంది. ఇదంతా సినిమాలో మాత్రమె ఉంది. ఇలా దర్శకుడు సినిమాలో మీనాక్షి పాత్ర చిత్రణ చేశాడు. ఇక కుట్టాన్ ఆమెను పెళ్లి చేసుకుంటానని మాట ఇచ్చి తప్పిన తరువాత, కొంత వరకు నిరాశకు లోనౌతుంది. అనంతరం తల్లి మాట కాదనలేక వీరభూపతిని పెళ్లి చేసుకుంటుంది. కాని సంసారానికి వీరభూపతితో సహకరించదు.

"*ఈ జన్మయే దుఃఖ భూయిష్టము. ఇంకాను సంతానముగని వారలను గూడా నెందుకు దుఃఖముల పాలు చేయవలె*[33]" అంటూ వీరభూపతి కోరికను సున్నితంగా తిరస్కరిస్తుంది. మీనాక్షి ప్రియుడిని మరచి పోలేక, భర్తను ప్రేమించలేక సతమతమౌతుంది. మీనాక్షి ఏకవీర చిత్రపటాన్ని గీసి ఇంటికి తెచ్చిన సందర్భంలో

"*వారి ధర్మపత్ని చిత్రపటం నేనే గీసితెచ్చాను*[34] ఇది సినిమాకే పరిమితం. మీనాక్షి పాత్రను సినిమాలో మరోకోణంలో దర్శకుడు చూపించే ప్రయత్నం చేశారు. మీనాక్షి పరిస్థితులకు లోబడి వీరభూపతిని పెళ్లి చేసుకుంటుంది. కుట్టాన్ మీనాక్షిని సోదరిగా భావించినప్పటి నుండి ఆమెలో మార్పు వస్తుంది. కానీ భర్త దూరంగా ఉంటాడు. చివరగా సినిమాలో ఈపాత్రను ఎలాంటి ప్రయోజనం లేకుండా ముగించారు. సినిమాలో విషం తీసుకొని తనువుచాలిస్తుంది.

"*మీరివ్వలేని విషాన్ని నేనే తీసుకున్నాను. ఔను అంతా వారు చూశారు*[35]'అని కన్నుమూస్తుంది. ఇలా చేయడం ద్వారా పాత్రను అనుచితంగా సినిమాలో ముగించారు. తద్వారా విశ్వనాథ పాత్ర ద్వారా ఆశించిన ఫలితం నేరవేరకుండా పోయింది. వాస్తవానికి సినిమాలో చేసిన తప్పు ఏమి లేదని చెప్పాలి. అయినా మీనాక్షి పాత్ర ముగించడం వలన

---

[33] ఏకవీర:పుట–96:1981

[34] ఏకవీర చిత్రకథ:పుట–53

[35] ఏకవీర చిత్రకథ: పుట:61

ప్రేక్షకులు నిరాశకు గురికావలసి వస్తుంది. నవలలో లేని విధంగా సినిమాలో పాత్రను ముగించడం సినిమాలో చూడవచ్చు.

3.3.5. తిరుమల నాయకుడు

నవలలో తిరుమల నాయకుడు మహారాజు ముద్దు కృష్ణప్ప నాయకుడి రెండవ కుమారుడు. తెలివైనవాడు, సమర్థుడు, యువకుడు రాజభక్తి గలవాడు. కుట్టాన్ మిత్రుడు వీరభూపతికి, కుట్టాన్ మాటపై స్థానపతి ఉద్యోగం ఇస్తాడు. తండ్రి మరణం తరువాత అన్నకు రాజ్య పాలనలో చేదోడు వాదోడుగా ఉంటున్న దేశభక్తుడు.

సినిమాలో తిరుమల నాయకుడు కుట్టాన్ వీరభూపతి ఇద్దరికి మంచి మిత్రుడు. యువరాజు ఇద్దరి శక్తిసామర్థ్యాలు తెలుసుకొవడానికి ద్వందయుద్ధం చేయిస్తాడు. కుట్టాన్ వీరభూపతి ఇరువురి మధ్య భవిష్యత్తులో యువతి విషయమై ఘర్షణ రాబోతుందని సూచనా ప్రాయంగా ప్రారంభంలో తెలియజేస్తాడు. ఇద్దరిని ధర్మంవైపు నడవమని, ధర్మానికి వ్యరిరేకంగా వెళ్ళవద్దని భోదిస్తాడు.

తిరుమలనాయకుని పాత్ర చిత్రణ నవలలో కంటే సినిమాలో వైవిధ్యం సంతరించుకుంది. కుట్టాన్ కు మంచి మిత్రుడు సినిమాలో జరగబోయే విషయాన్ని ముందుగానే ప్రేక్షకులకు సూచనా ప్రాయంగా ప్రస్తావించారు. కథను నడిపించడంలో మిత్రుల శక్తిసామర్థ్యాలు ప్రేక్షకులకు చూపించడానికి చిత్రీకరించిన పాత్రగా సినిమాలో కనబడుతుంది. మూలంలో నవలలో అంతగా కనబడని పాత్రను దర్శకుడు విస్తరించి పెంచి పాత్రచిత్రణ చేశారు. వీరభూపతి కుట్టాన్ సినిమా ప్రారంభంలో ఒకే పద్మం కోసం పోటి పడినప్పుడు

"సృష్టిలోని సౌందర్యాన్ని చూడగలిగే వారెందరు? చూసి ఆ అందాన్ని అందుకోవడానికి ఉరకలు వేసే వారెందరు? అది తెలుసుకోవడానికే మేముచేసిన చమత్కారమిది. ఊ బాగుంది మిత్రులిద్దరూ సౌందర్యారాధకులే. ఇద్దరు సాధకులే కాని

ఇద్దరు ఒకే అందం కోసం పందెం వేస్తున్నారు. ఇది ఎంతకు దారితీస్తుందో[36]" ఈ మాటల ద్వారా సినిమా కథను ప్రేక్షకులకు ముందుగానే చెప్పే ప్రయత్నం చేశాడు. మరొక సందర్భంలో కుట్టాన్, వీరభూపతిని ఉద్దేశించి.

"శహబాష్. ఇద్దరు ఇద్దరే విచ్చుకత్తులు, చిచ్చర పిడుగులు ఇంతటి పరాక్రమ ప్రదర్శనకు మిమ్ములను, మీ గురువులను మనసార అభినందిస్తున్నాను. మీ అవిచ్ఛిన్న మైత్రికి ప్రశంశాత్మకంగా ఒకే రకమైన రెండు బహుమతులిస్తున్నాను. ఒక్క విషయం జ్ఞాపకముంచు కోండి స్నేహాన్ని పంచుకోవచ్చు గానీ పదవీ దాహాన్ని, తరుణీ వ్యామొహాన్ని మాత్రం పంచుకో వడం సాధ్యంకాదు. స్నేహానికి మొహానికి ఘర్షణ వచ్చినప్పుడు మననం చేసుకోవాల్సిన మాట ఒక్కటే. అరంసేయ్య విరుం ధర్మంచర. అవ్వయార్ భోధించిన అపర గీత వాక్యం ఆరం సెయ్య విరుం.[37]

అని యువరాజు తిరుమలనాయకుడు ఇద్దరిని ధర్మబద్దంగా ఉండమని హెచ్చరిస్తాడు. ఇది కాలక్రమంలో ఒకరు ప్రేమించిన యువతిని, ఒకరికి తెలియకుండా మరొకరు పెళ్లి చేసుకున్నప్పుడు, ఆవిషయం ఇరువురికి తెలిసినప్పుడు తిరుమలనాయకుని మాటలు గుర్తుకువస్తాయి. ఈ పాత్రను దర్శకుడు తనదైన శైలిలో మలచి ఒక కొత్త రూపం తీసుకువచ్చారు. రచయిత నవలలో మిత్రులిద్దరి విషయంలో కల్పించుకోలేదు. కానీ సినిమాలో వీరిని మొదటి నుండి హెచ్చరిస్తున్నట్టు ప్రేక్షకులకు కనబడుతాడు. ఇదంతా దర్శకుడి సృష్టి ఇలాంటి సన్నివేశాలు నవలలో దాదాపుగా కనిపించదు. ధర్మోపదేశం చేయు పాత్రగా సినిమాలో కనబడుతాడు.

3.3.6. ఉదయాన్ సేతుపతి

నవలలో ఉదయాన్ సేతుపతి ముద్దుకృష్ణప్ప నాయక రాజుల ప్రధానులలో ఒకడు. రాజనీతి కోవిదుడు. గొప్ప సేనాని కుట్టాన్ తండ్రి. సినిమాలో ఉదయాన్ సేతుపతి ఏకవీర

---

[36] ఏకవీర చిత్రకథ:పుట–2

[37] ఏకవీర చిత్రకథ:పుట–4

తండ్రికి ఇచ్చిన మాట కోసం కొడుకు ప్రేమను తిరస్కరిస్తాడు. పెళ్లి తరువాత కుట్టాన్ ఏకవీరను ప్రేమించడం లేదని తెలిసి, తను చేసిన తప్పు తెలుసుకుని ఆవేదన చెందే తండ్రి.

ఉదయాన్ సేతుపతి మధుర నాయకరాజుల కాలంలో దళవాయి ప్రధాన సేతుపతి. రాజు తరువాత ఇతడే ప్రధానమైన వాడు. సర్వ సైన్యాధ్యక్షుడు కుట్టాన్ తండ్రి. సినిమాలో ఏకవీర తండ్రితో, కొడుకును సంప్రదించకుండా పెళ్లి ఒప్పందం చేసుకుంటాడు.

"*నా నిర్ణయాన్ని మావాడు ఎన్నడు కాదనడు*[38] అంటూ ఒప్పందం చేసుకుంటాడు. కుట్టాన్ ప్రేమ విషయం చెప్పినప్పుడు కలత చెందుతాడు. "*కాదు సేతు ఇది మనమిచ్చిన మాటకు మనువుకు సంబంధించిన విషయం*[39] అంటూ కొడుకును ఏకవీరతో పెళ్ళికి ఒప్పిస్తాడు. నవలలో కొడుకు ప్రేమ విషయంలో కలగజేసుకున్నట్లు కనబడదు. కుట్టాన్ మీనాక్షిని ప్రేమించినట్లు ఉదయాన్ సేతుపతికి చెప్పిన సందర్భం లేదు. ఇదంతా దర్శకుడి సృష్టి. కొడుకు ఏకవీరతో కలిసి ఉండటం లేదని తెలిసినపుడు

"*నాకు తెలుసు సేతు నువ్వు కోరిందొకటి. నిన్ను చేరింది మరొకటి ఐన నిన్ను చేపట్టిన వారిదికాదు. శాశించి నిన్ను ఒప్పించిన నాది తప్పు. అందుకు ఆ అబలను శిక్షించడం ధర్మం కాదు నన్ను శిక్షించు సేతూ దోషిని నేను.*[40]

అని చేసిన తప్పు తెలుసుకుని బాధపడుతాడు. సినిమాలో కుట్టాన్ విషయంలో జరగాల్సిన నష్టం జరిగిందని భావించిన ఉదయాన్ సేతుపతి కొడుకును క్షమించమంటాడు. కొడుకు కోడలుతో సంసారం చేయడం లేదని తెలిసి కలతచెందిన వాడిగా కనిపిస్తాడు. నవలలో ఉదయన్ సేతుపతి, కొడుకు మనస్సు ఏకవీరపై మళ్ళిందని మీనాక్షి ద్వారా తెలుసుకుని "*తన కుమారుని సంసారమునకు మంచి రోజులు వచ్చినవని దళవాయి సంతసించి నాడు. ఇప్పుడు కొడుకును, కోడలిని విడిగానుంచరాదు*[41]" అని ఉదయాన్

[38] ఏకవీర చిత్రకథ:పుట–20

[39] పైదే , పుట: 21

[40] పైదే, పుట:28

[41] ఏకవీర:పుట–123:1981

సేతుపతి భావిస్తాడు.

దీనిని సినిమాలో కుట్టాన్ అన్నట్లు కనబడుతుంది. *"ఇంటికి నిరాశల ముంగిట్లో ఆశల రంగవల్లుల మధ్య నుంచి అనంతంగా ఎదురు చూస్తున్న నా ఏకవీర సన్నిదికి[42]"* అంటూ యుద్ధం ముగిసిన తరువాత కుట్టాన్, తండ్రితో పలికిన మాటలు. నవలలో ఉదయాన్ రాజనీతి కనబడుతుంది. దీనిని సినిమాలో తొలగించారు. తను చేసిన తప్పు తెలుసుకున్న ఉదయాన్ సేతుపతి చివరకు ప్రేక్షకుల ముందు దోషిగా నిలబడిపోయాడు. ఇలాంటి మార్పులు సినిమాలో ఉదయాన్ సేతుపతి పాత్రచిత్రణలో చూడవచ్చు.

3.3.7. ఏకవీర తండ్రి

ఏకవీర తండ్రి అంబాసముద్రం పాలెగాడు. ధనవంతుడు బలశాలి, జాలి, దయ, కరుణ అనేవి మచ్చుకైన అతనిలో కనపడవు. ఇతని ఒక్కగానొక్క కూతురు. ఇక సినిమాలో ఏకవీర తండ్రి అంబాసముద్రాధిపతి ధనవంతుడు ఏకవీర వీరభూపతితో ప్రేమ వ్యవహారం నడపడం చూసి ఆమెను మందలిస్తాడు. ఏకవీర, వీరభూపతితో కలసి జీవించడానికి ఇంటినుండి బయలుదేరి వెళ్ళే క్రమంలో ఆమెను అడ్డుకుంటాడు. ఈ విషయమై వీరభూపతి తండ్రిని మందలిస్తాడు. ఏకవీరను కుట్టాన్ కు ఇచ్చి పెళ్లి చేస్తాడు. చివరకు కుట్టాన్ తన కూతురును సరిగ్గా చూసుకోవడం లేదని తెలిసికలత చెందుతాడు.

నవలలో ఏకవీర తండ్రి పాత్రను రచయిత *"తిరుచునాపల్లి మండలాదిపుని పలేగాంఢ్ర యందరిలో అంబాసముద్రాదిపతి మిక్కిలి ధనవంతుడు, బలశాలి, అతడు తన పాలేములో పన్నులు పోగుచేసినపుడు కాని, తక్కిన యే కార్యమందు కాని, మిగుల కఠినుడు. భార్య యందుగాని బిడ్డలయందు గాని ప్రేమయననేమో యతనికి తెలియదు. అతని వదనము విలోకించిన రాక్షసుని చూడనక్కరలేదు[43]"* అని ఆపాత్రను చిత్రించారు. దీనికి తగినట్టుగా సినిమాలో చూపించారు. *"ఏకవీర అర్ధరాత్రి జలకాలా వచ్చేశేయ్ గుర్తుంచుకో నడిరేయి*

[42] ఏకవీర చిత్ర కథ:పుట–57

[43] ఏకవీర:పుట–50–51:1981

జలకాలటకు స్వస్తి చెప్పాలని కడసారిగా హెచ్చరిస్తున్నాను[44]" అంటూ ఏకవీర తండ్రి చేత ఈ మాటలు పలికించి ఆ పాత్ర స్వభావాన్ని ప్రేక్షకులకు చూపించారు దర్శకులు. సినిమాలో ఈ పాత్ర ప్రాధాన్యత సంతరించుకుంది. ఏకవీరతండ్రి, పాత్రను సినిమాలో విస్తరించారని తెలుస్తుంది. ఏకవీర, వీరభూపతి ప్రేమను అడ్డుకున్నట్లు సినిమాలో కనబడుతుంది. ఏకవీర ప్రేమవిఫలం కావడానికి ప్రధాన కారణం ఆమె తండ్రి. ఏకవీర వీరభూపతికి పూలచెండు పంపిన సందర్భంలో అది గమనించి అక్కడికి వస్తున్న వీరభూపతి తండ్రిని ఉద్దేశించి

"అతడేనా మీరు నావద్దకుపంపిన కుమార రత్నం. మూర్ఖుడు నిప్పుతో చెలగాటమాడు తున్నాడు[45]" అంటూ ఏకవీర తండ్రి నోట పలికించాడు. కూతురును ఒక కంట కనిపెడుతూ ఏదో అనర్థం జరగబోతుందని గ్రహిస్తాడు.*"అంతా ఒక కంట కనిపెడుతూనే ఉన్నాను. అనర్థాలకు దారితీసే ఆవేశం పనికి రాదు. నీభవిష్యత్తును నిర్ణయించేది మేము ఊ వెళ్ళు[46]* అని ఏకవీరను గడపదాటి వెళ్ళకుండా అడ్డుకుంటాడు. దీనితో ఏకవీర వీరభూపతిని కలుసుకునే అవకాశం కోల్పోయింది. వీరభూపతి పేదవాడు కావడంతో ఆప్రేమను ఏకవీర తండ్రి ఆమోదించలేక పోయాడు. ఏకవీర ప్రేమ విషయంలో ఆస్తిఅంతస్తులు అడ్డువచ్చాయని తెలుస్తుంది. బహుశ వీరభూపతి ధనవంతుడైతే ఏకవీర తండ్రి అతడితో కూతురు పెళ్లి జరిపించి ఉండేవాడు కావచ్చు. నవలలో వీరభూపతి తండ్రిని మందలించినట్లు లేదు. ఈ సన్నివేషాలన్ని ఏకవీర తండ్రిపాత్ర ద్వారా సినిమాలో చిత్రీకరించారు. కుట్టాన్ తో ఏకవీరకు పెళ్లి చేస్తాడు. అల్లుడు కూతురును ఆదరించడం తెలిసి కుట్టాన్ ముందు ఒక తండ్రిగా ఆవేదన సినిమాలో వ్యక్తం చేస్తాడు.

"ఏం చూసుకొని ఆనందం చిక్కి శల్యమవుతున్న తన శరీరాన్ని చూసా? వాడి వక్కలైన ఆశలైన తలవోసా? భర్త నిరాధరణతో కుమిలిపోతు భార్య ఏం చూసుకొని ఆనంది

---

[44] ఏకవీర చిత్రకథ:పుట–12

[45] ఏకవీర చిత్రకథ:పుట–17

[46] ఏకవీర చిత్రకథ:పుట–19

స్తుందయ్యా[47] అని అడుగుతూ కూతురి పరిస్థితి చూసికలత చెందుతాడు. నవలలో కూతురు గురించి అల్లుడిని అడిగినట్లు కనబడదు. సినిమాలో చివరకు కూతురు క్షేమంకోసం పాటు పడినట్లు ఏకవీర తండ్రి కనబడుతారు. ఇలా తనదైన శైలిలో దర్శకుడు ఏకవీర తండ్రి పాత్రచిత్రణ చేశారు. చివరకు ఏకవీర తండ్రి ప్రేక్షకుల సానుభూతి పొందారు.

3.3.8. భట్టు

నవలలో భట్టు కుట్టాన్ సేవకుడు, అంగరక్షకుడు. నిరంతరం కుట్టాన్ వెంబడి ఉంటూ అతడి యోగ క్షేమాలు చూస్తాడు. ఇతడికి తెలియకుండా కుట్టాన్ ఎటూ వెళ్ళడానికి వీలులేదు. చలనచిత్రంలో భట్టు పాత్రను అంగరక్షకుడితో పాటు హాస్య పాత్రగా మలిచారు. నవలలో ఉన్నంతగా కనబడదు. కాస్త పేలవంగా చిత్రీకరణ జరిగింది. చివరకు కుట్టాన్ ఏకవీరకు పంపిన లేఖను అందించలేక శత్రువులకు చిక్కి చావు దెబ్బలు తిని తప్పించుకుని ప్రాణాలతో బయటపడినవాడు.

ఈ పాత్రకు సినిమాలో హాస్యం జోడించి పేలవంగా చిత్రీకరించారు. మరోకోణంలో ఆలోచిస్తే దర్శకుడు ఈ పాత్రను హాస్యం కోసం మలిచారు. దీనిని సినిమాలో అంగరక్షకుడు కంటే హాస్య పాత్రగా ఉంటేనే బహుశ బాగుండునేమో. కుట్టాన్, వీరభూపతి ఇద్దరి మాటల సంభాషణలో తలదూర్చి

"హి హి ఏం చేయమంటారు చెప్పండి. ఏలినవారి నీడను ఎదిగిన మర్రి చెట్టు ఊడను అసలేక్కడో కొసరు అక్కడే ఇలా పోనివ్వండి జీవితం[48] అంటూ భట్టు సినిమా ప్రారంభంలోనే తను హాస్య పాత్రగామలిచారు. ఇతడు చెలికత్తేతో ప్రేమ వ్యవహారం నడుపుతాడు. "*సంవత్సరం నుంచీ నిన్ను చూస్తూ లొట్టలు వేస్తూనే ఉన్నాను. పట్టుకుందామంటే పాదరసంలా జారిపోతున్నావు ఎట్టా*[49] అంటూ ప్రేక్షకులను నవ్వించే ప్రయత్నం చేశాడు. ఇది సినిమాకు మాత్రమే పరిమితం. సినిమాలో కుట్టాన్, భట్టు ద్వారా ఏకవీరకు ప్రేమలేఖ

---

47 ఏకవీర,చిత్రకథ: పుట– 54

48 ఏకవీర చిత్రకథ:పుట–5

49 ఏకవీర చిత్రకథ:పుట–27

పంపుతాడు దానిని అతడు అందించలేక పోతాడు. *"దారిలో విద్రోహులు అడ్డగించారు. నన్ను బందించి చిత్రహింసలు పెట్టారు. కోటను ముట్టడించాలని కుట్రపన్నారు. ఎలాగో తప్పించుకొని బయటపడ్డాను.*[50] అని భట్టు ఉత్తరం అందించలేక పోవడానికి కారణాలు వివరిస్తాడు. మూలంలో నవలలో కుట్టాన్ లేఖ ఏకవీరకు పంపడం. దానిని భట్టు చేరవేయలేక పోవడం అనే సన్నివేశం అసలు మనకు కనపడదు. సినిమాలో దర్శకుడు భట్టు పాత్ర చిత్రణలో చొరవ చూపించి అతడిచే రాయభారం పంపించే ప్రయత్నం చేశాడు. ఇది సినిమాకే పరిమితం. నవలలో లేనివిధంగా సినిమాలో భట్టుపాత్ర చిత్రణలో చాలా మార్పులు జరిగాయి. హాస్యపాత్రగా చిత్రించడం. అతడిచేత ప్రేమ వ్యవహారం నడపడం, కుట్టాన్, ఏకవీరకు లేఖ ఇతడిచే పంపండం. దానిని చేరవేయలేకపోవడం ఇవన్నీ సినిమాలో భట్టు పాత్ర చిత్రణలో జరిగిన మార్పులుగా చెప్పవచ్చు. ఇలాంటి మార్పులు సినిమాలో ఈ పాత్ర విషయంలో మరిన్నిటిని చూసే అవకాశం ఉంది.

3.3.9. అమృతం

నవలలో అమృతం గుర్రపు వాళ్ళ పిల్ల, ఎప్పుడు ఏకవీర దగ్గరే ఉంటుంది. అమృతం మాటల ద్వారా ఏకవీరను తప్పు చేయకుండా హెచ్చరిస్తుంది. ఏకవీర తప్పుచేసిన సందర్భంలో ఈమెను చూసి భయపడుతుంది. సినిమాలో అమృతం ఏకవీర చెల్లెలు, ఎపుడు అమృతం ఏకవీర వెంటే ఉంటుంది. చదువుకుంటున్న అమ్మాయి. అమృతం మాటల ద్వారా ధర్మం తప్పవద్దని నిరంతరం ఏకవీరను హెచ్చరిస్తుంది. బాధలో ఉన్న ఏకవీరను నీకు నేను ఉన్నానని ఒదార్చుతుంది. వీరభూపతి ఏకవీర మనస్సులోనికి వచ్చినపుడు ఏకవీరకు అమృతం మాటలు గుర్తుకు వస్తాయి.

నవలలో అమృతం పాత్ర సృష్టిలో తనదైన శైలి ప్రదర్శించిన రచయిత ఆపాత్రకే వన్నె తెచ్చారు. ఈమె గుర్రపువాళ్ళ పిల్ల. తెలివైనది, మాటకారి. ఈపాత్ర ద్వారా ఏకవీరను ధర్మం తప్పవద్దని చెప్పించే ప్రయత్నం చేశాడు. రచయిత మాటల్లో అమృతం గురించి *"ఆపిల్ల*

---

[50] పైదే , పుట–55

వెంట్రుకలు సంస్కార హీనములై రాగి బోచ్చువలె దాని మొగము మీద వాలు చుండెను.[51] అంటూ నవలలో అమృతంను పాఠకుల ముందుంచాడు. ఏకవీరకు, అమృతానికి ఏవిధమైన సంబంధంలేదు. కానీ సినిమాలో అమృతం స్వయానా ఏకవీర చెల్లెలు. అందంగా కనబడుతుంది. ఏకవీర కంకణం కిందపడినప్పుడు దానిని తీసుకు రావడానికి వచ్చినప్పుడు అమృతం మాటలు ఆమె చలాకితనాన్ని తెలియజేస్తాయి.

సినిమాలో అమృతం పాత్రను పరిశీలిస్తే ఆమె మాటలు ఏకవీర మనస్తత్వానికి అద్దం పడుతుంది. ఏకవీర తోలిచూపులో వీరభూపతితో ప్రేమలో పడినప్పుడు ఆమె మనస్తత్వాన్ని "*జొన్న చేలుకాడ సొగసుకత్తెను జూచి, నిన్నటేలనుంచి నిదురరాదు, దాన్ని నన్నుగూర్చి దయ చేయు మాధవా పొన్నపూలు తెచ్చి పూజసేతు.*[52] అని ఏకవీర అప్పటి మానసిక స్థితిని అమృతం మాటల ద్వారా ప్రేక్షకుల ముందుంచారు. నవలలో సంస్కార హీనంగా ఉన్న అమృతం సినిమాలో అందంగా ఉంది. కుట్టాన్ ఏకవీరను నిర్లక్ష్యం చేయడం తగదంటూ ఆమె మాటల ద్వారా విన్నవిస్తుంది. కుట్టాన్ రమనాథపురం ఒక్కడే వెళ్ళుతున్నప్పుడు అమృతం పుస్తకం చదువుతూ "*అందిన పళ్ళు పులుపు దూరపు కొండలు నునుపు*[53]" అంటూ దగ్గర ఉన్న భార్యను నిర్లక్ష్యం చేస్తూ దూరంగా ఉన్న మీనాక్షి కోసం ఎందుకు తపిస్తావు? అనే విధంగా స్ఫురించేటట్టు అమృతం మాటలు ఉంటాయి. అయినా కుట్టాన్ వినిపించు కోకుండా అక్కడినుండి బయలుదేరుతాడు. అప్పుడు ఏకవీర ఏడవడం చూసి "*కలకంఠి కంట కన్నిరోలికిన సిరి ఇంట నుండనొల్లదు సుమతి*[54]" అంటూ భార్యను బాధ పెట్టవద్దని విన్నవిస్తుంది. ఇదంతా సినిమాలో మాత్రమే ఉంది నవలలో ఇలాంటి మాటలు అమృతం నోటివెంట రాలేవని చెప్పాలి. ఇదంతా దర్శకుడి సృష్టి. నవలలో పరిమితంగా సంస్కారహీనంగా కనిపించిన అమృతంను దర్శకుడు తనదైన శైలి ద్వారా పాత్రచిత్రణ

---

[51] ఏకవీర:పుట–133:1981

[52] ఏకవీర చిత్రకథ.పుట–9

[53] ఏకవీర చిత్రకథ.పుట–27

[54] ఏకవీర చిత్ర కథ:పుట–27

చేశాడు. ఏకవీర మనస్సుకు ప్రతినిధిగా సినిమాలో అమృతం పాత్రచిత్రణ జరిగినట్లు ఆమె మాటల ద్వారా అర్థం చేసుకోవచ్చు. కుట్టాన్, ఏకవీర ఇరువురిని ధర్మం తప్పవద్దని "ధర్మంచర" అంటూ హెచ్చరిస్తుంది. ప్రధాన కథకు సహాయ పడుతూ ఏకవీర వెన్నంటే ఉంటూ ప్రేక్షకుల మాటగా మాట్లాడినట్లు పాత్రచిత్రణ చేశారు. నవలలో కంటే సినిమాలో పాత్ర పరిధి ఎక్కువగా కనిపిస్తుంది. ఈవిధంగా మరిన్ని మార్పులు అమృతం పాత్రచిత్రణలో చూడవచ్చు.

3.3.10. వీరభూపతి తండ్రి

నవలలో వీరభూపతి తండ్రి సామాన్య కుటుంబీకుడు. వ్యవసాయం చేసుకుని జీవిస్తారు. వీరభూపతి గొప్పింటి పిల్లను ప్రేమించాడని తెలిసి అది అయ్యేపని కాదని, ఆమెను మరచిపోమ్మని కొడుకుచేత ఒట్టు వేయించుకుంటారు. కొడుకు మనస్సు మరల్చి తమ స్థాయికి తగిన అమ్మాయితో వీరభూపతి కి పెళ్లి జరిపిస్తాడు. ఇక సినిమాలో వీరభూపతి తండ్రి వీరభూపతి రాకుమారితో ప్రేమ కొనసాగిస్తున్నాడని తెలిసి అతడిని మందలిస్తాడు. కొడుకు ప్రేమను బాహాటంగానే తిరస్కరిస్తాడు. అతడికి జీవితం గురించి వివరిస్తాడు. చివరగా కొడుకు మనస్సు మరల్చి మీనాక్షితో పెళ్లి జరిపిస్తాడు. తన బాధ్యత తీరిందని సంతోషిస్తాడు.

ఈపాత్ర నవలలో కంటే సినిమాలో ప్రధాన్యత సంతరించుకుంది. సినిమాలో వీరభూపతి వ్యవహారం నచ్చక, వీరభూపతి తండ్రిని ఏకవీర తండ్రి మందలిస్తాడు. ఇది నవలలో లేదు. వీరభూపతి తండ్రి, కొడుకు ప్రేమను తిరస్కరించడానికి ప్రధాన కారణంగా పేదరికాన్ని చూపించారు. నవలలో కొడుకు ప్రేమ విషయం వీరభూపతి తండ్రికి దారిలో వెళ్ళుతుండగా తెలుస్తుంది. కానీ సినిమాలో దీనిని ప్రత్యక్షంగా చూపించారు.

"భేష్ అపరంజి మేడలో ఉన్న అందాల రాశిని అడుసు గుడిసెలోకి ఈడ్చుకు రావాలని చూస్తున్నావా? దూరాన మెరిసే ఆ నక్షత్రాన్ని ధూళి పాలు చేస్తావా? అందుకు నేను సమ్మతించాను[55]*"* అంటాడు. ఇదంతా సినిమాకే పరిమితం. సినిమాలో ఈపాత్ర కొడుకు

[55] ఏకవీర చిత్ర కథ.పుట–18

ప్రేమలో కలుగజేసుకొని అతని ప్రేమను తిరస్కరించడమే గాకుండా, అతడిని చివరికి ఒప్పించి మరొకరితో పెళ్లి జరిపిస్తాడు. సినిమాలో ఏకవీరను మరచిపోవడానికి ప్రధాన కారణంగా వీరభూపతి తండ్రి కనబడుతాడు. దర్శకుడు ఈ పాత్రచిత్రణ విషయంలో మరొక అడుగు ముందుకు వేసి ఏకవీరతండ్రి ఇతడిని మందలించినట్లు చూపించారు. ఇలాంటి మార్పులు మరిన్ని ఈ పాత్ర చిత్రణలో దర్శకుడు చేసినట్లు సినిమాలో చూడవచ్చు.

ఇలా మొత్తంగా ఏకవీర సినిమా చిత్రణలో దర్శకుడు పాత్రలలో కొన్ని మార్పులను చేసి తెరకెక్కించారు. నవలలో కంటే సినిమాలో ఎక్కువ చేసి చూపించిన పాత్రలుగా వీరభూపతి తండ్రి, ఏకవీర తండ్రి, అమృతం, కనిపిస్తారు. అనవసరం అనుకున్న పాత్రలను తొలగించడం కూడా జరుగుతుంది. చిత్రీకరణకు అనువుగాని సన్నివేశాలను కూడా సినిమాగా తీసే అవకాశం ఉండదు. కథానాయకుడి అభిప్రాయం మేరకు కూడా పాత్రచిత్రణలో మార్పులు చోటు చేసుకుంటాయి.

3.4. బలిపీఠం నవల, సినిమాలో పాత్రచిత్రణ–మార్పుచేర్పులు

నవలలోని పాత్రలు సినిమాగా మలిచే క్రమంలో సహజంగా మార్పులు అనివార్యం. ఈ నవలలో ప్రధానంగా గోపాలరావు, పెద్దాయన, రామనాధం, పొట్టి శ్రీరాములు పాత్రలు పూర్తిగా సినిమాలో తొలగించబడినవి. ఇలా బలిపీఠం నవల, సినిమాలో పాత్ర చిత్రణలో చోటు చేసుకున్న మార్పుచేర్పులు విశ్లేషించే ప్రయత్నం జరుగుతుంది.

3.4.1. భాస్కర్

నవలలో భాస్కర్ అంటరాని కులానికి చెందిన చదువుకున్న యువ సంస్కర్త. తను చేసే పని ద్వారా ఇతరులకు మేలు జరగాలని ఆశించే స్వభావం కలవాడు. కరుణ సమాజ కార్యదర్శి. రచయిత భాస్కర్ పాత్ర గురించి *“సామాన్యమైన శరీరచ్ఛాయతో బలమైన అవయవ పుష్టితో, ఆకర్షణీయమైన విగ్రహం. ప్రశాంతత కురిపించే అతని ముఖంలో విశాలమైన ఆ కన్నులలో ఏదో ప్రత్యేకత ఉంది. అతడు ఎప్పుడు చిరునవ్వుతో కొత్తవారికి*

కూడా ఆప్తుడిగానే కానవస్తాడు. తెల్లని బట్టలలో నిజమైన అనాధ సేవకుడిగా, ప్రేమమూర్తిగా నిలబడి ఉన్న యువకుడు భాస్కర్[56] అని పాత్రను పాఠకుల ముందుంచారు.

భాస్కర్ మంచి చెడులు చూసేవారు స్వామీజీ. భాస్కర్ కు ఉద్యోగం రావడంతో హైదరాబాద్ వెల్లుతాడు. అక్కడ ఇతడి భావాలు తెలిసిన రామనాధం ద్వారా చావుబతుకుల మధ్య ఉన్న అరుణ చివరి కోరిక తీర్చేందుకు ఆమెను పెళ్లి చేసుకుంటాడు. ఇలా పెళ్లిచేసుకున్న అరుణ, భాస్కర్ కొంతకాలం బాగానే ఉంటారు. ఇతనిది సర్దుకుపోయే స్వభావం. అరుణకు పట్టింపులు ఎక్కువ. ప్రతి చిన్నదానికి గొడవకు దిగే ప్రయత్నం చేస్తుంది. భాస్కర్ కోడలు లక్ష్మి, బంధువులు ఇంటికి వచ్చినప్పుడు ఆమె స్వభావం తేటతెల్లమౌతుంది. ఇక అతడితో జీవితం సాగదని అరుణ విడాకులకు సిద్దపడుతుంది. కోర్టులో భాస్కర్ కేసుగెలిచినా జీవితంలో ఓడిపోయానని భావించి కరుణ సమాజంలో చేరిపోతాడు. అరుణ చివరి చూపుకై ఎదురు చూస్తుందని తెలుసుకున్న భాస్కర్ ఆమెను చూడటానికి ప్రకృతి ఆశ్రమానికి వస్తాడు. అరుణ మరణం తరువాత ఆమె చితి నుండి భాస్కర్ ను తార దూరంగా తీసుకొనిపోతుంది.

ఇందులో భాస్కర్ నిజాయితీ, మృదు స్వభావం కలిగిన దళిత యువ సంస్కర్త మలచబడ్డాడు. భాస్కర్ ను సంస్కర్తగా మలచడం ద్వారా అతడు అరుణ కోరిక తీర్చగలిగాడు. కమ్యూనిస్టు భావాలతో తిరిగే భాస్కర్ మనస్సు మార్చడంతో అతడు సేవవైపు తన మార్గాన్ని ఎన్నుకున్నాడు. తద్వారా తన ఆశయాన్ని, అరుణ కోరిక తీర్చేందుకు అనుగుణంగా పాత్రను తీర్చిదిద్దారని భావించవచ్చు.

సినిమాలో భాస్కర్ చదువు సంస్కారం ఉన్న దళితుడు. ఆదర్శవంతుడు నీతి, నిజాయితిలకు మారుపేరు. నమ్మిన ఆదర్శాలకు కట్టుబడి ఒక అబల కోరిక తీర్చిన యువకుడు. చివరకు అమెచేత అవమానం పొందినా, సహృదయంతో ఆమెను క్షమిస్తాడు. అనుకోకుండా ఒకసారి భార్య అరుణపై చేయి చేసుకుని తప్పు తెలుసుకుని పశ్చాత్తాపం చెందినవాడు. భార్య తనతప్పు తెలుసుకుని దగ్గరికి వచినప్పుడు క్షమిస్తాడు. సంసారం

[56] బలిపీఠం:పుట–41:2008

నరకంగా మారడంతో కరుణ సమాజంలో చేరి, ఆదర్శాల కోసం తన జీవితాన్ని త్యాగం చేశాడు.

కరుణ సమాజంలో కార్యదర్శి, ముఖ్యమైన వారిలో ఒకడు. ఇతరుల కష్టాలను తన కష్టంగా భావించి సహాయం చేసే సహృదయం గల దళితుడు. కష్టపడి చదువుకున్నవాడు. సర్దుకుపోయే స్వభావం గల సంస్కారవంతుడు. తొలిరోజుల్లో కమ్యూనిస్టు భావాలు గలవాడు. స్వామిజి మాటలతో పూర్తిగా సమాజ సేవకు సమయం వెచ్చిస్తాడు. ఈ పాత్ర చిత్రణలో రంగనాయకమ్మ చూపిన చొరవ శ్లాఘనీయం ఒకటి రెండు తప్పులు మినహా చక్కని శిల్పనైపుణ్యం పాటించారని తెలుస్తుంది. ఈ పాత్రలో ప్రధానమైన సంఘటనలను అలాగే కొనసాగించే ప్రయత్నం చేశారు. దీనిని సినిమాగా కొన్ని మార్పులు చేశారు. భాస్కర్ బాల్యం, పొట్టి శ్రీరాములు సమాజ సందర్శన, తారతో ప్రేమాయణం, కరుణ సమాజం, బర్మాయుద్ధం, మొదలగువాటిని సినిమాలో భాస్కర్ పాత్రచిత్రణలో తొలగించారు. నవలలో పెళ్లి పై భాస్కర్ అభిప్రాయం

“తన వివాహం సంస్కరణ వివాహం కావాలి. వధువు బాల వితంతువో, వర్ణాంతర యువతో అయివుండాలి. తనకన్నా చిన్నదై, గుణవంతురాలైన వితంతువు అయిన అంగీకారమే. తరువాత ఆమె చదువుకున్నది కావాలి, భవిష్యత్ జీవితంలో తనకు చేయుతనిచ్చి సహకరించే వ్యక్తి కావాలి.[57] అంటాడు.

నవలలో భాస్కర్ అరుణ చివరి కోరిక తీర్చడానికి ఆమెకు ఆరోగ్యం బాగుపడిన తరువాత ఆమె ఇష్టం మేరకు పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకుంటారు. దీనిని సినిమాలో భాస్కర్ కదలలేని స్థితిలో ఉన్న అరుణను ఆసుపత్రిలోనే పెళ్లి చేసుకుంటాడు. భాస్కర్ అరుణతో జీవితం గడపాలని పెళ్లి చేసుకున్నట్లు సినిమాలో మనకు కనపడదు. కానీ నవలలో భాస్కర్ ఆమెకు ఆరోగ్యం బాగుపడిన తరువాత ఇద్దరి ఇష్టం మేరకు పెళ్లి చేసుకుంటారు.

[57] బలిపీఠం:పుట–35:2008

నవలలో భాస్కర్ తారను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. సినిమాలో దీనిని దాటవేసే ప్రయత్నం చేశారు. భాస్కర్ మేనకోడలు పురుడు పోసుకోవడానికి హైదరాబాద్ వస్తాను అన్నప్పుడు మొదటగా అక్క సీతమ్మా వద్దంటుంది. తరువాత ఒకసారి అరుణకు చెప్పమంటుంది. దీనిని సినిమాలో అసలు ఎవరికి చెప్పకుండా భాస్కర్ తన మేన కోడలు లక్ష్మిని తీసుకువచ్చినట్లు చిత్రీకరణ చేశారు. ఇలా చేయడం ద్వారా అరుణ, భాస్కర్ ను తప్పుగా అర్థం చేసుకుంటుంది. అనంతరం జరిగిన పరిణామాల వల్ల అరుణ భాస్కర్ నుండి విడిపోవాలని కోర్టుమెట్లు ఎక్కి, అతడి మంచితనం ముందు ఓడిపోతుంది. దీనితో భాస్కర్ తిరిగి కరుణ సమాజానికి వస్తాడు. చివరకు అరుణకు ఆరోగ్యం పూర్తిగా దెబ్బతినడంతో తారతో కలసి ప్రకృతి ఆశ్రమానికి వస్తాడు. అరుణ మరణం తరువాత తార భాస్కర్ ను ఆమె చితి నుండి దూరంగా తీసుకుపోతుంది. ఇదంతా నవలలో భాస్కర్ పాత్రచిత్రణలో జరిగింది.

నవల ముగింపుకు భిన్నంగా సినిమాలో భాస్కర్ పాత్రచిత్రణ జరిగింది. అరుణతో ఇక సంసారం సాగదని తెలిసిన భాస్కర్, అక్కడ ఉండలేక తిరిగి కరుణ సమాజానికి వస్తాడు. భాస్కర్ ను వెతుకుతూ వచ్చిన అరుణ తనను క్షమించమని కాళ్ళపై పడి వేడుకుంటుంది. గోపిని, జ్యోతిని భాస్కర్ చేతిలో పెట్టి అరుణ కన్నుమూస్తుంది. నవలలో అరుణ మరణం తరువాత, తార ఆమె చితినుండి భాస్కర్ చెయ్యి పట్టుకుని దూరంగా తీసుకుపోతుంది. భాస్కర్ తార కలిసి జీవించబోతున్నారు అనే విధంగా నవలలో భాస్కర్ పాత్రచిత్రణ జరిగింది.

భాస్కర్ కు పెళ్లి పైగల అభిప్రాయం. తను చేసిన పెళ్లి ప్రయత్నాలు. తారను ప్రేమించడం ఆమెతో కలిసి తిరగడం పెళ్లి చేసుకోవాలని భావించడం ఇదంతా సినిమాలో పూర్తిగా తొలగించారు. భాస్కర్ బాల్యం, కరుణ సమాజానికి చేసినసేవ, కమ్యూనిస్టు భావజాలంతో తిరగడం. మొదలైన వాటితోపాటు, భాస్కర్ అరుణను పెళ్లి చేసుకున్న విధానం కూడా పూర్తిగా సినిమాలో మార్చారు.

నవలలోను సినిమాలోనూ భాస్కర్ పాత్రచిత్రణలో పాటించిన విధానం చూస్తే నిరాడంబరమైన జీవితం కలిగిన సంస్కర్తగా భాస్కర్ కనిపిస్తాడు. చిన్నప్పుడు కొంతకాలం బ్రహ్మణ ఇంటిలో జీవించినవాడు. దళితుడైన శాకాహారి, సభ్యత సంస్కారం తెలిసినవాడు.

ఆకలి విలువ గుర్తించినవాడు. ఆకలితో అలమటిస్తూ ఇంటికి వచ్చిన ఒక ముసలి అవ్వకు హొటల్ నుండి అన్నం తెచ్చి పెట్టేవరకు అతనికి మనస్సు కుదుటపడలేదు. అరుణ తప్పుగా అర్థం చేసుకున్న సర్దుకు పోతూ జీవితం కొనసాగిస్తాడు. భార్య మాటను గౌరవించి ఆమె నవ్వుల పాలు కాకుండా నడుచుకుంటాడు. ఒకానొక సందర్భంలో భార్యపై చేయి చేసుకుని తరువాత పశ్చాత్తాపం చెందుతాడు. ఆవేశంలో భార్యపై చేయి చేసుకోవడం ఈ పాత్రకు ఒక మచ్చగా భావించవచ్చు.

భాస్కర్ కమ్యూనిస్టు భావాలతో కొట్టు మిట్టాడుతున్న సమయంలో స్వామీజీ సంస్కరణ వైపు మళ్ళించడం అనేది ఈ పాత్రకు ఒక మలుపుగా భావించవచ్చు. తద్వారా భాస్కర్ అరుణను పెళ్లి చేసుకునే అవకాశం ఏర్పడింది. అందువల్లనే ఇతను సంస్కర్త కాగలిగాడు. దర్శకుడు భాస్కర్ పాత్ర చిత్రణ విషయంలో మూలం చెడిపోకుండా దాదాపుగా ఉన్నది ఉన్నట్లు పాత్రచితణ చేసే ప్రయత్నం చేశారు. భాస్కర్ జీవితం లోని ప్రధానమైన సంఘటనలను తీసుకుని సినిమా చిత్రించారు. తనదైన శిల్ప నైపుణ్యాన్ని ప్రదర్శించిన దర్శకుడు భాస్కర్ పాత్రను సామాన్యుల దగ్గరికి వెళ్ళేలా చిత్రీకరణ చేశాడు.

తద్వారా భాస్కర్ నిజజీవితంలోని పాత్రగా సినిమాలో మరింతగా రాణించారు. ఇలాంటి మార్పులు సినిమాలో మరికొన్నిటిని గుర్తించే అవకాశం ఉన్నది. రచయిత భాస్కర్ పాత్ర ద్వారా ఆశించిన ప్రయోజనం నెరవేరిందని చెప్పాలి. ఈపాత్ర నవలలో కంటే సినిమా ద్వారా సామాన్యునికి మరింత దగ్గరైంది.

3.4.2. అరుణ

ఊహతెలియనప్పుడే పెళ్లి జరిగి భర్తను కోల్పోయిన బ్రాహ్మణ వర్గానికి చెందిన వితంవు. గుండె జబ్బుతో ఆసుపత్రి పాలైంది. బతకడం కూడా కష్టం అని డాక్టర్లు భావిస్తారు. ఈ స్థితిలో హిందు సాంప్రదాయం ప్రకారం పుణ్యస్త్రీగా కన్నుమూయాలనే ఆశతో ఉంది. రచయిత మాటల్లో అరుణ *"జుట్టు ముడివేసుకొంది చాలా సన్నగా నీరసంగా, జబ్బు మనిషిలా కనిపిస్తోంది. రూపురేఖలు అందమైనవేకావచ్చు. కానీ పాలిపోయి ఉన్న ఆమోహంలో ఎక్కడా*

కళాకాంతులు గోచరించడం లేదు. కొట్టవచ్చినట్టు కనిపిస్తున్న కళ్ళలో ఏదో దీనత్వం గూడుకట్టి ఉంది. దీనంగా ఉన్న ఆమె మోహంలో ఆ చెదిరే చారడేసి కళ్ళు మాత్రమే నుదురుగా కనిపిస్తున్నాయి.[58] ఇలాంటి స్థితిలో ఉన్న అరుణను భాస్కర్ ఆరోగ్యం బాగుచేయించి అందరి సమక్షంలో పెళ్లి చేసుకుంటాడు.

కొంతకాలం బాగానే సంసారం సాగుతుంది వీరికి పాప కూడా పుడుతుంది. భాస్కర్ బొంబాయి వెళ్ళడంతో అరుణ వారి అత్తా మామ ఇంటికి వెళ్ళుతుంది. అక్కడ వాళ్ళు పాటించే ఆచారాలు సాంప్రదాయాల వలన ఆమెలో కులభావం పెరుగుతుంది. దీనితో ఆమెకు తెలియకుండానే కులం వైపు మొగ్గుచూపుతుంది. ప్రతివిషయానికి భాస్కర్ తో గొడవకు దిగేందుకు సిద్దపడుతుంది. భాస్కర్ కు ఇతరులతో సంబంధం ఉన్నదని భావించి అనుమానిస్తుంది. తద్వారా ఇద్దరి మధ్య అగాధం మరింతగా పెరుగుతుంది. దీనికి తోడు తార విషయం తెలుసుకున్న అరుణ భాస్కర్ ను కులం తక్కువ వాళ్ళకు ఇలాంటి ఆలోచనలు వస్తాయని నిందిస్తుంది. అక్కడ ఉండలేక అతడిని వ్యతిరేకించి అత్తా మామల ఇంటివద్దనే ఉంటుది. భాస్కర్ తో విడాకులకు సిద్దపడుతుంది. దీనికోసం తప్పుడు సాక్ష్యాలు సృష్టించిన కేసులో ఓడిపోతుంది.

దీనితో అరుణలో అహం ఇంకా పెరుగుతుంది. కానీ అన్ని అనుకునట్టు జరుగవు. మానసికంగా కుంగిపోయిన అరుణకు మళ్ళీ గుండేనొప్పి రావడంతో ఉద్యోగం పోతుంది అప్పులు ఎక్కువవుతాయి. చివరకు అత్తమామలకు లోకువ కావడంతో అమల దగ్గర అప్పులు చేస్తుంది. అప్పుడు భాస్కర్ విలువ తెలిసి, అతడి దగ్గరికి వెళ్ళాలను కుంటుంది. కానీ అహం ఆమెకు అడ్డువస్తుంది. అరుణ పరిస్థితి తెలిసిన డాక్టర్ మళ్ళీ ప్రకృతి ఆశ్రమంలో చేర్చుకుంటారు. కానీ అరుణ మనస్సు అందుకు అంగీకరించదు. దానితో డాక్టర్ చేస్తున్న వైద్యం ఫలించదు. తను చేసిన తప్పును తెలుసుకుని అరుణ పశ్చాత్తాపంతో కుంగిపోతుంది. చివరగా భాస్కర్ రావడంతో తను చేసిన తప్పును ఒప్పుకుని బాధ పడుతూ అక్కడే కన్నుమూస్తుంది.

[58] బలిపీఠం:పుట–68:2008

సినిమాలో అరుణ గుండె జబ్బుతో చనిపోయే ముందు పుణ్య స్త్రీగా కన్నుమూయాలని భావించిన ఒక బ్రాహ్మణ యువ వితంతువు. తన కోరిక భాస్కర్ తీర్చడంతో ఆరోగ్యం బాగుపడి ఇద్దరు పిల్లలకు తల్లి అవుతుంది. ఇక భర్త వైపునుండి జరిగిన పరిణామాలవల్ల ఆమె కులంవైపు మొగ్గు చూపుతూ ఇతర కులాలను కించపరుస్తుంది. భాస్కర్ ను అవమానించి విడాకులు ఆశించి భంగపడుతుంది. చెప్పుడు మాటలువిని సంసారం నాశనం చేసుకుంటుంది. చివరకు అత్తచేత అవమానం పొంది భర్త గొప్పతనం తెలుసుకుని అతన్ని వెతుక్కుంటూ వచ్చి కాళ్ళపై పడి క్షమించమంటుంది. కులభావంతో రెచ్చిపోయే వారికి తన జీవితం ఒక గుణపాఠం కావాలని భావిస్తుంది. చివరగా కూతురు జ్యోతి, అల్లుడు గోపిని భాస్కర్ చేతిలో పెట్టి కన్నుమూస్తుంది.

అరుణ పాత్రనిర్మాణాన్ని పరిశీలించిన పుట్టుకతో ఎవరు పూర్తిగా మంచివారు కాదు, అలాగని పూర్తిగా చెడ్డవారు కూడా కాదు. పరిస్థితుల ప్రభావంవల్ల మనుషుల్లో మార్పు వస్తుంది అనడానికి నిదర్శనం. తనను పెళ్లి చేసుకోవని ఎవరు ముందుకురాని సమయంలో భాస్కర్ వచ్చినప్పుడు సంతోషిస్తుంది. కానీ అతడి కులం తెలిసి కొంత నొచ్చుకుంటుంది. భాస్కర్ మంచితనం ముందు ఏమి మాట్లాడలేక, గత్యంతరం లేక అతడినే పెళ్లి చేసుకుంటుంది. అనుమానం, అపార్థాలవల్ల, చివరకు కులభావం వలన జరిగిన నష్టాన్ని తెలుసుకున్న ఇల్లాలుగా కనబడుతుంది.

బలిపీఠం నవలలో కథానాయిక అరుణ. బ్రాహ్మణ వర్గానికి చెందిన యువ వితంతువు. చెప్పుడు మాటలు విని తన సంసారం నాశనం చేసుకున్న ఇల్లాలు. మొండిపట్టుతో ప్రతిచిన్న విషయానికి పంతం పట్టి నెగ్గాలనుకుంటుంది. తన కోరిక నెరవేర్చడానికి ఎవ్వరు ముందుకు రాని సమయంలో అనారోగ్యంతో బాధపడుతు చావుకుదగ్గరైన అరుణ తప్పనిసరి పరిస్థితుల్లో భాస్కర్ తో పెళ్ళికి ఒప్పుకుంటుంది

"*జీవితాన్నే నాకు అర్పించడానికి సంసిద్ధమైన మిమ్మల్ని భర్తగా పొందగలిగే అదృష్టం ఒక్కటే చాలు పునర్వివాహాన్ని వాంచించే నేను వర్ణాంతర వివాహాన్ని నిరసించడంలో అర్థంలేదు[59]*" అంటూ అప్పటి తన పరిస్థితిని వివరిస్తుంది. ఇలాంటి క్లిష్టమైన స్థితిలో కులం

[59] బలిపీఠం:పుట–73:2008

గురించి ఆలోచించక అదృష్టంగా భావించి భాస్కర్ తో పెళ్ళికి ఒప్పుకుంటుంది. అరుణ పాత్రచిత్రణ విషయంలో ఈ సన్నివేశం నవలకు సినిమాకు భిన్నంగా కనబడుతుంది. నవలలో భాస్కర్ పెళ్లి చేసుకోవడానికి ఒప్పుకుని ఆమెకు ప్రకృతి ఆశ్రమంలో వైద్యం చేయించి ఆరోగ్యం బాగుపడిన తరువాత పెళ్లి చేసుకుంటారు.

"ఎక్కడో అంతరాంతరాలలో తనకు ఆరోగ్యం చిక్కాలని, తిరిగి జీవించాలని, భాస్కర్ తో సుఖించాలని, అరుణ తనకు తెలియకుండానే కోరుకుంటున్నది[60]." ఆ తరువాత మాత్రమె భాస్కర్ తో పెళ్ళికి అరుణ ఒప్పుకుంటుంది. ఈ పెళ్లి అందరి సమక్షంలో జరుగుతుంది. దీనిని సినిమాలో చావు బతుకులమద్య ఆసుపత్రిలో ఉన్న అరుణను చూసిన భాస్కర్ ఆమె ఎక్కువ రోజులు బతకదని చేప్పడంతో ఆసుపత్రి లోనే పెళ్లి చేసుకుంటాడు. తరువాత ఆపరేషన్ ద్వారా అరుణ ఆరోగ్యం బాగుపడుతుంది.

భాస్కర్ తో అప్పటికే పెళ్లి జరిగింది కావున అతనితో కలిసి జీవితం కొనసాగించింది. నవలకు సినిమాకు అరుణ వైద్యం విషయంలో మార్పు చూడవచ్చు. అరుణకు ఒకసారి గుండె ఆపరేషన్ జరుగుతుంది దానితో మరోసారి ప్రకృతివైద్యం చేసి బతికిస్తారు. చివరగా భర్తకు దూరమైన అత్త జగదాంబ సూటిపోటి మాటలతో వేదిస్తుంది. తనుతప్పుచేశాననే భావన అరుణను కుంగదీస్తుంది. *"మీ కరుణతో ఆరోగ్యవంతు రాలినై సౌభాగ్యవతినై, తల్లినై నాకులగర్వంతో కన్నుగాని అహంకారంతో చివరికి మిమ్మల్నే వదులుకున్నాను[61]* అంటూ భాస్కర్ ను క్షమించమని వేడుకుంటుంది. చివరకు ప్రకృతి ఆశ్రమంలో కన్నుమూస్తుంది. ఇది నవలలో అరుణ పాత్రచిత్రణ జరిగినతీరు.

సినిమా విషయానికి వచ్చేసరికి ముగింపు భిన్నంగా కనబడుతుంది. అరుణ ఉద్యోగం పోవడంతో అత్త జగదాంబ వేదిస్తుంది. దానితో ఇక అక్కడ ఉండవద్దని భాస్కర్ వద్దకు అర్ధరాత్రి గాలివానలో పిల్లల్ని తీసుకుని సీతమ్మా ఇల్లు వెతుక్కుంటూ వెళ్ళి భాస్కర్ కాళ్ళపై

---

[60] బలిపీఠం:పుట–78:2008

[61] బలిపీఠం:పుట–252:2008

పడుతుంది. తన మరణం కులంతో విర్రవీగేవారికి గుణపాఠం కావాలని చెపుతూ గోపిని, జ్యోతిని భాస్కర్ చేతిలో పెట్టి కన్నుమూస్తుంది.

నవలలో అరుణ కులాంతర వివాహలపై తన అభిప్రాయం సరిగా చెప్పలేక పోయారు. కానీ సినిమాలో అత్తా జగదాంబ విషయంలో కులప్రస్తావన వచ్చినపుడు భాస్కర్ నుండి డబ్బు తీసుకున్నప్పుడు, జ్యోతి పుట్టినప్పుడు, గుర్తుకు రాని కులం ఇప్పుడెందుకు అంటూ అత్తను నిలదీస్తుంది. సీతమ్మా అరుణకు చేసిన సేవలు చూస్తూ, వారి మంచితనం ముందు ఓడిపోయానని ఒప్పుకుంటుంది. అపార్థాలు చేసుకునే వారికి, కులంతో విర్రవీగే వారు తనను చూసి మారాలంటుంది.

ఇలా నవలలో కంటే సినిమాలో పాత్రచిత్రణ విషయంలో కొంత ముందు చూపుతో ఆలోచించిన దర్శకుడు కులాంతర వివాహాలను సమర్థించే విధంగా అరుణ పాత్ర చిత్రణ చేశారు. సినిమాలో దర్శకుడు చివరకు అరుణ పాత్రపై ప్రేక్షకులు సానుభూతి కలిగేటట్లు చేశారు. ఇలా ఈ పాత్ర విషయంలో జరిగిన మార్పులను మరికొన్నిటిని సినిమాలో గుర్తించే అవకాశం ఉన్నది.

3.4.3. తార

జీవితంలోనే పెళ్లి వద్దనుకునే భాస్కర్ తారను పెళ్లి చేసుకోవాలి అనేవిధంగా మార్చింది. భాస్కర్ కులానికి చెందిన అందమైన అమ్మాయి. చదువుకున్న వివేకవంతురాలు. పరిస్థితులకు తగ్గట్టు నడుచుకునే స్వభావం కలది. భాస్కర్ ను ప్రేమించి, పెళ్లి చేసుకోవాలనుకుంటుంది. కానీ భాస్కర్ కు మరొకరితో పెళ్లి కావడంతో, మనస్సు మార్చుకొని మోహన్ రావును పెళ్లి చేసుకుంటుంది. ప్రమాదంలో భర్తను కోల్పోతుంది. కరుణ సమాజంలోని అనాదలకు సేవ చేస్తూకాలం వెల్లదీస్తుంది. అరుణ చివరి చూపులకోసం ఎదురు చూస్తున్నదని తెలిసిన తార, భాస్కర్ తోపాటు ఆమెను చూడటానికి వస్తుంది. అరుణ మరణం తరువాత భాస్కర్ చెయ్యి పట్టుకుని చితి నుండి దూరంగా తీసుకుపోతుంది.

సినిమాలో తారభాస్కర్ ను ప్రేమిస్తుంది అతడినే పెళ్లి చేసుకోవాలని భావిస్తుంది. కానీ కాలం కలసి రాకపోవడంతో మోహన్ రావును పెళ్లి చేసుకుంటుంది. అరుణ ఇంటికి వెళ్ళినప్పుడు తారను అవమానించి పంపుతుంది. అయినా ఓపికతో భాస్కర్ మంచితనం ముందు ఏమి అనకుండా సర్దుకుపోతుంది. నిరంతరం భాస్కర్ మంచితనాన్ని కోరుకునే స్నేహితురాలిగా మిగిలిపోతుంది.

నవలలో తార పాత్ర చిత్రచిత్రణ జరిగినంతగా సినిమాలో చూపించలేదు. తార జీవితం బాల్యం, బర్మయుద్ధం. భాస్కర్ తో జరిగిన పరిచయం, ఆమె ప్రేమ వ్యవహారం, తార భర్తను కోల్పోవడం, చివరగా భాస్కర్ చెయ్యి పట్టుకుని నడిపించుకు పోవడం మొదలగునవి సినిమాలో తొలగించారు. తార అందమైన తెలివిగల యువతి. పెళ్లి చేసుకోను అని భావించిన భాస్కర్ ను తారతో పరిచయం ఏర్పడగానే ఆమెనే పెళ్లి చేసుకోవాలి అని అలోచించేటట్లు చేసుకోగలిగింది.

నవలలో *"భాస్కర్ కు ఎదో చెప్పాలని మనస్సు తహతహ లాడుతున్నా ఒక్క మాట కూడా మాట్లాడలేనట్టు మౌనంగా ఉండిపోయింది*[62]*"* దీనికి భిన్నంగా సినిమాలో భాస్కర్ హైదరాబాద్ వెల్లుతున్నాడని తెలియడంతో తన ప్రేమను ఉత్తరం ద్వారా అతని ముందుంచుతుంది. కాని నవలలో ఎక్కడ తార భాస్కర్ కు ముందుగా ప్రేమను వ్యక్త పరుస్తూ లేఖ రాసిన సందర్భాలు లేవు. తార సినిమాలో ముందే తను ప్రేమను వ్యక్త పరిచినట్లు చూపించడం ద్వారా భాస్కర్ కంటే తారే తొందర పడినట్లు తెలుస్తుంది.

"తారతో హైదరాబాద్ వెళ్లి నీకో ముఖ్యమైన ఉత్తరం రాస్తాను తార[63]*"* అంటాడు. ఈ మాటలను సినిమాలో తార మాటలుగా కనిపిస్తాయి. ఇది నవలకు, సినిమాకు తార పాత్రచిత్రణలో జరిగిన మార్పు. తార భాస్కర్ ను వదులుకున్నందుకు బాధపడుతూ తిరిగి భాస్కర్ కు ఉత్తరం రాస్తుంది.

---

[62] బలిపీఠం:పుట–66:2008

[63] బలిపీఠం:పుట–66:2008

"భాస్కర్ నాకోసం నిన్నుమించిన వరుడు రావచ్చు నిజమే కాని, భూదేవి నిండైన ప్రకాశాన్ని పొందగలిగేది ఒక్క భాస్కరుని నుంచే. నీ పవిత్రమైన ఆశయాలకు అడ్డువస్తానని ఎన్నడు భావించకు[64]" అంటూ భాస్కర్ ఆశయాలను గౌరవిస్తుంది. నవలలో తార పెళ్లి చేసుకొని భర్తను ప్రమాదంలో కోల్పోతుంది. దీనిని సినిమాలో పూర్తిగా వదిలిపెట్టారు. ఇలా నవలలో తార పాత్రచిత్రణ జరిగిందని చెప్పవచ్చు. అరుణ చనిపోయే ముందు ప్రకృతి ఆశ్రమంలో ఉన్న ఆమెను చూడటానికి భాస్కర్ తో పాటు తార వెళ్ళుతుంది.

*"తనను తాను మరిచి చేష్టలు దక్కి శూన్యంలోకి చూస్తూ నిలబడి ఉన్న భాస్కర్ చేయి చేతిలోకి తీసుకుని అనురాగ హృదయంతో అతన్ని చితికి దూరంగా నడిపించుకు పోయింది.[65]*అని నవల ముగించారు.

భాస్కర్ ను ప్రేమించి పెళ్లి చెసుకొలెక పొయిన తార చివరకు అరుణ చనిపోవడంతో, అతడి చెయ్యి పట్టుకుని నడిపించుకు పోతుంది. భాస్కర్ ప్రేమ తారతో ప్రారంభమై అరుణతో పెళ్ళి జరిగి, చివరకు ఆమె మరణం తరువాత తారతో కలిసి నడవబోతున్నారు అనే విధంగా నవలలో తార పాత్రచిత్రణ జరిగింది. సినిమా విషయానికి వచ్చేసరికి తార పాత్ర సినిమా ముగింపు వరకు కొనసాగ లేదు. ఆమెకు పెళ్లి మరొకరితో జరిగిన తరువాత భాస్కర్ గురించి అలోచించడం మానుకుంది. తార భర్తను కోల్పోవడం సినిమాలో మనకు కనిపించదు. ఈ పాత్రను పొడగించకుండా అరుణ పాత్రతో ముగింపును ఇచ్చే ప్రయత్నం చేశారు.

నవల ముగింపులో తారను చూపించారు కానీ కులాంతర వివాహలపై రచయిత తన అభిప్రాయం చెప్పలేదని తెలుస్తుంది. తార భాస్కర్ కలసిపోతున్నారని మాత్రమే చూపించే ప్రయత్నం నవలలో జరిగింది. దర్శకుడు తార విషయంలో ఈమెను భాస్కర్ ప్రేయసిగా, మంచి స్నేహితురాలిగా చూపించే ప్రయత్నం చేశారు. భాస్కర్ కు తానె ప్రేమలేఖ రాయడం, సినిమాలో దర్శకుడు తార పాత్రచిత్రణలో చేసిన మార్పులుగా చూడవచ్చు. ఇలాంటి మార్పులు సినిమాలో మరిన్ని గుర్తించే అవకాశం ఉంది.

---

[64] బలిపీఠం:పుట–77:2008

[65] బలిపీఠం:పుట–256:2008

3.4.4. అమల

అమల అభ్యుదయ భావాలు కలిగిన బ్రాహ్మణ వర్గానికి చెందిన చదువుకున్న యువతి. సమస్యను అర్థం చేసుకుని దానిని పరిష్కరించి నడుచుకోగలదు. అరుణకు చెల్లెలు అవుతుంది. పరిస్థితులకు తగ్గట్టు నడుచుకోవాలని భావించే దృఢ నిర్ణయం కలది. అరుణ ను భాస్కర్ పెళ్లి చేసుకున్నాడని తెలిసి వారిని అభినందిస్తుంది. కులాల ఉచ్చులో పడకుండా అందరిని కులుపుకొని పోవాలని భావించే మనస్తత్వం ఉన్న మహిళగా అమల పాత్ర నిర్మాణం గావించబడింది. ఒక విధంగా చెప్పాలంటే అరుణకు భిన్నమైన పాత్రగా గోచరిస్తుంది. భాస్కర్ సహాయంతో చదువు పూర్తి చేస్తుంది. అరుణ భాస్కర్ కు దూరంగా ఉంటుందని తెలిసి విచారిస్తుంది. అరుణ తనను అవమానించిన సహిస్తుంది. అరుణ చేస్తున్న తప్పును ఆమెకు గుర్తుకు వచ్చేల చేస్తుంది. భాస్కర్ సహాయంతో జేమ్స్ ను ప్రేమించి పెళ్లి చేసుకుంటుంది. జేమ్స్ ఇంటిలో అందరితో కలిసిపోయి సొంత మనిషిలా మారిపోతుంది. అవసరమైతే వారి కోసం అమల అలవాట్లను మార్చుకునేందుకు సిద్దపడుతుంది.

అరుణ భాస్కర్ నుండి విడిపోవడం చూసిన అమల, పిల్లల విషయాలు అన్ని భాస్కర్ కు ఉత్తరాల ద్వారా ఎప్పటికప్పుడు వివరిస్తుంది. అరుణ అవసరాలను గుర్తించి భాస్కర్ పంపిన డబ్బును ఆమెకు తెలియకుండా అమల డబ్బుగా అందజేస్తుంది. భాస్కర్ తన పిల్లలను చూడాల్సి వచ్చినప్పుడు అమల ద్వారా పిల్లలను చూసివచ్చేవాడు. భాస్కర్ కు ఆరోగ్యం బాగులేనప్పుడు అతడి బాగోగులు చూస్తుంది. చివరగా అరుణ చావు బతుకుల మధ్య ఉన్నప్పుడు ఆమె పిల్లలను తన పిల్లలుగా భావించి వారి ఆలనా పాలనా చూసుకుంటుంది. అన్నివిధాల భర్తకు తగిన భార్యగా, మంచి గృహిణిగా అమల పాత్రను మలిచారు. ఈ పాత్ర ద్వారా అమల జీవితంలో ఉన్న ఒడిదొడుకులను గుర్తించి, అందరితో కలిసిపోతూ సంసారాన్ని ఆనందంగా చేసుకుంటుంది.

అభ్యుదయ భావాలు కలిగిన అమల జేమ్స్ ను పెళ్లి చేసుకోవాలను కున్నప్పుడు కులం వలన కలిగే పరిణామాలను, అన్నిటిని ఎదుర్కోవడానికి సిద్దపడి వివాహం చేసుకుంటుంది.

కులం కట్టుబాట్లకు ఆమె ప్రేమను బలిపీఠంపై ఎక్కించలేదు. ఆత్మస్థైర్యం కలిగిన అమలగా పాత్రను మలిచారు. అరుణకు వచ్చిన సమస్యలు అమలకు కూడా వచ్చాయి. వాటిని పరిష్కరించడంలో అరుణ సఫలీకృతం కాలేదు. ఈవిషయంలో అమల విజయం సాధించింది. అరుణ లాగే అమల కూడా కులాంతర, మతాంతర వివాహం చేసుకుంది. జేమ్స్ ఇంట్లో వారు ఇష్టంగా తినే ఆహారాన్ని అమల వారికి వండి వడ్డిస్తుంది. ఈ పని అరుణ చేయలేదు. అంతటితో ఆగకుండా వారిని అసహ్యించుకుంది. ఇక్కడ అమల నిండైన మానవత్వం ఉన్న మహిళగా కనబడుతుంది.

సినిమాలో అమల అరుణను భాస్కర్ పెళ్లి చేసుకున్నాడని తెలిసి అతన్ని అభినందిస్తుంది. తనుకూడా కులాంతర వివాహం చేసుకోవాలను కుంటుంది. క్రిస్టియన్ మతానికి చెందిన జేమ్స్ ను భాస్కర్ సహాయంతో పెళ్లి చేసుకుంటుంది. అరుణ భాస్కర్ ను తప్పుగా అర్థం చేసుకుని దూరంగా ఉంటుందని తెలిసి బాధ పడుతుంది. అరుణ తనపై తప్పుగా ప్రచారం చేసిన ఓర్పుతో సహిస్తుంది. కష్టాల్లో ఉన్న అరుణను ఓదార్చుతుంది. మనసుకు నచ్చిన జేమ్స్ ను పెళ్లి చేసుకుని జీవితాంతం సుఖంగా ఉంటుంది.

బలిపీఠం నవలలో రెండు జంటల మధ్య జరిగిన కులాంతర, మతాంతర వివాహాలను పాఠకులకు విశ్లేషిస్తూ ఈ వివాహాలు ఎందుకు విఫలం అవుతున్నాయి అనేది పాఠకులకు వదిలేశారు. ఈ సమస్యకు పరిష్కారం అమల పాత్ర ద్వారా చూపించే ప్రయత్నం చేశారు. అరుణ భర్తతో విడిపోయిన కారణాలను అమల పాత్రకు వర్తింపజేసి, ఆపాత్రను మలిచారు. అమల కూడా బ్రాహ్మణ వర్గానికి చెందినది. ఈమె క్రిస్టియన్ మతానికి చెందిన జేమ్స్ ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. అనంతరం వారి కుటుంబంలో ఎదురయ్యే సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకుంది. జేమ్స్ కుటుంబంలో ఆహారపు అలవాట్లలో అభిప్రాయ భేదాలు రావడంతో వాటిని సానుకూలంగా అర్థం చేసుకుని వారితో కలసిపోతుంది. అరుణ తనని నిందించిన భాస్కర్ మంచితనం వలన భాస్కర్ పంపిన డబ్బు అరుణకు తెలియకుండా ఆమెకు ఇస్తూ, మానసికంగా ఆనందంగా ఉండేందుకు తోడ్పాటు అందిస్తుంది. అరుణ పరిస్థితిని ఎప్పటికప్పుడు ఉత్తరాల ద్వారా భాస్కర్ కు తెలియజేస్తుంది.

అమల పాత్ర చిత్రణలో నవలకు సినిమాకు ప్రధానమైన మార్పులు చూసినట్లయితే ఈమె అరుణ పెద్దనాన్న కూతురు. అరుణకు భిన్నమైన పాత్రగా కనబడుతుంది. అమల జీవితంలోని కొన్ని సంఘటనలను సినిమాలో తొలగించి పాత్రను తగ్గించే ప్రయత్నం దర్శకుడు సినిమాలో చేశారు. నవలలో జేమ్స్ కంపనిలో పనిచేసినట్లు చూపించారు. జేమ్స్ ను పరిచయం చేసేవరకు భాస్కర్ కు జేమ్స్ తెలియదు. సినిమా ప్రారంభంలోనే అమల అవసరం లేకుండానే జేమ్స్ భాస్కర్ పరిచయమైనట్లు చూపించారు. భాస్కర్ పిల్లలను చూడవలసి వచ్చినపుడు అమలదగ్గరికి తెచ్చుకుని చూసినట్లు నవలలో చిత్రీకరించారు సినిమాలో ఇది కనిపించదు.

అరుణకు మాదిరిగానే అమల ఆడపడుచు పురుడుకు ఇంటికి వచ్చినపుడు, ఆమెను మర్యాదగా సాగనంపుతుంది. అరుణకు డబ్బులు చాలా అవసరం ఉండి, చేతి గడియారం తాకట్టు పెట్టడానికి వచ్చినప్పుడు అమల వద్దని డబ్బులు ఇచ్చి అరుణను పంపుతుంది. ఇలా సినిమాలో చిత్రీకరణ చేశారు. కానీ మూలంలో కేవలం డబ్బులు మాత్రమే ఇస్తుంది. అమల జేమ్స్ ఇంట్లో కోడిగుడ్లు ఫ్రై చేసిన సందర్భాన్ని సినిమాలో ఫిష్ ఫ్రై చేసినట్లు చూపించారు.

చివరగా అరుణకు ప్రకృతి ఆశ్రమంలో వైద్యం జరుగుతున్నపుడు పిల్లలు ఇద్దరు అమల దగ్గర ఉంటారు. దీన్ని సినిమాలో పూర్తిగా వదిలేశారు. అరుణ మరణించినప్పుడు అమల నిండుగర్భిని. సినిమా విషయంలో అరుణ చనిపోయినప్పుడు అక్కడ అమల లేదు. సీతమ్మ ఇంటిలో అరుణ చనిపోపాయింది. ఇలాంటి మార్పులు సినిమాలో మరిన్నిటిని చూసే అవకాశం ఉంది. ప్రేమించి పెళ్లి చేసుకుని భర్తను, ఇంటివారిని అర్థం చేసుకుని సమస్యలు రాకుండా నడుచుకున్న ఇల్లాలుగా నవల, సినిమా రెండిటిలోనూ పాత్ర ఔచిత్యాన్ని దెబ్బతినకుండా ప్రదర్శించారు. అమల పాత్ర ద్వారా సమస్యలు అనేవి కులాలను బట్టి కాకుండా అర్థం చేసుకోక పోవడంవల్ల వస్తాయని ఇరువురు రచయిత, దర్శకుడు చూపించడానికి ఈపాత్రచిత్రణ చేశారు. అమల పెళ్లి తరువాత కూడా తన ఆచారాలు, సంప్రదాయాలు, కట్టుబాట్లు కొనసాగిస్తుంది. భర్త కోసం వాటిని వదులు కునెందుకు సిద్ధపడుతుంది.

అమల పాత్ర చిత్రణ చేసి ఉండక పోతే కులాంతర, మతాంతర సమస్యను మరోక కోణంలో చూసే అవకాశం కలిగేది. అమల పాత్ర ద్వారా అర్థం చేసుకోక పోవడం ద్వారా మాత్రమే సంసారాలు నరకంగా మారుతున్నాయి. అని ఈపాత్ర ద్వారా పాఠకులకు చెప్పే ప్రయత్నం చేశారు. పెళ్లి విషయంలో కులం అనేది సమస్య కాదు అని చెప్పేందుకు ఈ పాత్రను సృష్టించారు.

3.4.5. జేమ్స్

జేమ్స్ క్రిస్టియన్ మతానికి చెందిన గెజిటెడ్ ఆఫీసర్. అతని ఆఫీసులోనే పనిచేస్తున్న అమలను ప్రేమిస్తాడు. ఈ పాత్రను రచయిత మాటల్లో *“జేమ్స్ సన్నగా బక్కపలచగా ఒక గెజిటెడ్ ఆఫీసరంటే నమ్మలేనంత అమాయకంగా పసితనంగా ఉన్నాడు. చలిస్తున్న ఆ కళ్ళను చూస్తుంటే చురుకైన వాడేనన్న భావం కలిగింది[66]”* అనడంతో పాత్ర భౌతిక నిర్మాణాన్ని ఊహించుకోవచ్చు. జేమ్స్ క్రిస్టియన్ మతానికి చెందినవాడైన ఇతర మతాలను అభిమానించే వాడు. మతవిషయంలో పంతాలు, పట్టింపులు లేనివాడు. అమల అనే బ్రాహ్మణ వర్గానికి చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నా, ఆమె అభిప్రాయాలను గౌరవించేవాడు. ఈమె అత్తగారింట్లో పూజలు వ్రతాలు, శ్రావణ శుక్రవారం జరుపుకోవడం ఇందుకు నిదర్శనం.

భాస్కర్ ను అన్నగా భావించాడు. అమలను పెళ్లి చేసుకునే విషయమై ముందుగా భాస్కర్ కు చెప్పి అతని అభిమానం చొరగొంటాడు. పెళ్లి విషయంలో స్పష్టమైన అవగాహన ఉన్నవాడు. *“మేము ఏదో ఆశయాల కోసం గానీ, ఆదర్శాల కోసం గానీ, ఈ వివాహనికి తలపెట్టుకోలేదు. మా ఇద్దరికీ ఒకరంటే ఒకరికి ఇష్టం అంతే[67]”* అని అమలను ఎందుకు పెళ్లి చేసుకుంటున్నాడో భాస్కర్ కు విన్నవించాడు. జేమ్స్ ఆదర్శాల కోసం కాకుండా అమలను అర్థం చేసుకొని, ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. జేమ్స్ ను అమల అర్థం చేసుకుని వారి ఇంటి పరిస్థితులకు తగ్గట్టు మలచుకుంది. అమలను కూడా ఇతను స్వంత విషయాల్లో బలవంత పెట్టినట్లు కనబడదు. రచయిత ఇలా జేమ్స్ పాత్రను మలిచారు. ఈ జంట ద్వారా వివాహాలు,

---

[66] బలిపీఠం:పుట–216:2008

[67] పైదే: పుట–.217:2008

విడాకులు అనేది కులం, మతం వలన విడిపోవడం అనడం కంటే, ఒకరినొకరు సరిగా అర్థం చేసుకోలేక విడిపోతున్నారని ఈ పాత్రల ద్వారా చూపించే ప్రయత్నం చేశారు.

సినిమా జేమ్స్ పాత్రను కొంత హాస్య కోణంలో చిత్రించే ప్రయత్నం చేశారు. ఇతను క్రిస్టియన్ మతానికి చెందిన, ఇతర మతాల వారిని అభిమానించే స్వభావం కలవాడు. అరుణ ను భాస్కర్ పెళ్లి చేసుకున్నాడని తెలిసి వారిని అభినందిస్తాడు. అమలను ప్రేమించి పెళ్ళిచేసు కుంటాడు. తన అభిరుచుల విషయంలో భార్యను కష్ట పెట్టలేక ఇంట్లో మాంసం తినడం మానుకుంటాడు. అమలను పెళ్ళిచేసుకున్న తరువాత ఆమెను వ్యక్తిగత విషయాల్లో ఇబ్బందికి పెట్టక, భార్య మనస్సు అర్థం చేసుకున్న భర్తగా కనిపిస్తాడు.

జేమ్స్ పాత్రచిత్రణ విషయంలో నవలలో జరిగినంత విస్తృతంగా సినిమాలో కనిపించదు క్లుప్తంగా చలాకీగా చూపించే ప్రయత్నం చేశారు. ఈ పాత్రలో నవల నుండి సినిమాగా మారిన క్రమంలో చెప్పుకోదగ్గ మార్పుల్లో ఇతడిని హాస్య పాత్రగా చిత్రించే ప్రయత్నం చేశారని చెప్పవచ్చు. సినిమాలో భాస్కర్ అరుణను పెళ్లి చేసుకున్నాడని తెలిసినప్పుడు అతడిని అభినందిచెప్పుడు జేమ్స్ భాస్కర మధ్య జరిగిన సంభాషణలు అతడిని హాస్య కోణంలో చూపించే ప్రయత్నం చేశారు. మరొక సందర్భంలో అమలను పెళ్లి చేసుకున్న తరువాత ఆమె తనకు ఇష్టమైన మాంసాన్ని ఇంట్లో తినడం మానుకునే ప్రయత్నం చేస్తాడు. తన చెల్లెల్లి పుట్టిన రోజు వేడుకలకు వచ్చినప్పుడు, కోర్టులో అరుణ అమలకు భాస్కర్ కు అక్రమ సంబంధం అంటగట్టినప్పుడు అరుణ ప్రవర్తన చూసి కాస్త నొచ్చుకున్న, భాస్కర్ మంచితనం ముందు మౌనంగా ఉండిపోతాడు. ఇలా స్వల్పమైన మార్పులు తప్పితే పాత్రచిత్రణలో పెద్దగా మార్పులు జేమ్స్ విషయంలో జరగలేదని భావించవచ్చు.

3.4.6. మహర్షి

కరుణ సమాజానికి పెద్దదిక్కు. చిన్నప్పటి నుండి భాస్కర్ ను చూసి సంస్కర్తగా మలచినవాడు. అతడి చురుకుతనం చూసి ప్రశంషించేవాడు. భాస్కర్ ప్రయోజకుడు కావడానికి తోడ్పడిన వ్యక్తి. కమ్యూనిస్టు భావాలతో తిరుగుతున్న భాస్కర్ మనస్సు మార్చి

కరుణ సమాజానికి సేవచేయమని భోదిస్తాడు. పెళ్లి చేసుకోను అని భావించిన భాస్కర్ ను పెళ్లి చేసుకునేల ఆలోచింప చేసినవాడు. అరుణ భాస్కర్ పెళ్లిని దగ్గరుండి జరిపిస్తాడు. చివరగా అరుణ భాస్కర్ మధ్య అగాధం ఏర్పడినప్పుడు పూడ్చడానికి ప్రయత్నిస్తాడు. కష్టాలు వచ్చినపుడు ధైర్యం చెపుతూ వెన్నుతట్టి ప్రోత్సహించేవాడు.

సినిమాలో మహర్షి భాస్కర్ అభివృద్ధిని కాంక్షించి ముందుకు నడిపించేవాడు. కరుణ సమాజానికి పెద్ద దిక్కు. భాస్కర్ అరుణను పెళ్లి చేసుకున్నాడని తెలిసి సంతోషిస్తాడు. చివరగా భాస్కర్ నుండి అరుణ విడిపోయిందని తెలిసి విచారిస్తూ అతడిలో ధైర్యం నింపుతాడు. భాస్కర్ కు సమాజ పరిస్థితులను ఉత్తరాల ద్వారా చేరవేస్తాడు.

మహర్షి కరుణ సమాజంలో ప్రధానమైనవాడు చిన్నవాళ్ళు స్వామిజీ అని పిలుస్తారు. ఈపాత్ర విషయంలో కూడా చాలా సంఘటనలను తొలగించారు. *"ఒంటరి తనం వల్ల జీవితానికి పరిపూర్ణత కలగదు. స్త్రీ పురుష సాంగత్యంతోనే అది సిద్ధిస్తుంది. ప్రకృతి నిర్దేశించిన విధంగా శారీరకంగా, మానసికంగా, ఒంటరి తనాన్ని దూరం చేసుకొని జీవితాన్ని అన్ని కోణాల నుండి అనుభవించిన నాడే జీవితమంటే ఏమిటో నీకు అర్థమవుతుంది*[68] అనిపెళ్లి గురించిన అవసరాన్ని భాస్కర్ కు వివరిస్తాడు. అతడి మంచితనం, పనితనం చూసి సమాజ కార్యదర్శి బాధ్యతలు అప్పగిస్తాడు. భాస్కర్ కమ్యూనిస్టు భావాలతో తిరుగుతున్నాడని తెలిసిన మహర్షి అతడిని సక్రమ మార్గంలో పెట్టాలని

"భాస్కర్ అమూల్యమైన కాలాన్ని వృధా చేస్తున్నావు నువ్వు, రాజకీయలు, అధికారాలు, పరిపాలనలు అనేది నీవంటి వారికి కాదు. అన్యాయాలతో, అక్రమాలతో, మోసాలతో, కుట్రలతో సాగిపోయేదారి అది[69]" అంటూ స్వామీజీ భాస్కర్ కమ్యూనిస్టు భావాల వైపు వెళ్ళకుండా అడ్డుకుంటాడు. తద్వారా అతడు సమాజానికి సేవ చేయడానికి అవకాశం కలిగింది. దానివల్ల భాస్కర్ ఆలోచనలు సంస్కరణ వైపు వెళ్లి అతడు సంస్కర్త

---

[68] బలిపీఠం:పుట–29:2008

[69] పైదే:పుట–21:2008

కాగలిగాడు. ఇదంతా నవలలో మహర్షి పాత్రచిత్రణలో జరిగింది. దీనిని సినిమాలో వదిలిపెట్టారు. పెళ్లి పైకూడా మహర్షి భాస్కర్ ను పెళ్లి చేసుకో అని మాత్రమే చెప్పుతాడు.

భాస్కర్ సంస్కర్తగా మారడానికి మహర్షి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయపడిన వాడు. ఈ పాత్ర నవలలో బలమైనది సినిమాలో మహర్షిని విస్తృతంగా చూపించే అవకాశం లేకుండా పోయింది. మహర్షి, భాస్కర్ ను మందలించక పోతే, సంస్కర్తగా మారే అవకాశం లేదు. అరుణకు భాస్కర్ కు దగ్గర ఉండి పెళ్లి జరిపిస్తాడు. వారి మధ్య అగాధం పెరిగినప్పుడు దానిని పూరించడానికి అరుణ దగ్గరకు వచ్చిన మహర్షికి చేదు అనుభవం ఎదురౌతుంది. దీనితో మహర్షి భాస్కర్ పై సానుభూతి వ్యక్తం చేస్తాడు. ఇదంతా నవలలో ఉంది. దీనిని సినిమా దర్శకుడు పూర్తిగా మార్చి చూపించారు. భాస్కర్ పెళ్లి చేసుకున్నపుడు మహర్షి అక్కడ లేడు. అరుణ భాస్కర్ విడిపోయేటప్పుడు కూడా మహర్షి వెళ్లి అరుణతో మాట్లాడిన సందర్భం లేదు. మహర్షికి భాస్కర్ ఉత్తరం ద్వారా మాత్రమే తన పెళ్లి గురించి, దనంతర పరిణామలను సినిమాలో చిత్రీకరణ జరిగింది. మహర్షి పాత్ర ను తగ్గించి సినిమాలో చూపించారు. ఈ విధంగా మహర్షి పాత్ర చిత్రణలో మార్పులు చోటుచేసుకున్నాయి.

3.4.7. డాక్టర్ రాధపతి

నవలలో డాక్టర్ రాధపతి భాస్కర్ చిన్ననాటి మిత్రుడు ప్రకృతి వైద్యుడు. అరుణకు వైద్యం చేసి ఆమెను బతికించినవారు. భాస్కర్ కోరిక మేరకు అరుణకు ఆపరేషన్ ద్వారా నయం కానీ జబ్బును ప్రకృతి వైద్యం ద్వారా బాగుచేస్తాడు. ఆమె ఆరోగ్యం బాగుచేయడమే కాకుండా అరుణ, భాస్కర్ అభిప్రాయం మేరకు దగ్గరుండి వివాహం జరిపిస్తాడు. చివరకు అరుణ భాస్కర్ విడిపోతున్నారని తెలిసి, అరుణతో మాట్లాడుతాడు. ప్రయోజనం లేక పోవడంతో బాధపడుతాడు. చివరకు అరుణకు గుండేనొప్పి రావడంతో ఆమెకు తెలియకుండా భాస్కర్ కోరిక మేరకు వైద్యం చేస్తాడు. కానీ ప్రయోజనం ఉండదు.

సినిమాలో డాక్టర్ రాధపతి గుండెనొప్పితో బాధపడుతూ పుణ్య స్త్రీగా మరణించాలనే ఆలోచనతో ఆసుపత్రిలో ఉన్న బ్రాహ్మణ వితంతువు కోరిక మేరకు భాస్కర్ తో మాట్లాడి ఇద్దరి

అంగీకారంతో పెళ్లి జరిపిస్తాడు. అనంతరం ఆపరేషన్ చేసి అరుణను బతికిస్తాడు. అరుణకు దగ్గరి బంధువు ఆమె ఆరోగ్యం బాగుపడ్డాక ఉద్యోగం కూడా ఇప్పిస్తాడు. భాస్కర్ ఆశయాన్ని అభినందిస్తాడు. ఇద్దరు విడిపోతుంటే అరుణ ప్రవర్తనను మార్చుకుని భాస్కర్ తో కలసి జీవించమంటాడు. వైద్యుడిగా కాకుండా మానవతా వాదిగా అరుణకు సహాయం చేస్తాడు.

బలిపీఠం నవలలోను, సినిమాలోనూ అరుణకు వైద్యం చేసిన సహృదయుడు. ఈ పాత్రను సినిమాలో కొంత మార్చి చూపించారు. నవలలో డాక్టర్, భాస్కర్ బాల్య మిత్రుడు, ప్రకృతి వైద్యుడు. అరుణకు ఆపరేషన్ ద్వారా బాగుపడని గుండె జబ్బును ప్రకృతి వైద్యం చేసి ఆమెను మాములు మనిషిగా మార్చుతాడు.

"ప్రతి ఉదయం, సాయంత్రం గుండెల పైన కడుపు మీద మట్టి పట్టీలతో కొన్ని గంటలు ఉండి తొట్టి స్నానం చేయాలి. క్రమంగా ఉడికిన కూరలతో టమటతో నారింజ వంటి పళ్ళ రసాలతో తేలికైన ఆహారం పెంచుకుంటూ రావాలి. నగ్న శరీరానికి ఆర్ద్ర ఆకులు చుట్టుకొని సూర్యకిరణాల వేడితో చెమటలు పట్టించుకోని చన్నీటి స్నానం చేయాలి[70] ఇలా అరుణకు ప్రకృతి వైద్యం చేస్తాడు. దీనిని సినిమాలో *"శ్రీదేవి ఆపరేషన్ కు ఏర్పాటు చెయ్. కంగ్రాచ్యులేషన్స్ మిస్టర్ భాస్కర్, ఆమెకు ప్రమాదం తప్పింది. మీచల్లని చేతితో తాళికట్టి పోయే ప్రాణికి కొత్త జీవితాన్ని ప్రసాదించారు"*

అంటూ భాస్కర్ ను అభినందిస్తాడు. సినిమాలో భాస్కర్ తాళికట్టిన వెంటనే గుండేనొప్పి రావడంతో ఆపరేషన్ చేసి అరుణను బతికిస్తాడు. నవల, సినిమా రెండింటిలోను డాక్టర్ అరుణకు వైద్యం చేసి బతికిస్తాడు. కానీ వైద్యం చేసిన తీరులో మార్పు చూపించారు. నవలలో ఒకసారి ఆపరేషన్ చేయడంతో, మరోసారి ప్రకృతి వైద్యం చేసి ఆమె గుండె గట్టిపడేల వైద్యం చేస్తాడు. దీనిని సినిమాలో డాక్టర్ ఆపరేషన్ చేయడం ద్వారా ఆమె బతికినట్లు చూపించారు. నవలలో రామనాధం ద్వారా అరుణ భాస్కర్ కు పరిచయం అవుతుంది. తరువాత భాస్కర్ స్వయంగా ప్రకృతి వైద్యుడు దగ్గరికి తీసుకు వెల్లుతాడు.

---

[70] బలిపీఠం:పుట–78:2008

"భాస్కర్ అరుణ గురించి ప్రకృతి డాక్టర్ రాధాపతితో మాట్లాడాడు. డాక్టర్ రెండు నెలలపైన ఆశ్రమంలోనే వుండి వైద్యం చేయించుకోవలసి ఉంటుంది. ఇప్పట్లో నేనేమి చెప్పలేను[71]" దీనిని సినిమాలో, డాక్టర్ అరుణతో, భాస్కర్ ను తీసుకువస్తూ *"బొద్దు లేవద్దమ్మ. వీరేనమ్మా నేచెప్పిన భాస్కర్ రావు గారు. ఆ మీరిద్దరూ మాట్లాడుతూ ఉండండి నేను అలా వార్డులోనికి వెళ్లివస్తాను"* అని ఒకరి నొకరికి పరిచయం చేస్తూ అక్కడి నుండి వెళ్ళడం సినిమాలో చూడవచ్చు. ఇది నవలలో లేదు కేవలం సినిమాకు పరిమితం. ఇద్దరిని పరిచయం చేసింది రామనాధం. కాని సినిమాలో డాక్టర్ చేసినట్లు పాత్రచిత్రణ చేశారు. నవలలో, సినిమాలో, డాక్టర్ లేకపోతె అరుణ, భాస్కర్ ఇరువురికి పెళ్లి జరిగే అవకాశం లేదు. ఇద్దరికీ పెళ్లి చేయడంలో కీలక పాత్ర పోషిస్తాడు. చివరగా భాస్కర్ తో అరుణ సరిగా ఉండటం లేదని తెలిసిన అమెతో మాట్లాడుతాడు. చివరగా అరుణకు గుండేనొప్పి రావడంతో ఆమెను ఆశ్రమంలో వైద్యంచేస్తాడు.

"ఇక విచారించి ప్రయోజం లేదు భాస్కర్, అరుణ ఇన్నాళ్ళుగా మీకోసమే బ్రతికి ఉంది. బలవంతంగా ప్రాణాలు నిలబెట్టుకుంది. మీరు వస్తే ఆ సంతోషం ఇముడ్చుకోగలిగే శక్తి కూడా ఆమె గుండెకు లేకుండా పోయింది[72]" అని భాస్కర్ తో చెప్పిన మాటల ద్వారా ఇక అరుణ బతకదని తెలుస్తుంది. ఇలా అరుణ వైద్యం చేసి బతికించిన వైద్యుడు చివరకు ఆమె బతకదని అంటాడు. అరుణ అక్కడే ప్రకృతి ఆశ్రమంలో కన్నుమూస్తుంది. ఇలా నవలలో రాధపతి పాత్రచిత్రణ చేశారు. సినిమాలో తనదైన శైలి ప్రదర్శించి, ఈపాత్ర చేత రామనాధం చేయాల్సిన పనులు, డాక్టర్ చేయాల్సిన పనులను రెండిటిని అభ్యుదయ భావాలు కలిగిన డాక్టర్ గా రాధపతి ప్రేక్షకులకు కనిపిస్తాడు. మరొక విశేషం ఏమిటంటే నవలలో అరుణకు డాక్టర్ రాధపతికి చుట్టరికం లేదు. కానీ సినిమాకు వచ్చేసరికి అరుణకు దగ్గరి బంధువు. ఇతడిని అరుణ బాబాయ్ అంటూ సంభోదిస్తుంది. ఇలా సినిమాలో డాక్టర్ పాత్ర చిత్రణలో జరిగిన మార్పులు మరిన్నిటిని గుర్తించవచ్చు.

---

[71] బలిపీఠం: పుట–75:2008

[72] బలిపీఠం:పుట–225:2008

3.4.8. రామానాధం

నవలలో రామనాధం హైదరాబాద్ లోని చేనేత సహకార సంస్థకు ఉపాధ్యక్షుడు. కరుణ సమాజానికి భాస్కర్ కు మిత్రుడు, అరుణకు బాగా కావలసినవాడు. ఆమె కోరిక మేరకు భాస్కర్ కు విషయం చెప్పి ఇద్దరిని ఏకం చేసినవాడు. అరుణ అవమానించిన సహించి ఓర్చుకుంటాడు. భాస్కర్ మంచికోరేవాడు.

సినిమాలో రామనాధం పాత్రచిత్రణ జరగలేదు. కేవలం పేరును మాత్రమే ఉపయోగించారు. ఇతడు చేయాల్సినవి సినిమాలో డాక్టర్ పాత్ర చేస్తుంది. రాధపతి పాత్ర ద్వారా రామనాధం పాత్రను ముందుకు నడిపించారు. పూర్తిగా సినిమాలో ఈపాత్రను వదిలేయడం జరిగింది.

రామనాధం పాత్ర నవలలో కీలకమైనదని చెప్పవచ్చు. నవలలో భాస్కర్, అరుణకు ఇద్దరికి పెళ్లి చేసింది రామనాధం. భాస్కర్ ను అన్ని విషయాల్లో స్వామిజీ తరువాత, వెన్నుతట్టి ముందుకు నడిపించినవారు రామనాధం అని చెప్పవచ్చు. ఎందుకంటే భాస్కర్ కు ఉద్యోగం ఇచ్చినప్పటి నుండి అతడికి అరుణకు పెళ్లి జరిపించడం. దగ్గరలోనే ఇళ్ళు చూడటం అరుణకు ఉద్యోగం కూడా చూస్తాడు. అరుణ భాస్కర్ ల మధ్య గొడవలు వస్తే ఇద్దరి మధ్య సంధి కుదర్చడానికి కూడా ప్రయత్నిస్తాడు. భాస్కర్ మంచితనం ఇతడిని బాగా ఆకట్టుకుంటుంది. అరుణ కోపంతో అనుమానంతో భర్త నుండి విడిపోవడం చూసిన రామనాధం.

"ఆనాడు నేను నీ గురించి భాస్కర్ కు చెప్పి చాలా బుద్ధిలేని పనిచేశానని పిస్తుంది[73]"

అని అరుణతో అంటూ తన మనస్సులోని బాధను వ్యక్తం చేస్తాడు. సినిమా విషయానికి వచ్చేసరికి దర్శకుడు ఈపాత్రను చూపించ లేదు. పైగా రామనాధం చేయాల్సిన పనులను డాక్టర్ రాధపతి పాత్ర ద్వారా చేయించి సినిమాను ముందుకు నడిపించారు. సినిమాలో ఏమాత్రం ప్రాధాన్యం లేని పాత్రగా భావించి ఈపాత్రచిత్రణ చేయలేదని తెలుస్తుంది. కానీ ఈపాత్ర చేయాల్సిన కార్యాన్ని మాత్రం వదిలి పెట్టకుండా రాధపతి పాత్ర ద్వారా భర్తీచేశారు.

---

[73] బలిపీఠం:పుట–187:2008

నవలలో భాస్కర్ కు అరుణను పరిచయం చేయడం, ఇద్దరికీ పెళ్లి చేయడం వారి మంచి చెడులు అన్ని చూడటం అన్నిటిని రామనాధం దగ్గరుండి చూసుకుంటాడు. అయితే సినిమాలో మాత్రం రామనాధంకు బదులుగా రాధపతి భాస్కర్ కు అరుణను పరిచయం చేయడం ఇద్దరికి పెళ్లి చేయడం, చివరికి వారు విడిపోతే వారితో మాట్లాడటం జరుగుతుంది. బహుశ దర్శకుడు ఈ పాత్రను సృష్టించడం ఎందుకని భావించి ఉండవచ్చు. లేదా ఆర్థిక భారం తగ్గించడానికి కూడా ఆలోచించి ఉండవచ్చు. సినిమాలో పాత్రచిత్రణ జరగక పోయిన పాత్ర చేయాల్సిన విధులను మాత్రం మరో పాత్ర ద్వారా ముందుకు నడపడం కొసమెరుపు.

3.4.9. జగదాంబ

మనిషిలో నూటికి నూరుపాళ్ళు స్వార్థం మాత్రమే ఉంటె ఎలావుంటారో వారె జగదాంబ. బ్రాహ్మణీయ బావజాలం నిండుగా ఉన్న మనిషి. తన స్వార్థం కోసం ఎదుటి వారు ఏమైనా పట్టించుకోని వ్యక్తి. అరుణ జబ్బుతో మంచం పట్టినప్పుడు ఏమాత్రం కనికరం లేకుండా ఆసుపత్రిలో చూపిస్తే డబ్బులు వృథా అని భావించి, అరుణను అలాగే వదిలేసి చేతులు దులుపుకుంటుంది. భాస్కర్ ను పెళ్లి చేసుకుని చావునుండి బయటపడిన అరుణ ఉద్యోగం చేస్తుందని తెలిసి ఆమెతో సంధి చేసుకోవడానికి వెళ్ళుతుంది. అక్కడ అవమానం జరగడంతో తన బాధ భాస్కర్ కు చెప్పుకుంటుంది.

అరుణకు జగదాంబపై కోపంపోయి మంచిగా మారిన తరువాత భాస్కర్ నుండి అరుణను వేరుచేయడాని అందివచ్చిన ప్రతీ అవకాశాన్ని వాడుకుంటుంది. భాస్కర్ బొంబాయి నుండి డబ్బులు పంపినప్పుడు తన అవసరాలు తీర్చుకుంటుంది. సీతమ్మ భాస్కర్ ఇంటికి వచ్చినప్పుడు ఆమెపై కులపరంగా లేనిపోనివి చెప్పి అరుణ మనస్సును దారి మళ్ళిస్తుంది. అంతటితో ఆగకుండా భాస్కర్ తో గొడవపడి జగదాంబ వద్దకు వచ్చినప్పుడు అతడిపై చెడుగా చెప్పుతూ అరుణను మరింత బాధ పెడుతుంది. భాస్కర్ అరుణను వెతుక్కుంటూ ఇంటికి వచ్చినప్పుడు అతడితో అరుణను పంపించాల్సింది పోయి, మరిన్ని మాటలు అంటూ అతడితో బలవంతంగా ఉత్తరం రాయించుకుంటుంది. భాస్కర్ నుండి విడిపోయిన అరుణ ఆరోగ్యం

బాగులేక ఉద్యోగం పోవడంతో ఆమెను అవమానిస్తూ, అసహ్యించుకుంటూ, పిల్లలను పస్తులు ఉంచుతుంది. అరుణకు మళ్ళీ జబ్బు చేసినప్పుడు ఆసుపత్రిలో చూపించాల్సిందిపోయి, సూటిపోటి మాటలతో మనస్సును మరింత గాయపరుస్తుంది. ఇలా చివరి వరకు కేవలం తన స్వార్థం కోసం ఇతరులను వాడుకుంటూ జీవితం వెల్లదీస్తుంది.

సినిమాలో జగదాంబ పాత్రలో శిల్పాన్ని పరిశీలించిన ప్రేక్షకులకు సినిమా మొదటి దృశ్యంలోనే ఈ పాత్ర చెడ్డది అని ఆమె స్వభావాన్ని చూపించారు. ఆసుపత్రిలో ఉన్న అరుణ పట్ల *"కలిసోచ్చేదైతే పదికి ఇరవై ఖర్చు పెట్టిన తప్పు లేదు. ఇక దీని మీద ఖర్చు పెట్టె ప్రతీ పైసా వృథాయే అదీగాక ఆపరేషన్ చేసిన బ్రతకపోవచ్చునని డాక్టర్ గారు చెప్పుతూనే ఉన్నారు. ఒక వేళా బ్రతికినా ఈ రోగిష్టిది ఏమి ఉద్యోగం చేస్తుంది? అందుకని ఇప్పుడు దీని రోగానికి పెట్టి రేపు దీన్ని మేపడానికి పెట్టి నా ఇల్లంతా గుల్ల జేసుకోలేను"* అంటూ భర్తను తీసుకుని జగదాంబ అక్కడి నుండి వెళ్ళిపోతుంది.

ఈ సన్నివేశంతో సినిమా చూస్తున్న ప్రేక్షకులు జగదాంబపై ఒక అభిప్రాయానికి వస్తారు. ప్రేక్షకులు కూడా జగదాంబ పాత్రపై అప్రమత్తంగా ఉన్నారు. అరుణ జగదాంబను నమ్మి మోసపోయింది. ఇలా ఉన్న జగదాంబ అరుణ బతికి బయటపడిందని తెలిసి ఆమె దగ్గరకు వెళ్ళుతుంది. *"అమ్మ నీ మనస్సు ఇంతకాలం ఎంతో బాధ పెట్టాను అవన్నీ మర్చిపో తల్లి"* అంటూ అరుణతో సన్నిహితంగా ఉండేందుకు ప్రయత్నిస్తుంది. ఇది చూసిన ప్రేక్షకుడు కూడా జగదాంబ మారిపోయిందని భావించే అవకాశం కలుగుతుంది. కానీ దర్శకులు ఇక్కడే పాత్రలో శిల్పం ప్రదర్శించారు. మారినట్లు నటించిన జగదాంబ మళ్ళీ తన నిజస్వరూపం బయటపెడుతుంది.

అరుణ భాస్కర్ తో గొడవపడి ఇంటికి వచ్చినప్పుడు నాలుగు మంచి మాటలు చెప్పి మళ్ళీ అరుణను భాస్కర్ వద్దకు పంపవచ్చు. కాని ఆ పని జగదాంబ చెయ్యలేదు. అలా చేసినట్లయితే భాస్కర్ గొప్పతనం అరుణకు తెలిసే అవకాశం ఉండేది కాదు. *"వెధవది ఈ రోజుల్లో లక్షణంగా పెద్దవాళ్ళు చేసిన పెళ్లిల్లే దిక్కులేకుండా పోతున్నాయి. మొగుణ్ణి పెళ్ళామో, పెళ్ళాన్ని మొగుడో వదిలేస్తూనే ఉన్నారు. ఎవరి జాగ్రత్తలో వాళ్ళు ఉండటం మంచిది."*

అంటూ అరుణను భాస్కర్ నుండి విడదీస్తుంది. జగదాంబ మాటలు విన్న అరుణ భర్తను దూరం చేసుకుంటుంది.

చివరగా అరుణతో అవసరం తీరిందని భావించిన జగదాంబ *"నిజమే నేనే చేశాను. నా అవసరానికి నేను చేస్తే నీ బుద్దేమైంది"* అంటూ తన నిజస్వరూపం బయటపెడుతుంది. ఇలా జగదాంబ మొదటి నుండి చివరి వరకు సినిమాలో ప్రవర్తించిన తీరు ఆమె పాత్రచిత్రణ. జగదాంబను అరుణ చేరదీసిన తర్వాత మంచిగా ఉండవచ్చు. కాని అలా చేస్తే అరుణ మరణించే అవకాశం ఉండేది కాదు. అరుణను మానసికంగా, శారీరకంగా క్రుంగదీసి ఆమె చావుకు కారణమైనదానిగా జగదాంబ పాత్రను దర్శకులు మలిచారు.

ఏకవీర బలిపీఠం నవల్లోను సినిమాల్లోనూ ఉన్న పాత్రలను పరిశీలించి చూస్తే పాత్ర చిత్రణలో వైవిధ్యం కనిపిస్తుంది. ఏకవీర సినిమాలో పాత్రల్లో మానసిక సంఘర్షణ చిత్రీకరించారు. ముఖ్యంగా ఏకవీర ఆర్షధర్మానికి, వ్యక్తిగతమైన ప్రేమకు మధ్య నలిగిపోతున్న పాత్రగా చిత్రించారు. వివాహ ధర్మానికి వ్యతిరేకంగా వెళ్ళితే శిక్షలు తప్పవనీ, ఏకవీర ద్వారా చూపిస్తూ పాప ప్రక్షాళనకు పవిత్రమైన నదిలో కలవడమే మోక్షమని సినిమాలో చిత్రించడం జరిగింది. ఇలా భిన్న మనస్తత్వాలు నిరంతరం మానసిక సంఘర్షణకు లోనైన పాత్రలుగా చిత్రించారు.

బలిపీఠం నవలా సినిమాలో పాత్రలను పరిశీలిస్తే, కులాంతర, వర్ణాంతర వివాహాలు విజయం పొందాలన్నా, వైఫల్యం కావాలన్నా కులాల ప్రభావం కంటే వారు ఒకరినొకరు సరిగ్గా అర్థం చేసుకోక పోవడం. తద్వారా ఈ జంటలు కలకాలం నిలువలేక పోతున్నాయని అమల జేమ్స్ జంటలను చూపిస్తూ పాత్రలు చిత్రించే ప్రయత్నం చేశారు. సమాజంలో కాలాను గుణంగా మార్పులు రావాలని కులాన్ని వ్యతిరేకించిన అరుణ, చివరకు కులాంతర వివాహాలు జరగాలనే విధంగా కూతురు జ్యోతి, అల్లుడు గోపిని భాస్కర్ చేతిలో పెట్టి కన్నుమూస్తుంది. ఇలా రెండు నవలలు, రెండు సినిమాలోని పాత్రచిత్రణలో ఉన్న వైవిధ్యాన్ని తులనాత్మకంగా ఇందులో అధ్యయనం చేయడం జరిగింది. తరువాతి అధ్యాయంలో ***"సినిమాలుగా ఏకవీర, బలిపీఠం నవలా ఇతివృత్తాలు–సంభాషణా నైపుణ్యం"*** గురించి విశ్లేషణ కొనసాగుతుంది.

నాలుగవ అధ్యాయం

సినిమాలుగా *ఏకవీర, బలిపీఠం* నవలా ఇతివృత్తాలు–సంభాషణా నైపుణ్యం

మానవుడు నిరంతర అన్వేష ద్వారా సమాజాన్ని, సాహిత్యాన్ని సృష్టించుకున్నాడు. సాహిత్యం సమాజ కేంద్రంగా మానవ జీవితాన్ని, అతని పురోగతిని కాంక్షిస్తుంది. కాలక్రమంలో సాహిత్యంలో అధ్యయన విస్తృతి పెరగడం వల్ల భిన్నమైన ఉద్యమాలు, వాదాలు, ప్రక్రియలు భాగమై సాహిత్యం మరింతగా మానవుణ్ణి ఆలోచింపజేసింది. ఈ క్రమంలో కథా, నాటకం, నవల ప్రకియలు తెరమీదికి వచ్చాయి. సహజంగా నాటకంలో సంభాషణలు ఉండటం చూడవచ్చు. నాటకానికి ప్రయోజం చేకూర్చడంలో సంభాషణల పాత్ర ప్రత్యేకమైంది. ఇద్దరు మనుషులు మాట్లాడే అర్ధవంతమైన పదాలను సంభాషణలుగా భావించే అవకశం ఉంది. నాటకం, సినిమాలకు సంభాషణలు ప్రాణం. రచయితలు పాత్రల గుండా సంభాషణలు పలికించి నాటకాన్ని రక్తికట్టిస్తారు. ఇక ఇతివృత్తం అనేది భిన్న సాహిత్య ప్రక్రియల్లో రచయిత తను చెప్పదలిచిన కథను కేంద్రంగా తీసుకుని వాటి చుట్టూ అల్లే కథ ఇతివృత్తం.ఇందులో *ఏకవీర, బలిపీఠం* నవలా సినిమాలోని సంభాషణలు వాటి వైవిధ్యాన్ని విశ్లేషించే ప్రయత్నం చేయడం జరుగుతుంది.

4.1. ఇతివృత్తం

ఆంగ్లంలో Plot అనే పదానికి సమానార్థకంగా తెలుగులో ఇతివృత్తం అనే పదాన్ని ఉపయోగిస్తున్నాము. ఇతివృత్తం అనేది ఒక విధంగా చెప్పాలంటే కథ యొక్క సంగ్రహ రూపం. ఆంగ్లంలో Plot అనే పదానికి *A Secret plan to do something illegal or harmful. The story in a play, Novel of film. A Small Price of land.*[1]

[1] Oxford English mini dictionary:పుట–421:2012

అని నైఘంటుక అర్థాలు ఉన్నాయి. తెలుగులో "ప్లాట్ నేలమీది (సాధారణంగా) చిన్నభాగం, నాటకం, కావ్యం, నవల మొదలగువాటి కథ ప్రణాళిక ఇతివృత్తం.[2] *అనీ కథ, కథావస్తువు, చరిత్ర*[3] అనే అర్ధాల్లో సూచిస్తున్నాయి. పై అర్థాలను పరిశీలిస్తే ఇతివృత్తం అనేది కథలో కేంద్ర బిందువుగా ఉంటుందని భావించే అవకశం ఉంటుంది.

4.2. పాశ్చాత్యులు–భారతీయుల నిర్వచనాలు

ఇతివృత్తానికి పాశ్చాత్యులు ఇచ్చిన నిర్వచనాలను మంచికలపాటి ప్రసన్నాంజనేయులు ***విశ్వనాథ నవలాశిల్పం*** అనే గ్రంథంలో ప్రస్తావించారు అవి.

"In the first place the novel Deels with events and actions with things which are suffered down, and these constitute what we commonly call the plot,

– AITTSOL

The plot of a novel is not merely the Some of actions of the characters.

–Hudson

The plot is the events as they are related to each other.

–lever

A plot is also narrative of events of the emphasis falling on causality.

–EM Foster[4]" .

"నవలలో అయినా, నాటకంలో అయినా ఇతివృత్తమన్నది కల్పనా సంబంధంగా రచయిత సాధించే నటన, పాత్ర ఆలోచన అనే మౌలికాంశాల ఒకానొక ఐహిక సంశ్లేషణ అంటారు. – క్రేన్[5]

"నిజానికి ఇతివృత్త విషయంలో గందరగోళ పడవలసింది ఏమిలేదని కొన్ని పాత్రలు, ఒక నాటకీయ సంఘర్షణ కలిస్తేనే ఇతివృత్తమౌతుంది. –పాల్ గాలికో[6].

---

[2] ఇంగ్లీష్–తెలుగు నిఘంటువు,పుట–788:2011

[3] తెలుగు–తెలుగు నిఘంటువు.పుట–92:2011

[4] విశ్వనాథ నవలా శిల్పం:పుట–68:2007

[5] కథానిక స్వరూప స్వభావాలు:పుట–200:2009

[6] కథానిక స్వరూప స్వభావాలు:పుట–199:2009

ఇతివృత్తం భారతీయుల నిర్వచనాలు

పాశ్చాత్యులతో పాటు భారతీయులు ఇతివృత్తానికి ఇచ్చిన నిర్వచనాలు పరిశీలించిన భరతుడు ఇచ్చిన నిర్వచనాన్ని '***నాటకశిల్పం'*** గ్రంథంలో మొదలి నాగభూషణశర్మ ఇలా పేర్కొన్నారు. అరిస్టాటిల్ ఇతివృత్తాన్ని విషాద నాటకానికి ఆత్మ అంటాడు. ఇతివృత్తం నాట్యానికి శరీరం అనీ, రసం ఆత్మ అనీ భరతుడి మతం.

"ఇతివృత్తంతు నాట్యస్య శరీరం పరికల్పితమ్

పంచభి: సందిభి స్తస్య విభాగా: సంప్రకల్పితః"

ఇతివృత్తం నాట్య శరీరము. ఇది ఐదు సంధులు చేత విభజింపబడుతున్నది అంటాడు భరతుడు. దీనిని అభినవ గుప్తుడు వ్యాఖ్యానిస్తూ కావ్యానికి వృత్తము (వస్తువు) శరీరమని, అభినేయ కావ్యానికి (అంటే దృశ్య కావ్యానికి) ఇతివృత్తము శరీరమని చెప్పాడు. అంటే కావ్య శరీరాన్ని దృశ్య కావ్య శరీరాన్ని వేరుపరిచే ఇతివృత్తము-అంటే పంచసంధులతో కూడిన వృత్తము-నాటకానికి ముఖ్యమని వివరణ ఇచ్చాడు అభినవగుప్తుడు.[7] అని వివరించారు.

"కథావస్తువును నాటకంగా మలిచే నిర్మాణక్రమాన్ని ఇతివృత్తం అంటారు, ఎన్నుకున్న సన్నివేశాలను క్రమబద్ధంగా, విస్మయాత్మకంగా, ఉత్కంఠ భరితంగా నిబంధించేది ఇతివృత్తం. -మొదలి నాగభూషణ శర్మ[8]

"వస్తువుకు ఆలంబన వ్యక్తిగత అనుభవమే అయినా కళారూపం మాత్రం సార్వజనీనం కావాలి అంటే వైయుక్తికమైన ఒక ప్రత్యేక అనుభవం, తన ప్రత్యేకతను నిలుపుకొంటునే సర్వజన సాధారణమైన అనుభూతిగా రూపొందాలి. ఇలా రూపొందించిన నిర్మాణమే ఇతివృత్తం అంటారు. -ఆనందారామం[9]."

---

[7] నాటకశిల్పం:పుట-66:2008

[8] నాటకశిల్పం:పుట-54:2008

[9] నవలా విమర్శ:పుట-123:1994

"ఉద్దిష్ట క్రమంలో వికాసం చెందిన కథా వస్తువిన్యాసం ఇతివృత్తం (Plot) దీన్నే కథానికా పథకమని కథాప్రణాళిక అని కొందరంటారు. –పోరంకి దక్షిణామూర్తి[10]

పై నిర్వచనాలు విశ్లేషించిన అందరు దాదాపుగా ఒకే అభిప్రాయానికి వచ్చారని చెప్పవచ్చు. ఇతివృత్తం అనేది నాటకం, నవల, కావ్యం, మొదలగు వాటికి ప్రాణం వంటిదని తెలుస్తుంది. ఒక విధంగా చెప్పాలంటే కథ యొక్క సంక్షిప్తరూపం. ఏకవీర, బలిపీఠం నవలల్లో ఇతివృత్తాన్ని పరిశీలించే ప్రయత్నం చేస్తాను.

4.3. ఏకవీర నవల ఇతివృత్తం

మధుర నగరాన్ని పాలించిన ముద్దుకృష్ణప్ప నాయకుని ప్రధానమంత్రి ఉదయాన్ సేతుపతి. ఇతని కుమారుడు కుట్టాన్ సేతుపతి ఇతను వీరభూపతికి మిత్రుడు. వీరు ఒకరు ప్రేమించిన అమ్మాయిని మరొకరు పెళ్లి చేసుకుంటారు. ఇద్దరు మిత్రులు ఒకరి పెళ్ళికి మరొకరు వెళ్లకపోవడం విశేషం. కుట్టాన్ ప్రేయసిని మరచిపోలేడు పెళ్లి చేసుకున్న భార్యకు న్యాయం చేయలేక నిత్యం మానసిక సంఘర్షణకు లోనవుతాడు. ఒకరోజు మాటల సందర్భంలో తన పూర్వ ప్రేయసి వీరభూపతి భార్య అని తెలుస్తుంది. దానితో మీనాక్షి మీది ప్రేమను సోదరి ప్రేమగా మరల్చుకుంటాడు. మీనాక్షి పూర్వం కుట్టాన్ ప్రేయసి అని తెలిసి ఆమెకు వీరభూపతి దూరంగా ఉంటాడు. ఒకరోజు నృత్య ప్రదర్శన చూడటానికి మీనాక్షి ఇంటికి వచ్చిన ఏకవీరను చూసిన వీరభూపతి తన పూర్వ ప్రేయసి కనబడేసరికి మైమరచి ఘాడంగా కౌగిలించు కుంటారు. ఇది తప్పుగా భావించిన వీరభూపతి సన్యాసం తీసుకుంటాడు. అతడి కౌగిలి స్పర్శ పొందిన ఏకవీర శరీరం తర్వాత కుట్టాన్ కౌగిలించు కోవడంతో విజాతి స్పర్శను తట్టుకోలేక కుట్టాన్ కౌగిలిలో ఆమె కన్నుమూస్తుంది.

4.4. ఏకవీర సినిమా ఇతివృత్తం

పేదింటి పిల్లను ప్రేమించిన కుట్టాన్, పెద్దింటి పిల్లను ప్రేమించిన వీరభూపతి ఇరువురు తల్లిదండ్రుల మాటను కాదనలేక ఒకరు ప్రేమించిన అమ్మాయిని ఒకరికి తెలియకుండా

---

[10] కథానిక స్వరూప స్వభావాలు:పుట–198:2009

మరొకరు పెళ్లి చేసుకుంటారు. ఒకరోజు మాటల సందర్భంలో తను ప్రేమించిన అమ్మాయి మిత్రుడి భార్య అని తెలియగానే, కుట్టాన్ మిత్రుడి భార్యను సోదరిగా భావించి గౌరవిస్తాడు. ఇంతలో అతడి మనస్సు ఏకవీరపై మరలుతుంది. తప్పని సరి పరిస్థితుల్లో రాచకార్య నిమిత్తం రామనాథపురం వెల్లుతాడు. ఈ విషయం భార్యకు చెప్పేవీలు లేదు. ఈ విషయం భట్టుతో వర్తమానం పంపుతాడు అది చేరదు. కుట్టాన్ తనను ప్రేమించడని భావించిన, ఏకవీర జీవితం వృథాని భావిస్తుంది. మీనాక్షి ఇంటి వద్ద జరిగే నృత్య ప్రదర్శనకు వెళ్ళిన ఏకవీరకు తన పూర్వ ప్రియుడు వీరభూపతి కనిపిస్తాడు. అప్పుడున్న ఉద్విగ్న పరిణామాల వలన ఇరువురు మైమరచి కౌగిలించుకుంటారు. తరువాత జరిగిన విషయం తెలుసుకుని వీరభూపతి బాధపడుతాడు. ఇదంతా చూసిన మీనాక్షి విషం తీసుకుని మరణిస్తుంది. తను తప్పు చేశానని భావించిన వీరభూపతి ఆత్మహత్య చేసుకుంటాడు. తనపాపాన్ని కడిగేయడానికి ఏకవీర వైగై నదిలో దూకి ఆత్మహత్య చేసుకుంటుంది. ఆమెను అనుసరిస్తూ కుట్టాన్ కూడా వైగై నదిలో దూకి ఆత్మహత్య చేసుకుంటాడు.

4.5. ఏకవీర ఇతివృత్తాలు–మార్పుచేర్పులు

- సినిమాలో కుట్టాన్, వీరభూపతి ఇరువురు ఒకే పద్మం కోసం పోటిపడుతారు. ఇది నవలలో ఎక్కడ లేదు. అసలు ఉన్నది ఒకరు ప్రేమించిన యువతిని ఒకరికి తెలియ కుండా మరొకరు పెళ్లి చేసుకోవడం.
- సినిమాలో కుట్టాన్ పైచేయి సాధించినట్లు చూపించారు. యుద్ధంలో వీరభూపతి ఓడిపోవడం, కుట్టాన్ గెలవడం జరిగింది. ఇదికూడా సినిమాలో కల్పించబడినదే.
- నవలలో పాత్రలు యువకులు. సినిమాలో వీరు నడివయస్సు కలవారు.
- మీనాక్షికి నవలలో తల్లిదండ్రులు ఉన్నారు. సినిమాలో తల్లిమాత్రమే వుంది. కుట్టాన్ మీనాక్షిని పెళ్లి చేసుకుంటానని ఆమె తల్లికి మాట ఇస్తాడు. ఇది పూర్తిగా సినిమాకు పరిమితం.

- నవలలో కుట్టాన్, వీరభూపతి, ఎవరు వారి ప్రేమ విషయం తల్లిదండ్రులకు చెప్పలేదు. పెద్దలమాట కాదనలేక ప్రేమించిన వారిని మరిచిపోయి పెళ్లి చేసుకుంటారు. ఇది సినిమా విషయానికి వచ్చేసరికి వీరభూపతితండ్రి, కొడుకు ప్రేమను బాహాటంగానే వ్యతిరేకిస్తాడు. కుట్టాన్ తండ్రి, ఏకవీర తండ్రితో పెళ్లి ఒప్పందం చేసుకుంటాడు. ఇలా వారి ఇరువురి ప్రేమలు విఫలం అవుతాయి.
- నవలలో వీరభూపతి మాత్రమే చిత్రకారుడు. సినిమాలో మీనాక్షి కూడా చిత్రకారిణి. ఏకవీర పూలదండ అల్లికలో నేర్పరి, దీనిని సినిమాలో చూపించే ప్రయత్నం చేయలేదు.
- సినిమాలో ఏకవీరకు చెప్పకుండా కుట్టాన్ రాచకార్య నిమిత్తం రామనాథపురం వెళ్తాడు. దీనిని ఆమె తప్పుపడుతుంది. తను అంతు లేని ఏకాంతానికి బలికావాలా? అంటూ ఉదయాన్ సేతుపతిని ఏకవీర ప్రశ్నిస్తుంది. ఇలాంటి సందర్భం నవలలో ఎక్కడాలేదు.
- నవల ముగింపు విషయానికి వస్తే వీరభూపతి సన్యాసం తీసుకుంటాడు. ఏకవీర కుట్టాన్ కౌగిలి స్పర్శను తట్టుకోలేక కన్నుమూస్తుంది. మీనాక్షి, కుట్టాన్ మిగిలిపో తారు. ఇదే సినిమా విషయానికి వచ్చేసరికి మీనాక్షి విషం తీసుకుని, వీరభూపతి కత్తితో పొడుచుకుని, ఏకవీర వైగై నదిలో దూకి, ఆమెను అనుసరిస్తూ కుట్టాన్ కూడా వైగై నదిలో దూకి అందరు ప్రాణాలు వదులుతారు.
- కుట్టాన్ రాజనీతి సినిమాలో పూర్తిగా వదిలివేయబడింది. నవలలో తను చనిపోయి నట్లు, మీనాక్షి గర్భవతి అయినట్లు మానసిక సంఘర్షణకు గురౌతాడు. ఇది నవలకే పరిమితం.
- సిద్దేంద్రయోగి కూచిపూడి నృత్యం, ఏకవీర రాబర్ట్ డి. నొబిలిని ఓడించిన విధానం సినిమాలో ఎక్కడ చూపించే ప్రయత్నం చేయలేదు.

- వైగై నది పుట్టుక, దాని అవసరం మొదలగునవి సినిమాలో సూచన ప్రాయంగా చిత్రీకరించారు. నవలలో కుట్టాన్, మీనాక్షిని సోదరిగా భావించి ఆమె ఇంటికి వచ్చినప్పుడు తనను క్షమించమని కుట్టాన్ వీరభూపతి కాళ్ళపై పడుతాడు. దీనిని సినిమాలో తొలగించారు.

సహజంగా ఒక నవలను సినిమాగా తీయాలంటే ముందుగా రచయిత అనుమతితో పాటు, సినిమా దర్శకుడు తాను ఆ నవలను ఏవిధంగా సినిమాగా మలచబోతున్నాడో, అందులో గల మార్పుచేర్పులు తెలియజేస్తారు. నవలను సినిమాగా మలిచే క్రమంలో సినిమా కథను కథానాయకుడిని దృష్టిలో పెట్టుకుని చిత్రకథ రూపొందిస్తారు. ఇక్కడ నిర్మాత అభిప్రాయం కూడా పరిగణలోనికి తీసుకోవాల్సి ఉంటుంది. మరొక విషయం కథా నాయకునికి నచ్చని సన్నివేశాలను మార్పులకు లోనుకావాల్సి ఉంటుంది. ఇవన్ని దాటుకుంటూ చలనచిత్రం పూర్తి అయిన తర్వాత చివరగా సెన్సార్ బోర్డ్ వారు కూడా సినిమాను చూసి అవసరం లేని వాటిని తొలగించడంతో సినిమా మార్పులు చోటు చేసుకుని వీక్షకుల ముందుకువస్తుంది.

ఏకవీర నవల ప్రతీకాత్మకంగా ప్రారంభమౌతుంది. వైగై నది ఏకవీరకు ప్రతీక. ఈ నదిని కేంద్రంగా చేసుకొని నవల సాగుతుంది. కుట్టాన్ పేదింటి అందమైన అమ్మాయిని మేనమామ ఊరిలో చూసి ప్రేమించి, పెళ్ళి చేసుకోవాలను కుంటాడు. కాని ఈవిషయం వారి తల్లిదండ్రులకు చెప్పలేక పోయాడు. వారి మాటను కాదనలేక మరొక యువతిని పెళ్ళి చేసుకుంటాడు.

"నేనే సామాన్య సంసారంలో పుట్టినచో నాకామె ఇంతదూరమయ్యేదికాదు. నేను మొదట వారి ఇంటికి వెళ్ళుచుండుట వారు నామంచి తనమనుకోనిరి. క్రమక్రమముగా తెలిసినచో వారికి భయమైనది. నామేన మామ ఆయనభార్య ఈవిషయము తెలిసికొన్నారు.

మాతండ్రి కబురు వచ్చినది. అనీ ఛీ ఛీ ఈ జన్మ ఎందులకు నాకోరిక ఇంత యలభ్యమైనదని తెలిసి నేను బ్రతికి యున్నాను.[11]

అంటూ కుట్టాన్ ధనవంతుడు కావడంతో పేదపిల్ల మీనాక్షిని పెళ్లి చేసుకోలేక పోయాడు. ఈ విషయం తండ్రికి చెప్పిన అంగీకరించడని భావించి తనలోనే ప్రేమను సమాధి చేసుకోని ఇష్టం లేకున్నా పెద్దలమాట కాదనలేక ఆర్థికంగా, సామాజికంగా సరిపోయే ఏకవీరను పెళ్లి చేసుకున్నాడు. కుట్టాన్ ప్రేమ విషయం తండ్రికి చెప్పి ఉంటే మరో విధంగా ఉండేది. సంప్రదాయం అడ్డురావడంతో పెళ్లి జరగకుండా అక్కడితో ఆగిపోవాల్సి వచ్చింది. ఇదే విషయం చలనచిత్రంలో మరో విధంగా కనబడుతుంది.

"ఇదిగో బాబు ఈపత్రం నీపెళ్ళిలో వారివ్వవలసిన కట్నానికి సంబంధించిన ఒప్పందం. మనం అంగీకరించి పుచ్చుకున్నాం బాబు. ఔను సేతు నీహృదయంలో ఏముందో నాకు తెలియదు. నేను చేసిన ఒప్పందం నీకు తెలియదు ఎంత ఘోరం జరిగింది.[12] ఉదయాన్ సేతుపతి కొడుకుతో జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తాడు. సినిమాలోని సందర్భానికి, నవలలోని సందర్భానికి తేడాలు చూస్తే, నవలలో ఆస్తి అంతస్తులు, సామాజిక అసమానతల కారణంగా కుట్టాన్ ప్రేమ విఫలమైంది. నవలలో సామాజికంగా కుట్టాన్ ప్రేయసి అతడితో సరితూగి ఉంటే పెళ్లి జరిగివుండేదేమో. ఈవిషయం సినిమాగా వచ్చేసరికి సామాజిక, ఆర్థిక అసమానతలు అడ్డు వచ్చినట్లు కనబడదు. కేవలం కుట్టాన్ తండ్రి, ఏకవీర తండ్రికి ఇచ్చిన మాటకు కట్టుబడి, తన పెద్దరికాన్ని నిలుపుకోవడం కోసం కొడుకుకు ఇష్టం లేకపోయిన పెళ్లి జరిపించాడు. కుట్టాన్ ప్రేమను తండ్రి తిరస్కరించడానికి కారణం ఏకవీరతండ్రికి ఇచ్చిన మాట. ఏకవీర తండ్రికి మాట ఇచ్చి ఉండక పోతే కొడుకు ప్రేమించిన అమ్మాయితో పెళ్ళికి అంగీకరించేవాడు. సినిమాలో మరొక అడుగు ముందుకు వేసిన దర్శకులు కుట్టాన్ చేత మీనాక్షి తల్లికి, మీనాక్షిని పెళ్లి చేసుకుంటానని వాగ్ధానం చేయించారు. కుట్టాన్ ఒక ఆడపిల్లను పెళ్లి చేసుకుంటానని మాట ఇచ్చి తప్పినట్లు సినిమాలో చూపించడం ద్వారా ప్రేక్షకులకు

[11] ఏకవీర:పుట–5:1981

[12] ఏకవీర,చిత్రకథ.20–21

కుట్టాన్ పాత్రపై తప్పుడు సంకేతాలు వెళ్ళే అవకాశం కనిపిస్తుంది. మరో వైపు వీరభూపతి విషయంలో నవలలో ఉన్నదానికి కొంత మార్పులు చేశారు. వీరభూపతి ప్రేమించిన పెద్దింటి యువతిని పెళ్లి చేసుకోలేక పోయాడు. తనువచ్చిన పని ఆలస్యమైందని అతడి తండ్రి వచ్చి పని పూర్తి చేసుకుని మరుసటి రోజు ఇద్దరు బండిలో ఇంటికి బయలు దేరుతారు.

"ఇంటికి పోవు వరకు రహస్యమంతయు మా తండ్రికి తెలిసినది. మాయమ్మ గారికి నాయనగారు చెప్పినారు. ఉత్తరములో నామే ఎవరో నేనేట్లామేను కలిసికోనవలయునో సర్వము వ్రాయబడినది. నేనాయురు వెళ్ళినచో నా తల్లిదండ్రులు చనిపోవురని నాకు భయము. వారట్లన్నారు. నేనా గ్రామము వంక చూడనని నా తల్లిదండ్రికి వాగ్దానము చేసితిని.[13]"

అంటూ వీరభూపతి కుట్టాన్ కు చెప్పిన సందర్భం నవలలో ఉంది. వీరభూపతి ప్రేమ విఫలం కావడానికి తల్లిదండ్రులకు ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రేమను తనలోనే సమాధి చేసుకున్నాడు. దీనితో ఏకవీర, వీరభూపతి ప్రేమ విఫలమైంది. తల్లిదండ్రుల మనస్సు నొప్పించలేక వీరభూపతి ఏకవీర ఊరికి వెళ్ళే ప్రయత్నం చేయలేదు. దీనికి భిన్నంగా సినిమాలో చిత్రీకరణ జరిగింది. *"అపరంజి మేడలో వున్న అందాల రాశిని అడుసు గుడిసెలోకి ఈడ్చుకు రావాలని చూస్తున్నావా? దూరాన మెరిసే నక్షత్రాన్ని దులిపాలు చేస్తావా? అందుకు నేను సమ్మతించను.*[14] అంటూ వీరభూపతి తండ్రి, కొడుకు ప్రేమను భాహాటంగానే వ్యతిరేకిస్తాడు. దీనికి వీరభూపతి, తండ్రితో *"నాన్న ఇది నాజీవిత సమస్య. నాదారికడ్డు రాకండి" అంటాడు.* దీనితో కలత చెందిన వీరభూపతి తండ్రి, కోడుకును మెట్లపై నుండి కిందికి తోయడంతో వీరభూపతి తలకు గాయమై స్పృహ కోల్పోతాడు. అతడిని పల్లకిలో ఇంటికి తీసుకుపోతాడు. ఇదంతా సినిమాలో దర్శకుడి సృష్టి. కాని మూలంలో వీరభూపతి

---

13 ఏకవీర:పుట-47-48:1981

14 ఏకవీర చిత్రకథ:18

16. ఏకవీర:పుట-18:1981

17, పైదే, పుట 19:1981

తన ప్రేమవిషయమై తండ్రిని ఎదిరించిన సందర్భాలు లేవు. సినిమాలో వీరభూపతితో పాటు, ఏకవీర తండ్రి కూడా ఏకవీర ప్రేమను, ఏకవీరను ప్రత్యక్షంగా అడ్డుకోవడం చూడవచ్చు.

"అంతా ఒక కంట కనిపెడుతూనే వున్నాను, అనర్థాలకు దారితీసే ఆవేశం పనికిరాదు. నీభవిష్యత్తు నిర్ణయించేది మేము ఈ వెళ్ళ[15] అంటూ ఏకవీరతండ్రి, ఆమెను బయటకు వెల్లకుండా అడ్డుకుంటాడు. దీనితో ఏకవీర ప్రయత్నం కూడా బెడిసికొడుతుంది. ఇది నవల ఇతివృత్తానికి, సినిమా ఇతివృత్తానికి ప్రధానమైన మార్పుగా చెప్పుకోవచ్చు.

నవలలో ఉన్న దానికి సినిమాలో చూసిన దానికి మార్పులు గుర్తించినట్లయితే, నవలలో వీరభూపతి ప్రేమ విఫలం కావడానికి ప్రధానకారణం వీరభూపతి తల్లిదండ్రులకు ఇచ్చినమాట కట్టుబడి ఏకవీరకు దూరమయ్యాడు. సినిమాలో వీరభూపతి ప్రేమ సఫలం కాక పోవడానికి వీరభూపతి తండ్రితో పాటు, ఏకవీర తండ్రి కూడా కారణమయ్యాడు. ఏకవీర వీరభూపతి కోసం ఇంటినుండి బయటకు వచ్చే ప్రయత్నం చేసింది. ఒకవేళ ఏకవీర తండ్రి, ఆమెను అడ్డుకోకపోతే వీరభూపతి కోసం వచ్చేది. అంత తెగింపు సినిమాలో ఏకవీరకు ఉంది.

నవల ముగింపు విషయానికొస్తే పశ్చాత్తాపంతో బాధపడుతూ వీరభూపతి సన్యాసం తీసుకుంటాడు. వీరభూపతి కౌగిలి స్పర్శను పొందిన ఏకవీర, కుట్టాన్ ఆమెను కౌగిలించుకోవడంతో మరణిస్తుంది. వీరభూపతి సన్యాసము తీసుకోవడానికి తనే కారణముగా భావించిన కుట్టాన్ *"తన మీనాక్షి ప్రేమ యతని సన్యాసమునకు గారనమనుకొని స్తానపతి క్షమించలేక పోయితివి*[16] అంటాడు. ఇక్కడ ఇరువురి మధ్య ఎలాంటి ఘర్షణ మనస్పర్ధలు రాకుండా నవల ముగుస్తుంది. సినిమా విషయానికి వచ్చేసరికి పూర్తి భిన్నంగా మార్పులు సంతరించుకున్నాయి. వీరభూపతి ఏకవీరను కౌగిలించుకోవడం చూసిన మీనాక్షి, ఏకవీర ఎవరో వీరభూపతికి గుర్తు చేస్తూ విషం తీసుకుని మరణిస్తుంది. ఇది తెలిసిన వీరభూపతి మిత్రుడికి ద్రోహం తలపెట్టానని బాధపడుతాడు. క్షమించమని కుట్టన్ తో వేడుకుంటాడు. అప్పటికే పగతో రగిలిపోతున్న కుట్టాన్

[16] ఏకవీర:పుట–183:1981

"ఆప్రేమ మూర్తిని కళంకితం చేసిన నిన్ను చంపి నేను సాధించేదేమిటి? ఆపద్మాని కంటుకున్న పంకానికి ప్రక్షాలనమే లేనప్పుడు, చంపి ప్రయోజనమేమిటి"[17] అంటాడు. దీనితో వీరభూపతి కత్తి తీసుకొని ఆత్మహత్య చేసుకుంటాడు. అక్కడకు వచ్చిన ఏకవీర కుట్టన్ తో మాట్లాడుతూ *"పవిత్రనదీ జలాలన్ని ఏకమైన నాపాపాన్ని ప్రక్షాళన చేయలేవు*[18]*"* అంటూ కుట్టాను కు నమస్కరించి వైగై నదిలో దూకుతుంది. ఆమెను అనుసరిస్తూ కుట్టాన్ కూడా వైగై నదిలో దూకి ఆత్మహత్య చేసుకుంటారు. ఇలా సినిమాలో దర్శకుడు ముగింపును పలికాడు. నవలలో ఏకవీర మాత్రమే మరణించింది. కాని సినిమాలో అన్ని పాత్రలు ముగించబడ్డాయి.

నవలలో ధర్మాన్ని ధిక్కరించినందుకు వీరభూపతి సన్యాసం తీసుకున్నాడు. ఏకవీర మరణించింది. కుట్టాన్, వీరభూపతి మైత్రికి పెద్దగా అగాధం ఏర్పడినట్లు కనబడదు. కానీ సినిమాలో ఇరువురు ఏకవీర విషయమై తలపడే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ మార్పు వలన రచయిత ఆశించిన ప్రయోజనం నెరవేరలేదని భావించవచ్చు. చివరకు అన్ని పాత్రలు నిరూపయోగంగా ముగించబడ్డాయి. నవల ఇతివృత్తానికి, సినిమా ఇతివృత్తానికి ముగింపు ప్రధాన మార్పుగా కనిపిస్తుంది. ఈవిధంగా మరిన్ని మార్పులు సినిమాలో గుర్తించే అవకాశం ఉంది. నవల లక్ష్యం దెబ్బతినకుండా సినిమా దర్శకులు జాగ్రత్త వహించాలి. అలా సినిమాగా మలచినప్పుడే దీనిని ప్రేక్షకులు ఆదరించే అవకాశం ఉంటుంది. లేని పక్షంలో ప్రేక్షకులు నిరాశకు గురికావలసి వస్తుంది. తద్వారా నవల రచయిత ఆశించిన ప్రయోజనం నేరవేరక పోవచ్చు.

4.6. బలిపీఠం నవల ఇతివృత్తం

కరుణ సమాజ కార్యదర్శి, అంటరాని కులానికి చెందిన విద్యావంతుడు సంస్కర్త. బ్రహ్మాచారిగా ఉంటూ సమాజసేవ చేయడం సాధ్యం కాదని మహర్షి చెప్పడంతో వివాహం చేసుకోవాలని తారను ప్రేమిస్తాడు. భాస్కర్ కు హైదరాబాద్ లో ఉద్యోగం రావడంతో అక్కడికి

---

[17] ఏకవీర చిత్రకథ: పుట–64

[18] పైదే, :పుట– 66

వెళ్తాడు. అక్కడ రామనాథం ద్వారా చనిపోయే ముందు పుణ్యస్త్రీగా కన్నుమూయాలనే కోరికతో ఉన్న అరుణకు వైద్యం చేయించి అందరి సమక్షంలో పెళ్లి చేసుకుంటాడు. కొంతకాలం బాగానే ఉంటారు. ఇంతలో వీరికి ఒక ఆడపిల్ల పుడుతుంది. భాస్కర్ శిక్షణ నిమిత్తం బొంబాయి వెళ్ళతాడు. దీనితో అరుణ వారి అత్తమామల ఇంటికి వెల్లడంతో అక్కడి పరిస్థితుల వలన ఆమెలో కులభావం నిద్దుర లేస్తుంది. భాస్కర్ మేనకోడలు లక్ష్మి భాస్కర్ ఇంటికి రావడంతో ఆమెలో ఉన్న కుల అహంకారం బయటపడుతుంది. అరుణ చెప్పుడు మాటలు విని తన సంసారం నాశనం చేసుకుంటుంది. ఇంతలో వీరికి మరొక సంతానంగా బాబు పుడుతాడు. అరుణలో ఎలాంటి మార్పురాదు. చివరకు భాస్కర్ పై అనుమానం పెంచుకుని విడాకులు కావాలని కోర్టుకెక్కి నవ్వులపాలు అవుతుంది. భాస్కర్ అక్కడ ఉండలేక కరుణ సమాజానికి వచ్చి అనాథలకు సేవ చేస్తాడు. అరుణకు తన తప్పుతెలిసి వస్తుంది. ఇంతలో గుండె నొప్పి వస్తుంది ప్రకృతి ఆశ్రమంలో చికిత్స చేసిన ప్రయోజనం ఉండదు. చివరగా భాస్కర్ ను చూసి తన తప్పును క్షమించమని వేడుకుంటూ కన్నుమూస్తుంది.

4.7. బలిపీఠం సినిమా ఇతివృత్తం

వితంతువైన అరుణ ఆసుపత్రిలో గుండె నొప్పితో చనిపోయే ముందు తన చివరి కోరిక పుణ్యస్త్రీగా కన్నుమూయాలను కుంటుంది. విషయం తెలిసిన భాస్కర్ అరుణతో మాట్లాడి పెళ్లి చేసుకుంటాడు. ఇంతలో ఆమెకు ఆపరేషన్ చేయడంతో బాగుపడుతుంది. కొంతకాలం బాగానే ఉంటారు. వీరికి జ్యోతి పుడుతుంది. భాస్కర్ అల్లుడు గోపి చదువు కోవడానికి హైదరాబాద్ వస్తాడు. ఇంతలో భాస్కర్ శిక్షణ నిమిత్తం బొంబాయి వెళ్ళడంతో అరుణ వారి అత్తమామల ఇంటికి వెళ్ళుతుంది. అక్కడ అనవసర ఖర్చులు చేస్తూ భాస్కర్ పంపిన డబ్బులు వృధాచేస్తుంది. శిక్షణ ముగించుకొని వచ్చిన భాస్కర్ నిజాలుతెలిసి నివ్వెర పోతాడు. వారు గోపి పట్ల ప్రవర్తించిన తీరు చూసి ఆశ్చర్యపోతాడు. ఇంతలో భాస్కర్ బంధువులు రావడంతో విషయం తేటతెల్లమౌతుంది. దీనికి తోడూ అత్త జగదాంబ చెప్పుడు మాటలతో అరుణ మరింత మారిపోతుంది. అరుణ భాస్కర్ ఇరువురి మధ్య మాటలు చాలావరకు తగ్గుతాయి.

అరుణకు, తార ప్రేమ విషయం తెలిసి అతడిని నిందించి అత్తమామల ఇంటికి వెళ్ళిపోతుంది. భాస్కర్ తో విడాకులు కోరి కోర్టుకు వెళ్ళుతుంది. కానీ అతని మంచితనం ముందు ఓడిపోతుంది. అక్కడ ఉండలేక భాస్కర్ కరుణ సమాజానికి వస్తాడు. అరుణకు అత్తమామల నుండి అవమానం ఎదురు కావడం, గుండేనొప్పి రావడం, ఉద్యోగం పోవడంతో భాస్కర్ గొప్పతనం తెలిసివస్తుంది. అతడిని వెతుక్కుంటూ సీతమ్మ ఇంటికి వెళ్తుంది. తనుచేసిన తప్పును క్షమించమని భాస్కర్ కాళ్ళపై పడి వేడుకుంటుంది. చివరగా జ్యోతిని, గోపిని భాస్కర్ చేతిలో పెట్టి కన్నుమూస్తుంది.

4.8. బలిపీఠం ఇతివృత్తాలు– మార్పుచేర్పులు

- పొట్టి శ్రీరాములు కరుణ సమాజాన్ని సందర్శించడం. భాస్కర్ ను పెళ్లి చేసుకొమ్మని ప్రోత్సాహించడంతో పాటు ఆయన ఆంధ్రరాష్ట్రం కోసం చేసిన త్యాగం పూర్తిగా సినిమాలో వదిలి పెట్టారు.
- భాస్కర్ బాల్యం, కరుణ సమాజానికి చేసిన సేవతో పాటు, తారతో ప్రేమ వృత్తాంతం మొదలగునవి తొలగించారు.
- తార పెద్దనాన్న జీవితం. అయన చేసుకున్న పెళ్లిలు బర్మాయుద్ధం ఆనాటి పరిస్థితులు. పూర్తిగా సినిమాలో వదిలి వేయబడ్డాయి.
- గోపాలరావు, తార బాల్యం పూర్తిగా వదిలి వేయబడింది. దీనితో పాటు అతడి పాత్ర సినిమాలో తొలగించారు. నవలలో తార భర్త చనిపోతాడు. ఆమె చెయ్యి పోవడం దీనిని సినిమాలోచూపించే ప్రయత్నం చేయలేదు.
- అరుణ జీవితం, ఆమె చదివిన చదువుతో పాటు కుటుంబ నేపథ్యం పూర్తిగా దర్శకుడు సినిమాల్లో తప్పించే ప్రయత్నం చేశాడు. నవలలో ఒకసారి ఆమెకు గుండె అపరేషన్ జరుగుతుంది. దీనితో ఆశ్రమంలో ప్రకృతి వైద్యం చేస్తారు. దీనిని సినిమాలో పూర్తిగా ఆసుపత్రిలో ఆపరేషన్ చేయడం ద్వారా ఆమె బతికినట్లు చూపించారు.

- తార మోహన్ రావును పెళ్లి చేసుకున్న తరువాత రైలు ప్రమాదంలో భర్త చనిపోగా, ఆమె చెయ్యి పోగొట్టుకుని ప్రాణాలతో బయటపడుతుంది. చివరగా భాస్కర్ ను అరుణ చితి నుండి దూరంగా చెయ్యి పట్టుకొని తీసుకుపోతుంది. దీనిని సినిమాలో పూర్తిగా తొలగించారు.
- అమల పాత్రను సినిమాలో తగ్గించి చూపించారు. అమల అరుణ పాత్రకు పూర్తిగా భిన్నమైనది, ఇక్కడ కూడా అమల విషయంలో మార్పులు సినిమాలో జరిగాయి.
- సీతమ్మను, లక్ష్మిని నవలలో కంటే సినిమాలో భిన్నంగా చూపెట్టారు. నవలలో ఇరువురు సంస్కారంతో పాటు శుచి, శుభ్రత తెలిసినవారు. కాని సినిమాలో వీరికి ఏమి తెలియనట్లు చూపించారు.
- రామనాధం పాత్రను సినిమాలో పూర్తిగా వదిలిపెట్టారు. అయన పేరు మాత్రం సినిమాలో వాడుకోవడం జరిగింది. ఒక విధంగా చెప్పాలంటే ఆపాత్రను రాధాపతి చేత భర్తిచేశారు.
- నవల ప్రకృతి ఆశ్రమంలో ముగుస్తుంది. అక్కడికి తార కూడా వస్తుంది. సినిమాలో అరుణ సీతమ్మ ఇంటికి వెళ్ళుతుంది. అక్కడ గోపిని, జ్యోతిని భాస్కర్ చేతిలో పెట్టి కన్నుమూస్తుంది.

బలిపీఠం నవల ఇతివృత్తంలో రచయిత చాలా అంశాలు సమీక్షించారు. ముఖ్యంగా బర్మా యుద్ధం, కరుణ సమాజానికి చేసిన సేవలు, భాస్కర్ చదువుకోసం పడిన కష్టాలు, పెళ్లి ప్రయత్నాలు, అరుణకు చేసిన ప్రకృతి వైద్యం సంఘటనలు సినిమాలో దర్శకుడు పూర్తిగా తొలగించారు. భాస్కర్ జీవితంలోని ప్రధాన సంఘటనల ఆధారంగా సినిమాను రూపొందించారు. నవలలో అరుణ గుండెజబ్బు విషయంలో ఆమెకు ఒకసారి ఆపరేషన్ జరుగుతుంది. అయిన ప్రయోజనం ఉండదు. ఇక తను ఎంతోకాలం బతకనని నిర్ణయించు కున్న అరుణ చివరగా పోయేముందు పసుపు కుంకుమలతో పోవాలని ఆశపడుతుంది. ఈవిషయం రామనాధం ద్వారా తెలుసుకున్న భాస్కర్ ఆమెతో మాట్లాడి వెంటనే ప్రకృతి

ఆశ్రమంలో చికిత్స చేయిస్తాడు. ఆమె ఆరోగ్యం పూర్తిగా బాగుపడ్డాక పెద్దలతో మాట్లాడి, అందరి సమక్షంలో పెళ్లి చేసుకుంటారు.

"కాచిగూడలోని తుల్జభవన్ లో అరుణా భాస్కర్ లా వివాహం శాస్త్రోక్తంగా జరిగింది. వధూవరులకు అంతులేని ప్రశంసలు, ఆశిస్సులు, శుభాకాంక్షలు వచ్చిపడ్డాయి. మహర్షి అక్షింతలు జల్లుతూ నూతన దంపతులను సంతోషంగా ఆశీర్వదించాడు.[19] ఈ విధంగా భాస్కర్ అరుణల వివాహం జరుగుతుంది. దీనికి మార్పులు జోడించిన దర్శకులు సినిమా కథను ముందుకు తెచ్చే ప్రయత్నం చేశారు. డాక్టర్ రాధాపతి అరుణ ఆపరేషన్ చేసినా బతుకుతుందో లేదో చెప్పలేము అంటాడు. ఇక చావు తప్పదని భావించిన అరుణ, పుణ్యస్త్రీగా చావాలనే చివరి కోరికతో ఉంటుంది. డాక్టర్ ద్వారా అరుణకు పరిచయమైన భాస్కర్, ఆమెతో మాట్లాడి పెళ్లి చేసుకుంటాడు. వెంటనే ఆపరేషన్ చేయడంతో అరుణ బతుకుతుంది. సినిమాలో అరుణకు వైద్యం జరిగిన తీరు పూర్తిగా మార్పుచేశారు. అరుణ భాస్కర్ ను నవలలో పూర్తిగా అర్థం చేసుకున్న తరువాత అందరి సమక్షంలో పెళ్లి చేసుకుంటారు. ఇది సినిమాగా వచ్చేసరికి కేవలం డాక్టర్ సమక్షంలో ఆసుపత్రిలో లేవలేని స్థితిలో ఉన్న అరుణను పెళ్లి చేసుకున్నాడు. అంతవరకు డాక్టర్ అరుణ బతుకుతుందో లేదో చెప్పలేకపోతాడు. భాస్కర్ కూడా అరుణ బతుకుతుందని భావించలేదు. ఇంతలో ఆమెకు అపరేషన్ జరగడంతో బతికినట్లు చూపించారు. అసలు నవలలో అరుణకు ముందే ఒక సారి ఆపరేషన్ జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకుని భాస్కర్ ప్రకృతి వైద్యం చేయిస్తాడు. తద్వారా ఆరోగ్యం కుదుటపడిన తర్వాత భాస్కర్ తో పెళ్ళికి ఒప్పుకుంటుంది.

నవలలో అరుణకు ఆరోగ్యం పూర్తిగా బాగుపడటానికి ఆమె మానసికంగా ఆనందంగా ఉండడంతో, ప్రకృతి వైద్యం బాగా పనిచేసింది. సినిమాలో అరుణ బతకాలని భావించలేదు. అనుకోకుండా ఆమెకు ఆరోగ్యం బాగుపడింది. దీనితో తను భాస్కర్ తో జీవించాలనుకున్నది. నవలలో పెళ్లి విషయంలో ఇద్దరు తొందర పడలేదని తెలుస్తుంది. కానీ

---

[19] బలిపీఠం:పుట–83:2008

సినిమాలో ఇక చావు వెంటాడుతుంది కాబట్టి తొందరగా పెళ్లి జరిపించారు దర్శకులు. అరుణ, భాస్కర్ ఇరువురి విషయంలో ఒకరినొకరు తెలుసుకునే అవకాశం తక్కువగా ఉంది. భాస్కర్ బంధువులు ఎవరు వీరి పెళ్ళికి రాలేదు. నవలలో ఇద్దరు ఒకరిని ఒకరు పూర్తిగా అర్థం చేసుకుని కలసి బతకాలని భావించి పెళ్లి చేసుకునట్లు కనబడుతుంది. అరుణకు పూర్తిగా ఆరోగ్యం బాగుపడిన తర్వాత పెళ్లి చేసుకుంటారు. ఇలా ఇద్దరి పెళ్లి విషయంలోనే చాలా మార్పులు జరినట్లు గుర్తించవచ్చు.

నవల ముగింపుకు వచ్చేసరికి తప్పు తెలుసుకున్న అరుణ పశ్చాత్తాపంతో బాధ పడుతుంది. చివరకు పిల్లలకు కూడా సరిగా తిండి పెట్టలేక పోతుంది. అరుణకు మరోసారి గుండేనొప్పి రావడంతో డాక్టర్ ఆమెను ప్రకృతి ఆశ్రమంలో చేర్చుకుంటారు. మనోవేదనతో రగిలిపోతున్న అరుణకు ఎన్ని మందులు ఇచ్చిన పనిచేయవు. చివరి చూపుగా భాస్కర్ కు విషయం తెలిసి తార కూడా వెంట వస్తుంది. భాస్కర్ ను చూసిన అరుణ తనను క్షమించమని వేదుకుంటుంది.

"ఆవిణ్ణి, గోపిని కుడా మన ఇంటికే తీసుకు వచ్చేద్దాం. నాకు వాల్లతో కలిసి వుండాలని వుంది.[20]*"* అంటూ అరుణ సీతమ్మ, గోపి పట్ల ప్రవర్తించిన తీరు తలచుకొని అక్కడే కన్నుమూస్తుంది.

సినిమాలో దర్శకుడు ఇతివృత్త నిర్మాణంలో ముగింపులో తనదైన శైలి ప్రదర్శించాడు. అరుణకు ఉద్యోగం పోవడంతో చులకన అవుతుంది. అత్త జగదాంబ అరుణను, పిల్లలను వేదిస్తుంది. గుండేనొప్పి ఎక్కువ కావడంతో డాక్టర్ ఆసుపత్రిలో చేర్పించమంటారు. అత్త జగదాంబ డబ్బులు దండగా అని భావిస్తుంది. ఇన్ని అవమానాలు భరించిన అరుణ చివరకు తనవారికోసం. రాత్రి గాలివానలో సీతమ్మ ఇంటికి గుండెనొప్పితో వస్తుంది. వారి అభిమానం ముందు ఓడిపోయానని ఒప్పుకుంటూ భాస్కర్ కాళ్ళపై పడుతుంది. గోపి, జ్యోతిని ఇద్దరిని భాస్కర్ చేతిలో పెట్టి కన్నుమూస్తుంది. నవలలో చివరగా భాస్కర్, తార కలసి

[20] బలిపీఠం:పుట–254:2008

జీవించబోతున్నారు అనే సంకేతం చూపించే ప్రయత్నం చేశారు. కాని సినిమాలో మాత్రం తార పాత్రను ఎప్పుడో ముగించారు. నవలలో అరుణ, భాస్కర్ ఇంటికి వెళ్ళే సాహసం చేయలేక పోయింది. కాని సినిమాలో అరుణ, భాస్కర్ ఇంటిలోని వారి ఆదరాభిమానాలు చూసి, చలించి తలవంచుకుంది. నవలలో కంటే ఒక అడుగు ముందుకు వేసి దర్శకుడు కాలానుగుణంగా మార్పును కాంక్షించి అరుణను దళిత వాడకు వెళ్ళేట్లు చేశాడు. నవలలో లేని విధంగా తనదైన ముగింపు పలికే ప్రయత్నం చేశారు. తనులాగే తన పిల్లల్ని కులాంతర వివాహానికి ప్రోత్సహించినట్లు నవలలో కనబడదు. సినిమాలో కులాంతర వివాహాలు చేసుకోవాలని గోపిని, కూతురు జ్యోతిని ఇద్దరిని భాస్కర్ చేతిలో పెట్టి కన్నుమూస్తుంది. రాబోయే కాలానికి కులాంతర వివాహాలు జరగాలని సూచించారు. ఈమార్పు నవలలో లేదు. సినిమాలో మాత్రం చూపించారు. ఇలాంటి మార్పులు సినిమాలో మరిన్ని గుర్తించవచ్చు. ఇలా ఇతివృత్తాన్ని ముగింపులో మార్చిన ప్రేక్షకులు సినిమాకు వ్యాపార పరంగా ఘనవిజయం సాధించిపెట్టారు.

4.9. సంభాషణ

ఆంగ్లంలో Dailogue అనే పదానికి తెలుగులో సంభాషణ అనే అర్ధంలో ఉపయోగిస్తున్నారు. సినిమాకు, నాటకానికి సంభాషణలు ప్రాణం వంటివి. సంభాషణ అనేది నాటకంలో, సినిమాలో అత్యంతమౌలికమైనవి. ఈసంభాషణలు కథను నడిపించడంలోను పాత్రలను పరిచయం చేయడానికి, సన్నివేశాలకు అనుసంధానం చేయడంలో ప్రధాన భూమిక వహిస్తాయి. సినిమాలో, నాటకంలో, రచయిత సంభాషణల ద్వారా కథను రక్తి కట్టిస్తాడు. తద్వారా ప్రేక్షకులకు రసానందం కలుగుతుంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న సంభాషణలు అర్ధవంతంగాను, అందరికి సుపరిచితంగానూ ఉండాలి. అనంతమైన భావాల్ని అత్యంత చిన్న, చిన్న సంభాషణల్లో, మాటల్లో పాత్రల చేత పలికించాల్సి ఉంటుంది.

"సంభాషణం అంటే చక్కగా మాట్లాడటం, సల్లాపం, ఒడంబడిక, కుశలప్రశ్న, ఒకగుర్తు, మాట, సంకేత పదం.[21] *Dialogue అనే పదానికి 1, conversation as a feature of a book play. 2, a discussion*[22] *అనే నైఘంటుక అర్థాలున్నాయి.*

4.10. సంభాషణ నిర్వచనాలు

"పాత్రల మధ్య జరిగే సంభాషణను సంవాదం అంటాం. పాత్రల మనస్సులో ఉన్న అభిప్రాయాలను, వారి ఆలోచన ధోరణులను, విశ్వాసాలను, సభ్యత సంస్కృతులను, సాంఘిక స్థాయిలను విద్య వివేకాలను, కుల, మత, భాషా ప్రాంతీయులైనా అలవాట్లను నోటిమాటల్లో వ్యక్తం చేసేది సంవాదమే. సహజత, ఔచితి, వ్యవహారికత అన్నవి మూడు దీంట్లో ప్రస్ఫుటమౌతాయి. –పోరంకి దక్షిణామూర్తి[23]

పి.యస్ అప్పారావు *తెలుగునాటక వికాసం* గ్రంథంలో నాటకీయతలో సంభాషణలు అనేవి ప్రధానమైన భూమిక వహిస్తాయని వివరించారు. ఈ సంభాషణలను సంవాదమనే అర్థంలో ఉపయోగించారు. *"దృశ్య కావ్యమును శ్రావ్య కావ్యము నుండి వేరుచేసేడి గుణములలో ప్రధానమైనది సంవాద శైలి అనగా రచనలో కవి తానుగా వ్యక్తిత్వము కనబడకుండా ఉండుట. ఇంకా రెండవ గుణము సన్నివేశముల కూర్పులోని విశిష్టత. మూడవది కథాగమనములోని వేగము. నాలుగవది ప్రదర్శనర్హత. ఇచ్చట సంవాద మనగా ఇరువురు కూర్చుండి మాటాడుకొను పిచ్చా పాటి కాదు. ప్రశ్నోత్తర మాలిక కాదు. వాదోప వాదము కాదు. ఇరువురు స్నేహితులు కలియునప్పటి ముచట్లు (conversation) కావు. ఒక జిగి గల సన్నివేశమున కథా గమనానుకులముగా చేసేడి సంభాషణయే నాటకీయ సంవాద మనిపించుకోనును.*[24] అని వారి అభిప్రాయం చెప్పుతూనే ఇద్దరు కలిసి మాట్లాడుకున్నంత మాత్రాన అది నాటకీయత అనిపించుకోదని ఆసంభాషణల్లో కథకు

---

[21] తెలుగు– తెలుగు నిఘంటువు: 1033:2011

[22] Oxford English mini dictionary.2012:150

[23] కథానిక స్వరూప స్వభావాలు:పుట–257:2009

[24] నాటక వికాసం:పుట–95:1967

సంబందించిన పట్టుత్వం సన్నివేశ పూర్వకంగా ఉండాలని పై వారి అభిప్రాయాలను బట్టి చూస్తే తెలుస్తుంది.

*మాదిరాజు రంగారావు "**సమాలోచనం**" గ్రంథంలో సంభాషణల గురించి ప్రస్తావిస్తూ "నవలల్లో తరచు తటస్థపడే సంభాషణలను ఈ కింది విధంగా విభజింపవచ్చు. సాధారణం, ప్రసంగాకం, సుధీర్ఘం, సంక్షిప్తం, టెలిగ్రాఫిక్/అతి సంక్షిప్తం.*

సాధారణం:

జీవితంలో వివిధ సందర్భాల్లో మాట్లాడే సామాన్యమైన ధోరణి కలిగి ఉంటుంది. ఇందులో వాస్తవ చిత్రణం సహజత్వంతో ఎంతో సన్నిహితమైన అనుభవాన్ని కలిగించేదిగా ఉంటుంది.

ప్రసంగకం:

ఇందులో పాత్ర సంభాషణ ప్రసంగ ధోరణిలో ఉంటుంది. ఒక ఊపులో ఉద్రేకంతోనో సాలోచనతోనో సమాచారంతోనో, వివరణం తోనే విజ్ఞాన ప్రదర్శకంగానో ఉంటుంది. దీర్ఘత్వాన్ని కలిగి ఉండొచ్చు.

సుదీర్ఘం:

సంభాషణం కథాంశానికి మాత్రమే పరిమితమై దీర్ఘంగా సాగుతుంది. ప్రసంగకంలో అనేక విషయాలు వివిధ పార్శ్వాలలో స్పృశింప బడుతాయి. సుదీర్ఘంలో అన్య విషయాల ప్రసక్తి చాలా తక్కువగా ఉంటుంది. ఇది ఉద్రేకంతో ఆలోచనలతో కూడుకొంది. రచయితలో (ఎదో) విషయాన్ని ఇంకా బాగా వివరించాలన్న అభిప్రాయంవల్ల ఈ రకమైనా సంభాషణ అవతరిస్తుంది. ఎదుటి పాత్రను పురస్కరించుకొని సందర్భవశంగానే వివృతమౌతుంది. తగిన విధంగాను ఉంటుంది.

సంక్షిప్తం:

ఇందులో కథాగమనంలో వేగాన్ని అధికం చేసే లక్షణం ఉంది. అనవసమైన వివరాల జోలికి పోకుండా ఆవేశాన్ని, ఉదేకాన్ని ఎపుడు ఒకే స్థితిలో నిలుపుతూ ఆలోచన స్పర్శతో సంగ్రహంగా వ్యాకోప, వాక్య విన్యాసం ఉంటుంది. కథలో పాత్రపై ప్రధాన దృష్టితో అవసరం మేరలో వర్తిస్తూ ఎంతో ప్రభావాన్ని నెరపుతుంది. ఏంతో వ్యంగ చమత్కృతిని ప్రదర్శించే

లక్షణం కలిగి ఉంటుంది. నాటకీయ ధోరణికి దగ్గరగా పాత్ర మనస్తత్వంపై ఒరపిడులతో మెరుపులతో విలసిస్తుంది.

టెలిగ్రాఫిక్:

ఇది మరి అతి సంక్షిప్తత ఉంటుంది. మనస్తత్వ ప్రధానమైనా నవలల్లో దీన్ని బాగా చూడవచ్చు. కథలో అఖండ మైన వేగంతో తీవ్రతతో చిత్రమయ్యే పాత్ర మానసిక సంక్షోభాన్ని పూర్తిగా వ్యక్తం చేయడానికి వ్యవధానం లేకపోవడం చేత ఈధోరణి అవలంబితమౌతుంది. చాలా భాగం సంభాషణలో పదాల మధ్య వాక్యాల మధ్యన పైకి అనకుండా ఉండి, ఎదుటి పాత్ర ఆలోచనకు వదిలివేయబడుతుంది[25]" అంటూ సంభాషణల గురించి వివరించే ప్రయత్నం చేశారు. దీనిని బట్టి మనం నిత్యజీవితంలో వ్యవహరించే సంభాషణలన్ని పై విభాగాల్లో దేనిలో ఒక దానికి సంబంధించి ఉంటాయని తెలుస్తుంది.

4.11. నాటక సంభాషణ లక్షణాలు

తలతోటి పృథ్వీరాజ్ '***ఆత్రేయ నాటక సాహిత్యం-సంభాషణలు***' అనే గ్రంథంలో నాటక సంభాషణ లక్షణాలు ఈ విధంగా ఉన్నాయని ప్రస్తావించారు అవి.

1. సంభాషణ పాత్రల మానసిక తత్వాన్ని వెల్లడించాలి.

2. సంభాషణలు జరిగిన కథను ధ్వనింపచేస్తూ జరగబోయే కథను ముందుకు నడిపించేలా ఉండాలి.

3. సంభాషణలు సందర్భోచితంగా ఉండాలి.

4. సంభాషణలు ఔచిత్యంగా ఉండాలి.

5. సంభాషణలు సంక్షిప్తంగా ఉండాలి.

6. సంభాషణలు పాత్ర పరిధిని మించరాదు.

7. సంభాషణలు సహజంగా– వాస్తవికంగా ఉండాలి.

---

[25] సమాలోచనం:పుట–121:2003

అంటూ ఏడూ లక్షణాలను పొందుపరిచాడు. ఇవే లక్షణాలు సినిమాకు వర్తింపజేయవచ్చు. వీటిని పరిశీలించి చూడటం జరుగుతుంది.

1. సంభాషణ పాత్రల మానసిక తత్త్వాన్ని వెల్లడించాలి.

నాటకంలోని పాత్రలు వారి మానసిక స్థితిగతులను, హావభావాలను ఆపాత్ర సంభాషణల్లో వ్యక్తం కావాలి. ఈ విషయంలో రచయిత పాత్రల చేత వ్యక్తం చేసే సంభాషణలు, ఆ సన్నివేశానికి, సందర్భానికి తగినట్టు ఉండి ఆపాత్ర స్వభావం తెలిసేలా ఉండాలి. అప్పుడే ఆపాత్ర యొక్క ఔచిత్యం తెలుసుకునెందుకు ఆస్కారం ఉంటుంది.

2. సంభాషణలు జరిగిన కథను ధ్వనింపచేస్తూ జరగబోయే కథను ముందుకు నడిపించేలా ఉండాలి.

సంభాషణలు ఒక సన్నివేశానికి మరొక సన్నివేశానికి అనుసంధానం కలిగి ఉండాలి. ఈ సంభాషణలు జరిగిన కథను తెలియజేస్తూ, జరగబోయే కథను సూచించేవిధంగా ఉండాలి. ప్రతి సన్నివేశంలోని సంభాషణలకు సమన్వయం ఉంటే బాగుంటుంది. ఇవన్నీ కథను క్రమ పద్ధతిలో ముందుకు నడిపించే విధంగా ఉండాలి.

3.సంభాషణలు సందర్భోచితంగా ఉండాలి.

రచయిత సంభాషణ రాసేముందు సమయం, సన్నివేశం పాత్రలను మొదలగువాటిని దృష్టిలో పెట్టుకొని సంభాషణలు రాయవలసి ఉంటుంది. అలా ఉన్నప్పుడే ప్రేక్షకులకు రసానందం కలుగుతుంది. ఒకవేళ అసందర్భంగా ఉంటె రసభంగం కలుగుతుంది. తద్వారా ఆశించిన ప్రయేజనం నెరవేరక పోవచ్చు.

4. సంభాషణలు ఔచిత్యంగా ఉండాలి.

రచయిత సంభాషణలు రాసేటప్పుడు పాత్రను దృష్టిలో పెట్టుకొని రాయవలసి ఉంటుంది. పాత్ర చేత సంభాషణలు ఎంత మేరకు మాట్లాడించాలో రచయితకు తెలిసి ఉండాలి. ఒకవేల దినికి భిన్నంగా ఉన్నట్లయితే పాత్రల స్వభావం మారిపోతుంది. తద్వారా

ఉన్నతమైన పాత్రల యొక్క స్వభావాన్ని కించపరిచే విధంగా మారే అవకాశము ఉంది. దీని ద్వారా నాటక ఔచిత్యం కోల్పోయే అవకాశం ఉంది.

5. సంభాషణలు పాత్ర పరిధిని మించరాదు

రచయిత సంభాషణలు రాసే ముందు పాత్రోచిత భాషను పరిగణలోకి తీసుకోవలసి ఉంటుంది. అనగా పామరుడు, పండితుడిలాగా, మాట్లాడటం ద్వారా పాత్రదాని పరిధిని దాటిపోతుంది. ఇలాంటివి జరగకుండా రచయిత జాగ్రత్తపడాలి.

6. సంభాషణలు సంక్షిప్తంగా ఉండాలి.

సంభాషణల్లో దీర్ఘ సమాసాలు, అన్వయ క్లిష్టం కష్టమైన పదాలు వాడకుండా ఉండాలి. వీటన్నిటి రచయిత దృష్టిలో ఉంచుకొని రాయాల్సి ఉంటుంది. అనంతమైన భావాలను అత్యంత చిన్న, చిన్న పదాల రూపంలో సంభాషణలు కొనసాగించాలి. ఈ సంభాషణలు సగటు సామాన్యుడికి కూడా అర్థం అయ్యేటట్లు ఉండాలి. ఈ సంభాషణలు విన్న వెంటనే ప్రేక్షకుడికి అర్థం అవ్వడం ఎంతైనా అవసరం. సంభాషణలు పెద్దగా ఉంటె ఒక పాత్ర ఆ సంభాషణ కొనసాగిస్తే మిగత పాత్రలు చూస్తూ ఉండాల్సి వస్తుంది. దీని ద్వారా ప్రేక్షకులు విసుగుతో పాటు, రసభంగం కలిగే అవకాశం ఉంది. తద్వారా నాటకంలో వేగం కూడా మందగించవచ్చు. సంభాషణలు ఎక్కువ కాకుండా, చిన్న చిన్నగా ఉండటం, పాత్రల మధ్య సమన్వయం కుదర్చడం ద్వారా సామాన్యులకు రసానందం కలిగించే అవకాశం ఉంది.

7. సంభాషణలు సహజంగా– వాస్తవికంగా ఉండాలి.

సంభాషణల విషయంలో మరో ముఖ్యమైన విషయం ఇవి సహజంగా, వాస్తవానికి దగ్గరగా, సరళంగా నిత్య జీవితంలోని ప్రజలు మాట్లాడుకునే భాషలో ఉండటం ఎంతైనా అవసరం. పాత్రలు మాట్లాడే మాటలు నాటకం చూస్తున్న ప్రేక్షకులకు అందరికి ఒకే విధంగా అర్థం కావాలి. అప్పుడే సంభాషణల యొక్క ప్రయోజనం నెరవేరిందని భావించవచ్చు. ఈ సంభాషణల్లో హాస్యం, వ్యంగ్యం, శృంగారం, కరుణ లాంటి రసాలను సంభాషణల్లో కొనసాగించడం ద్వారా నాటకం రక్తి కట్టడమే గాకుండా ప్రేక్షకుడికి రసానందం కలుగుతుంది. ఈ లక్షణాలను బట్టి చూస్తే సంభాషణలు నాటకంలో గాని, సినిమాలో గాని

సామాన్య మానవులు మాట్లాడే భాషలో ఉంటూ, అందరిని ఆకర్షించాలని తెలుస్తుంది. ఈ సంభాషణలు సమయానికి, సందర్భానినికి సముచితంగా ఉండి ప్రేక్షకులు అందులో లీనమవ్వాలి. వీటిని నేటి కాలంలో సినిమాలకు కూడా అనువర్తింపజేయవచ్చు. ఎందుకంటే నాటకానికైనా, సినిమాకైనా ప్రధానమైనవి సంభాషణలు.

4.12. సంభాషణలు–విభజన

సాహితీవేత్తలు అధ్యయన సౌలభ్యం కోసం సంభాషణలను వివిధ భాగాలుగా విభజించడం జరిగింది. '***శిల్పప్రభావతి***' గ్రంథంలో రాచపాళెం చంద్రశేఖర రెడ్డి ఈ విధంగా విభజించారు అవి.

"ఉక్త ప్రత్యుక్తము

లక్ష్యాంతర సంభాషణము

అనుసరణ సంభాషణము

స్వగత సంభాషణము

గూఢార్థ సంభాషణము

వ్యాజస్తుత్యాత్మక సంభాషణము

హఠాత్సంభాషణము

అనునయాత్మక సంభాషణము

ఎత్తి(దెప్పి)పొడుపు సంభాషణము

ఆక్షేపాత్మక సంభాషణము[26]" అని వివిధ రకాలుగా వర్గీకరించారు. తలతోటి పృథ్వీరాజ్ ***"ఆత్రేయ నాటక సాహిత్యం–సంభాషణలు"*** అనే గ్రంథంలో సంభాషణ లను ప్రధానంగా ఈక్రింది విధంగా విభజించారు.

1. **ప్రేమ సంభాషణలు**
2. **సెంటిమెంటల్ సంభాషణలు**

---

[26] శిల్పప్రభావతి:పుట–91–97:1980

3. హాస్య సంభాషణలు

4. స్వ సంభాషణలు

5. వ్యంగ్య సంభాషణలు

6. భావగర్భిత సంభాషణలు

7. ప్రభోదాత్మక సంభాషణలు

8. నిర్వచనాత్మక సంభాషణలు

9. వేదాంత సంభాషణలు

10. తార్కిక సంభాషణలు

11. వర్ణనాత్మక–కవితాత్మక–ప్రతీకాత్మక సంభాషణలు

12. రాజకీయ సంభాషణలు.

సంభాషణల విషయంలో పై ఇద్దరు చేసిన విభజన దాదాపుగా దగ్గరగా ఉన్న కొంత వైవిధ్యం కనిపిస్తుంది. ఈ విభజనవల్ల సంభాషణలు ఏ విభాగానికి చెందుతాయో విశ్లేషించవచ్చు. తలతోటి పృథ్వీరాజ్ విభజన సినిమా సంభాషణలకు దగ్గరగా ఉందని భావించి, వీటిని నా పరిశోధన అంశ సినిమాలైన *ఏకవీర, బలిపీఠాలకు* అనువర్తింపజేయడం జరుగుతుంది. పై విభజన ద్వారా ఈ సంభాషణలు భిన్న సందర్భాల్లో *ఏకవీర, బలిపీఠం* సినిమాలో ఎక్కడెక్కడ, ఎలా ఉపయోగించారు అనేది కూడా విశ్లేషించడం జరుగుతుంది.

4.12.1. ప్రేమ సంభాషణలు

సాహిత్యం చదవడం ద్వారా సమాజాన్ని ప్రేమించే లక్షణం అలవడుతుంది. యువతి యువకుల మధ్య గాని, భార్య భర్తల మధ్య గాని, మరే ఇతర పాత్రల మధ్య గాని మనసులోని ప్రేమను ఇతరులపై ప్రదర్శిస్తూ సాగిన సంభాషణలు ఈకోవలోనికి వస్తాయి. ఈ విధమైన సంభాషణలు సినిమాలో ఎక్కువగా యువతి యువకుల మధ్య, ప్రేమికుల మధ్య చూడవచ్చు. ఇందులో ఒకపాత్ర మిగత పాత్రాలపై మాటల ద్వారా, అభినయం ద్వారా వారిపై ప్రేమను వ్యక్తం చేస్తారు.

ఏకవీర సినిమా విషయానికి వస్తే మీనాక్షి కుట్టాన్ ను చూసిన సందర్భంలో ఆమె మనసులోని ప్రేమను వ్యక్తం చేస్తుంది. ***"ఇతడు నిజంగానే యువరాజుల ఉన్నాడు. ఇతడే***

నాకలల వలరాజైతే, నేనే అతని రాణి నైతే" అనడం ద్వారా మీనాక్షి, కుట్టాన్ పై ప్రేమను వ్యక్తం చేసే సంభాషణగా దీనిని భావించవచ్చు. ఇది ప్రేమికుల మధ్య సాగిన ప్రేమ సంభాషణలు. ఇక్కడ ఇద్దరి మధ్య ఉన్నది స్త్రీ పురుషుల ప్రేమ. వీరు ఒకరినొకరు భార్యభర్తలు కావడానికి ఒకరిపై మరొకరికి ప్రేమను వ్యక్తం చేయడానికి ఉన్న సంభాషణ. మరొక సందర్భంలో కుట్టాన్ వీరభూపతిని ఉద్దేశించి "***ఎన్నాళ్లో నా వీరా నిన్ను చూడందే ఎన్నాళ్లైనా ఉండగలనా***" ఇక్కడ మిత్రులు ఇద్దరు ప్రాణ స్నేహితులు ఒకరంటే ఒకరికి ప్రేమ, గౌరవం, అభిమానం ఉన్నవారు. వీరి మధ్య ఉన్న ప్రేమ సోదర ప్రేమ. చిన్న నాటి నుండి కలిసి చదువుకున్నారు. వీరు చదువు ముగించుకొని వెళ్లిపోతున్న సందర్భంలో వీరి మధ్య ఉన్న సోదర ప్రేమను కుట్టాన్ వ్యక్తం చేస్తాడు.

బలిపీఠం సినిమా విషయానికి వచ్చేసరికి అరుణ భాస్కర్ మధ్య జరిగిన సంభాషణలు చూస్తే భార్య భర్తల మధ్య ఉన్న ప్రేమను చూడవచ్చు. భాస్కర్ బొంబాయి వెళ్ళవలసి వచ్చిన సందర్భంలో ***"అరుణ ఓ పంజేయనా నీకు రోజు ఒక ఉత్తరం రాస్తూ ఉంటాను, నాకు బదులు దానిని ప్రక్కన బెట్టుకుని.. అరుణ నిన్నింత తెలిగ్గా సముదాయిస్తున్నాను గాని నేను మాత్రం ఉండగలనా"*** అంటూ భాస్కర్ తన ఎడబాటును భార్య ముందు వ్యక్తం చేస్తాడు. ఇలా సినిమాలో ప్రేమ సంభాషణలు సినిమాలో ప్రేక్షకులు చూడవచ్చు.

4.12.2. సెంటిమెంటల్ సంభాషణలు

ఈ రకం సంభాషణలు ఎక్కువగా కరుణ రసంతో కూడుకుని ఉండటం చూడవచ్చు. నటుడు పాత్రలో లీనమై, తన హవ భావాల ద్వారా ఎదుటి వారి హృదయాన్ని తాకి, వారిని ఈ సన్నివేశంలో మమేకం చేసుకోవడం జరుగుతుంది. ఇదంతా మన ఎదుట జరుగుతుందని భావించిన ప్రేక్షకుడు సమయానికి తగినట్టు స్పందిస్తాడు. తద్వారా రసానుభూతి పొందటం చూడవచ్చు. ఇందులో లీనమైన ప్రేక్షకుడు కంటతడి పెడుతాడు.

ఏకవీర సినిమా విషయానికి వస్తే మీనాక్షికి చెప్పకుండా కుట్టాన్ మరొకరిని పెళ్లి చేసుకున్నాడని తెలుస్తుంది. దీనితో తను జీవితాంతం ఎవరిని పెళ్లి చేసుకోక ఇలాగే ఉంటానని అన్నప్పుడు మీనాక్షి తల్లి "***మీనా మీనా అలా అనకు మీనా పదే పదే ఈ మాటని నా గుండె***

చీల్చకు మీమీదే పంచ ప్రాణాలు పెట్టుకున్న నీ కన్నతల్లిని ఉసూరనిపించకు". ఇలా సినిమాలో కరుణ రసాత్మకంగా సంభాషణలు కొనసాగుతుంది. తల్లి కూతురును పెళ్లి చేసుకొమ్మనే సందర్భాన్ని చూడవచ్చు. ఇది పెళ్లి విషయమై తల్లి కూతుళ్ళ మధ్య సాగిన సెంటిమెంటు సంభాషణలు.

ఏకవీర సినిమా ముగింపులో వీరభూపతి, మిత్రుడు కుట్టాన్ కు ద్రోహం చేశానని తలచి ఆత్మహత్య చేసుకున్న సందర్భంలో ఇద్దరి మధ్య సాగే సంభాషణలు ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తుంది. ***"వీరా వీరా ఏమిటిది వీరా ఏమిటిది విధి ఆడిన చదరంగంలో ఇద్దరం ఒకే విధమైన పాచికలమయ్యామా వీరా. నిప్పులాంటి సత్యాన్ని ఇంత సేపు గుప్పిట్లో దాచుకున్నావా? తెలియక చేసిన దోషం తెలిసి, తెలిసి బలియైపోయవా వీరా"*** అంటూ వీరభూపతిని తనకౌగిలి లోనికి తీసుకొని కుట్టాన్ కన్నీటి సముద్రంలో మునిగిపోతాడు.

బలిపీఠం సినిమా ముగింపులో చావు నుండి తప్పించుకోలేనని తెలిసిన *అరుణ చివరి మాటలు ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తుంది.* ***"ఆనాడు బ్రతకాలని ఆశ లేదు. ఇప్పుడు బ్రతకాలని ఆశ ఉన్న బ్రతకలేను బ్రతకను"*** అంటూ భాస్కర్ తో సినిమా చివరి సన్నివేశంలో అంటుంది. అరుణ పిల్లలు ఇద్దరు చిన్న వాళ్ళు. ఈ సందర్భంలో ఆమె నోటి నుండి పలికిన మాటలు ప్రేక్షకులను శోకంలో ముంచేస్తుంది. ఇలాంటి సన్నివేశాలు సెంటిమెంట్ సన్నివేశాల కోవలోనికి వస్తాయి.

4.12.3. హాస్య సంభాషణలు

ప్రేక్షకులను నవ్వించడానికి రచయితలు సంభాషణలు రాసేటప్పుడు హాస్య సన్నివేశాలను, పాత్రలను సినిమాలో, నాటకంలో ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తారు. కొన్ని పాత్రలను ప్రత్యేకించి నవ్వులు పూయించడం కోసం ఎన్నుకుంటారు. ఈపాత్రలు సంభాషణల ద్వారా తమ హావభావాల ద్వారా ప్రేక్షకులను ఆనందింపచేస్తారు. ఏకవీర సినిమా విషయంలో కుట్టాన్ సేతుపతి అంగరక్షకుడు భట్టును సినిమాలో హాస్య పాత్రగా చూపించారు. ***"హి. హి. ఏం చేయమంటారు చెప్పండి. ఏలిన వారి నీడను ఎదిగిన మిరిచెట్టు ఊడను. అసలేక్కడో కొసరు అక్కడే ఇలా పోనివ్వండి జీవితం"*** అంటూ తన మాటలు, అభినయం, హావభావాల ద్వారా ప్రేక్షకులను నవ్వించే ప్రయత్నం చేస్తుంది.

బలిపీఠం సినిమా విషయానికి వస్తే ఇక్కడ జేమ్స్ పాత్ర ద్వారా హాస్యం పండించే ప్రయత్నం జరిగిందని చెప్పవచ్చు. ఆసుపత్రిలో ***"మీరు చేసిన పనికి మాకు చాలా ఆనందంగా ఉంది. మీరు మంచి ఆదర్శ వంతులు ఇంకా మీ ఆదర్శాల వెనుకాల మేము పరుగెడుతాము"*** అంటూ ఆసుపత్రిలో ఉన్న భాస్కర్ ను అభినందిస్తాడు. ఈ సందర్భంలో సాగిన సంభాషణలు ప్రేక్షకులను, అక్కడి వారిని నవ్వించే ప్రయత్నం చేస్తుంది. ఇక్కడ పాత్ర అభినయంతో పాటు సంభాషణలు తోడై మరింత హాస్యం పండించారు.

4.12.4. స్వ సంభాషణలు

పాత్ర తన మనస్సుతో గాని, ఎదుటి వారి చిత్రపటంతో గాని, లేదా తనలో తాను గాని మాట్లాడు కోవడాన్ని స్వ సంభాషణలుగా భావించవచ్చు. ఏకవీర సినిమాలో గల స్వ సంభాషణలు పరిశీలిస్తే కుట్టాన్ సినిమా ప్రారంభంలో కొలనులో పుష్పించిన పద్మాన్ని చూస్తూ తనలో తాను ***"ఉభయ సంధ్యలు ఉభికి వస్తున్న మధుర ప్రభాతం పరమేశ్వరుడు ప్రపంచానికి అందిస్తున్న ప్రణయ పాఠం"*** అని ప్రకృతిలో ఉన్న కమలాన్ని, దాని అందాన్ని చూసి సంభాషించు కుంటాడు.

బలిపీఠం సినిమా విషయానికి వచ్చేసరికి తార భాస్కర్ ను ప్రేమిస్తుంది. ఈ విషయం భాస్కర్ కు స్వయంగా చెప్పలేక అతడి చిత్రపటాన్ని ముందు పెట్టుకుని దానిని భాస్కర్ గా భావించి తనలోని ప్రేమను ***"ఏమండి నిజంగా చెప్పండి నన్ను పెళ్లి చేసుకుంటారా? అసలు మాట్లాడరా? ఇది చదువుకున్నాకైనా మాట్లాడరా?"*** అంటూ తనలో తాను సంభాషించు కొంటుంది. ఈరెండు సినిమాల్లోని ఈ సన్నివేశాలు వారు మాట్లాడిన మాటలు స్వ సంభాషణలుగా పరిగణించవచ్చు.

4.12.5. వ్యంగ్య సంభాషణలు

సినిమాలో హేళన, ఎత్తిపొడుపు, వెక్కిరింత ద్వారా కొనసాగే సంభాషణలు వ్యంగ్య సంభాషణలు కోవలోనికి వస్తాయి. చెప్పదలిచిన భావాన్ని వ్యంగ్యంగా చెప్పడం చూడవచ్చు. దాదాపు చాలా సినిమాలో ఏదో ఒక సందర్భంలో ఈ రకమైన సంభాషణ ఉంటుంది. ఏకవీర సినిమాలో కూడా ఇలాంటి వ్యంగ్య సంభాషణలు ఉన్నాయి. ఏకవీర కంకణం కింద జారిపడినప్పుడు దాని కోసం అమృతం కిందకు వస్తుంది. అప్పుడు సాగిన సంభాషణల్లో

హేళన, వ్యంగం కనబడుతుంది."***నాకా మాత్రం తెలీలేదు మట్టిబుర్ర, అని గృహయజమాని అన్నపుడు, అమృతం చెప్పనక్కర లేదు చూస్తే తెలిటం లేదు"*** అంటుంది ఇక్కడ గృహయజమానిది మట్టి బుర్రనేది అమృతం వ్యంగ్యంగా తన సంభాషణల ద్వారా ప్రేక్షకులకు వివరించింది.

4.12.6. భావగర్భిత సంభాషణలు

రచయిత కొన్ని సందర్భాల్లో సంభాషణల్లోని భావం లోపల దాగి ఉండి పైకి మరోవిధంగా అర్థం స్ఫురించేలా సంభాషణలు రాస్తారు. ఇవి ఏకవీర సినిమాలో వీరభూపతి ఏకవీరను కొలనులో కలుసుకున్న సన్నివేశంలో, అక్కడికి వచ్చిన ఏకవీర తండ్రి కొలనులో నుండి బయటకు రమ్మన్నప్పుడు ***"నెలరాజు దిగివచ్చాడమ్మ కొలనులోనికి వలపులొలికిస్తూ నన్ను పులకించడానికి"*** అని తల్లితో అంటుంది. ఇక్కడ ఏకవీర వీరభూపతితో గడిపిన క్షణాలని చంద్రునితో పోల్చుకుంటుంది.

4.12.7. ప్రభోదాత్మక సంభాషణలు

సినిమాలో కొన్ని సంభాషణలు ప్రభోదాత్మకంగా ఉండటం చూడవచ్చు. రచయిత జాతిని, ప్రజలను మేల్కొల్పడానికి ఉద్దేశించి అక్కడక్కడ కొన్ని సంభాషణలు అవసరాన్ని బట్టి సినిమాలో పొందుపరుస్తారు. బలిపీఠం సినిమాలో అరుణ చావుబతుకుల మధ్య కొట్టు కుంటూ, చివరి కోరికగా పుణ్యస్త్రీగా కన్నుమూయాలను కుంటుంది. కానీ ఆమెను ఈ సమయంలో ఎవరు పెళ్లి చేసుకుంటారని బాధ పడుతుంది. అప్పుడు డాక్టర్ రాధాపతి ***"మూఢ నమ్మకాలూ, సనాతనా ఆచారాలు పాతుకుపోయిన ఆరోజుల్లోనే వితంతూ వివాహాన్ని పునరుద్ధరించారమ్మ. ఆనాడు కందుకూరి వీరేశలింగం గారు నాటిన మొక్కలు నేడు మహా వృక్షాలై చిగురిస్తున్నై. ఆబాటలో నడుస్తున్న మనుషులు ఉన్నారమ్మ మనుషులు ఉన్నారు."*** అంటూ అరుణకు జీవితం మీద ఆశలు చిగురించేటట్లు సంభాషణలు సాగుతాయి. ఇలాంటి సంభాషణలను ప్రభోదాత్మక సంభాషణలుగా భావించాలి.

అరుణ దగ్గర ఉండలేక భాస్కర్ కరుణ సమాజానికి వచ్చినప్పుడు ఆమెను ఉద్దేశించి మహర్షి భాస్కర్ తో ***"భాస్కరుడు దూరమైన కొద్ది చీకటి దగ్గరౌతుంది. తన తప్పు తెలుసుకోవ డానికి ఆమె కొన్నాళ్ళు ఆచీకట్లోనే ఉండటం అవసరం."*** అని మహర్షి భాస్కర్ ను ఓదార్చుతూ

అతని విలువను శ్లాఘిస్తాడు. అరుణకు జ్ఞానోదయం కావాలంటే కొంతకాలం అలా ఉండాలని ఇరువురి మధ్య సంభాషణలు కొనసాగించారు.

4.12.8. నిర్వచనాత్మక సంభాషణలు

కొన్ని సంభాషణనలు నిర్వచనాత్మకంగా ఉంటాయి. జీవితాన్ని, అందాన్ని, డబ్బును మనుషులను, మానవత్వాన్ని ఇలా దేనినైన ఆ సమయంలో, సందర్భానికి తగ్గట్టు నిర్వచించడాన్ని ఈ కోవలోనికి వచ్చేవిగా చెప్పవచ్చు.

4.12.9. వేదాంత సంభాషణలు

'వేదాంతి అనే పదానికి వేదాంత శాస్త్రం తెలిసిన వాడు, బ్రహ్మవాది, జ్ఞానం పట్ల ఆసక్తి ఉన్నవాడు.[27] సర్వం తెలిసి జీవితసారం గ్రహించి మాట్లాడే వారిని వేదాంతి అని భావిస్తారు. ఏకవీర సినిమాలో అమృతం మాటలు కూడా వేదాంత ధోరణిలోనే కొనసాగుతాయి. దగ్గరే ఉన్న భార్య ఏకవీరను పలకరించకుండా, కుట్టాన్ పూర్వ ప్రేయసి మీనాక్షి గురించి ఆలోచిస్తాడు. ఆ సమయంలో అతను రామనాథపురం వెల్లుతున్నాను, అని ఏకవీరతో చెప్పిన సందర్భంలో అమృతం ***"అందిన పళ్ళు పులుపు, దూరపు కొండలు నునుపు, దీని భావమేమి తిరుమలేశా. ఉత్తముల కోపం క్షణకాలం"*** అంటుంది. అమృతం చిన్నపిల్ల సమయానికి తగినట్లు కుట్టాన్ ముందు మాట్లాడుతుంది. వేదాంత పరమైన జీవితసారం తెలిపే విధంగా సినిమాలో సంభాషణలు కొనసాగాయి.

4.12.10. తార్కిక సంభాషణలు

'తర్కం అనే పదానికి న్యాయశాస్త్రం, మీమాంసా శాస్త్రం, కోరిక, వాదం, కలహ, ఊహ[28] అనే నైఘంటుక అర్థాలు ఉన్నాయి. వాదంతో సాగే సంభాషణలను తార్కిక సంభాషణలుగా భావించవచ్చు. ఈ సంభాషణలు ఎక్కువగా వాదనతో కూడుకొని ఉంటాయి. చలనచిత్రాల్లో ముఖ్యంగా న్యాయస్థానంలో ఇలాంటి సంభాషణలు ఎక్కువగా కనబడుతాయి. ఇవి వాదనకు, నిరూపణకు తగినవిగా ఉండటం చూడవచ్చు. బలిపీఠం సినిమాలో భాస్కర్ అరుణ మధ్య సంభాషణలు ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

---

[27] తెలుగు–తెలుగు నిఘంటువు:969:2011

[28] తెలుగు–తెలుగు నిఘంటువు:411:2011

అరుణ: ఎత్తిపోడుస్తున్నారా?

భాస్కర్: లేదు గుర్తు చేస్తున్నాను

అరుణ: ఎందుకలా కొత్తగా మాట్లాడుతున్నారు?

భాస్కర్: కొత్తదారిలో కాలుపెట్టాను గనుకా

అరుణ: మీరు మారిపోతున్నారు

భాస్కర్: మారక తప్పడం లేదు.

అంటూ సినిమాలో ఇద్దరి మధ్య జరిగిన సంభాషణలు వాదంతో కొనసాగినట్లు ఈ సంభాషణ ద్వారా అర్థం చేసుకోవచ్చు. ఇందులో తర్కబద్దంగా ఇద్దరి మధ్య సంభాషణలు ఉన్నాయి.

4.12.11. వర్ణనాత్మక –కవితాత్మక –ప్రతీకాత్మక సంభాషణలు

రచయిత సంభాషణలను కొన్ని సందర్భాల్లో పాత్ర నోటితో కవితాత్మకంగా పలికించిన సందర్భాలు సినిమాలలో చూడవచ్చు. ఏకవీర సినిమాలో కుట్టాన్ ఏకవీరకు లేఖ పంపించే క్రమంలో ***"గతం మంచులా కరిగిపోయింది. ఔను గతం మంచులా కరిగిపోయింది. వర్తమానం కిరణంలా మెరిసిపోతుంది. బంగారు కిరణాల వెలుగులో నాహృదయం పరుగులు తీస్తుంది"*** అంటూ కుట్టాన్ గతాన్ని మంచుతో పోల్చడం. వర్తమానాన్ని కిరణంతో పోల్చుతూ సంభాషణలు కొనసాగించారు. ఈ సంభాషణలు కవితాత్మకంగా కొనసాగినవి.

4.12.12. రాజకీయ సంభాషణలు

అధికారం పొందటం కోసం ఒక సమూహం చేసే ఎత్తులు జిత్తులను రాజకీయంగా చెప్పుకోవచ్చు. చలనచిత్రాల్లో ముఖ్యంగా పౌరాణిక చిత్రాల్లో, సాంఘిక చిత్రాల్లో రాజకీయ సంభాషణలు ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. ఏకవీర సినిమా విషయంలో యువరాజు తిరుమల నాయుడు ***"సేతుపతి మన నగరాన్ని శత్రుసైన్యం చుట్టుముట్టింది. ఇది మన పరాక్రమానికే పరీక్ష సమయం. వాళ్ళు ఏరి పంపిన యోధునితో మన యువ యోధులలో ఒకరు ద్వంద్వ యుద్ధం చేయాలట. ఈ గెలుపును బట్టే మన భవిష్యత్తు నిర్ణయమౌతుంది. ఈ గురుతర బాధ్యత నీ మీద మోపుతున్నాను"*** అంటూ కుట్టాన్ ను యుద్ధానికి సిద్ధం కమ్మని ఆదేశిస్తాడు. దానితో యుద్ధంలో పాల్గొని విజయం సాధిస్తాడు. ఈ సంభాషణలు వల్ల

శత్రువులు రాజ్యాన్ని చుట్టూ ముట్టడంతో అధికారం నిలుపు కోవడం కోసం యుద్ధం చేయాల్సి ఉంటుంది. ఈ సంభాషణలు ఇద్దరి మధ్య రాజ్యాధికారం నిలుపుకోవడం కోసం సాగాయి.

సంభాషణలు అనేవి కథ, నవల, కావ్యం మొదలగు ప్రక్రియల నుండి నాటకాన్ని ప్రత్యేకంగా నిలుపుతుంది. ఇది సినిమాకు కూడా వర్తిస్తుంది. భిన్న ప్రక్రియలలో పాత్రలు ఉన్నా సంభాషణల ద్వారా కథను నడపడం అనేది సినిమా యొక్క ప్రత్యేకత. ఇతర ప్రక్రియల్లో సంభాషణలు ఉన్నాగాని, అవి కథకు తగినంత బిగువు లేకపోతె, నాటకీయత రావడం కష్టం. ఈ సంభాషణలు సన్నివేశ ఔచిత్యానికి భంగం కలిగించకుండా ఉండాలి. సన్నివేశానికి భంగం కలిగించే సంభాషణలు ఏవిధమైన పాత్ర నోటిగుండా పలికించక పోవడం ఎంతైనా అవసరం. ఒకవేళ సన్నివేశానికి భిన్నంగా సంభాషణలు కొనసాగితే ప్రేక్షకులకు రసభంగం కలిగే ఆస్కారం ఉంది. తద్వారా సంభాషణల యొక్క ఔచిత్యం దెబ్బతిని సినిమా, నాటకం ప్రేక్షకుల ఆదరణ కోల్పోతుంది. తద్వారా ఆశించిన ప్రయోజనం నేరవేరదని చెప్పుకోవాలి.

4.13. *ఏకవీర నవల, సినిమా* సంభాషణలు–మార్పుచేర్పులు

ఏకవీర నవలను సినిమాగా తీసే క్రమంలో నవలలో ఉన్న సంభాషణలను సినిమాగా మార్చేప్పుడు చాలా వరకు మార్పులు సంభవించాయి. ఈ మార్పుల వల్ల సినిమా ఎలా ఉంది? అనే అంశాలతో పాటు, వాటి పర్యావసానాలను విశ్లేషణ చేయడం జరుగుతుంది. ఇద్దరి మధ్యన జరుగు అర్థవంతమైన మాటలను సంభాషణలు అంటారు. ఏకవీర నవలలో ప్రధాన పాత్రలైనా కుట్టాన్, వీరభూపతి, ఏకవీర, మీనాక్షి మొదలగు పాత్రల మధ్య సంభాషణలు ఏవిధంగా ఉన్నాయో పరిశోధనాత్మకంగా అధ్యయనం చేసే ప్రయత్నం చేస్తాను.

4.13.1. ఏకవీర నవల–సినిమా ప్రారంభం

రచయిత నవలను ఎలా ప్రారంభించారు. వర్ణన రూపంలో ఉన్న అంశాలు సినిమాలో నాటకీయంగా ఎలా మార్చారు. దీనిని దర్శకులు సినిమాలో ఎలా ప్రారంభించారు అనే అంశాలతో పాటు, ఈ క్రమంలో ఉన్న మార్పుచేర్పులు విశ్లేషిస్తాను.

నవల ప్రారంభం కల్పనలతో కూడి వర్ణన ప్రధానంగా ముందుకు సాగుతుంది. అలాగే ఏకవీర కూడా వైగై నది వర్ణనతో ప్రారంభమౌతుంది. *"అది వేసగి వైగై నది కృశించి ప్రోషిత భర్తృక వలె సన్నగిల్లినది. ఈ నది పుట్టుకకు కారణముగా మధురా నగరమున సేవించి యున్న శ్రీ మీనాక్షి సుందరేశ్వరుల వివాహమునకు సంబంధించిన యొక్క కథ. మీనాక్షి దేవి పాండ్య రాజు కొమరిత పార్వతి దేవి యవతారము. ఆమె పుట్టిన నాటి నుండి లోక నాయకుడును నాది భిక్షువునగు శ్రీసుందరేశ్వరునే వరించియున్నది. ఆమె బుద్ధి మరలించుటకు శక్యముగాక రాజు కూడా నామేను సుందరేశ్వరున కిచ్చుటకు సమ్మతించెను. ఆమె యన్నగారికి కిష్టమే లేదు. వివాహమునకు శ్రీసుందరేశ్వరులు తరలివచ్చినారు. పరివారము బంధువులు లేరు. ఆదిభిక్షువు తానొక్కడే వచ్చినాడు. తగినట్లుగా నెంతయు పెద్దగా వివాహ ప్రయత్నము చేసిన పాండ్యరాజు నిస్సారపడిపోయి నాడు. చేసిన ప్రయత్నములు చూపి, తెచ్చిన పదార్థములు చూపి ఇవన్నియు నేమి కావలెనని నిందించినాడు. పరమేశ్వరుడు నవ్వి తన వెంట గొనివచ్చిన యొక కుర్రవానిని చూపి యా పదార్థము లన్నియు నా కుర్రాడు భుజించునన్నాడు. అతడొక రాక్షసుడు అతని పేరు కండోదరుడు. అతనిలో భగవంతుడు క్షుదాగ్ని సహస్రాముఖంబులుగ ప్రజ్వలింప జేసినాడు. కండోదరుడు సకల పదార్థములు నారగించి దాహమని యారచినాడు. మధురలోని బావులు చెరువులు చాలలేదు. కుండోదరుని చేయి పట్టుమని పరమేశ్వరుడు తన శిరోభాగమున భగీరథీ మహా ప్రవాహమును నడ్డగించు జటాసమూహములో నొక జట సడలించినాడు. ఆరీతిగా పరమేశ్వరుడు జటావివరాగ్ర వినిస్సృతయగు గంగానది మధురా సమీపమున వైగై నదియై ప్రవహించినది. పర్వతాగ్రముల నుండి ప్రవహించు సెలయేటి వలె వైగై మిగులు తొందర కత్తే. వైగై యనగా ద్రావిడ భాషలో చేయిపట్టుము అని యర్థము[29]."* అంటూ రచయిత వైగై నది పుట్టుకను పరిచయం చేస్తూ, ఇప్పుడు ఆ నది ఎలా ఉన్నదో చూపించాడు. అన్ని అవసరాలకు తాగు నీటితో సహా, తీర్చుతుందని పేర్కొన్నాడు. ప్రస్తుతం ఆ నది వేసవి తాకిడికి సన్నగా మారిందని వివరించాడు. దీని తరువాత నుండి ఏకవీర కథ

[29] ఏకవీర:పుట–1–2:1981

మొదలవుతుంది. ఏకవీర నవలలో వైగై నది ఒక పాత్రగా కనబడుతుంది. ఈ నదిని ఏకవీర పాత్రకు ప్రతీకగా భావించవచ్చు. నవల వైగై నదితో ప్రారంభమై ఈ నది తోనే ముగుస్తుంది. ఇలా వర్ణన రూపంలో ఉన్నది నాటకీయంగా మలచిన క్రమంలో సంభాషణలు ఎలా ఉన్నాయో సినిమాలో చూద్దాం.

సినిమా ప్రారంభం చూస్తే సహజంగా సినిమా తీయడానికి తయారుచేసిన చిత్రకథను ఈ విధంగా రూపొందిస్తారు. ఒక పేజిని తీసుకొని దానిని రెండు భాగాలుగా విభజించు కుంటారు. అందులో పేజికి ఎడమవైపు కథనం రాస్తారు. ఇందులో సమయం, సందర్భం, దృశ్యం లోపల, బయట, మొదలగు వివరాలు పొందుపరుస్తారు. ఇంక కొంచెం ముందుకు ఆలోచించిన దర్శకులు ఆభాగంలో కథనానికి సంబంధించిన చిత్రాలను నటన సౌలభ్యం కోసం వేసుకుంటారు. తద్వారా సినిమాను మరింత అందంగా, సమర్థవంతంగా తెర కెక్కించేందుకు అవకాశం ఉంటుంది. ఇక పేజిలో కుడివైపు సంభాషణలు రాస్తారు. ఇలా చిత్రకథ తయారు చేస్తారు. ఏకవీర నవల సినిమాగా మారిన క్రమంలో సంభాషణలను పరిశీలించే ప్రయత్నం జరుగుతుంది.

ఏకవీర సినిమా ప్రారంభం

దేవాలయం లోపల. సినిమాలో మొదటి సన్నివేశం

దేవాలయంలో గంటలు మోగుతుంటాయి. పూజారి హారతి ఇస్తుంటాడు. మహారాజు ముద్దుకృష్ణమ నాయకులు అతని కుమారులిద్దరూ ఉంటారు. అప్పుడే ఒక బ్రాహ్మణ పండితుడు ఆలయం లోకి ప్రవేశిస్తూ.......	**బ్రాహ్మన పండితుడు**: వందనము జననీ భవానీ వందనము జననీ త్రినయనీ వందనము శ్రీ సుందరేశ్వర హృదయ మందిర వాసినీ, సుహాసినీ,

 దృశ్యం-1, సినిమాలో మొదటి దృశ్యంలో, ఎడమనుండి తిరుమల నాయకుడు, వీరప్ప నాయకులు, ముద్దుకృష్ణప్ప నాయకుడు, బ్రాహ్మణుడు.	ఇందుమా మనవి, కనుగొందుమా దేవి.. మహాప్రభువులు ముద్దుకృష్ణమ నాయకులకు ఆశిస్సులు. **ముద్దు**:పెద్దలకు అభివాదములు, మా చిరంజీవులు వీరప్పనాయకులు, తిరుమల నాయకుడు. **బ్రాహ్మ**: సంతోషం పరమేశ్వర దర్శనంతో పాటు, ప్రభువుల దర్శనం కూడా కలగడం మహాభాగ్యం. **ముద్దు**: తమరిది ఏ ప్రాంతమో సెలవీయండి, **బ్రాహ్మ**: గోదావరి తీరం మహారాజ **తిరు**: ఎక్కడి గోదావరి? ఎక్కడి తెలుగు నాడు? ఎక్కడి వైగై నది? ఎక్కడి తమిళనాడు నాడు?

నవల ప్రారంభానికి, సినిమా ప్రారంభానికి మధ్య నున్న తేడా చూస్తే రచయిత నవలను పరిచయం చేసే క్రమంలో వైగై నది చరిత్ర, దాని గొప్పతనం విశ్లేషించారు. దీని ద్వారా ఆనాటి రాజకీయ పరిస్థితులను, భౌగోళిక అంశాలు తెలుస్తాయి. జరగబోయే కథకు సూచకంగా నదిని వర్ణించారు. నవల ఎలా ప్రారంభం అవుతుందో, తరువాత కథ నాయిక అదే స్వభావంతో కనబడుతుంది. దీనిని సినిమాగా మలచిన క్రమంలో దర్శకులు సంభాషణలు జోడించి పాత్రల ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. సినిమాలో భవాని మాతపై మొదటి సన్నివేశాన్ని చిత్రీకరించారు. అంటే నవలలో ఉన్న వైగై నదిని, ఆ ప్రాంతాన్ని, భౌగోళిక, రాజకీయ విషయాలను సంభాషణల రూపంలో ముందుకు తీసుకు వచ్చారు. *"మహా ప్రభువులు ముద్దుకృష్ణమ నాయకులకు ఆశిస్సులు"* అంటూ ప్రారంభించిన సినిమా ద్వారా దర్శకులు ఇది ముద్దుకృష్ణమ నాయకుని కాలమని సూచన ప్రాయంగా

ప్రేక్షకులను తెలియజేశారు. మరొక విషయం *"ఎక్కడి గోదావరి? ఎక్కడి తెలుగు నాడు? ఎక్కడి వైగై నది? ఎక్కడి తమిళనాడు."* అనే మాటల ద్వారా వైగై నదిని గురించి కూడా ప్రస్థావించారు. దీనిని బట్టి రాబోయే కథ మొత్తం మధురనాయక రాజుల పాలన కాలానికి చెందినదని, వైగై నది కేంద్రకంగా కథ నడుస్తుందని ప్రేక్షకులు భావించడానికి అవకాశం ఉంది.

"వందనము శ్రీసుందరేశ్వర హృదయ మందిర వాసినీ" అనడం వలన సుందరేశ్వరుడిని కోలుస్తూనే, సినిమాలో దేవుడిని స్మరించుకోవడం కనబడుతుంది. రచయిత వర్ణనగా ప్రారంభించిన నవలను దర్శకులు ఆ వర్ణనలను దృశ్యరూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. ఈక్రమంలో బ్రాహ్మణుడు, ముద్దుకృష్ణమనాయకులు, అతడి కుమారులు, వీరప్ప నాయకులు, తిరుమల నాయకులు అందరిని ఒకే ఒక్క సన్నివేశంలో దర్శకులు ప్రేక్షకులకు పరిచయం చేశారు. ఇలా చేసే క్రమంలో సంభాషణలు అనివార్యంగా మలచబడినవి. ఆ సంభాషణల్లో నవలలో వర్ణించబడిన వైగై నది ఆనాటి రాజకీయ విషయాలు సూక్ష్మంగా సంభాషణల రూపంలో తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. ఇందులో ప్రాచీన నాటక లక్షణాల్లో ఒక్కటైనా నాంది ప్రస్తావన సినిమా ప్రారంభంలో చూడవచ్చు. ఇష్ట దేవతను పూజించి నాటకాన్ని ప్రారంభించినట్లే సినిమాలో ఇష్ట దైవాన్ని భవాని మాతను పూజించడం చూడవచ్చు. ఈ లక్షణం నాటకం రూపాంతరం సినిమా అనడానికి ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

4.13.2. కుట్టాన్– మీనాక్షి సంభాషణలు

ఏకవీర నవల మొదటి అధ్యాయంలోనే వైగై నది ఒడ్డున కూర్చున్న కుట్టాన్ తన పూర్వ ప్రేయసి గురించి వీరభూపతికి వివరిస్తాడు. *"ఆమె యొకనాడు పుష్ప తోటలో పూలుకోసుకొని దండగా చుట్టి వచ్చు చుచ్చుది. నేనామేతో నెట్లు మాట్లాడునది యని యెదురు చూచుచుంటిని, గాన తొందరగా నామే కేదురుపోయి శివద్రవ్యము తీసుకొని పోరాదంటిని. ఆమె నన్ను పూర్వము నినాదించి చూడలేదు. నేనెవరో ఎరుగును. నేనిమాట యనినంతనే నావంక*

నిదానించి చూచి భయపడినట్లు కనబడినది. నేను చిరునవ్వు నవ్వితిని. ఆమె మరల నొక యర్ధ నిమేషములో పెదవుల పైకి చిరునవ్వు తెచ్చుకొని యాపూలదండ నాకాళ్ళ పై విసిరి యచ్చటి నుండి పరుగెత్తుకుని పోయినది. నేను నాకీ మాటలు చెప్పుచున్ననే గాని ఈప్రతి వాక్యము నా హృదయమున శూలమువలె దిగబడుతున్నది[30]" అంటూ అతడి మానసిక క్షోభను వీరభూపతి ముందు ఆవిష్కరిస్తాడు. ఈ సంభాషణను సినిమాగా మలచిన క్రమంలో ఎలా నాటకీయత సంతరించుకుందో పరిశీలించే ప్రయత్నం చేస్తాను.

సినిమాలో కుట్టాన్–మీనాక్షి సంభాషణలు

పూల తోట, సినిమాలో పదవ సన్నివేశం

పూలతోటలోపొదలమాటున పడుకున్న కుట్టాన్ మీనాక్షి చూస్తుంది. దృశ్యం–2, పడుకుంది కుట్టాన్, నిలుచుంది మీనాక్షి, ఆమె చేతిలో పూలదండ ఉంది. ఇక్కడ కుట్టాన్ నిద్దుర పోతున్నట్టు నటిస్తాడు, ద్వజస్థంబపు గంటలు మోగుతాయి. మీనాక్షి అల్లిన దండను తీసుకుని అతని చెంతకు వస్తుంది. సేతుపతి కళ్ళు తెరుస్తాడు. మీనాక్షీ తత్తరపడటంతో	**మీనా**: ఇతడు నిజంగానే యువరాజుల ఉన్నాడు. ఇతడే నాకలల వలరాజైతే, నేనే అతని రాణి నైతే.

[30] ఏకవీర:పుట–6–7–:1981

<table>
<tr>
<td>చేతిలోని దండ సేతుపతి పాదాల దగ్గర పడుతుంది.

దృశ్యం–3,లో కూర్చున్నది కుట్టాన్, నిలబడినది మీనాక్షి, కుట్టాన్ చేతిలో ఉన్న దండను ఇక్కడ చూడవచ్చు.</td>
<td>సేతు: చిన్నదానా దేవుని తోటలోని పువ్వులు దొంగిలించడం న్యాయమేనా?
మీనా: దొంగిలించడం లేదు స్వామి, దేవుని మెడలోవేయాలని దండలల్లుతున్నాను.
సేతు: ఏ దేవుని మెడలో దేవీ.
మీనా: నాదేవుని మెడలో..</td>
</tr>
</table>

నవలలో కుట్టాన్, వీరభూపతి మధ్య వైగై నది ఒడ్డున తన ప్రేమ గురించి, పూర్వ ప్రేయసి గురించి వీరభూపతికి చెప్పే సందర్భంలో జరిగిపోయిన విషయాన్ని కుట్టాన్ వివరిస్తాడు. మేనమామ ఊరు పరమేశ్వర సముద్రం వెళ్ళినపుడు వారి ఇంటి పక్కనే ఉన్న పేదింటి అందమైన మీనాక్షిని చూస్తాడు. ఇరువురి మధ్య ప్రేమ చిగురిస్తుంది. నవలలో ఇద్దరి మధ్య మాటల కంటే అభినయానికి ఎక్కువ ఆస్కారం ఉంది. ఆమె కుట్టాన్ ను చిరునవ్వుతో చూస్తూనే చేతిలో గల దండను కుట్టాన్ పాదాలవద్ద వదిలిపెట్టి వెళ్లిపోయింది. ఇక్కడ మాటలు కనిపించవు. ఇదే సినిమాకు వచ్చేసరికి అభినయానికి అక్షరాలు కల్పించిన దర్శకుడు చమత్కారంగా ఇరువురి మధ్య ప్రేమను పెంచే విధంగా, సంభాషణలను కొనసాగించాడు నిద్దర పోతున్నటు నటిస్తున్న సేతుపతిని చూసిన మీనాక్షి మనసులోని భావాలను వ్యక్తపరుస్తుంది.

"ఇతడు నిజంగానే యువరాజుల ఉన్నాడు. ఇతడే నాకలల వలరాజైతే, నేనే అతని రాణి నైతే" అంటూ ప్రేమను కుట్టాన్ ముందు వ్యక్తపరుస్తుంది. ఇది నవలలో లేదు. ఈ మాటలు విన్న కుట్టాన్ *"చిన్నదానా దేవుని తోటలోని పువ్వులు దొంగిలించడం న్యాయమేనా"*

అంటూ కలుగజేసుకుంటాడు. ఇలా వారి మధ్య సినిమాలో పరిచయం పెరుగుతుంది. మీనాక్షి వదిలిన దండను కుట్టాన్ తీసుకుంటాడు. నవలలో పూలదండను తీసుకోలేదు. దానితో ఆ దండను వెళ్లి తీసుకునే ప్రయత్నం చేస్తాడు. *"ఆ పూలదండ యచ్చటలేదు. నాహృదాయము వినిర్భిన్న మైనది వీరా, ఆదండ బదులచట నొక త్రాచైన పండుకొని యున్నది కాదు. ఆ త్రాచును మెడలో వేసికొని యేమైయుండును*[31]" అంటూ కుట్టాన్ ఆ దండను తీసుకోలేక పోయాడు. నవలలోని మీనాక్షి రాకుమారుడిని పెళ్ళాడాలని కలలుగన్న సందర్భం లేదు. సినిమాలో కుట్టాన్ ను పెళ్లి చేసుకోవాలని తహతహ లాడినట్లు చూపించారు. మీనాక్షి నవలలో అతడితో మాట్లాడిన సందర్భాలు చాలా తక్కువనే చెప్పాలి. ఒకరి ప్రేమను ఒకరు వ్యక్తం చేసుకోవడానికి సినిమాలోని సంభాషణలు బాగా ఉపయోగపడినవి. కుట్టాన్ వీరభూపతికి, మధ్య జరిగిన సంభాషణలను, మీనాక్షి కుట్టాన్ మధ్య ప్రేమను పెంచే విధంగా సినిమాలో చిత్రించారు.

నవలలో పాఠకుడికి పాత్రలు చెప్పేంత వరకు కుట్టాన్ ప్రేమ తెలిసే అవకాశం లేదు. భూతకాలంలో జరిగిన సన్నివేశాన్ని, వర్తమాన కాలంలో జరుగుతున్నట్లు చిత్రీకరించడం సినిమా ప్రత్యేకతగా దర్శకులు మలిచారు. మొత్తం మీద కుట్టాన్, మీనాక్షి మధ్య జరిగిన సంభాషణలను గమనించిన, నవలకు సినిమాకు ఉన్న తేడాలను గుర్తించవచ్చు. నవలలో బెరుకు బెరుకుగా సాగిన మాటలు, సినిమాగా వచ్చేసరికి ఒకరి ప్రేమను ఒకరు వ్యక్తపరిచే విధంగా ఉన్నాయి. నవలలో మొదటి సన్నివేశంలో ఉన్న కుట్టాన్, వీరభూపతి మాటలు సినిమాకు వచ్చేసరికి మీనాక్షి, కుట్టాన్ మధ్య జరిగిన ప్రేమ సంభాషణలుగా పదవ సన్నివేశంలో చిత్రీకరించారు. సినిమాలో కుట్టాన్ మీనాక్షితో ప్రేమతో, ఆనందంతో సంభాషించినట్లు ఉంటుంది. ఇలా నవల, సినిమాగా మారిన క్రమంలో సంభాషణల్లో జరిగిన మార్పులను, చేర్పులను సినిమాలో ప్రేక్షకులు వీక్షించే అవకాశం ఉంది.

4.13.3. వీరభూపతి– ఏకవీర సంభాషణలు

[31]ఏకవీర:పుట–7:1981

నవలలో మరో ప్రధానమైన పాత్ర వీరభూపతి. ఇతను కూడా భగ్న ప్రేమికుడే. కుట్టాన్ తన ప్రేమను వీరభూతికి చెప్పి బాధ పడినప్పుడు, తను కూడా ఒకరిని ప్రేమించాను అంటూ అతడి ప్రేమను కుట్టాన్ ముందు వ్యక్తపరుస్తాడు. ఇది వైగై నది ఒడ్డున ఇద్దరు కూర్చుండి మాట్లాడిన క్రమం. నాప్రేమ గాథను చెప్పుతాను కాని ఆమెపేరు గాని, ఊరు పేరు గాని నన్ను అడగవద్దు అవి నేను చెప్పలేను అంటూ తన ప్రేమ గాథను వీరభూపతి విన్నవిస్తాడు.

"నాకయురు క్రొత్త పోవుచుండగా నూరిబయట నొక వీది యందు పెద్ద సౌధమున్నది. ఆ సౌద గవాక్షము నుండి యొక జగన్మోహనాకృతి నావంక చూచు చుండెను. నేనామే వంక చూచితిని ఆహా ఆయంద మేమని చెప్పుదును. అది సాయంకాలము శిశిరర్తువు వెనుకబట్టు చున్నది. వసంతమే తెన్నుచున్నది. వసంతము తన వెంట తెచ్చిన యన్ని కుసుమములలో గూడ నంత సౌందర్యము లేదు. నేను చూచితినో లేదో యామే తలవెనుక తీసికోన్నది. ఏమి చేయుదును. కదలిపోవుటకు కాళ్ళడలేదు. వెళ్లి పోదామనుకుంటిని కన్నీళ్ళు వచ్చినవి. చూచినచో నా సౌదమేవ్వరిదో గొప్పవారి వలె నున్నది. నేనెక్కడ ఆ సౌదశ్రీ ఎక్కడ[32]*'*అంటూ వీరభూపతి అక్కడి నుండి బలవంతంగాతను బసచేసే చోటుకి వెళ్ళిపోతాడు. అని జరిగిన దానిని కుట్టాన్ ముందుంచుతాడు. ఇదంతా నవలలో ఐదవ అధ్యాయంలో కనబడుతుంది. దీనిని సినిమాగా మలచిన క్రమంలో సంభాషణలు ఏవిధంగా మార్పులు చోటు చేసుకున్నాయో చూడవచ్చు.

సినిమాలో వీరభూపతి–ఏకవీర సంభాషణలు

ఏకవీర సౌధం బయట, ఏడవ సన్నివేశం.

అంబా సముద్రం వీరభూపతి గుఱ్ఱంపై వస్తుంటాడు. అంతఃపుర సౌధం నుండి ఏకవీర స్వర్ణ కంకణం జారి పడుతుంది.	

[32] ఏకవీర:పుట–42–43:1981

జారిపడిన కంకణాన్ని వీరభూపతి చేతిలోనికి తీసుకుంటాడు.	**చంపకం**: అయ్యయ్యో, అయ్యయ్యో ఉండండమ్మ.
మేడపైకి చూస్తాడు. రాజకుమారి కనబడుతుంది.	**వీర**: ఏ సౌందర్య రాశిదో ఇది, ఎవరిదో.
మేడ ఎదురుగా ఒక సామాన్య గృహయజమాని వీరభూపతిని, గుర్రాన్ని చూసి తన ఇంట్లో బస చేయమని కోరతాడు.	
 దృశ్యం–4, అమృతం కంకణం కోసం కిందకు వచ్చి వీరభూపతితో మాట్లాడుతుంది.	**గృహ**: నాదేనండి, నాదే, నాదే ఈ మేడ ఎవరిదనే గదూ తమరడిగింది. నాదే పరదేశిలా ఉన్నారు వెంచేయండి. హాయిగా విడిది చేయండి. రొక్కం మితం, సుఖం అమితం. **వీర**: ఒల్లే లావనుకున్నాను హృదయం కూడా ఆ కోవకు చెందినదే. ఏం స్వామి మీ ఇంటికి నక్షత్రాలు పొదిగిన కప్పుందా? **గృహ**: కప్పా.....
వీరభూపతి ఏకవీర వైపు పైకి చూస్తు.....	**అమృ**: లేకేం బోర్రయ్య, డాబా చూపించు. ఆకాశమే కప్పు. **గృహ**: నాకామాత్రం తెలీలేదు మట్టి బుర్ర. **అమృ**: చెప్పనక్కరలేదు, చూస్తే తెలీటం లేదు.

రాజకుమార్తె ఏకవీర చిలకను పంపిస్తుంది. అది వీరభూపతి భుజం మీద వాలుతుంది. దాన్ని చూస్తూ.... దృశ్యం–5, వీరభూపతి ఏకవీర వైపు చూస్తూ, మనసులోని మాటను తన భుజంపై వాలిన చిలుకకు విన్నవిస్తాడు. రాకుమారి ఏకవీర తన చేతిలో ముత్యాలు తీసుకొని మేడపై నుండి వీర భూపతిపై పోస్తుంది. ఆనందంతో....	**వీర**: కొంటె పిల్ల, ఇంతకూ నువ్వెవరో తెలుసు కోవచ్చా. **అమృ**: ఆ కంకణాన్ని అడిగితె చెబుతుంది. **అమృ**: ముంజేతి కంకణానికి అద్ద మెందుకని **వీర**: సామెతలు నేర్చిన సరసాలు చిలకా, ఇక్కడికి నువ్వెందు కొచ్చినట్టు. **అమృ**: అమ్మో ఏమి తెలినట్టు **వీర**: కంకణం కొసమేగా **అమృ**: కబుర్ల కోసమనుకున్నావా, మరీ **వీర**: శాంతి శాంతి మరి తిరిగిస్తే నాకేమిస్తావు? **అమృ**: ఏమిస్తానా సంకెళ్ళు పడకుండా తప్పిస్తాను. **వీర**: ఊ.ఈ కంకణం అలంకరించుకున్నవారు స్వయంగా వచ్చి సంకెళ్ళు వేసి బందించిన సంతోషమే. **వీర**: సందేశం మోసుకోచ్చావా అందాల చిలుకా సరే ఓ కొంటె కొనంగీ, నీ పేరేమిటి ? **అమృ**:అమృతం **వీర**: ఇదిగో కంకణం **అమృ**: ఇటు

వీరభూపతి, కుట్టాన్ మధ్య వైగై నది ఒడ్డున సంభాషణను రచయిత నవలలో ఐదవ అధ్యాయంలో కొనసాగించాడు. గతంలో జరిగిన సంఘటనలను కుట్టాన్ కు వివరిస్తున్న వీరభూపతి సినిమాకి వచ్చేసరికి, నాటకీయ కోణంలో సంభాషణలు మలుచుకున్నాయి. ఈ క్రమంలో చోటు చేసుకున్న మార్పుచేర్పులను గమనిస్తే మూలంలో వీరభూపతి ఒక్కడే

ఉన్నాడు. ఏకవీరను చూసిన విధానం కూడా మార్పులకు లోనైంది. నవలలో తను ప్రేమించిన ప్రేయసి పేరు, ఆమె ఊరు పేరు చెప్పకుండా పాఠకుడి దగ్గర జాగ్రత్త పడ్డాడు. కథను ఉత్కంఠతో ముందుకు నడిపించారు. సినిమాగా వచ్చేసరికి దర్శకుడు తనదైన శైలి ప్రదర్శించి వారి మధ్య మాటలు సృష్టించారు. మూలంలో వీరభూపతి, ఏకవీర ఇద్దరి మధ్య ఎలాంటి మాటలకు ఆస్కారం లేదు. కాని సినిమాలో వారి మధ్య ప్రేమను చిగురింపజేసే క్రమంలో కొంత సంభాషణలను పెంచి మరికొన్ని పాత్రలను సన్నివేశంలో చొప్పించి ఇరువురి ప్రేమను వ్యక్తం చేయడానికి అనువుగా మలిచాడు.

నవలలో భగ్న ప్రేమికుడైన వీరభూపతి బాధను కుట్టాన్ ముందుంచుతాడు. సినిమాలో ప్రత్యక్షంగా అన్ని పాత్రలు ఉన్నట్లు కనబడుతారు. ఆనందంగా, జాలిగా పరిచయం సాగి పోతుంది. వీరి మధ్య పరిచయాన్ని కూడా వీర భూపతి కలిసి వచ్చేటట్లు సంభాషణలు కలవు. *"ఏ సౌందర్య రాశిదో ఇది, ఎవరిదో"* అంటూ సినిమాలో వీరభూపతి పడిపోయిన కంకణాన్ని తీసుకుంటాడు. దీనితో అక్కడ సంభాషణలు అనివార్యం. పక్కనే ఉన్న గృహయజమాని కల్పించుకొని తన గృహంలో బస చేయమంటాడు. నవలలో లేని ఒక పాత్ర మధ్యలో వచ్చి అదనంగా చేరింది. ఇది చూసిన ఏకవీర ఒక చిరునవ్వు నవ్వుతుంది. వీరభూపతి కూడా చిరునవ్వు నవ్వుతాడు. అక్కడకు అమృతం రావడం ఆమెతో కొంత సేపు ఇద్దరి మధ్య మాటలు సాగుతాయి. నవలలో లేనిది సినిమాలో ఉన్నది కంకణం గురించిన చర్చ.

ఇద్దరిని పరిచయం చేయడానికి కంకణాన్ని చూపిస్తూ మాటలు సాగాయి. తొలి చూపులోనే ఏకవీర వీరభూపతి ప్రేమను అంగీకరించడంతో వీరభూపతి *"ఈ కంకణాన్ని అలంకరించుకున్నవారు స్వయానా వచ్చి సంకెళ్ళు వేసి బంధించిన సంతోషమే"* అంటూ తను ఏకవీరను ప్రేమిస్తున్నట్లు సంకేతాలు పంపిస్తాడు. ఇదంతా ఏకవీర పైనుండి చూస్తుంది. ఇంతలో ఏకవీర ఒక చిలకతో తన ప్రేమ సందేశాన్ని పంపిస్తుంది. వీరభూపతి మాటలతో పరవశించిన ఏకవీర అతడిపై ముత్యాలు పోస్తూ తన ప్రేమను అంగీకరిస్తుంది.

సినిమాలో కొత్తగా వచ్చిన పాత్రలు అమృతం, గృహయజమాని. మూలంలో తను ఏకవీరను చూసింది ఒక్కడే వారి మధ్య మాటల కంటే అభినయానికి అవకాశం కల్పించారు.

వీరి సంభాషణలో ఉన్నదానికి భిన్నంగా గృహయజమాని కల్పించుకుంటాడు. అతడు వీరభూపతిని సాదరంగా ఆహ్వానిస్తాడు. ఏకవీర ఆలోచనలతో ఉన్న వీరభూపతి అక్కడే బసచేస్తాడు. నవల, సినిమాగా మారిన క్రమంలో దర్శకుడు ఇరువురి మధ్య ప్రేమను చిగుపింప జేయడానికి కంకణ సన్నివేశాన్ని, దానితో పాటు గృహయజమాని పాత్రను, అమృతం మాటల అలజడిని సంభాషణల్లో కల్పించి ఇరువురి మధ్య ప్రేమను పెంచారు.

దీనితో వీరభూపతి తను వచ్చినపని మరచిపోయి ఏకవీర ప్రేమలో పడుతాడు. నవలలో గడిచిపోయిన వృత్తాంతాన్ని వీరభూపతి మాటల ద్వారా కుట్టాన్ కు మాత్రమే తెలుసు. చలనచిత్రంలో వర్తమానంలో కథ నడవడమే కాకుండా సన్నివేశాలను, కొన్ని కొత్త సంభాషణలను చూపించి రసవత్తరంగా కథను ముందుకు నడిపించడం కోసం మార్పులను చేశారు. నవలలో వీరభూపతి ప్రేయసి ఏకవీర చదువరులకు గాని, కుట్టాన్ కు గాని తెలియకుండా జాగ్రత్తపడ్డారు. సినిమాలో మాత్రం ఒక్క దృశ్యంతో అందరి గురించి ప్రేక్షకులకు తెలిసి పోవడం సినిమాలో మార్పుగా చెప్పవచ్చు.

4.13.4. కుట్టాన్–ఉదయాన్ సేతుపతి సంభాషణలు

నవలలో కుట్టాన్, మీనాక్షికి పెళ్లి జరగక పోవడానికి కారణం అతడు రాజు కావడంతో పాటు, మీనాక్షిని ప్రేమించి తండ్రికి చెప్పలేక పోయడు. ప్రేమించిన ప్రేయసి ఎందుకు దూరమైందో వైగై నది ఒడ్డున కూర్చుండి, వీరభూపతికి కుట్టాన్ వివరిస్తాడు. నవలలో మొదటి సన్నివేశంలో, మొదటి అధ్యాయంలో ఉంది. *"దిన దినమేదో పని పెట్టుకొని వారి ఇంటికి వెల్లుచుంటిని. ఆ నెలనాల్లు నెంత తొందరగా గడిచిపోయినవి. ఇంతలో మాతండ్రి నన్ను రమ్మని కబురంపినాడు. నేను వెళ్ళాక తప్పదు. నేనే సామాన్య సంసారములోనో పుట్టినచో నాకామే యింత దూరమయ్యేది కాదు. నేను మొదట వారి ఇంటికి వెళ్ళు చుండుట వారు నామంచితన మనుకోనిరి. క్రమక్రమముగా తెలిసినకొలది వారికి భయమైనది. నామేనమామ యాయన భార్య యీ విషయము తెలిసి కొన్నారు. మా తండ్రి కబురు వచ్చినది[33]"* అంటూ

[33] ఏకవీర:పుట–4–5:1981

కుట్టాన్ ఏడుస్తాడు. దీనిని సినిమాగా మలచినక్రమంలో సంభాషణలు ఎలా మార్పుకు లోనయ్యయో పరిశీలద్దాం.

సినిమాలో కుట్టాన్–ఉదయాన్ సేతుపతి సంభాషణలు

ఉదయాన్ సేతుపతి సౌధం లోపల, పదిహేడవ సన్నివేశం

ఉదయాన్ సేతుపతి మందిరం. కుట్టాన్ సేతుపతి తన ప్రణయాన్ని గురించి తల్లికి వివరిస్తాడు.	**తల్లి:** ఇంత ముఖ్యమైన వార్త మీ నాన్నగారు వింటే ఏంతో సంతోషిస్తారు. అరుగో వారక్కడే ఉన్నారు.
మరోపక్క ఇంకో గదిలో ఏకవీర తండ్రి తన కుమార్తె చిత్రపటాన్ని ఉదయాన్ సేతుపతికి చూపెడతాడు.	**ఉద**: ఓహ్ నిజంగానే లావణ్యలాపంట. నాకుమరుడికి తగిన జంట.
తల్లితో సేతుపతి.... దృశ్యం–6, ఉదయాన్ సేతుపతి, ఏకవీర తండ్రితో, ఏకవీర చిత్రపటం చూస్తూ అతడితో పెళ్లికి ఒప్పందం చేసుకుంటాడు.	**కుట్టాన్:** ఔనమ్మ ఆమె నీకోడలుగా రావడానికి అన్ని విధాలా అనురూపవతి. ఆమె సౌందర్యాన్ని వర్ణించే శక్తి నాకు లేదు. ఈ పాలరాతి బొమ్మలాగా ఆవిడ అగణ్య లావణ్య వతి. కలిమికి కాక పోయినా చెలిమికి తులలేని సతి... **ఏ.త**: నూరుగ్రామాల....ఇక ధన, కనక, వస్తు, వాహనాదులకు లెఖ్క లేదు. ఇంతటి కలిమిని వెంట బెట్టుకోస్తున్న బంగారు కనిక నాకుమారిక. ఏమంటారు

ఇక్కడ తల్లితో సేతుపతి....	**ఉద**: నాకు సమ్మతమే, కాని ఒప్పందం జరిగే ముందు అబ్బాయి అంగీకారం కూడా తీసుకుంటే.... **ఏ.త**: అంటే మీ అబ్బాయి కాదంటాడ ?
	సేతు: అలా ఎన్నటికి జరగదు. ఆవిడ పెదపిల్లైనా నా ఆనందాన్ని ఎన్నడు కాదనరు నాన్న గారు. ఆ నమ్మకం నాకుంది. అమ్మ ఇప్పుడే వెళ్లి చెప్పివస్తాను.
తల్లితో చెప్పి తండ్రి మందిరం లోనికి ప్రవేశిస్తుండగా... దృశ్యం–7, కుట్టాన్ పెళ్లికి సంబంధించిన సంభాషణ. ఇందులో కుట్టాన్ ఉదయాన్ సేతుపతి, ఏకవీర తండ్రి ఉన్నారు.	**ఏ.త**: అబ్బబ్బే ఏమిసేతుపతులండీ కన్నా కొడుకు కాదంటాడని కలవరమా? **ఉద**: కలవరమా హు నానిర్ణయాన్ని మావాడు ఎన్నడూ కాదనడు. **ఏ.త**: కాదంటాడో కళ్ళకద్దు కుంటాడో నాకు తెలీదు. ఒప్పందం అయిపోయింది అన్నమాట నిలబెట్టుకుంటారుగా. **కుట్టాన్:** ఎవరు మీరు మాతండ్రి గారి శీలన్నే శంకిస్తున్నారు తండ్రి ఇచ్చిన మాటను తనయుడు తిరస్కరించడం మా సేతుపతుల వంశంలోనే లేదు. మాది ఒకే మాట, ఒకే బాణం తిరుగులేదు వెళ్లి రండి.

 దృశ్యం–8, కుట్టాన్, అతని తల్లి, ఉదయాన్ సేతుపతి మధ్య సాగిన సంభాషణ.	**కుట్టాన్**:నాన్న గారు ఒక సంతోష కరమైన వార్త. మన ఇంటికి వెలుగునిచ్చే దీపాన్ని ఎన్నుకున్నాను. **ఉద**:(నివ్వెరపోతూ)సేతూ ... **కుట్టాన్:** పుట్టి పెట్టిన బంగారం కాకపోయినా ఆణిముత్యం లాంటి అమ్మాయి. అందంలో రంభ అని నేను అనను గాని, నా కళ్ళలో పన్నీరు చిలికిన కన్నెపడుచు. **ఉద:** బాబు ఏమిటి నువ్వంటున్నది. **కుట్టాన్**: నాన్నగారు ఎందుకలా బెంబేలు పడుతారు. నేనమైనా తప్పు చేశానా? నా అర్ధాంగిని ఎన్నుకునే హక్కు నాకు లేదా **ఉద**: లేదు బాబు లేదు. **కుట్టాన్**: నాన్న **ఉద**: నీ చేతులారా నువ్వే జారవిడుచుకున్నావు. **కుట్టాన్:** నేనా మీరనేదేమిటో నాకర్ధం కావడం లేదు. **ఉద**: ఇదిగో బాబు ఈపత్రం నీ పెళ్ళిలో వారివ్వ వలసిన కట్నానికి సంబంధించిన ఒప్పందం.

నవలలో కుట్టన్ పేదింటి మీనాక్షిని ప్రేమించి ఆమెను మరచి పోలేక బాధపడుతూ ఆ విషయాన్ని మిత్రుడు వీరభూపతికి వైగైనది ఒడ్డున కూర్చుని గతాన్ని వివరిస్తాడు. ఈ సంభాషణలో ఇరువురు మాత్రమే ఉన్నారు. ఇది సినిమాగా వచ్చేసరికి సన్నివేషంతో పాటు, సంభాషణలను మార్చారు. *“ఇంతలో మాతండ్రి నన్ను రమ్మని కబురంపినాడు. నేను వెళ్ళాక*

తప్పదు. నేనే సామాన్య సంసారములోనో పుట్టినచో నాకామే యింత దూర మయ్యేది కాదు" అంటూ వీరభూపతికి కుట్టాన్ మీనాక్షికి దూరం గావడానికి గల కారణం తను పేదింటి పిల్ల కావడం. నేను కూడా సామాన్య ఇంటిలో పుట్టినచో ఆమెను దూరం చేసుకునే వాడిని కాదని కుట్టాన్ మాటల ద్వారా తెలుస్తుంది.

ప్రేమ విషయం నవలలో కుట్టాన్ మేనమామ, అయన భార్యకు మాత్రమే తెలుస్తుంది. కుట్టాన్ తల్లిదండ్రులకు తెలిసే అవకాశం లేదు. కుట్టాన్ కేవలం తండ్రి పిలుపు రావడంతో తన ప్రేమను తనలోనే సమాధి చేసుకుని ఆఊరు నుండి వెళ్ళిపోవలసి వచ్చింది. ఐతే ఇదే సినిమా విషయానికి వచ్చేసరికి ఈ సన్నివేశంలో మరిన్ని పాత్రలను జోడించిన దర్శకులు సంభాషణలను పెంచడమే కాకుండా వాటిని మరో కోణంలో చూపించారు. దీనిని సినిమాగా మలచిన క్రమంలో కుట్టాన్ ప్రేమించిన విషయన్ని తల్లికి ముందుగా చెప్పడంతో ఆమె సంతోసిస్తూనే తండ్రికి కూడా చెప్పమంటుంది. *"ఇంత ముఖ్యమైన వార్త మీనాన్నగారు వింటే ఏంతో సంతోషిస్తారు. అరుగో వారక్కడే ఉన్నారు"* అంటుంది. దీనితో ఆనందంతో రెట్టించిన ఉత్సాహంతో తండ్రి అమందిరానికి బయలుదేరి వస్తుంటాడు. అప్పటికే ఉదయాన్ మందిరంలో ఏకవీర తండ్రికి, ఉదయాన్ సేతుపతికి కుట్టాన్ పెళ్లి విషయమై ఇద్దరి మధ్య సంభాషణ జరుగుతుంది.

ఇది తెలియని కుట్టాన్ అటుగా వస్తూ వారి మధ్యలో కల్పించుకుంటాడు. *"ఎవరు మీరు మాతండ్రి గారి శీలాన్నే శంకిస్తున్నారు తండ్రి ఇచ్చిన మాటను తనయుడు తిరస్కరించ డం మా సేతుపతుల వంశంలోనే లేదు. మాది ఒకే మాట, ఒకే బాణం తిరుగులేదు వెళ్లి రండి" అని* మాటిస్తాడు. దీనితో ఏకవీర, కుట్టాన్ ఇరువురికి పెళ్లి ఒప్పందం జరిగింది. మూలంలో కుట్టాన్ ఏకవీర తండ్రిని పెళ్లి ఒప్పందం విషయంలో కల్పించుకున్న సందర్భం లేదు. అసలు అక్కడ కుట్టాన్ ఎవరితోనూ మాట్లాడలేదు.

నవలలో కుట్టాన్ జరిగిన సంభాషణను దర్శకుడు పాత్రలచే నాటకీయ కోణంలో ముందుకు నడిపించారు. అన్ని పాత్రలు కుట్టాన్ పెళ్లిలో, ప్రేమలో ఉన్నట్లు సినిమాలో

కనబడుతారు. నవలలో కుట్టాన్ తండ్రికి చెప్పక పోవడానికి కారణం మీనాక్షి ధనవంతులు కాదు. అందువల్ల మాత్రమె ఇరువురు పెళ్లి చేసుకోలేక పోయారని అర్థం చేసుకోవచ్చు.

సినిమాలో ఏకవీర తండ్రిని, ఉదయాన్ సేతుపతిని, తల్లిని మొదలగు వారందరిని సంభాషణల్లో దర్శకులు భాగస్వాములు చేశారు. కుట్టాన్ తన ప్రణయం గురించి తండ్రికి చెప్పినప్పుడు పెళ్లి నిర్ణయం అయిపోయిందని అంటాడు. తల్లి కుట్టాన్ మనస్సు తెలుసుకుని ఏకవీర తండ్రిని పిలిచి మాట్లాడమంటుంది. కానీ అప్పటికే ఏకవీర తండ్రి వెళ్లిపోవడంతో విషయం చేయి జారిపోయింది. తండ్రిమాటకు కట్టుబడి కుట్టాన్ ఏకవీరకు తాళికట్టాల్సి వచ్చింది. ఆస్తిఅంతస్తులు కుట్టాన్ ప్రేమకు అడ్డురాలేదు, కానీ సంప్రదాయాలు అడ్డువచ్చాయి. దర్శకులు నవలలో చిన్నగా ఇద్దరి మధ్య జరిగిన ప్రేమ వృత్తాంతాన్ని, సినిమాలో తనదైన శైలి ప్రదర్శించి సంభాషణలను పెంచి సినిమాను మలుపు తిప్పారు.

4.13.5. వీరభూపతి–వీరభూపతి తండ్రి సంభాషణలు

నవలలో ఐదవ అధ్యాయంలో వీరభూపతి ప్రేమ విఫలం చెందడానికి గల కారణాలను కుట్టాన్ ముందు విశ్లేషిస్తాడు. *తెల్లవారు సరికి నేను వచ్చిన కార్య మాలస్యమయినదని నాతండ్రి గారు వచ్చిరి. ఇంటికి పోవలెను నేనాయూరు వదిలిపెట్టలేను. మాతండ్రితో వెళ్లి తీరవలెను. దారిలో బండినెక్కి మాయూరు పోవుచున్నాను. మాతండ్రి నాకట్టేను మాయూరికి జేరవేయుచున్నారు. నన్ను సహస్ర నాగములు తోకలతో మేలివీసి వెనుకకు లాగుచున్నవి. ఆ యుత్తమమైన కస్తూరి తావులు మా నాయనను సమాకర్శించినవి. నన్నడిగినాడు నేను చెప్పలేదు. ఇంటికి పోవువరకు రహస్య మంతయు మా తండ్రికి తెలిసినది. మాయమ్మ గారికి నాయనగారు చెప్పినారు. ఉత్తరములో నామే ఎవరో, నేనెట్లామెను కలిసికొన వలయునో సర్వము వ్రాయబడి యున్నది. ఆ రహస్యము నాల్గవ నోటబడలేదు. తక్కిన నాసహోదరులు నెరుగరు. జననీ జనకులు నన్ను గడ్డము పుచ్చుకుని బ్రతిమాలిరి ప్రార్థించిరి మహాపదనెత్తి పైకి తెచ్చుకోవద్దనిరి*[34]అంటూ వీరభూపతికి తనప్రణయ వృత్తాంతాన్ని మిత్రుడు కుట్టాన్ కు

[34] ఏకవీర:పుట–46–47:1981

వివరిస్తాడు. జరిగిన సంఘటనలో వీరభూపతితో పాటు అతడి తల్లిదండ్రులు ఉన్నారు. ఇది సినిమాలో

సినిమాలో వీరభూపతి–వీరభూపతి తండ్రి సంభాషణలు.

వీరభూపతి బసచేసే సత్రంలో, పదహారవ సన్నివేశం

వీరభూపతి తండ్రి అప్పుడే ఊరినుండి వస్తుంటాడు. ఏకవీర తండ్రి అతన్ని ఆపుతూ....	**ఏ.త:** అతడేనా మీరు నావద్దకు పంపిన కుమార రత్నం. మూర్ఖుడు నిప్పుతో చెలగాటమాడుతున్నాడు.
	వీ.త: మన్నిచండి బాబూ.. **ఏ.త**: అది తరువాత. ముందు మందలించండి.
దృశ్యం–9, ఏకవీర తండ్రి, వీరభూపతి తండ్రిని తీవ్రంగా మందలిస్తున్న దృశ్యం.	**వీ.త**: (ఆవేశంగా) వీరా ఇక్కడికి వచ్చింది వినోద విలాసాలకు కాదు. విషమించిన మన కుటుంబ సమస్యను పరిష్కరించడానికి. **వీర**: నన్ను చెప్పనీండి నాన్న **వీ.త**: చెప్పనక్కర్లేదు. నువ్వు చెప్పేదేదో ఆపూల చెండు చెబుతూనే ఉంది. ఇంతకూ ఎవరామె? అంత సులభంగా లభించింది పూల చెండులా... **వీర:** క్షమించండి నాన్న. ఆవిడెవరో తెలీకుండానే అంతచులకనగా మాట్లాడుతున్నారు. ఒక అబల

లేఖ నందిస్తాడు. వీరభూపతి తండ్రి లేఖ చదువుతాడు.... దృశ్యం–10, ఏకవీర, వీరభూపతికి పంపిన ఉత్తరాన్ని, అతడి తండ్రి చదువుతున్నాడు. నడిజాము గంట మోగుతుంది.. తండ్రి వీరభూపతిని కిందికి తోస్తాడు. తలకు దెబ్బతగిలి అతడు కిందపడుతాడు. పల్లకిలో వీరభూపతిని స్వగ్రామం తీసుకుపోతాడు. నడిజాము గంట మోగగానే వచ్చిన పల్లకిని	ఆత్మార్పణం సాహసమే కావచ్చు. కాని దాన్ని అకారణంగా కించ పరచడం ఆత్మవంచన అవుతుంది. ఆమె అంతరంగాన్ని చదువుకోవాలని ఉంటె ఇదుగో.. **వీ.త**: ఎవరామె? **వీర:** వెనక ఉన్న ఆమెడలో ఉంటుందని మాత్రమే తెలుసు. **వీ.త:** భేష్ వీరా అపరంజి మేడలో ఉన్న అందాల రాశిని అడుసు గుడిసెలోకి ఈడ్చుకు రావాలని చూస్తున్నావా? **వీర**: కాదు నాన్న ఆ తారకను చేరుకోవాలని తహ తహ పడుతున్నాను. **వీ.త**: కాదు దూరాన మెరిసే ఆ నక్షత్రాన్ని ధూలిపాలు చేస్తావు. అందుకు నేను సమ్మతించాను. **వీర**: నేను కట్టుకున్న కలల మేడను కన్నతండ్రి వైన నీవే కూలదొస్తావా? **తండ్రి**: ఔను వీరా నడుము కట్టి నాగలి పట్టి చెమటోడ్చి పొట్టబోసుకునే కష్ట జీవులకు కలలూ వద్దు. గాజుమేడలు వద్దు. **వీర**: నాన్నా ఇది నాజీవిత సమస్య నాదారి కడ్డురాకండి.

మేడమీడనుండి చూసిన ఏకవీర అది తనకోసమే అనుకుని ఆనందంతో మేడ దిగివస్తుంది. మధ్యలోనే తండ్రి నిల్చుని ఉంటాడు. నిర్ఘాంతా పోతుంది ఏకవీర.	**వీ.త**: (విసురుగా)రాను, ఇక నేను నీకు లేను లే అడ్డులే.

ఏకవీర నవలలో వీరభూపతి తల్లిదండ్రుల మాటను కాదనలేక ఏకవీరను మరచిపోతాడు. వీరభూపతి అతని తల్లి దండ్రుల మధ్య ప్రేమ విషయమై సంభాషణలు సాగినట్లు వీరభూపతి మాటల ద్వారా తెలుస్తుంది. తను ప్రేమించి యువతి దూరం కావడానికి కారణాలు చెప్పేక్రమంలో వీరభూపతి, తల్లిదండ్రులు ఉన్నారు. దీనిని సినిమాగా మలచిన క్రమంలో సంభాషణల్లో మార్పులు చూడవచ్చు.

ఏకవీర తండ్రి వీరభూపతి తండ్రితో కలుగజేసుకొని అతడిని మందలించడం. నవలలో ఏమాత్రం లేదు. కేవలం దర్శకుడి సృష్టిగా సినిమాలో కనబడుతుంది. *"అతడేనా మీరు నావద్దకు పంపిన కుమార రత్నం. మూర్ఖుడు నిప్పుతో చెలగాటమాడుతున్నాడు"* అంటూ ఏకవీరతండ్రి, వీరభూపతి తండ్రిని మందలించడం. సినిమా సంభాషణల్లో మాత్రమే కనబడుతుంది. ఏకవీరను వీరభూపతిని ప్రేమించిన విషయం తండ్రికి తెలిసే అవకాశంలేదు. దానిని సినిమాలో వీరభూపతి తండ్రి, ఏకవీర తండ్రిని బతి మాలుకున్నట్లు చూపించారు. వీరభూపతికి, అతడి తండ్రికి జరిగిన సంభాషణల్లో వీరభూపతి ఏకవీర ప్రేమకోసమై తండ్రికి ఎదురు తిరగడం సినిమాలో కనబడుతుంది. *"నాన్నా ఇది నాజీవిత సమస్య నాదారి కడ్డురాకండి."* అని వీరభూపతి తండ్రిని తన ప్రేమకోసం ఎదిరిస్తాడు. వాస్తవానికి మూలంలో తండ్రిని వీరభూపతి, ఏకవీర కోసం ఎదిరించినట్లు కనబడదు. ఇది సినిమాలో సంభాషణల్లో చోటు చేసుకున్న మార్పుగా చెప్పవచ్చు.

నవలలో వీరభూపతి, తండ్రితో ధైర్యంగా మాట్లాడలేదు. ప్రేమ విషయం తండ్రికి ఇంటికి వెళ్లేసరికి పూర్తిగా తెలుస్తుంది. దీనిని వీరభూపతి తల్లికి తండ్రి చెప్పడం దానితో వారు వీరభూపతిని *"జననీ జనకులు నన్ను నాగడ్డము పుచ్చుకుని బ్రతిమాలిరి ప్రార్థించిరి"*

ఏకవీరను మరచిపోమ్మని బతిమాలుకుంటారు. నవల సంభాషణల్లో వీరభూపతికి వారి తల్లిదండ్రులకు ఎలాంటి ఘర్షణ చోటు చేసుకోలేదు. కాని దీనిని సినిమాగా మలచిన క్రమంలో *“రాను ఇక నేను నీకు లేను లే అడ్డులే. అని వీరభూపతి తండ్రి వీరభూపతిని తోస్తాడు. వీరభూపతి కిందపడుతాడు. తలకు గాయం తగులుతుంది. స్పృహ తప్పుతుంది వీరభూపతికి, వీరభూపతి తండ్రి పల్లకి తెప్పిస్తాడు. స్వగ్రామం తిరిగి వెళ్ళిపోవడానికి”* పల్లకి రావడం ఇదంతా సినిమా కథనంలో చూడవచ్చు. వీరభూపతి తండ్రితో సంభాషించిన తరువాత ఇక కథనమే కథను నడిపిస్తుంది. సినిమాలో వీరభూపతి తండ్రి ముందు మంచిగా చెప్పి చూస్తాడు. వినక పోయేసరికి ఇద్దరి మధ్య కొంత భావోద్వేగాలు చోటు చేసుకున్న క్రమంలో, సంభాషణల తీరు కొంత తండ్రిని కలతకు గురిచేస్తాయి. అతడు ఆవేశానికి లోనై కొడుకుని కిందకు తోస్తాడు. ఇదంతా కథనం ద్వారా నడిపించడం దర్శకుడు చేసిన మార్పుగా భావించవచ్చు.

ఇక ఏకవీర నడిజాము గంట మోగడంతో లేఖలో చెప్పినట్లు వీరభూపతితో వెళ్ళిపోవ డానికి సిద్దపడి ఆనందంతో మేడ దిగి వస్తుంది. మధ్యలోనే తండ్రి నిల్చుని ఉంటాడు. నిర్ఘంతా పోతుంది ఏకవీర ఇదంతా సినిమాలో సంభాషణలో రూపంలో లేదు. కథన రూపంలో సాగుతుంది. ఇది సినిమాలో జరిగిన మరో మార్పు. నడిజాము గంట మోగడంతో వచ్చిన ఏకవీరతో తండ్రి ఆమెను అడ్డుకుంటాడు. దీనితో ఏకవీర ఏడ్చుకుంటూ వెళ్ళుతుంది. ఇదంతా చలనచిత్రంలో కథనం, సంభాషణల ద్వారా చూసే అవకాశం ఉంది. కాని మూలంలో ఏకవీర ప్రేమ విషయంలో ఆమెతండ్రి కల్పించుకున్న సందర్భాలు లేవు. ప్రేమ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు వీరభూపతికి వారి కుటుంబ స్థితిని తెలియజేస్తూ, బతిమాలు కుంటారు. దీనిని తనదైన రీతిలో తెరకెక్కించ తలపెట్టిన దర్శకులు వీరభూపతి, అతడి తండ్రిని, ఏకవీరను ఆమె తండ్రిని, అందరిని ఇందులో భాగస్వాములను చేస్తూ సంభాషణలు సృష్టించారు. ఇది నవల నుండి సినిమాగా మారిన క్రమంలో సంభాషణల్లో చోటుచేసుకున్న మార్పుచేర్పులు. నవలలో వీరభూపతి ప్రేమవిఫలం కావడానికి వీరభూపతి తల్లిదండ్రులు మాత్రమె, కాని సినిమాగా వచ్చేసరికి వీరభూపతి తండ్రితో పాటు, ఏకవీర తండ్రి కూడా కారణమయ్యాడు.

4.13.6. నవల–సినిమా ముగింపు సంభాషణలు

ఏకవీర నవల ముగింపుకు, సినిమా ముగింపుకు కొంత భిన్నత్వం కనిపిస్తుంది. నవల విషయాని కొస్తే ఏకవీర కుట్టాన్ కౌగిలిని విజాతి స్పర్శ వల్ల కన్నుమూస్తుంది. వీరభూపతి సన్యాసం తీసుకుంటాడు. *"ఇన్నాళ్ళు నిన్ను ప్రేమించ జాలనందుకు క్షమించుము. దానికి గారణము నీకు జెప్పితిని. హఠాత్తుగా నిన్ను గలిసికొని పొందు మహానందము నందలి యాశ నీకు నా చేత నుత్తరము వ్రాయించలేదు. నామిత్రుడు వీరభూపతి భార్య...ఏకవీర కెదురుగా నొకసన్యాసి వచ్చుచ్చుండెను. ఏకవీర యతనిజూచి నిలువునా గంపించిపోయి కన్నులు రెండు చేతులతో మూసికొనేను. సన్యాసి యామే వంకనైన జూడలేదు. ఆమె యున్న యెడ దాటి సన్యాసి నెమ్మదిగా కుట్టాన్ దగ్గరకు వచ్చుచుండెను. కుట్టాన్ చూచెను ఏకవీర నిలుచున్నది. సన్యాసి వంక జూచెను...కుట్టానున కనేకములగు నూహలు తోచెను. తన మీనాక్షి ప్రేమ యతని సన్యాసమునకు గారనమనుకొని స్థానాపతి క్షమించలేకపోతివి అన్నాడతడు. వీరభూపతి కన్నులలో జాలి చూపెను. ఏకవీర కదల లేదు వీరభూపతి తన ప్రేమ, దాని విచిత్ర పరిణామాలు పూసగుచ్చినట్లు చెప్పెను. తన దేహములో నున్న ప్రతియనువు వీరభూపతి స్పర్శమనుభవించుచున్నదని చెప్పెను అది ఇంకొక విజాతీయ స్పర్శను తాలుకోలే దనెను*[35]." ఐనా వినిపించుకోని కుట్టాన్ ఆమెను బలవంతంగా కౌగిలించు కోవడంతో ఆమె అతడి కౌగిలిలో కన్నుమూస్తుంది. ఇక్కడ ఉన్న సంభాషణలను సినిమాగా వచ్చిన క్రమంలో ఏవిధంగా మార్పుచేర్పులు చోటు చేసుకున్నాయో చూద్దాం.

సినిమా ముగింపు సంభాషణలు

వైగై నది ఒడ్డున, సినిమాలో చివరి సన్నివేశం

వైగైనదీ తీరం.	**కుట్టాన్**: నది ప్రవహించడం మానలేదు. చెట్లు చిగురించడం మానలేదు. చెలిమి ముద్రలింక చెరిగిపోలేదు. కానీ కానీ

[35] ఏకవీర:పుట–182–183:1981

<table>
<tr>
<td>

దృశ్యం-11,కుట్టాన్ వీరభూపతి పై పగతో రగిలిపోతున్న దృశ్యం.

దృశ్యం-12, కుట్టాన్ వీరభూపతి మీదికి కత్తి దూసిన దృశ్యం.
</td>
<td>
స్నేహ సూత్రం మాత్రం హృదయంలో చెలరేగే చితిమంటల్లో దగ్ధమై పోయింది.
వీర: కాదు సేతు నేను చేసిన మహాపాపం.
కుట్టాన్: వీరా
వీర: సేతు పాపిని తెగటార్చు పాపాన్ని కడతేర్చు.
కుట్టాన్: వీర కరుడుగట్టిన కారుణ్యాన్ని కరిగించ డానికి యత్నించకు వెళ్ళు. ఇక్కనుంచి వెళ్ళు. నాలో మానవత్వం నశించి పడగ లెత్తిన పశుత్వం నిన్ను బలిగోనకముందే వెళ్ళు. ఇక్కన్నుంచి వెళ్ళు.
వీర: వెళ్ళను. వెళ్ళ లేను, నీ కోపం నా పాపాన్ని దగ్ధం చెయ్యనీ, పిడి బాకు నా గుండెను రెండుగాచిల్చనీ, చిందిన ఒక్కొక్క నెత్తురు చుక్క గడ్డ కట్టి మిత్ర ద్రోహానికి శిలాక్షరాలుగా మిగిలిపోని, చంపు సేతు చంపు.
కుట్టాన్: చంపు, చంపు అంటున్నది నీవు అంటున్నది నాలో కళ కళ కాగే కసి అంటున్నది. గజ్జే దూసిన దక్షిణ కానీ, కానీ ఎక్కడో ఎక్కడో గుండె లోతుల్లోంచి మసి అంటని మానవతా మనిమందిరంలో ఒక ప్రశ్న తోలుస్తున్నది. ప్రతి ధ్వనిస్తున్నది. ఎవరిని నేను చంపేది. ఔను ఎవరిని నేను చంపేది? ఇంతకాలం
</td>
</tr>
</table>

కుట్టాన్ తన చేతిలోని కత్తిని కింద పారవేస్తాడు. దృశ్యం–13. వీరభూపతి ఆత్మహత్య చేసుకున్నప్పుడు, ఇద్దరి మధ్య సాగిన సంభాషణ.	పెంచుకున్న స్నేహలతను చేజేతులా తుంచివేసినా నిన్నా నేను చంపేది? ఎంత పని చేశావు వీరా? ఎంత పని చేశావు? ఎవరికోసం దిక్కులు చిల్చుకొని వచ్చానో? ఎవరి కోసం రెక్కలు కట్టుకొని వాలానో? చివరి నిమిషంలో ఎవరిని పోగొట్టు కున్నానో ఎవరి కోసం సెగలు పోగలుగా అధిస్తూ వస్తున్నానో ఆమూర్తి, స్త్రీమూర్తి ఇన్నాళ్ళు నన్ను ఆరా ధించిన ఆప్రేమ మూర్తిని కళంకితం చేసిన నిన్ను చంపి నేను సాధించేదేమిటి? ఆ పద్మానికంటుకున్న పంకానికి ప్రక్షాలణమే లేనప్పుడు చంపి ప్రయోజన మేమిటి?
కుట్టాన్ కింద పడవేసిన కత్తితో వీరభూపతి పోదుచుకుంటాడు.	**వీర**: అలా అనకు సేతు ఆమె ఎవరో నాకు తెలియదు. దైవసాక్షిగా చెబుతున్నాను. ఆమె ఎవరో తెలియదు. ఆక్షణంలో నాకు తెలిసిందల్లా ఒక్కటే ఒక్కటే. గత దినాలా పచ్చని వలపులు స్మృతికి తెచ్చిన సుందరి అని అలనాడు కలలా మెరిసి అనురాగ కాంతులు కురిసి అంతలోనే అదృశ్యమైపోయిన గందర్వ కాంత అని పొందాలని ఆశించి నేను పోగొట్టు కున్న పూర్వ ప్రణయిని

  దృశ్యం–14, చివరగా కుట్టాన్ తో మాట్లాడుతున్న ఏకవీర.	అని. అంతే ఆ తరువాత తెలిసింది సేతు ఆమె నీ అర్ధాంగి అనీ. **కుట్టాన్**: వీరా! వీరా! ఏమిటిది వీరా! ఏమిటిది విధి ఆడిన చదరంగంలో ఇద్దరం విధమైన పాచికల మయ్యామా వీరా! నిప్పులాంటి సత్యాన్ని ఇంతసేపు గుప్పిట్లో దాచుకున్నావా? తెలియక చేసిన దోషం తెలిసి తెలిసి బలియైపోయవా వీరా? **వీర:** ఇంతకంటే నాకేం కావాలి సేతు **కుట్టాన్:** వీరా **వీర:** వీరా అని నోరార వీడ్కోలు చెబుతుంటే శాశ్వతంగా కన్నుమూయడం కంటే నాకేం కావాలి? **సేతు**: (దుఖం తో)వీరా **వీర**: సేతు అటు చూడు ఏకాకిగా చీకట్లో జాలి జాలిగా పాకిపోతున్న ఆ మూర్తిని చూడు. **కుట్టాన్**: ఏకవీరా ఏకవీరా ఏకవీరా ఏకవీరా నేను పిలుస్తున్నది నిన్ను కాదు. గుండె మంటల్లో వలపుదండలు పండించుకున్న ఒక విధి వంచితను. నేను చూస్తున్నది నిన్ను కాదు.

	మాంగల్యం మాటున దాగివున్న ఒక మానిని మమతను.
	ఏక: కళంకినిని కరునిస్తూన్నారా?
	కుట్టాన్: కళంకిని నీవా నిర్మల ప్రేమకు కేలుసాచి నిరాదరణ పాలైనా నిర్భాగ్యురాలివి. కళంకినివి నీవా?
	ఏక: అంతా తెలిసి ఈపాపిని క్షమిస్తున్నారా! పవిత్ర జలాలన్ని ఏకమైనా నాపాపాన్ని ప్రక్షాళణ చేయలేవు.
	కుట్టాన్:కన్నీళ్ళతో కరగిపోని కరుణతో పునీతం కాని కళంకం లేదు ఏకవీర
	ఏక: ఎంతదయ
	కుట్టాన్: చిరుదివ్వేకు లొంగని చీకటి లేదు ఏకవీర
కుట్టాన్ కు నమస్కరించి వైగై నదిలో దూకుతుంది.	**ఏక**: ఎంత క్షమ
	కుట్టాన్: అగ్నిలో పరిశుద్ధం కాని అపరంజి లేదు ఏకవీర
ఏకవీరను పిలుస్తూ ఆమెను అనుసరిస్తూ వైగై నదిలో కుట్టాన్ దూకుతాడు.	**ఏక**: ఎంత సౌజన్యం, పురుశోత్తములు మీరు.
	కుట్టాన్: ఏకవీరా ఏకవీరా..

ఏకవీర నవలలో ముగింపులో ఉన్న సంభాషణలు, సినిమా ముగింపుకు వచ్చేసరికి అత్యంత సుధీర్ఘమైన సంభాషలుగా మారాయి. వీరభూపతి సన్యాసం తీసుకుంటాడు. ఇది చూసి కుట్టాన్ కలత చెందుతాడు. సినిమాకు వచ్చేసరికి కుట్టాన్, వీరభూపతి, ఏకవీర వీరందరిని కేంద్రంగా చేసుకొని సినిమాలో సంభాషణలు చోటు చేసుకున్నాయి. నవలలో

ఏకవీరతో కుట్టాన్ *"ఇన్నాళ్ళు నిన్ను ప్రేమించ జాలనందుకు క్షమించుము. దానికి గారణము నీకు జెప్పితిని. హఠాత్తుగా నిన్ను గలిసికొని పొందు మహానందము నందలి యాశ నీకు నాచేత నుత్తరము వ్రాయించలేదు. నామిత్రుడు వీరభూపతి భార్య"* అంటూ కుట్టాన్ రాచకార్య నిమిత్తం వెళ్ళి, తిరిగి వచ్చేవరకు ఉత్తరం రాయవద్దంటూ, కుట్టాన్ మీనాక్షి చెప్పడం ద్వారా రాయలేక పోయాను క్షమించు. అని ఏకవీర కుట్టాన్ మధ్య నవలలో సంభాషణలు కొనసాగాయి.

సినిమాలో *"లేదు ప్రభు ఆ లేఖను అందించలేక పోయాను దారిలో విద్రోహులు అడ్డగించారు. నన్ను బందించి చిత్రహింసలు పెట్టారు కోటను ముట్టడించాలని కుట్రపన్నారు ఎలాగో తప్పించుకుని బయట పడ్డాను"* అని భట్టు, కుట్టాన్ తో అంటాడు.

నవల సంభాషణల్లో ఇదంతా ఏకవీర కుట్టాన్ మధ్య నడిచింది. దీనిని చలనచిత్రంలో భట్టు, కుట్టాన్ మధ్య జరిగినట్లు సంభాషణలో ప్రేక్షకులకు చూపించారు దర్శకులు. లేఖ పంపడమే కాకుండా దానిని భట్టు ద్వారా పంపడం తదనంతర పరిణామలు లేఖను భట్టు చేరవెయక పోవడం ఇదంతా సినిమాలో దర్శకుడి ప్రతిభ.

నవలలో ఏకవీర వీరభూపతిని కౌగిలించుకున్నట్లు జరిగిన విషయమంతా చెప్పింది. *"వీర భూపతి తన ప్రేమ, దాని విచిత్ర పరిణామాలు పూస గుచ్చినట్లు చెప్పెను. తన దేహములో నున్న ప్రతియనువు వీరభూపతి స్పర్శనభవించుచున్నదని చెప్పెను అది ఇంకొక విజాతీయ స్పర్శను తాలుకోలే దనెను"* అని స్వయంగా ఏకవీర కుట్టాన్ తో అంటుంది. ఏకవీర, వీరభూపతి ఇరువురు కౌగిలించుకున్న సంగతి కేవలం ఏకవీర చెప్పడం ద్వారా మాత్రమే గ్రహించాడు. ఇది సినిమా విషయానికి వచ్చేసరికి సంభాషణల్లో మార్పులే గాకుండా పాత్రలను మార్చారు.

సినిమాలో ఏకవీరను వీరభూపతి కౌగిలించుకున్న సందర్భంలో ఇదంతా చూస్తున్న మీనాక్షి *"ఆ....ఆమె ఏకవీర మీ ప్రాణ మిత్రులు సేతుపతుల వారి ధర్మపత్ని"* అంటూ మీనాక్షి భర్తకు చెప్పి మరణిస్తుంది. ఆ సమయంలో ఏకవీర కోసం కుట్టాన్ రావడం తన కళ్ళతో తాను ఈ సన్నివేశం చూస్తాడు.

నవలలో ఏకవీర చెప్పింది సినిమాలో మీనాక్షి వీరభూపతికి చెప్పినట్లు ఉంది. మూలంలో వీరభూపతి సన్యాసం తీసుకోవడం చూసిన కుట్టాన్ *"కుట్టానున కనేకములగు నూహలు తోచెను. తన మీనాక్షి ప్రేమ యతని సన్యాసమునకు గారనమనుకొని స్థానాపతి క్షమించలేకపోతివి అన్నాడతడు. వీరభూపతి కన్నులలో జాలి చూపెను"* అంటూ సాగిన కుట్టాన్ మాటలకు వీరభూపతి ఏమి మాట్లాడకుండా ముందుకు సాగుతాడు. నవలలో తప్పుచేసిన వీరభూపతి సన్యాసం తీసుకుంటాడు. వీరభూపతి, కుట్టాన్ మధ్య ఎలాంటి మనస్పర్ధలకు తావులేదు. ఇదే సినిమా విషయాని వచ్చేసరికి. వీరభూపతి ఏకవీరను కౌగిలించు కోవడం చూసిన, కుట్టాన్ కోపంతో రగిలిపోతాడు. *"వీరా కరుడు గట్టిన కారుణ్యాన్ని కరిగించడానికి యత్నించకు వెళ్ళు. ఇక్కనుంచి వెళ్ళు నాలో మానవత్వం నశించి పాడగలెత్తిన పశుత్వం నిన్ను బలిగొనకముందేవెళ్ళు. ఇక్కన్నుంచి వెళ్ళు"* అనే మాటల ద్వారా సినిమాలో కుట్టాన్ కు వీరభూపతికి మధ్య స్నేహంలో అగాదం పెరిగినట్లు కుట్టాన్ మాటల ద్వారా గ్రహించవచ్చు. దీనితో కలత చెందిన వీరభూపతి *"వీరా అని నోరార వీడ్కోలు చెబుతుంటే శాశ్వతంగా కన్నుమూయడం కంటే నాకేం కావాలి?" అంటాడు* మిత్రుడుకి ద్రోహం చేశానని భావించిన వీరభూపతి అతడి చేతినుండి జారిపడిన కత్తిని తీసుకుని ఆత్మహత్య చేసుకుంటాడు. అప్పుడు నిజం చెప్పినట్లు సినిమాలో ఇద్దరి మధ్య జరిగిన సంభాషణలను చూస్తే అర్థమవుతుంది.

నవలలో కుట్టాన్ వీరభూపతి మధ్య స్నేహం చెడినట్లు కనబడదు. పైగా కుట్టాన్, వీరభూపతిని క్షమించమనడం బట్టి చూస్తే వీరభూపతి సమాజానికి దూరంగా వెళ్ళినట్లు కనబడుతుంది. దీనికి భిన్నంగా చలనచిత్రంలో కుట్టాన్ వీరభూపతిపై కోపాన్ని పెంచుకోవడం ఇద్దరి మధ్య జరిగిన ఘర్షణలో తను తెలియక చేసిన తప్పుకు భాద్యత వహిస్తూ ఆత్మహత్య చేసుకుంటాడు. చివరగా ఏకవీర "*మీరు నన్నింకా ప్రేమింతురా*"అంటూ వేసిన ప్రశ్నకు కుట్టాన్ సమాధానాలు చెప్పకుండానే ఆమెను తనకౌగిలిలో బంధించడంతో ఏకవీర కన్నుమూస్తుంది. ఇక్కడ సంభాషణల కంటే అభినయానికి ఎక్కువ ఆస్కారం కల్పించారు.

సినిమాలో ఏకవీర "*అంతా తెలిసి ఈపాపిని మన్నిస్తున్నారా? పవిత్ర నదీ జలాలన్ని ఏకమైనా నాపాపాన్ని ప్రక్షాళన చేయలేవు*" అని భావించి ఏకవీర వైగై నదిలో దూకి ఆత్మహత్య చేసుకుంటుంది. ఇది సినిమా సంభాషణల్లో చేసిన మార్పు. కుట్టాన్ కు నమస్కరించిన ఏకవీర వగైనదిలో దూకుతుంది. ఆమెను అనుసరిస్తూ కుట్టాన్ కూడా నదిలో దూకుతాడు. ముగింపు విషయంలో నవలకు, సినిమాకు ఉన్న ప్రధాన మార్పు వీరభూపతి ఆత్మహత్య చేసుకోవడం.

4.13.7. సినిమాలో మాత్రమే ఉన్న సంభాషణలు

నవలను సినిమాగా మలచే క్రమంలో కొన్ని సన్నివేషాలు, సంభాషణలు, బహుశ ప్రేక్షకులను ఆనంద పరచడానికి గాని, వ్యాపార పెంచుకోవడం కోసం, లేదా కథను మరింత బలంగా ముందుకు తీసుకుపోవడానికి, ప్రేక్షకుడిలో ఆసక్తిని పెంచడానికి, కొన్నిటిని అదనంగా చేర్చుతారు. ఇది ఏకవీర సినిమాకు వర్తిస్తుంది. నవలలో లేని సంభాషణలు, సన్నివేషాలు సినిమాలో గుర్తించే అవకాశం ఉంది.

అంత:పురంలో నలబై తొమ్మిదవ సన్నివేశం

అంతఃపురంలో ఉదయాన్ సేతుపతి మహారాజుతో. దృశ్యం–16, , ఉదయాన్ సేతుపతితో ఏకవీర మాట్లాడుతున్న దృశ్యం	**ఏక**: ఎంతటి రాచకార్యమైనా ఇల్లాలితో ఒక్క మాటైనా చెప్పకుండా వెళ్ళడం న్యాయమే నంటారా? **ఉద**: అది న్యాయమననమ్మా.... **ఏక**: మరి తాళి కట్టిన కులవధు అంతులేని ఏకాంతానికి బలిపశువా? **ఉద**: (ఆవేదనతో)అమ్మా... **ఏక**:క్షమించండి.

కుట్టాన్ రాచకార్య నిమిత్తం రామనాథపురం వెళ్ళుతాడు. భార్య అయిన ఏకవీర చెప్పక పోవడంతో ఆమె మానసికంగా వేదనకు లోనవడం ద్వారా భర్తతో అనాల్సిన మాటలను

మామ గారితో అంటుంది. మనస్సులోని వేదనను ఏకవీర బయట పెట్టిన సందర్భాలు నవలలో కనిపించవు. కానీ సినిమాలో ఏకవీర నోట పలికించారు. ఇలా ఎన్నో మార్పులు చేర్పులు చేసుకొని ఏకవీర సినిమాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

4.14. బలిపీఠం నవల, సినిమా సంభాషణలు–మార్పుచేర్పులు

రంగానాయకమ్మ కలం నుండి జాలువారిన బలిపీఠం దాసరి నారాయణ రావు దర్శకత్వంలో సాంఘిక చిత్రంగా మలచబడింది. నవలలో రచయిత చాలా అంశాలను స్పృశించారు. భిన్న పాత్రలు ప్రవేశపెట్టి పాఠకులను ఆలోచింపజేశారు. ఒకే అంశాన్ని భిన్న కోణాల్లో చూపించే ప్రయత్నం చేశారు. నవలలో ప్రధానంగా ఉన్న సంభాషణలు సినిమాలో ఎంత వరకు మార్పులు చేశారో విశ్లేషించే ప్రయత్నం చేస్తాను.

4.14.1. బలిపీఠం నవల–సినిమా ప్రారంభం

నవలా ప్రారంభాన్ని పరిశీలిస్తే రచయిత కరుణ సమాజాన్ని వర్ణించారు. బాల భానుడి బంగారు కిరణాలలో ప్రకాశిస్తున్న పసిడి ఉదయం. కరుణ సమాజపు ప్రార్ధనామందిరం అనాధ బాలబాలిక కోలాహలంతో నిండి ఉంది. ఆ నాటి ప్రార్ధన వేలకు పొట్టి శ్రీరాములు హాజరై ఉండటం ముఖ్య విశేషం. అంటూ సాగుతూ సమాజ కార్యదర్శి భాస్కర రావు, కమిటీ సభ్యులు మహర్షి, తదితరులతో కలిసి శ్రీ రాములుబాబు ప్రార్ధనా మందిరం నుండి బయలు దేరారు. వారు ఆంధ్రదేశ నిర్మాణ కార్యక్రమ సంచాలకులుగా, సేవాసంస్థయైన కరుణ సమాజపు పరిశీలనకు విశాఖపట్నం వచ్చి ఉన్నారు.[36] ఇలా కరుణ సమాజాన్ని వర్ణిస్తూనే సాగిన చివరకు భాస్కర్ గురించి అయన సమాజానికి చేసిన సేవ గురించి శ్రీ రాములు గారికి వివరిస్తారు. ఇది సినిమాగా మారిన క్రమంలో

బలిపీఠం సినిమా ప్రారంభం

ఆసుపత్రి లోపల	

[36] బలిపీఠం:పుట–9:2008

డాక్టర్ రోగులకు వైద్యం చేసి, వారికి మందులు రాస్తున్నాడు. ఇంతలో నర్సు వస్తు...

దృశ్యం–1. ఆసుపత్రిలో ఉన్న అరుణకు వైద్యం చేసున్న డాక్టర్ రాధాపతి.

దృశ్యం–2. అరుణకు వైద్యం చేసే అవసరం లేదని, భర్త సీతపతితో జగదాంబ అంటున్న దృశ్యం.

డాక్టర్: ఈ మందులు తీసుకొచ్చి వాడండి

నర్సు: డాక్టర్ గారు అరుణా దేవికి గుండె నొప్పి ఎక్కువైంది.

అరుణ: ఆ... అమ్మా.....అమ్మా ...

డాక్టర్: ఏది ఇంజక్షన్...
సీతాపతిగారు కండిషన్ చాలా సీరియస్ గా ఉంది. ముందు వెళ్లి ఈ మందులు తీసుకురండి..

సీతాపతి: ఎంతౌతుందండీ..

డాక్టర్: శుమారు రెండొందలు వరకు కావచ్చు.. చూడండి రెండు మూడు రోజుల్లో ఆపరేషన్ కూడా చేయాల్సి వస్తుంది.

సీతాపతి: ఏమేవ్....మళ్ళి మందులు రాసిచ్చారు. అదేమిటే అలా చింపేస్తావ్ కొనద్దు...

జగదాంబ: వద్దు

సీతపతి: కొనకపోతే ప్రమాదమాటే..

జగదాంబ: ఏం ప్రమాదం చస్తుంది అంతేగా... వెదవది పీడా విరగడౌతుంది. ఇప్పటికే దీని రోగం పేరు చెప్పి రెండు వేలు తగలేశావ్..మరో రెండు వేలు

	తగలేసి ఉన్న ఇల్లు కూడా తగలేసి వీదిన పడమంటారా..

నవల, సినిమా రెండిలో ఉన్న ప్రారంభాన్ని పరిశీలిస్తే నవలలో కరుణ సమాజంతో ప్రారంభించి పాఠకులను మెల్లిగా కథలోకి తీసుకువెళ్లారు. అక్కడి నుండి భాస్కర్ పాత్రను ప్రవేశపెట్టారు. భాస్కర్ కరుణ సమాజాని సేవచేసే రోజుల్లో తార తో పరిచయం ఏర్పడుతుంది, అది ప్రేమకు దారితీస్తుంది. తరువాత హైదరాబాద్ వచ్చిన భాస్కర్ కు అరుణతో పరిచయం ఏర్పడుతుంది. దీనిని సినిమాగా మలిచిన క్రమంలో మొదట అరుణను ఆసుపత్రిలో పరిచయం చేస్తూ ఆమె స్థితిని, ఆరోగ్య పరిస్థితిని ప్రేక్షకుల ముందుంచారు. ఇక్కడే జగదాంబను, మామ సీతాపతిని, డాక్టర్ రాధాపతిని తెరమీదికి తెచ్చారు. ఈ ఒక్క సన్నివేశంతో పాత్రల పరిచయమే కాదు వాటి స్వభావం కూడా ప్రేక్షకులకు తెలిసేలా చేశారు. అక్కడే అరుణకు మందులు కొనవద్దని జగదాంబ ఇంటికి వెళ్ళిపోతుంది. ఇదంతా విన్న అరుణ తీవ్రంగా ఏడుస్తుంది, ఇది చూస్తున్న డాక్టర్ అతడే అరుణకు మందులు తెచ్చి ఆమెను మానసికంగా ఓదార్చుతాడు. నవలలో భాస్కర్ వైపునుండి కథ ప్రారంభిస్తే, సినిమాలో అరుణ వైపు నుండి కథను ప్రారంభించడం చూడవచ్చు. ఇది నవల, సినిమా ప్రారంభానికి ఉన్న ప్రధానమైన మార్పుగా చెప్పవచ్చు.

4.14.2. భాస్కర్– అరుణ సంభాషణలు

ఉద్యోగ నిమిత్తం హైదరాబాద్ వచ్చిన భాస్కర్ ఒక రోజు మాటల సందర్భంలో రామనాథం గారి ద్వారా పెళ్లి ప్రస్తావన రావడంతో కులాంతర వివాహం కోసం ఎదురు చూస్తున్నానని అనడంతో, అరుణ గురించి రామనాథం అతడితో ప్రస్తావిస్తాడు. దీనితో మరుసటి రోజు ఆమెను పరిచయం చేస్తాడు. తదనంతరం ఆమె పెళ్లి చేసుకోవడానికి కారణాలు బాధతో వివరిస్తుంది. దీనితో రెట్టింపు ఉత్సాహంతో ఇలా అంటాడు.

"భాస్కర్ రెట్టిస్తున్నట్టు అన్నాడు నిజం అరుణా! నేను నిన్ను సంతోషంగా పెళ్లి చేసు కుంటాను. నేను కూడా నీకు ఇష్టమైతేనే. అరుణ తలదించుకోంది. క్షమించండి నాకన్నీళ్ళతో మిమ్మల్ని బంధిస్తున్నానని అనుకోవద్దు. నా కోరిక విని కేవలం జాలితో మీరి సాహసానికి పూనుకోవద్దు. నావేదన మీకు సమంజసమని తోస్తే, అది తీర్చాలని మీహృదయం ఆరాటపడితే, అప్పుడు చెప్పండి. అదే నేను కోరేది. లేదు అరుణా భగవంతుడు నాకి అవకాశం కల్పిస్తున్నాడు. నేను ఒక నిస్సహాయురాలి చివరి కోరిక తీర్చగలిగితే ఈ జీవితమే ధన్యమౌతుంది. నావల్ల మీరు సుఖపడేది ఏమి ఉండదని మీకు తెలీదా? కొంత సేపు ఆగి అంది అరుణ బాధపడకు అరుణా! ఈ అమూల్యమైనా అవకాశాన్ని నేను వదులుకొలేను. నేను బతికినా అది నామ మాత్రమే అవుతుంది. నాతోపాటు మీరు సంతోషాలకు, సౌఖ్యాలకూ దూరమవ్వాలని నావుద్దేశ్యం కాదు. మీరు మరొక వివాహం చేసుకుంటే సంతోషంగా ఆమోదిస్తాను. నువ్వు పోరపడుతున్నావు అరుణా! నేను భోగలాలసున్నని భావించకు. నాకులాన్ని మరుగు పరచుకోవాలని నా అభిప్రాయం కాదు. నేను హరిజనున్ని. అరుణ తొట్రుపడింది తట్టుకోవడానికే ప్రయత్నించింది. జీవితాన్నే నాకు అర్పించడానికి సంసిద్ధమైనా మిమ్మల్ని భర్తగా పొందగలిగే అదృష్టం ఒక్కటే చాలు. పునర్వివాహాన్ని వాంచించే నేను వర్ణాంతర వివాహాన్ని నిరసించటంలో అర్ధం లేదు. ఈ క్షణం నుంచి నువ్వు నాభార్యవి. నేను నీ భర్తని మన వివాహం జరిగిపోయింది. నిన్ను బతికించు కోవలసిన ధర్మం నా మీద ఉంది అరుణా! ఎందుకీ ప్రయాస చెప్పండి? నాకు బ్రతకాలనే కోరిక ఏ అణువులోను లేదు. నాకు కావలసింది అది కాదు. నాకు కావలసిందే నాకు ఇవ్వండి. నాదగ్గర ఒక్క యాభై రూపాయలు మాత్రం ఉన్నాయి. ఏ క్షణంలోనైనా నా అంత్యక్రియలకు అవసరం వస్తుందని పస్తులుంటూ కూడా దాచి ఉంచాను[37]" అంటూ నాంపల్లి పబ్లిక్ గార్డెన్ లో భాస్కర్ అరుణ కలుసుకున్నారు. భాస్కర్ అరుణ మాటలు విన్న తరువాత ఆమెను పెళ్లి చేసుకోవడానికి సిద్ధపడ్డాడు. తన గురించి పూర్తి వివరాలు అరుణకు చెప్పి ఆమెకు ఆరోగ్యం బాగు చేయించడానికి

[37] బలిపీఠం:పుట-72-74:2008

సిద్ధపడుతాడు. ఇలా నవలలో ఇరువురి పరిచయం రామనాధం ద్వారా జరిగింది. ఈ సంభాషణలు సినిమాగా మారిన క్రమంలో ఎలాంటి మార్పులు చేర్పులు చోటుచేసుకున్నాయో సినిమాలో చూద్దాం.

సినిమాలో భాస్కర్–అరుణ సంభాషణలు

డాక్టర్ రధపతి గారి ఆసుపత్రిలో ఐదవ సన్నివేశం

ఆసుపతిలో మంచంపై లేవలేని స్థితిలో అరుణ పడుకుని ఉంటుంది. అప్పుడే ఆమె వద్దకు వస్తున్న డాక్టర్, భాస్కర్ ను అరుణకు చూపిస్తూ........	
దృశ్యం–3. ఆసుపత్రిలో భాస్కర్ అరుణ పరిచయం.	**డాక్టర్**: వద్దు లేవద్దమ్మ వీరేనమ్మా నేను చెప్పిన భాస్కర్రావు గారు. **భాస్కర్**: నమస్కారం **డాక్టర్**: మీరిద్దరూ మాట్లాడుతూ ఉండండి, నేను అటూ వార్డులోకి వెళ్లోస్తాను.. **అరుణ**: కూర్చోండి
ఇద్దరు ఒకరినొకరు చూసుకుంటూ, కాసేపు మౌనంగా ఉంటారు.	**భాస్కర్**: మీ ఆరోగ్యం ఎలావుంది? **అరుణ**: రేపో మాపో **భాస్కర్**: అధైర్య పడుతున్నారా? **అరుణ**: ఏముందని ధైర్యంగా ఉండమంటారు? **భాస్కర్**: ఏమి లేనప్పుడు ధైర్యమే తోడుగా ఉండాలి.

దృశ్యం–4. అరుణ చివరి కోరికను భాస్కర్ ముందు పెడుతుంది.	**అరుణ**: ఈ పదమూడేల్లు ఆ ధైర్యంతోనే బతుకుతూ వచ్చాను. కాని ఆ ధైర్యానికి కూడా నామీద నమ్మకం పోయింది. నేనిక బ్రతకనని నిర్ధారణ చేసుకొని అది నానుండి వెళ్లి పోయింది. **భాస్కర్**: వెళ్ళిపోతే మీరింత ధైర్యంగా ఉండరు. **అరుణ**: వెళ్లిపోయిన ధైర్యాన్ని మీరు కూడా తీసుకోచ్చి నట్టున్నారు. **భాస్కర్**: ఎవరు లేరనుకుంటున్న మీకు చాలా మంది ఉన్నారని చెప్పి తీసుకొచ్చాను. **అరుణ**: ఎంత మంది ఉన్నా నేను ఇక ఉండను. అందుకే వెల్లైనాటికి నాకోసం, నాశవం మీద రెండు కన్నీటి బొట్లు రాల్చే నామనిషి కావాలని ఒక పిచ్చి కోరిక, అది తీరదని నాకు తెలుసు.. **భాస్కర్**: అలా ఎందు కనుకోవాలి? **అరుణ**:విరిగిపోయే కొమ్మకు ఎవరైనా ఉయ్యాల వేస్తారా చెప్పండి? **భాస్కర్**: నిజంగా ఆ కొమ్మ మీదా అభిమానం ఉన్న వాళ్ళయితే విరిగిన చోట కట్టి మళ్లి ఆ కొమ్మను చిగురింప జేస్తారు. **అరుణ:** నాగురించి మీరు కొంత వరకే విని ఉంటారు. నేను ఇక ఎక్కువ కాలం బ్రతకనని డాక్టర్లు చెప్పుకుంటే విన్నాను.

  దృశ్యం–5. అరుణ గుండెనొప్పితో బాధ పడుతున్న దృశ్యం.	నేను చావును తప్పించు కోవాలని గాని, బ్రతికి ఎదో సుఖపడి పోవాలని గాని, ఆశించడం లేదు. ఐతే ఈస్థిలో పెళ్లి ఎందుకని మీకు ఆశ్చర్యం కలగవచ్చు. నాకిలా మోడులా చనిపోవాలని లేదు. ఒక్క రోజైనా సుమంగళిగా నలుగురికి కనిపించాలని, సుమంగళిగా నాభర్త ఒడిలోనే కన్నుమూయాలని, నా కట్టెను నాభార్తే దహనం చెయ్యాలని ఆశపడ్డాను. అది దురాశే తెలుసు, జరగదు తెలుసు, ఐనా ఆశా.......
బాధపడుతూ చెప్పుతుంది. గుండె నొప్పి వస్తుంది దగ్గుతూ ఉండగా అక్కడే కూర్చుని ఉన్న భాస్కర్ ఆమె దగ్గరకు వచ్చి అరుణను పడిపోకుండా పట్టు కోవాలనుకుంటాడు. కాని అక్కడే ఆగిపోతూ........	**భాస్కర్:** ఏవండీ, ఏవండీ మీరు ఆవేశపడకండి. నేను మీకోరిక తీరుస్తాను. మిమ్మల్ని పెళ్లి చేసుకుంటాను. **అరుణ:** నా స్వార్ధం కోసం మీరు బలౌతారా? **భాస్కర్**: మనిషికి స్వార్ధం ఉండటంలో తప్పులేదు. కాని ఆస్వార్ధం ఇతరులకు హాని కలిగించేదిలా ఉండకూడదు.

<table>
<tr>
<td>
దృశ్యం–6. అరుణను భాస్కర్ పెళ్లి చేసుకుంటాను అనేసరికి ఆనందంతో, ఏడుస్తూ, భాస్కర్ కు చేతులెత్తి జోడిస్తుంది.</td>
<td>అరుణ: చచ్చి పోతానని తెలిసి మీ జీవితాన్ని నా కోరిక కోసం త్యాగం చేయదలచు కున్నారా? అది మీకు హాని కాదా?
భాస్కర్: మీరు పొరపడుతున్నారు. నా ఆశయాన్ని తీర్చుకోగలుగుతున్నాను. నాద్వారా మీ కోరిక, మీద్వారా నాఆశయం రెండు నెరవేరుతున్నాయి. కాని వీటన్నటి కంటే ముందు నా గురించి మీరు తెలుసుకోవాల్సిన ముఖ్యవిషయం ఉంది. నేను హరిజనున్ని. క్షమించండి. ఈవిషయం చెప్పకుండా మిమ్మల్ని మభ్యే పెట్టి మీ కోరిక తీర్చడం నా అభిమతం కాదు.
అరుణ: లేదండి నేను అవివాహితను కాను, ఆరోగ్య వంతురాలిని కాను.........</td>
</tr>
</table>

నవలలో భాస్కర్, అరుణ మధ్య పరిచయం జరిగిన విధానంతో పాటు, సంభాషణల్లో కూడా మార్పులు చోటు చేసుకున్నాయి. రామనాధం భాస్కర్ పనిచేసే ఖాదిబోర్డ్ లో ఉపాధ్యక్షుడు. వారికి బాగా తెలిసిన అనారోగ్యంతో బాధ పడుతున్న అరుణ గురించి పరిచయం చేసే క్రమంలో ఇద్దరిని నాంపల్లి పబ్లిక్ గార్డెన్లో కలుసుకుంటారు. అక్కడ అరుణ తన గురించి వారి కుటుంబ పరిస్థితులను భాస్కర్ కు చెప్పుతుంది. అరుణను భాస్కర్ పెళ్లి చేసుకంటానని చెప్పడంతో "*క్షమించండి నాకన్నీళ్ళతో మిమ్మల్ని బందిస్తున్నానని అనుకో వద్దు. నాకోరిక విని కేవలం జాలితో మీరీ సాహసానికి పూనుకోవద్దు. నావేదన మీకు సమంజసమని తోస్తే.. అది తీర్చాలని మీహృదయం ఆరాటపడితే.. అప్పుడు చెప్పండి. అదే నేను కోరేది.*" అంటూ అరుణ భాస్కర్ ను తనపై సానుభూతితో పెళ్ళిచేసుకోవద్దని అంటుంది.

నిజంగా పెళ్ళి చేసుకోవాలని ఉంటె మాత్రమే ముందుకురమ్మని అంటుంది. దీనితో భాస్కర్ ఈపెళ్లి చేసుకోవడం భగవంతుడు తనకు కల్పించిన అవకాశంగా భావిస్తాడు. భాస్కర్ తను హరిజనున్ని అని చెప్పినప్పుడు, అరుణ నవలలో *"జీవితాన్నే నాకు అర్పించడానికి సంసిద్ధమైనా మిమ్మల్ని భర్తగా పొందగలిగే అదృష్టం ఒక్కటే చాలు. పునర్వివాహాన్ని వాంచించే నేను వర్ణాంతర వివాహాన్ని నిరసించటంలో అర్థం లేదు"* అంటుంది.

ఇది సినిమాగా మారిన క్రమంలో అరుణ నోటి వెంట *"లేదండి నేను అవివాహితను కాను, ఆరోగ్య వంతురాలిని కాను, ఐశ్వర్య వంతురాలిని కాను. ఐనా మీరు నానుదుట కుంకుమ దిద్దుతున్నారు. మీరు మనిషి కాదండీ. దేవుడు దేవుడికి కులం ఉండదు దైవత్వమే ఉంటుంది. నాక్కావలసింది మీ మనస్సు మంచి తనం. అంతే నండి, అంతే నాకు కులంతో పనిలేదండి. కులంతో పనిలేదు"* అని భాస్కర్ తో అంటుంది. అరుణ ప్రస్తుతం ఉన్న స్థితిలో పెళ్లి చేసుకోవడాని ముందుకు రావడం గొప్ప అని భావించిన భాస్కర్ ను దేవునితోపోల్చి అతడికి చేతులెత్తి మొక్కుతుంది. అరుణ మాటల ద్వారా సినిమాలో భాస్కర్ ను పూర్తిగా తన జీవితంలోనికి ఆహ్వానిస్తునట్లు అర్థం చేసుకోవచ్చు. జీవితం మీద ఏమాత్రం ఆసక్తి లేని అరుణను భాస్కర్ పెళ్లి చేసుకోవడానికి ఒప్పుకున్నప్పుడు. తన నుండి ఎలాంటి సుఖం ఉండదంటూ అతడికి విన్నవిస్తుంది. *"నేను బ్రతికిన నామ మాత్రమే అవుతుంది. నాతోపాటు మీరు సంతోషాలకు సౌక్యాలకు దూరమవ్వాలని నాఉద్దేశ్యము కాదు మీరు మరొక వివాహం చేసుకుంటే సంతోషంగా ఆమోదిస్తాను.*[38] అంటుంది. అరుణకు బతకాలనే ఆలోచన లేదు. భాస్కర్ ను మళ్ళిపెళ్లి చేసుకొమ్మని అంటుంది. ఇది సినిమాలో చూపించలేదు. కులాన్ని మాత్రం చూపించారు. నవలలో అరుణ కాస్త బలంగా ఉన్నట్లు కనబడుతుంది. కాని సినిమాలో ఆమె చాలా నీరసంగా ఉన్నట్లు చిత్రీకరించారు. ఆమె లేవలేని పరిస్థితిలో ఈపెళ్ళికి ఒప్పుకున్నట్లు సినిమాలో సంభాషణలను బట్టి గ్రహించే అవకాశం ఉన్నది. దీనికి భాస్కర్ నుండి వచ్చిన సమాధానం నవలలో తనను భోగలాలసున్నిగా జతకట్టవద్దని అంటాడు.

[38]బలిపీఠం:పుట–72:2008

ఇందులో జరిగిన మరో మార్పు నవలలో ఇద్దరు పబ్లిక్ గార్డెన్లో కలుసుకుని ఒకరి గురించి ఒకరు తెలుసుకుంటారు. దీనిని ఆసుపత్రిలో అరుణ మంచంపై పడుకుని మాట్లాడినట్లు చిత్రీకరించారు. భాస్కర్ తో తనను బలవంతంగా ఈపెళ్లి చేసుకోవద్దని అంటుంది. దీనితో భాస్కర్ *"మీరు పొరపడుతున్నారు నా ఆశయాన్ని తీర్చు కోగలుగుతున్నాను. నా ద్వారా మీ కోరిక, మీ ద్వారా నా ఆశయం రెండు నెరవేరు తున్నాయి." అంటాడు.* తన ఆశయం కోసం పెళ్లి చేసుకుంటాడు. దీనితో అరుణ భాస్కర్ గొప్పదనం తెలిసి అతడికి నమస్కరిస్తుంది. ఇలా వీరి మధ్య సంభాషణలలో అనేక విషయాలు చర్చకు వచ్చినట్లు నవలలో కనబడుతాయి. ఐతే సినిమాలో సంభాషణలను కుదించారు.

4.14.3. భాస్కర్– తార సంభాషణలు

నవలలో భాస్కర్ కు ఉద్యోగం రావడంతో హైదరాబాద్ వెల్లవలసి వస్తుంది. ఈ సందర్భంలో తను ప్రేమిస్తున్న తారకు ఈవిషయం చెప్పడానికి వెళ్ళినప్పుడు *"భాస్కర్ ప్రయాణానికి తార చాలా బాధపడింది. దాదాపు ఏడ్చినంత పని చేసింది. భాస్కర్ కి ఏదో చెప్పాలని మనస్సు తహ తహలాడుతున్నా ఒక్క మాట కూడా మాట్లడలేనట్టు మౌనంగా ఉండిపోయింది. భాస్కర్ కూడా ఆ స్థితికి తట్టుకోలేని వాడిలా దిగులు పడ్డాడు. చివరికి నిశ్శబ్దాన్ని చేదిస్తూ అన్నాడు హైదరాబాద్ వెళ్లి నీకో ముఖ్యమైన ఉత్తరం రాస్తాను తారా, తారా చిరుకోపంగా నవ్వింది. ఇక్కడ ఉండగా ఊరుకొని ఎక్కడికో వెళ్లి ఉత్తరం రాస్తావా? అది అంతేలే ఒక్క వారం రోజులు నిరీక్షించు. భాస్కర్ తార హృదయం పురివిప్పిన నెమలిలా నాట్యం చేసింది. నువ్వు రాయబోయే దేమిటో నాకు తెలుసు. ఏమిటి ఇప్పుడు కాదు. హైదరాబాద్ వెళ్ళు ఉత్తరం రాస్తాను. చెప్పు తార ఊహూ ఒక్క వారం రోజులు నిరీక్షించు. భాస్కర్ చిరునవ్వు నవ్వుతుంటే తార సిగ్గు పడుతూ సంతోషించింది. హైదరాబాద్ వెళ్ళిపోయాడు. ఒంటరిగా[39]"* అంటూ ఇద్దరి మధ్య నాటకీయంగా సంభాషణలు నవలలో

[39] బలిపీఠం:పుట–66:2008:

కొనసాగించారు. వీరి మధ్య జరిగిన సంభాషణలు సినిమాగా మారిన క్రమంలో ఏవిధమైన మార్పుచేర్పులు చోటుచేసుకున్నాయో సినిమా ద్వారా చూద్దాం.

సినిమాలో భాస్కర్–తార సంభాషణలు

తార ఇంటి బయట వరండాలో, మూడవ సన్నివేశం, విశాఖపట్నం బీచ్ పక్కన.

డాబా పైనా పడుకొని తార, భాస్కర్ ఫోటోను చేతిలో తీసుకొని ఉత్తరం ఫోటోకు చూపిస్తూ అంటుంది.	
బయట నుండి....	**తార**: ఏమండి నిజంగా చెప్పండి నన్ను పెళ్లిచేసుకుంటారా? అసలు మాట్లాడారా? ఇది చదువు కున్నాకైనా మాట్లాడరా?
భాస్కర్ ను చూసిన తార డాబా మీద నుండి కిందకు పరుగెత్తు కుంటూ వస్తుంది.	**భాస్కర్**:తారా......
 దృశ్యం–7. తార భాస్కర్ ఫోటోతో మనసులోని మాటను చెప్పుతున్న దృశ్యం. భాస్కర్ వెళ్లి గుఱ్ఱం బండి ఎక్కుతాడు..	**భాస్కర్**:తారా అనుకోకుండా హైదరాబాద్ వెళ్ళవలసి వచ్చింది. **తార**: ఎందుకు? **భాస్కర్**: అక్కడ ఉద్యోగం దొరికింది. **తార**: వెళ్లి పోతున్నానని చెప్పడానికి వచ్చారా? **భాస్కర్**: లేదు మళ్ళి వస్తానని చెప్పడానికి వచ్చాను. **తార**: నిజంగా **భాస్కర్**: నిజంగా వస్తాను. **భాస్కర్**:ఏమిటిది ?

  దృశ్యం–8. తార మనసులోని ప్రేమను ఉత్తరం ద్వారా భాస్కర్ ముందుంచుతుంది.	**తార:** ఇచ్చానుగా చదవండి. (ఉత్తరంలో ఇన్నాళ్ళు ఒకరినొకరు ఇలాగే చూసుకుంటున్నాము. ఆ చూపుల్లో ఏముందో ఇద్దరికీ తెలుసు. మన ఇద్దరి మనస్సులోను ఉన్నది ఒక్కటే, కాని బయటపడి ఒకరికొకరు చెప్పుకోలేక పోతున్నాము.

అసలే పెళ్లి చేసుకోనని భావించిన భాస్కర్, తారను పెళ్లి చేసుకోవడానికి ఇష్ట పడుతాడు. నవలలో ఇద్దరి మధ్య చాలా వరకు ప్రేమ వ్యవహారం కొనసాగింది. తార పెద్దనాన్నకు కరుణ సమాజంలో వైద్యం చేయడం ద్వారా భాస్కర్ తార కుటుంబానికి చాలా దగ్గరౌతాడు. దీనితో తార భాస్కర్ మధ్య ప్రేమ కూడా పెరుగుతుంది. భాస్కర్ పెళ్లి చేసుకునేది తారే అని భావిస్తాడు కాని తనది *"కులాంతర వివాహం కూడా అయితే ఎంత బాగుండేది, ఇద్దరిది ఒకే కులం కాకుండా ఉంటె ఎంత బాగుండేది. కులాల కలయిక ఎంత ఉన్నతమైన సంగతి. దానికి అవకాశం లేకపోవడమే భాస్కర్ కి కొంత అసంతృప్తి. అయినా ఇక తన జీవితం తారతో ముడిపడిపోతుందను కోవడం భాస్కర్ కి చాలా ఆనందం కలిగిస్తూనె ఉంది*[40]. ఇలా భాస్కర్ ఆలోచనలు మదిలో మెదులుతాయి.

తార భాస్కర్ ఎవరు మనసులోని మాటను బయట పెట్టిన సందర్భాలు కనబడవు. కాని లోలోపల ఇద్దరు పెళ్లి చేసుకోవాలని భావించినట్లు నవల సంభాషణలను బట్టి తెలుస్తుంది. ఐతే నవలలో ఉన్న ప్రేమను సినిమాలో దాదాపుగా తొలగించారు. ఇద్దరి మధ్య ఉన్నదానిని కేవలం ఒకే ఒక్క సన్నివేషం ద్వారా దర్శకులు భాస్కర్, తార ప్రేమను చిత్రీకరించారు. అది భాస్కర్ హైదరాబాద్ వెళ్ళడం మాత్రమే. నవలలో ప్రేమ విషయంలో సంభాషణలు లేవు. ఇది సినిమాగా మారిన క్రమంలో సంభాషణల్లో కొంత మార్పులు, చేర్పులు గుర్తించవచ్చు.

---

[40] బలిపీఠం:పుట–66:2008:

"భాస్కర్ కి ఏదో చెప్పాలని మనస్సు తహ తహలాడుతున్నా ఒక్క మాట కూడా మాట్లడలేనట్టు మౌనంగా ఉండిపోయింది" తరువాత భాస్కర్ ఉత్తరం గురించి మాట్లాడ టంతో *"ఇక్కడ ఉండగా ఊరుకొని ఎక్కడికో వెళ్లి ఉత్తరం రాస్తావా"*అంటుంది. ఇది సినిమాలో తార ముందుగా ప్రేమించిన విషయం భాస్కర్ కు చెప్పినట్లున్నది. *"ఏమండి నిజంగా చెప్పండి నన్ను పెళ్లిచేసుకుంటారా? అసలు మాట్లాడరా? ఇది చదువు కున్నాకైనా మాట్లాడరా"* అని తార భాస్కర్ ఫోటోను ఎదురుగా మాట్లాడినట్లు సినిమాలో కనబడుతుంది. ఇది నవల, సినిమాకు సంభాషణల్లో మార్పుగా చెప్పవచ్చు. నవలలో భాస్కర్ మనసులో *"తన జీవిత సహచారిని తారే నని భాస్కర్ కి ఏనాడో నిర్ణయమైపోయింది. ఆమె అనుమతి కోరడం మాత్రమే మిగిలిందనీ, ఆ అనుమతి తనకు తప్పకుండా లభిస్తుందని భాస్కర్ కి నమ్మకమే"* అని భాస్కర్ భావించిన దానిని సినిమాలో తార నోటి ద్వారా పలికించడం సంభాషణల్లో చేసిన మార్పు.

ఇద్దరి మధ్య సంభాషణలను సినిమాలో కుదించారని తెలుస్తుంది. తార సినిమాలో భాస్కర్ కు ఉత్తరం రాస్తుంది. మదిలోని భావాలను భాస్కర్ ముందు ఉత్తరంలో వెల్లడిస్తుంది. దీనికి భాస్కర్ ఏమి మాట్లాడకుండా అక్కడి నుండి తిరిగి హైదరాబాద్ వస్తాడు. కాని మూలంలో భాస్కర్ తారతో *"హైదరాబాద్ వెళ్లి నీకో ముఖ్యమైన ఉత్తరం రాస్తాను తారా"* అన్న భాస్కర్ మాటలను సినిమాలో తారనే ముందుగా భాస్కర్ కు ఉత్తరం రాస్తుంది.

ఇద్దరి మధ్య ఉన్న అనేక సంభాషణలను సినిమాలో తొలగించారని చెప్పవచ్చు. భాస్కర్ అరుణను వివాహం చేసుకున్న తరువాత సినిమాలో తార ఒక ఉత్తరం రాస్తాడు. కాని అందులో ఏమి ఉన్నదో ప్రేక్షకుల సంభాషణల ద్వారా చూపించే ప్రయత్నం దర్శకులు చేయలేదు. బహుశ భాస్కర్ అరుణను పెళ్లి చేసుకున్నది ప్రేక్షకులకు తెలిసింది. అని ఆ సన్నివేశాన్ని కథనం ద్వారా ముందుకు నడిపించారు. నవలలో భాస్కర్ పెళ్లి చేసుకున్నది తెలిసిన తార తిరిగి ఒక ఉత్తరం చాలా విపులంగా రాస్తుంది. దీనిని కూడా చూపించే ప్రయత్నం చేయలేదని చెప్పవచ్చు. ఇలాంటి సంభాషణలు సినిమాలో చోటు చేసుకున్న

మార్పులను పాఠకుడు, ప్రేక్షకుడు ఒక్కడే ఐతే వాటిని గుర్తించే అవకాశం ఎక్కువగా ఉన్నదని చెప్పవచ్చు.

4.14.4. భాస్కర్– సీతమ్మ సంభాషణలు

భాస్కర్ అక్క చదువుకోక పోయినా శుచి శుభ్రత తెలిసిన మనిషి. తమ్ముడు అరుణను పెళ్లి చేసుకున్నాడని తెలిసి కొంత బయపడుతుంది. తన కొడుకు గోపి ఇంటి వద్ద ఉంటె చదువు కోవడం లేదని తెలిసి భాస్కర్ వద్దకు చదివించమని పంపిస్తుంది. అరుణ ఆరోగ్యం బాగు లేనప్పుడు వారికి వండి పెట్టడానికి వస్తుంది. ఆ సందర్భంలో అక్కడికి తన కూతురు లక్ష్మి పురుడు పోసుకోవడాని వస్తుంది. తదనంతరం లక్ష్మి బంధువులు హైదరాబాదు వస్తారు. దానితో ఇంటివద్ద గోలచేస్తారు. దీనితో మనస్తాపం చెందిన అరుణ అత్త వారింటికి వెళ్ళుతుంది. లక్ష్మిని పుట్టింటికి పంపేటప్పుడు డబ్బుకోసం వెళ్ళిన భాస్కర్ కు చేదు అనుభవం ఎదురౌతుంది."*లక్ష్మిని అత్త వారింటికి పంపిన మర్నాడు సీతమ్మ కూడా గోపిని కూడా తీసుకొని ప్రయణమౌతుంటే వాడినైనా ఉండమని ప్రాదేయపడ్డాడు భాస్కర్. సీతమ్మ తమ్ముణ్ని ప్రేమగా చూస్తూ అంది నీమీద కోపం వచ్చి గోపిని తెసికెల్లి పోతున్నాననుకుంటున్నావా, నువ్వు సుఖంగా ఉంటె మాకూ చాలు. ముందు నీకాపరం కుదుటపడనీ తరవాత మేమేక్కడికి పోతాం, రేపో ఎప్పుడో అమ్మిని తీసుకోచ్చేయ్ ఆవిడా గమ్మునమాట విసిరేస్తది తరవాత సర్దుకుపోతది. నలుగురి నోటిలోపడి ఈ పెళ్లి చేసుకున్నందుకు లక్షణంగా బతికితేనే ఉంది మరి. ఆవిడతో పాటు నువ్వు తొందర పడమాకు సుమా! భాస్కర్ అల్లాగే అక్కయ్య అని అక్కయ్యను గోపిని రైలు ఎక్కించి తిరిగి వస్తుంటే దుఖం పెల్లుబికి వచ్చింది గోపిని దగ్గర పెట్టుకొని చదివించలేక పోయాడు. అక్కయ్యను తీసుకువచ్చి మర్యాదగాపంపలేక పోయాడు*[41]" అని ఆలోచిస్తూ మానసిక వేదనకు లోనౌతాడు. తనకంటే అన్న వదినలే నయం అనుకుంటాడు. ఇలా భాస్కర్ నవలలో సీతమ్మను, గోపిని, లక్ష్మి ఎవరిని గౌరవించి పంపలేక పోయానని బాధపడుతాడు. ఇదంతా నవలలో ఒక్కడే బాధపడినట్లు కనబడుతుంది. ఇదే

[41] బలిపీఠం:పుట–133:2008:

సన్నివేశం సంభాషణలు సినిమాలో ఏవిధంగా రూపాంతరం చెందాయో సినిమాను చూసినట్లయితే తెలుస్తుంది.

సినిమాలో భాస్కర్– సీతమ్మ సంభాషణలు

భాస్కర్ ఇంటిలో, ముప్పై రెండవ సన్నివేశం

లక్ష్మి ఏడుస్తూ భాస్కర్ కాళ్ళు మొక్కుతుంది. భాస్కర్ లక్ష్మిని ఓదార్చుతూ, తను బాధ పడుతూ..	**భాస్కర్:** వెళ్లిరామ్మా మీ మావయ్య చేతగానివాడు, ఏమి చేయలేని వాడు, ఏమి ఇవ్వలేని వాడు, ఆడపిల్లను పుట్టింటి నుంచి పురుడు పోసి పంపేటప్పుడు కావిళ్ళతో పంపిస్తారు. నేను కన్నీళ్ళతో పంపిస్తున్నాను. అమ్మా నిన్ను భగవంతుడు చల్లగా చూస్తాడు. వెళ్లిరా!
సీతమ్మ కూడా ఏడుస్తూ, భాస్కర్ ను ఓదార్చుతూ.......	**సీతమ్మా**: ఏంట్రా పిచ్చి సన్నాసి, తల్లిని పిల్లని ఇద్దర్ని సుఖంగా ఇంటికి పంపిస్తాండవు. ఇంతకంటే ఇంకేం కావాల్రా. కానీ మేం మాత్రం నిండుకుండలాంటి నీకాపురాన్ని పగల గొట్టి మరీ వెల్లుతున్నాము.
	భాస్కర్:పగలగొట్టింది మీరుగాదే ఆనిండు కుండను మోసుకెళ్ళే రెండు కాళ్ళు కలిసి వెళ్ళాలి. అందులో ఏకాలు వెనకలాగినా ఆ కుండ పడక పోదు, పగలకపోదు.
	సీతమ్మ:పిచ్చి ఈయన్ని బుర్రలో పెట్టుకొని మేమేల్లాక ఆయమ్మాయిని ఏమి

 దృశ్యం-9. భాస్కర్ ఏడుస్తూ అత్తవారింటికి సాగనంపుతున్నాడు. పక్కన అక్క సీతమ్మ ఉన్నది. ఆమె చేతిలో లక్ష్మి బిడ్డ ఉన్నది. గోపి తన డబ్బా పెట్టెను తీసుకొని వస్తూనే......	అనమకా అరయ్ నేను ఎల్లగానే ఆ యమ్మాయిని తీసుకురా! **భాస్కర్**: ఊ.... **సీతమ్మ**: ఊ అంటే కాదురా నామీదా ఒట్టెట్టు, నే సచ్చినంత ఒట్టని సెప్పు. **భాస్కర్**: తప్పకుండా తీసుకొస్తా లేవే...... **సీతమ్మ**: రా.... **గోపి**: వస్తాను మావయ్య. **భాస్కర్**: నువ్వుగుడా వెళ్ళుతున్నవంట్రా **సీతమ్మ**: నేనే రమ్మన్నాను. ఆడుంటేనే గాని, ఆడు సేతుకింద లేకపోతె నాకు చాలా ఇబ్బందిగా ఉంది. **భాస్కర్**: లేదు వాడిక్కడే ఉంటె మాఇద్దరి మధ్య ఇబ్బందని నువ్వు తీసుకెల్లుతున్నవు అంతేగాదా, **సీతమ్మ**: మీ ఇద్దరు సల్లగా ఉంటె మాకంతే సాలు, రేపు నే పోయాకా అద్నువ్వెగా చూడాల్సింది.
అప్పలమ్మా వస్తూనే.......	**అప్పలమ్మ**: బాబుగారు రిచ్చా తెసుకోచ్చినాను **సీతమ్మ**: వస్తాముురా
రిక్షా రావడంతో అందరిని సాగనంపాడానికి భాస్కర్ ఇంటినుండి బయలుదేరి వారితో పాటువెళ్ళతాడు.	**లక్ష్మి**: వెల్లోస్తాను మావయ్య.

నవలలో సీతమ్మ భాస్కర్ ఇద్దరి మధ్య జరిగిన సంభాషణలను సినిమాలో దర్శకుడు వాటిని మరింత పెంచి లక్ష్మిని కూడా జోడించి ముగ్గురి మధ్య కరుణరస ప్రధానంగా తగిన విధంగా సంభాషణలు సృష్టించారు. భాస్కర్ కోడలు లక్ష్మిని అత్తగారింటికి పంపిన సందర్భంలో ఆమెకు ఏమి పెట్టలేకపోయానని లోలోపల మధన పడుతాడు. దీనిని సినిమాలో అందరిముందు బాధపడినట్లు చూపించారు. *"లక్ష్మిని అత్తవారింటికి పంపిన మర్నాడు సీతమ్మ కూడా గోపిని తీసుకొని ప్రయణమౌతుంటే వాడినైనా ఉండమని ప్రాదేయపడ్డాడు భాస్కర్. సీతమ్మ తమ్ముణ్ని ప్రేమగా చూస్తూ అంది. నీమీద కోపం వచ్చి గోపిని తీసికెళ్లి పోతున్నాననుకుంటున్నావా, నువ్వు సుఖంగా ఉంటె మాకూ చాలు ముందు నీకాపరం కుదుట పడనీ తరవాత మేమేక్కడికి పోతాం"* సీతమ్మ ఇంటికి వెళ్లిపొతున్న అంటుంది. అప్పుడు భాస్కర్ అక్కను బతిమాలి ఉండమంటాడు. కాని సీతమ్మ ఉండకుండా వెళ్లిపోతుంది. దీనిని చలనచిత్రంలో నలుగురి మధ్య సంభాషణలు కొనసాగాయి. సినిమాలో అన్ని పాత్రలు ఒక్కసారే నిష్క్రమించడం విశేషం. భాస్కర్ స్వయంగా కోడలు ముందు ఏమి చేయలేను అని ఏడుస్తాడు. కాని మూలంలో ఇలాంటి సందర్భం లేదు. అక్క, భాస్కర్ కు మధ్య జరిగిన సంభాషణల్లో లక్ష్మిని కూడా చేర్చారు.

లక్ష్మి బందువులు చేసే అల్లరి చూడలేక అరుణ అక్కడి నుండి జగదంబా ఇంటికి వెళ్ళుతుంది. ఆమెతో మాట్లాడి ప్రయోజనం లేదని తెలిసి ఇంటికి వచ్చిన భాస్కర్ కోడలును కానుకలతో పంపించనందుకు బాధపడుతాడు. అక్క మాత్రం తమ్ముడు బాగుంటే చాలని అక్కడి నుండి లక్ష్మితో పాటు వెళ్లిపోతుంది. తమ్ముడి సంసారం ఇలా కావడానికి కారణంగా భావించిన సీతమ్మ గోపిని తీసుకుపోతుంది. *"పగలగొట్టింది మీరుగాదే అనిందుకుండను మోసుకెళ్ళే రెండు కాళ్ళు కలిసి వెళ్ళాలి. అందులో ఏకాలు వెనక లాగినా ఆ కుండ పడకపోదు పగలకాపోదు."* అంటూ జీవిత సత్యాన్ని తెలియజేస్తాడు. భాస్కర్, సీతమ్మ మధ్య జరిగిన సంభాషణలను, దర్శకుడు తనదైన శైలిలో మార్పులు చేర్పులు చేసి సన్నివేశాన్ని కరుణ రసాత్మకంగా తీర్చిదిద్దాడు.

మరొక విషయం ఇదంతా ఒకరోజు అందరి సమక్షంలో జరిగినట్లు చలనచిత్రంలో కనబడుతుంది. కాని మూలంలో ముందుగా లక్ష్మిని అత్తవారి ఇంటికి పంపించడం, తరువాత అక్క, గోపి ఇద్దరు వెళ్ళుతారు. దీనిని సినిమాలో పాత్రలను ఒకే చోటపెట్టి భాస్కర్ మాటల ద్వారా జీవిత సత్యాన్ని బోధిస్తాడు. భావం ఒక్కటే ఐనా మాటలలో కొంత మార్పును చూడవచ్చు. ఇలా నవలకు, సినిమాకు లక్ష్మి విషయంలో, సీతమ్మకు అరుణకు మధ్య జరిగిన సంభాషణల్లో మార్పుచేర్పులుగా చెప్పవచ్చు.

4.14.5. అరుణ–జగదాంబ సంభాషణలు

అరుణ భాస్కర్ ను పెళ్లి చేసుకోవడానికి డాక్టర్ దంపతులు, రామనాధం గారు సహాయం చేస్తే, భాస్కర్ నుండి అరుణను విడగొట్టడానికి కృషి చేసిన వ్యక్తి జగదాంబ. ఈమె విలక్షణమైన వ్యక్తి. అరుణ భాస్కర్ కు దూరం అయిన తరువాత తరచుగా అమల ఇంటికి వెళ్ళివస్తుంది. ఇది నచ్చని జగదాంబ అరుణను ఏదో మాట అనాలనే ఎదురు చూస్తుంది. అరుణ కొడుకు విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ పూరితమైన వాతావరణం చోటు చేసుకుంటుంది.

"పోతే పోనీ అత్తయా వాళ్ళ కంటే మనం గొప్పగా బతుకుతున్నమా సంతోషంగా బతకలేక పోయాకా ఎందుకీ మళ్ళు, తళ్ళు. అవునే కుక్కముట్టిన కుండని ఇంట చేర్చుకున్నట్టు నిన్ను చేరదీయటం మాదే తప్పు. ఇప్పుడు విచారించి ఎం లాభం నువ్వు ఇలా కాకపొతే ఇంకెలా మాట్లాడతావు. నన్ను చేరదీసి ఇంట్లో పెట్టుకున్నావా? అంది చివరకి ఆవేశంగా కాకపోతే ఏమిటి కోర్టులో నీకు వ్యతిరేకంగా చెప్పినదాంతో ఆ తేకారా లేవిటి నీకు? జగదాంబ ఇంకా గొనుకుతూనె ఉంది. ఒక్క మాట అంటేనే అంత పౌరుషం పొడుచుకొచ్చింది. ఆనాడు చెపితే విన్నావా నువ్వూ కులం చేడ్డావు మమ్మల్ని చెడగోట్టావు. కట్టుకున్న వాడేమన్నా నిర్వాకం చేశాడా లోకుల చేత నీకోసం నిందలన్నీ పడుతూ నిన్ను కడుపులో పెట్టుకున్నది ఎవరు నీతోపాటే మేము కష్టమో నిష్టురమో భరిస్తున్నామా లేదా[42]" అనడంతో బాధతో అరుణ

[42] బలిపీఠం:పుట–233–244:2008:

అక్కడి నుండి వెళ్ళిపోయి మంచంపై పడుకుని ఏడుస్తుంది. ఇలా ఇద్దరి మధ్య ఘర్షణ పూరితమైన సంభాషణలు నవలలో కనిపిస్తాయి. ఇది సినిమాలో వచ్చిన క్రమంలో ఏవిధంగా మార్పులు చోటుచేసుకున్నయో సినిమాలో చూడవచ్చు.

సినిమాలో అరుణ–జగదాంబ సంభాషణలు

జగదాంబ ఇంటిలో

జగదాంబ పిల్లలను కొడుతుంది. ఇంతలో అరుణ అక్కడికి వస్తుంది. దృశ్యం–10. జగదాంబ అరుణ పిల్లలను కొడుతున్న దృశ్యం. అరుణ అక్కడికి పరుగెత్తుకుంటూ వస్తుంది.	**జ్యోతి**:కొట్టద్దు బామ్మా కొట్టద్దు. **అరుణ**: అత్తయ్య ఇష్టం లేకపోతె ఎల్లిపోమ్మని చెప్పాలి గాని వాళ్ళనెందుకు కోడతావు? **జగ**: ఎందుకా పిచ్చెక్కి **అరుణ**: అంతకానీ పని వారెం చేశారు? **జగ**: ఏంచేశాడా? దేవుడికి నైవేద్యం పెడదామని ప్రసాదం సిద్దం చేస్తే మడి తడి లేకుండా తింటాడా వెధవా? **సీతా**: ఐనా ఎదో తిన్నాడే అనుకో పసివాడు వానికేం తలుస్తుంది వదిలేయ్ **జగ**: మీకేం మతిపోయిందా ? మీరు కూడా మంచి చెడు లేకుండా ఏమిటి? ఇప్పటికే సగం ఆచారం మంటగలిసి పోయింది. ఇక మిగిలింది కాస్త వీళ్ళతో నాశనమౌతుంది. **అరుణ**: ఇంకా ఎందుకత్తయ్య వాళ్ళ మీద ఆచారం చూపెడతారు? వాటితో నాబతుకే నాశనమైపోయింది. **జగ**:అంటే మేము నాశానం చేశామంటావా?

 దృశ్యం–11. జగదాంబ శాస్త్రితో అరుణ ఆమె పిల్లల ద్వారా ఆచారాల మంటగలిశాయని అంటుంది.	**అరుణ**: ఎవరు నాశనం చేసినా అనుభవిస్తుంది నేను. **జగ:** ఆహా అందుకని వాళ్ళే అప్రాచ్య పనులు చేసిన సహించి ఊరుకొమంటావు. ఆకులం తక్కువ వాడితో చేరి నువ్వు చెడ్డవాని మేము చెడలెం తల్లి. **అరుణ**: అత్తయ్యా అనవసరంగా మధ్యలోకి ఆయన్నెందుకు తెస్తావు, ఆయన్నేమన్నా పాపం మనది. దేవుడికి కోపం వస్తే ఎవర్ని ఏమి చేయడు. గుడి విడిచి వెళ్ళిపోతాడు. అలాగే ఆయన ఎవర్ని ఏమి అనలేక ఏమి చేయలేకా వెళ్ళిపోయారు. **జగ**: ఔనే నిన్ను గాలికొదిలేసి వెళ్ళిన వాడు దేవుడు, పెంచి పోషించిన వాళ్ళు రాక్షసులం అంతేనే ఆకులం తక్కువ బుద్ధిలేక్కడికి పోతాయి. **అరుణ**: ఏమిటి కులం? ఎక్కడుంది కులం? ఎవర్లో ఉంది కులం? నీలో ఉందా సిగ్గు అభిమానం విడిచి ఆరోజు నా ఇంటికి పళ్ళు కాయలతో వచ్చినరోజు ఏమైంది నీకులం? ప్రతి నెల ఆయన దగ్గర డబ్బు తీసుకున్న రోజు ఏమైంది నీకులం? బొంబాయి నుండి పంపించిన డబ్బులతో పూజలు పునస్కారాలు చేసిన రోజున ఏమైంది నీకులం? నాబిడ్డను తాకినా

 దృశ్యం–12. భాస్కర్ పంపిన డబ్బులు తీసుకున్నప్పుడు లేని కులం ఇప్పుడెందుకని అత్త జగదాంబను నిలదీస్తున్న దృశ్యం.	రోజేమైంది? నాచేత తిండి తిన్నరోజేమైంది? నాకు పురుడు పోసిన రోజునేమైంది? కులమట కులం, ఏ ఎండకాగొడుగు పట్టి నాకాపురాన్ని నాశనం చేసింది నువ్వుకాదు. **జగ**: ఔనే నేనే చేశాను. నా అవసరానికి నేను చేస్తే నీబుద్దేమైంది? **అరుణ**: అదే ఉంటే ఈస్థితిలో నీపంచన ఇలా పడి ఉండేదాన్ని కాను. సుఖంగా ఆయనతోనే ఉండేదాన్ని, చెప్పుడు మాటలు విని నాసంసారాన్ని చేతులారా నాశనం చేసుకున్నాను. సముద్రంలోని కెరటాలు పొంగి పైకి వస్తాయనుకున్నాను. కాని తగ్గి వెనక్కెల్లుతాయను కోలేను. భర్త నెదిరించి సాధించాలనుకున్నాను గానీ, ఆ భర్తనే విడిచి బ్రతకలేనని తెలుసుకోలేక పోయాను.

సినిమాలో ఈ సన్నివేశం సంభాషణలు విమర్శకులను ఆకట్టుకుంది. అంతవరకూ కుల అహంకారంతో ఉన్న జగదాంబకు ఈ సంభాషణలు చెంపదెబ్బగా పనిచేశాయి. అరుణకు తను చేసిన తప్పును తెలిసేలా చేశాయి. మనుషులను కులంతో విభజించవద్దని అరుణ హెచ్చరిస్తుంది. అవసరాని మనుషలను వాడుకోవడం ఇకనైనా మానుకోవాలని మనిషిగా మరమని సూచిస్తుంది. ఇంత అవమానం జరిగిన తరువాత ఇక అత్త ఇంటివద్ద ఇక

ఎంత మాత్రం ఉండవద్దని భర్త వద్దకు బయలుదేరి వస్తుంది. ఈ సన్నివేశంలో నవలలో కంటే మరింత విశ్లేషణాత్మకంగా సినిమాలో ప్రేక్షకులను ఆలోచింపజేసింది. ఈ సంభాషణలు నవలలో, సినిమాలో, చాలా ప్రాధాన్యత సంతరించుకుంది. అరుణకు భాద్యతను తెలియజేస్తే అత్త జగదాంబకు కనువిప్పు కలిగిన సన్నివేశంగా చూడవచ్చు.

4.14.6. నవల–సినిమా ముగింపు

నవల ముగింపు విషయంలో అరుణ చేసిన తప్పును తెలుసుకుని ప్రకృతి ఆశ్రమంలో చికిత్స పొందుతుంది. అరుణ భాస్కర్ పట్ల అమానుషంగా ప్రవర్తించానని మానసికంగా కుంగిపోతుంది. డాక్టర్ దంపతులు చేస్తున్నా వైద్యం సరిగా పనిచేయదు. ఇక ఇదే విషయమై భాస్కర్ కు తెలియడంతో అతనితో పాటు, తార కూడా ప్రకృతి ఆశ్రమానికి వస్తుంది. ఇరువురి మధ్య సంభాషణలు కరుణ రసాత్మకంగా మారుతుంది.*“మీరు చేసిన మేలు మరచిపోయి కృతఘ్నురాలినై మీకే కీడు తలపెట్టాను. మీకు జీవితమంతా రుణపడి ఉంటానని, సహధర్మ చారిణిగా మీ ఆదర్శాలకు, అభిరుచులకు చేయుత నిస్తానని, ఎన్నో చెప్పి నమ్మించి ఒక్క మాట నిలుపుకోలేక పోయాను. మీ నుంచి సర్వమూ పొందాను. మీకు ఏమి సమర్పించ లేకపోయాను. మీ కరుణతో ఆరోగ్యవంతురాలినై, సౌభాగ్యవతినై, తల్లినై నా కుల గర్వంతో కన్నుగాని అహంకారంతో చివరకి మిమ్మల్నే వదులుకున్నాను[43]”* అంటూ భాస్కర్ తో చేసిన తప్పులను తలచుకుని బాధపడుతుంది. చివరగా భాస్కర్ క్షమించడంతో అరుణ అతని చేతిలో ప్రకృతి ఆశ్రమంలో కన్నుమూస్తుంది. ఇలా బలిపీఠం నవలను ముగించారు.

సినిమా ముగింపు

సీతమ్మ ఇంటిలో సినిమాలో చివరి సన్నివేశం

సీతమ్మ ఇంట్లో మంచంపై పడుకోపెట్టి అరుణకు సేవ చేస్తున్న విధానం చూసి..	

[43] బలిపీఠం:పుట–252:2008:

 దృశ్యం–13. అరుణ అవమానించిన సీతమ్మ చేతిగుండా నీళ్ళు తాగుతున్న దృశ్యం.	**అరుణ**: మీ మంచితనాన్ని, మానవత్వాన్ని ప్రేమను అర్థం చేసుకోలేకపోయాను. కావల్సిన వాళ్ళను దూరం చేసుకున్నాను. కానీ వాళ్ళను కావాల్సిన వాల్లనుకున్నాను. నా అంతట నేనే బలిపీఠం మీద అడుగు పెట్టాను. కులాంతర వివాహాలు చేసుకుని అహంతో, అపార్థాలతో, కాపురాలు కూల్చుకుని బ్రతుకులు బలిపీఠం మీద నిలబెట్టుకునె నాలాంటి వాళ్ళు నన్ను చూసైనా గుణపాఠం నేర్చుకోవాలి. కనీసం వాళ్ళ బ్రతుకులైన........
ఇంతలో భాస్కర్ వస్తాడు. అతడిని చూసిన అరుణ సిగ్గుతో తలదించుకుంటుంది. భాస్కర్ ఆమె దగ్గరికి రావడంతో అతడిని కౌగిలించుకుని తనివితీరా ఏడుస్తుంది. భాస్కర్ కాళ్ళపై పడుతుంది.	
అరుణ భాస్కర్ చేతులు పట్టుకుని, ఏడ్చుకుంటూ....	**భాస్కర్**: అరుణ ఏమిటిది? లే లే లే అరుణ, లే అరుణ..
భాస్కర్ అరుణను ఓదార్చుతూ...	**అరుణ:** ఓడిపోయానండి, ఓడిపోయాను. మీతో ఓడిపోయాను. బ్రతుకుతో ఓడిపోయాను. చివరకి నాతోకూడా, నేను ఓడిపోయాను. ఓడిపోయాను.

<table>
<tr>
<td>అరుణ గుండె నొప్పితో దగ్గుతూ భాస్కర్ తో....

దృశ్యం-14. అరుణ జ్యోతి, గోపిని భాస్కర్ చేతిలో పెడుతున్న దృశ్యం.

అక్కడే ఉన్న జ్యోతిని, గోపిని, ఇద్దరిని పిలిచి భాస్కర్ చేతిలో ఇద్దరి చేతులు పెట్టి వారి చేతులపై తలవాల్చి కన్నుమూస్తుంది.</td>
<td>భాస్కర్: లే అరుణ నువ్వు ఓడిపోలేదు.
అరుణ: నేనిప్పుడే పరిస్థితుల్లో ఉన్నానో మీకు తెలియదండి, ఆరోజు మొట్ట మొదటి సారిగా మిమ్మల్ని కలుసుకోన్నపుడు ఏ స్థితిలో ఉన్నానో ఆఖరి సారిగా ఇప్పుడు అదే...
భాస్కర్: అరుణ, అరుణ, అరుణ
అరుణ: ఆనాడు బ్రతకాలని ఆశ లేదు. ఇప్పుడు బ్రతకాలని ఆశ ఉన్నా బ్రతకలేను, బ్రతకను.
భాస్కర్: అరుణా అరుణా
అరుణ: డాక్టర్ చెప్పేశారండి...
భాస్కర్: లేదరుణా, వీల్లెదరుణా, వీల్లెదు నాకోసం బ్రతకాలి.
అరుణ: లేదండి
భాస్కర్: నాకోసం బ్రతకాలి
అరుణ: నేను బ్రతకనండి, నే బ్రతకలేను, నేను బ్రతకను, డాక్టర్ చెప్పేశరండి, నే బ్రతకను
భాస్కర్: అరుణ అరుణ అరుణా నాకోసం బ్రతకాలి. అరుణ అరుణా అరుణా అరుణా అరుణా అరుణా...</td>
</tr>
</table>

ముగింపు విషయంలో నవల సినిమాగా మారిన క్రమంలో మార్పులు అనివార్యమైనా బలిపీఠం నవల విషయంలో రచయిత ఇచ్చిన ముగింపుకు, దర్శకుడు చూపిన ముగింపును మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నవల విషయంలో రంగానాయకమ్మ కులాంతర

వివాహాలను ప్రోత్సాహించినట్లు గాని, వ్యతిరేకించినట్లు గాని స్పష్టంగా కనిపించదు. అదే దర్శకుడు దాసరి నారాయణరావు కులాంతర వివాహాల వలన ఎదురయ్యే సమస్యలతో పాటు, పరిష్కారం చూపే ప్రయత్నంచేశారు. నవలలో చివరి సంభాషణలు ప్రకృతి ఆశ్రమంలో అరుణ భాస్కర్ ను చివరి చూపు చూడటంతో అక్కడే కన్నుమూస్తుంది. ఈ సన్నివేశంలో డాక్టర్, తార, భాస్కర్ ఉన్నట్లు సంభాషణల చిత్రీకరణను బట్టి గుర్తించవచ్చు.

సినిమాలో ముగింపుకు వచ్చేసరికి అరుణ అత్త జగదాంబ అవమానిస్తుంది. పిల్లలను, అరుణను హేళన చేయడంతో అక్కడ ఉండకూడదని భాస్కర్ కోసం గుండె నొప్పితో భాదపడుతూ పిల్లలను తీసుకుని అర్ధరాత్రి జోరువానలో సీతమ్మ ఇంటికి వస్తుంది. గాలివానలో స్పృహ తప్పిపడిపోయిన అరుణను సీతమ్మ మిగతావారు ఇంటిలోనికి తెచ్చిసేవలు చేస్తారు. ఇది గమనిస్తున్న అరుణ ఇంతకాలం సీతమ్మ విషయంలో ప్రవర్తించిన తీరును తలచుకొని సిగ్గుతో తలవంచు కుంటుంది *"మీమంచితనాన్ని మానవత్వాన్ని ప్రేమను అర్థం చేసుకోలేక పోయాను. కావల్సినవాళ్ళను దూరం చేసుకున్నాను. కానీ వాళ్ళను కావాల్సిన వాల్లనుకున్నాను. నాఅంతట నేనే బలిపీఠం మీద అడుగు పెట్టాను. కులాంతర వివాహాలు చేసుకుని అహంతో, అపార్థలతో, కాపురాలు కూల్చుకుని బ్రతుకులు బలిపీఠం మీద నిలబెట్టుకుని నాలాంటి వాళ్ళు నన్నుచూసైనా గుణపాఠం నేర్చుకోవాలి"*. అంటుంది. ఈ సంభాషణ సీతమ్మ, అరుణ ఇద్దరి మధ్య జరుగుతుంది. అరుణ తన భర్త భాస్కర్ నుండి విడిపోవడానికి కారణాలను ఒక్కమాటలో సినిమాలో చెప్పే ప్రయత్నం చేసింది. అరుణ చివరి రోజుల్లో ప్రకృతి ఆశ్రమంలో డాక్టర్ రాధపతి సమక్షంలో వైద్యం చేయించుకున్నా ఫలితం ఉండదు. ఎందుకంటే అరుణ మానసికంగా బాగాకుంగిపోతుంది. అందువలన ఆమెకు డాక్టర్ చేసిన వైద్యం పనిచేయదు. దానితో డాక్టర్ భాస్కర్ ను రమ్మని ఉత్తరం రాస్తాడు. అనంతరం భాస్కర్ రావడంతో అతడిని క్షమించమని వేడుకుంటూ అక్కడే కన్నుమూస్తుంది.

ఏకవీర, బలిపీఠం నవలలు సినిమాలుగా మారిన క్రమంలో ఇతివృత్తంలో, పాత్రచిత్రణలో, సంభాషణల్లో అనివార్యంగా చోటుచేసుకున్న మార్పుచేర్పులు ఇంతవరకు చూశాం. ఏకవీర చిత్రంలో చేసిన మార్పుల వల్ల ప్రేక్షకుడు నిరుత్సాహానికి గురై చిత్రాన్ని

నిరాదరించారు. ఫలితం ఆర్థికంగా సినిమాకు నష్టం కలిగి ఉండవచ్చు. దీనికి ప్రధాన కారణం సినిమాలో పాత్రలన్నీ నిష్ప్రయోజనంగా ముగించడమే. చివరకు సినిమాను కరుణ రసాత్మకంగా ముగింపు పలికారు దర్శకులు సి.యస్. రావు.

బలిపీఠం సినిమా విషయానికి వస్తే ఇందులో కూడా చాలా చోట్ల మార్పులు అనివార్య మయ్యాయి. అయినా ప్రేక్షకులు సినిమాకు బ్రహ్మరథం పట్టారు. వ్యాపార పరంగా విజయం సాధించింది. ఇందులో ముగింపు కరుణ రసాత్మకంగా ఉంది. ఐనా విజయం సాధించింది కారణం చివరికి అరుణలో మార్పు రావడం. అంతవరకూ అరుణను ద్వేశించుకున్న ప్రేక్షకుడు ఆమెలో మార్పు రావడంతో ఒక్కసారిగా అరుణపై జాలిపడ్డారు. ఆమె బతికితే బాగుండుననే ఆలోచనకు వచ్చాడు. కానీ అలా బతికితే కథ రక్తికట్టలేదని పాత్రను ముగించారు. ఇలా రెండు సినిమాల్లో మార్పులవల్ల ఏకవీర విఫలం చెందితే, బలిపీఠం విజయం సాధించింది. ఒక సినిమా విజయం, వైఫల్యం అనేవి అప్పటి పరిస్థితులు కూడా ప్రభావితం చేస్తాయి. వచ్చే అధ్యాయంలో "***ఏకవీర, బలిపీఠం నవలలు–చలనచిత్ర శిల్పం"*** గురించిన అధ్యాయం కొనసాగుతుంది.

ఐదవ అధ్యాయం

ఏకవీర, బలిపీఠం నవలలు–చలనచిత్ర శిల్పం

సినిమా అనే పదం పలకడానికి తేలికగా అనిపించినా ఇది **Technique** తో కూడింది. ఏమిటి సినిమాలో ఉండే Technique అని ఆలోచిస్తే, ఒక సినిమా తెరమీదికి రావడానికి ఎన్నో అంశాలు దోహదం చేస్తాయి. ఇది విజ్ఞానంతో కూడి, వినోదాన్ని పంచుతూ, అద్భుత కళాఖండంగా ప్రేక్షకుల ముందుకు రావడానికి ఆస్కారం ఉంది. ఒక సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకు, కళలో విజ్ఞానశాస్త్రాన్ని సమపాళ్ళలో మిళితంచేసి, మనిషిని ఆనందింపజేస్తుంది. సాధారణంగా శిల్పం అంటే ఏదైనా ఒక అంశం గురించి చెప్పే విధానం. అదే సాహిత్య విషయానికి వస్తే ఏదైనా ఒక రచన గురించి అంటే కవిత్వం, నవల, నాటకం ఇలా ఏ సాహిత్య ప్రక్రియ ఐనా ఆయా రచయితలు చెప్పే విధానాన్నే శిల్పంగా సాహిత్య విమర్శకులు భావిస్తున్నారు. ఇదే శిల్పాన్ని శాస్త్రీయ బద్ధంగా అధ్యయనం చేయాలంటే ముందుగా నైఘంటుక అర్థాలను సూక్ష్మంగా పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. శిల్పం అనే పదానికి ఆంగ్లంలో, తెలుగులో ఎన్నో నైఘంటుక అర్థాలు నిఘంటుకారులు విశ్లేషించారు.

5.1. శిల్పం – అర్థ వివరణ

శిల్పాన్ని ఆంగ్లంలో **Technique** అనే పదానికి సమానార్థంలో ఉపయోగిస్తున్నాము. శిల్పం అనే పదానికి ***'కళ, పనిపాటు, సంస్కారం, నేర్పు, ఆకారము, రూపము, సృష్టి, వదనము[1], అనీ 1. చిత్తరువు, వ్రాయుటలో శిల్పుల పని, 2. నృత్య గీతా వాద్యాది చతుష్షష్టి బాహ్యక్రియలు 3. ఆలింగనాది చతుష్షష్ట్యాభ్యంతర క్రియలు.[2]అనే అర్థాలున్నాయి. వీటితో***

[1] శ్రీ సూర్యరాయంధ్ర నిఘంటువు. (అరవ సంపుటం):పుట–630–631:1988

[2] శబ్దరత్నాకరము:పుట–890:2012

పాటు 'కళ నేర్పు, ఆకారం, సృష్టి, బొమ్మలు చెక్కడం, బొమ్మలు వేయడం, చెక్కిన బొమ్మ అనే నైఘంటుక అర్థాలు ఉన్నాయి.[3] "An art, any manual or mechanical art. చిత్రము. వ్రాయడము[4] అనే అర్థాల్లో ఉపయోగించారు.

లలితకళా పదకోశంలో (శిల్పం) Technique అనే పదానికి ఈకింది అర్థం కనిపిస్తుంది. *"మాధ్యమాన్ని ఉపయోగించుకోవటంలో కళాకారుడు ప్రదర్శించే చేతి కుశలత సాధ్గాన ద్రవ్య సంపత్తి పై అతనికి గల పనితనపు పటిమ. వీటికి తోడుగా తన కళను గురించి అతనికి గల సమగ్ర పరిచయం ఇది అన్ని చేరి సాంకేతికత, సాంకేతిక ప్రక్రియ అనబడుతుంది తాను ఉద్దేశించిన సౌందర్య స్ఫోరకతను తీసుకొని రావటానికి కళాకారుడు వర్ణ సంయోజనము వర్ణికాబంగము అనే వాటిపై ఆధారపడుతాడు. ఇటు వంటి సాంకేతిక ప్రజ్ఞను స్వీయం చేసుకోవటానికి ఒక కళాతపస్వి దగ్గర అంతే వాసిత్వం లేదా వృత్తిగా కళనభ్యసించె వ్యక్తి దగ్గర శిక్షణ అవసరమని సామాన్యంగా భావించటం యదార్థమే అయినా, సహజ కల్పనా చాతుర్యం గల కళా ప్రజ్ఞ అందులో మేళవించినప్పుడే రాణించగలదు. చిత్రలేఖనం, శిల్పం, ఇంకా తదితరములై అటువంటివే అయినా వాటిలో భావ ప్రకటనకై అవలంబించే ఒక నిర్దిష్ట పద్ధతి, కలల వర్ణ ప్రక్రియ ద్యుతి కల్పన మొదలైనవి ఇటువంటివే[5]"* అంటూ శిల్పాన్ని, దాని పరిధిని, ప్రాధాన్యాన్ని వివరించే ప్రయత్నం చేశారు.

శిల్పం అనే పదానికి నిఘంటువులు ఇచ్చిన అర్థాలు పరిశీలిస్తే దాదాపుగా అన్ని కూడా నేర్పు, ఆకారం, మలిచే విధానం, కళ అంటూ భిన్న అర్థాలు సూచించాయి. సాహిత్యంలో శిల్పం అనేది కావ్యంలో నిక్షిప్తమై ఉంటుంది. ఇది రచయిత పాత్రచిత్రణలో, కథాకథనంలో, సంభాషణల్లో, ప్రారంభ, ముగింపులో అంతటా విస్తరించి ఉండవచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే రచయిత కావ్యాన్ని మలచినతీరని భావించవచ్చు.

---

[3] తెలుగు– తెలుగు నిఘంటువు::పుట–:991:2011

[4] బ్రౌణ్య తెలుగు– ఇంగ్లీష్ నిఘంటువు:పుట–1099:2007

[5] లలితకళా పదకోశం:పుట–478:1991

5.2. శిల్పం–నిర్వచనాలు

"శిల్పం వాక్య నిర్మాణం నుంచి సంఘటనలను ఎన్నుకోవడం మంచి పాత్ర చిత్రీకరణం నుంచి కథా ప్రారంభం నుండి ఉపసంహారం వరకు అన్నింటా వ్యాపించి ఉంటుంది. అందుకే ఒకరు శిల్పి యగుటకు వేయి లక్షణాలు ఉండాలంటాడు. – విశ్వనాథ్[6]

"ఒక రచయిత లేదా (కళాకారుడు) తన పనిలో కళాకౌశలాలను వినియోగించే రీతి సామర్థ్యం ఒక నిర్దిష్టరంగంలో వినియోగించే ప్రత్యేకీకృతి పద్ధతులు ప్రక్రియవిధానాల సమూహారం అన్నది స్పష్టమౌతుంది. సంగ్రహంగా చెప్పాలంటే ఏ పనిలోనైనా కళానైపుణ్యాన్ని చూపే పద్ధతినే శిల్పమనవచ్చు. –పోరంకి దక్షిణామూర్తి[7]

వల్లంపాటి వస్తు, రూప, శిల్పాలా గురించి చెప్పిన అంశాలు ఇలా ఉన్నాయని దార్ల వెంకటేశ్వరరావు "వీచిక" గ్రంథంలో పేర్కొన్నారు. *కథా వస్తువు యొక్క రూపమే (concrete) కథ. కథా వస్తువును కథగా మార్చేది రూపమే. కథా రూపాన్ని పాత్రలు (plot), వాతావరణం(setting), దృష్టి కోణం(point of view), కంఠస్వరం(tone), కథన పద్ధతి (mode of narration) అనే ఆరు అంశాలను కలిపి స్థూలంగా శిల్పం అని వ్యవహరించడం కూడా జరుగుతుంది[8].* అని శిల్పాన్ని నిర్వచించారు.

"నిజానికి శిల్పం కథా వస్తువులోని ప్రత్యేకతను రచయిత అభిప్రాయాలను ముఖ్యంగా ఆ రచనలోని వస్తుగతమైన విలువలను వెలువరించడానికి రచయిత చేతిలో ఉన్న ఒకే ఒక్క సాధనం. –మొదలి నాగభూషణ శర్మ[9]

"నవల మొత్తం మీద పాత్రలు, సన్నివేశాలు సంభాషణల రూపంలో కాక రచయిత తన వాణిని ప్రత్యక్షంగా వినిపించే సందర్భాలు కొన్ని ఉంటాయి. వీని నిర్వహణలో రచయిత

---

[6] నూరేండ్ల సాహిత్యంలో కొన్ని ధోరణులు దృక్పథాలు:పుట–59:1991

[7] కథానిక స్వరూప స్వభావాలు:పుట–305:2009

[8] వీచిక:పుట–9:2009

[9] తెలుగు నవలా వికాసం:పుట–243:1971

పాటించే ఔచిత్యం నవల శిల్పానికి గీటురాయి అవి. పాత్రల శరీర వర్ణన, ప్రకృతి వర్ణన, వాతావరణ (సాంఘిక, రాజకీయదుల) వర్ణన సంక్షిప్త కథనం. –మృణాళిని[10]

"మొదలు పెట్టడంలో చమత్కారం, నడపడంలో నేర్పు, ముగించడంలో ముచ్చట, ఈ మూడింటిని ఆశ్రయించి ఉంటుంది శిల్పం. ఆద్యంతమూ కథని మనోహరంగా సాగించి, కథలో కథాంగాలైనా ఎత్తుగడ, పాత్రల నిర్వహణ, సన్నివేశ కల్పనా, సంభాషణ, భాష, శైలి, ధోరణి , లక్ష్యము ముగింపుల మధ్య సమరసమైన సమన్వయం సాధించగలిగితే, ఆ కథలో మంచి శిల్పం ఉన్నట్లే. –పరుచూరి గోపాలకృష్ణ[11].

శిల్పం–విశ్వనాథ అభిప్రాయాలు

- "శిల్పము కథా గతమై ఉంటుంది. కథను రచించడంలో దాని ముందు వెనకాలను విచారించి దాని ఆయువు పట్టులు తెలుసుకొని అది ప్రస్ఫుటంగా వెల్లడి కావడానికి కొన్ని మెలుకువలు ఉపయోగించడం శిల్పం అంటారు.
- రచన శిల్పం అనంత విధాలుగా ఉంటుంది. ఒక చోట వృత్తాలనాశ్రయించి ఉండవచ్చును. ఔచిత్య వేత్తలు దాని వృతౌచిత్య మనవచ్చు.
- కావ్యంలో గొంతులేదు. అక్షరాలు, శబ్ధాలు ఉన్నాయి. ఆ అక్షరాలు శబ్దాలు గొంతుననుక రించేటట్లు చేయడం శిల్పము.
- ఒక మహా రచనలో అంగాంగిబావ సామరస్యం కుదరడం శిల్పం. అంగమైన వస్తువులను విస్తరించి దానిలో ప్రత్యేకానందం కలిగేటట్లు చేయడం ఇంకొక రకం శిల్పం.

[10] తెలుగు సాంఘిక నవల కథనశిల్పం:పుట–48:1988

[11] తెలుగు సినిమా సాహిత్యం: కథా–కథనం–శిల్పం:పుట–193:2004

- మానవ హృదయంలోని మూల భావాలను పెళ్ళగించే శిల్పమే శిల్పము. శిల్పమనగా మరేమియు లేదు. ఆలోచనలతో కూడిన మహార్ధస్పురణ తత్స్ఫురణాను కూలమైన శబ్ద ప్రయోగము[12].

నవలా శిల్పంలో ఇమిడి ఉన్న అంశాలు

- " నవల ఎందు కోసం రాస్తున్నది స్పష్టంగా రచయిత తెల్పుకున్నాడన్న అంశం పాఠకునుకి అర్ధం కావడం.
- అధ్యాయాలుగా విభజన యుక్తంగా చేసి ముగింపుకి అవన్నీ సమన్వయం కావడం.
- కాలం గడిచినట్లుగా రాస్తూనే దానివెంట జీవితం కూడా గడుస్తున్న స్ఫూర్తిని పాఠకులకు కలిగించడం.
- ప్రతి సంఘటనకు వెనుకన నేపథ్యంలో ఉండే వాతావరణాన్ని చిత్రించడం.
- పాత్రల రూపకల్పనతో పాటు వారి స్వభావాలు కూడా స్పష్టంగా పాఠకులకు అనుభూతిలోనికి వచ్చేటట్లు చిత్రించడం.
- ప్రకృతి వర్ణనల వంటివి చేస్తున్నప్పుడు, వాటికోసం అవిగా కాకుండా, నవలా పరమార్ధానికి అవి దోహద పడేటట్లు చిత్రించడం.
- ప్రతీకత్మాకమైనా పాత్రల్ని సృష్టించి నప్పటికీ వాని సహజత్వానికి భంగం కలుగకుండా జాగ్రత్త పడటం.
- అవాస్తవాలను అంటే అసంభావ్యమైన విషయాలను చిత్రికరించక పోవడం.
- నవల ఆది అంతాలకు స్థూలంగా సమన్వయం చేయడం.
- నవలలో ఆయా సందర్భాల్లో చేసిన చర్చలు కథనుభవానికి అడ్డంకి కాకుండా చూడటం.

వీటిల్లో ఈ క్రింది నాలుగింటికి ఏంతో ప్రాధాన్యముంది.

[12] విశ్వనాథ సౌందర్య దర్శనము:పుట–121:2009

- *రచయిత రచనలో ఇమిడ్చిన పరమార్థం*
- *ప్రకృతి వర్ణనల సార్థకత*
- *కొన్ని ప్రతీకాత్మక పాత్రలు–వాటి సహజత్వం.*
- *నవలలో ఆయా సందర్భాల్లోని చర్చలు–వాటి ఔచిత్యం*[13].

అని ముదిగొండ వీరభద్రయ్య ***సాహితీ విమర్శ సూత్రం–అన్వయం*** అనే గ్రంథంలో నవల శిల్పంలో పై అంశాలన్నీ ఇమిడి ఉంటాయని పేర్కొన్నారు

పై నిర్వచనాలను పరిశీలించిన రచయిత ఒక కావ్యాన్ని రాసేటప్పుడు అందులో ప్రారంభం ఎలా ఉండాలి? పాత్రచిత్రణ వాటి ప్రవేశం ఎలా ఉండాలి? సంభాషణలు ఎలా ఉండాలి? కథలో మలుపు ఎక్కడ ప్రవేశ పెట్టాలి? చివరగా ముగింపు ఎలా ఇవ్వాలి? మొదలగు అంశాలను దృష్టిలో పెట్టుకొని చేసే రచన శిల్పం అనవచ్చు.

నవలా శిల్పంలో రచయిత మొదటగా కథను ఎలా మొదలు పెట్టాలి అనేది ప్రధాన మైనా విషయంగా చెప్పుకోవచ్చు, రచయిత కథను ఎలా మొదలు పెట్టాలి, ఎప్పుడు మొదలు పెట్టాలి, ఎవరితో మొదలు పెట్టాలి అనే అనేక అంశాలు రచయితను ఆలోచింపచేస్తాయి. కథను అనేక కోణాల నుండి వర్ణించవచ్చు. కథ వస్తువును దృష్టిలో పెట్టుకుని కథను మొదలుపెట్టే ప్రయత్నం చేస్తాడు.

5.3. నవల–కథాకథన దృష్టి కోణం

వల్లంపాటి వెంకట సుబ్బయ్య ***నవలాశిల్పం*** గ్రంథంలో నాలుగు ప్రధానమైన దృష్టికోణాలు ఉన్నాయని పేర్కొన్నారు. వీటికి సర్వసాక్షి దృష్టి కోణం, ప్రథమ పురుష దృష్టికోణం, ఉత్తమ పురుష దృష్టి కోణం, నాటకీయ దృష్టి కోణం అని పేర్కొన్నారు.

సర్వసాక్షి దృష్టికోణం

[13] సాహితీ విమర్శ సూత్రం–అన్వయం:పుట–117:1998

దీనినే రచయిత దృష్టి కోణం అని కుడా అంటారు. ఇందులో రచయిత స్వయంగా కథ చెపుతాడు. పాత్రల ప్రవర్తనను వర్ణిస్తాడు. వారి మనసు లోతుల్లోని భావాలను ఆవిష్కరిస్తాడు. అలా అన్ని విషయాలు చెబుతూ పాఠకుణ్ణి తన వెంట తీసుకువెళ్ళతాడు. సర్వ సాక్షి దృష్టి కొణాన్నే ప్రథమ పురుష దృష్టి కోణమని కూడా పిలుస్తారు. ఇందులో కథకుడు పాత్రల్ని (అతడు, ఆమె, వాడు, వాళ్ళు అని) ప్రస్తావిస్తూ ఉండటం అందుకు కారణం.

ఉత్తమ పురుష దృష్టి కోణం

కథను ఉత్తము పురుష దృష్టి కోణం నుంచి కూడా ఆవిష్కరించవచ్చు. ఇందులో కథకుడు తన్ను తాను నేను అని ప్రస్తావించుకుంటూ ఉంటాడు. కథనం ద్వారా తన్ను తాను అర్థం చేసుకోవాలని ప్రయత్నిస్తున్న పాత్ర ప్రధానంగా ఉన్న నవలకూ, ఒకే పాత్ర ప్రధానంగా ఉన్న నవలకు ఈ దృష్టి కోణం బాగా నప్పుతుంది. ఉత్తమ పురుష దృష్టి కోణం నుంచి సాగిన నవలలో కథనము, వ్యాఖ్యానము కూడా కథకుడే చేస్తాడు. అంటే కథను చెప్పుకుంటూ పాత్రల్ని గురించి సంఘటనల్ని గురించిన అభిప్రాయాన్ని చెప్పుకుంటూ వెల్లుతాడు.

ప్రథమ పురుష దృష్టికోణం

నవలలోని ఒక అప్రధానమైన పాత్ర తన దృష్టి కోణం నుంచి కథను చెప్పడం ప్రథమ పురుష కథనం. దీన్నే కొంత మంది విమర్శకులు సరిహద్దు రేఖ నుంచి (పెరిపెరల్) కథనం అంటారు. ఇందులో రచయిత కథ చెబుతున్న పాత్రను ప్రథమ పురుషలో అతడు, ఆమె అని సంభోదిస్తాడు. కాబట్టి ఈదృష్టి కోణానికి ప్రథమ పురుష దృష్టి కోణం అన్న పేరువచ్చింది. ఇందులో కథనంతో పాటు వ్యాఖ్యానం కూడా కథ చెపుతున్న పాత్ర దృష్టి కోణం నుంచి మాత్రమే సాగుతుంది.

నాటకీయ దృష్టికోణం

కథనంలో సంపూర్ణమైన వస్తుగత తత్వం ఉందన్న భ్రాంతిని కలుగజేయడం కోసం రూపొందిన పద్ధతి నాటకీయ కథనం. నాటకంలో సాధారణంగా రచయిత వ్యాఖ్యానం, ఒక

పాత్ర దృష్టి కోణం నుండి కథను చెప్పడం ఉండవు. నవలలో కంటే ఎక్కువ వస్తుగత తత్వం నాటకంలో కనిపిస్తుంది. నాటకంలో వస్తుగత తత్వాన్ని సాధించాలన్నది ఈ దృష్టి కోణంలోని ధ్యేయం కాబట్టి దీనికి నాటకీయ దృష్టి కోణం అన్న పేరు వచ్చింది.

నాటకీయ దృష్టి కోణంలో రచయిత కథ జరుగుతున్న చోట స్థిరంగా కదలిక లేకుండా ఉంచిన కెమెరా వంటివాడు. తన ఎదుట జరుగుతున్న ప్రతి సంఘటనను రికార్డు చేస్తాడు. అంతేకాకుండా అతడు సంఘటన మధ్యలో ఉంచిన టేప్ రికార్డర్ వంటి వాడు కూడా. రికార్డ్ చేయడమే తప్ప అతడు వ్యాఖ్యానించడు. రచయితకు కథను చూడటానికి ఒక దృష్టి కోణం లేదు.

5.4. సినిమా కథాకథన దృష్టి కోణం

కథను నడిపించేది కథనం. కథనం దర్శకుని ప్రతిభను సూచిస్తుంది. కథ చెప్పే విధానంలో నవలలో మాదిరిగానే, సినిమాలో కూడా కథ చెప్పేవిధానంలో ముఖ్యమైనవి సర్వసాక్షి దృష్టి కోణం, ఉత్తమ పురుష దృష్టికోణం, ప్రథమ పురుష దృష్టికోణం, నాటకీయ దృష్టికోణం, ప్రేక్షకుల దృష్టికోణం అని విభజించడం జరిగింది. ఈ విధంగా సినిమా కథను పాత్రల ద్వారా ప్రేక్షకుల ముందుకు తెచ్చేందుకు దర్శకుడు ప్రయత్నం చేస్తాడు.

సర్వసాక్షి దృష్టి కోణం

దీనినే రచయిత దృష్టికోణం అని కూడా చెప్పవచ్చు. సినిమా ప్రారంభంలో రచయిత పాత్రలను పరిచయం చేయడం ఇందులో చూడవచ్చు. ఇటీవలి కాలంలోమహేష్ బాబు కథానాయకుడుగా నటించిన ***దూకుడు (2011)*** సినిమాలో రచయిత కోణం నుండి ప్రజానాయకుడు శంకరన్న అంటూ, శంకరన్న జీవితాన్ని ప్రారంభిస్తాడు. ఇందులో పాత్రల పరిచయం రచయిత కోణం నుండి జరిగినదని చెప్పవచ్చు. తదనంతరం నాటకీయ కోణంలో సినిమా నడవడం ప్రేక్షకులకు తెలిసిందే.

ఉత్తమ పురుష దృష్టికోణం

దీనిని సినిమాలో ఫ్లాష్ బ్యాక్ కొనమని కూడా చెప్పవచ్చు. ఈ ఫ్లాష్ బ్యాక్ విధానంలో సినిమా మొత్తం ఉండవచ్చు. లేదా కొంత బాగం ఐనా ఉండవచ్చు. ఈకోణంలో నవల కంటే సినిమాలు సమర్థవంతంగా వచ్చాయని చెప్పవచ్చు. ఉత్తమ పురుషలో *'బారిస్టర్ పార్వతీశం'* నవలను చెప్పుకోవచ్చు. అలాగే ఈ కోణం నుండి వచ్చిన కొన్ని సినిమాలు ***త్రిశూలం (1983), నువ్వు వస్తానంటే నేనోద్దంటానా,(2005), S/O సత్యమూర్తి (2015)*** మొదలైన సినిమాలను చెప్పుకోవచ్చు. ఈ సినిమాల్లో ప్రారంభం నాటకీయకోణంలో ప్రారంభించి తరువాత ఫ్లాష్ బ్యాక్ కోణంలో సినిమా మొత్తం నడవడం. చివరగా సినిమా ముగింపు మళ్ళీ నాటకీయ కోణంలో ఉండటం కనిపిస్తుంది.

నాటకీయ దృష్టికోణం

సాధారణంగా సినిమాలు అన్ని నాటకీయ దృష్టి కోణంలోనే ఉంటాయి. నా పరిశోధనంశా సినిమాలైనా ***ఏకవీర, బలిపీఠం*** నాటకీయ కోణంలోనే ఉన్నాయి. ఇందులో పాత్రలే కథను పరిచయం చేస్తూ సినిమాను ముందుకు నడిపిస్తాయి.

ఏకవీర సినిమా పరిశీలిస్తే నాటకీయ కోణంలోనే ప్రారంభం అవుతుంది. బ్రాహ్మణుడు గుడిలో ఉన్న మహారాజు, అతని కుమారులను పరిచయం చేయడం సినిమాలో చూడవచ్చు.

*"**బ్రాహ్మణుడు**: మహాప్రభువులు ముద్దుకృష్ణమ నాయకులకు ఆశ్శీస్సులు.*

***ముద్దుకృష్ణమ**: పెద్దలకు అభివాదము. మాచిరంజీవులు వీరప్ప నాయకులు, తిరుమల నాయకులు*

అంటూ సినిమాలో పాత్రలు నాటకీయకోణంలో వాటంతట అవే పరిచయం చేసుకోవడం చూడవచ్చు. ఈ పాత్ర సంభాషణల ద్వారా అప్పటి కాలాన్ని, దేశాన్ని, ప్రాంతాన్ని

వారి హోదాను గుర్తు చేస్తుంది. ఇక్కడ రచయిత కాని, దర్శకుడు కాని పాత్రలను పరిచయం చేయలేదు. నాటకీయ కోణంలోనే సినిమా సాగింది. ముగింపు కూడా అదే కోణంలో ఉన్నది.

బలిపీఠం సినిమా కూడా నాటకీయ కోణంలోనే ప్రారంభం అవుతుంది.

ఆసుపత్రిలో మంచంపై పడుకుని ఉన్న రోగి ఆరోగ్య స్థితిని తెలియజెస్తూ ..

నర్సు: *డాక్టర్ గారు అరుణా దేవికి గుండె నొప్పి ఎక్కువైంది....*

డాక్టర్: *సీతాపతిగారు కండిషన్ చాలా సీరియస్ గా ఉంది. ముందు వెళ్లి ఈ మందులు తీసుకు రండి..*

సీతాపతి: *ఎంతవుతుందండి?*

డాక్టర్: *శుమారు రెండు వందలు కావచ్చు. చూడండి రెండు, మూడు రోజుల్లో ఆపరేషన్ కూడా చేయవలసి వస్తుంది"*

ఇది సినిమాలో మొదటి సన్నివేశం ఇందులో పాత్రలు నాటకీయ కోణంలో ప్రవేశించాయి. పాత్రలు వాటంతట అవే పరిచయం చేసుకోవడం సినిమాలో చూడవచ్చు. వారి సంభాషణల ద్వారా కథలో ఏమి జరుగుతుంది అనే ఉత్కంఠను ప్రేక్షకుడిలో కలిగించే విధంగా సన్నివేశం కొనసాగుతుంది.

ఇలా ఏకవీర, బలిపీఠం సినిమాలు నాటకీయ కోణంలోనే ముందుకు సాగాయని చెప్పవచ్చు. ఈ రెండు సినిమాల్లో దర్శకుడి జోక్యం కనిపించే అవకాశం ఉండదు. ఇతను బయటనే ఉండి మాములు ప్రేక్షకుడిలాగే సినిమాను వీక్షించాడని భావించవచ్చు.

5.5. ఏకవీర నవల దృష్టికోణం

ఏకవీర నవల విషయానికొస్తే ఇందులో మొత్తం ఇరవై రెండు అధ్యాయాలు ఉన్నాయి. నవల ప్రారంభం వైగై నదిని వర్ణిస్తూ సర్వసాక్షి దృష్టి కోణంలో కథను రచయిత నడిపించారు.

పాఠకులకు మొదట ఏకవీర నవలలో కనిపించేది వైగై నది. మొదటి అధ్యాయంలో వైగై నది వర్ణణతో నవల ప్రారంభం అవుతుంది *"అది వేసగి వైగై నది కృశించి ప్రోషిత భర్తృక వలె సన్నగిల్లి నది*[14]*"* అంటూ నవల సాగుతుంది. అది వేసంగి కాలం. అని నదిని వర్ణిస్తూ నవల ప్రారంభించారు. రాబోయే కథలో ఏకవీర ప్రోషిత భర్తృక వలే ఉంటూ చివరకు వైగై నదిలో కలిసి పోతుందని సూచనా ప్రాయంగా తెలియజేశారు. వైగై నదివలె ఏకవీర కూడా మిక్కిలి తొందర పాటు కలది. ఎందు కంటే ఊరు పేరు తెలియని ప్రియుడిని ప్రేమించింది. తన మనస్సు ఇచ్చింది. కానీ మరొకరిని పెళ్లి చేసుకోవాల్సి వచ్చింది. ఇక్కడ రచయిత పారంభంలోనే సర్వసాక్షి దృష్టి కోణంలో కథను ప్రారంభించారు.

అనంతరం వైగై నది ఒడ్డున ఇసుక తిన్నెల మీద ఇద్దరు మిత్రులు కుట్టాన్, వీరభూపతి మాట్లాడుకుంటారు. నవలలో పాత్రల ప్రవేశం నాటకీయ దృష్టి కోణంలో ప్రవేశపెట్టబడింది. రచయిత సర్వసాక్షి దృష్టికోణంలో నాటకీయతను ప్రవేశపెట్టి కథను ముందుకు నడిపించే ప్రయత్నం చేశారు. కుట్టాన్ పాత్రను పరిచయం చెస్తూ *"వీరా నాకేమియు సుఖము లేదు. ఆ కార్యము మూన్నల్లు నాపిల్ల తలుపు దగ్గర నిలుచుండి నిలుచుండి కొంగు పరుచుకొని యందె పడుకున్నది*[15]*."* ఈ మాటలు విన్న మిత్రుడు వీరభూపతి "ఇప్పుడు నీవు మరల నచ్చటికి పోరాదా" అని మిత్రుడిని అడుగుతాడు. ఇక్కడ ఇద్దరి మధ్య నాటకీయ కోణంలో కథ నడుస్తుంది.

రెండవ అధ్యాయంలో కుట్టాన్ ఏకవీర సౌందర్యమును చూసి ఆశ్చర్యపోతాడు. ఏకవీర కూడా పూర్వం తన ప్రియుడి జ్ఞాపకాలు మదిలో కలవరపెడుతాయి. వాటిని అణచుకొని భర్త కుట్టాన్ తో కలసి జీవించడానికి సిద్ధపడుతుంది. ఆ సందర్భంలో *"ప్రభూ మీరు తమ మంచంపైననే పండుకోనుడు నే నిందు పండు కొనేదను*[16]*"* అంటూ రచయిత

---

[14] ఏకవీర:పుట–1:1981

[15] ఏకవీర:పుట–4:1981

[16] పైదే:పుట–21:1981

ఏకవీర చేత మాట్లాడించాడు. నాలుగవ అధ్యాయంలో కుట్టాన్ అందం వర్ణించబడింది రచయిత పాఠకులకు అతడి శరీర వర్ణన *"పొట్టివాడు నల్లని వాడు. విశాలమైన నేత్రములు దైనందిన వ్యయామము చేత నతని యెడలు గట్టిబారినవి*[17]. అంటూ రచయిత దృష్టి కోణం నుండి పాత్రను వర్ణించిన విశ్వనాథ కుట్టాన్ ను పాఠకుల ముందుంచాడు. ఐదవ అధ్యాయంలో వీరభూపతి తన ప్రేమను కుట్టాన్ కు తెలియజేస్తాడు. *"కానీ నాదొక ప్రార్థన నేనా కథ చెప్పుచుండగా నీవు నన్నేమియు నడుగావద్దు*[18]*"* అని ముందుగానే వీరభూపతి తన ప్రేయసి వివరాలు కుట్టాన్ కు తెలియ కుండా జరిగిందంతా వివరించాడు. ఇందులో ఎక్కువ భాగము నాటకీయ కోణంలో కథను ముందుకు నడిపించారు. ఆరవ అధ్యాయంలో రచయిత సర్వసాక్షి దృష్టి కోణాన్ని కొనసాగించి కథను నడిపించాడు. ఇందులో ఏకవీర జీవితం, ఆమె అందం వర్ణన చేయబడినవి. *"ఏకవీర మిగులు ధైర్యము కలది దిట్టమైన గుండేకలది. పరమములైన రహస్యములు జీవితాంతం తన మనస్సులోనే దాచియుంచగల మనోదార్ఢ్యము గలది. ఆమె రహస్యము బ్రహ్మదేవునికి గూడా తెలియదు*[19] అని ఏకవీర మానసిక స్వభావాన్ని పాఠకులముందు ఉంచాడు.

విశ్వనాథ ఏకవీర నవలను నాటకీయ దృష్టి కోణంలో కథను నడిపించే ప్రయత్నం చేశారు. నవల ప్రారంభం రచయిత దృష్టి కోణం నుండి సాగిన మధ్యలో నాటకీయ కోణంలో కథ నడవడం గుర్తించవచ్చు. నవలలో పాత్రల ప్రవేశం, వర్ణన, ప్రకృతి వర్ణనలు రచయిత స్వయంగా పాఠకులను తనవెంట తీసుకు వెళ్ళగలిగాడు. ఏకవీర నవల రచయిత దృష్టి కోణంలో నాటకీయతను ప్రవేశపెట్టాడు. ఏకవీర నవల మొత్తం ఇరవైరెండు అధ్యాయాలుగా కొనసాగింది. చివరి అధ్యాయంలో కూడా నవలలో నాటకీయ కోణం కనబడుతుంది.

"కుట్టాన్: ఎక్కడకు బోవుచుంటివి?

---

[17] పైదే:పుట–29:1981

[18] పైదే:పుట–41:1981

[19] ఏకవీర:పుట–43:1981

ఏకవీర: వైగై నదికి

కుట్టాన్: ఎందుకు?

ఏకవీర: నాయెడల మహాఘమున్నది[20]" ఇలా కథను నాటకీయ కోణంలో రచయిత ఏకవీర నవలను మలిచాడు. ముగింపు విషయంలో *"తన కౌగిలిలోనే నిర్జీవ పదార్థ మతడు వెనుకకు ద్రోసెను. అది మొకటి బంతి నీటిలో బడి చప్పుడయ్యేను. చీకటులు క్రమ్మి నల్లని గుడ్డ కప్పబడిన గత ప్రానివలె వైగై తరలిపోయెను[21]"* అంటూ రచయిత కోణం నుండి నవలకు ముగింపు పలికాడు.ఈ నవలలో సర్వసాక్షి దృష్టికోణంలో నాటకీయతను ప్రదర్శించి కథను నడిపించడం జరిగింది.

5.6. బలిపీఠం నవల దృష్టికోణం

రచయిత బలిపీఠం నవలను సర్వసాక్షి దృష్టికోణం నుండి ముందకు నడిపించారు. నవల ప్రారంభంలో *"సమాజ కార్యదర్శి భాస్కర రావు, కమిటీ సభ్యులు మహర్షి తదితరులతో కలిసి ప్రార్థనా మందిరం విడిచిబయలు దేరారు. వారు ఆంధ్రదేశ నిర్మాణ కార్యక్రమ సంచాలకులుగా సేవా సంస్థయైన కరుణ సమాజపు పరిశీలనకు విశాఖపట్నం వచ్చియున్నారు[22]"* అంటూ రచయిత సర్వసాక్షి దృష్టికోణంలో నవలను ప్రారంభించారు. నవలలో ఒక్కమాటలోనే కరుణ సమాజం కార్యదర్శి భాస్కర్ అని, దీనితో పాటు ఇది విశాఖపట్టణంలో ఉందని, ఇందులోనే మహర్షిని కూడా పాఠకులకు పరిచయం చేశారు. ఈ సర్వసాక్షి దృష్టికోణంలోనే రచయిత నాటకీయత ప్రవేశపెట్టి పాత్రలచే కథను ముందుకు నడిపించారు.

"నేను నిన్ను అడిగాను.

---

[20] పైదే:పుట–182:1981

[21] పైదే:పుట–184:1981

[22] బలిపీఠం:పుట–1:2008

కాదు నువ్వేం కోరుకుంటావో నేనూ అదే కోరుకుంటాను.

అయితే నేను చక్కటి పట్టు చీర కోరుకుంటాను.

నేను పట్టు చీరే.

నువ్వు చీరేం చేసుకుంటావ్ ?

నీ కిచ్చేస్తాను[23]"

ఈ సంభాషణ భాస్కర్, తారల మధ్య జరిగింది ఇద్దరు కలిసి మెలిసి విశాఖపట్నంలో ఉన్నప్పుడు మాటల సందర్భంలో దేవుడు కనిపించి వరమిస్తే నువ్వు ఏమి కోరుకుంటావు? అని తార భాస్కర్ ను అడిగినప్పుడు ఇద్దరి మధ్య రచయిత నాటకీయ కోణంలో కథను ముందుకు తీసుకుపోయాడు. పాత్రల ద్వారానే కథను నడిపించడం అవసరం ఉన్నచోట రచయిత కోణంలో కథను మలచడం నవలలో చూడవచ్చు.

బలిపీఠం నవల 2008 ముద్రణలో మొత్తం 248 పుటల్లో ఉన్నది. ఇందులో అధ్యాయాలు అనేవి లేవనే చెప్పాలి. కథసాగిన తీరును చూస్తే మొదటగా నవల విశాఖపట్నం కరుణ సమాజంతో ప్రారంభమౌతుంది. పొట్టి శ్రీరాములు కరుణ సమాజానికి రావడం అక్కడి సమాజ స్థితిగతులను తెలుసుకోని, భాస్కర్ ను పెళ్లి చేసుకొమ్మని హితవు పలుకుతాడు. అనంతరం తార పెద్దనాన్న భాస్కర్ కు తారసపడుతాడు. దానితో అతడికి వైద్యం చేస్తాడు. అతడి గతాన్ని భాస్కర్ అడిగి తెలుసుకుంటాడు. ఇదంతా నాటకీయ కోణంలో కథ ముందుకు సాగుతుంది.

తార అన్న గోపాలరావుతో బర్మా యుద్ధం, రెండవ ప్రపంచయుద్ధం మొదలైన విషయాలన్నీ కూడా నాటకీయకొణంలో సాగుతుంది. అక్కడక్కడ రచయిత దృష్టికోణం కనబడుతుంది. ఇదిలా ఉండగా తారకు భాస్కర్ పరిచయం స్నేహంగా మారుతుంది.

---

[23] బలిపీఠం:పుట–64:2008

ఇంతలో భాస్కర్ హైదరాబాద్ వెళ్ళడం అక్కడ రామనాథం ద్వారా అరుణను చూడటం ఆమెకు వైద్యం చేయించి అనంతరం అందరి సమక్షంలో వివాహం చేసుకుంటారు.

నవల ముగింపుకు వచ్చేసరికి భాస్కర్ అరుణ ఇద్దరి మధ్య చివరి సంభాషణ ప్రకృతి ఆశ్రమంలో చూడవచ్చు.

"నేను మీతో కరుణ సమాజానికి వచ్చేస్తాను

తప్పకుండా అరుణా నిన్ను తీసుకు వెళ్ళాలనే నేను వచ్చాను

ఎప్పుడు వెళ్తాం..

నీ ఆరోగ్యం బాగుపడగానే వెళ్లిపోదాం[24]" ఇలా ఇద్దరి మధ్య నాటకీయ కోణంలో చివరి సంభాషణలు కొనసాగాయి. ఇక చివరగా అరుణ కన్నుమూసిన తరువాత రచయిత కోణంలో నవలకు ముగింపు పలికారు.

"ఆదర్శాల కాంక్షతో వందలాది జీవులను బలిపీఠాల నుంచి విముక్తి చేయగలిగిన భాస్కర్, అదే ఆదర్శాల బరువుతో భయంకర బలిపీఠానికి ఆహుతై పోయాడు. తనను తాను మరిచి చేష్టలు దక్కి శూన్యంలోకి చూస్తూ నిలబడి ఉన్న భాస్కర్ చేయి చేతిలోకి తీసుకొని అనురాగ హృదయంతో అతన్ని చితికి దూరంగా నడిపించుకు పోయింది తార[25]" అంటూ రచయిత దృష్టి కోణంనుండి నవలకు ముగింపు పలికారు. ఈ నవల మొత్తంలో రచయిత దృష్టికోణం నుండి కథకు ముందుకు నడుపుతూ నాటకీయతను పాఠకులకు పరిచయం చేశారు.

ఆదర్శాల కోసం పనిచేసిన భాస్కర్ చివరకు అదే ఆదర్శాల కోసం బలిపీఠం ఎక్కవలసి వచ్చిందని ముగింపులో రచయిత అభిప్రాయాలు చెప్పారు. భాస్కర్ నవలలో తారను ప్రేమించాడు. తన ఆదర్శాల కోసం అరుణను పెళ్లి చేసుకున్నాడు. ఇక ఆమె కన్ను

[24] బలిపీఠం:పుట–254:2008

[25] పైదే:పుట–256:2008

మూయడంతో దిక్కుతోచని స్థితిలోనికి వెళ్ళిన భాస్కర్ ను, భర్తను కోల్పోయిన తార అతడిని ఓదార్చుతూ, అక్కడి నుండి దూరంగా తీసుకెళ్లిందని చివరి వాక్యంలో పలికారు. ఇలా సర్వసాక్షి దృష్టి కోణంలో నవలను నడిపించారు.

5.7. సినిమా శిల్పం

సినిమా కథనంలో శిల్పం భిన్న అంశాల్లో దాగి ఉంటుందని పరుచూరి గోపాలకృష్ణ ***"తెలుగు "సినిమా సాహిత్యం కథ–కథనం–శిల్పం"*** గ్రంథంలో ప్రేర్కొని, సినిమాలోని శిల్పాన్ని ఈ విధంగా విభజించడం జరిగింది.

1. కథాశిల్పం

2. పాత్రచిత్రణ శిల్పం

3. సంఘటనా శిల్పం

4. సంఘర్షణశిల్పం

5. సన్నివేశకల్పనా శిల్పం

6. సంభాషణ రచనా శిల్పం

7. నేపథ్య శిల్పం

8. అభినయ శిల్పం

9. శీర్షికా శిల్పం

10. నామకరణ శిల్పం

11. ప్రతీకాత్మక శిల్పం

12. కథనశిల్పం.

13. శైలి శిల్పం

14. పాటలు–సంగీత శిల్పం

15. దృశ్య శిల్పం[26]

[26] తెలుగు సినిమా సాహిత్యం:కథ–కథనం–శిల్పం.పుట–viii:2004

ఈ విభజనను అనుసరించి ప్రస్తుతం సిద్ధాంత పరిశోధన సినిమాలైన ***ఏకవీర, బలిపీఠం*** అందులోని శిల్పాన్ని అధ్యయనం చేయడం జరుగుతుంది.

5.8. ఏకవీర, బలిపీఠం సినిమాలు–శిల్పం

శిల్పం అనేది నవలలో, నాటకంలో, కవిత్వంలో లీనమై ఉంటుంది. సినిమా విషయంలో శిల్పం అనేది దర్శకుడి ప్రతిభమీద ఆధారపడి ఉంటుంది. దర్శకుడు సినిమాను మరింత కళాత్మకంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి, తనదైన ముద్ర వేసుకోవ డానికి, సినిమాలో శిల్పాన్ని వివిధ రూపాల్లో తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తాడు. ఇతివృత్తం, సంభాషణలు, పాటలు, సంగీతం, అభినయం, దృశ్యం, సన్నివేశాలు, కథాకథన పద్ధతి, ప్రారంభం, ముగింపు మొదలైనవన్ని శిల్పంలో భాగంగా సినిమా నిర్మాణంలో పాలుపంచు కుంటాయి. ఇలా ఉన్న శిల్పాన్ని *ఏకవీర, బలిపీఠం* సినిమాల్లో ఏవిధంగా మలిచాడో విశ్లేషించే ప్రయత్నం చేస్తాను.

5.8.1. కథాశిల్పం

ఏకవీర సినిమాలోని కథా శిల్పాన్ని పరిశీలిస్తే దర్శకులు సినిమాలో కథలో ఉత్కంఠ కొనసాగించలేక పోయారు. సినిమా ప్రారంభంలోనే పద్మాన్ని చూపిస్తూ ప్రేక్షకులను సందిగ్ధంలో పడవేశారు. కుట్టాన్ ప్రేయసి, మీనాక్షి అనీ వీరభూపతి ప్రేయసి ఏకవీర అనీ ప్రేక్షకులను ఒక్క దృశ్యంలో తేలిపోయింది. కుట్టాన్ పెళ్లి విషయంలో దర్శకులు కుట్టాన్ చేత తనకు తెలియకుండా పెళ్లి ఒప్పందం చేసుకునేల మాట్లాడించారు. వీరభూపతిని కలుసుకో వడానికి వెళ్ళుతున్న ఏకవీరను ఆమె తండ్రి అడ్డుకోవడం కథా నిర్మాణ శిల్పంలో భాగంగా మలిచారు. కుట్టాన్ ప్రేమ విషయమై తండ్రితో చెప్పినప్పుడు ఉదయాన్ సేతుపతి ఈ విషయంలో చేయి జారిపోయిందని అన్నప్పుడు, తనకు ఇష్టం లేని పెళ్లి వద్దని తిరస్కరించవచ్చు కానీ కుట్టాన్ ఆపని చేయలేదు. ఇదే కథలో ఉన్న శిల్పంగా భావించవచ్చు. దీనితో కథలో అనివార్యంగా మలుపులు తిరుగుతుంది. ప్రేక్షకులకు సినిమాలో తొందరగానే

రెండు జంటల ప్రేమ, పెళ్లి గురించి తెలిసిపోవడంతో కథలో భిగువు తగ్గింది. వీరభూపతికి పెళ్ళిలో అతడికి స్థానాపతి ఉద్యోగం లభించినదని తెలుస్తుంది. దానితో మీనాక్షికి వీరభూపతి, కుట్టాన్ కు ఉన్న స్నేహం గురించి తెలుసుస్తుంది. దీనితో ఆమె మానసికంగా కుంగిపోతుంది. మీనాక్షి తనను దూరంగా ఉండటాన్ని భరించలేని వీరభూపతి ఆమెను ఉద్దేశించి నువ్వు పెళ్ళికి ముందు ఎవరినైనా ప్రేమించావా? అని అడుగుతాడు ఇక్కడ ప్రేక్షకున్ని ఉత్కంఠకు గిరిచేసిన దర్శకులు మీనాక్షి చేత సమాధానం రాబట్టకుండా వెంటనే అక్కడికి కుట్టాన్ వీరభూపతి కోసం వచ్చినట్లు కథను ముందుకు సాగించారు. దానితో ప్రేక్షకుడిలో ఉత్కంఠ కొనసాగించారు.

ఏకవీర చిత్రపటాన్ని మీనాక్షి గీసి తీసుకు వచ్చినప్పుడు దానిని వీరభూపతి తీసుకొని చూడవచ్చు కానీ ఆ పని వీరభూపతి చేయలేదు. ఒకవేళ వీరభూపతి చూసి ఉంటే ఏకవీర కుట్టాన్ భార్య అని తెలిసేది. కానీ అలా జరగకుండా వెంటనే రామనాథపురంలో ఉన్న మిత్రుడు కుట్టాన్ కు పంపిస్తాడు. ఇక్కడ శిల్పం పోషించబడింది. ఏకవీర ఒకప్పటి వీరభూపతి ప్రేయసి, ప్రేక్షకుడు ఏకవీర చిత్రపటాన్ని వీరభూపతి చుస్తాడనుకుంటాడు. కానీ దర్శకులు శిల్ప నైపుణ్యంతో అతడిని చూడకుండా కథను ముందుకు నడిపించారు. ఇక మరొక సందర్భంలో యుద్ధంలో ఉన్న కుట్టాన్ తన ప్రేమను భట్టు చేత ప్రేమలేఖను ద్వారా ఏకవీరకు పంపుతాడు. ఆ ఉత్తరం ఏకవీరకు అందకుండాపోతుంది. తద్వరా కుట్టాన్ ప్రేమను ఏకవీరకు తెలిసె వీలులేకుండా పోయింది.

సినిమా ముగింపుకు వచ్చేసరికి శిల్పం కొరవడిందని చెప్పవచ్చు. వీరభూపతి ఏకవీరను కౌగిలించుకోవడం స్వయంగా కుట్టాన్ చూస్తాడు. దీనితో కుట్టాన్ వీరభూపతిపై కోపంతో రగిలిపోతాడు అతడిపై కుట్టాన్ కత్తి దూస్తాడు. ఇద్దరి మధ్య ఘర్షణ పూరిత వాతావరణం చోటు చేసుకుంది. అనంతరం వీరభూపతి ఆత్మహత్య చేసుకుంటాడు.

తను చేసింది తప్పని తెలుసుకున్న ఏకవీర కుట్టాన్ తనను భార్యగా స్వీకరించే అర్హత కోల్పోయానని భావించి వైగై నదిలో దూకి ఆత్మహత్య చేసుకుంటుంది. ఆమెను అనుసరిస్తూ

కుట్టాన్ కూడా వైగై నదిలో దూకి ఆత్మహత్య చేసుకోవడం వల్ల ఇరువురు వైగైనది వలన పవిత్రం అయినట్లు చూపించారు. మరణం తరువాత ఒకరినొకరు చేయి పట్టు కున్నట్లు సినిమాను ముగించారు. ఇలా కథలో శిల్పాన్ని ప్రవేశపెట్టిన దర్శకులు సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు.

బలిపీఠం సినిమాలో కథాశిల్పాన్ని పరిశీలించిన దర్శకులు ప్రారంభం నుండి ముగింపు వరకు ప్రేక్షకుడిలో ఉత్కంఠను రగిలిస్తూ కథను ముందుకు తీసుకుపోయాడు. భాస్కర్ హైదరాబాద్ వెళ్ళుతున్నానని తారను ప్రేమిస్తున్నట్లు ఆమెకు చెప్పవచ్చు. కానీ అతడు అలా చేయలేదు. ఇక హైదరాబాద్ వచ్చిన భాస్కర్ తో రామనాథం అరుణ గురించి చెప్పి ఆమెను పెళ్లి చేసుకో అన్నప్పుడు భాస్కర్ సున్నితంగా తిరస్కరించవచ్చు. అలా కాకుండా ఆమెతో మాట్లాడి పెళ్ళిచేసుకుంటాడు. అంతవరకు ఆపరేషన్ చేసిన అరుణ బతుకుతుందో లేదో చెప్పలేని డాక్టర్ వెంటనే ఆపరేషన్ చేసి బతికిస్తారు. ఇక్కడ కథలో శిల్పం ప్రవేశపెట్టబడింది. అంతవరకూ బతుకుతుందని భాస్కర్ కూడా భావించలేరు. ఈ సంఘటనతో కథలో బిగువు పెరిగింది. ఇదే కథలోని శిల్పంగా భావించవచ్చు. ఎందుకంటే దీనితో భాస్కర్ తారను మరచిపోవాల్సి వచ్చింది. సినిమా చూస్తున్న ప్రేక్షకుడిలో ఏకాగ్రత కూడా పెరిగింది. తరువాత ఏమి జరగబోతుంది అనే ఆలోచనలు ప్రేక్షకుల మదిలో మెదిలేట్టు చేశారు.

అరుణ అత్తామామలను పెళ్లి తరువాత దూరం పెడుతుంది. ఆమెకు పాప పుట్టిన తరువాత కోపాలు తగ్గుతాయి. వారితో మాట్లాడం ప్రారంభిస్తుంది. అంతవరకూ అరుణ సంసారం బాగానే ఉండేది. ఎప్పుడైతే అరుణ జీవితంలో మళ్ళీ ఆమె అత్తమామలు ప్రవేశించారో ఆమెలో మార్పు చోటు చేసుకుంటుంది. కథలో మలుపులు సంభవించు కున్నాయి. దీనితో భాస్కర్ పంపిన డబ్బులు అరుణ వృధాగా ఖర్చు పెడుతుంది. స్వామీజీ తార గురించి భాస్కర్ కు ఉత్తరం రాస్తాడు. అది అరుణ కంట్లో పడుతుంది దీనితో అసలు విషయం తెలుసుకోవాలని భాస్కర్ ఉత్తరాలు, డైరీలు చదివి అతడిపై ద్వేషం పెంచుకోవడం

కూడా శిల్పంలో భాగంగా మలిచారు దర్శకులు. చివరగా భాస్కర్ పంపిన డబ్బులను తిరిగి అతడికి పంపుతుంది. దానితో అరుణకు పూటగడవడం చాలా కష్టంగా మారుతుంది. అప్పుడు అరుణ తిరిగి భాస్కర్ వద్దకు వెళ్ళవచ్చు కానీ వెళ్ళదు. అరుణ అత్తమామల వద్ద ఉండి వారితో మాటలు పడటం కంటే, భాస్కర్ వద్దకు వెళ్ళితే సుఖంగా ఉండగలదు. ప్రేక్షకుడు కూడా అరుణ భాస్కర్ వద్దకు వెళ్ళితే బాగుండు అనుకుంటాడు కానీ అలా చేయలేదు. దీనితో ప్రేక్షకుడిలో మళ్ళీ ఉత్కంఠ మొదలైంది. ఇక్కడ దర్శకులు అరుణను భాస్కర్ వద్దకు పంపితే కథలో ఉత్కంఠ లోపించి బిగువు తగ్గేది. అరుణ భాస్కర్ వద్దకు వెళ్ళకుండా అక్కడే అత్తమమాల వద్ద ఉండిపోతుంది. చివరకు సీతమ్మ ఇంటివద్ద భాస్కర్ చేతిలో కన్నుమూస్తుంది.

దర్శకులు కథలోశిల్పాన్ని చక్కగా పోషించి బిగువు తగ్గకుండా ప్రేక్షకుడిని చివరి వరకు తనవెంట తీసుకువెళ్ళేలా చేశారు. భాస్కర్ అరుణకు తాళి కట్టడంతో పని అయిపోయిందని భావించకుండా ఆమెను మాములు మనిషిని చేశారు. ఇక్కడ శిల్పం పోషించబడింది. అంతేగాకుండా ఆమె ఇద్దరు బిడ్డలకు తల్లి అయ్యింది. దానితో ఆమెలో బతుకుమీద తీపి పెంచారు. అత్తమామల చెప్పుడుమాటలు విని సంసారం నాశనం చేసుకునేట్లు చేశారు. చివరకు భాస్కర్ నుండి విడిపోయిన తరువాత గుండె నొప్పి ఎక్కువగా వస్తుంది. అది మందులకు తగ్గదు. చివరకు భాస్కర్ గొప్పతనం తెలిసేలా చేసి అరుణ పాత్రను, సినిమాను ముగించారు.

5.8.2. పాత్రచిత్రణ శిల్పం

పాత్రచిత్రణ గురించి కిందటి అధ్యాయంలో చర్చించుకున్నాం కావున ఇక్కడ ప్రస్తావించడం లేదు.

5.8.3. సంఘటనా శిల్పం

సినిమాలోని 'సంఘటన అనుకోకుండా జరుగుతుంది. ప్రతినాయకుడు వ్యూహాత్మకంగా కదిలినప్పుడు అనుకోనిది జరుగుతుంది. అయితే అది కథానాయకుడికి లేదా

ఆ సంఘటనకు గురి కాబోతున్న పాత్రకు తెలియదు. ప్రేక్షకులకు తెలిసిపోతుంది. అప్పుడే అనుభూతో సానుభూతో మొదలౌతుంది. ఆ సంఘటనను తెరమీద సందర్భ స్వభావనుకులంగా ప్రదర్శించే ఉత్కృష్ట నిర్మాణమే చాతురీ విశేషమే శిల్పమవుతుంది. అసందర్భం సంఘటనకు దారితీస్తే అది సంఘటనా శిల్పం.[27]అంటారు. ఈ సంఘటనాశిల్పం ఏకవీర బలిపీఠం సినిమా మలచిన విధానం విశ్లేషించే ప్రయత్నం చేస్తాను.

ఏకవీర సినిమా విషయానికి వస్తే ఇందులో కుట్టాన్ ప్రేమించిన అమ్మాయి గురించి తల్లిదండ్రులకు చెప్పడానికి ఇంటికి వస్తాడు. అప్పుడు తను అనుకోకుండా మరొక విషయంలో కల్పించుకోవడం ద్వారా తనకు తెలియకుండా కుట్టాన్ ఏకవీరను పెళ్లి చేసుకునే ఒప్పందం చేసుకున్నాడు. ఇదంతా ప్రేక్షకుడికి ముందుగానే తెలుస్తుంది కాని ఆ పాత్రకు తెలిసే అవకాశం లేకుండా పోయింది. ఇది సంఘటనా శిల్పం.

ఇందులో రెండు సంఘటనలున్నాయి. ఒక్కటి తను ప్రేమించిన అమ్మాయి దూరమవ్వడం. రెండవది మరొక అమ్మయిని పెళ్లి చేసుకుంటానని మాట ఇవ్వడం. ఇందులో తనకు తెలియకుండా మరొకరిని పెళ్లి చేసుకుంటానని తనే మాట ఇవ్వడం అనేది శిల్పం. ఇది అనూహ్యంగా జరిగింది. ఈ సంఘటన సినిమా మొత్తాన్ని మలుపు తిప్పింది. తద్వారా కుట్టాన్ ఏకవీరను పెళ్లి చేసుకోవడం జరిగింది. ఏకవీరను పెళ్లి చేసుకున్న కుట్టాన్ మీనాక్షిని మరిచిపోలేక ఏకవీరను ప్రేమించలేక మానసిక సంఘర్షణకు లోనౌతాడు. ఇది సినిమా మొత్తాన్ని ప్రభావితం చేసింది ఇదంతా సంఘటన శిల్పం.

బలిపీఠం సినిమా విషయానికి వస్తే అరుణను చూడటానికి ఆసుపత్రికి వచ్చిన భాస్కర్ అనుహ్యాహంగా అరుణ హృదయ వేదనవిని ఆమెను పెళ్లి చేసుకోవడానికి ఒప్పుకున్నాడు. ఇదే సంఘటన శిల్పం. ఈ సంఘటన తరువాతి సన్నివేశాలకు దారితీసింది. అరుణను పెళ్లి చేసుకున్న భాస్కర్, అక్కడి నుండి సినిమాలో కథలో మార్పులు అనివార్యమైంది.

---

[27] తెలుగు సినిమా సాహిత్యం:కథ–కథనం–శిల్పం.పుట–229:2004

ఇక్కడ రెండు సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఒకటి అరుణను భాస్కర్ పెళ్లి చేసుకుంటాడని భావించలేదు. మరొకటి అరుణ బతుకుతుందని భాస్కర్ కూడా భావించలేదు. ఈ రెండు సంఘటనలు మరిన్ని సన్నివేశాలు రావడానికి సినిమా ముందుకు కదలడానికి దారి తీసింది. ఇదే ఇక్కడ సంఘటనలో దాగి ఉన్న శిల్పంగా చెప్పవచ్చు.

5.8.4. సంఘర్షణ శిల్పం

'ప్రతి నాటకం ఏదో ఒక సంఘర్షణను చిత్రించి తీరాలి. ముగింపు రాజీయో, వినాశనమో, లేక జీవితంలో లాగా ముగింపేలేక పోవడమో జరగవచ్చు కానీ సంఘర్షణ మాత్రం తప్పనిసరి. సంఘర్షణ లేకుంటే నాటకమే లేదు[28] అంటారు బెర్నాడ్ షా. దీనిని బట్టి చూస్తే నాటకంలో సంఘర్షణ ప్రాముఖ్యం తెలుస్తుంది. దీనిని తిరిగి రెండు రకాలుగా విభజించవచ్చు. బాహ్య సంఘర్షణ, అంతర్గత సంఘర్షణ. సంఘటనమూలంగా ఉత్పత్తి అయ్యేది సంఘర్షణ. ఒక సంఘటన జరిగాక సంఘర్షణ జరగకపోతే ఆ సంఘర్షణ మన్నుతిన్న పాములంటిది. ఈ సంఘర్షణ నాటకీయతకు ప్రాణం. అది లేకపోతే కథ లేదు. నాటకం లేదు. ఈ సంఘర్షణ సంభాషణ పరంగా ఉండవచ్చు, మౌనంగా ఉండవచ్చు, మౌనంగా ఎదిరించవచ్చు, కొత్త ఎత్తుగడలతో ఉండవచ్చు.[29] ఈ సంఘర్షణ సినిమాలో నాయకుడు ప్రతినాయకుడి మధ్య కావచ్చు, భార్య భర్తల మధ్య కావచ్చు, ప్రేయసి ప్రియుడి మధ్య ఇలా మరేదైనా కావచ్చు. జరిగిన సంఘటన ఇద్దరి మధ్య సంఘర్షణకు దారి తీస్తుంది. సహజంగా సంఘర్షణ కథానాయకుణ్ణి లక్ష్యం వైపు మళ్ళించి అతడి విజయానికి దోహదపడుతుంది.

ఏకవీర సినిమా విషయానికి వస్తే వీరభూపతి ప్రేమించిన ఏకవీర అతడితో వెళ్లిపోయి జీవించడానికి సిద్ధంగా ఉంది. అందుకు అనుగుణంగా ప్రణాళిక వేసుకుంటుంది. ఇంతలో అనూహ్యంగా ఏకవీర తండ్రి ఆమెను అడ్డుకుంటాడు. దీనితో ఏకవీర వెనక్కి తిరిగి వెళ్ళిపోతుంది. ఏకవీర తండ్రిని ఎదిరించి ముందుకు వెల్లవచ్చు కానీ ఆ పని ఏకవీర

[28] నాటక విజ్ఞాన సర్వస్వం:పుట-609:2008

[29] తెలుగు సినిమా సాహిత్యం:కథ-కథనం-శిల్పం.పుట-237:2004

చేయలేదు. ఈ సన్నివేశంతో ఏకవీర తను ప్రేమించిన వాడిని కోల్పోవల్సి వచ్చింది. తండ్రి ఏకవీరను అడ్డుకున్న సంఘటన తరువాత ఆమెలో సంఘర్షణకు దారితీసింది. దీనిని అంతర్గత సంఘర్షణ చెప్పవచ్చు. తద్వారా సినిమా మలుపుకు దారితీసింది. సినిమాలో నాటకీయత చోటుచేసుకుంటు కథ ముందుకు సాగింది. కుట్టాన్ ను పెళ్లి చేసుకున్న ఏకవీర అతడితో వైవాహిక సుఖానికి నోచుకోలేక పోయింది. ఇది తీవ్ర రూపం దాల్చి చివరకు మామ ఉదయాన్ సేతుపతి ముందు *"ఎంతటి రాచకార్యమైనా ఇల్లాలితో ఒక్క మాటైనా చెప్పకుండా వెళ్ళడం న్యాయమేనంటారా? మరి తాళికట్టిన కులవధు అంతులేని ఏకాంతానికి బలిపశువా"* అనడం సంఘటన మూలంగా వచ్చిన సంఘర్షణగా చెప్పవచ్చు. ఇదంతా సంఘర్షణ శిల్పంలో భాగంగా చెప్పవచ్చు.

మరొక సన్నివేశంలో కుట్టాన్ పరిస్థితి కూడా అలాంటిదే. తను ఇచ్చిన మాట వల్ల అక్కడి సంఘటన కుట్టాన్ మనసులో సంఘర్షకు దారితీసింది. ఏకవీర తనను ప్రేమించు అని కుట్టాన్ ను వేడుకున్నప్పుడు అతడు నా మనస్సు నా అధినంలో లేదు మరొకరిని ప్రేమించాను. ఈ జన్మకు ఇంతే అంటాడు. అప్పడి నుండి అతడు ప్రేయసి కోసం తపిస్తూ, ఆమె జ్ఞాపకాల్లో జీవిస్తూ కాలం వెల్లదీయడం ఇదంతా సంఘర్షణ శిల్పంగా చెప్పవచ్చు.

బలిపీఠం సినిమా విషయానికి వస్తే అరుణ తార గురించి తెలుసుకోవడానికి భాస్కర్ ఉత్తరాలు, అతడి డైరి చదువుతుంది. అవకాశం వచ్చినప్పుడు అతడిని నిలదీయాలని అందుకోసం ఎదురుచూస్తుంది. ఇంతలో తార భాస్కర్ ను వెతుక్కుంటూ అరుణ ఇంటికి వస్తుంది. అప్పుడు అరుణ తారను అవమానించి పంపుతుంది. అనంతరం భాస్కర్, అరుణ మధ్య తార విషయమై ఘర్షణ చోటు చేసుకుంటుంది. అప్పుడు అరుణలో ఉన్న కోపం, ద్వేషం మొత్తం భాస్కర్ పై వెల్లగక్కుతుంది. ఇదంతా సంఘర్షణ శిల్పంగా చెప్పవచ్చు. భాస్కర్ అరుణను పెళ్లి చేసుకున్న సంఘటన నాటకీయంగా మారి సంఘర్శణకు దారి తీసింది. ఈ సంఘటన ఫలితమే అరుణ భాస్కర్ ను నిలదీయడం జరిగింది. అరుణ ఇలా మాట్లాడానికి

కారణాలు అనేకం భాస్కర్ బంధువులు ఇంటికి రావడం. వారు చేసిన అల్లరి, లక్ష్మిని భాస్కర్ సినిమాకు తీసుకు పోవడం, ఇవన్ని సంఘర్షణ శిల్పంలో భాగంగా చెప్పవచ్చు.

5.8.5. సన్నివేశ కల్పనా శిల్పం

'ఒకే అంశం లేదా ఉహా (idea) మీద నడిచే కొన్ని దృశ్యాల సమూహం సన్నివేశం[30] మంచి స్థితి, కలయిక, గుంపు, చోటు, చేరువ, ఆకారం, ఇల్లు, ఉనికి, పట్టు, నడుమ చొప్పించడం, నగరం చుట్టూ ఉండే బయలు, దండు విడిచిన చోటు, శిఖరం.[31] అనే నిఘంటుక అర్థాలున్నాయి. వీటిని పరిశీలిస్తే సన్నివేశం అనేది ఒకగుంపు, కలయికగా భావించవచ్చు. సినిమా విషయంలో కొన్ని దృశ్యాలు ఒకే అంశాన్ని ఆధారంగా చేసుకొని సినిమా ముందుకు నడవడాన్ని సన్నివేశంగా భావించవచ్చు. ఇందులో కొన్ని సన్నివేశాలు కథకు బలం కలిగిస్తూ ముందుకు తీసుకు వెళ్ళితే, మరికొన్ని సన్నివేశాలు కథకు సంబంధం లేకుండా సినిమాలో కనబడుతాయి. ఇందులో ప్రతి సన్నివేశం ఒక అర్థం ఉంటుంది. ఆ సన్నివేశం కథానాయకుని లక్ష్యానికి తోడ్పడటం గాని, అతడి లక్ష్యానికి భంగం కలిగించడం గాని జరుగుతుంది. ఇలా దారి తీసే సన్నివేశాలను సన్నివేశ కల్పనా శిల్పంగా భావించవచ్చు.

ఏకవీర సినిమాలో మొదటి సన్నివేశంలో వీరభూపతి కుట్టాన్ మధ్య చిత్రీకరించిన దృశ్యం చూసినట్లయితే సినిమాలో ఏమి జరగబోతుందో దర్శకుడు మొదటి సన్నివేశం ద్వారా ప్రేక్షకులకు స్పురించే విధంగా సన్నివేశ చిత్రణ చేశాడు.

కుట్టాన్: *ఉభయ సంధ్యలు ఉభికి వస్తున్న మధుర ప్రభాతం. పరమేశ్వరుడు ప్రపంచానికి అందిస్తున్న ప్రణయ పాఠం.*

వీరభూపతి: *సృష్టికి జీవకలలద్దుతున్న సూర్య కిరణాలు ఏ చిత్ర కారుని కుంచెకు అందని సువర్ణ చిత్రాలు....*

---

[30] తెలుగు సినిమా సాహిత్యం:కథ–కథనం–శిల్పం.పుట–238:2004

[31] తెలుగు–తెలుగు నిఘంటువు: పుట–1021:2011

వీరభూపతి: *ఓహ్ ఆకులు అగుపించని పద్మం*

కుట్టాన్: *ఓహ్ రేకులు విప్పిన శతపత్రం ....*

తి. నా: *సృష్టిలో సౌందర్యాన్ని చూడగలిగే వారెందరు? ఆ చూసిన అందాన్ని అందుకోవడానికి ఉరకలు వేసే వారెందరు? అది తెలుసుకోవడానికే మేము చేసిన చమత్కారమిది. బాగుంది మిత్రులిద్దరూ సౌందర్యారాధకులే ఇద్దరు సాధకులే కాని ఇద్దరు ఒకే అందం కోసం పందెం వేస్తున్నారు. ఇది ఎంతకు దారితీస్తుందో*[32]

ఇది ఏకవీర సినిమాలో మొదటి సన్నివేశంగా భావించవచ్చు. ఈ సన్నివేశం తరువాతి సన్నివేశాలకు అనుబంధంగా ముందుకుసాగుతుంది. మరిన్ని సన్నివేశాలు సినిమాలో రావడానికి, కథ ముందుకు సాగడానికి ఆధారమైన సన్నివేశమిది. ఇక్కడ సన్నివేశ శిల్పం ద్వారా దర్శకుడు జరగబోయే కథను ప్రేక్షకులకు చూపించే ప్రయత్నం చేశాడు. పాత్రల మాటల ద్వారా వారి మనసులోని భావాలను అంచనావేసే వీలుంది. కుట్టాన్ సూర్య కిరణాలను చూసినప్పుడు అన్న మాటలు విన్నట్లయితే అతడు దైవ భక్తుడని, యువరాజని ప్రేక్షకులు అర్థం చేసుకునే అవకాశం ఉన్నది.

ఇక వీరభూపతి మాటలు వింటే అవే సూర్యకిరణాలు చూసి వాటిని *"సృష్టికి జీవకలలద్దుతున్న సూర్య కిరణాలు ఏ చిత్రకారుని కుంచెకు అందని సువర్ణ చిత్రాలు"* అంటూ తనలోని కళను వ్యక్తం చేస్తాడు. ఆ కిరణాలను కళాత్మకంగా మనస్సులో ముద్రించు కుంటాడు. దీనిని బట్టి ప్రేక్షకుడు వీరభూపతి సినిమాలో చిత్రకారుడని భావించేందుకు అవకాశం ఏర్పడింది. ఈ విధంగా దర్శకుడు మొదటి సన్నివేశంలో సినిమాలో ఏమి జరగబోతుందో ఒకే ఒక్క సన్నివేశంలో తేటతెల్లం చేశాడు.

ఇక్కడ ఇద్దరు మిత్రులు ఒకే అందం కోసం ప్రయత్నిస్తున్నారని ఇది ఎంతకు దారితీస్తుందో అని యువరాజు అనడంతో కుట్టాన్, వీరభూపతి ఆ పద్మానికి దూరంగా

---

[32] ఏకవీర సినిమా:పుట–1

జరుగుతారు. ఈ సన్నివేశాన్ని బట్టి కథలో కుట్టాన్, వీరభూపతి ఇద్దరు ఒకే యువతి కోసం పోటిపడుతున్నారని తెలుస్తుంది. మిత్రులు ఇద్దరు ఒకరికోసం మరొకరు ఆ యువతిని వదులుకుంటారని కూడా ప్రేక్షకులకు తేటతెల్లం అయ్యేటట్లు మొదటి సన్నివేశంలోనే చూపించే ప్రయత్నం చేశాడు. ఐతే ఇక్కడ ఒక్క మెలిక పెట్టి కథను ముందుకు తీసుకు పోయాడు. ఇద్దరు మిత్రులు ఎలా పోటిపడుతారు? ఒకరికోసం ఒకరు ఎలా యువతిని వదులు కుంటారో మాత్రం చెప్పలేదు. కానీ వాస్తవానికి సినిమాలో జరిగింది మాత్రం మరొకటి. ఒకే అమ్మాయి కోసం ఇద్దరు పోటిపడటం కాదు. ఒకరు ప్రేమించిన యువతిని మరొకరు ఒకరికి తెలియకుండా మరొకరు పెళ్లి చేసుకోవడం. ఒకరి పెళ్ళికి మరొకరు వెళ్లకపోవడం కొసమెరుపుగా చెప్పవచ్చు. ఇది సన్నివేశ శిల్పం ద్వారా దర్శకుడు ప్రేక్షకులకు ఒక్క మాటలో పాత్రల స్వభావం, సినిమా లోని శిల్పం, ఇతివృత్తాన్ని మొదటి సన్నివేశంలోనే చిత్రీకరణ చేశారు.

బలిపీఠం సినిమా విషయానికి వస్తే భాస్కర్ అరుణను చూడటం ఆమెను పెళ్లిచేసుకుని ఆమె కోరిక తీరుస్తాడు. ఇంతటితో అరుణ కోరిక తీరింది కావున సన్నివేశాలు సమాప్తం కావచ్చు, కానీ కథలో వచ్చిన మార్పుల వల్ల మలుపులతో మళ్ళీ సన్నివేశాలు కొనసాగింపు చూడవచ్చు. ఇలా సినిమా చివరకు అరుణ కోరిక తీరుతుంది. ఇదంతా సన్నివేశాకల్పనా శిల్పంలో భాగంగా చెప్పవచు. ఈ సన్నివేశాలు అనేవి సినిమా నడుస్తున్న ప్రదేశాన్ని, సందర్భాన్ని, సమయాన్ని సూచిస్తాయి. కొన్ని సన్నివేశాల సమాహరమే సినిమాగా రూపాంతరం చెందుతుంది. ఒక సినిమాలో దాదాపుగా నలబై నుండి అరవై వరకు సన్నివేశాలు ఉంటాయి. ఈ సన్నివేశం కథ నడుస్తున్న ప్రదేశాన్ని చూపించడమే కాకుండా, సమయం, సందర్భం, పాత్రలు, లోపల, బయట, మొదలగు విషయాలన్నిటిని సన్నివేశ శిల్పంలో చూడవచ్చు. రచయిత, దర్శకుడు సన్నివేశం ద్వారా తాను చెప్పదలచిన విషయాన్నీ సంభాషణలు లేకుండా చెప్పేందుకు ప్రయత్నిస్తాడు.

బలిపీఠం సినిమాలో చావు బతుకుల మధ్య ఆసుపత్రిలో ఉన్న అరుణను డాక్టర్ ఓదార్చుతూ ఆమె కోరిక తప్పకుండ నెరవేరుతుంది అనడం సినిమాలో చూడవచ్చు.

అరుణ: *బాబాయ్ నుదుట పెద్ద కుంకుమ బొట్టు, మేడలో పచ్చనితాడు, జేడలో తెల్లని పువ్వులు చేతికి గాజులు కాళ్ళకి పసుపు ఉంటె ముత్తైదువలా ఉంటారని ఇది తుడుచుకు పోయిన తరువాత తెలిసింది బాబాయ్. బాబాయ్ నేనిలాగే చచ్చిపోవాలా? పొయ్యేటప్పుడైనా ఒక పుణ్య స్త్రీగా పసుపు కుంకుమలతో పోవాలని ఉంది. నా ఆశ తీరుతుందా? బాబాయ్.*

డాక్టర్: *ఆ తీరుతుందమ్మా, తీరుతుంది.*

అరుణ: *ఆ నాపిచ్చిగాని పోయి పోయి కోరికా తీరుతుందా అని ఒక డాక్టర్ ను అడిగితే తీరదని చెప్తాడా బాబాయ్.*

డాక్టర్: *లేదమ్మా నీ ఆశ తప్పకుండా తీరుతుంది. మూఢ నమ్మకాలు సనాతనాచారాలు పాతుకు పోయిన ఆరోజుల్లోనే వితంతు వివాహాల్ని పునరుద్ధరించారమ్మ. ఆనాడు కందుకూరి వీరేశలింగం గారు నాటిన మొక్కలు నేడు మహావృక్షాలై చిగురిస్తున్నాయ్. ఆ బాటలో నడుస్తున్నా మనుషులు ఉన్నారమ్మ మనుషులు ఉన్నారు.*

సినిమాలో దర్శకుడు మొదటి సన్నివేశంలోనే ఏమిజరగబోతుందో సూచన ప్రాయంగా ప్రస్తావించాడు. డాక్టర్ తో అరుణ తన చివరి కోరిక నేరవేరకుండానే చనిపోతున్నందుకు బాధపడుతుంది. దీనికి స్పందించిన డాక్టర్ అరుణ కోరిక తప్పక నెరవేరు తుందని భరోసా ఇస్తాడు. ఈసన్నివేశంలో దర్శకుడు అరుణ ఆరోగ్య పరిస్థితిని గుర్తుచేస్తూనే, భాస్కర్ ఆమెను పెళ్లి చేసుకుంటాడని చెప్పడం అని మొదటి సన్నివేషంలోనే చిత్రీకరణ చేశారు. భాస్కర్ సంస్కర్త అని ప్రేక్షకులు గ్రహించే అవకాశం ఉన్నది. అనంతరం వచ్చే సన్నివేశాలు మొదటి సన్నివేశానికి అనుబంధంగా కొనసాగుతాయి. ఈ సన్నివేశంలో శిల్పం

ద్వారా కథను పరిచయం చేస్తూ ప్రేక్షకులకు సినిమాలో ఉత్కంఠ కలిగేలా సన్నివేశాన్ని మలిచాడు.

5.8.6. సంభాషణ రచనా శిల్పం

కథను నడిపించేది పాత్రలను పరిచయం చేసేది సంభాషణ. ఈ సంభాషణల వల్లనే సినిమాలో, నాటకంలో నాటకీయతను సాధించవచ్చు. రచయిత నవలలో వర్ణనల ద్వారా నడిపిన కథాకథనాన్ని దర్శకుడు సినిమాలో సంభాషణల ద్వారా కథాకథనాన్ని ప్రేక్షకుల మనస్సులోనికి తీసుకుపోతాడు. ఒక విధంగా చెప్పాలంటే సినిమాకు, నాటకానికి సంభాషణలే ప్రాణం.

ఏకవీర సంభాషణలు సామాన్య ప్రేక్షకులకు కూడా అర్థమయ్యే విధంగా చిన్న చిన్న పదాలతో ఉండాలి. అప్పుడే చెప్పదలిచిన భావం ప్రేక్షకులకు స్పష్టంగా సులువుగా చేరుతుంది. సంభాషణలు మరి సుదీర్ఘంగా ఉండకుండా సులువుగా సరళంగా ఉండాలి. అప్పుడే ప్రేక్షకులకు అందులోని భావాన్ని ఆస్వాదించగలరు. ఏకవీర సినిమా విషయానికి వస్తే ఇందులోని సంభాషణలు కొంత కవితాత్మకంగా ఉన్నాయి.

సేతుపతి: *ఏకవీర ఏమిటి గుర్తులు?*

ఏకవీర: *నిరాశామయ జీవితంలో ఆశలకు గుర్తులు*

సేతుపతి: *కాదు రంపపు కోతకు గురౌతున్న నా హృదయం రక్తాశ్రువులు. ఆ ఎండిపోయిన తీగ నీ దృష్టికెలా ఉందొ చెప్పు? నేను నీ మెడకు తగిలించిన ఉరితాడులా...*

ఏకవీర: *అలా ఎందుకనుకోవాలి? మీ విశాల హృదయంలో చోటు దొరకితే అకాల వసంతం రాదా? ఈ ఉరితాడు విరిదండ కాదా*[33].

[33] ఏకవీర సినిమా కథ:పుట – 40

ఈసంభాషణలు కవితాత్మకంగా ఉన్నాయి. ఏకవీర నిరాధరణకుగురౌతు, జీవితం నిస్సారంగా మారిందని అంటుంది. ఇద్దరి మధ్య సాగిన సంభాషణలో సామన్యమైన పదజాలం కాకుండా కవితాత్మకంగా సాగడం చూడవచ్చు.

బలిపీఠం సినిమా విషయానికి వస్తే భాస్కర్, అరుణ ఇద్దరి మధ్య నడిచిన సంభాషణలు అప్పటి వారి మానసిక స్థితిని వ్యక్తం చేస్తూన్నాయి.

భాస్కర్: *ఎవరు లేరనుకున్నా మీకు చాలా మంది ఉన్నారని చెప్పి తీసుకువచ్చాను.*

అరుణ: *ఎంత మంది ఉన్న నేను ఇక ఉండను. అందుకే వెల్లెనాటికి నాకోసం నా శవం మీదా రెండు కన్నీటి బొట్లు రాల్చే నా మనిషి కావాలని ఒక పిచ్చి కోరిక కోరాను. అది తీరదని నాకు తెలుసు.*

భాస్కర్: *అలా ఎందుకనుకోవాలి?*

అరుణ: *విరిగి పోయిన కొమ్మకు ఎవరైనా ఉయ్యాలా వేస్తారా? చెప్పండి.*

భాస్కర్: *నిజంగా ఆ కొమ్మ మీదా అభిమానం ఉన్నవాళ్ళైతే విరిగిన చోటకట్టు కట్టి మళ్ళీ ఆ కొమ్మను చిగురింపజేస్తారు"*

ఈ సంభాషణల ద్వారా అరుణ మానసిక పరిస్థితిని అంచనా వేయవచ్చు. అరుణ ఇక తను జీవించలేనని తెలిసి చివరి కోరిక తీరకుండా చనిపోతున్నానని బాధ పడుతుంది. ఆ సందర్భంలో నేను ఉన్నానని భాస్కర్ ఆమెకు ధైర్యం చెప్పడం ఈ సన్నివేశంలో చూడవచ్చు. ఇక్కడ సంభాషణలు సాధారణంగా కాకుండా కవితాత్మకంగా ఇద్దరి మధ్య కొనసాగాయి. ఇలా సినిమాలో సంభాషణలు కవితాత్మకంగా సాగినవి మరిన్ని గుర్తించే అవకాశం ఉన్నది.

5.8.7. నేపథ్య శిల్పం

నేపథ్యం అనే పదానికి 'తెరవెనుక భాగం, కార్యరంగానికి వెనుక భాగం, పూర్వ రంగం,

అలంకారం, నైపథ్యం[34] అనే అర్థాన్ని నిఘంటువులు సూచిస్తున్నాయి. నేపథ్య శిల్పాన్ని గురించి పరుచూరి గోపాలకృష్ణ *"తెలుగు సినిమా సాహిత్యం కథ కథన శిల్పం"* గ్రంథంలో *"జరుగుతున్న దృశ్యాన్ని ఎలివేట్ చేసే వాతావరణాన్ని సృష్టించడమే నేపథ్య శిల్పం*[35] అంటారు.

చలనచిత్రంలో ప్రేక్షకుడు చూస్తున్న దృశ్యానికి అనుగుణంగా వెనకాల అలంకారం ఉంటె దానిని నేపథ్యం అనవచ్చు. అందులో స్మశానం, వర్షం కురవడం, ఉరుములు మెరుపులు, సముద్రం, ఎండిపోయిన కొమ్మలు, మొదలగు సన్నివేశాలను దృశ్యానికి అనుకూలంగా నేపథ్యాన్ని చిత్రించాల్సి ఉంటుంది. ఇందులో ధ్వని కూడా ప్రధానమైనది. ధ్వని ప్రేక్షకుడిని సన్నివేశానికి తగినట్లు స్పందిచే విధంగా మానసికంగా అతడిని సిద్ధం చేస్తుంది. ఆ సన్నివేశం జరుగుతున్నప్పుడు నేపథ్యం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇక్కడ సంభాషణల కంటే నేపథ్యం అనేది ప్రేక్షకుడి మీద ఎక్కువ ప్రభావం చూపుతుంది. తద్వారా అతడు అందులోని రసాన్ని అస్వాదిస్తాడు.

ఏకవీర సినిమా విషయానికి వస్తే ఇందులో ఏకవీర వీరభూపతి పెళ్లి విషయమై కుట్టాన్ కు చెప్పినప్పుడు అతడు ఆనందంతో వీరభూపతి గురించి మాట్లాడుతూ *"అర్థాంగిని ఆదరించమని ఆమె అనురాగాన్ని నిరాకరించావద్దని పదేపదే నా చెవిలో ఇల్లు కట్టుకుని చెప్పిన సౌజన్య మూర్తి వీరభూపతి. వెళ్ళాలి వెంటనే వెళ్ళాలి అతనికి ఈ శుభవార్త నేనే అందజేయాలి"* అంటూ ఉహ్సాహంతో ఏకవీరను ముద్దుపెట్టుకుంటాడు. అంతవరకూ కుట్టాన్ నీడకూడా తగలని ఏకవీర ఒక్క సారిగా భర్త ముద్దుపెట్టుకోవడంతో పులకించిపోతుంది. దీనిని దర్శకులు నేపథ్యంలో వాటర్ పౌంటేన్ ను చూపించారు. ఇది ఆమెలోని మానసిక స్థితికి నేపథ్యంగా మలచబడింది.

---

[34] తెలుగు–తెలుగు నిఘంటువు: పుట–602:2011

[35] తెలుగు సినిమా సాహిత్యం:కథ–కథనం–శిల్పం.పుట–295:2004

కుట్టాన్ ఆమెను ఆదరించలేదని తెలుసుకున్న ఏకవీర మానసిక వ్యథతో కుంగిపోతుంది. తను ఇక బతికి వృథా అని భావిస్తుంది. అప్పుడు కుట్టాన్ అక్కడ ఉన్న తీగను చూపిస్తూ *"ఆ ఎండిపోయిన తీగ నీ దృష్టికి ఎలా ఉందొ నేను చెప్పనా నేను నీ మెడకు తగిలించిన ఉరితాడులా*[36] అన్నప్పుడు సన్నివేశానికి తగిన విధంగా నేపథ్య శిల్పం కనబడుతుంది. నిరాదరణకు గురైన ఏకవీర తన మానసిక స్థితిని, ప్రేక్షకుల ముందుంచడానికి ఎండిపోయిన తీగను దర్శకులు నేపథ్యంలో చూపించారు. ఈ తీగలాగే తన జీవితం ఎండి పోయిందని అటు ఏకవీరకు, ఇటు ప్రేక్షకులకు నేపథ్యంలో చక్కగా చూపించారు.

తను ప్రేమించిన ప్రేయసి వీరభూపతి భార్య అని తెలిసినప్పుడు కుట్టాన్ మసులో చెలరేగే అలజడులను ఉప్పొంగి పోతున్న వైగైతో పోల్చి చూపించారు. ఇది సన్నివేశానికి తగిన నేపథ్యంగా దర్శకులు సినిమాలో మలిచి ప్రేక్షకుల ముందుంచారు. దీనిని చూస్తున్న ప్రేక్షకులు ఉప్పొంగిపోతున్న వైగైనది వలె కుట్టాన్ రగిలిపోతున్నాడని సూచించే ప్రయత్నం చేశారు. ఇలా ఏకవీర సినిమాలో సందర్భానుసారంగా నేపథ్య శిల్పం పోషించబడటం సినిమాలో చూడవచ్చు.

బలిపీఠం సినిమా విషయానికి వస్తే భాస్కర్ హైదరాబాద్ వెళ్ళే ముందు తార ఉత్తరం రాస్తుంది. ఇందులో తను భాస్కర్ ను ప్రేమిస్తున్నట్లు దానికి తిరిగి జవాబు రాయమని అంటుంది. భాస్కర్ హైదరాబాద్ వెళ్ళిన తరువాత ఆమెకు ఒక ఉత్తరం రాస్తాడు. అది చదవకుండానే తార రెట్టించిన ఉత్సాహంతో దానిని తీసుకుని సముద్రం వద్దకు వెళ్ళుతుంది. అప్పుడు తార ఉత్సాహంతో గాలిలో తేలుతుంది అనేవిదంగా ఆకాశాన్ని దృశ్యంలో చూపించారు. అనంతరం తార ఉత్తరం చదివిన తరువాత ఆమె హృదయ వేదనను సముద్రంతో పోల్చి చూపించారు. ఉత్తరం నేలపై పడుతుంది. సముద్ర కెరటాలు వెనక్కి వెళ్ళుతాయి. తార మానసిన పరిస్థితిని దర్శకులు సముద్ర కెరటాలను ప్రతీకగా చూపించారు.

---

[36] ఏకవీర చిత్రకథ:పుట–40

ఇదంతా సన్నివేశానికి తగిన నేపథ్యాన్ని చిత్రించారు. ఈ మొత్తం దృశ్యాన్ని నేపథ్య శిల్పంగా చెప్పవచ్చు.

5.8.8. అభినయ శిల్పం

రంగస్థలం మీద నటీనటుల శారీరక, మానసిక వాచిక కలాపం. నటుడు తాను ధరించిన పాత్ర సుఖదుఃఖాది అవస్థలను, హావాభావ, విలాసాది చేష్టలను, వ్యక్తీకరిస్తూ, ఆ పాత్రే మన ముందు ప్రత్యక్షమైందని భ్రమింపజేసి, రసానుభూతి కలిగించే ప్రక్రియే అభినయం.[37] నవలలో లేనిది నాటకం, సినిమాలో మాత్రమే ఉండేది అభినయం. మానవుడు తను చెప్పదలిచింది మాటల ద్వారా చెప్పకుండా కాళ్ళు, చేతులు, తల, మొదలగువాటి ద్వారా అతడు చెప్పదలిచిన భావం స్ఫురించేటట్టు, అది ఇతరులకు అర్థమయ్యేలా ఉండటాన్ని అభినయం అంటారు. దీనిని తిరిగి నాలుగు విధాలు '*ఆంగీకాభినయం, వాచికాభినయం, ఆహార్యాభినయం, సాత్వికాభినయం*[38] గా చెప్పవచ్చు.

సినిమాలో పాత్రలు సంభాషణలతో పాటు, అభినయం ద్వారా కూడా కథను రక్తి కట్టిస్తారు. ఉదాహరణకు: నవలలో అతడు ఖంగుతిన్నాడు అని రాస్తే సరిపోతుంది. దానిని నవలలో ఎలా ఖంగుతిన్నాడో చూపించలేము. కానీ సినిమాలో, నాటకంలో, దానిని పాత్ర అభినయం ద్వారా చేసి చూపించవచ్చు. సంభాషణలకు అభినయం తోడైతే సినిమాలో ప్రేక్షకులు రసానందంలో మునిగిపోతారు. అలా కాకుండా సంభాషణలకు అభినయానికి భిన్నంగా ఉంటె రసభంగం తప్పదు. సినిమా ప్రారంభంలో మూఖి చిత్రాలకు సంభాషణలు లేవు. కేవలం అభినయం మాత్రమే ఉండేది. కాలక్రమంలో సినిమాలకు సంభాషణలు అవసరమయ్యాయి. సినిమాలో సంభాషణలు కచ్చితంగా ఉండితీరాల అంటే? సంభాషణలు

---

[37] నాటక విజ్ఞాన సర్వస్వం:పుట–191–192:2008

[38] పైదే, పుట–192:2008

లేకున్నా అభినయం ద్వారా సినిమాను రక్తికట్టించవచ్చని ***పుష్పకవిమానం*** సినిమా ద్వారా దర్శకులు నిరూపించారు.

5.8.8.1.ఆంగీకాభినయం

'అంగవిన్యాసంతో భావాన్ని వ్యక్తికరించడమే ఆంగీకాభినయం లేక అంగాభినయం ఈ అంగాభినయానికి కూడా లోకమే ప్రమాణం. ఇది వృత్తానుకారణం. లోకంలోని ప్రజలు ఏయే అవస్థలలో కరచరణాదులను ఎలా కదుపుతున్నారో, బాగా గుర్తించి ఆయా విన్యాసాలను అభ్యసించి తనవిగా చేసుకొని రంగస్థలం మీద ప్రదర్శించాలి.[39] నటుడు తన కాళ్ళు, చేతులతో చేసే విన్యాసాలన్ని ఇందులో భాగంగా వస్తాయి. నటుడు నిలబడిన విధానం, నడిచే విధానం, తన ఆమోదాన్ని లేదా వ్యతిరేకతని తెలియజేయడం. తొడలు చరిచి, మీసం మేలి తిప్పి ఛాలెంజ్ చేయడం, దీవించడం, మెచ్చుకోవడం మొదలైనవన్నీ ఇందులోనికే వస్తాయి.

ఏకవీర సినిమా విషయానికి వస్తే వీరభూపతి, కుట్టాన్ మధ్య బలప్రదర్శన జరిగిన తరువాత ఇద్దరు బాగా యుద్ధం చేశారు, ఇద్దరు విజయం సాధించారు. అని వారిని అభినందిస్తూ తిరుమల నాయకుడు ఒకే రకమైన రెండు బహుమతులు ప్రధానం చేస్తాడు. ఈ సందర్భంలో తిరుమల నాయకుడి అభినయం అంగీకాభినయానికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. *"శభాష్ ఇద్దరు ఇద్దరే! విచ్చుకత్తులు చిచ్చర పిడుగులు. ఇంతటి పరాక్రమ ప్రదర్శనకు మిమ్మల్ని మీ గురువులను మనసారా అభినందిస్తున్నాను[40]"* అని కుట్టాన్ ను, వీరభూపతిని ఉద్దేశించి అంటాడు. దీనిని సినిమాలో అంగీకాభినయ శిల్పం ద్వారా చూడవచ్చు. వీరభూపతి, కుట్టాన్ ఇద్దరినీ తిరుమల నాయకుడు అభినందిస్తూ వారికి ఒకే

---

[39] నాటక విజ్ఞాన సర్వస్వం:పుట–203:2008

[40] ఏకవీర:పుట–14:1981

రకమైన అందగత్తె విగ్రహాలు బహుమానంగా ఇస్తాడు. అప్పుడు అతడు సంభాషణల కంటే మిన్నగా అభినయం ద్వారా వారిని అభినందించడం సినిమాలో చూడవచ్చు.

బలిపీఠం సినిమా విషయానికి వస్తే భాస్కర్ అరుణను పెళ్లి చేసుకున్నాడని తెలిసిన అమల అతడిని అభినందిస్తుంది. ఈ సన్నివేశం సినిమాలో అంగికాభినయం ద్వారా చూడవచ్చు. మరొక సన్నివేశంలో భాస్కర్ నుండి అరుణ దూరంగా వెళ్ళిపోయినప్పుడు, ఆమెను తిరిగి ఇంటికి రమ్మంటాడు. అప్పుడు దానికి అరుణ భాస్కర్ ఇంటికి రానని అంటుంది. దానితో అతడు పిల్లలు తనకు కావాలని *"కోర్టు ఎం ఖర్మోయ్ నీ లాంటి పెళ్ళాన్ని చేసుకున్నందుకు కొండలే ఎక్కాల్సి వస్తుంది సన్యాసంలో చేరడానికి. నా బిడ్డల్ని ఎలా దక్కించు కోవలో నాకు బాగా తెలుసు" అంటూ* భాస్కర్ అరుణతో ఛాలెంజ్ చేసి వెళ్ళడం ద్వారా సినిమాలో అంగికాభినయం పోషించబడింది.

ఈ సన్నివేశాన్ని సినిమాలో చూసినట్లయితే భాస్కర్, అరుణకు మధ్య మాటలు మొదట నెమ్మదిగా నడుస్తాయి. భాస్కర్ చెప్పిన దానికి అరుణ వినిపించుకోదు. దానితో ఇక లాభం లేదని భావించిన భాస్కర్ ఆమెతో వాగ్వాదానికి దిగుతాడు. అప్పుడు పిల్లల విషయమై అరుణతో శపథం చేస్తాడు. దీనిని అభినయం ద్వారా ప్రేక్షకులకు మరింత సమర్థవంతంగా సినిమాలో చూపించారు. భాస్కర్ చెప్పదలిచిన విషయాన్నీ చేతులతో చేస్తూ, దానికి మాటలు కూడా జోడిస్తూ ప్రేక్షకులకు అర్థమయ్యే రీతిలో అంగికాభినయం సినిమాలో పోషించబడింది. ఈ రెండు సన్నివేశాల్లో చూపిన అభినయం, అంగికాభినయం కోవలోకి చెందుతుంది. ఈ కోవలోకి వచ్చే సన్నివేశాలు సినిమాలో మరిన్నిటిని చూడవచ్చు.

5.8.8.2. వాచికాభినయం

'మాటల ద్వారా భావాలను వ్యక్తీకరిస్తూ నటించడమే వాచికాభినయం. నటనలో వాచికాభినయానికి చాలా ప్రాముఖ్యత ఉంది.[41]

[41] నాటక విజ్ఞాన సర్వస్వం:పుట–546:2008

సినిమాలో వివిధ పాత్రలు తమ తమ భావాలను వారి భాషను ఉపయోగించి ఉచ్చారణలోని యాస, హెచ్చు తగ్గులు, నాన్చడం, నత్తిగా పలకడం, వెకిలిగా మాట్లాడటం, మాటా, పాటా మొదలైనవన్నీ ఇందులో భాగాలే. సినిమాలో దీనిని సంభాషణల్లో పాత్రలు మాట్లాడే భాష ద్వారా చూడవచ్చు. సినిమాలో పాత్రోచిత భాషకు దీనిని ఎక్కువగా ఉపయోగిస్తారు.

ఏకవీర సినిమా విషయానికి వస్తే ఇందులో భట్టు హాస్యం పండించడానికి అభినయం జోడిస్తూ చంపకంతో మాట్లాడుతాడు. వీరి మధ్య జరిగిన సంభాషణల్లో హాస్యం, వ్యంగ్యం, హేళన కనబడుతుంది.

భట్టు: *హే హే హే*

చంపకం: *హే హే హే*

భట్టు: *సంవత్సరం నుండి నిన్ను చూస్తూ లొట్టా లేస్తూనే ఉన్నాను. పట్టు కుందామంటే పాదరసంలా జరిపోతున్నావ్, ఎట్టా ?*

చంపకం: *ఎట్టా పట్టుమని ఏడాది కాలేదు. అట్టుడికినట్టుడుకు తున్నావ్, హూ కాలం కలిసి రాకపోతే కలకాలం ఇలాగే ఆ మేఘాలు లెక్క పెట్టసోస్తుందేమో?*

భట్టు: *ఎం లేక్కో , ఎం కాలమో?*

చంపకం: *కలికాలం. ఆపైన చలికాలం*

భట్టు: *ఆ పైనా*

చంపకం: *పొయ్యేకాలం ఈ ఎం చేస్తావ్ పాపం. హీ హీ అనకా*[42].

[42] ఏకవీర చిత్రకథ:పుట–27

ఇద్దరి మధ్య జరిగిన సంభాషణ పరిశీలించిన ఇందులో హేళన కనబడుతుంది. భట్టు చంపకాన్ని ప్రేమిస్తున్నాను అని చెప్పడానికి సాగిన సంభాషణల్లో చంపకం భట్టును హేళన చేస్తూ మాట్లాడుతుంది. ఇక్కడ సన్నివేశంలో వాచికాభినయాన్ని చంపకం మాటల్లో చూడవచ్చు.

బలిపీఠం సినిమా విషయానికి వస్తే జగదాంబ, సీతాపతి ఇద్దరు అరుణ భాస్కర్ కలిసి సుఖంగా ఉన్నారని తెలుసుకుంటారు. ఇక వారి వద్ద నుండి ప్రతి నెలా కొంత మొత్తంలో డబ్బులు వసులు చేసుకోవడానికి సాగిన సంభాషణల్లో వాచికాభినయం చూడవచ్చు.

"***సీతాపతి***: *సరే నూటపదహార్లే*

జగదాంబ: *నూట పదహోర్లు, నూట పదహోర్లు*

సీతాపతి: *నన్ను నన్ను చంపుకు తినవే! చంపుకు తిను! బాబు అలా ఫిక్స్ చేసేయ్"*

భాస్కర్ ఇంటిలో ఇద్దరిమధ్య జరిగిన సంభాషణల్లో సంభాషణల కంటే అభినయానికి ఎక్కువ ప్రాధాన్యం కనిపిస్తుంది. సీతాపతి అభినయం ద్వారా తనలోని భావాలను వ్యక్తం చేస్తాడు. జగదాంబ భాస్కర్ నుండి ప్రతినెల సాధ్యమైనన్ని ఎక్కువ డబ్బులు తీసుకోవాలని భావిస్తుంది. ఈ సన్నివేషంలో సీతాపతి మాటల్లోని ఆంతర్యాన్ని గ్రహించిన జగదాంబ హేళన చేస్తుంది. దానితో సహనం కోల్పోయిన సీతాపతి జగదాంబను ఉద్దేశించి తనని చంపుకు తినమంటాడు దీనిని వాచికాభినయం ద్వారా సినిమాలో చూడవచ్చు. వాచికాభినయానికి చెందిన మరిన్ని సన్నివేశాలు సినిమాలో చూసే అవకాశం ఉన్నది.

5.8.8.3. ఆహార్యాభినయం

'నాటకంలో కావ్యాన్ని వ్యక్తీకరింపచేయడంలో ఆహార్యాభినయం ప్రముఖ పాత్ర వహిస్తుంది. రంగస్థలం మీద నటీనటులు ధరించే పాత్రలను సామాజికులు గుర్తుపట్టేటట్లు

చేసే ప్రక్రియే ఆహార్యం. ఆహార్యంతో కూడిన నటనే ఆహార్యాభినయం.[43]పాత్రధారి శరీరాకృతి, పొడవు, పొట్టి, నలుపు, తెలుపు, మొదలగు వాటితో పాటు రాజు, మంత్రి, డాక్టర్ పోలీస్, యోగి, పిచ్చివాడు, రైతు, రోగి మొదలైన లక్షణాలన్ని ఆహార్యాభినయంలో ప్రతిఫలిస్తాయి. ఆయా పాత్రధారులు వాటికి తగిన విధంగా నటించడానికి దర్శకుడు వారికి తగిన విధంగా సూచనలు ఇస్తాడు.

ఆహర్యం అనేది మానవుని భౌతిక రూపానికి చెందినది. సినిమాలో నటుడు ఆపాత్రకు సంబంధించిన ఆహార్యం తప్పకుండ కలిగి ఉండాలి. పాత్రను చూడగానే ప్రేక్షకుడికి అర్థం కావాలి. ఆ పాత్రపై ప్రేక్షకుడికి ఒక అభిప్రాయం కలుగాలి. రాజు, పేద, పిచ్చివాడు, మొదలగునవి చూడగానే అందరికి ఒకే విధంగా అర్థం కావాలి. పాత్రకు ఆహార్యం భిన్నంగా ఉంటె ఆపాత్ర ఔచిత్యాన్ని కోల్పోయే అవకాశం ఉంటుంది. బీదవాడు ఖరీదైన వస్త్రాలు ధరించరాదు. అలాగే రాజు బీదవాడిగా కూడా ఉండకూడదు. మనిషిని బట్టి అతడి వేషధారణను బట్టి చూడటం ఆహార్యభినయంగా చెప్పవచ్చు. సినిమాలో, నాటకంలో పాత్ర ఆహార్యాభినయాన్ని దర్శకుడు జాగ్రత్తగా చూసుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి అంశాలు ఆహార్యాభినయ శిల్పంలో భాగంగా ఉంటాయి. ఆహార్యం అనేది బహిర్గతంగా ప్రేక్షకుడికి కనబడే అంశం.

ఏకవీర సినిమా విషయానికి వస్తే కథాంశం రాచరిక కాలానికి చెందినది. కుట్టాన్ రాకుమారుడు అతని ఆహార్యం పాత్రకు తగినట్లు కనబడుతుంది. అలాగే వీరభూపతి సామాన్య కుటుంబానికి చెందిన వాడు. సినిమా ప్రారంభంలో కనిపించే బ్రాహ్మణుడు, పూజారి, మహారాజు, మొదలగు పాత్రలు ఆహార్యం ద్వారా ప్రేక్షకులకు కనువిందు చేస్తాయి.

బలిపీఠం సినిమా విషయానికి వస్తే సినిమాలో వితంతువు ఐనా అరుణ ఆసుపత్రిలో కళా విహీనంగా చావుబతుకుల మధ్య ఉన్నట్టు కనబడుతుంది. ఈ పాత్రను చూడగానే ఆ

[43] నాటక విజ్ఞాన సర్వస్వం:పుట–222:2008

పాత్రపై ప్రేక్షకుడికి ఒక అభిప్రాయం కలిగే అవకాశం ఉన్నది. బ్రాహ్మణుడు ఐనా సీతాపతి, అతని భార్య జగదాంబ బ్రాహ్మణ గృహిణి ఉండే వస్త్రధారణ సినిమాలు ఆహార్యాభినయ శిల్పానికి నిదర్శనం. ఇక్కడ మరొక విషయం చదువుకున్న వారి ఆహార్యంలో మార్పు ఉంటుందని భాస్కర్ పాత్ర ద్వారా చూపించారు.

"కాని వీటన్నిటి కంటే ముందు నాగురించి మీరు తెలుసుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఉంది. నేను హరిజనున్ని క్షమించండి.ఈ విషయం చెప్పకుండా మిమ్మల్ని మభ్యపెట్టి మీ కోరిక తీర్చడం నా అభిమతం కాదు" ఇక్కడ చదువుకున్న హరిజన యువకుడు భాస్కర్ అతని ఆహార్యం అతని కులాన్ని తెలియకుండా చేసింది. అందువలన అరుణ అతడిని మొదట బ్రాహ్మణుడు అనుకోని ఉండవచ్చు. భాస్కర్ చెప్పడంతో హరిజనుడని అరుణకు తెలిసింది. ఐతే ఇలాంటి సందర్భాలు సహజంగా హరిజనులంటే సరిగా బట్టలు లేకుండా, స్పష్టంగా మాట్లాడరాకుండా ఉంటారని భావిస్తారు. కానీ చదువుకున్న యువకుడు భాస్కర్ అందుకు భిన్నంగా కనబడుతాడు. ఇలాంటివి పాత్రలకు కొన్ని మినహా, ఆహార్యం ద్వారా పాత్రలు తెలుసుకునే అవకాశంఉంటుంది. ఈ అంశాలన్నీ ఆహార్యాభినయ శిల్పంలో భాగంగా భావించవచ్చు.

5.8.8.4. సాత్వికాభినయం

'సత్వమనగా హృదయంలో ఆవిర్భవించిన భావం. ఇది మానవుల హృదయాల్లో అవ్యక్తంగా ఉంటుంది. దీనిని ద్యోతకం చేయడమే సాత్త్వికాభినయం. భావ ప్రకటన అనేది ఈ సాత్త్వికాభినయమే.[44] పాత్ర ముఖ కవళికల ద్వారా భావాన్ని వ్యక్తం చేయడం సాత్త్వికాభినయం అంటారు. ఇందులో పాత్ర చిరునవ్వు, కన్నుల కదలికలు, చెవులు రిక్కించి వినడం, నాసికతో వాసన చూడటం, నొసలు చిట్లించడం, ఆలోచించడం, కోపంతో రగిలిపోవడం, ప్రేమగా చూడటం, మొదలైనవాటితో పాటు పాత్ర యొక్క అంతర్గతభావాలని

[44] నాటక విజ్ఞాన సర్వస్వం:పుట–635:2008

ఉద్వేగాలని ఆయా నటులు సాత్త్వికాభినయం ద్వారా వ్యక్తపరచాలి. సినిమాలో సంభాషణలు లేకుండా సాత్త్వికాభినయం ద్వారా కూడా కథను ముందుకు నడిపించే అవకాశం ఉంది. పాత్ర స్వభావాణ్ణి, హావ భావాలను పాత్రలో ఉన్న అంతర్గత విషయాలను సాత్త్వికాభినయం ద్వారా ప్రేక్షకులకు చూపించే అవకాశం ఉంది.

ఏకవీర సినిమా విషయానికి వస్తే ఇందులో వీరభూపతి ఏకవీరను కౌగిలించుకున్న తరువాత పశ్చాత్తాపంతో రగిలిపోతూ మీనాక్షితో *"నా మిత్రుని హృదయంలో వికసించిన పుష్పానివి నువ్వని నిన్నొక పూజ కుసుమంగా భావించి పునీతంగా ఎంచి ఇన్నాళ్ళు వాంఛలకు అతీతంగా ఉంచానే, నేను నా స్వామిని ఎలా వంచించాను, మీనా ఎలా వంచించాను, మీనా బ్రతికుండి అతనికి నాముఖం ఎలా చూపించను? కడసారి అతన్ని చూడందే ఎలా మరణించను? మీనా ఈ పాపిష్టి కళ్ళతో అతన్నిక చూడలేను. క్షమాభిక్ష అర్థించందే మరణించనూ లేను[45]"*

అంటూ మీనాక్షితో వీరభూపతి ఏకవీరను తెలియకుండా కౌగిలించుకున్నందుకు మధనపడుతాడు. వీరభూపతి తను చేసింది తప్పని తెలుస్తుంది. ఇందులో సంభాషణ కంటే అభినయానికి ఎక్కువ ప్రాధాన్యం కనిపిస్తుంది. తన భావాలను అభినయం ద్వారా పలికించే ప్రయత్నం చేశాడు. ఈ సన్నివేశంలో సాత్త్వికాభినయం ద్వారా సన్నివేశాన్ని రక్తి కట్టించారు.

బలిపీఠం సినిమాలో భాస్కర్ ఇంటికి వచ్చిన లక్ష్మి బంధువులు సారా తాగి పడిపోతారు. ఇల్లు చిందర వందరగా ఉంటుంది. దీనిని చూసి తట్టుకోలేక పోయిన అరుణ కోపంతో ఊగిపోతూ భాస్కర్ అతడి బంధువులను మాటలు అంటూ నిలదిస్తుంది.

భాస్కర్ *: ఎక్కడికి?*

అరుణ: *మనుషులుండే చోటకి*

---

[45] ఏకవీర చిత్ర కథ:పుట– 62

భాస్కర్: *ఎం జరిగింది అరుణా?*

అరుణ: *ఎం జరిగిందా రెండు కళ్ళు బెట్టి చూడండి? రండి రండి....*

భాస్కర్: *ఎం జరిగింది చెప్పకుండా తీసుకెళ్ళిపోతావ్.*

అరుణ: *ఏమిటి? ఏమిటిది? ఇది ఇల్లా వల్ల కాడా? ఇలా తాగి తందనాలడడానికి నా ఇల్లే దొరికిందా? పదవే...*

సీతమ్మ *:అమ్మా ఆల్లు తేలికా ఎదో తప్పు చేశారమ్మా అలవాటు లేక తాగారమ్మా. ఇంకెప్పుడు తాగరమ్మ. నాతమ్ముడి మీద ఒట్టేసి చేప్పుతున్నా అమ్మాయా, నువ్వేల్లకమ్మయా ....*

అరుణ: *ఈ నరకంలో నేనుండలేను"*

అంటూ అరుణ భాస్కర్, బంధువులు చేసిన అల్లరి గురించి అతడిని చెయ్యి పట్టుకుని తీసుకువెళ్లి మరీ చూపిస్తుంది. అంతటితో ఆగకుండా జ్యోతిని తీసుకుని అక్కడి నుండి అత్తా జగదాంబ ఇంటికి ఎవ్వరు చెప్పిన వినకుండా వెళ్ళిపోతుంది. ఈసన్నివేషంలో అరుణ ప్రవర్తించిన తీరు సంభాషణలకంటే అభినయంలో ప్రేక్షకులను ఆకట్టుకుందని చెప్పవచ్చు. అరుణ భాస్కర్ బంధువులు ప్రవర్తించిన తీరుచూసి కోపంతో రగిలిపోవడం సినిమాలో చూడవచ్చు. ఇక్కడ పాత్ర హావభావాలు అభినయం ద్వారా ఆసన్నివేశానికి మరింతగా అందులో ప్రేక్షకులు లీనమయ్యేటట్లు చేశారు. ఇదంతా చలనచిత్రంలో సాత్త్వికాభినయంలో భాగంగా చూడవచ్చు. ఇలాంటి సన్నివేశాలు చలనచిత్రంలో మరిన్నిటి గుర్తించే అవకాశం ఉంది. ఈవిధంగా అభినయం అనేది వివిధ రూపాలుగా, వివిధ సందర్భాల్లో ఆయా పాత్రల ద్వారా సినిమాల్లో ప్రేక్షకులు చూసే అవకాశం ఉన్నది.`

5.8.9. శీర్షిక శిల్పం

శీర్షిక అనేది నవల, నాటకం, కవిత్వం, కావ్యం, సినిమా మొదలగు ప్రక్రియలకు ప్రాణం వంటిదని చెప్పవచ్చు. రచయిత కావ్యంలో ఏమి చెప్పబోతున్నాడో ముందుగా

ప్రేక్షకులకు, పాఠకులకు ఒక అవగాహన కలిగించేందుకు శీర్షికను ఉపయోగించుకుంటాడు. ఈ శీర్షిక అనేది అందులో ఉన్న విషయాన్ని సూచనమత్రంగా చెప్పిందుకు కూడా దోహదపడుతుంది. దర్శకులు తను తీయబోయే సినిమాలో ఏమి ఉందొ చెప్పడానికి శీర్షిక బాగా ఉపయోగించుకుంటారు. పరిశీలనలో భాగమైన నవలా చిత్రాలు *ఏకవీర, బలిపీఠం* సినిమాల గురించి పరిశీలిస్తే నవల రచయిత నవలకు పెట్టిన పేరును సినిమా దర్శకులు అలాగే ఉంచి సినిమాను చిత్రీకరించారు.

'ఏకవీర' శీర్షిక విషయానికి వస్తే నిఘంటువులు *'ఎల్లమ్మ' అనే గ్రామ దేవత, ఒక రకం మురళి* అనే అర్థాన్ని సూచిస్తున్నాయి.

ఇక *బలిపీఠం* శీర్షికను పరిశీలిస్తే బలిదానం చేసే చోటు, వ్యధస్థానం అనే అర్థాలను సూచిస్తున్నాయి. రచయిత నవలకు బలిపీఠం అనే శీర్షికను పెట్టి అందులో కులాంతర వివాహాల గురించి చర్చిస్తూ నవలను ముందుకు నడిపించారు. ఇక ఈ కులాంతర వివాహం అనేది చివరకు సఫలం కాకుండా బలిపీఠం ఎక్కాల్సి వచ్చింది. అనే అభిప్రాయం కలిగించడానికి ఈ శీర్షకను ఉపయోగించి ఉండవచ్చు. ఇలా శీర్షికలు అనేవి అందులో ఉన్న విషయాన్ని చెప్పేందుకు, అంశంపై, అవగాహన పెంచేందుకు, ఉత్కంఠ కలిగించేందుకు ఉపయోగకారిగా ఉంటాయి.

5.8.10. నామకరణ శిల్పం

'*అర్థవంతంగా పాత్ర స్వభావాన్ని వ్యక్తీకరించడానికి పేర్లు పెట్టడం జరుగుతుంది అదే నామకరణ శిల్పం.*[46] దర్శకులు సినిమాలోని పాత్రలకు పేర్లు పెట్టడంలో కొంత వైవిధ్యం ఉండేట్లు, పాత్ర పేరుకు ప్రతీకగా ఉండేటట్లు ఆలోచిస్తారు. సినిమాకు పేరును కూడా పరిగణలోనికి తీసుకుని పాత్రలకు పేర్లు పెడుతారు. పేర్లు పెట్టడం, బిడ్డలకు పేరు పెట్టడానికి

[46] తెలుగు సినిమా సాహిత్యం:కథ–కథనం–శిల్పం.పుట–300:2004

చేసే ఒక సంస్కారం.[47] నామకరం అంటారు. ఏకవీర, సినిమాలోని పేర్లు పరిశీలిస్తే కుట్టాన్, ఏకవీర, వీరభూపతి, మీనాక్షి, అమృతం. ఇక బలిపీఠం సినిమా విషయానికి వస్తే భాస్కర్, అరుణ, అమల, తార, జేమ్స్, జ్యోతి, గోపి, మొదలైనవి. ఈ పేర్లు పరిశీలిస్తే పాత్రపేర్లను ప్రతీకగా భావించి పెరుపెట్టని భావించవచ్చు.

5.8.11. ప్రతీకాత్మక శిల్పం

ప్రతీక అనే పదానికి గుర్తు, ప్రతిబింబం, సంకేతం అనే నైఘంటుక అర్థాలున్నాయి[48]. కవి సూటిగా చెప్పకుండా వాటికి ప్రతీకగా తీసుకొని సాహిత్యంలో తనలోని భావాన్ని వ్యక్తపరుస్తాడు. ఈ ప్రతీకలు ఎక్కువగా కవిత్వంలో కనిపిస్తాయి. ఇక సినిమా విషయానికి వస్తే ప్రతీకాత్మక శిల్పం దర్శకుని ప్రతిభ మీద ఆధారపడి ఉంటుంది. చిత్రీకరణకు వీలు పడని కొన్ని దృశ్యాలను, అశ్లీల, జుగుప్స కరమైనవి, అత్యంత భయంకరమైనవి, జనామోదం లభించని, సన్నివేశాలను అంతర్లీనంగా ఆ భావాన్ని ప్రేక్షకుడి ఊహకు అందేలా చెయ్యడమే ప్రతీకాత్మక శిల్పం అనవచ్చు. మానభంగ దృశ్యాలను కుక్కలు చింపిన విస్తరిగా, గాజులు పగిలిపోయిన దృశ్యంగా, మల్లెపూలు నలిగిపోవడం మొదలగు దృశ్యాల ద్వారా ప్రేక్షకుడి ఊహకు అందేలా చేస్తారు.

ఏకవీర సినిమాలో కుట్టాన్ ప్రేమ విషయమై తండ్రికి చెప్పబోయే సందర్భంలో యువరాజు బహుకరించిన అందమైన యువతి ప్రతిమ నేలపై పడి ముక్కలౌతుంది. దీనిని దర్శకులు ప్రతీకగా మలిచి మీనాక్షిని కుట్టాన్ పెళ్లి చేసుకోడు అనేవిధంగా ప్రేక్షకుడి ఊహకు తట్టేల చిత్రీకరించారు. కుట్టాన్ చేతికి తగిలి తనకు తెలియకుండా అందమైన యువతి ప్రతిమ కిందపడి ముక్కలౌతుంది ఇది ప్రతిక శిల్పంలో భాగమే.

బలిపీఠం సినిమాలో భాస్కర్ బొంబాయి నుండి ఇంటికి వచ్చినప్పుడు. ఇంటివద్ద ఇద్దరి మధ్య జరిగిన సన్నివేశంలో అరుణ భాస్కర్ పంపిన డబ్బులతో అప్పులు కట్టలేదని

[47] తెలుగు– తెలుగు నిఘంటువు: పుట–561:2011

[48] తెలుగు–తెలుగు నిఘంటువు: పుట–726:2011

తెలిసినపుడు ఇద్దరి మధ్య కొంత ఘర్షణ పూరితమైన వాతావరణం చోటు చేసుకుంటుంది. అనంతరం కోపం చల్లారిన తరువాత ఇద్దరు ఒకటౌతారు. దీనికి ప్రతీక ముంచు ముక్క కరిగి నీరుగా మారుతుంది. దీనిని సినిమాలో ఆ సన్నివేశానికి ప్రతీకశిల్పంగా చెప్పవచ్చు.

మరొక సన్నివేశంలో అనుకోకుండా భాస్కర్ కు తార కనబడుతుంది ఇద్దరు మాట్లాడుకుంటారు. ఇది అక్కడే ఉండి చూస్తున్న జగదాంబ విషయాన్ని వెంటనే వెళ్లి అరుణ చెప్పుతుంది. అప్పుడు అరుణ ఇంటివద్ద కంసాలి వారు చిల్లుపడిన బిందెను బాగుచేసే క్రమంలో వచ్చే వేడి నిప్పుతో అరుణ మనస్సు కాల్చినట్లు చూపించారు. ఇది ఆ సందర్భానికి తగిన విధంగా దర్శకులు ప్రతీకశిల్పంలో చూపించారు. గాలితో నిప్పును రాజేయడం అనేది ప్రతీకగా చూపించారు. ఇక్కడ జగదాంబ గాలికోట్టుతూ అరుణలో ఉన్న నిప్పును రాజేసిందని స్ఫురించే విధంగా ప్రతీకాత్మకంగా మలిచారు.

మరొక సందర్భంలో అరుణ భాస్కర్ ను దూరం చేసుకున్న తరువాత ఆమెకు పని ఒత్తిడి ఎక్కువ కావడంతో ఆరోగ్యం దెబ్బతింటుంది. అఫీసులోపై అధికారి ఆమెను పిలిచి మందలిస్తాడు. అరుణ వెళ్లి తన కుర్చీలో కూర్చుంటుంది ఆ సమయంలో అరుణ గుండె నొప్పిని టైపు మిషన్ చేస్తున్న శబ్దంతో పోల్చారు. ఇక్కడ టైపు మిషన్ చేయు శబ్దం అరుణ గుండెనొప్పికి ప్రతీకగా చూపించారు.

5.8.12. కథన శిల్పం

కథనం అంటే చెప్పడం, ఒక సంఘటన గురించి ఒక పక్షం చెప్పిన సమాచారం.[49] *కథను నడిపించేది కథనం 'ఇంతక ముందు చెప్పిన శిల్పాలన్ని కథనంలో భాగాలే.*[50] ఇందులో కథ నడవడానికి ఉండే అన్ని అంశాలు లీనమౌతాయని తెలుస్తుంది. కథా కథానానికి చాలా దగ్గరి సంబంధం ఉంది. వీటిని విడదీసి చూడలేము. కథనంలో పాత్రలు,

[49] తెలుగు–తెలుగు నిఘంటువు:182:2011

[50] తెలుగు సినిమా సాహిత్యం: కథ–కథనం–శిల్పం.పుట–301:2004

సంభాషణలు, నేపథ్యం, అభినయం, పాటలు, సన్నివేశం, సంఘర్షణ మొదలగు అన్ని అంశాలు కలయిక అని తెలుస్తుంది. వీటితో పాటు సినిమాలో మరిన్ని భాగాలు శిల్పాన్ని విభజించడం జరిగింది. అవి.

5.8.13. శైలి శిల్పం

శైలి అనేపదానికి ఆంగ్లంలో Style అని వ్యవహరిస్తారు. ఈ పదానికి ప్రవర్తన, రీతి, మాట్లాడటంలో కానీ రాయడంలో కానీ చేయడంలో కానీ కనిపించే తీరు, ఒరవడి, మాటల కూర్పులో కనిపించే విధానం, సుత్రార్ధాన్ని తెలిపే సంగ్రహ టీక, అక్షరాల పదాల వ్యాక్యాల కూర్పు నేర్పు నడవడి.[51] అనే నిఘంటుక అర్థాలున్నాయి. లలితకళాపదకోశంలో Style పదానికి ఇచ్చిన వివరణ *'ఒక ఆకృతిని ప్రతికల్పించడంలో వినియుక్తమయ్యే ఒక ప్రత్యేక భావప్రకటనారీతి. శైలులు ఎన్నో కోవలకు చెందినవిగా అంటే ఒక చారిత్రక యుగానికో, జాతికో లేదా ప్రదేశానికో, లేదా ఒక నిర్దిష్ట కళాకార బృందానికి చెందినట్లు వింగడించబడుతుంది. ఒక కళాకారుడిలో విశిష్టంగా కానవచ్చే ఒక సాంకేతిక ప్రక్రియకూ, అతడికి మాత్రమే కనిపించే ఒక లక్షణ సంపత్తికీ కూడా శైలి అనే పదం వాడుతారు.*[52] ఈ వివరణను నిశితంగా పరిశీలిస్తే శైలి అనేది సాహిత్య పరిభాషలో ఒక రచయిత కావ్యాన్ని మలచడానికి ఉపయోగించే పద్ధతని తెలుస్తుంది. ఇది పదాల కూర్పులో, పాత్రచిత్రణలో, వర్ణించడంలో, ఇలా భిన్న రూపాల్లో ఉండి రచయిత ప్రత్యేకతను చాటుతుంది.

తెలుగు సాహిత్యంలోనాటి నుండి నేటివరకూ కవులు వారి శైలిలో కవిత్వం, కావ్యాలు రాశారు. ఈ శైలి వలన ఆయా రచయితల పదాల కూర్పు, వాటిని వాడిన విధానం తెలుస్తుంది. సాహిత్యంలో కవులది ఒక్కొక్కరిది ఒక్కొక్క శైలి. నన్నయ్య శైలి, తిక్కన శైలి, ఎర్రన శైలి, శ్రీనాథ శైలి, పోతన శైలి, ప్రబంధ శైలి అంటూ ప్రతివారికి ఒక ప్రత్యేకత ఉంది.

---

[51] తెలుగు–తెలుగు నిఘంటువు: పుట–998:2011

[52] లలిత కళాపదకోశం:పుట–467–468:1991

సాహిత్యంలో అలాగే సినిమాల్లో కూడా ఆయా దర్శకులు వారి శైలిలో సినిమాలు తీశారు. ఇందులో జంధ్యాల శైలి, రాఘవేంద్రరావు రావు శైలి, ఆర్ నారాయణ మూర్తి శైలి, దాసరి నారాయణరావు శైలి, విశ్వనాథ్ శైలి, మొదలుగునవి ఆయా దర్శకులను బట్టి ఉంటుంది.

సినిమా పాటలో పూలు, పళ్ళు కనిపిస్తే దానిని దర్శకులు రాఘవేంద్రరావు శైలిగా చెప్పవచ్చు. సినిమాలో హాస్యం కూడిన సన్నివేశాలు, సంభాషణలు ఉంటే అది జంధ్యాల శైలిగా చెప్పవచ్చు. విప్లవ సన్నివేశాలు, సినిమాలో ఎక్కువగా ఉంటె ఆర్. నారాయణమూర్తి శైలి గా చెప్పవచ్చు. 'జీవిత సత్యాలు, వాక్కులుగా కనిపిస్తే అది దాసరి శైలి.[53] ఇతని చిత్రాల్లో సహజంగా అభ్యుదయ, సాంఘిక సమస్యలు ఎక్కువగా ఉంటాయి. ఈ శైలి అనేది సినిమా ప్రారంభంలో, కథాకథనంలో, సంభాషణల్లో, దృశ్యంలో దర్శకుల శైలి కనిపిస్తుంది

బలిపీఠం సినిమా విషయానికి వస్తే దాసరి నారాయణరావు శైలి చూడవచ్చు. జగదాంబ అరుణ బిడ్డలను కొట్టి ఆమెతో వాదానికి దిగుతుంది అప్పుడు అరుణ నోట పలికిన మాటలు జీవిత సత్యాన్ని ఆవిష్కరిస్తాయి.*"సముద్రంలోని కెరటాలు పొంగి పైకి వస్తాయనుకున్నాను. కాని తగ్గి వెనక్కెల్లుతాయను కోలేను. భర్త నెదిరించి సాధించాలను కున్నాను గానీ, ఆ భర్తనే విడిచి బ్రతకలేనని తెలుసుకోలేక పోయాను.* ఇలాంటి సంభాషణ భాస్కర్ విషయంలో కూడా చూడవచ్చు. అరుణ భాస్కర్ తో గొడవపడి ఇల్లు వదిలి అత్తమామల వద్దకు వెళ్ళిన సందర్భంలో సీతమ్మతో అరుణను ఉద్దేశించి అన్న మాటలు "పగలగొట్టింది మీరుగాదే ఆనిండు కుండను మోసుకెళ్ళే రెండు కాళ్ళు కలిసి వెళ్ళాలి. అందులో ఏకాలు వెనక్కిలాగినా ఆ కుండ పడక పోదు, పగలకపోదు." అని భార్యాభర్తల బాధ్యతలు జీవితానికి అన్వయించి చూపిస్తాడు. సంసారం సుఖంగా సాగాలంటే దంపతులు ఇద్దరి కలిసిమెలిసి ఉండాలంటాడు. సినిమా ప్రారంభం కూడా తనదైన శైలిలో ప్రేక్షకుడిలో ఉత్కంఠ కలిగిస్తూ చివరవరకు అలాగే కొనసాగించే ప్రయత్నం చేశారు. ఇదంతా దర్శకుడి

[53] తెలుగు సినిమా సాహిత్యం:కథ–కథనం–శిల్పం.పుట–303:2004

శైలిగా భావించవచ్చు. ఏకవీర సినిమా విషయానికి వస్తే ఇందులో సంభాషణలు కవితాత్మకంగా ఉండటం చూడవచ్చు

5.8.14. పాటలు–సంగీత శిల్పం

నవలలో దాదాపుగా కనిపించనిది నాటకం, సినిమాలో మాత్రమే కనిపించేది పాటలు, సంగీతం. సినిమా చూస్తున్న ప్రేక్షకులను మైమరపించి సినిమాలో వీనుల విందైన సంగీతం ఉండేలా దర్శకులు జాగ్రత్తలు తీసుకుంటూన్నారు. ఆహ్లాదకరమైన సంగీతం ప్రేక్షకులకు మానసిక వికాసాన్ని కలిగిస్తుంది. సాహిత్యంలో సంగీతం జోడించి సినిమాను ప్రేక్షకుల ముందుకు తెస్తున్నారు. సందర్భానికి తగిన విధంగా నేపథ్యంలో ఉన్న సంగీతం, సినిమా చూస్తున్న ప్రేక్షకుడిని అందులో లీనమయ్యేట్టు చేస్తుంది. సినిమాలో సంభాషణలు తగ్గిస్తూ, అభినయాకిని సంగీతం జోడించి ప్రేక్షకుల్ని రాసానందంలోకి తీసుకువెల్లే అవకశం ఉంది. సంగీతం కరుణ, భీభత్స, అద్భుతరాసాన్ని ఆవిష్కరించి ప్రేక్షకుడి హృదయాన్ని తాకుతుంది.

సంగీతం సన్నివేశానికి తగ్గట్టు ఉండి పాటల ద్వారా కథను ముందుకు నడిపించవచ్చు, పాటలు ప్రేక్షకుడికి మానసిక ఆనందాన్ని కలిగిస్తాయి. వాణిజ్యపరంగా కూడా లాభాలు ఆర్జిస్తాయి. పాటల ద్వారా చాలా వరకు కొత్త కొత్త సీన్స్ ప్రేక్షకుడికి పరిచయం చేయవచ్చు. ఒక్క పాటలోనే మొత్తం బతుకు చిత్రాన్ని కూడా చూపించవచ్చు. కథ నడుస్తున్న సందర్భానికి తగినట్లు వారి మానసిక స్థితిగతులను చూపించవచ్చు. ఒక నవల సినిమాగా మారుతున్న క్రమంలో పాటలు అనేవి కథలో వేగం పెంచడానికి చాల ఉపయోగకారిగా ఉంటాయి. ఈ పాటలు ప్రధాన కథకు కాస్త ఆటవిడుపుగా, తోడ్పటుగాను ఉపయోగ పడుతాయి.

ఏకవీర సినిమా పాటల రచయితలు దేవులపల్లి కృష్ణశాస్త్రి, సి. నారాయణరెడ్డి. నేపథ్య గానం, ఘంటసాల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, మాధవపెద్ది, సుశీల, వసంత. కూర్పు పి. వి. నారాయణ. సంగీతం కే. వి. మహదేవన్ సమకూర్చారు.

పెళ్లి జరిగిన తరువాత ఏకవీర, కుట్టాన్ ఇద్దరి మధ్య సఖ్యత ఉండదు. కుట్టాన్ మనస్సు తన పూర్వ ప్రేయసి మీనాక్షిపై ఉంటుంది. ఇక మీనాక్షికి వీరభూపతికి వివాహం జరుగుతుంది. మీనాక్షి మనస్సు కుట్టాన్ పై లగ్నం చేయబడింది. ఈ సందర్భంలో సి. నారాయణ రెడ్డి రాసిన పాట సన్నివేశానికి తగ్గట్టు ఉండటమే గాకుండా, వారి మానసిక స్థితికి అద్దం పడుతుంది.

"ఎంత దూరమో
అది ఎంత దూరమూ
పరిమళించుపాన్పులకు
నిరీక్షించు చూపులకు
వేసిన తలుపులకు
వేచిన తలపులకు
ఎంత చెరువో అది అంత దూరము[54]"

అంటూ పాడిన ఏకవీర పరిస్థితి. కుట్టాన్ ప్రేమకై ఏకవీర పెళ్లి నాటినుండి ఎదురు చూస్తూనే ఉన్నది. కాని కుట్టాన్ ఆమెను ప్రేమించడం లేదు. పాన్పులు సువాసనలను వెదజల్లుతున్నాయి. వాటిని ఆస్వాదించేవారు లేరు. ఏకవీర చూపులు కుట్టాన్ కోసం ఎదురు చూస్తున్నాయి అయిన ప్రయోజనం లేదు. ఇద్దరు ఒకే దగ్గర ఒకే గదిలో ఉన్నా కలుసుకోలేని స్థితిలో ఉన్నారు. పడక గది తలుపులు మూసివున్నాయి. కుట్టాన్ ఎద తలపులు తెరుచుకో లేదు. కుట్టాన్ ఎంత దగ్గరగా ఉన్నాడో అంతే దూరంగా ఏకవీరకు ఉంటున్నాడని ఆమె బాధను పాట రూపంలో వ్యక్తం చేసింది. ఇక ఇదే పాటలో మరోవైపు వీరభూపతి పరిస్థితిని చూద్దాం!

"ఎంతదూరము అది ఎంత దూరము.
ఉదయించే కిరణాలకు

[54] డా. సి నారాయణ రెడ్డి :సమగ్ర సాహిత్యం.పుట-219:2000

ఉప్పొంగే కెరటాలకు

కళలు గనే చెలునికీ

కలతపడే చెలియకూ

ఎంతచేరువో అది అంత దూరము[55].

అంటూ సాగిన పాటలో వీరభూపతి మీనాక్షితో సుఖంగా ఉందామని ఎంత ప్రయత్నించిన అందుకు ఆమె ఒప్పుకోదు. ఇద్దరికి పెళ్లి జరిగింది, ఇరువురు భార్యాభర్తలు. ఇద్దరు ఒకే దగ్గర ఉంటున్నారు. అయిన వీరభూపతి మీనాక్షిని చేరుకోలేక పోతున్నాడని తనలోని భావాన్ని పాట ద్వారా కవితాత్మకంగా చూపించారు. సముద్ర కెరటాలు ఎంత ఎగిరినా సూర్య చంద్రులను అందుకోలేవు. తను కూడా మీనాక్షిని చేరుకోలేక పోతున్నానని అప్పటి పరిస్థితిని వివరిస్తుంది. మీనాక్షితో కలసి ఉందామని ప్రయత్నిస్తాడు. కానీ అతడి ప్రయత్నం ఫలించదు. వీరభూపతి, మీనాక్షి ఎంత దగ్గరగా ఉన్నారో ఆమె అతడికి అంత దూరంగా ఉంటుందని అతడి ఆవేదనను పాటలో చూపించారు. పైన ఏకవీర ఎలాగైతే కుట్టాన్ కోసం, అతడి ప్రేమ కోసం ఎదురు చూస్తుందో సరిగ్గా అదే పరిస్థితిలో ఇక్కడ వీరభూపతి ఉన్నాడు. ఇదే పాటలో మీనాక్షి మానసిక స్థితిని చూపించారు

"మనసుపడని సంపంగికి

మరులు విడని భ్రమరానికి

ఉన్నదానికీ అనుకున్నదానికీ

ఎంత చెరువో అది అంతదూరము"

మీనాక్షి కుట్టాన్ ను ప్రేమించింది అతనికి మనస్సు అర్పించింది. కానీ పెళ్ళిచేసుకునే అవకాశం కోల్పోయింది. వీరభూపతిని పెళ్లి చేసుకున్న అతడితో సంసారం చేయలేక పోతుంది. తను ఆశించిన దొకటి జరిగింది మరొకటి. ఇలా మీనాక్షి మానసిక వేదన ఇందులో చూపించారు. ఇదే పాటలో కుట్టన్ మానసిక స్థితిని చూపించారు

---

[55] డా. సి నారాయణ రెడ్డి :సమగ్ర సాహిత్యం.పుట–219:2000

"అల్లనాటి ఆశలకు

అణగారిన బాసలకు

మరువరాని అందానికి

చెరిగిపోని బంధానికి

ఎంతచేరువో అది అంత దూరము"

అంటూ సాగిన పాటలో కుట్టాన్ ప్రేమించిన మీనాక్షిని పెళ్లిచేసుకోలేదు, పెళ్లి చేసుకున్న ఏకవీరను ప్రేమించలేక, మానసికంగా వేదన చెందుతున్నాడు. ఇలా సినిమాలో ఒక్క పాట ద్వారా అన్ని పాత్రల మానసిక స్థితిని ప్రేక్షకుల ముందుకు తెచ్చారు. సినిమా మొత్తంగా ఉన్న సమస్యను ఒకే పాటలో చిత్రించే ప్రయత్నం చేశారు.

ఈ విధంగా సినిమాలో పాటలు సంగీతం ఎంతగానో ఉపకరిస్తాయి. ఇలా నలుగురి మధ్య సాగిన పాటలో కుట్టాన్ వీరభూపతి, ఏకవీర, మీనాక్షిల అభినయం సన్నివేశానికి తగినట్లుగా సినిమాలో కనబడుతుంది. సంగీతాలకు, సాహిత్యానికి అన్వయించి పాటను రక్తికట్టించారు. అనడంలో సందేహం లేదు. ఇదంతా మీనాక్షి వీరభూపతి భార్య అని తెలియక ముందు ఉన్న పరిస్థితి. తదనంతరం కుట్టాన్ కు ఎప్పుడైతే మీనాక్షి మిత్రుని భర్య అని తెలిసిందో, అప్పుడు మీనాక్షి మీది ప్రేమను సోదరి ప్రేమగా మలుచుకుని, తన హృదయంలో ఏకవీరను నిలుపుకుంటాడు. కానీ ఈ విషయం ఏకవీరకు చెప్పకుండానే యుద్ధానికి వెల్లవలసి వస్తుంది. యుద్ధం ముగిసిన తరువాత ఆనందంతో ఏకవీరను కలవాలని...

"ఒక దీపం వెలిగింది

ఒక రూపం వెలిసింది

స్నేహంలో రేకులు విరిసి

చిరునవ్వుల వెలుగులు కురిసి

ఒక దీపం వెలిగింది.

ఆ దీపం సంయోగ కాంక్షకు ప్రతిరూపం. ఆ రూపం కలుసుకోవాలని తన మనసు ఉరకలేస్తున్న ఇల్లాలిది. అంతవరకు తన ఎదలో ఉన్న అడ్డుతెరలు తొలగిపోయి ఏకవీరను

గాఢ పరిష్వంగంలోకి తీసుకోవాలని అతని ఆరాటం[56] అని కుట్టాన్ మనస్సులోని భావాలను సి నారాయణరెడ్డి పాట ద్వారా బయటపెట్టారు. ఇన్నాళ్ళు నిరాశలతో ఉన్న ఏకవీరకు ఇక వియోగం ఉండదని, జీవితాంతం అందమయంగా కలసిమెలసి కొత్త జీవితం లోనికి వెళ్ళబోతున్నామని చెప్పడానికి సంకేతంగా ఈ పాటను ఎంచుకున్నాడు.

ఈవిషయం తెలియని ఏకవీర ఇన్నాళ్ళు కుట్టాన్ కోసం నిరీక్షించి, విసిగి వేసారి తన మనస్సులోని భావాలను పాట ద్వారా వ్యక్తం చేస్తుంది.

"ఒక దీపం మలిగింది

ఒక రూపం తొలిగింది.

వేకువ ఇక లేదని తెలిసి

చీకటితో చేతులు కలిపి

ఒకదీపం మలిగింది[57]

అంతవరకూ ఎప్పటికైనా కుట్టాన్ తనతో జీవించక పోతాడా! అనే ఆశతో ఉన్న ఏకవీర సినిమా చివరికి వచ్చేసరికి, ఇక కుట్టాన్ తనను ప్రేమించడని తెలుసుకొని తీవ్ర మనోవేదనతో పాడుతున్న పాట. ఏకవీర తనువూ చాలించబోతున్నానని ఒక దీపం తొలిగింది అంటుంది. తన జీవితం లోనికి ఇక ఎప్పటికి వెలుగు రాదని కలకాలం చికటిలోనే ఉండిపోవాలని భావించిన ఏకవీర జీవితం వృథా అనుకుంటుంది. కానీ కుట్టాన్ తనకై నిరంతరం పరితపిస్తున్నాడని ఏకవీరకు తెలిసే అవకాశం లేకుండా పోయింది.

ఈ పాటను పరిశీలించి చూసిన ఇందులో నవలలో వర్ణితమైన మానసిక సంఘర్షణ ఒక్క పాటలో ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. నలుగురు ఏ విధంగా మధన పడుతున్నారో దృశ్య రూపంలో కళ్ళముందుంచారు.

బలిపీఠం సినిమా విషయానికి వస్తే పాటలు దాశరథి, శ్రీ శ్రీ, కొసరాజు, దేవులపల్లి, సి. నారాయణ రెడ్డి రాశారు. చక్రవర్తి సంగీతాన్ని సమకూర్చారు. నేపథ్యగానం బాల

---

[56] డా. సి నారాయణ రెడ్డి :సమగ్ర సాహిత్యం.పుట–210:2000

[57] సినారె సినీ హిట్స్:పుట–1030:2006

సుబ్రహ్మణ్యం, సుశీల, జానకి, మాధవపెద్ది. స్క్రీన్ ప్లే మాటలు, దర్శకత్వం దాసరి నారాయణరావు వహించారు. ఇందులోని పాటలు పరిశీలిద్దాం.

అరుణ అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నప్పుడు ఆమె చివరి కోరిక డాక్టర్ తో చెప్పుకుంటుంది. అయినా ఈ రోజుల్లో తనను ఎవరు పెళ్లిచేసుకోరని, అసలు అలాంటి వారు ఇంకా భూమిపై ఉన్నారా? అని ఏడుస్తుంది. తన చివరి కోరిక తీరకుండా చనిపోతానని బాధ పడుతుంది ఈ సందర్భంలో డాక్టర్ రాధాపతి సంస్కర్తలు ఇంకా భూమిపై ఉన్నారు అని అరుణకు భరోసా ఇస్తాడు. అప్పుడు అటువైపు నుండి భాస్కర్ సంస్కరణ దృక్పథంతో పాట పాడుతాడు. భాస్కర్ సంస్కర్త హృదయాన్ని వర్ణించారు. సినిమాలో సమయం తక్కువగా ఉంటుంది. కావున ప్రతి మాటను వాక్యాన్ని పొదుపుగా వాడుకుంటారు. ఇక్కడ అదే చూడవచ్చు.

"కలసి పాడుదాం తెలుగుపాట"లో

"మగవాడెంతటి ముసలాడైన

మళ్ళీ పెళ్లికి అర్హత ఉంటే

బతుకే తెలియని బాల వితంతువుకు

ఎందుకు లేదా హక్కంటాను"

అంటూ పాట సాగుతుంది. దీనితో భాస్కర్ ను సంస్కర్తగా ప్రేక్షకులకు ఒక్క మాటలో పరిచయం చేస్తూ కథలో వేగం పెంచారు దర్శకులు. మరొక విషయం కందుకూరి వీరేశలింగం మాటలతో నేను ఏకీభవిస్తున్నాను అంటాడు. ఇందులో అరుణను ఉద్దేశించి ఒక మాట ఉన్నది బతుకే తెలియని బాల వితంతువు తప్పకుండ పెళ్ళిచేసుకోవచ్చు. మరి లోతుగా అధ్యయనం చేస్తే అది భాస్కరే అని అర్థమౌతుంది. ఇలా కథలో వేగం పెంచుతూ ప్రేక్షకుల ముందుకు విషయాన్నీ తీసుకుపోవడానికి పాటలు ఎంతగానో దోహదపడుతాయి. మరొక పాటలో

"చందమామ రావే ! జాబిల్లి రావే!!

అమ్మాయి అలిగింది! అలక తీర్చిపోవే!!"

అనే పాటలో కథలో వేగం పెంచారు. భాస్కర్, అరుణ దంపతులకు సంతానం కలగడానికి నవల రచనలో సమయం తీసుకున్నట్లు కనబడుతుంది. ఇది సినిమాగా వచ్చేసరికి కథలో వేగం పెంచి ఈ పాటలోనే వారికి పాప పుట్టినట్లు, ఆమెను ఎలా పెంచాలి? అనే విషయంలో కూడా వీరు అలోచించినట్లు చిత్రీకరణ చేశారు. ఈపాట కథలో బిగువును పెంచింది. ఇక మరొక పాటలో కులాల విషయమై ఇద్దరి మనస్సులోని అభిప్రాయాలు తేటతెల్లమౌతాయి.

"మారాలి మారాలి

మనుషుల నడవడి మారాలి

తరతరాలుగా మారని వాళ్ళను

మీ తరమైనా మార్చాలి"

అంటూ సాగిన పాటలో భాస్కర్ అరుణ లో ఉన్న కుల అహంభావం పోవాలని, అందరిని సమానంగా చూడాలని అంటాడు. భాస్కర్ చదువుకున్న వాడు, తక్కువ కులానికి చెందిన వాడని అతడిని, వాళ్ళ తాలుకు మనుషులను కించపరిచినప్పుడు చూస్తూ, సహించిన భాస్కర్, జేమ్స్ చెల్లెలు పుట్టిన రోజు వేడుకల్లో అరుణ ప్రవర్తన మారాలని అంటూ సూచిస్తాడు. దీనితో విభేదించిన అరుణ

"మారాలి మారాలి

మనుషుల గారడీ మారాలి

మెప్పుల కోసం చెప్పేవాళ్ళను

మీ తరమైన మార్చాలి"

అంటూ భాస్కర్ ను విమర్శిస్తుంది. తనని మోసంచేసి పెళ్లి చేసుకున్నాడని ఆరోపించడమే గాకుండా, భాస్కర్ కుహన సంస్కర్త అని నిందిస్తుంది. భాస్కర్ ప్రేమతో అరుణను పెళ్లి చేసుకోలేదని కేవలం ఇతరుల మెప్పు పొందడానికి మాత్రమే తనని పెళ్లి చేసుకున్నాడని ఆమె వాదన. ఇలా ఇద్దరి మధ్య సాగిన పాట చివరకు

"కాదనే వారు ఇంకా కల్లు తెరవని వారు,

మేలుకోక తప్పదులే

మారిపోక తప్పదులే"

అని ముగింపును పలికాడు భాస్కర్. దీనితో అరుణ అహం దెబ్బతిన్నట్లు భావిస్తుంది. కుల భావంతో విర్ర వీగే వారు చివరకు మారక తప్పదని, అలాంటి వారిని రానున్న తరమైన మార్చాలని సందేశం పంపుతాడు. ఈ పాటతో అరుణలో ఉన్న కులభావం కింది కులాలపై ఆమె అభిప్రాయం వెల్లడౌతుంది. సినిమాలోని మొత్తం సారాన్ని ఈ ఒక్క పాటలో చిత్రీకరించారు.

ఇలా సందర్భాను సారంగా పాటలు అనేవి సినిమా శిల్పంలో భాగంగా ఇమిడి ఉంటాయి. ఈ పాటలు అప్పటి వారి మానసిక స్థితిని, వారి ఆలోచనలకూ, అభిప్రాయాలకు అద్దంపట్టే విధంగా చిత్రీకరణ చేస్తారు. దీనిద్వారా కథలో వేగం, బిగువు పెంచవచ్చు, సమయాన్ని అదాచేయవచ్చు. కొత్త, కొత్త ప్రదేశాలను పరిచయం చేయవచ్చు. ప్రేక్షకులకు మానసిక ఆనందాన్ని కలిగించవచ్చు. సంగీతం విషయానికి వస్తే చలనచిత్రంలో దీనికి ఒక ప్రత్యేక స్థానం ఉన్నది. సంగీతం లేని సినిమాను ఊహించుకోలేము.

5.8.15. దృశ్య శిల్పం

అక్షరం కంటే ఎన్నోరెట్లు శక్తివంతమైనది దృశ్యం. నవలలో కనిపించనిది సినిమాలో ఉన్నది దృశ్యం. వర్ణన ప్రధానమైన నవలను దృశ్య ప్రధానంగా మలచడం సినిమా ప్రత్యేకత. ఈదృశ్యం సినిమాను ముందుకు నడపడానికి, పాత్రలను పరిచయం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈదృశ్యంలో ఎలాంటి పాత్రలు ఉండాలి? దృశ్యం ఎక్కడ జరగాలి, ఈ దృశ్యంలో ఎలాంటి సన్నివేశాలు ఉండాలి? ప్రేమ సన్నివేశామా? కరుణ సన్నివేశామా? ఈ దృశ్యంలో సంభాషణలు ఉండాలా? వద్దా? లేక నిశ్శబ్దంగా ఉండాలా మొదలగు వాటన్నిటిని సమాధానం దృశ్యం ద్వారానే చూపించగలము. దాదాపుగా సమాజంలో ఆమోదయోగ్యమైన ప్రతిదృశ్యం చూసే వెసులుబాటు సినిమాకు ఉన్నది. సంఘం ఆమెదించని దృశ్యాలను సంగీతం ద్వారా, ప్రతీకల ద్వారా ప్రేక్షకులకు చూపించే అవకాశం కలది.

దృశ్యాన్ని రెండు విధాలుగా సినిమాలో చూపించే అవకాశం ఉన్నది. మొదటిది ప్రకృతి సిద్ధమైన దృశ్యాలు, రెండవది కృత్రిమంగా మలచబడింది. సన్నివేశాల్లో కథలో బలం ఉండటానికి దృశ్యం ప్రధానమైనదే, దృశ్యం పేలవంగా ఉన్నట్లైతే ప్రేక్షకులు నిరుత్సాహానికి గురికావలసి వస్తుంది. ఈ దృశ్యాలు సహజ సిద్దంగా అందంగా ఉన్నప్పుడే కథ రక్తి కట్టే అవకాశం ఉంటుంది.

ఏకవీర సినిమా విషయంలో వైగై నది దృశ్యం పేలవంగా కనబడుతుంది. ఇది నిజమైన వైగై నది కాకపోవడం ప్రేక్షకులను ఆకట్టుకోలేక పోయింది. ఈ దృశ్యంలో వీరభూపతి, కుట్టాన్ ఇద్దరు చదువు పూర్తి చేసుకొని ఇంటికి వెళ్ళే క్రమంలో వైగై నది వద్దకు వెళ్ళుతారు. అప్పుడు వీరభూపతి కుట్టాన్ కు వైగై నదిని చూపిస్తూ మాట్లాడుతాడు. ఇది వాస్తవానికి నది కాదు ఒకతెర మాత్రమే. ఇది నది కాదని తెరమత్రమే అని ప్రేక్షకుడికి తెలిసిపోయింది. ఇలాంటివి సినిమాలో ఉండటం వలన దృశ్యంలో వాస్తవికత లోపించినదని చెప్పవచు.

మరొక దృశ్యంలో వాస్తవానికి భిన్నంగా కనిపించడం సినిమాలో చూడవచ్చు.

ఈ దృశ్యం సినిమాలో వీరభూపతి ఇంటికి వెళ్ళిన కుట్టాన్ మీనాక్షిని సోదరిగా భావించి వారి ఆతిథ్యం స్వీకరించినప్పటిది. ఇందులో కుట్టాన్ వెనకాల కనిపిస్తున్న దీపం అది విద్యుత్ కాంతి. సినిమాలోని కాలం మధురనాయక రాజుల కాలనికి చెందినది. ఆ రోజుల్లో విద్యుత్తు అనేది లేదు. కానీ ఈ దృశ్యంలో కనబడే వెలుగు కరెంటు(Power). వాస్తవానికి ఇలాంటి దృశ్యాలు చిత్రీకరణ చేసేటప్పుడు కాలాన్ని దృష్టిలో పెట్టుకుని చిత్రీకరణ చేయాల్సిన అవసరం ఉన్నది. అప్పుడే సినిమాలో వాస్తవికత ఉంటుంది.

ఏకవీర సినిమా విషయానికి వస్తే ఇందులో కనిపించే దృశ్యాలు వైగై నది, కుట్టాన్ మందిరం, వీరభూపతి మందిరం, మీనాక్షి ఇల్లు, ఏకవీర మందిరం పరిసర ప్రాంతాలు ప్రధానంగా కనిపిస్తాయి. వైగై నది దృశ్యంలో సినిమా ప్రారంభం, ముగింపును చెప్పుకోవచ్చు. కుట్టాన్ ప్రేమ వృత్తాంతం అతడి ఉద్యానవనంలో సాగుతుంది. వీరభూపతి ప్రేమ అంబాసముద్రం ఏకవీర ఇల్లు పరిసర ప్రాంతాల్లో సాగుతుంది. ఇలా సినిమాలో దృశ్యం అనేది సినిమాను ముందుకు నడిపిస్తుంది.

బలిపీఠం సినిమా విషయానికి వస్తే ఇందులో కరుణ సమాజం, ఆసుపత్రి, భాస్కర్ ఇల్లు, సీతమ్మ ఇల్లు, జగదాంబ ఇల్లు, జేమ్స్ ఇల్లు, సముద్రం పక్కనే ఉన్న తార ఇల్లు ప్రధానంగా కనిపిస్తాయి. భాస్కర్ అరుణను చూడటం, ఆమెతో మాట్లాడి డాక్టర్ సమక్షంలో ఆమెను పెళ్లి చేసుకోవడం, ఆమె ఆరోగ్యం బాగుపడటం అన్ని ఆసుపత్రిలోనే చిత్రీకరణ జరిగింది. అనంతరం భాస్కర్ ఇంటిలో కథ నడుస్తుంది. సినిమాలో సీతమ్మ ఇంటిలో చివరి దృశ్యం చూడవచ్చు. ఇలా ప్రతి దృశ్యాన్ని ప్రేక్షకులకు కళ్ళకు కట్టినట్లు, వాస్తవిక దృక్పథంతో సినిమాలో చూపించే ప్రయత్నం జరిగిందని చెప్పవచ్చు.

మానవుడు చూసేది ప్రతీదీ దృశ్యమని చెప్పాలి. నవల విషయంలో వర్ణన రూపంలో ఉన్న ప్రతి అంశాన్ని సినిమాగా వచ్చేసరికి దృశ్యం ద్వారానే చూపించాలి. ప్రతి సన్నివేశానికి ఒక దృశ్యం తప్పకుండా సినిమాలో దర్శకుడు సృష్టించాలి. అప్పుడే తను చెప్పదలుచుకున్న విషయాన్ని సులువుగా, అందంగా, వాస్తవానికి దగ్గరగా ప్రేక్షకులకు చూపించే

అవకాశంఉంది. రచయిత తను కథను రాసుకుంటూ వెళ్ళతాడు. ఇది కేవలం వర్ణన రూపంలో ఉంటుంది. దర్శకుడు ముందుగా తన దృష్టిలో సినిమాను ఊహించుకొని దానిని సినిమాగా మలిచేందుకు కావలసిన దృశ్యాలను సిద్ధం చేసుకుంటారు. కథలో వివరణాత్మకంగా ఉన్నది సినిమాలో దృశ్య రూపాన్ని సంతరించుకుంటుంది. ఇలా ప్రతి దృశ్యాన్ని ఒక క్రమ పద్ధతిలో అమర్చుకుంటూ చివరకు సినిమాగా తెరకెక్కిస్తారు.

5.9. ముగింపు

సాహిత్యంలో శిల్పం వైవిధ్యమైంది. ఇది సినిమాకు వచ్చేసరికి మరింత కళాత్మకంగా, సృజనాత్మకకంగా, నాటకీయంగా ప్రేక్షకుల ముందుకువస్తుంది. కావ్యంలో శిల్పం కవిప్రతిభపై ఆధారపడి ఉంటుంది. ఇది భిన్న కోణాల్లో ఉండవచ్చు, అలాగే సినిమాలో కూడా శిల్పం దర్శకుల మేధస్సుపై, అతని వగాహనపై ఆధారపడి ఉంటుంది. సినిమాలో శిల్ప నిర్మాణంలో దర్శకులతో పాటు, ఇతర సాంకేతిక వర్గం కూడా పాలు పంచుకుంటుంది. అందువల్ల ఇది కావ్యంలోని శిల్పం కంటే, మరింత ఉన్నతంగా కళాత్మకంగా దృశ్య రూపంలో నిర్మించే అవకాశం ఉంటుంది.

ఏకవీర, బలిపీఠం సినిమాలోని శిల్పాన్ని పరిశీస్తే, దర్శకులు వారి కోణంలో చలనచిత్రంగా మలిచారు. ఏకవీరలో కథాకథనం, పాత్రచిత్రణ, సంభాషణలు, నేపథ్యం, పాటలు, అన్నిటికిమించి అభినయం ద్వారా ప్రేక్షకుడిలో రసానందం కలిగించారు. అలగే బలిపీఠం సినిమాలో ప్రారంభం నుండి ముగింపు వరకు కులాంతర వివాహాల గురించి చర్చిస్తూనే, వాటిని అధిగమించే ప్రయత్నంలో శిల్పాన్ని పోషించారు. ఇందులో సంభాషణ, నేపథ్యం బాగా చిత్రించే ప్రయత్నం జరిగింది. ఇలా రెండు సినిమాల్లో శిల్పాన్ని నిర్మాణాత్మకంగా తెరకెక్కించారు. వచ్చే అధ్యాయంలో సిద్ధాంత గ్రంథానికి **సంహావలోకం** కొనసాగుతుంది.

సింహావలోకనం

విశ్వనాథ సత్యనారాయణ రాసిన *ఏకవీర* నవల, రంగనాయకమ్మ రాసిన *బలిపీఠం* నవలను, వీటితోపాటు సి.యస్ రావు దర్శకత్వంలో వచ్చిన *ఏకవీర* సినిమాను, దాసరి నారాయణరావు దర్శకత్వంలో వచ్చిన *బలిపీఠం* సినిమాను పరిశోధనకు స్వీకరించాను. ***"సినిమాలుగా రూపొందిన తెలుగు నవలలు నాటకీయత" (ఏకవీర, బలిపీఠం నవలలపై ప్రత్యేక అధ్యయనం)*** అనే నా ఈ పరిశోధనంశాన్ని అధ్యయన సౌలభ్యం కోసం ఐదు అధ్యాయాలుగా విభజించాను.

మొదటి అధ్యాయం ***"నవల, సినిమా స్వరూప స్వభావాలు"*** ఇందులో నవలకు గల నైఘంటుక అర్థాలతో పాటు, వివిధ భాషల్లో నవలను ఎలా పిలుస్తున్నారో వివరించాను. తెలుగు నవల పుట్టుక, పరిణామం, పాశ్చాత్యులు, భారతీయులు నవలను నిర్వచించిన విధానాన్ని పేర్కొన్నాను. అంతేగాకుండా నవల లక్షణాలను, తెలుగు సాహితీవేత్తలు నవలలను విభజించిన తీరు విశ్లేషించాను. దీనితోపాటు సినిమా పద వివరణ, దానికి గల నైఘంటుక అర్థాలు, సినిమా రంగంలో ప్రపంచ వ్యాప్తంగా విశేషంగా కృషి చేసిన వ్యక్తులతో పాటు, భారతీయులు సినిమాను నిర్వచించిన తీరును వివరించాను. ప్రపంచ సినిమాకు ఆద్యులైన ఫ్రాన్స్ (France) దేశానికి చెందిన లూమియర్ బ్రదర్స్ (Louis lumiere & Auguste lumiere) కృషిని విశ్లేషించాను. వీరు తమ మొదటి ప్రయత్నంగా వారి ఫ్యాక్టరీ నుండి బయటకు వస్తున్న కార్మికులను 46 సెకెండ్లు నిడివిగల ***"ది వర్కర్స్ లీవింగ్ ది లూమియర్ ఫ్యాక్టరీ"*** **Workers Leaving the Lumière Factory.**1895 అనే మూకీ చిత్రాన్ని నిర్మించడానికి లూమియర్ బ్రదర్స్ చేసిన కృషిని పొందుపరిచాను. *"అక్టోబరు 6, 1927 వార్నర్ ప్రదర్శనశాలలో ప్రపంచంలో మొట్ట మొదట టాకీ చిత్రం జాజ్ సింగార్ విడుదలైంది.* ***"The world's fast talkie film (Alan Crossland's THE JAZZ SINGER 1927, warner), in New York."*** ఇందులో జాకీనో విట్జ్ గా నటించిన ఆల్ జాల్సన్ 'మెగాల్ సాల్' అంటూ

పాటపాడినా 'డర్టీ హెండ్స్ డర్ట్ ఫెస్' అంటూ అసందర్భ వ్యాఖ్యానం చేసినా అదిమాట్లాడే మొదటి చలనచిత్రం కావడంతో ప్రపంచ వ్యాప్తంగా వీక్షకులను ఆకట్టుకుంది.

అలాగే భారతీయ సినిమాకు ఆద్యులైన దాదాసాహెబ్ ఫాల్కే ***'రాజాహరిశ్చంద్ర'*** (1913) సినిమా నిర్మించడానికి అతడు పడిన కష్టాలను, ఆనాటి సామాజిక పరిస్థితులను సినిమా రంగానికి ఉన్న అవరోధాలను విశ్లేషించాను. మనదేశంలో మొదటి టాకి చిత్రం **ALAM ARA 1931, india's first sound film released on 14^{th} march at the majestic theater, Bombay"** ఇక **తెలుగులో *'భీష్మ ప్రతిజ్ఞ'*** (1921) అనే మూకీ సినిమా తీయడానికి రఘుపతి వెంకయ్య పడిన కష్టాలను, ఆనాటి సాంకేతికత, ఆర్థిక పరిస్థితులు అధ్యయనం చేశాను. తెలుగులో తొలి టాకి చిత్రం ***'భక్తప్రహ్లాద'*** (1931) తీయడానికి హెచ్.ఎం. రెడ్డి చేసిన కృషిని ఇందులో పొందుపరిచాను. ప్రపంచ సినిమా, భారతీయ సినిమా, తెలుగు సినిమాల పుట్టుక పరిచయం మూకీల నుండి టాకీల వరకు సాగిన సినిమా ప్రస్థానం ఇందులో కనబడుతుంది. తెలుగు సినిమాలను పౌరాణిక, జానపద, సాంఘిక, చారిత్రక, హాస్యకథ, కళాత్మక, చైతన్య, ప్రేమకథ మొదలగు విధాలుగా సినిమాలను వర్గీకరించి విశ్లేషించాను.

దీనితోపాటు *"బారిష్టర్ పార్వతీశం"* నవల ఆధారిత చిత్రం నుండి ఇటీవలి కాలంలో వచ్చిన *"మిసెస్ పరాంకుశం"* నవల ఆధారిత చిత్రం వరకు గల సమాచారాన్ని అందించాను. తెలుగు నవల ఆధారంగా వచ్చిన సినిమా పేరు, నవల రచయిత పేరుతో పాటు, సినిమాగా వెలువడిన సంవత్సరం, అందులోని నటీనటులు, ఆ చిత్రం యొక్క దర్శలుకు తదితర వివరాలు ఇందులో పొందుపరిచాను. తెలుగు సినిమాల్లో ఏకవీర, బలిపీఠం స్థానాన్ని వాటి వివరాలు పొందుపరిచాను. ఈ అధ్యాయం ద్వారా సినిమాలు, నవలల గురించిన సమాచారం, అవి మానవాళికి, సాహిత్య వికాసానికి చేసిన కృషిని తెలుసుకునే అవకాశం ఉందను కుంటున్నాను. నా పరిశోధనాంశానికి కావలసిన నేపథ్యాన్ని ఈ అధ్యాయం అందిస్తుందని భావిస్తున్నాను. ఈ అంశంపై నాకు తెలిసినంతవరకు పరిశోధన జరగలేనందువల్ల, వీటిని పరిచయం చేయాల్సిన అవసరం ఉందనిపించింది.

రెండవ అధ్యాయం ***"నవల, నాటకం, సినిమా భేద సాదృశ్యాలు"*** ఇందులో నాటకం అనే పదాన్ని ఉపయోగించిన విధానాన్ని, ప్రాచీన నాటకానికి ఉన్న లక్షణాలను, పాశ్చాత్యులు, భారతీయులు ఇచ్చిన నిర్వచనాలను పొందుపరిచాను. దీనితోపాటు నవలకు, నాటకానికి, సినిమాకు గల భేదాలతో పాటు, సాదృశ్యాలు కూడా పట్టిక ద్వారా అధ్యయనం చేశాను. తెలుగు నాటకరంగ చరిత్ర, సాంఘిక, చారిత్రక, పౌరాణిక, జాతీయోద్యమ నాటకాలుగా తెలుగు నాటకాలను వర్గీకరించిన విధానాన్ని విశ్లేషించాను. ఇంకా నాటకం, నాటకీయతపై పలువురి అభిప్రాయాలు, నాటకీయత పోషింపబడే విధానాన్ని పొందుపరిచాను. ఈ దిశగా వచ్చిన తెలుగు నాటక చిత్రాలను పరిచయం చేశాను.

దీనితోపాటు నవలలోని సామాజిక అంశాలను సమన్వయం చేశాను. *ఏకవీర, బలిపీఠం* నవలల చారిత్రక నేపథ్యాన్ని అధ్యయనం చేశాను. *"క్రీ.శ. 1623 నుండి 1659 వరకు పరిపాలించిన తిరుమల నాయకుడు మధుర నాయక రాజులందరిలో అత్యంత శక్తి సామర్థ్యములు కలవాడును. ఇతడు క్రైస్తవులతో స్నేహ భావముతొ వర్తించెను. ఇతడే ఆధునిక మధురనగర నిర్మాత. ఇతడు మధుర మీనాక్షి దేవాలయమును రాజప్రసాదమును కట్టించెను. తిరుమల నాయకుని కుమారుడు కొంతకాలమే పరిపాలించి 1659 చనిపోయాడు"* ఈ అధ్యయం ద్వారా నాటక రంగంలో వచ్చిన పరిణామా క్రమాన్ని అంచనావేసే అవకాశం ఉంది. నవల, నాటక, సినిమా ప్రక్రియల మధ్య ఉన్న వైవిధ్యాన్ని, సాదృశ్యాన్ని గురించిన సమాచారం లభించే ఆస్కారం ఉన్నది. నా పరిశోధనాంశానికి కావలసిన సైద్ధాంతిక నేపథ్యం ఈ అధ్యాయం ద్వారా ఉంటుందని భావిస్తున్నాను.

మూడవ అధ్యాయం ***"సినిమాలుగా ఏకవీర, బలిపీఠం నవలలు-పాత్రచిత్రణ"*** ఇందులో పాత్రకు ఉన్న నైఘంటుక అర్థాలతోపాటు, పాశ్చాత్యులు, భారతీయ సాహిత్యవేత్తలు పాత్రచిత్రణను నిర్వచించిన విధానాన్ని పొందుపరిచాను. దీనితో పాటు పాత్రచిత్రణలో మారే పాత్రలు, మారని పాత్రలని సాహిత్యకారులు ఇచ్చిన నిర్వచనాలు విశ్లేషించాను. ఏకవీరలో కుట్టాన్ సేతుపతి, వీరభూపతి, మీనాక్షి, ఏకవీర. ఇక బలిపీఠంలో భాస్కర్, అరుణ, అమల, జేమ్స్, తార మొదలగు పాత్రలను ప్రధానపాత్రలుగా చిత్రీకరించారు. "కుట్టాన్ సేతుపతి

కొంచెం పొట్టివాడు, నల్లనివాడు. విశాలమైన నేత్రములు దైనందిన వ్యాయామము చేత నతని ఎదలు గట్టిభారినవి. అతని వయస్సు సుమరిరువది యైదుండును. మీసములు నల్లగా తుమ్మెద రెక్కలవలె నంత గుబురుగాకుండా నంత పలుచన కాకుండా వచ్చియుండెను. ఇలా చిత్రించిన పాత్రను సినిమాలో ఎలా తెరకెక్కించారో, నవల, సినిమా రెండిటిలో పాత్రచిణలో గల వైవిధ్యాన్ని విశ్లేషించాను. ఈ పాత్రచిత్రణలో వాటి స్వరూప స్వభావాలను సినిమాలో చిత్రించిన విధానాన్ని అధ్యయనం చేశాను. ఈ అధ్యాయం వల్ల పాత్రచిత్రణలో వచ్చిన మార్పులను, రచయిత మనోభావాలకు దర్శకుడు పాత్రలను చిత్రించిన విధానానికి, ఇది చూసి ప్రేక్షకులు పొందిన రసానందాన్ని, పాత్రచిత్రణలో పాటించాల్సిన మెలుకువల గురించి తెలుసుకునే అవకాశం ఉంటుంది.

నాలుగవ అధ్యాయం ***<u>"సినిమాలుగా ఏకవీర, బలిపీఠం నవలా ఇతివృత్తాలు-సంభాషణా నైపుణ్యం"</u>*** ఇందులో ఇతివృత్తానికి ఉన్న నైఘంటుక అర్థాలతోపాటు, నాటి నుండి నేటి సాహితీవేత్తల వరకు ఇతివృత్తాని నిర్వచించిన విధానాన్ని పేర్కొన్నాను. *ఏకవీర, బలిపీఠం* ఇతివృత్తాలు, నవలా సినిమా ఇతివృత్తానికి ఉన్న వైవిధ్యాన్ని, మార్పుచేర్పులను అధ్యయనం చేశాను. దీనితోపాటు సంభాషణకు ఉన్న నైఘంటుక అర్థాలు, వాటి లక్షణాలు, సాహితీవేత్తల నిర్వచనాలు, నాటక సంభాషణ లక్షణాలు, వాటి వర్గీకరణ మొదలగునవి అధ్యయనం చేశాను. నవలలోని వర్ణనలు సినిమాలో సంభాషణలుగా చిత్రీకరించిన విధానాన్ని విశ్లేషించాను. నవల, సినిమాలోని సంభాషణలకు ఉన్న సారుప్యతను, వైవిధ్యాన్ని సినిమా స్క్రిప్ట్ ఆధారంగా అధ్యయనం చేశాను. నవలలో సుదీర్ఘంగా ఉన్న సంభాషణలు సినిమాలో అత్యంత తక్కువ నిడివితో మలిచిన విధానాన్ని విశ్లేషించాను.

సినిమాలోని **వర్ణనాత్మక-కవితాత్మక-ప్రతీకాత్మక సంభాషణల గురించి** ఏకవీర సినిమాలో కుట్టాన్ ఏకవీరకు లేఖ పంపించే క్రమంలో ***"గతం మంచులా కరిగిపోయింది. ఔను గతం మంచులా కరిగిపోయింది. వర్తమానం కిరణంలా మెరిసిపోతుంది. బంగారు కిరణాల వెలుగులో నాహృదయం పరుగులు తీస్తుంది"*** అంటూ కుట్టాన్ గతాన్ని మంచుతో, వర్తమానాన్ని కిరణంతో పోల్చుతూ సంభాషణలు కొనసాగించారు. ఈ సంభాషణలు

కవితాత్మకంగా కలవు. ఇలా రచయిత సంభాషణలను పాత్ర నోటితో కవితాత్మకంగా పలికించిన సందర్భాలు సినిమాలలో చూడవచ్చు.

అలాగే నవల, సినిమా ప్రారంభ మరియు ముగింపులోని సంభాషణల వైవిధ్యాన్ని అధ్యయనం చేశాను. నవల నుండి సినిమాగా మారిన క్రమంలో చోటు చేసుకున్న మార్పుచేర్పులను విశ్లేషణాత్మకంగా చూపించాను. దీని ద్వారా ఒక నవల సినిమాగా మారుతున్నప్పుడు సహజంగా కొన్ని మార్పులు అనివార్యం అవుతాయి. మరికొన్ని వ్యాపారాన్ని పెంచుకోవడానికి చేయవలసి ఉంటుంది. ఏకవీర, బలిపీఠం సినిమాల విషయంలో ఇతివృత్తంతో పాటు, సంభాషణలోనూ రచయితకు భిన్నంగా దర్శకుడు మలచినతీరు పొందుపరిచాను. పాఠకుడు, ప్రేక్షకుడు ఒక్కడే ఐనప్పుడు, అనుభూతి రసానందంగా మారినప్పుడు అతడిలోని ఆనందాన్ని చూసే ఆస్కారం ఉంటుంది. నవలలో కనిపించిన వర్ణన, సినిమాలో నాటకీయతను సంతరించుకున్న విధానాన్ని ఈ అధ్యాయం ద్వారా గ్రహించే ఆస్కారం ఉందనిపిస్తుంది.

ఐదవ అధ్యాయం ***"ఏకవీర, బలిపీఠం నవలలు–చలనచిత్ర శిల్పం"*** ఇందులో సాహిత్య పరిభాషలో శిల్పానికి ఉన్న నైఘంటుక అర్థాలు, సాహిత్యకారులు శిల్పానికి ఇచ్చిన నిర్వచనాలు, శిల్పంపై ప్రముఖుల అభిప్రాయాలు పొందుపరిచాను. దీనితోపాటు *ఏకవీర బలిపీఠం* నవలలో శిల్పం పోషించిన విధానం పొందుపరిచాను. సినిమా శిల్పంలో ఇమిడి ఉన్న అంశాలను అధ్యయనం చేశాను. ఇంకా ఏకవీర, బలిపీఠం సినిమాలోని శీర్షికా శిల్పం, కథా కథన శిల్పం, సంఘటన శిల్పం, సంఘర్షణ శిల్పం, సన్నివేశ శిల్పం, నేపథ్య శిల్పం, ప్రతీకాత్మక శిల్పం, దృశ్య శిల్పం అధ్యయనం చేశాను.

దీనితో పాటుగా అభినయ శిల్పాన్ని ఇందులో విశ్లేషణచేశాను. నవలలో వర్ణన రూపంలో ఉన్నదాన్ని సినిమాలో అంగికాభినయం, వాచికాభినయం, ఆహార్యాభినయం, సాత్వికాభినయం ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విధానాన్ని విశ్లేషించాను. ఈ అభినయాన్ని వివిధ సందర్భాల్లో సినిమాలో చూపించిన విధానాన్ని దీనితోపాటు, సంగీత సాహిత్య శిల్పాన్ని అధ్యయనం చేశాను. ఏకవీర సినిమాలో పాత్రలల్లోని మానసిక

సంఘర్షణను రచయిత '**ఎంతదూరమో'** అనే పాట ద్వారా వారి మానసిక స్థితిని ప్రేక్షకుల ముందుంచారు. అలాగే బలిపీఠం సినిమాలో '**మారాలి మారాలి**' పాట ద్వారా సినిమాలో ఉన్న సారాన్ని ఒక్క దగ్గరికి తెచ్చే ప్రయత్నం చేశారు.

ఇలా సంగీత సాహిత్యాలు సినిమా శిల్పంలో ఒదిగిన విధానాన్ని సైద్ధాంతికంగా అధ్యాయనం చేశాను. ఈ అధ్యాయం ద్వారా నవలా శిల్పానికి, సినిమా శిల్పానికి ఉన్న సంబంధంతో పాటు వైవిధ్యాన్ని కూడా తెలుసుకోవచ్చు. నవల దర్శకుడి ఆలోచన విధానానికి సినిమాగా కార్యరూపం దాల్చిన విధానం తెలిసే అవకాశం ఉంది. ఈ చిత్రాలను ప్రేక్షకులు ఆదరించిన విధానం తెలుసుకుని తద్వారా వారి అభిరుచులకు, సమాజ హితానికి ఆనుగుణంగా సినిమాను మలిచే ఆస్కారం ఉందని భావిస్తున్నాను. అనుబంధంలో *ఏకవీర, బలిపీఠం* సినిమాల సన్నివేశ ఛాయా చిత్రాలను పొందుపరిచాను.

చివరగా సినిమాలుగా మారిన తెలుగు నవలలపై పరిశోధన చేయడమంటే నవల, సినిమా రెండు కాలాల నాటి సాహిత్య చరిత్రను, చారిత్రక, సాంకేతిక అంశాలను, సమాజంలోని స్థితిగతులను అధ్యయనం చేయడమని చెప్పవచ్చు. నవల ఆవశ్యకతను అందులోని నాటకీయతను, సాహిత్య విలువలను తెలుసుకోవచ్చు. ఇలా చేయడం వల్ల తెలుగు నాటక రంగంలో వచ్చిన మార్పులను దాని ఆవశ్యకతను, సినిమా పరిణామా క్రమాన్ని, ఆధునిక కాలంలో సినిమా ఆవశ్యకతను, అది సాహిత్య విస్తృతికి చేసిన కృషిని తెలుసుకోవచ్చు. ఈ పరిశోధన వ్యాసాన్ని సమర్పించడంతోనే నా పరిశోధన పూర్తైనట్లుగా నేను భావించడం లేదు. రానున్న కాలంలో నవలలుగా మారిన సినిమాలపై భిన్న కోణాల్లో పరిశోధన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నవల సినిమాల్లో కథాకథనం, నవల సినిమాల్లో శిల్పం, సామాజిక అంశాలు, పాత్రచిత్రణ, సినిమాలపై సాహిత్య ఉద్యమాల ప్రభావం, తెలుగు సినిమాలపై నవలల ప్రభావం, సినిమాలుగా మారిన తెలుగు నాటకాలు, కథలు వంటి అనేక అంశాలపై పరిశోధనలు చేసే ఆస్కారం ఉంది. విజ్ఞులైన వారు ఇచ్చే సూచనలు, సలహాలు వినమ్రంగా స్వీకరిస్తాననీ మనవి చేసుకుంటున్నాను.

ఏకవీర సినిమా ఛాయా చిత్రాలు

పై దృశ్యం ఏకవీర సినిమా గోడ ప్రతి, ఇందులో చలనచిత్రానికి సంబంధించిన వివరాలు ఉన్నాయి. పరిశీలించి చూస్తే కనిపిస్తుంది.

దృశ్యం–1 కుట్టాన్ సేతుపతితో మీనాక్షి తన మనసులోని ప్రేమను ఉద్యానవనంలో వ్యక్తపరుస్తుంది. కుట్టాన్ చేతిలో పూలదండ ఉన్నది. (కూర్చున్నది కుట్టాన్, నిలబడింది మీనాక్షి)



దృశ్యం–2, ఏకవీరపై వీరభూపతికి ఉన్న ప్రేమను వ్యక్తపరుస్తున్న దృశ్యం. ఎడమనుండి ఏకవీర, వీరభూపతి ఇద్దరు అర్ధరాత్రి కొలనులో జలకాలడుతున్న దృశ్యం.

దృశ్యం–3. ఎడమనుండి కుట్టాన్, అతడి తండ్రి ఉదయాన్ సేతుపతి, ఏకవీర తండ్రి. ఏకవీరను కుట్టాన్ కు ఇచ్చి పెళ్లి చేయడానికి వివాహ ఒప్పందం చేసుకుంటారు. ఇది వివాహ ఒప్పందమని కుట్టాన్ కు తెలియక వారి విషయంలో కలుగజేసుకుంటాడు.

దృశ్యం–4. ఏకవీర వీరభూపతికి రాసిన ప్రేమలేఖను అతడి తండ్రి చదువుతున్న దృశ్యం. పైన నిలబడినది వీరభూపతి. కింద ఉన్నది అతడి తండ్రి. ఇది వీరభూపతి అంబాసముద్రంలో బసచేస్తున్న గృహం.

దృశ్యం–5. మీనాక్షి తనకు సంసారం సుఖంపై వాంఛలేదని వీరభూపతి కోరికను సున్నితంగా తిరస్కరిస్తుంది. చిత్రంలో ఎడమనుండి వీరభూపతి, మీనాక్షి.

దృశ్యం–6. ఏకవీర తనను ప్రేమించమని, అతడి హృదయంలో తనకు చోటు ఇవ్వమని కుట్టాన్ ను కొంగు చాచి యాచిస్తున్న దృశ్యం. దీనికి కుట్టాన్ మనస్సు తన అధీనంలో లేదని ఏకవీరకు వివరిస్తున్న సందర్భం.

దృశ్యం–7. ఎడమనుండి మీనాక్షి, వీరభూపతి, కుట్టాన్. మీనాక్షి తన పూర్వ ప్రేయసి అని కుట్టాన్ మీనాక్షి ముందు వీరభూపతికి వివరిస్తున్న దృశ్యం. వీరభూపతిని క్షమించమని చేతులు పట్టుకుని కుట్టాన్ ను యాచిస్తున్న దృశ్యం.

దృశ్యం–8. కుట్టాన్ తనతో ఒక్క మాటైన చెప్పకుండా రామనాథపురం వెళ్ళడంపై ఏకవీర అభ్యంతరం చెప్పుతుంది. ఇంకా ఎంతకాలం నాకు ఈ ఏకాంతం? అని మామ ఉదయాన్ సేతుపతితో ఆవేదన వ్యక్తం చేస్తున్న దృశ్యం. చిత్రంలో ఎడమనుండి ఉదయాన్ సేతుపతి, ఏకవీర.

దృశ్యం–9. వీరభూపతి ఏకవీరను కౌగిలించుకుంటున్న దృశ్యం. దీనిని మీనాక్షి వెనకాల నుండి చూస్తూ కేక పెడుతుంది. ఏకవీర కుట్టాన్ భార్యని వివరిస్తుంది. చిత్రంలో వీరభూపతి, ఏకవీర, మీనాక్షి ఉన్నారు.

దృశ్యం–10. జరిగినది తెలుసుకుని కుట్టాన్ వీరభూపతిపై కోపంతో రగిలిపోతున్న దృశ్యం. ఇక్కడ వీరభూపతిపై కుట్టాన్ కత్తిదూస్తున్న దృశ్యం. ఎడమనుండి వీరభూపతి, కుట్టాన్.

దృశ్యం–11. సినిమాలో చివరి దృశ్యం ఏకవీర, కుట్టాన్ ఇద్దరు వైగై నదిలో దూకి ఆత్మహత్య చేసుంటారు. వారు చనిపోయిన తరువాత ఇద్దరు ఒకరినొకరు తాకిన దృశ్యం.

బలిపీఠం సినిమా ఛాయా చిత్రాలు

పై దృశ్యం బలిపీఠం సినిమా గోడప్రతి



బలిపీఠం చిత్రంలోని పాత్రలు, సన్నివేశాలు ఎవరిని ఉద్దేశించినవి కావని, సినిమా ప్రారంభంలో తెలియజేస్తున్న దృశ్యం.

దృశ్యం-1. తార మనసులోని ప్రేమను భాస్కర్ కు ఉత్తరం ద్వారా వివరిస్తుంది. దానిని అతడు చదువుతున్న దృశ్యం. ఇక్కడ తార చేతిలో ఉన్నది భాస్కర్ చిత్రపటం.

దృశ్యం-2. ఆసుపత్రిలో ఉన్న అరుణను భాస్కర్ కు పరిచయం చేస్తున్న డాక్టర్ రాధపతి. అనంతరం ఇద్దరు ఒకరినొకరు పరిచయం చేసుకుంటారు. ఇక్కడే ఇద్దరు భాస్కర్, అరుణ పెళ్లి చేసుకుంటారు. ఎడమనుండి పడుకున్నది అరుణ, డాక్టర్, భాస్కర్.

దృశ్యం–3. జగదాంబ, సీతాపతి బతకడానికి వారికి ప్రతి నెల డబ్బులు కావాలని భాస్కర్ తో చెప్పుకుంటున్న దృశ్యం, ఎడమనుండి జగదాంబ, సీతాపతి, భాస్కర్, చిత్రంలో వెనకాల ఉన్నది అరుణ.

దృశ్యం–4. భాస్కర్ బొంబాయి నుండి పంపిన డబ్బులతో అప్పులు కట్టకుండా చీరలు, నగలు,పూజలు, నోములని డబ్బులు ఖర్చు చేస్తున్న దృశ్యం. ఎడమనుండి జగదాంబ చేతిలో కొత్త చీర, అరుణ చేతిలో డబ్బులు ఉన్నాయి.

దృశ్యం–5. అన్నం తిన్న గోపి పళ్ళెం కడగటం చూసిన భాస్కర్ అతడిని ఎందుకు పళ్ళెం కడుగుతున్నావని అడుగుతున్నా దృశ్యం. అనంతరం నిజం తెలిసిన భాస్కర్ ఆశ్చర్యపోతాడు.

దృశ్యం–6. భాస్కర్ లక్ష్మిని అత్తవారింటికి పంపిస్తున్నప్పుడు ఏమి పెట్టలేనందుకు బాధపడుతూ క్షమించమని లక్ష్మితొ అంటున్న దృశ్యం. చిత్రంలో ఎడమనుండి భాస్కర్, లక్ష్మి, సీతమ్మ ఆమె చేతిలో లక్ష్మి కొడుకు ఉన్నారు.

దృశ్యం–7. మోహన్ రావు ఇంటికి భోజనానికి వెళ్ళినప్పుడు అతడితో మాట్లాడుతున్న దృశ్యం చిత్రంలో ఎడమనుండి, భాస్కర్, తార, మోహన్ రావు ఉన్నారు.

దృశ్యం–8. అరుణను కొట్టను, తిట్టాను, జ్యోతికి ఇంతలో పెళ్లి చేయను అని బలవంతంగా సీతాపతి దంపతులు భాస్కర్ నుండి ఉత్తరం రాయించుకుంటున్న దృశ్యం. చిత్రంలో ఎడమనుండి సీతాపతి, జగదాంబ, భాస్కర్, అరుణ ఉన్నారు.

దృశ్యం-9. భాస్కర్ తన వైవాహిక హక్కులు పునరుద్ధరించమని పెట్టుకున్న కేసులో అతడిని న్యాయవాది ప్రశ్నలు అడుగుతున్నా దృశ్యం. ఎడమనుండి భాస్కర్, న్యాయవాది ఉన్నారు.

దృశ్యం-10. కరుణ సమాజానికి వచ్చిన భాస్కర్ అరుణకు తనకు మధ్య జరిగిన గొడవలు, కోర్టు సంఘటనలు వివరిస్తున్న దృశ్యం. చిత్రంలో ఎడమనుండి స్వామీజీ, భాస్కర్ ఉన్నారు.

దృశ్యం–11. అమల దగ్గర నుండి అరుణ డబ్బులు, చేతి గడియారం తీసుకుంటున్న దృశ్యం. తను చేసిన తప్పును తెలుసుకొని అమల దగ్గర బాధ పడుతుంది. ఈ డబ్బులు భాస్కర్ పంపించాడని అమల అరుణకు చెప్పుతుంది. చిత్రంలో అరుణ, అమల ఉన్నారు.

దృశ్యం–12. ఇది సినిమాలో చివరి దృశ్యం సీతమ్మ ఇంటిలో తను చేసిన తప్పులు తెలుసుకున్న అరుణ. కులాంతర వివాహాలు చేసుకుని, అపార్థాలతో సంసారాన్ని నాశనం చేసుకునే వారు తనను చూసి మారాలని అంటుంది. జ్యోతిని, గోపిని భాస్కర్ చేతిలో పెట్టి అరుణ కన్నుమూసిన దృశ్యం. చిత్రంలో ఎడమనుండి లక్ష్మి, సీతమ్మ, జ్యోతి, అరుణ, భాస్కర్, గోపి ఉన్నారు.

ఉపయుక్త గ్రంథసూచి(Bibliography)

- అప్పారావు, పి. యస్. ***తెలుగు నాటక వికాసము***. హైదరాబాద్: నాట్యమాల ప్రచురణము, 1967.
- అప్పారావు, పి. యస్. ***నాట్యశాస్త్రం***. (అనువాదం). హైదరాబాద్: నాట్యమాల ప్రచుణము, 1982.
- ఆనందన్, కె. నిర్వాహక సం. ***నాటక విజ్ఞాన సర్వస్వం***. 8వ సం. హైదరాబాద్: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2008.
- ఆనందారామం, సి. ***నవలా విమర్శ***. హైదరాబాద్: ఉమా పబ్లికేషన్స్, 1994.
- ఆరుద్ర. ***సమగ్రాంధ్ర సాహిత్యం***. హైదరాబాద్: తెలుగు అకాడమి, 2012.
- కామేశ్వరి, వై. ***ఏకవీర: విశ్వనాథ కథన కౌశలం***. హైదరాబాద్: ఎమోస్కో బుక్స్, 2010.
- కుటుంబరావు, బి, వి. ***తెలుగు నవలా పరిణామము***: ప్రథమ సంపుటం. హైదరాబాద్: గాయత్రి ప్రచురణము, 1971.
- కృష్ణారావు, వైద్యుల., అండ్ చక్రపాణి. సంపాదకులు. ***తెలుగు సాహిత్య చరిత్ర.*** వివరాలు అలభ్యం,
- గంగప్ప, ఎస్. ***తెలుగు నాటకం***. గుంటూరు: శశీ ప్రచురణలు, 1985.
- గోపాలకృష్ణ, పరుచూరి. ***తెలుగు సినిమా సాహిత్యం: కథా-కథన-శిల్పం***. హైదరాబాద్: వీటెక్ పబ్లికేషన్స్, 2004.
- చంద్రశేఖర రెడ్డి, రాచపాళెం. ***శిల్పప్రభావతి: ప్రభావతి ప్రద్యుమ్న కావ్యవిమర్శ.*** అనంతపురం: శారదా ప్రింటింగ్ ప్రెస్, 1980.
- చెన్న కేశవరావు, కంపా. ***రంగస్థల కరదీపిక***. హైదరాబాద్: చరిత గ్రాఫిక్స్ ఆఫ్ సెట్ ప్రింటర్స్, 1998.

- *డా. సి. నారాయణరెడ్డి.* ***సమగ్ర సాహిత్యం.*** (ఏడు, ఎనిమిదవ సంపుటాలు). హైదరాబాద్: విశ్వంభర పబ్లికేషన్, 2000.
- తిరుమలరావు, జయధీర్. ***ప్రపంచవ్యాప్త స్వేచ్ఛా పోరాటాల్లో: డాక్యుమెంటరీ సినిమా.*** హైదరాబాద్: మాస్టర్ ఆర్ట్ ప్రింటర్స్, 1987.
- ***తెలుగు నవల నూరు సంవత్సరాలు***.హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, 1973.
- దక్షిణామూర్తి, పోరంకి. ***కథానిక స్వరూప స్వభావాలు***. హైదరాబాద్: విప్ల కంప్యూటర్ సర్వీసెస్, 2009.
- నరసింహ మూర్తి, యు, ఎ. ***విశ్వనాథ సౌందర్య దర్శనము***. హైదరాబాద్: అజో విభో కందాళం ప్రచురణలు, 2009.
- నళిని, యస్. యస్. ***సాహిత్య విమర్శ పదాల డిక్షనరీ***. హైదరాబాద్: నవోదయ బుక్ హౌస్, 2009.
- నాగభూషణ శర్మ, మొదలి. ***తెలుగు నవలా వికాసం***. హైదరాబాద్: నాట్యకళా ప్రెస్, 1971.
- నాగభూషణ శర్మ, మొదలి. ***నాటకశిల్పం.*** హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 2008.
- నాగేంద్రకుమార్, వేపూరి. ***అద్భుతసినీరంగం:విశ్లేషణ&విజ్ఞానగ్రంథం***. హైదరాబాద్: ఏ.యల్, ఫిలిం సొసైటి, 2007.
- నాగేంద్రకుమార్, వేపూరి. ***సినిమా దర్శకత్వం: ప్రాథమిక సూత్రాలు***. హైదరాబాద్: ఏ యల్, ఫిలిం సొసైటి, 2010.
- పార్వతీదేవి, పి, యస్. ***ఆంధ్ర సాహిత్యములో సత్యభామ పాత్ర చిత్రణము***. విజయవాడ: శ్రీ పాండురంగ ఆఫ్ సెట్ ప్రింటర్స్, 1999.

- పృథ్వీరాజ్, తలతోటి. ***ఆత్రేయ నాటక సంభాషణలు***. గుంటూరు: సత్య పబ్లికేషన్స్, అద్దంకి, 1999.
- పైడిపాల, ***తెలుగు సినిమా పాట***. మద్రాసు: స్నేహ ప్రచురణలు, కమదార్ నగర్, 1992.
- ప్రసన్నాంజనేయులు, మంచికలపాటి. ***విశ్వనాథ నవలా శిల్పం***. గ్రంథకర్త, విద్యానగర్, కోట మండలం, నెల్లూరు జిల్లా, 2007.
- మంగమ్మ, బి. ***తిక్కన నాటకీయ శిల్పము***: *విరాట పర్వము.* అనంతపురం: అనంతపూర్ ప్రింటర్స్,
- మంజులత, ఆవుల. ప్ర. సం. ***తెలుగు సినిమా– భాష:–వ్యాసావళి***. హైదరాబాద్: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2008.
- మధు, వాకిటి. ***వందేళ్ళ సినిమాకు వందనం***. హైదరాబాద్: మధు మీడియా సెంటర్, మాసాబ్ ట్యాంక్, 2013.
- మల్లిఖార్జునరావు, కప్పగంతుల. ***వ్యాసమాలిక***. రాజమండ్రి: క. గా. కా. కౌ, ప్రచురణలు, 1988.
- మృణాళిని, వి. ***సాంఘిక నవల కథన శిల్పం***. హైదరాబాద్: తెలుగు పరిశోధన ప్రచురణలు, 1988.
- రంగనాయకమ్మ. ***బలిపీఠం***. హైదరాబాద్: స్వీట్ హోమ్స్ పబ్లికేషన్స్, 2008.
- రంగారావు, మాదిరాజు. ***సమాలోచనం***. వరంగల్: రసధుని సాహితీ పరిషత్తు, 2003.
- రఘురామ్, మద్దాలి. సంకలనం. ***అరవై ఏళ్ళ తెలుగు–సినిమా.*** హైదరాబాద్: కిన్నెర పబ్లిషర్స్, కిన్నెర ఆర్ట్ థియేటర్స్, 1994.
- రమేష్ బాబు, హెచ్. ***వెంకయ్య అవార్డ్ వెలుగులు***. నాగర్ కర్నూల్:

చిన్నీ పబ్లికేషన్స్, మహబూబ్ నగర్ జిల్లా, 2004.

- రామరాజు, బి. సంపాకులు. ***విజ్ఞాన సర్వస్వము: తెలుగు సంస్కృతి***. హైదరాబాద్: రెండవ సంపుటం, విజ్ఞాన సర్వస్వ కేంద్రం, తెలుగు విశ్వవిద్యాలయం, 1988.
- రామారావు, పసుపులేటి. ***నాటి మేటి సినీ ఆణిముత్యాలుతో మఖాముఖి ఇంటర్వ్యూలు.*** హైదరాబాద్: పసుపులేటి ప్రచురణలు, 2010.
- రామారావు, యస్వి. ***తెలుగు సినిమా చరిత్ర.*** హైదరాబాద్: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2012.
- *రామారావు, యస్వీ.* ***తెలుగుతెర:*** *20వ శతాబ్దపు తెలుగు సినిమా సంక్షిప్త చరిత్ర.* హైదరాబాద్: కిన్నెర పబ్లికేషన్స్, 2004.
- రామారావు, యస్వీ. ***నాటి 101 చిత్రాలు***. హైదరాబాద్: కిన్నెర పబ్లికేషన్స్, 2009.
- విద్యేశ్వరి, డి. ***భారతీయ భాషల్లో నవలా ప్రక్రియ***. హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1998.
- విశ్వనాథ సత్యనారాయణ. ***ఏకవీర***. విజయవాడ: బెస్ట్ ప్రెస్, మ్యూజియం రోడ్డు, 1981.
- *విశ్వేశ్వరరావు, నామాల. సంపాదకులు.* ***తెలుగు సినిమా***. హైదరాబాద్: ప్రోగ్రెసివ్ కమ్యూనికేషన్, 1997.
- వీరభద్రయ్య, ముదిగొండ. ***సాహితీ విమర్శ: సూత్రం–అన్వయం***. విజయవాడ: పల్లవి పబ్లికేషన్స్, 1998.
- వెంకట రామనరసింహము, కాకర్ల. ***సాహిత్య దర్శనము***. విజయవాడ: క్వాలిటి పబ్లిషర్స్, రామ మందిరం వీధి, 1979.
- వెంకట సుబ్బయ్య వల్లంపాటి. ***కథాశిల్పం.*** హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 2008.

- వెంకటరావు, నిడుదవోలు. ***ఆంధ్ర వచన వాఙ్మయము.*** 1977.
- వెంకటసుబ్బయ్య, వల్లంపాటి. ***నవలా శిల్పం.*** హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1989.
- వెంకటేశ్వర రావు, దార్ల. ***వీచిక.*** *హైదరాబాద్:* ప్రజాశక్తి డైలి ప్రింటింగ్ ప్రెస్, 2009.
- వెంకటేశ్వర రావు, మాముదాల. ***విశ్వనాథ నవలలు మనస్తత్వ చిత్రణ***. హైదరాబాద్: సరస్వతి అప్సెట్ ప్రింటర్స్, 2003.
- వెంకటేశ్వరరావు, ఎన్. ***రంగస్థల–చలనచిత్ర నటనాశిల్పం.*** మద్రాసు: క్రాంతి ప్రెస్, 1976.
- వెంకటేశ్వర్లు, పుల్లాభొట్ల. ***తెలుగు నవలా సాహిత్య వికాసం.*** ఖమ్మం: వై యన్ ప్రెస్, 1974.
- వెంకటేశ్వర్లు, బులెమోని. ***తెలుగు సినిమా చరిత్ర***. *హైదరాబాద్:* నెక్స్ట్ స్టెప్ పబ్లికేషన్స్, 1997.
- శేషగిరిరావు, చీమకుర్తి., తిరుమల రామచంద్ర. సంపాదకులు. ***లలితకళాపదకోశం***. హైదరాబాద్: తెలుగు విశ్వవిద్యాలయం, 1991.
- సంజయ్ కిషోర్, సంగం.సేకరణ. ***సినారె సినిహిట్స్***. హైదరాబాద్: సంగం అకాడమి, బర్కత్ పుర, 2006.
- సత్యనారాయణ రావు, పాలకొడేటి. ***భారతీయ చలనచిత్ర కథన శాస్త్రంపై హాలివుడ్ ప్రభావం.*** హైదరాబాద్: శ్రీ అనుపమ సాహితి, 2010.
- సుందరయ్య, చీకోలు. ***సినిమా చూద్దాం రండి.*** హైదరాబాద్: రంజని తెలుగు సాహితీ సంస్థ, 2008.
- సుజాత రెడ్డి, ముదిగంటి. ***తెలుగు నవలానుశీలనం***. హైదరాబాద్: శ్రీశాంతా ఆర్ట్స్ ప్రింటర్స్,1990.

- సుదర్శనం, ఆర్. యస్. ***సాహిత్యంలో దృక్పథాలు***. విజయవాడ: నవోదయ పబ్లిషర్స్, 1982.
- సుబ్రహ్మణ్యం, జి. వి. సంపాదకులు. ***మహతి.*** సికింద్రాబాద్: యువభారతి, 1972
- సుబ్రహ్మణ్యం, జి. వి. ***సాహిత్య చరిత్రలో చర్చనీయంశాలు.*** హైదరాబాద్: తెలుగు అకాడమి, 2005.
- హరికృష్ణ, మామిడి. ***తెలుగు సినిమాల్లో భాష–సాహిత్యం–సంస్కృతి.*** హైదరాబాద్: తెలుగు అకాడమి, 2012.
- హరిసర్వోత్తమ రావు, గాడిచర్ల. సంపాదకులు. ***విజ్ఞాన సర్వస్వము: చరిత్ర–రాజనీతి***. మద్రాసు: మొదటి సంపుటం, హిందీ ప్రచార ప్రెస్, 1967.

నిఘంటువులు(Dictionary)

- ***తెలుగు–తెలుగు నిఘంటువు. హైదరాబాద్,*** తెలుగు అకాడమి, 2011.
- ***బ్రౌణ్య తెలుగు ఇంగ్లిషు నిఘంటువు.*** హైదరాబాద్: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2007.
- ***శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు: అరవ సంపుటం.*** హైదరాబాద్: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 1988
- సీతారామ చార్యులు, బహుజనపల్లి. ***శబ్దరత్నాకరము***. హైదరాబాద్: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2007.

దినపత్రికలు (Newspaper)

'ఆంధ్రజ్యోతి', ఆదివారం పత్యేకం: 29 ఏప్రిల్. 2012.

'ఈనాడు', ఆదివారం పత్యేకం: 28 ఏప్రిల్. 2013.

'సాక్షి', ఆదివారం పత్యేకం: 28 ఏప్రిల్. 2012.

రామోజీరావు, చెరుకూరి. ***"ఆయనే మన తొలి కథానాయిక".*** ఈనాడు (వసుంధర) 27 ఏప్రిల్. 2013, హైదరాబాద్: పేజి.24+. ప్రింట్.

ఆంగ్ల గ్రంథాలు (*English books*)

- Dorothy and Mohana. ***Indian Film.*** Second Edition, Oxford university press. 1980.
- Gatherine Soanes ed. ***Oxford English mini Dictionary.*** New Delhi, Oxford University Press, 2012.
- Geoffrey Nowell–Smith. Edited ***The Oxford history of world cinema.*** New York: Oxford University Press, 1996.
- Rajadhyaksha, Ashish and Paul Willemen. ***Encyclopedia of Indian cinema.*** Delhi: Oxford University press, 1999.
- Sastri, K. N. T. Ed. ***Telugu Cinema***. Hyderabad: Cinema group, 1986.
- Yves Thoraval. ***The Cinemas of India***. New Delhi: Macmillan India limited, 2000.

Synopsis

Of

SINIMĀLUGĀ RŪPONDINA TELUGU NAVALALU- NĀTAKĪYATA

(Ekaveera, balipīṭham navalalapai pratyēka adhyayanam)

A Theses submitted to the **UNIVERSITY OF HYDERABAD**

in Partial fulfilment for the Degree of

Doctor of Philosophy

In

Telugu

By

DARA SUMAN

Regd. No. 10HTPH08

Department of Telugu

School of Humanities

UNIVERSITY OF HYDERABAD

Hyderabad-500046

Telangana, India

June, 2016

సిద్ధాంత వ్యాస సారాంశం

సినిమాలుగా రూపొందిన తెలుగు నవలలు- నాటకీయత

(*ఏకవీర, బలిపీఠం* నవలలపై ప్రత్యేక అధ్యయనం)

ఉపోద్ఘాతం(Introductions):

సినిమాలుగా రూపొందిన తెలుగు నవలలు-నాటకీయత (ఏకవీర, బలిపీఠం నవలలపై ప్రత్యేక అధ్యయనం) అనేది నా పరిశోధనాంశం. విశ్వనాథ సత్యనారాయణ 1929-1931 ప్రాంతంలో స్వదస్తూరితో రాసిన ఏకైక నవల *ఏకవీర*. ఇది చిత్తజల్లు శ్రీనివాసరావు (సి.యస్. రావు) దర్శకత్వంలో ***'ఏకవీర'*** సినిమాగా 1969లో వచ్చింది. రంగనాయకమ్మ 1962లో *బలిపీఠం* నవల రాశారు. ఈ నవల 1962 సెప్టెంబర్ నుండి 8 నెలలపాటు ఆంధ్రప్రభ వార పత్రికలో సీరియల్ గా వచ్చింది. దాసరి నారాయణరావు దర్శకత్వంలో ఇది *బలిపీఠం* సినిమాగా1975లో వచ్చింది. ఇందులో *ఏకవీర* సంప్రదాయాన్ని బలంగా సిద్ధాంతీకరిస్తే, ఆధునిక సమాజంలోని భిన్న భావజాలాల ప్రభావం వల్ల జరుగుతున్న కుల, మతాంతర వివాహాలను కేంద్రీకరించిన నవల *బలిపీఠం*.

మానవ సమాజం వైవిధ్యమైంది. సమాజంలోని సమస్యలను, రుగ్మతలను, సృష్టిలోని అందాలను మానవుడికి కళ్ళకు కట్టినట్లు చూపించి వారిని ఆలోచింపజేసేది చలనచిత్రం. దీనిని ఆంగ్లంలో మూవీ, సినిమా, ఫిల్మ్ అనే పదాలు ఉపయోగిస్తున్నారు. భాషను గాని, సంస్కృతిని గాని ప్రజల్లోకి తీసుకెళ్ళే శక్తివంతమైన ఒక సాధనంగా సినిమాను చెప్పవచ్చు. అలాగే సాహిత్యం సమాజానికి దర్పణం వంటిది. భిన్న సాహిత్య ప్రక్రియల ద్వారా రచయిత సమాజాన్ని ప్రజల ముందుకు తీసుకువస్తారు. నవల ఆధునిక మానవుడికి, సమాజానికి చాలా చేరువైన ప్రక్రియల్లో ఒకటి. ఆంగ్ల సాహిత్య ప్రభావంతో తెలుగులోనికి ప్రవేశించిన సాహిత్య ప్రక్రియల్లో నవలకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నవల భారతదేశంలో సంఘ సంస్కరణకు, సమాజంలోని రుగ్మతలను పారదోలడానికి, సంస్కృతికి అద్దం పట్టడానికి ఎంతగానో

దోహదపడింది. ఇలా తెలుగు సాహిత్యంలోకి ప్రవేశించిన నవల అనతి కాలంలోనే సమాజంలోని వైవిధ్యాన్ని, భిన్న సంస్కృతులను, మధ్య తరగతి ప్రజల జీవితాలను వారి సమస్యలను సాహిత్యం ద్వారా ప్రజల ముందుకు తెచ్చింది.

తెలుగులో మొదటి నవలగా భావించబడుతున్న కందుకూరి వీరేశలింగం గారి ***"రాజశేఖర చరిత్ర"*** నుండి నేటి వరకు అనేక నవలలు తెలుగులో వెలువడ్డాయి. అవి సాహిత్యావికాసానికి తమవంతు కృషిచేశాయి. ఇలా వచ్చిన నవలలు సమాజాన్ని చాలా వరకు ఆలోచింపజేశాయి. దీనిని గుర్తించిన చలనచిత్ర దర్శకులు వాటిని సినిమాగా మలిచే ప్రయత్నం చేశారు. లభిస్తున్న ఆధారాలనుబట్టి మొక్కపాటి నరసింహశాస్త్రి రాసిన ***'బారిష్టర్ పార్వతీశం'*** (1924) నవలను అదే పేరుతొ హెచ్.ఎం. రెడ్డి దర్శత్వంలో ***"బారిష్టర్ పార్వతీశం"*** (1940) సినిమాగా తీశారు. దీనిని మొదటి తెలుగు నవల ఆధారిత చిత్రంగా చెప్పవచ్చు. ఈ చిత్రానికి మద్రాసు యునైటెడ్ ఆర్టిస్ట్ కార్పొరేషన్ నిర్మాణ బాధ్యతలు స్వీకరించింది. నాటినుండి నేటివరకు చాలా నవలలు సినిమాలుగా మలచబడ్డాయి. మల్లాది వెంకటకృష్ణమూర్తి రాసిన ***'మిసెస్ పరాంకుశం'*** (1986) నవల, పూరిజగన్నాథ్ దర్శకత్వంలో ***"జ్యోతిలక్ష్మి"*** (2015) సినిమాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

ఒక ప్రక్రియను మరొక ప్రక్రియలోనికి మార్చే క్రమంలో అనేక మార్పులు, చేర్పులు సమస్యలు ఎదురవుతాయి. వీటన్నిటిని ఎదుర్కొంటూ మూలం దెబ్బతినకుండా నవలను సినిమాగా మలచడం కత్తిమీద సాములాంటిదే అని చెప్పాలి. దర్శకులు ఈ విషయంలో విఫలం చెందితే నవల లక్ష్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. అంతేకాకుండా ప్రేక్షకులకు తప్పుడు సంకేతాలు వెళ్ళే అవకాశం కూడాఉంది.

సినిమాల్లో ఉన్న పాత్రలు, సన్నివేశాలు చూసిన ప్రేక్షకుడు తనకు నిజ జీవితంలో ఎదురైనా అనుభవాలను గుర్తుకు తెచ్చుకుంటాడు. తనను తాను సినిమాలో చూసుకునేందుకు ప్రయత్నిస్తాడు. చాలా వరకు సినిమాలు సమాజ ప్రతిబింబాలు అనడంలో సందేహం లేదు. తనకు ఉన్న బాధలను మరచిపోవడానికి, ఆనందంగా ఉండటానికి, కొత్త ఆలోచనలు పెంచుకోవడానికి, సినిమాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఈవిధంగా సినిమాలు

నేటి కాలంలో మానవునితో విడదీయరాని బంధం ఏర్పరచుకున్నాయి. సమాజంలోని మానవుడికి నవలలోని పాత్రలు దర్పణం వంటివి. నవల, సినిమా ఇతివృత్తానికి ఉన్న వైవిధ్యాన్ని పాత్రల స్వరూప స్వభావాలు, సామాజిక, సాంస్కృతిక అంశాలతో పాటు సన్నివేశాలు, మార్పులు, శిల్పం, నాటకీయత మొదలగు వాటిని విమర్శనాత్మకంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. నవల, నాటకం, సినిమా, మొదలగువాటి భేద సాదృశ్యాలు, కథాకథన పద్ధతి ఇలాంటి ఎన్నో అంశాలు ఈ పరిశోధన వల్ల తెలుస్తాయని భావిస్తున్నాను.

పరిశోధనా పరిధి (Scope of the Research):

తెలుగులో సినిమాగా రూపొందిన నవలలు విస్తృతంగా ఉండటం వల్ల వాటన్నిటిపైన పరిశోధన చేయడం నా పరిశోధన కాల పరిమితి దృష్ట్యా సాధ్యం కాదని అనుభవ పూర్వకంగా తెలుసుకున్నాను. అందువల్ల వస్తు వైవిధ్యాన్ని ప్రదర్శించడంతో పాటు, భిన్న మనస్తత్వాలు గల రచయితల *ఏకవీర, బలిపీఠం* నవలలను నా పరిశోధనకుస్వీకరించాను. ***ఏకవీర, బలిపీఠం*** **నవలలను, ఆ సినిమాలను తీసుకుని వాటిని విశ్లేషణాత్మకంగా అధ్యయనం చేయడం నా పరిశోధన పరిధి.** వీటిపై వచ్చిన వ్యాసాలను, విమర్శలను, సమీక్షలను, సిద్ధాంత వ్యాసాలను నిశితంగా పరిశీలించి, నవలల్లో ఉన్న అంశాలను సినిమాల్లో దర్శకుడు ఏవిధంగా చూపించే ప్రయత్నం చేశారో పరిశీలించడం, వాటిలో ఉన్న మార్పుచేర్పులను సమన్వయ పరుస్తూ విశ్లేషణాత్మకంగా అధ్యయనం చేయడం, పాత్ర చిత్రణ, సినిమాలోని శిల్పం, సంభాషణలు, సన్నివేశాలు, నవల, నాటకం, సినిమాల భేద సాదృశ్యాలు మొదలైనవి దర్శకుడు, రచయిత చూపిన నాటకీయతను విశ్లేషణ చేయడం నా పరిశోధనాంశ పరిధి.

ఏకవీర, బలిపీఠం నవలలను తీసుకొవడానికి కారణం ఈ రచయితలు భిన్న మనస్తత్వాలు కలవారు కావడం, వారి సాహిత్య దృక్పథాలు భిన్నంగా ఉండటం. భిన్న భావజాలాలను చలనచిత్రంగా తీసేటప్పుడు ఏ భావజాలం గల నవల చలనచిత్రంగా బాగా రూపొందించారనే అంశాన్ని గమనించడానికి ఉపయోగపడుతుందని, రెండు వేరువేరు భావజాలాలు గల నవలలు తీసుకున్నాను. సంప్రదాయ భావజాలం కంటే భిన్నమైన

మార్క్సిస్టు భావజాలం సినిమాగా మలిచినప్పుడు దాన్ని ఎలా రూపొందించారనే అంశంతో పాటు, ప్రజలు ఆ చిత్రాన్ని ఎలా ఆదరించానే అంశాన్ని కూడా అధ్యయనం చేయాలను కున్నాను. ఆ విధంగా భిన్న భావజాలాలు ఉన్న నవలలను కావాలనే ఎన్నుకున్నాను.

వర్ణనలు, పాత్రచిత్రణ, సన్నివేశ కల్పనలు, సంభాషణలు పాటలు వంటి వన్ని పరిశీలించడానికి వీలుగా రెండు నవలలు-రెండు సినిమాలనే తీసుకోవడం జరిగింది. **Micro level research** గా చేయాలనే దృష్టితో ఈ పరిశోధన చేశాను. అయినప్పటికీ నవలలు సినిమాలుగా మారిన వికాసాన్ని గుర్తించే ప్రయత్నం కూడా చేశాను.

ఏకవీర, బలిపీఠం నవలలు మాత్రమే స్వీకరించడానికి గల కారణాలు:

- ఏకవీర నవల సంప్రదాయ భావజాలంతో, బలిపీఠం నవల మార్క్సిస్టు, భావజాలంతో ఉండటం.
- భిన్న భావజాలం ఉన్న నవలలు సినిమాలుగా వచ్చినప్పుడు అందులోని నాటకీయతను, కళను, శిల్పాన్ని అధ్యయనం చేయడం తద్వారా, ప్రజలు పొందిన ఆనందాన్ని, అనుభూతిని, అనుభవాలను, అవరోధాలను విశ్లేషించడం.
- సినిమా చిత్రీకరణలో ఎలాంటి భావజాలం కలిగిన నవలు బాగా ఒదుగుతాయో విశ్లేషించడంతో పాటు, ప్రేక్షకులు ఎలాంటి నవలా చిత్రాలను ఆదరిస్తారనే విషయాన్నీ అంచనా వేయడం.
- ఏకవీర, బలిపీఠం నవలలను సినిమాలోగా మలిచే క్రమంలో ఎలాంటి నవలను ప్రేక్షకుల్లోకి తీసుకువెళ్ళవచ్చనే అంశంతో పాటు, స్వల్పమైన మార్పులతో, శక్తివంతమైన సినిమాగా ఎలాంటి నవలను మలచవచ్చో తెలుసుకోవడం కోసం.
- సంప్రదాయ భావజాలం, మార్క్సిస్ట్ భావజాలం కలిగిన నవలను సినిమాగా మలచడంలో ఏది సులభంగా ఉంటుంది అనే అంశాలను అధ్యయనం చేయడం. అనగా పాత్రచిత్రణ, కథాకథనం, సంభాషణ, శిల్పం, నాటకీయత, పాటలు, మొదలగునవి పరిశీలించడం.

- ఏకవీర, బలిపీఠం రెండు సినిమాలు చివరకు విషాదాంతంగా ముగిసినవే కానీ, వ్యాపార పరంగా ప్రేక్షకులు బలిపీఠం సినిమాను ఆదరిస్తే, ఏకవీరను ఎందుకు నిరాదరించారో అధ్యయనం చేయడం. వీటి ద్వార కలిగిన సాహిత్య ప్రయోజనాన్ని అంచనావేయడం.
- ప్రేక్షకులు ఈ సినిమాలా ద్వారా ఎలాంటి పరిణామాన్ని ఆశిస్తున్నారనేది తెలుసుకోవడం, నాటి సమాజంలో ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు, ఎలా ఉన్నాయో అధ్యయనం చేయడం.
- ఈ రెండు నవలల్లో ప్రధానంగా కనిపించేది వివాహం. ఏకవీరలో వివాహ వ్యవస్థను ధిక్కరించడానికి వీలులేదని చిత్రీకరిస్తే, బలిపీఠంలో వివాహాన్ని ఆధునిక భావాలతో అభ్యుదయంగా చూపించారు.
- భిన్న భావజాలం గల నవలలు సినిమాలుగా మలిచిన్నప్పుడు ఏది సమర్థవంతంగా రాణిస్తుందో అధ్యయనం చేయడం, తద్వారా భావజాల వ్యాప్తిలో ఉన్న వెసులుబాటును, అవరోధాలను విశ్లేషించడం. సినిమా ద్వారా ఏ భావజాలాన్ని సమర్థవంతంగా, శక్తివంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళచ్చునో అధ్యయనం చేయడం.
- ఎక్కువ నవలలను నా అధ్యయనానికి తీసుకుంటే లోతైన పరిశీలన (Micro level research) చేయడానికి వీలుపడదని అనుభవపూర్వకంగా తెలుసుకున్నాను. ఈ కారణాలవల్ల ఏకవీర, బలిపీఠం నవలలు తీసుకున్నాను.

పరిశోధన లక్ష్యాలు(Aims of research):

1. ఒక నవల సినిమాగా మారినప్పుడు ఎలాంటి మార్పులు చోటుచేసుకున్నాయో పరిశీలించడం. తద్వారా నవల నాటకీకరింపబడి సినిమాగా రూపొందించడం అనే అంశాన్ని గుర్తించగలగడం.

2. నవలలోని వర్ణనలు, సంభాషణలుగా, దృశ్యాలుగా ఎలా మార్పులకి గురయ్యాయో గుర్తించడం. దీని వల్ల పాఠకుడు ప్రేక్షకుడిగా మారినప్పుడు పొందే రసస్థితిని అంచనావేయడం.
3. నవలలోగల ప్రారంభం, ముగింపులు, వివిధ సన్నివేశాల్ని కల్పించినప్పుడు చలన చిత్రాలుగా మారేటప్పుడు, ఆ క్రమాన్ని మార్పులు చేయడం వల్ల వచ్చే ప్రయోజనాల్ని విశ్లేషణ చేయడం.
4. సంప్రదాయ, ఆధునిక భావజాలలు గల నవలల్ని ఎంపిక చేసుకోవడం వల్ల నవల చిత్రాల్లోకి ఏ భావజాలం ఒదుగగలుగుతుందో గుర్తించే ప్రయత్నం చేయడం.
5. నవల చలనచిత్రంగా మారేటప్పుడు పాటించాల్సిన సూత్రాన్ని కనుగొనే ప్రయత్నం చేయడం మొదలైనవి. ఈ పరిశోధన లక్ష్యాలు.

పరిశోధనా పద్ధతి (Research methodology):

పరిశోధనలో అంతర్భాగంగా నాపరిశోధన పరిధిలోకి వచ్చిన నవలలను మరియు సినిమాలను సేకరించాను. వాటిపై వచ్చిన సమీక్షలను, విమర్శలను, వ్యాసాలను, గ్రంథాలను సేకరించాను. నవలను, దర్శకుడు ఏవిధంగా సినిమాగా మలిచాడో విశ్లేషణ చేశాను. ఈ పరిశోధన (**Analytical Method**) విశ్లేషణాత్మక పద్ధతిలో కొనసాగుతుంది.

నవల చలనచిత్రంగా మారినప్పుడు జరిగిన మార్పులను గుర్తించడానికి సినిమా స్క్రిప్ట్ సేకరించి తులనాత్మకంగా విశ్లేషించాను. *ఏకవీర* సినిమా స్క్రిప్ట్ లభించింది. *బలిపీఠం* సినిమా స్క్రిప్ట్ లభించలేదు. కాని దానిని రాసుకుని పరిశీలించాను. నవలలోని సంభాషణలు, వర్ణనలు సినిమాలో చాలా చోట్ల కనిపించాయి.

పూర్వపరిశోధనల సమీక్ష (Review of research):

ఏకవీర, బలిపీఠం నవలలపై పరిశోధనలు జరిగాయి. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో *"**బలిపీఠం నవల-ఒక పరిశీలన**" (1989)* అనే అంశంపై ఎం. అశోక్ పరిశోధన చేశారు. *"**విశ్వనాథ సత్యనారాయణ ఏకవీర-ఒక పరిశీలన**" (2007)* అనే

అంశంపై పి. జయప్రకాశ్ రెడ్డి మద్రాసు విశ్వవిద్యాలయంలో పరిశోధన చేశారు. ఈ రెండు గ్రంథాలు నా పరిశోధన అంశానికి భిన్నమైనవి. ఇక విశ్వవిద్యాలయం డిగ్రీ కోసం కాకుండా సాహిత్య అధ్యయనం కోసం ఏకవీర సినిమా మీద వై. కామేశ్వరి ***"ఏకవీర: విశ్వనాథ కథన కౌశలం"*** *(2010)* అనే గ్రంథం వెలువరించారు. ఇందులో ఏకవీర సినిమా వైఫల్యం చెందడానికి గల కారణాలను విశ్లేషించారు. ఇంతవరకు *ఏకవీర, బలిపీఠం*పై జరిగిన పరిశోధనలకు ప్రస్తుతం నేను తీసుకున్న అంశం భిన్నమైందని తెలుస్తుంది. నాకు తెలిసినంత వరకు సినిమా కోణంలో ఈ నవలలపై ఇంతవరకు పరిశోధన జరగలేదు. అందువలన నేను ఈ నవలలను అధ్యయనానికి తీసుకున్నాను.

ఫలితాంశాలు (Result):

"సినిమాలుగా రూపొందిన తెలుగు నవలలు నాటకీయత" (ఏకవీర, బలిపీఠం నవలలపై ప్రత్యేక అధ్యయనం) అనే నా ఈ పరిశోధనంశాన్ని అధ్యయన సౌలభ్యం కోసం ఐదు అధ్యయాలుగా విభజించాను.

మొదటి అధ్యాయం **"*నవల, సినిమా స్వరూప స్వభావాలు*"** ఇందులో నవలకు గల నైఘంటుక అర్థాలతో పాటు, వివిధ భాషల్లో నవలను ఎలా పిలుస్తున్నారో వివరించాను. తెలుగు నవల పుట్టుక, పరిణామం, పాశ్చాత్యులు, భారతీయులు నవలను నిర్వచించిన విధానాన్ని పేర్కొన్నాను. అంతేగాకుండా నవల లక్షణాలను, తెలుగు సాహితీవేత్తలు నవలలను విభజించిన తీరు విశ్లేషించాను. దీనితోపాటు సినిమా పద వివరణ, దానికి గల నైఘంటుక అర్థాలు, సినిమా రంగంలో ప్రపంచ వ్యాప్తంగా విశేషంగా కృషి చేసిన వ్యక్తులతో పాటు, భారతీయులు సినిమాను నిర్వచించిన తీరును వివరించాను. ప్రపంచ సినిమాకు ఆద్యులైన ఫ్రాన్స్ (France) దేశానికి చెందిన లూమియర్ బ్రదర్స్ **(Louis lumiere & Auguste lumiere)** కృషిని విశ్లేషించాను. వీరు తమ మొదటి ప్రయత్నంగా వారి ఫ్యాక్టరీ నుండి బయటకు వస్తున్న కార్మికులను 46 సెకెండ్లు నిడివిగల ***"ది వర్కర్స్ లీవింగ్ ది***

లూమియర్ ఫ్యాక్టరీ" **Workers Leaving the Lumière Factory.**1895 అనే మూకీ చిత్రాన్ని నిర్మించడానికి లూమియర్ బ్రదర్స్ చేసిన కృషిని పొందుపరిచాను.

"అక్టోబరు 6, 1927 వార్నర్ ప్రదర్శనశాలలో ప్రపంచంలో మొట్ట మొదట టాకీ చిత్రం జాజ్ సింగార్ విడుదలైంది. **"The world's fast talkie film (Alan Crossland's THE JAZZ SINGER 1927, warner), in New York,**[1] ఇందులో జాకీనో విట్జ్ గా నటించిన ఆల్ జాల్సన్ 'మెగాల్ సాల్' అంటూ పాటపాడినా 'డర్టీ హెండ్స్ డర్ట్ ఫెస్' అంటూ అసందర్భ వ్యాఖ్యానం చేసినా అదిమాట్లాడే మొదటి చలనచిత్రం కావడంతో ప్రపంచ వ్యాప్తంగా వీక్షకులను ఆకట్టుకుంది.

అలాగే భారతీయ సినిమాకు ఆద్యులైన దాదాసాహెబ్ ఫాల్కే *'రాజాహరిశ్చంద్ర'* (1913) సినిమా నిర్మించడానికి అతడు పడిన కష్టాలను, ఆనాటి సామాజిక పరిస్థితులను సినిమా రంగానికి ఉన్న అవరోధాలను విశ్లేషించాను. మనదేశంలో మొదటి టాకి చిత్రం **ALAM ARA 1931, india's first sound film released on 14th march at the majestic theater, Bombay**[2]. **ఇక తెలుగులో** *'భీష్మ ప్రతిజ్ఞ'* (1921) అనే మూకీ సినిమా తీయడానికి రఘుపతి వెంకయ్య పడిన కష్టాలను, ఆనాటి సాంకేతికత, ఆర్థిక పరిస్థితులు అధ్యయనం చేశాను. తెలుగులో తొలి టాకి చిత్రం *'భక్తప్రహ్లాద'* **(1931)** తీయడానికి హెచ్.ఎం. రెడ్డి చేసిన కృషిని ఇందులో పొందుపరిచాను. ప్రపంచ సినిమా, భారతీయ సినిమా, తెలుగు సినిమాల పుట్టుక పరిచయం మూకీల నుండి టాకీల వరకు సాగిన సినిమా ప్రస్థానం ఇందులో కనబడుతుంది. తెలుగు సినిమాలను పౌరాణిక, జానపద, సాంఘిక, చారిత్రక, హాస్యకథ, కళాత్మక, చైతన్య, ప్రేమకథ మొదలగు విధాలుగా సినిమాలను వర్గీకరించి విశ్లేషించాను.

దీనితోపాటు *"బారిష్టర్ పార్వతీశం"* నవల ఆధారిత చిత్రం నుండి ఇటీవలి కాలంలో వచ్చిన *"మిసెస్ పరాంకుశం"* నవల ఆధారిత చిత్రం వరకు గల సమాచారాన్ని అందించాను.

---

[1] The cinemas of india.20:2001

[2] Encyclopedia of Indian cinema.పుట 235:1994

తెలుగు నవల ఆధారంగా వచ్చిన సినిమా పేరు, నవల రచయిత పేరుతో పాటు, సినిమాగా వెలువడిన సంవత్సరం, అందులోని నటీనటులు, ఆ చిత్రం యొక్క దర్శకులుకు తదితర వివరాలు ఇందులో పొందుపరిచాను.

విశ్వనాథ సత్యనారాయణ 1929–31 ప్రాంతంలో రాసిని *'ఏకవీర'* నవల సినిమాగా రావడానికి చాలా సంవత్సరాలు పట్టింది. ఈ సినిమా కు Central bord of film censors వారు జారి చేసిన సర్టిఫికెట్ నెంబర్ 65016. Gauge of film 35mm, length of the film 4761.00 miters, 18 Reels తో, 26 నవంబర్, 1969 రోజున U సర్టిఫికేట్ తో తెలుగులో బ్లాక్&వైట్ సినిమాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

అలాగే బలిపీఠం సినిమా CBFF వారు జారి చేసిన సర్టిఫికెట్ నెంబర్ 77647, 18 Reels,10 జూలై 1975లో, U సర్టిఫికేట్ ద్వారా తెలుగు కలర్ సినిమాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 1975 నుండి 1990 ప్రాంతంలో చాలా వరకు నవలా ఆధారిత సినిమాలు తెరకెక్కించే ప్రయత్నం జరిగింది. ఈ దిశగా మరింత లోతైన పరిశోధన చేయాల్సిన అవసరం ఉందనిపిస్తుంది.

ఈ అధ్యాయం ద్వారా సినిమాలు, నవలల గురించిన సమాచారం, అవి మానవాళికి, సాహిత్య వికాసానికి చేసిన కృషిని తెలుసుకునే అవకాశం ఉందను కుంటున్నాను. నా పరిశోధనాంశానికి కావలసిన నేపథ్యాన్ని ఈ అధ్యాయం అందిస్తుందని భావిస్తున్నాను. ఈ అంశంపై నాకు తెలిసినంతవరకు పరిశోధన జరగలేనందువల్ల, వీటిని పరిచయం చేయాల్సిన అవసరం ఉందనిపించింది.

రెండవ అధ్యాయం ***"నవల, నాటకం, సినిమా భేద సాదృశ్యాలు"*** ఇందులో నాటకం అనే పదాన్ని ఉపయోగించిన విధానాన్ని, ప్రాచీన నాటకానికి ఉన్న లక్షణాలను, పాశ్చాత్యులు, భారతీయులు ఇచ్చిన నిర్వచనాలను పొందుపరిచాను. దీనితోపాటు నవలకు, నాటకానికి, సినిమాకు గల భేదాలతో పాటు, సాదృశ్యాలు కూడా పట్టిక ద్వారా అధ్యయనం చేశాను. తెలుగు నాటకరంగ చరిత్ర, పౌరాణిక, చారిత్రక, జాతీయోద్యమ, సాంఘిక, నాటకాలుగా తెలుగు నాటకాలను వర్గీకరించిన విధానాన్ని విశ్లేషించాను. ఇంకా నాటకం, నాటకీయతపై పలువురి అభిప్రాయాలు, నాటకీయత పోషింపబడే విధానాన్ని పొందుపరిచాను. ఈ

క్రమంలో నాటకాల ఆధారంగా వచ్చిన తెలుగు సినిమాలను పరిచయం చేశాను. దీనితోపాటు నవలలోని సామాజిక అంశాలను సమన్వయం చేశాను. *ఏకవీర, బలిపీఠం* నవలల చారిత్రక నేపథ్యాన్ని అధ్యయనం చేశాను. "క్రీ.శ. 1623 నుండి 1659 వరకు పరిపాలించిన తిరుమల నాయకుడు మధురనాయక రాజులందరిలో అత్యంత శక్తి సామర్థ్యములు కలవాడును. ఇతడు క్రైస్తవులతో స్నేహ భావముతొ వర్తించెను. ఇతడే ఆధునిక మధుర నగర నిర్మాత. ఇతడు మధుర మీనాక్షి దేవాలయమును రాజప్రసాదమును కట్టించెను. తిరుమల నాయకుని కుమారుడు కొంతకాలమే పరిపాలించి 1659 చనిపోయాడు.[3] ఈ అధ్యయం ద్వారా నాటక రంగంలో వచ్చిన పరిణామా క్రమాన్ని అంచనావేసే అవకాశం ఉంది. నవల, నాటక, సినిమా ప్రక్రియల మధ్య ఉన్న వైవిధ్యాన్ని, సాదృశ్యాన్ని గురించిన సమాచారం లభించే ఆస్కారం ఉన్నది. నా పరిశోధనాంశానికి కావలసిన సైద్ధాంతిక నేపథ్యం ఈ అధ్యాయం ద్వారా ఉంటుందని భావిస్తున్నాను.

మూడవ అధ్యాయం ***"సినిమాలుగా ఏకవీర, బలిపీఠం నవలలు–పాత్రచిత్రణ"*** ఇందులో పాత్రకు ఉన్న నైఘంటుక అర్థాలతోపాటు, పాశ్చాత్యులు, భారతీయ సాహిత్యవేత్తలు పాత్రచిత్రణను నిర్వచించిన విధానాన్ని పొందుపరిచాను. దీనితో పాటు పాత్రచిత్రణలో మారే పాత్రలు, మారని పాత్రలని సాహితీవేత్తలు ఇచ్చిన నిర్వచనాలు విశ్లేషించాను. ఏకవీరలో కుట్టాన్ సేతుపతి, వీరభూపతి, మీనాక్షి, ఏకవీర. ఇక బలిపీఠంలో భాస్కర్, అరుణ, అమల, జేమ్స్, తార మొదలగు పాత్రలను ప్రధానపాత్రలుగా చిత్రీకరించారు. "కుట్టాన్ సేతుపతి కొంచెం పొట్టివాడు, నల్లనివాడు. విశాలమైన నేత్రములు దైనందిన వ్యాయామము చేత నతని ఎదలు గట్టిభారినవి. అతని వయస్సు సుమరిరువది యైదుండును. మీసములు నల్లగా తుమ్మెద రెక్కలవలె నంత గుబురుగాకుండా నంత పలుచన కాకుండా వచ్చియుండెను.[4] ఇలా చిత్రించిన పాత్రను సినిమాలో ఎలా తెరకెక్కించారో, నవల, సినిమా రెండిటిలో పాత్రచిణలో గల వైవిధ్యాన్ని విశ్లేషించాను. ఈ పాత్రచిత్రణలో వాటి స్వరూప స్వభావాలను సినిమాలో

---

[3] విజ్ఞాన సర్వస్వం, రెండవ సంపుటం.434:1988

[4] ఏకవీర.పుట–29:1981

చిత్రించిన విధానాన్ని అధ్యయనం చేశాను. ఈ అధ్యాయం వల్ల పాత్రచిత్రణలో వచ్చిన మార్పులను, రచయిత మనోభావాలకు దర్శకుడు పాత్రలను చిత్రించిన విధానానికి, ఇది చూసి ప్రేక్షకులు పొందిన రసానందాన్ని, పాత్రచిత్రణలో పాటించాల్సిన మెలుకువల గురించి తెలుసుకునే అవకాశం ఉంటుంది.

నాలుగవ అధ్యాయం ***"సినిమాలుగా ఏకవీర, బలిపీఠం నవలా ఇతివృత్తాలు–సంభాషణా నైపుణ్యం"*** ఇందులో ఇతివృత్తానికి ఉన్న నైఘంటుక అర్థాలతోపాటు, నాటి నుండి నేటి సాహితీవేత్తల వరకు ఇతివృత్తాని నిర్వచించిన విధానాన్ని పేర్కొన్నాను. *ఏకవీర, బలిపీఠం* ఇతివృత్తాలు, నవలా సినిమా ఇతివృత్తానికి ఉన్న వైవిధ్యాన్ని, మార్పుచేర్పులను అధ్యయనం చేశాను. దీనితోపాటు సంభాషణకు ఉన్న నైఘంటుక అర్థాలు, వాటి లక్షణాలు, సాహితీవేత్తల నిర్వచనాలు, నాటక సంభాషణ లక్షణాలు, వాటి వర్గీకరణ మొదలగునవి అధ్యయనం చేశాను. నవలలోని వర్ణనలు సినిమాలో సంభాషణలుగా చిత్రీకరించిన విధానాన్ని విశ్లేషించాను. నవల, సినిమాలోని సంభాషణలకు ఉన్న సారుప్యతను, వైవిధ్యాన్ని సినిమా స్క్రిప్ట్ ఆధారంగా అధ్యయనం చేశాను. నవలలో సుదీర్ఘంగా ఉన్న సంభాషణలు సినిమాలో అత్యంత తక్కువ నిడివితో మలిచిన విధానాన్ని విశ్లేషించాను.

సినిమాలోని **వర్ణనాత్మక–కవితాత్మక–ప్రతీకాత్మక సంభాషణల గురించి** ఏకవీర సినిమాలో కుట్టాన్ ఏకవీరకు లేఖ పంపించే క్రమంలో ***"గతం మంచులా కరిగిపోయింది. ఔను గతం మంచులా కరిగిపోయింది. వర్తమానం కిరణంలా మెరిసిపోతుంది. బంగారు కిరణాల వెలుగులో నాహృదయం పరుగులు తీస్తుంది"*** అంటూ కుట్టాన్ గతాన్ని మంచుతో, వర్తమానాన్ని కిరణంతో పోల్చుతూ సంభాషణలు కొనసాగించారు. ఈ సంభాషణలు కవితాత్మకంగా కలవు. ఇలా రచయిత సంభాషణలను పాత్ర నోటితో కవితాత్మకంగా పలికించిన సందర్భాలు సినిమాలలో చూడవచ్చు.

అలాగే నవల, సినిమా ప్రారంభ మరియు ముగింపులోని సంభాషణల వైవిధ్యాన్ని అధ్యయనం చేశాను. నవల నుండి సినిమాగా మారిన క్రమంలో చోటు చేసుకున్న మార్పుచేర్పులను విశ్లేషణాత్మకంగా చూపించాను. దీని ద్వారా ఒక నవల సినిమాగా మారుతున్నప్పుడు సహజంగా కొన్ని మార్పులు అనివార్యం అవుతాయి. మరికొన్ని

వ్యాపారాన్ని పెంచుకోవడానికి చేయవలసి ఉంటుంది. ఏకవీర, బలిపీఠం సినిమా విషయంలో ఇతివృత్తంతో పాటు, సంభాషణలోనూ రచయితకు భిన్నంగా దర్శకుడు మలచినతీరు పొందుపరిచాను. పాఠకుడు, ప్రేక్షకుడు ఒక్కడే ఐనప్పుడు, అనుభూతి రసానందంగా మారినప్పుడు అతడిలోని ఆనందాన్ని చూసే ఆస్కారం ఉంటుంది. నవలలో కనిపించిన వర్ణన, సినిమాలో నాటకీయతను సంతరించుకున్న విధానాన్ని ఈ అధ్యాయం ద్వారా గ్రహించే ఆస్కారం ఉందనిపిస్తుంది.

ఐదవ అధ్యాయం ***"ఏకవీర, బలిపీఠం నవలలు–చలనచిత్ర శిల్పం"*** ఇందులో సాహిత్య పరిభాషలో శిల్పానికి ఉన్న నైఘంటుక అర్థాలు, సాహితీవేత్తలు శిల్పానికి ఇచ్చిన నిర్వచనాలు, శిల్పంపై ప్రముఖుల అభిప్రాయాలు పొందుపరిచాను. దీనితోపాటు *ఏకవీర బలిపీఠం* నవలలో శిల్పం పోషించిన విధానం విశ్లేషించాను. సినిమా శిల్పంలో ఇమిడి ఉన్న అంశాలను అధ్యయనం చేశాను. ఇంకా ఏకవీర, బలిపీఠం సినిమాలోని శీర్షికా శిల్పం, కథా కథన శిల్పం, సంఘటన శిల్పం, సంఘర్షణ శిల్పం, సన్నివేశ శిల్పం, నేపథ్య శిల్పం, ప్రతీకాత్మక శిల్పం, దృశ్య శిల్పం అధ్యయనం చేశాను.

సన్నివేశ శిల్పాన్ని ఏకవీర సినిమాలో మొదటి సన్నివేశంలో వీరభూపతి, కుట్టాన్ మధ్య చిత్రీకరించిన ఈ దృశ్యం సినిమాలో ఏమి జరగబోతుందో దర్శకుడు ప్రేక్షకులకు స్ఫురించే విధంగా సన్నివేశ చిత్రణ చేశాడు.

కుట్టాన్: ఉభయ సంధ్యలు ఉభికి వస్తున్న మధుర ప్రభాతం. పరమేశ్వరుడు ప్రపంచానికి అందిస్తున్న ప్రణయ పాఠం.

వీరభూపతి: సృష్టికి జీవకలలద్దుతున్న సూర్య కిరణాలు, ఏ చిత్ర కారుని కుంచెకు అందని సువర్ణ చిత్రాలు....

వీరభూపతి: ఓహ్. ఆకులూ అగుపించని పద్మం

కుట్టాన్: ఓహ్. రేకులు విప్పిన శతపత్రం ....

తిరుమాల నాయకుడు: సృష్టిలో సౌందర్యాన్ని చూడగలిగే వారెందరు? ఆ చూసిన అందాన్ని అందుకోవడానికి ఉరకలు వేసే వారెందరు? అది తెలుసుకోవడానికే మేముచేసిన

చమత్కారమిది. బాగుంది మిత్రులిద్దరూ సౌందర్యారాధకులే ఇద్దరు సాధకులే కాని ఇద్దరు ఒకే అందం కోసం పందెం వేస్తున్నారు. ఇది ఎంతకు దారితీస్తుందో[5].ఇలా సన్నివేశాన్ని శిల్పాన్ని సినిమాలో పోషించారు.

దీనితో పాటుగా అభినయ శిల్పాన్ని ఇందులో విశ్లేషించాను. నవలలో వర్ణన రూపంలో ఉన్నదాన్ని సినిమాలో అంగీకాభినయం, వాచికాభినయం, ఆహార్యాభినయం, సాత్వికాభినయం ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విధానాన్ని విశ్లేషించాను. ఈ అభినయాన్ని వివిధ సందర్భాల్లో సినిమాలో చూపించిన విధానాన్ని దీనితోపాటు, సంగీత సాహిత్య శిల్పాన్ని అధ్యయనం చేశాను. ఏకవీర సినిమాలో

"ఎంత దూరమో అది ఎంత దూరమూ
పరిమళించు పాన్పులకు నిరీక్షించు చూపులకు
వేసిన తలుపులకు వేచిన తలపులకు
ఎంత చెరువో అది అంత దూరము[6]"

అంటూ పాడిన ఏకవీర పరిస్థితి ఈ పాటలో బాగా చిత్రించారు. నవలలో పాత్రల మధ్య ఉన్న మాసిక సంఘర్షణ ఈ పాట ద్వారా అన్ని పాత్రల మానసిక స్థితిని ప్రేక్షకుల ముందుంచారు. ఇలా పాటలు చాలావరకు సినిమాలో సారాన్ని అందించే ప్రయత్నం చేశారు. అలాగే బలిపీఠం సినిమాలో

"మారాలి మారాలి
మనుషుల నడవడి మారాలి
తరతరాలుగా మారని వాళ్ళను
మీ తరమైనా మార్చాలి"

అంటూ భాస్కర్ నోట ఈ పాట ద్వారా సినిమాలోని సారాన్ని మొత్తం అందించే ప్రయత్నం చేశారు. ఇందులో ఆరుణ మనస్తత్వం, భాస్కర్ ఆలోచన విధానం ప్రేక్షకుల

---

[5] ఏకవీర సినిమా:1969

[6] డా. సి నారాయణ రెడ్డి :సమగ్ర సాహిత్యం.పుట–219:2000

ముందుంచారు. ఈ ఒక్క పాటతో సినిమాలోని శిల్పాన్ని అంచనా వేయవచ్చు. ఈ సంగీత సాహిత్యాలు సినిమా శిల్పంలో ఒదిగిన విధానాన్ని సైద్ధాంతికంగా అధ్యాయనం చేశాను. ఈ సినిమాల్లో ప్రతీకలను సమయానుకూలంగా తెరమీదికి తెచ్చే ప్రయత్నం చేశారు.

ఈ అధ్యాయం ద్వారా నవలా శిల్పానికి, సినిమా శిల్పానికి ఉన్న సంబంధంతో పాటు వైవిధ్యాన్ని కూడా తెలుసుకోవచ్చు. నవల దర్శకుడి ఆలోచన విధానానికి సినిమాగా కార్యరూపం దాల్చిన విధానం తెలిసే అవకాశం ఉంది. ఈ చిత్రాలను ప్రేక్షకులు ఆదరించిన విధానం తెలుసుకుని తద్వారా వారి అభిరుచులకు, సమాజ హితానికి అనుగుణంగా సినిమాను మలిచే ఆస్కారం ఉందని భావిస్తున్నాను.

చివరగా **"సింహావలోకనం"** ఒక నవల సినిమాగా మారినప్పుడు రచనను అనుసరించి అనేక మార్పులు చేస్తారు. అప్పుడు ఆ నవల నాటక ప్రక్రియగా మారుతుంది. దీనిని శ్రవ్య నాటకం కంటే దృశ్య నాటకంగా మార్చవలసి ఉంటుంది. దీనినే తెరపై చూపించేటప్పుడు వర్ణనలు, సన్నివేశాలు, భాష, సామాన్యుడికి సైతం అర్థమయ్యేటట్లు రచన చేయాల్సి ఉంటుంది. అనంతమైన భావాల్ని అత్యంత చిన్న చిన్న సంభాషణలుగా పలికించవలసి ఉంటుంది. వర్ణన ప్రధానమైన నవలలను దృశ్య ప్రధానంగా మలిచేటప్పుడు అనేక అంశాలను పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. కావున ఈ రెండింటిని పరిశీలించడం వలన పాఠకుడు ప్రేక్షకుడు అయినప్పుడు పొందే రసానుభావస్థితిని గుర్తించవచ్చు. సినిమా స్క్రిప్ట్ నవలగా రూపుదిద్దుకుంటే శ్రవ్య రచనగా మారినప్పుడు ఉండే రసానుభావస్థితిని కూడా అంచనా వేసే అవకాశం ఉండవచ్చు. వీటివలన తెలుగు నాటకరంగంలో వచ్చిన పరిణామాలను అంచనా వేయడానికి ఈ పరిశోధన ఉపయోగ పడుతుందని భావిస్తున్నాను. అనుబంధంలో *ఏకవీర, బలిపీఠం* సినిమాల సన్నివేశ ఛాయా చిత్రాలను పొందుపరిచాను. నేను సమర్పించిన సిద్ధాంత వ్యాసంలో **విషయ సూచిక** ఇలా ఉంటుంది

విషయ సూచిక

కృతజ్ఞతలు i

ప్రవేశిక ii

సంకేత పద వివరణ ix

అధ్యాయం–1

నవల, సినిమా – స్వరూప స్వభావాలు

పుట:

1.0. పరిచయం 1

1.1. నవల–అర్థ వివరణ 2

1.2. పాశ్చాత్యులు – భారతీయుల నిర్వచనాలు 4

1.3. నవల–లక్షణాలు 6

1.4. నవల–వర్గీకరణ 8

1.4.1. సమాజం ప్రధానమైన నవలలు 10

1.4.2. వ్యక్తి ప్రధానమైన నవలలు 13

1.4.3. తాత్త్విక నవలలు 14

1.4.4. రాజకీయ నవలలు 14

1.4.5. చారిత్రక నవలలు 16

1.5. నవల – యుగవిభజన 17

1.5.1. ప్రారంభయుగం 18

1.5.2. అనువాద యుగం 21

1.5.3. వికాస యుగం 23

1.5.4. మనోవైజ్ఞానిక యుగం 25

1.5.5. సమకాలీన యుగం 27

1.6. ఏకవీర బలిపీఠం నవలల స్థానం 28

1.7. సినిమా–అర్థ వివరణ 30

1.8. సినిమా నిర్వచనాలు 31
1.9. ప్రపంచ సినిమా పరిచయం 33
1.10. భారతీయ సినిమా పరిచయం 36
1.11. తెలుగు సినిమా పరిచయం 41
1.12. తెలుగు సినిమాలు–వర్గీకరణ 44
1.12.1. పౌరాణిక సినిమాలు 45
1.12.2. జానపద సినిమాలు 46
1.12.3. చారిత్రక సినిమాలు 47
1.12.4. సాంఘిక సినిమాలు 49
1.12.4.1. హాస్యకథా సినిమాలు 51
1.12.4.2. కళాత్మక సినిమాలు 53
1.12.4.3. చైతన్య సినిమాలు 54
1.12.4.4. ప్రేమకథా సినిమాలు 55
1.13. సినిమాలుగా మారిన తెలుగు నవలలు 57
1.14. తెలుగు సినిమాల్లో ఏకవీర, బలిపీఠం స్థానం 66

అధ్యాయం–2

నవల–నాటకం–సినిమా భేద సాదృశ్యాలు

2.1. నాటకం 69
2.2. నాటకం నిర్వచనాలు 69
2.3. తెలుగు నాటక రంగ చరిత్ర పరిచయం 72
2.4. సినిమాలుగా మారిన తెలుగు నాటకాలు 78
2.5. నాటకీయత– భిన్న అభిప్రాయాలు 80
2.6. నాటకాలు– వర్గీకరణ 82
2.6.1. పౌరాణిక నాటకాలు 82
2.6.2. చారిత్రక నాటకాలు 83

2.6.3. జాతీయోద్యమ నాటకాలు 85

2.6.4. సాంఘిక నాటకాలు 86

2.7. నవల–నాటకానికి భేదాలు పట్టిక 89

2.8. నాటకం–సినిమా భేదాలు పట్టిక 92

2.9. నవల–సినిమా భేదాలు పట్టిక 93

2.10. నవల–నాటకం–సినిమా భేదాలు పట్టిక 95

2.11. నాటకం–సినిమా సాదృశ్యాలు పట్టిక 97

2.12. ఏకవీర నవల, సినిమా కథా సూత్రత 98

2.13. బలిపీఠం నవల, సినిమా కథా సూత్రత 100

2.14. ఏకవీర, బలిపీఠం సామాజిక అంశాల సమన్వయం 101

2.15. ఏకవీర, బలిపీఠం నవల నేపథ్యం 105

అధ్యాయం–3

సినిమాలుగా *ఏకవీర, బలిపీఠం* నవలలు పాత్రచిత్రణ

3.1. పాత్ర–అర్థ వివరణ 109

3.2. పాత్రచిత్రణ నిర్వచనాలు 110

3.3.ఏకవీర నవల, సినిమాలో పాత్రచిత్రణ–మార్పుచేర్పులు 114

3.3.1. కుట్టాన్ సేతుపతి 115

3.3.2. వీరభూపతి 120

3.3.3. ఏకవీర 124

3.3.4. మీనాక్షి 127

3.3.5. తిరుమల నాయకుడు 130

3.3.6. ఉదయాన్ సేతుపతి 131

3.3.7. ఏకవీర తండ్రి 133

3.3.8. భట్టు 135

3.3.9. అమృతం 136

3.3.10. వీరభూపతి తండ్రి 138
3.4. బలిపీఠం నవల, సినిమాలో పాత్రచిత్రణ–మార్పుచేర్పులు 139
3.4.1. భాస్కర్ 139
3.4.2. అరుణ 143
3.4.3. తార 147
3.4.4. అమల 150
3.4.5. జేమ్స్ 153
3.4.6. మహర్షి 154
3.4.7. డాక్టర్ రాధపతి 156
3.4.8. రామనాధం 159
3.4.9. జగదాంబ 160

అధ్యాయం–4

సినిమాలుగా *ఏకవీర, బలిపీఠం* నవలా ఇతివృత్తాలు–సంభాషణా నైపుణ్యం

4.1. ఇతివృత్తం 163
4.2. పాశ్చాత్యులు–భారతీయల నిర్వచనాలు 164
4.3. ఏకవీర నవల ఇతివృత్తం 166
4.4 ఏకవీర సినిమా ఇతివృత్తం 166
4.5. ఏకవీర ఇతివృత్తాలు– మార్పుచేర్పులు 167
4.6. బలిపీఠం నవల ఇతివృత్తం 173
4.7. బలిపీఠం సినిమా ఇతివృత్తం 174
4.8. బలిపీఠం ఇతివృత్తాలు– మార్పుచేర్పులు 175
4.9. సంభాషణ 179
4.10. సంభాషణ నిర్వచనాలు 180

4.11. నాటక సంభాషణ లక్షణాలు 182

4.12. సంభాషణలు–విభజన 185

4.12.1. ప్రేమ సంభాషణలు 186

4.12.2. సెంటిమెంటల్ సంభాషణలు 187

4.12.3. హాస్య సంభాషణలు 188

4.12.4. స్వ సంభాషణలు 189

4.12.5. వ్యంగ్య సంభాషణలు 190

4.12.6. భావగర్భిత సంభాషణలు 190

4.12.7. ప్రభోదాత్మక సంభాషణలు 190

4.12.8. నిర్వచనాత్మక సంభాషణలు 191

4.12.9. వేదాంత సంభాషణలు 191

4.12.10. తార్కిక సంభాషణలు 191

4.12.11. వర్ణనాత్మక–కవితాత్మక–ప్రతీకాత్మక సంభాషణలు 192

4.12.12. రాజకీయ సంభాషణలు 192

4.13. ఏకవీర నవల, సినిమా సంభాషణలు–మార్పుచేర్పులు. 193

4.13.1. ఏకవీర నవల–సినిమా ప్రారంభం 193

4.13.2. కుట్టాన్– మీనాక్షి సంభాషణలు 197

4.13.3. వీరభూపతి–ఏకవీర సంభాషణలు 201

4.13.4. కుట్టాన్–ఉదయాన్ సేతుపతి సంభాషణలు 205

4.13.5. వీరభూపతి–వీరభూపతి తండ్రి సంభాషణలు 210

4.13.6. నవల–సినిమా ముగింపు సంభాషణలు 215

4.13.7. సినిమాలో మాత్రమే ఉన్న సంభాషణలు 222

4.14. బలిపీఠం నవల, సినిమాలో సంభాషణలు–మార్పుచేర్పులు 223

4.14.1. బలిపీఠం నవల–సినిమా ప్రారంభం 223

4.14.2. భాస్కర్–అరుణ సంభాషణలు 225

4.14.3. భాస్కర్–తార సంభాషణలు 232

4.14.4. భాస్కర్– సీతమ్మ సంభాషణలు 236

4.14.5. అరుణ–జగదాంబ సంభాషణలు 240

4.14.6. నవల– సినిమా ముగింపు 244

అధ్యాయం–5

ఏకవీర, బలిపీఠం నవలలు–చలనచిత్ర శిల్పం

5.1. శిల్పం–అర్థ వివరణ 249

5.2.శిల్పం–నిర్వచనాలు 251

5.3. నవల కథాకథన దృష్టి కోణం 254

5.4. సినిమా కథాకథన దృష్టి కోణం 256

5.5. ఏకవీర నవల దృష్టి కోణం 258

5.6. బలిపీఠం నవల దృష్టికోణం 261

5.7. సినిమా శిల్పం 264

5.8. ఏకవీర, బలిపీఠం సినిమాలు–శిల్పం 265

5.8.1. కథాశిల్పం 265

5.8.2. పాత్రచిత్రణ శిల్పం 268

5.8.3. సంఘటనా శిల్పం 268

5.8.4. సంఘర్షణ శిల్పం 270

5.8.5. సన్నివేశకల్పనా శిల్పం 272

5.8.6. సంభాషణ రచనా శిల్పం 276

5.8.7. నేపథ్య శిల్పం 277

5.8.8. అభినయ శిల్పం 280

5.8.8.1. ఆంగికాభినయం 281

5.8.8.2. వాచికాభినయం 282

5.8.8.3. ఆహార్యాభినయం 284

5.8.8.4. సాత్వికాభినయం 286

5.8.9. శీర్షికా శిల్పం 288

5.8.10. నామకరణ శిల్పం 289

5.8.11. ప్రతీకాత్మక శిల్పం 290

5.8.12. కథన శిల్పం 291

5.8.13. శైలి శిల్పం 292

5.8.14. పాటలు-సంగీత శిల్పం 294

5.8.15. దృశ్య శిల్పం 301

5.9. ముగింపు 304

సింహావలోకనం 305

అనుబంధం (ఏకవీర, బలిపీఠం సినిమా ఛాయాచిత్రాలు) 311

ఉపయుక్త గ్రంథసూచి 324

చివరగా సినిమాలుగా మారిన తెలుగు నవలలపై పరిశోధన చేయడమంటే నవల, సినిమా రెండు కాలాల నాటి సాహిత్య చరిత్రను, చారిత్రక, సాంకేతిక అంశాలను, సమాజంలోని స్థితిగతులను అధ్యయనం చేయడమని చెప్పవచ్చు. నవల ఆవశ్యకతను అందులోని నాటకీయతను, సాహిత్య విలువలను తెలుసుకోవచ్చు. ఇలా చేయడం వల్ల తెలుగు నాటక రంగంలో వచ్చిన మార్పులను దాని ఆవశ్యకతను, సినిమా పరిణామా క్రమాన్ని, ఆధునిక కాలంలో సినిమా ఆవశ్యకతను, అది సాహిత్య విస్తృతికి చేసిన కృషిని తెలుసుకోవచ్చు. ఈ పరిశోధన వ్యాసాన్ని సమర్పించడంతోనే నా పరిశోధన పూర్తైనట్లుగా నేను భావించడం లేదు. రానున్న కాలంలో నవలలుగా మారిన సినిమాలపై భిన్న కోణాల్లో పరిశోధన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నవల సినిమాల్లో కథాకథనం, నవల సినిమాల్లో శిల్పం, సామాజిక అంశాలు, పాత్రచిత్రణ, సినిమాలపై సాహిత్య ఉద్యమాల ప్రభావం, తెలుగు సినిమాలపై నవలల ప్రభావం, సినిమాలుగా మారిన తెలుగు నాటకాలు,

కథలు వంటి అనేక అంశాలపై పరిశోధనలు చేసే ఆస్కారం ఉంది. విజ్ఞులైన వారు ఇచ్చే సూచనలు, సలహాలు వినమ్రంగా స్వీకరిస్తానని మనవి చేసుకుంటున్నాను.

-పరిశోధకుడు

(Signature of the Researcher)

Supervisor: Dr. Darla Venkateswara Rao